శ్రీగురుదత్త



సరస్వతీయము.

[illegible]

[illegible]



శ్రీ శ్రీ

జయపుర సంస్థానాధీశ్వరులును

సంస్కృతాంధ్రోత్కళ భాషా కవీశ్వరులును

శ్రీనివాసకల్యాణ మానవతీ చరిత్రాద్యనేక దృశ్యప్రబంధ

—/ నిర్మాణ ధురీణులును /—


శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవవర్మ మహారాజులుంగారు

అంగీకృతి.

సంహితకవులగు శ్రీయుత నాదెళ్ల మేధా దక్షిణా మూర్తి శాస్త్రిగారు రచనమొనర్చి నాకుఁబంపించిన స్వవిరచిత 'గురుదత్త సరస్వతీయము' యొక్క కొన్ని పుటలను మాత్రమే చదివితిని. ఉపాదేయమగు నప్పుస్తకము నెల్లరు చదువుటకుఁగల కారణము తెలిసికొంటిని.

అది ముక్తిమార్గ ప్రబోధకమగు జ్ఞాన కర్మ భక్తి కాండాత్మకము; దానిభాష సులభము; సుబోధము. తదీయ జ్ఞానకాండము పట్టము నొందఁగోరు ఛాత్రులకుఁ బఠనీయముగా నేర్పడుటయు తత్త్వశాస్త్ర స్వరూపమును సువ్యక్తముగావించెడిని.

ఐహిక జ్ఞానమునందె మునింగియున్న విద్యార్థులకు నాముష్మిక జ్ఞానోపదేశము నీ గ్రంథమని యొసఁగి యీ పాఠ్యమును బాధ్యతపూర్వకముగా నిర్ణయించిన విశ్వ విద్యాలయము సుస్తుతి పాత్రము.



శ్రీ మేధా దక్షిణామూర్తయే నమః.

ఉపోద్ఘాతము.

———:o:———

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం ।
ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యం ।
ఏకం నిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతం ।
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి ॥

ప్రపంచ మహిమాన్వితమగునది. ఇందు జ్ఞానోపదేశమునకుఁ ప్రబోధ మానవజన్మము. బోధకులగు శ్రోతలునయు. విజ్ఞాన పేటికయగు వేదము సూత్రగ్రంథములు ఋష్యాదులద్వారమునఁగదా లోకము లకు ప్రకటమయ్యెను. అట్టి మహోన్నత మార్గదర్శకులు. అందే భావ రాయణులో యనతరంచినగాని వేసవిగము పురాణేతిహాసాదు ములేదు. తన్మార్గమునుగాని యుపనిషత్పురాణభాగమూ గీతా మాప యోగశాస్త్రము బాహుళ్యమిగులేదు. నానావిధ గర్భము భక్తియు జ్ఞానమునను సమాసముగ్రంథము ముగ్ధానుసారముగా ప్రకటిత ముగు ... కనిపించిన నడుమ కొంచెము భావ మున గతము కాకయున్నట. "శ్లో. ... । ... కర్మ... । ... " అన్నంతనే ... సద్గురుకృపచే కర్మమున ప్రవేశముండుట దుర్లభమాయెను. తెలిసి ... నగుణోపాస్తిగ భక్తి ... సిద్ధించదాయెను. ఇది నారాయణాత్మ వివేకం బజ్ఞానుల కగమ్యము. కావున సద్గీతిబోధామృతమురిచయులకు ధరణింబుగాపంచ సద్గురుమూర్తి లోకోపకారమునందు దయచేసింది నామధారి ... బుద్ధులకు స్మరణమునకు నిదిధ్యాసనరూప ములో సిద్ధులవల్ల నిశ్చయాత్మక జ్ఞాన మొదవించి క్రమముగా

సచ్చిదానందమయ పరబ్రహ్మ సాక్షాత్కారముఁగలిగింపఁ జాలుదురు. కావుననే "శ్లో. ఆరాధితం దైవతమిష్టమర్థం। దదాతితత్స్యాద్ధిగమోగురోస్స్యాత్। నోచేత్కథంవేదితుమీశ్వరోయం। అతీంద్రియం దైవతమిష్టదంనః॥" అని శ్రీ జగద్గురువులు వలికియున్నారు.

ఈ 'గురు' శబ్దము శ్రీదత్తమూర్తులయం దన్వర్థము. ఆ త్రిమూర్తి స్వరూపు లత్రిపుత్రులై ధాత్రి నవతరించి యలర్కాదులకు యోగమార్గోపదేశం బొనరించి లోకోద్ధరణముఁ గావించినట్లు శ్రీ స్కాందబ్రహ్మాండ భవిష్యన్నారదీయ మార్కండేయాది పురాణంబులవల్లను శ్రీమద్భాగవతాదులవల్లను బ్రకటింపఁబడ్యెను. ఈ కలియుగమున నల దత్తాత్రేయు లిప్పటికి సుమారు 500 సంవత్సరములకుఁ బూర్వ మాంధ్రదేశమునందలి గోదావరీ మండలాంతర్గతమగు పీఠికాపురమున శ్రీపాద శ్రీవల్లభనామమున నవతరించి కొంతకాలము కర్ణాటదేశమందలి రాయచూరునకు సమీపమునఁ గృష్ణానదీస్థితంబగు 'కురుగడ్డ' యను దీవియందొప్పి భక్తులఁదరింపఁజేసిరి. వారియనంతరావతారమే 'శ్రీగురు' ప్రఖ్యాతివహించిన శ్రీ శ్రీ నామాంకితులగు నరసింహ సరస్వతులని. వీరు మహారాష్ట్రదేశమునఁ గరంజనగరమున జన్మించి యేడవయేటనే వేదవేదాంగ పారంగతత్వమునందు శాంకర సాంప్రదాయంబునఁ దురీయ గ్రహణం బొనరించి నర్సోబావాడి, యౌదుంబరము, గాణగాపురము మున్నగు క్షేత్రములందు వసించి యందందత్యద్భుతలీలలఁ బ్రసరింపించి భక్తానీకంబుల నుద్ధరించిన మహానుభావులు. 'శ్లో. అజోపిసన్నవ్యయాత్మా। భూతానామీశ్వరోపిసన్। ప్రకృతింస్వామధిష్ఠాయ। సంభవామ్యాత్మమాయయా॥' యను గీతోక్తికి లక్ష్యభూతులు.

అట్టి శ్రీగురుమూర్తుల చరిత్రము సుమారు 400 సంవత్సరముల క్రిందట గంగాధరపుత్రులభినవసరస్వతియను నామసరస్వతులు మహారాష్ట్రభాషయందు 'శ్రీ నరసింహ సరస్వత్యుపాఖ్యాన' మను పేరఁ దొలుత రచించిరి. అందు మనోహరములగు పెక్కులుపురాణ

గాథలు సంగ్రథితములై 'శ్రుతి' లనఁబడు సరళములయిన పద్యము లతో నదిరమణీయముగాఁ గూర్పఁబడినది. [illegible] దావలమాటను గ్రథియించి [illegible] సద్గురువా[illegible] [illegible] తత్త్వాలం [illegible] వినదగు [illegible] పుటను [illegible] యణ మొనర్పఁబడఁగినంత [illegible].

అఖిలాంధ్ర [illegible] నభిజ్ఞులకు దురవగాహంబగు [illegible] కుండెను. మఱియు నిట్టి [illegible] గౌరవము గలుగవలెనన్న సద్భావి [illegible] దింపవలసె. అట్టి సంకల్ప మొనరించి [illegible] యట్లాచరింపఁ బండితానుగ్రహము [illegible] కర్త్యు విశుద్ధమానసంబుల [illegible] మున 'నారాయణదేవుఁడు' [illegible] యనఁదగిన యొక 'వాసుదేవు' [illegible] ముప్పది సంవత్సరములక్రిందట [illegible] 'సద్గురు [illegible]' [illegible] 7000 శ్లోకాలలో గీర్వాణిని [illegible] నొక కల్పవృక్షముగా [illegible].

ఈ సంహిత [illegible] మల్పప్రభావులు.

'శ్లో. [illegible] ।
పదం [illegible] ।
మతం [illegible] ।
నమస్కృత్య [illegible] గురుమా [illegible]॥'

యని పలికిన శ్రీగురుదత్తోపాసకులు. [illegible] ములను బలదర్పములను రాగద్వేషములను [illegible] యుతవాక్కాయ మానసంబులై [illegible] గుర్తింప

వలెనన్ను నీసంయమీంద్రుల సచ్చరిత్రంబే శరణ్యంబనఁదగినది. అట్లగుట నది సంగ్రహించి యిందు 'శ్రీవాసుదేవానంద సరస్వతీయ' మనుపేరఁ బ్రత్యేకముగాఁ జేర్పఁబడినది. ఈయోగి జటిలుని కవిత యొక్కెడ 'శ్లో. విష్ఠామయే వపుషికుష్ఠాదిరోగచయ కష్ఠాయితే భిరమసే। నిష్ఠాయుతేపికిము నిష్ఠాతిలాలస వసిష్ఠాదియోగివినుతం। స్రష్ఠాయితోర్ధ్వనిధి తిష్ఠాసమేహిచ వరిష్ఠాదికూర్మమధునా। సృష్టాధిరోపిత గరిష్ఠాద్రిరాజ మృభుగోష్ఠీనుతం హృదయభో॥' యనునట్లు పద జాటిల్య విశిష్టంబైనను నీ 'గురుసంహిత' యందట్టినడక లొప్పక యెయ్యది రసోద్దీపక మృదుమధుర పదసంవిధానంబుగల సమశ్లోకిగాఁ విరాజిల్లుచున్నది. కావున నిది యుత్తరదేశంబున బహుళవ్యాప్తినందఁ గలిగినది. ఇఁక నాంధ్రదేశమునమాత్ర మీఁద త్తిమాహాత్మ్యము వెల్లడికాకయున్నది.

అందులకయి ప్రస్తుతము శ్రీకాశీవాసులయియున్న శ్రీ శ్రీ బ్రహ్మానంద సరస్వతీ స్వాములవా రద్దానినాంధ్రీకరింపఁ జేయ సంకల్పించియుండిరి. వీరాసేతు హిమాచలము పెక్కుతావుల శ్రీశంకర మఠముల స్థాపించి యన్యోన్యప్రదేశములందెల్ల శ్రీదత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ఠలఁగావింపఁజేసిన లోకతారక మార్గదర్శకులు. వీరిపూనికవలన నిర్వహింపఁబడు సత్కార్యములకు లెక్కలేదు. అందులకుఁ గొలఁది దినాలక్రిందటనే యల వారణాసిలోనే నెలపఁబడిన శ్రీయాజ్ఞవల్క్య మూర్తి ప్రతిష్ఠయు నిపుడచోఁగావింపఁ బడుచున్న శ్రీగాయత్రీ కోటి కుంకుమార్చనంబుం దార్కాణములు. వీరొక్కెడ శ్రీమజ్జగద్గురు శంకరాచార్య చరిత్రమును 'శంకరవిజయధ్వజ' మనుపేర రచింపఁజేసి యందాదిశంకరులకోటియని యొక్కటి చేర్పించియుండిరి.

ఇట్లుండ నాకనుజన్ముఁడనఁదగిన చిరంజీవి భమిడిపాటి వేంకట సుబ్రహ్మణ్యశర్మ మాధవీయమౌ 'శంకరవిజయము' నాంధ్రీకరింపఁగా నేనయ్యది మూలమునకంటె భిన్నమునకాకుండునట్లు యథామతిఁ బరిష్కరించి యూతనికోర్కినను సరించి యద్దాని· కుపోద్ఘాత

మును జేర్చియుంటిని. అందాచార్యజనన ప్రస్తావమునఁ బూర్వోక్త 'విజయధ్వజము' తుదినిగల జాతకచక్రముంగూర్చి చర్చించి యది కానేరదని నిరూపించి యాన్యముదాహరించి యుంటిని. ఒరులు ప్రకటించినది ఖండించుతఱి నటవారి కెఱిఁగించుట ధర్మముగానఁబూర్వోక్త చరిత్ర పత్రికటనకర్తల కొఱకు వ్రాసితి. అట్లరయుటలో నీబ్రహ్మానంద సరస్వతులనుగూర్చి తెలిసికొనఁగలిగితి. అప్పటికి నేను వారి కపరిచితుఁడనైనను నాపత్రికలోఁ బరికింపఁదగునని గుర్తుపెట్టి గ్రంథము వారి కందఁజేసితిని. వారది చిత్తగించి యొసంగిన సదభిప్రాయము తద్గ్రంథాదిని ముద్రితమైనది.

ఇట్లేర్పడిన పరిచయమున వారు తమకుఁగల సంకల్పము నాకెఱింగించి 'గురుసంహిత'ను నాకడకుఁబంపి సకలజనోపయోగకరమగునట్లు సులభశైలిని గద్యరూపమున వ్రాసి నాంధ్రీకరింపుమని యాజ్ఞాపించిరి. విశ్రుత మహామాహాత్మ్యలో సంహితారచయితల ఛాయాపటమందుపైఁ జూచినసాఁతే నా మనమున భక్తిబీజంబు పడియె. మఱి యీగురుచరిత్ర మధురమగు రచనమునకుఁ గాదగిన 'నాంది' శ్రీశంకరవిజయ పరిష్కారకాలముననే ఘటిల్లియుండెను. ఎట్లనిన, 'శ్లో॥ గురూపదిష్టాం నిజదేవతాం యతిః । స్వస్త్యాత్తదా పాలయితా గురుస్స్యాత్ । రుష్టే గురౌ పాలయితా నకశ్చిత్ । గురౌ సతతం సాక్షాత్ ద్యోతకోపి॥' అనునట్లున

'తే. గురువు సుప్రసాదస్థుఁ గాఁ గలుగునేని ।
దేవతాకృప కల్గును నిగ్రహమున ।
గురువు సమకూర్ప సత్వర పరువు లేదు ।
గాన నాతని సలిగింపఁ గాదవండ్రు॥'

అను మొదలగు పద్యములు ప్రదర్శనముగా మన్త్రార్థములయి యందుఁ జేర్పఁబడి యుండెను. ఇప్పుడీ 'గురుసంహిత' నందుకొని చూడ మొదలిడినంత నేప్రారంభభాగ దోహ్యధకమై 'గురుః పితా గురుర్మాతా। గురుర్దేవపరశ్శివః। శివేరుష్టే గురుస్త్రాతా। గురౌరుష్టే నకశ్చన॥' అనునది కన్పట్టినంతనే మనస్సనంబున నెయ్యది యాకర్షక

మయ్యెను. మఱియు నేతద్గ్రంథ సారరూపమైన మత్పితృకర్తృక 'గురుభక్తిప్రభావ' కథయు నందుఁ దొలుదొల్తఁ గానవచ్చెను. ఇంకఁ బరికించినకొలఁది హిందీభాషను మద్గురుప్రోక్తములయిన మిత్రసహోపాఖ్యానము సీమంతినీచరిత్రము భద్రాయుషోపాఖ్యానము మున్నగున వందందుఁ గానవచ్చినకొలఁది నది యత్యంతప్రీతిద మయ్యెను. తుదకుఁ బారంపర్యముగా నేమర్చించు ననంతునికథయుం గలపోట యతివరుల యాన శిరమున వహించితి. కాని,

'శా. ఆబాల్యమ్ముఁ గవిత్వమల్లఁగల నేర్పా కల్గియుండీర్ప్ర వి
ద్యాబుద్ధుల్ గురుబోధితమ్ములయి ప్రాస్తంబున్న యంతశ్శ్రీయుక్ ।
డాబుం గోరమి బద్ధకమ్మదియుఁ దోడంబుట్టి వర్తిల్లుట ।
స్నేబాసంచనప్రాయనైతిఁ గదయుస్నీ! యొక్కయుద్గ్రంథమున్॥'

అనియొక్కడఁ బల్కియున్న నేనిది నిర్వహింపఁ గలుగుదునా యను శంకవొడమె. ఏమైన నౌఁగాతమని గురువులకు సమస్కరించి గురుదత్తమైనసరస్వతితోడుగాఁ బరివర్తనమునకుం గడంగితిని.

కథ శ్రీగురుదత్తావతారమూర్తులదయ్యె. వారు సరస్వతీకులయిరి. తద్గురువులో వృద్ధకృష్ణసరస్వతులు. శిష్యులం దీకథకుండా సిద్ధుం డొకసరస్వతి. మహారాష్ట్ర గ్రంథరచయితలూ సరస్వతులు. సంస్కృత సంహితా నిర్వాహకులన్నన్ వాసుదేవానంద సరస్వతులే కదా. తుదకు నన్నిట్లిది యాంధ్రీకరింపఁ బ్రేరేపించినవారును సరస్వతీ సాంప్రదాయమునకే చేరినవారయిరి. తత్తత్సూచకముగ నా యీ కృతిని 'శ్రీ గురుదత్త సరస్వతీయ' మంటిని.

ఇఁక రచనమునఁ బ్రేరకాభిప్రాయానుసారముగా గద్యరూపమునకే ప్రారంభించినను బాలకులకు విసువుతోఁపకుండుటకై మనోహరభావములును నీతులును వర్ణనాంశములుం బ్రార్థనాదికములును బద్యరూపమున నుండఁదగునని యెంచి యటనటఁ జేర్చుచువచ్చితిని. గ్రంథసారాత్మకమౌ దీపకోపాఖ్యానమున మాత్రము విలక్షణత్వము పాటించు నిచ్ఛతోఁ బ్రశ్నోత్తరపు మరియాద ననుసరించితి. ప్రారంభమున భాషలో దేశ్యతద్భవములఁ దఱచుగా వాడినందునఁ గాఠిన్య

మించెదరోయని సంస్కృతపదబాహుళ్యము దొలగించి మొత్తమున సులభశైలినే నడపఁగల్గితి ననుకొనుచున్నాను. మఱియు, 'బల నలుపరంబో నడమగాగమలోపంబుం బిటిపూర్వస్వరప్రస్థితంబునైన కార్యంబున లాఘవమునకు వియోగస్థైర్యంబును సాధించినను సారళ్యంబుకొఱకు నేనిందద్దానికి బాహుళ్యం బాదరించితిని. గ్రామ్య భాషా గ్రంథములం జదువ నలవడిన జనులను వెగటుకొందురుగానఁ దొలఁగింపఁదగునేమోయని వ్యాకరణమునకు దూరము గాకుండ నటుల ధారాళగమనమను పాటింపనే 'ఉపాధ్యాయుల సమస్తారంబున శత్వంబుం గడమాల్లునకు ద్విత్వంబునానను మొదలగు సూత్రంబుల ననుసరించి యుపపదసమాసములు ప్రయుక్తములయ్యెను. ఇంతేఁ " గూఁతు' శబ్దము ప్రథమైకవచనమునకు రువర్ణంబు" న్ని సూత్రింపఁ బడినను ప్రయోగసాముగ్ర్యమున్న సప్తమ్యంతస్థానము నకారాంతమునకు నిత్యత్వం బిందుఁ బాటింపఁబడదయ్యెను. ఇంక ఛందోవిషయమున 'రటి' మైత్రియు సఖండయతియు నంగీకరింపఁబడినవి. ఇందుం గూర్చి 'విష్ణుసహస్రనామముఁ' గానిపటి గ్రంథముల నెత్తి యుదాహరించుకొందును.

ఇది శాంకరవేదాంతశిష్యుల ముఖ్యము. మహాశాస్త్రగ్రంథము దీ విభాగ మగపడదు. సిద్ధాంతవేత్తలు సంపాదించినవర్గదిద్ధానిని జ్ఞానకర్మ భక్తికాండములుగా విభజించిరి. ఇట్టిముఖ జ్ఞానకాండ మెల్ల నాధ్యాత్మికమనియుఁ గర్మకాండము యాగాదిక్రియాప్రధానమనియు భక్తికాండ ముపాసనామాత్రదర్శకమనియు నెంచవలదు. మఱియు నిందే కాండమున నటయు ప్రత్యేకముగా బోధింపఁబడిన దనియు ననవీలులేదు. పోనిండు. ఏమనను జ్ఞానమునొడనే ప్రారంభమా యెందు రేమో! అవును. గురువేటోరక వారదినాడేటు? కాని ముందు జిజ్ఞాసువైనఁగాని గురుప్రబోధమువలని ఫలము గలుగదు. అట్టి నామధారకుఁ డోకేదు వెడలఁగా నెంటనే జ్ఞానసిద్ధికి మార్గదర్శకత యొదవెడినిగదా.

ఇందలి జ్ఞానకాండమున 2 వ దళమందు 'గురుభక్తి'యె సర్వసిద్ధిదమనుటకు వేదధర్ములను దీసకుఁ జేదినవిధమును 16 ట గురుద్రోహమువలని నష్టములఁ దెలుపుటకు ధౌమ్యులకడ నుపమన్యుని శుశ్రూషయు వివరింపఁబడియెను. 3, 4 లందు శ్రీదత్తావతార సందర్భ మభివర్ణింపఁబడియెను. అంత 5—10 ఆంధ్రదేశమున గోదావరీ మండలాంతర్గతమగు పిఠాపురమున నాదత్తాత్రేయులే శ్రీపాద శ్రీవల్లభులన నేర్పడినవిధమును దన్మహిమంబుం దెలుపఁబడియెను. ఇఁక 11 దళమునఁ బ్రధాన కథానాయకులగు నభినవదత్తమూర్తులు నరసింహసరస్వతులు మహారాష్ట్రదేశమందలికరంజనగరంబున జన్మించిన ప్రకరణంబు నంతగ్రంథాంతమువఱకును దత్లీలావివరణంబు నొప్పెడిని. చూచినదెల్ల బంగారమగుటతోను వాచించినదెల్ల వేద మాటతోను బ్రారంభము. బహురూపధారులై యేకకాలమునఁ బలుపురయిండ్లకుభిక్షకేగుట యొకప్రసాదలీల. ఇందొక రోగికి రుజాక్లేశంబు నొకదరిద్రుని దారిద్ర్యంబు నొకధీమంతుని బుద్ధిమాంద్యంబు నుడిపిన విధములు ముదమొదవించెడిని. వంధ్యామహిళని సదుగ్ధనుజేసిన దాశ్చర్యప్రదము. ఇఁక ముహూర్తమాత్రంబునన గంగానుజునిఁ దీర్థాటనముఁ గావింపఁజేయుటయు గతప్రాణుండైన గంగాధరాత్మజుని బ్రతికించుటయు బ్రహ్మరాక్షసునికిఁ బిశాచత్వ విముక్తియుం ద్రివిక్రమభారతికి విశ్వరూపసందర్శనము నమానుష చర్య లనతీఅనివి. రెండియు నిందు 6 వళమందు గోకర్ణ క్షేత్ర మాహాత్మ్యద్బోధక మగాగాథయు, 7న మిత్రసహోపాఖ్యానంబును మనోహరములు. 8 ట యశోదకు శ్రీకృష్ణుఁడు బిడ్డఁడయినది ప్రదోషపూజవల్లనని తేలిన దొకవిశేషము. 19 ట నౌదుంబర మాహాత్మ్యము సద్భక్తజ్ఞేయము. ఇఁక 12, 21 దళములందుఁ దేట మాటలతో నొప్పెడి జ్ఞానవైరాగ్య ప్రబోధంబువల్లనే 'జ్ఞానకాండ' మన్నందులకు సార్థక్యము.

పైనఁ గర్మకాండము విజ్ఞానామృతభాండము. ఏలన 'గర్గాదిభ్యోయఞ్' అనుపాణినీయ సూత్రసందర్భమందుఁ బతంజలి మహా

భాష్యమునందలి పస్పశాధ్యాయమున, 'ఏకశతమధ్వర్యుశాఖాః। సహస్రవర్త్మా సామవేదః। ఏకవింశతిధా బాహ్వృచ్యం। నవధాఽథర్వణో వేదః॥ ఏతావాన్ శబ్దస్య విషయః,' అనియున్నది [illegible] ద్యము. అందు సూచింపఁబడియున్న తత్తద్వేదవిభాగ వివరణ మాగ్నేయ పురాణాదులయందు లఘుమాత్రముగఁ గానుపించు [illegible] డిని. ముందింవవి యెంతటవారికిని విద్యాగర్వము [illegible] తెలుపు టలో విపులతరముగా నుదాహరింపఁ బడినవి. ఇంకఁ గర్మవిపాక మును ప్రాయశ్చిత్త ప్రక్రియయుం దీర్ఘ[illegible] వి[illegible]ములును గలదు. స్కాందాదులం దొప్పెడి భస్మరుద్రాక్ష మహిమానుభావములును గురుమాహాత్మ్యంబునిందుఁ గానుపించును. ఇంక 7, 8 లలోని స్త్రీధర్మ ములందును 12, 18 లలోని బ్రాహ్మణధర్మములందును నేఁటి[illegible] లోపములు మదికెక్కించుకొనఁ దగినయంశములు [illegible]. శుక్ర విశ్వామిత్ర పరాభవంబులు వినోదకరములు. 9 లోని [illegible] పాతివ్రత్య నిర్వహణ మద్భుతావహము. 11 వ[illegible] నూనంద సంధాయకము. అగస్త్యుని[illegible] నాగముఖులు [illegible] చిన దత్త్యద్భుతము. సావిత్రి భర్తృప్రదానము [illegible] కము. 6వ దళమునందలి [illegible] మహిమాన్వితముగను [illegible]. '[illegible] తత్త్వం గురోఃపరం' [illegible].

[illegible] నర్మము భక్తిఁ బ్రదర్శించినది. ఇందు 3 వ [illegible] బోయని లింగార్చనమందలి గురుభక్తియు [illegible] 4 [illegible] గురుభక్తి సాఫల్యంబును [illegible]. [illegible] యశ్వత్థమహిమంబును 12 వందలి [illegible]మాహాత్మ్యంబును [illegible] తారక సత్ప్రధానబోధకములు. 7 వ [illegible] పారంపర్యమును 8 లోఁ గుష్ఠనివారణ [illegible] మాతృగర్భస్థ పిండాభివృద్ధి వివరణమును విజ్ఞానప్రదములు. 6 [illegible] దలి యనంతవ్రతకథయును 13 లోని [illegible]యును [illegible] రోచితముగా 'భక్తరానాయకల్పతే' యనునట్లుండదగు [illegible] బోధయు నాముష్మికఫల సంధాయకములు. మఱియు [illegible]

పోలెకుబియ్యముతోడి భూరిసమారాధన మొక యద్భుతలీల. 2 వ మున్గిపిగిన ముదుసలికి సంతానప్రాప్తి యొదవించుటయు 3 వ మోటుం జిగిరింపించుటయుఁ దొలుతటి గొడ్డుగేదెపాడి కెనరైనవి. 7 వండలి తంతుకుని శైలయాత్ర గంగానుజ తీర్థాటన సదృశము. 10 లోని బహురూప ధారిత్వము తొలుతనే కరంజనగరమున నగపడుపఁ బడిన సిద్ధపద్ధతి.

ఇవ్విధంబున సజ్జనంబుల హృదయంబులందు భక్తిబీజంబులు నాటఁ బౌనఃపున్యంబుగాఁ దత్తల్లీలాప్రదర్శనంబుఁ గావించిన దత్త మూర్తుల సర్వసమత్వంబు జ్ఞాతవ్యంబు. "శ్లో. ధాతియస్యతు జగద్దృఢబుద్ధే। స్సర్వమప్యనిశమాత్మతయైవ। సద్విజోస్తు భవతు శ్వపచోవా। వందనీయ ఇతిమే దృఢనిష్ఠా॥" యనిపల్కిన శ్రీమజ్జగద్గురువుల యట్లీ శ్రీగురుమూర్తులును దమ్మాశ్రయించిన పెక్కురు చతుర్థుల నంత్యజుల నుద్ధరించిరని యిందుఁ దెలియఁగలము. మఱియు పిమతస్థులౌ మ్లేచ్ఛుల నాలంకారికులు "సకృత్త్రివానురాగశ్చ। తిర్యక్ష్లేచ్ఛగతోపివా" యని తిర్యగ్జంతు సాహచర్యం బొదవించుచుండ వ్యాకరణాచార్యులు 'మ్లేచ్ఛోహవా ఏషయదపశబ్దః' అని నిరసించుచుండ నీవేదాంతవేద్యులు లోకోక్తులఁ బాటింపక తమ భక్తులైనయెడ వారికిని చేదుగడ యైరనుట కొక్కనిదర్శనము చాలదా? శ్రీపాదావతారమున నిజభక్తుండై వరంబుఁబడసిన రజకుండు తద్వరప్రభావమున మ్లేచ్ఛనరపతికాఁగా నీనరహరి యాతని కపుడేర్పడిన స్ఫోటార్తిఁబాపి యిష్టపూర్తిఁగావించెఁగాదే. భేదభావములు నరమాత్రులకుఁగాని 'బింబతేజం బరమణోసురసద్మా। మంతరం కిమపినాస్తిసురాయా' మనునట్లనవద్యము నద్వయము నసంగము నఖండమునౌ సచ్చిదానందమయ స్వరూపమే తానయి యిట్లవతరించిన గురుమూర్తికి సమతగాక మఱేమి?

ఇట్టి మహోత్తమ గురుచరిత్రంబు కంటె నిహపర తారకంబు వేఱొండు గానరాదు. ఇందు విశ్వాసముతోఁ బఠించువారి కిందలి ఫలశ్రుతి యనుభవమునకు రానోను. లేదేని 'లోచనాభ్యాం విహీ

నస్య దర్పణః కింకరిష్యతి?' యన్నట్లాను. ఇందలి గురులీల లైంద్ర జాలికములనియుం గట్టుకథలనియుం ద్రోసిపుచ్చు నాస్తిక శిఖామణుల కేమిచెప్పి మెప్పింపఁగలము? 'అంగారః శతధౌతేన మలినత్వం న ముంచతి' యన వినమే? అగుఁగాక. బుద్ధిమంతు లీమాత్రము యూహిం పలేరు. ఏమన 'నాగురుమూర్తియుం దేమానవ సామాన్య దుస్సాధ్య చర్యలో యప్పటివారికి గోచరించినవి యుండవలెఁగా కే యొక్కరికి నిట్టి తలఁపు లేక యుండునా?' యనుచున్న. లేకేమి? మృతులు బ్రతుకుట వంటిది నాసికమున ... చని యోగ న సుతి నూహించిరే? శ్రీగిరి కేగినవారు మరలి రాఁజాలనిచోఁ దలఁచుకొని శ్రీశైల యాత్రింగూర్చి విశ్వసించిరే? మోదము చిగిరింపఁ జాలునట్టి కొండకా బాఁపనిఁ బరిహాసింపలేదు? కుదకు ప్రత్యక్షమును దామెట్లుగాఁగలదు దనుక నొక్క భాస్కరయ్య తెచ్చిన సోలెడు బియ్యమునఁ భూరి సమారాధనముగాఁగల దనుకొన్నవా రెవరు? ఏకాకి యొకనాఁడును లేకున్ననే యనతి కాలంబుననే యాసరస్వతులట్లు వ్రాసికొనుచుండిరి? ఆతఁడు కవియౌటఁ దనయిచ్చవచ్చినట్లు కల్పించె నని "పంచదశ" యన నచ్చోటివారి కట్టి ప్రత్యక్ష నిదర్శనములు లేకున్న నే "గామనుష్యా" దుల నామములట్లు 'గురుభట్టు' 'గురురావు' మున్నగు నామములు నిడి కొనుచుండియుందురు? ఏమున నింకనుఁ గొన్ని భావిక విశ్వాసులు నీగు ధ్రములుగా నగపడుచున్నవందురేమో! అట్లయినను నిది నిజము. తత్తచ్ఛాస్త్ర పరిజ్ఞానము దిన దినాభివృద్ధి నందినవారలకే యున్నవా గ్యములుగా నెంచఁబడిన విషయములు నసాధ్యములనుచు లేవనే గాఁబట్టి యల్పబుద్ధులమగు మానవుల మెంతటివారము? అట్టి విచారణ విషయములు వర్ణనఁ జాల కింపఁబూనుట యేల? ఈ 'కృతార్థుని కృతజ్ఞత' నవాఁ దలఁచుటయే మాకు కొన్ని బిబీలికలు బ్రహ్మాండము రెండింటి నడుమునున్న యంతరమే కాదే? సామాన్య కింక వివరింపఁ బనిలేదు. 'సముదితి గలిగిన ప్రపంచా! నమంతి గుణినో జనాః। శుష్కకాష్ఠంచ మూర్ఖశ్చ। భిద్యతే నచ నమ్యతే॥' యను యింతతో విడిచి యిందుఁ గనఁబడు భోగారికి సంబంధించినవి యగు నందలి సంధి యములనుగూర్చి దిఙ్మాత్రముగాఁ బల్కవలసియున్నది.

మొదటిదనసూయాపరీక్ష. ఇందాత్రిమూర్తులుకామాదిదూషి తులౌ మానవమాత్రులయట్ల ప్రవర్తించిరనుకో నౌనాయని తోఁప వచ్చును. కాని వారట్టి క్లిష్టపరీక్షకే కడంగి యుండనియెడల మన యీ దత్తాత్రేయుఁడే యవతరించి యుండఁడు. అట్టియెడ నీ యీ గ్రంథాలెల్ల నేర్పడఁదగిన యవకాశమే లేకపోయెడిది. కావున స్త్రీలోకమునకుఁ బాతివ్రత్యమాహాత్మ్యం బుద్ఘాటింపను దామిట్టుల నవతరించి యోగమార్గ ప్రతిష్ఠాపనముఁ గావింపను నందులకుఁ దల పడిరే కాని వేఱుకాదనుకొనఁ దగినది. ఇంక రావణుఁడు శివుని మెప్పించి ప్రాణలింగంబుం గొనిపోవుతఱి వెన్నుండాలని వంచింపఁ బన్నిన పన్నుగడయు నక్కఱణి నొక్కకొమ్మువేల్పు గావించిన టక్కరి తనము నధునాతన విమర్శనార్హములు గావచ్చును. కాని యట్లభివర్ణించుట యందలి రుచి పురాతన కథాశ్రోతల కెఱుక. మఱియు వింధ్యాద్రి యగస్త్యులకు సాష్టాంగ ప్రణామంబుఁజేసి యుం డెనా యని శంకించుకంటె నదియు 'గురుభక్తి' ప్రబోధకముగానే గ్రహించుటమేలు.

ఇట్లు పాఠకులిందలి ధర్మమర్మములను దెలిసికొని యథాను కూలముగాఁ బ్రవర్తింపఁదగుదురు. ఏది యెట్లున్నను గ్రంథసార రూపమౌ 'గురుభక్తి' మాత్రము సర్వమత సమ్మతమౌట నఖిల ప్రజానుష్ఠేయంబయి యిహపర సాధకంబయ్యెడు. ఇఁక, గుణాలం కార శ్రీకృత పరికరంబగు భావవిభవంబిందులేకున్నను 'తంసంత శ్రోతుమర్హంతి। నదసద్వ్యక్తి హేతవః॥' అను శ్రీకాళిదాసోక్త్యను సారముగా సహృదయు లిద్దానిం బరామర్శించి యిందలి గుణలేశం బుం బరిగ్రహించెదరుగాత.

శా. ఈనావందన మందు నేతఁ డిదివ్రా ♦ యింపం దరింపించుచుం ।
దానే శిష్యుల శ్రీనివాసులనొ ప్రో ♦ త్సాహంబుఁగావించుచు ।
న్నే నేనాఁడుఁదలంపకున్నఁ బోసఁగిం ♦ చె న్మద్రణంబట్టి బ్రి ।
హ్మానందాఖ్యునకు న్యతీంద్రున కన ♦ న్యప్రాప్త సత్కీర్తికిన్॥

నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రి.

॥ శ్రీ గురవేనమః ॥

శ్రీవాసుదేవానంద సరస్వతీయము.

శ్లో. సర్వభూతస్థమాత్మానం। సర్వభూతానిచాత్మని।
ఈక్షతేయోగయుక్తాత్మా। సర్వత్రసమదర్శనః॥

దక్షిణ హిందూస్థానమందలి బొంబయిరాజధానిలోఁ జేరిన మహారాష్ట్రదేశములోని కొంకణప్రాంతమున సావంతవాడీ సంస్థానమున కనతిదూరంబునందు 'మాణగాం' గ్రామమునఁగల కరాడీ బ్రాహ్మణులలో ఋగ్వేదశాఖీయు లాత్రేయసగోత్రికులు 'టెంబే' యను నామకులు హరిభట్టనామాహ్వయులు విద్వన్మణులొప్పిరి. తత్తనూభవుఁడు గణేశభట్టు. కోడలు రమాబాయి. "తపోభిర్జాయతేశూరః॥ సహస్రేషుచపండితః।" అనఁదగిన తద్గర్భశుక్తి ముక్తాఫలాయమానులీ 'వాసుదేవులు.' జననము సాధారణశకము 1854 సం॥ సరియగు యానందవత్సర శ్రావణ బ. ౫. 'పుట్టుపుట్టఁగనే పరిమళించు' నన్న చందమున నీతఁడు మాతాపితలయెడ భక్తిభావముఁ జూపుచుఁ దానిం జేతఃప్రీతిదమౌభాతిఁ బ్రాథమికవిద్యఁగఱచె. అంత గర్భాష్టమమున నుపనీతుఁడై తదాదిగ సకాలసంధ్యాగ్నికార్యములు నిర్వర్తించు కొనుచు 'విష్ణుభట్టు జకడిదే' యను గురువరుని కడ వేదాధ్యయనంబునకుం గడంగి మధురస్వరముగ సంహిత యంతయుఁ బన్నెండు వర్ష ప్రాయముననే సంపూర్ణముగఁ బఠించెను. ఇతనికి శాస్త్ర తయు నందఁగలిగెను. ... దత్తాత్రేయ పరిచర్య ... యోగవిద్యాసంబుఁ ... బడయుచుండెడివాఁడు. ... దించుకొని శాస్త్రపరిచయమును గలిగించుకొనియె. ... నుండియె యధ్యాపకతయుం బురాణకాలక్షేపమును ప్రారంభము.

అట్టియెడ నీతఁడేకాంతముగ ... దయ యుంటంబూజింపఁ బడుచున్న గురుచరిత్రను నియమముతో నిత్య పారాయణ మొనర్చుచు ... లయెడ పృథక్ భక్తితో మెలఁగఁ జొచ్చెను. ఒకసంవత్సర మట్లొనర్ప శ్రీదత్తమూర్తి స్వప్నం

బున సాక్షాత్కరించి కొల్హాపురీప్రాంతమందలి నరసోబావాడిలోనున్న శ్రీగోవిందస్వాములవారి ద్వారమున నిజమంత్రోపదేశంబుఁ బడయ నాజ్ఞయిడినట్లు తన్మనంబునకుఁ బొడకట్టెను. వెనువెంటనె వాసుదేవధీమణి యట్లొనరించి దీక్షనూని పురశ్చరణంబును గావించి మంత్రసిద్ధి నొందఁగలిగెను.

ఈవాసుదేవశాస్త్రి బాల్యవివాహంబొల్లక వింశతివర్షపూర్తి యైనవెనుక గార్హస్థ్యంబునం జొచ్చెను. తత్సతియైన యన్నపూర్ణాబాయి 'పతిరేకోగురుస్త్రీణా' మను నార్యోక్తిననుసరించి శుద్ధాంతఃకరణంబుగలిగి మెలంగిన మహాపతివ్రత. తద్భర్త తాఁబారాయణమొనర్చు గురుచరిత్రంబునందలి కర్మకాండము తుది నుదాహరింపఁబడిన బ్రాహ్మణధర్మములనెల్ల సక్రమముగా ననుష్ఠించుచు శాంతముగాఁ గాలముఁ బుచ్చుచుండిన నైష్ఠికుఁడు.

ఒక్కెడ నాతండు నరసోబావాడినుండి స్వగ్రామమునకు మరలుచు శ్రీదత్తప్రతిష్ఠఁ గావింప సంకల్పించినంతనె 'కాగలుగాం' అను నూర నొకశిల్పి తారచించిన దత్తవిగ్రహమును దెచ్చి సమర్పించెను. అంత నయాచితముగాఁ జేకుఱిన ద్రవ్యము నాతనికి సమ్మానరూపమున నొసంగి యద్దానిని 'మాణగాం'కుఁ గొనివచ్చి యచ్చో స్వభానువత్సర వైశాఖ బ ౫ నాఁడు భక్తిశ్రద్ధలతోఁ బ్రతిష్ఠించిరి. నాఁటినుండి నేఁటివఱకు నట నిత్యధూపదీపనైవేద్యములు సక్రమముగా జరుపఁబడుచున్నవి.

ఇట్లు శ్రీదత్తానుగ్రహపాత్రుఁడైన వాసుదేవ సుధీమణికి "యాలోకద్వయసాధనీ తనుభృతాం సాచాతురీచాతురీ" యనఁదగిన బుద్ధివికాసమేర్పడియుండెను. అయినను 'హీనసేవానకర్తవ్యా, కర్తవ్యో మహదాశ్రయః' అని యాతఁడు తారణప్రభృతిగా నరసోబావాడిలో శ్రీగుర్వారాధనంబుఁ గావించువాఁడై 'పరోపకారార్థమిదం శరీర'మ్మను నది సార్థక పఱచుచు నేనేండ్లు కడపెను. ఆర్తులయి తనను జేరినవారికి భవితవ్యం బెఱింగించి పీడానివారణోపాయంబులం దెల్పుచుండెను. ఆధిబాధితులను మంత్రయంత్రసాధనంబులవల్లఁ

గడతేర్చుచుండెను. న్యాయపీఠికలను సుతర్కభూయిష్ఠ సభంబులం ద్రొక్కించి గట్టెక్కించుచుండెను. కర్మాసక్తులచే వైశ్వదేవాది కర్మంబు లనుష్ఠింపఁ జేయుచుండెను. ఉపాసనాభిలాషులకు సుసిద్ధ మంత్రరాజంబుల నుపదేశించి పురశ్చరణం బొనర్చించు చుండెను. యోగ మార్గాపేక్షకులకు సమాధినిష్ఠగలుగ షట్క్రియా సహిత ప్రాణాయామ పురస్సర ఖేచరీ లంబికాది సాధనంబులం గఱపు చుండెను. ముముక్షువులకుఁ బ్రస్థానత్రయము భాష్యముతో గూడ బ్రహ్మనందీయము మున్నగు సుప్రసిద్ధ గ్రంథములందలి గూఢార్థంబుల గరతలామలకంబుఁ గావించుచుండెను.

శ్లో॥ తస్మాదసక్త స్సతతం । కార్యంకర్మ సమాచర। అసక్తో హ్యాచరన్కర్మ। పరమాప్నోతి పూరుషః॥ అనుసక్తుఁడవై గీతాశాస్త్ర యోగిక హృదిని వైరాగ్యబీజ మంకురం బొనర్చినయాత సద్యోగి నొక శిశు వుదయించి కొలఁదిదినాలు పెరిఁగి మరణమునొందెను. శుభాశుభ పరిత్యాగియగు నాకర్మయోగి కేమి హృదయ వేదనయగును? కాని పాపమాతని సతీమణి పుత్త్రశోకాగ్ని నొందఁ జొచ్చెను. భర్తయామెకు హితంబు నుడువుచు మతిపటిమ లింపఁ దీర్థయాత్రలకుం గొంపోయెను. వారు పండరీపురమార్గంబున గోదావరీతీరస్థితంబగు గంగాఖేడమునఁ జేరిరి. అచ్చోనుండి యీర్యనపూర్ణాంబ గారికి రోగమధికమయ్యెను. అందులకు వాసుదేవపండితు లింతయుఁ జింతింపలేదు. తదౌర్ధ్వదైహికవిధులు సక్రమముగా నెఱపినంతనే, సాధనచతుష్టయసంపత్తియుమరి 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' యనుఁదగిన యుక్తి కారుటచేఁ దురీయాశ్రమగ్రహణంబుఁ గావింప సంకల్పించిరి.

అందులకై యుజ్జయినికిఁ బోయి యట నారాయణానంద సరస్వతీస్వాములవారివద్దఁ గ్రమసన్యాసము గ్రహించి దండకమండలములను బ్రహ్మవ మహావాక్యోపదేశంబునంది, 'శ్రీవాసుదేవానంద సరస్వతీస్వామి' యని యోగపట్టము నందఁగలిగిరి. బ్రహ్మచర్య గార్హస్థ్యంబులందలి వీరియాచరణము లోకమున కెట్లాదర్శప్రాయమయ్యెనో యట్లె తద్యతిత్వము నొరులకు మార్గదర్శక మనఁదగ్గది.

పెక్కేల? తురీయాశ్రమధర్మ నిర్వహణంబు సక్రమంబుగాఁ బచరించిన సుచరిత్రుల పరిగణనమున నీపరివ్రాజకోత్తములు 'కనిష్ఠికాధిష్ఠితులు' కాఁగా, 'ననామికాసార్థవతీ బభూవ' యనవలసినదే. ఎట్లనఁ దురీయంబునఁ దాముమెట్టినది మొదలుగా దేహత్యాగం బొనరించు దనుక శిష్టాచార సంపన్నులగు ముప్పూరు బ్రాహ్మణోత్తముల యిండ్ల భృంగన్యాయమున మాధుకరంబు సేకరించు చుండిరేకాని యేనాఁడు నేకాన్న భిక్షఁ గావించి యెఱుఁగరు. సర్వదా నదీతీరస్థితములగు పల్లెలయందుఁ బర్యటనం బొనరించుచు దురాచార దూషితములయిన పట్టణాల నడుగిడనొల్లకుండిరి. మఱియు గురుదత్తములయిన దండకమండలముల నేనాఁడును విసర్జింపకుండిరి. బహువిధసౌకర్యము లేర్పడియున్న యీ 20 వ శతాబ్దమున నెందఱో భక్తులు పూవులలోనుంచి యూరేగింప సంసిద్ధులయియున్నను వానేవాహనము నొల్లక తుదకొక్క శకటమునఁగాని ధూమశకటమునఁగాని యధిష్ఠింపకయ పాదచారియై యాసేతుబ్రహ్మావర్తము నఖిలతీర్థక్షేత్రంబులన్మెట్టిన సత్సన్యాసిని వేఱొక్కనిం జేర్కొనఁ జాలుదుమే? ఇంక నీసంయమీంద్రుని నియతప్రణవానుష్ఠానంబును నిత్యగీతాపారాయణంబును నిరంతరశ్రవణంబును బ్రశంసార్హములు.

వీరగపఱచిన యద్భుత మహిమంబులు నెన్నోకలవందురు. అయ్యేమహత్త్వంబులం దెలిసిన పెక్కురార్తులును జిజ్ఞాసువులును వీరినాశ్రయించు చుండెడివారు. తమయనుష్ఠానమునకు భంగకరమగు నీజనసంఘము నొల్లకయు శ్రీదత్తాజ్ఞానుసారము సహసభావంబునఁ గాదనక లోకోపకారముఁ గావించి యుద్ధరించు చుండెడివారు. వీరు చాతుర్మాస్యలఁ గడపిన యాయాప్రదేశంబులం బెక్కెన్ని యో యుద్గ్రంథముల నిర్వహింపఁజాలిరి. ఏవి రచించిన, శ్లో. కృష్ణే కృష్ణతనో మనోహరకథే నాథేశ్వరి ప్రార్థయే। దత్తం దత్తవరం ప్రపన్నయు పరం నాతోవరం త్వర్థయే। అన్యం యోటతి తేతటేనట ఇవానేకాంగనారీహరి। స్సంసారారి గరిందమశ్శమ పరస్సానూద్య ఆత్మాపరః॥" అన్నట్లు శ్రీదత్తభక్తి ప్రతిపాదకములే పెక్కులనుటకిట దిఙ్మాత్రం

బుగఁ దెలుపఁదగినది. ద్వారకలో ద్విసహస్రి గురుచరిత్ర వ్యాఖ్యానమును, ఉజ్జయినిలో మహారాష్ట్రభాషా దత్త మాహాత్మ్యంబును సంస్కృత దత్త పురాణమును, బ్రహ్మావర్తమున [illegible] దీనము 1905 లో మన యీమూలగ్రంథము గురుసంహితను, [illegible] తీరస్థిత సంధ్యా మంటపమునఁ దమ [illegible] స్వీకరించిరి. సంస్కృతములింకఁ గుమారీశిక్షా కృష్ణాలహర్యాదుల [illegible] శ్లోకఘటితములును బ్రహ్మసూత్ర వృత్త్యాది [illegible] వ్యాఖ్యానములు నుంగలవు. పెక్కేల? తత్కృతంబగు [illegible] మంత్రగర్భిత దత్తాత్రేయాష్టోత్తర శతనామస్తోత్రంబొక్కటియే తత్ప్రతిభావిశేషంబును సహస్రముఖంబులఁ దెల్పఁజాలెడిని.

ఈ కవివతంసులు శ్రీకృష్ణాలహరి [illegible] "శ్లో॥ పరిక్రాంతా దేశా భగవతి చరిత్రా [illegible] కృష్ణాని వపుషో [illegible] స్తిమదమశా" యనుచు 1908లో [illegible] మా మచిలీబందరు మార్గమున [illegible] చాతుర్మాస్యఁగడపి, 'శ్రీకృష్ణాలహరి' నటఁ బూర్తి [illegible].

ఈ మహనీయులు [illegible] గోదావరీ [illegible] గావించి శ్రీపాద శ్రీవల్లభ [illegible] పీఠాపురంబును [illegible] ర్శించి మఱలు [illegible] నాంధ్రదేశమున నెల్లూరు మున్నగు ప్రదేశములందు దత్తాత్రేయ ప్రతిష్ఠలఁగావింపఁజేసి [illegible] జేయుచున్న శ్రీగురుసంహితా [illegible] శ్రీ శ్రీ బ్రహ్మానంద సరస్వతీస్వాములవారి ప్రస్థానమున [illegible] పురమందలి శంకరమఠంబున శ్రీదత్తపాదుకలను [illegible] ప్రతిష్ఠించిరి. తదనంతరంబున శ్రీ శృంగగిరిలో శ్రీజగద్గురు [illegible] శ్రీసచ్చిదానంద శివాభినవ నృసింహభారతీస్వాములవారి [illegible] లను గోకర్ణాది క్షేత్రంబులను [illegible] గాలముఁబుచ్చిరి. 1913 సం॥ లో నర్మదాతీర స్థితంబగు గరుడేశ్వర క్షేత్రమున వారుండఁగా శృంగగిరినుండి శ్రీ బ్రహ్మానంద [illegible] స్వాములును [illegible] సిద్ధుండి

పూర్వోక్త బ్రహ్మానంద సరస్వతీ స్వాములు నటఁజేరి తత్సన్నిధిని సత్కాలక్షేపములతోఁ జాతుర్మాస్యనుగడపిరి.

ఆనందవత్సరమున జన్మించిన యీ యానందనిలయులు తుద కానందాబ్దంబుననే దేహత్యాగంబుఁ గావింపనెంచుతఱి హారిద్వారంబునుండి శ్రీ బ్రహ్మానందస్వాముల రావించిగరుడేశ్వరమున నెల్లూరి మఠమునందట్లు శారదా శంకర దత్తాత్రేయ విగ్రహప్రతిష్ఠలఁగావింప నాజ్ఞయిడి సంపూర్ణప్రాజ్ఞతతో ది 8-7-1914 ఆషాఢబహుళ ప్రతిపత్తున సౌమ్యవాసరమున బ్రహ్మీభూతులయిరి. శ్రీ శ్రీ బ్రహ్మానంద సరస్వతులును దదాజ్ఞానుసారముగా 1916 లో నటఁ దత్ప్రతిష్ఠలఁ గావింపఁజేసి యచ్చో నిత్యపూజలు నెఱపుచు నిరతాన్నప్రదాన మొనరించుచుండునట్లేర్పాటుచేసి కృతకృత్యులైరి. బ్రహ్మీభూతస్వాముల శిష్యవరేణ్యులు తచ్చరిత్రంబుఁ బ్రచురించి లోకోపకారముఁగావించిరి. అందీ వాసుదేవయోగీంద్రుల యత్యద్భుతలీలా విశేషాదికము లనేకములు గాననయ్యెడు.

ఉ. ఏతఁడు బ్రహ్మచర్యమున◆నే నిగమాగమవేత్త యాచు గే ।
స్థైతనరం దితిత్తు వనఁ ◆ద్వ్యక్తఫలాప్తి గురూక్తకర్మియై ।
పూతచరిత్రము న్యతితఁ ◆బొందెనొ యాతవి 'వాసుదేవ' వి ।
ఖ్యాతుని యోగమార్గము జ◆గమ్మున దీనఁ దిరమ్ముగావుత౯ ॥


బందరు
శ్రీముఖ వైశాఖ బ గౌ
భానువాసరము.

సంధీవి ధేయుఁడు,
నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రి.



శ్రీగురు సంహితా రచయితలు

శ్రీవాసుదేవానంద సరస్వతులు.



గ్రంథావిష్కరణ ప్రేరకులు

శ్రీ బ్రహ్మానంద సరస్వతులు.




శ్రీ మేధా దక్షిణామూర్తయే నమః

శ్రీ గురుదత్తసరస్వతీయము.

ప్రథమభాగము

—(అవతారిక.)—



మేధాన్విత దక్షిణాస్య పద రా
జీవైకభృంగంబులై
స్వాధీనస్థను వ్యక్త సేర్పులను
పూతాత్ములన్సద్గురుం
తాపూత స్మరణోత్తమున్స్మితను సం
ధ్యానింతు నాగ్రమున్
ల్లాభ్యాయోమాంగమధ్యప్రదక్షిణమున ని
త్యంబు న్నివాసంబుగాన్.

మ. పరిపూర్ణంబున్నయం ప్రకాశమున్సృజింపం జేయం దేఁ దీపమ్మునై
ఘోరమజ్ఞాన తమః ప్రదీపమయి బు ◆ ద్ధ్యాత్మన్నిరోగేము సే
పరమోత్కృష్టము బ్రహ్మతేజమది సం ◆ భావింతు నెల్లప్పుడున్
తిరమాస్యంబిడిగా మదిన్నిలిపి సం ◆ ధ్యావందన ప్రక్రియన్.

శా. ధ్యానింతుం దొగలందిగు ల్సుగములం ◆ దాన ప్రయుక్తుల్ స
న్మౌని ప్రాగ్భయ ప్రభు ధారహితుని ◆ స్వప్నస్థ సంగోత్తమా
త్మానందు న్నగు సంహితాగ్ర్యతిని గీ ◆ తాపాంగు వ్యాసుఁడ
వానందాఖ్య సరస్వతీ కపిశితన ◆ ద్వ్యాకాగుహాసాగరున్.

తే. గురుచరిత్రముఁ దెలియఁగఁ ◆ గోరి యిట్టి ।
మతివిగో యిదె తత్త్వద ◆ గతి తెలుఁగతి ।
సురితులై తగ ! బుద్ధిని ◆ గొడ్డువిద్య ।
శ్రుతులచే గాలితప్పు పెన్ ◆ గతులు డెప్పుడు.

క. శ్రుతిరూపిణి శ్రీకృతిధారిణి మతిహీనుఁడనైనను బోనిమ్ము ◆ నాదిగిను నిమ్ము
చతురాననసతియై మా ◆ నతినీపదమానపన్ము ◆ నవమంగదమ్మా.

క. ముందెన్నఁ డెఱుఁగకున్నను ।
గ్రంథంబిది తెలుఁగుసేయఁ ♦ గడఁగితి మాటన్ ।
మందతయుడిపిన బ్రహ్మా ।
నంద సరస్వతులకివ్వె ♦ నతులర్పింతున్ ॥

తే. గురుల కెఱఁగి ప్రాక్కవుల వా ♦ గుఱుఁదలఁచి ।
సుకవివర యశస్సౌధముల్ ♦ సిరములైన ।
గ్రామ్యకువిమర్శకాళిని ♦ గననకిత్తి ।
కృష్ణమార్జాల కబళన ♦ క్రియకువిడుతు.

శా. చిత్తైజంబు క్రియాన్వితంబవతరిం ♦ చెన్ శ్రీహమూర్త్యంగమున్
లత్త్రాత్రేయగురూత్తమాఖ్యఁగొని త ♦ త్సంబంధచారిత్రియున్
న్వృత్తిస్ఫూర్తినిఁ బఠించిన న్వినిన ల ♦ భ్యంబౌ ననాయాసము
చిత్తంబందెది కోర నద్ది ఫలసం ♦ సిద్ధింబ్రసిద్ధంబు నాన్.

ఉ. సాధకమానృసింహకథ ♦ జ్ఞానముఁ గర్మము భక్తి నేర్ప గం
గాధర పుత్త్రికర్తృకము ♦ న న్నురనాగ్గురుసంహిత న్యశ
శ్శ్రీదము వాసుదేవకృతి ♦ శ్రీగురుదత్త సరస్వతీయమున్
శ్రీధరఁ బూరుషోత్తమ క ♦ విత్తున దోమ్ కృతి [illegible] సరస్వతీ ।

ఆ. ఈఁగవల్లఁదేనె ♦ హేయమను తని మున్ను ।
మనఁటెఁగవ్వురంబు ♦ నంటరాని ।
కాకవిత్తనుండి ♦ కలుగు పూజ్యావస్థ ।
గరిమసరసకావ్య ♦ వరదింగనుక.

తే. వరశ్రీకృష్ణతుపునఁగొను ♦ బగిది నాడు ।
పలుకు లెటులున్న నిందలి ♦ బ్రహ్మగుణము ।
నానఁడీ పూరుషోత్తముల్ ♦ జ్ఞానదంబు ।
గామదంబైన ధేనున్న ♦ గదగఁగయిదె.

క. వైదిక హారితసగోత్రుఁ ।
నా దెల్లకులీన దక్షి ♦ ణామూర్తిమునిఁ ।
న్పాదంబులు గురులనుచున్ ।
నోన్నదంబౌ గ్రేపుఁగడియు ♦ మొదనొదన్పగన్.

శ్రీ గురుదత్తసరస్వతీయము.

కథాప్రారంభము.

జ్ఞానకాండము — ౧ దశము.

గంధర్వనగరమున శ్రీ నృసింహసరస్వతు లను మహాత్ములు గలరు. తన్మాహాత్మ్యము లోకప్రసిద్ధము. వారియందు శ్రీదత్తమాహాత్మ్యము కలదని విని ప్రజలు దూరదేశములనుండి వచ్చి సేవించుచుందురు. అందువలన దర్శనార్థులకు వెనువెంటనె పుత్రకళత్ర లాభమును ధనధాన్యాది సమృద్ధియుం గలుగుచుండును. తత్పాదుకా దర్శనమునను సంకల్పమాత్రమునను బహుసార్థసిద్ధి యగుట యుం గలదు.

నామధారకుఁ డను నొకవిప్రుఁడు తత్పాదాబ్జ సందర్శనోత్సాహియై యిలువెడలెను. అతఁడు చింతాకులిత మానసుఁడై "యెట్లయినఁ బూనినకార్యము నిర్వహింపవలెను. లేదా తనువు విడువవలెను. శ్రీగురుప్రసాదము నొందనిది జడమగు నీదేహము వలనఁ బ్రయోజనము లేదని కొని నిర్వేదముతో నాఁకలిదప్పులు మఱచి గురుచరణ వనజాత స్మరణం బొనరించుచు నిట్లని వితర్కించెను. "దేనివలన దైన్యమడంగునో యట్టి నీనామచింతనమున నామంతనమునఁ గలచింత లేలా యొసఁగదు? నాయెడ దైవము ప్రతికూలమనిన నీపదభక్తిం గలలాభమేమి? నేను హీనుఁడనన్న నినుము కనకము కాఁగలదని వినమా? అట్టి పరుసమంటిన యినుమునఁ గావలదా? పాపాత్ముఁడనన్న నీనామమే పాపతాపనోదకముగదా. ఇట్లని నమ్మి భజించు నాకింక భయమేల? ఓ గురుమూర్తీ! సర్వభూత దయామయా! నా మొఱ లాలించి సాక్షాత్కరింపవే" యని దత్తాత్రి

కతో శ్రీగురుస్తవమొనరింపఁ గడంగి తత్కృపాప్తికై పాండురంగ గణనాథులకును శ్రీశారదాదేవికిని మ్రొక్కులిడెను. వెండియుఁ గలఁగిన తలఁపున నిట్లు స్తుతికావింపఁ దొడఁగె; “శ్రుతిస్మృతులు కలియుగమున శ్రీగురుమూర్తిని నిన్నే త్రిమూర్తినిగాను సద్యఃఫల దాయకునిఁగాను జెప్పుచున్నవి. ఓకృపానిధీ! శ్రీ నృసింహసరస్వతీ ప్రథితాహ్వయా! భక్తులకుఁ దోవఁజూపెద వనికదా నిన్ను భ్యర్థించుట? దీనబాంధవా! త్రిగుణాత్మకుఁడ వగునీవొక్కఁడవే నాశములేని మూలకారణమవు. కాన సంకటమువాపి భక్తులఁ బాలించెదవు. ఓయి దయాసాగరా! యతిశేఖరా! చంచలమగు నామనము సాత్త్వికమగు భక్తియందు నిలుకడఁగనుటలేదు. సత్వరముగవచ్చి నాయందు శాంతిఁగొలుప వలయు. రోదనమొనర్చు పసికూనను దరిఁజేర్చి బుజ్జగించు జనయిత్రిమాదిరి నాదరింపవే. తల్లివైనను దండ్రివైనను నేస్తమవైనను నీవేకదా. ఓయి సంయమీంద్రా! నీవేమాకులదైవతమ వనునిరూఢితో నిన్నే దిక్కుగా నమ్మి కొలుచువాఁడను. సరస్వతియను నీనామముచే సకథీనుఁడ నైతిని. నీయాశ్రితునికింక దైన్యమేడ? హైన్యమేడ? దయాబ్ధీ! భక్తవత్సలుఁడ వని పేర్మిఁగన్న నీవుదయదప్పకుము. త్రిమూర్తీ! విశ్వపాలకుఁడవు నీవే సురలకును దాతవుగదా. గురూత్తమా! నినువీడి నేనింకెవ్వరి వేఁడుదు? నాకుఁ బరదైవతమవగు నీవుగాక దాత వేఱొకఁడగునా? ఆమ్నాయములు నిన్నేరక్షకునిఁగాను సర్వజ్ఞునిఁగాను జెప్పుచున్నవికదా. సర్వసాక్షిత్వ లక్షణుఁడవగునీవు నన్ను పేక్షింపఁదగదు. కాకున్న నాలోచన మేమిటికి? క్షుధితుఁడనని యెఱుఁగవా? నాయనా! నాస్థితి యెఱిఁగియు నెట్లోపమి? ఆఁకొని రోదనముసేయుచున్న తనబిడ్డను దల్లిచూచి యూరకుండఁగలదా? నేనేమియు నీకీయనైతి ననియా?

తే. బలికి స్వారాజ్యమొసఁగితి ♦ పడసిపుడమి ।
సనిన లంక విభీషణు ♦ నడిగియిడితె ?

యద్భుతవిపద మందింప ♦ నందితేమి?।
ధాత్రి నిఃక్షత్రియము చేసి ♦ [illegible]?

ఇంక ననేకము లేల? పోనిమ్ము. ఇ[illegible]మన్నను సర్వ[illegible] కుండవగు సాక్షాత్ లక్ష్మీనాథుండ వగు నీవేక? [illegible] దోమవంటి దరిద్రుండను బరాధీనుండను నేనెద? [illegible] బిడ్డండు తనతల్లి [illegible] పాలి[illegible] [illegible] చిన నాజనని తననిసుంగున [illegible] నా? అట్లు నే నీనాము. [illegible] యటుండఁ బ్రతిఫలము [illegible] దాతయా? ఇత్తమన్న సత్ప్రవర్తన [illegible] నెట్లు పాలించుచున్నాఁడవోయి? [illegible] నాకోరినది తీర్పవలె నా? [illegible] గ్రణి కానేర్చునే?

తే. జలదములు కూపములవింపు ♦ [illegible]।
ఘనులు దాసుని సేవను ♦ గోరఁజూతురె?
మొదిరెయుకొని చేయునది దాస ♦ [illegible]
సేవ్యసేవకులం దీగి ♦ చెప్పఁదగినా.

అదియటుండ నా ప్రార్థన [illegible] [illegible] బాలుండనుగదా. [illegible] చుంట సుప్రసిద్ధమే యగును. [illegible] వలదే? కాదందేని [illegible] ఋణస్థైన నాద్వార [illegible] సద్భక్తి [illegible] వేని సత్పురుషులతో [illegible] రాఁబట్టుకొనవలయుఁ గాన. [illegible] నీసనాతన సేవకు నెడ నింత [illegible] [illegible] భక్తి గలవారి యందుండిన నుండఁదగున్నగ దాసుని [illegible] మానుని కుండునని కోఁ దగునా? భక్తవత్సలా! [illegible] దైత్యుల వలని బాధలొందిన నీభక్తుండగు ప్రహ్లాదుని [illegible]

మొత్తందనము వ్యక్తమయ్యెనాయె. నీవాఁ డొకవేళఁ దప్పుచేసి నను సైరింపవలసి యుండఁగాఁ గఠినతవహింప నెట్టులుండెడిని? అపరాధి ననికొని మనమునఁ గినిసితివో యనికొనిన బాలుఁడను. పొల్లులాడినను బాటింపరాదు. బిడ్డ తొడపైఁ గూర్చుండి దుర్భాష లాడినను దెబ్బవేసినను గూడ సాధారణముగాఁ దల్లి లాలించునే కాని కోపించునా? పరమాత్మవు నీమాట యింకఁ జెప్పనేల? అయిన నేనేమితప్పు చేసితినని పలుకవో చెప్పవైతివే! కానిమ్ము నేనో బిడ్డఁడను. నీవో నాజనకుఁడవు. ఎప్పుడైన బిడ్డనిపైఁ దండ్రి కోపించినఁ దల్లి గారవించును. తల్లి కోపించెనని వెతనొందఁ దండ్రి యాదరించును. తల్లియుం దండ్రియు నీవయైతివి. ఇపుడు నీవే యలుకఁ జెందిన నేనెవ్వరితోఁ జెప్పికొందును? దీనవత్సలుఁడ వగు నీవే నన్ను దయఁజూడవలయు. ఓయనాథనాథా! నీపాదముల పయింబడిన దిక్కులేని యీదీనబాలకుని రక్షించితీరవలెను. కృపాళూ! దీనులఁ గాచెదవని శ్రుతులందు విశ్రుతమగుఁగదా. అట్టినీవు నేనెంత విలపించినను జెవినిడవేమి? నాయీదీనాలాపములు రాలనుగూడఁ గరఁగింపఁజాలునే! నీకారుణ్యమెల్ల మాయమై యింతవిమనసత్వ మేర్పడనేలకో! నిన్నుఁ గరుణాకరునిఁగా లోకులెంచునది నిజమే నిప్పటికైనను నాయెడ దయఁజూడవే!" యని యాతెరువరి ధ్యానించుచు నొకతరువుదరిం బడిమూర్ఛిల్లెను.

అంత వెనువెంటనే కృపాంభోధియగు సద్గురునాథుండు గోవు నిజవత్సముం బ్రేమమీఱఁ జేరుపగిది నాతనికి స్వప్నమున సాక్షాత్కరించెను. నామధారకుండును వచ్చినగురువరుం జూచి చెచ్చెర సాష్టాంగదండప్రణామం బాచరించి యాతని కాలుదోయికి మ్రొక్కి తత్పదరజము నిజశిరంబునఁ దాల్చి యానందబాష్పములొలుక గంధపుష్పాక్షతాదులతోఁ బూజించి నిజహృదయాబ్జపీఠమున నయ్యాకారాను నుపవిష్టుం గావించికొని పరమామోద భరితుండయ్యెను.

జ్ఞానకాండము — ౨ దళము.

నామధారకుండు మొలఁకువఁగని దిక్కులు పరికించి విస్మితాంతరంగుఁడై తననొసట భస్మములఁది శాంతిగొలుపు హస్తమస్తకసంయోగము కావించినట్లు కాఁగలఁగనినరూపు మదికిం దెచ్చుకొని యాపులితోలుగప్పి బూదిఁబూసికొన్న జడదారిని మఱిమఱి ధ్యానించుచుం బోయిపోయి యగ్గిరూపమే కాల్చి యున్న యొకయోగిసత్తముం బొడగనెను. అతనికిఁ బ్రణమిల్లి "ఓయి కృపాంభోధీ! నాకుఁ దల్లివియుం దండ్రివి నీవసుమ్ము. అజ్ఞానాంధకారాబ్జబాంధవుఁడవు నాత్మజ్యోతి ప్రకాశరూపుఁడవు సిద్ధయోగివి నిన్ను దర్శించినమాత్రముననే విగతపాపుండనైతి. వేదన నొంది యున్ననాకు నీవే దరిఁజేర్పనాదరువు. స్వామీ! మీరెటనుండి రాక? తమనామమెయ్యది? నెలవేయది? సెలవీయవేఁడెద" నను. అందులకాతండిట్లు బదులుపలికె. 'నేను సిద్ధుఁడను. యోగిని. భూమిపై నయ్యయి తీర్థముల సేవింప నిచ్చగలవాఁడను. పేర్కొఁగన్న శ్రీనృసింహసరస్వతులు మాకు గురువులు. వారుండునది భీమామరజాసంగమ ప్రాంతమందలి గంధర్వనగరము. వారు జగమునఁగల నిజభక్తుల నుద్ధరింపనవతరించిన త్రిమూర్త్యవతారపురుషులు. యోగులు సంసారార్ణవతారకయని యాతనిని వెదకి ధ్యానించుచుందురు. అగ్గురుండును కృపాసింధువును భక్తబంధువునై యి నిజాశ్రితులకు సకలాభీష్టములొసఁగి ముదమునఁగాచును. తద్భక్తులు దైన్యమెఱుఁగరు. వారి యిండ్లు నిండుగ గోధనధాన్యాది సంపదలతో నిండియుండెడి' నని వక్కాణించెను.

నామధారకుం డాతనిపలుకులు విని యిట్లనియె. "అయ్యా! నేనును శ్రీగురుధ్యానైకపరుఁడనే. వారి బిరుదనామములను యశస్సు నిట్లు వినియుంటిని. కాని వంశపరంపరాగతమగు [illegible] మొత్తుకొన్నను గన్నతి కానఁడయ్యెనే. బోధింపుఁడు. మీతోడి సాంగత్యము నన్నుఁ గడతేర్ప నేర్పడెను. గురుప్రసాద మొదవమికిం గతంబేమొకో నానందియుమువాయ సెలవీయఁగోరెద' నన

వుడు సిద్ధుండిట్లు బదులువలికె. "బాపఁడా! సావధానమనస్కుఁడ వయి యాలకింపుము. భక్తవత్సలుండగు సద్గురుండెల్లెడ దయను గురిపించుచుండెను. తత్కృపాప్తిని దైన్యమొదవను. దాస దేవతలె వశపడుదురు. అది కలికలుషాపహమునాయె. అట్టి గురు భజనమున నింక దైన్యమందుటేమిటికి? నీచేతంబు సంశయాన్వితంబు గావలయు. కావుననే సంకటోపేతంబగుచున్నది. శ్రీగురుమూర్తినే త్రిమూర్తి స్వరూపునిఁగా దృఢమతి నెంచి తదేకభావమున భజించిన నభిలేష్టము లొడఁగూడెడిని. హరిహరులలిగినను గురునియందను వెఱపుండదు. కాని యొటనే సద్గురుండే కనలెనేని మాధవుఁడు కాదుమాధవుఁడు నుద్ధరించుటబద్ధము సుమీ" యను సిద్ధుపల్కు లాలించి యతని యడుగులంబడి యడఁకువతో నిట్లు విన్నవింపఁదొడఁగె. "అయ్యా! యీమీమాటలు వినఁగా నాకు సందియము పొడముచున్నది. గురుండెట్లు విధిహరిహరరూపుం డయ్యెడు? దేవతల యాగ్రహము నాతండెట్లు నిగ్రహింపఁగలఁడు? ఆతని దట్లారులకుంగాదందురేల? ఖేదం బొదవించు నాయాదం గల ఖేదం బాదటం బాపి నిలుకడఁ గలిగింపవే" యనినంత, నయ్యోగిపుంగవుం డందులకు మెచ్చి బదులిడఁజొచ్చెః "నామధారకా! నీవడిగినది మేలైనది. నీకు మొదటినుండి చెప్పెదనువినుము.

శ్రీమన్మహావిష్ణువువల్ల నబ్జసూతివొడమె. ఆతని నలుమొగముల వేదములుప్పతిల్లె. అంతఁ బదునెనిమిది పురాణము లేర్పడెను. వానిలో బ్రహ్మవైవర్తము సుప్రసిద్ధము. తన్నారాయణుండే ద్వాపారాంతమునఁ దానిలలో వ్యాసరూపముం దాల్చి నిజాశ్రిత ద్వారమున నట్లుగ్గడించెను. అందొక కథ వింటిని. నీకది నానేర్చిన తెలుఁగున నెఱింగించెద. అది గురుమహిమముం దెల్పునది. కలి తొలువేలుపు నడుగ నాతఁడద్దాని నుద్బోధించె" ననవుడు నబ్బాపండు ప్రాంజలియై యట్లది సంఘటిల్ల నేమిటికనిన నక్కథకుండు పలికె: "అనల్పకల్పుండగు భుజగతల్పుండు కల్పసాగరమున వటపత్రశాయి యయ్యెం. ఆయవ్యక్తమూర్తి

వరాహకల్పమునఁ దనయందిమిడి యుండిన జీవకోట్లను దత్కర్మ విమోచనముకై మరల సృజింపఁగోరి ప్రపంచ సృష్టి గావింపఁ దొడఁగెను. అందుల కయ్యాదిపూరుషుండు యోగనిద్ర యుడిగి యుల్లంబును దొల్లింటి సేఁతదెస మళ్లించి నాభిపద్మంబు వికసింపఁ జేసినంతనే,

క. మొలకెత్తుచు దెసలం బొ।
క్కిలిపావఁడు పాఱఁజూడ ♦ గబ్బుబ్బ స్సా॥
వలరింతగ నీయబ్బను।
వలమురితాలుప నన నెద♦వడి కేల్మోడ్చెన్.

(అన్నవరపుఁగు)

ఆజన్నిగట్టు కొంతవడి స్తుతిసేయ నలరిన పెన్నుఁడబ్బరయా నింగని తన యాన శిరమునఁ దాల్చి సృష్టి గావింపుమనియు. బమ్మ మెమ్మియనియడిగిన నాతెమ్మిగంటి యనాదియగు వేదమ్ముల దర్పణ దృష్టమ్ముగుభాతిఁ గనఁదగు సృష్టిరచనా విధానమ్మెఱింగి యథాపూర్వమ్ముగా ననుసరింపుమనియు. అంత నప్పలు నాతమ్మి పుట్టు చెట్టులం గట్టుల నండజ స్వేదజ జరాయుజంబులఁ జరాచరాత్మక భూజాలోకంబెల్ల సృజించె. వేదవ్యాసుఁ డష్టాదశ పురాణంబు లందది స్పష్టముగావించె. అందీ బ్రహ్మవైవర్తమున రోమహర్షణి శౌనకాది మహర్షుల కెఱుకపఱచిన గురుకథాక్రమంబిది వినుము: పరమేష్ఠి సృష్టివర్ధకులగు బ్రహ్మర్షులను మరిచాల్లను దేవపూర్వ దేవులను నిల్పి వర్ణాశ్రమధర్మసహితులగు బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులఁ గల్పించె. అంతఁ గృతత్రేతాద్వాపరకలిసంజ్ఞక యుగచతుష్కమేర్పఱచి నెఱిగడపెనుకనొక్కటిగాఁ బుడమికిన్నడపె.

పితామహుని యాన ఋతేతరంబెఱుంగని కృతాఖ్యంబు వైరాగ్యజ్ఞాన సంయుతంబై యజ్ఞోపవీతాశ్రమాలాలంకృతంబై యిలలో వెలయ వెడలుచు నలువకు మ్రొక్కి "ధరలో నరులు తలచుగాఁ గాఱులాడువారును దూఱువల్కువారునైయుండు కట్టి

కుత్సితులకు వెఱతు'' ననియె. విధి యది విని కృతము నుద్దేశించి "నీవవని 1728000 వత్సరములే యుండుము. నిన్ను సంకటపొందింపను. అంత వేఱొకయుగము నంపుదునెమ్ము. సావధానతఁ గను" మనెను. కృతము కడచిన వెనుక ధాత యనుమతి స్వీకృత తనువగు త్రేత యాజ్ఞికోపకరణ సముపేతయై యేతెంచి 1296000 ఏండ్లు ధర్మకర్మ ప్రవర్తకంబయ్యె. పిదప ద్వాపరంబు సాయుధ పాణియై డిగ్గి పుణ్యపాప మిశ్రిత వ్యాపారంబుల 864000 వర్షంబులు కడపె.

క. కలివచ్చెం గాలియునైఁ ।
దలక్రిందై నడ తడఁబడఁ ♦ దన డాకేల్పి ।
ల్లలఁ గలిగించెడి వేరును ।
వలపలకయి నాలువుఁగొని ♦ వగ నగవుఁదగన్. (అ.శ)

ఆకలహ ద్వేషసంయుతుండగు కలుషాత్మునిఁ గోఁతికితింగని యడిగిన ధాతకతం డిట్లనియె; "స్వామీ నా యీ యంగంబులతో నేను లోకంబెల్ల జయింపఁగలను. ఇఁక నా గొనములఁ జెప్పెద. వినుము. నేను సిగ్గెగ్గులెఱుఁగ. లగ్గులు నుగ్గుసేయుటయె నా పగ్గె. నిద్రాకలుష శోకాదులే నా యంకుశములు. జారచోర వారంబు నాకుఁదోడు. బక జపకొనసర్పు కైతవ యతులు నాయంత. ఇంతకన్న నాకుఁ బ్రాణ మిత్రులు లేరు. పుణ్య కర్మాచరణైక పరులెల్లరు నా శత్రువులే'' యనెను. అది విని వేల్పుఁబెద్ద యాతని కనియె: "ఏమయినను యుగాంతరములందట్లు ముందు నరులు దీర్ఘాయువులు కానేరరు. వారికిఁక నూఱేండ్లే పరమాయుర్దాయము. అట్టియెడఁ గష్టసాధ్యంబగు తపోనుష్ఠానాదికంబునం గాక యీశ్వర భజన మాత్రమునఁ గైవల్యం బచిరలభ్యంబు గావలయు. కాన బ్రహ్మజ్ఞానులకును భక్త్యధీనులకును బన్నముఁ గలిగింపకు'' మనియె.

అందులకు నగచి కలి యిట్లనుః "వారెల్లరు నాకు వైరులేరి. వారిం బేర్కొన్న మాత్రనే నాకు దడ పొడము చున్నది.

భూమండలమ్మున నందును భరతఖండంబునఁగల సుకృతులు నన్ను విశ్రుతినొందింతురు. అచ్చోటికేఁ బోవుదు”నట్లని కొంకుచున్న కలి కంభోజాసనుండు పల్కిన దేమన, “ఓయీ! నీవు కాలాత్మానుసారి వైన ధాత్రీజనంబులెల్ల స్వభావసిద్ధముగా ధర్మదూరగు లగుదురు. పుణ్యాత్ములకును పాపచింత కలుగుచుండునుల” యన్నవుడు నాతనికిట్లు యుగరూపుండు పలికె: “హిరణ్యగర్భా! యేమైనను నాకయ్యెడ శత్రుబహుళంబు కాఁగలదు. ఏలనఁ బవిత్రులగు తీర్థవాసులును శైవాగ్రణులును వైష్ణవోత్తములును ధార్మికాగ్రేసరులును నాకుపద్రవముఁ గల్గింపక మానరు. మఱియు గంగాతీరస్థులును దత్తతీర్థసేవా పరాయణులును బురాణశ్రవణ ప్రవణులును ధ్యాన నిష్ఠాగరిష్ఠులును నాకు వైరులు. శాంతులను నిష్కపటులను గనిన నే వణఁకుదును. నాసాగ్రదృష్టి నొప్పు తపస్వులం గాంచిన నా ప్రాణములె పోవును. ఇఁక మాయావరణంబునం జిక్కి యీషణత్రయంబునకు లోనై యుండువారును నిగమాగమ నిందాపరులై భేదదృష్టిని హరి హర దూషణముఁ గావించువారలును నాకుఁ బరమాప్తులు. కావున రాగద్వేష రహితులై యింద్రియాతీతులై హరిహర భక్తులగువారి పేరెత్తినన్నుఁ దత్తఱపెట్టకు” మనెను.

అందులకుఁ జతుర్ముఖుం డిట్లను: ‘ఓయీ! యిహలోకమున నీవు చొరఁగానే నరులు పెక్కురు నిన్ను ననుసరింతురు. అందు నూటికిం గోటికేఁ గనొక్కరుండో పుణ్యపురుషుం డుండెడునేమో. అట్టివారికి నాగ్రహము విస్మృతకారివి గాకుండ సంచరింపు’మన, సంచరపుతుంగని కేల్మోడించి వినయావనత వదనుండైన చతుర్యుగరూపుం డిట్లు పలికెను: ‘తాతా! యధర్మమే నేనుగా మూర్తీభవింపఁజేసి ధర్మముతో సన్మానుకూల్యముఁ గనుముందు వెట్లు పొసంగునని కొందువయ్యా?’ యన్నంతనే యాజగములఁ బుట్టించువాఁడు పక్కున నవ్వి యకాలమృత్యుకుం జూచి ‘నీకటు వసించుటకేగ నుపాయముం జెప్పెద వినుము. నీవు జంకక

యధర్మమే యూఁతగాఁ జనుము. విమలులోటచే నీకు రిపులైన వారిలో నూటికిఁ దొంబది తొమ్మండ్రు మలదూషితులయి తమయంత నీతోడి ద్వేషముఁ బాపికొందురులెమ్ము. తుదకే రొక్కఁడో సుకృతియై నీకు లొంగకపోయినఁ బోవుఁగాక. అంత మాత్రమున భయములే దన్నను గొంకు వీడకు నిశ్శంకము గావింపఁ బితామహుండే యనుచున్నాఁడో, నామధారకా! సావధాన మనస్కుండవై యాకర్ణింపుమో యీ: ఆత్మాశ లేనిధీరులగు శుద్ధబుద్ధులును హరిహరగురువరులం దభేదదృష్టి నారాధించువారును గాశీవాసులును దలిదండ్రుల సేవవీడని బ్రాహ్మణభక్తులును ధేనువు లన్నరిష్ఠ యగు కపిల నర్చించువారును శైవ వైష్ణవ తులసీపూజకులును గలుషితులు కానేరరు. గురుభక్తి యుక్తులగు పురాణశ్రవణాదరులను స్వధర్మనిరతులను నీ వెప్పుడుఁ బీడింపకుము. శ్రుతి స్మృతిపురాణ ధర్మజ్ఞులగు వివేకులజోలికి నందును గురుసేవా ధురంధరుల తెరువునకుఁ బోఁగూడదు."

ఇట్లు గురుభక్తి ప్రభావముం బోరొఁకన్న వాత్సలిం గలి యివ్విధంబునఁ బృచ్ఛసేసె: 'గురుఁడు గురుఁడందు రాతం డెవ్వండు? తత్స్వరూపం బెఱింగింపవే' యనవుడు దుగినుఁ డను గ్రహించిన తెఱంగెఱుంగుము: "'గ'కారము సిద్ధిదము. 'రేఫము' కలుష దాహకము, 'ఉ'కారము విష్ణుత్వ బోధకము. కాన, 'గురు' పదఁ త్రిమూర్త్యాత్మక స్వరూపము. ఇట్టి ద్వివర్ణాత్మక మంత్రము గణేశాగ్నివిష్ణుప్రయుక్తమై చతుర్వర్గ ప్రదాయక మగుచున్నది. ఎట్లనిన 'గ'కారము వలన గణేశుని 'ర' వర్ణమున నగ్ని 'ఉ' కారమున వెన్నుని గ్రహింపవలెను. అట్టి గురుఁడే తండ్రియుం దల్లియు సాక్షాత్పరశివుండుఁ జువ్వె.

ఆ. జీవభావ ముడిపి ♦ చెప్పు బ్రహ్మము బ్రహ్మ!
మాయఁ గామ్య తతిని ♦ మాపి హరియు ।
భవమువాపి శివుఁడు ♦ బ్రహ్మవిష్ణుమహేశ।
పరమమూర్తియైన ♦ గురు నెఱుఁగుము.

ఆ. హరిప్రసన్నుఁడైన ♦ గురుభక్తి నగ్గింతు ।
గురుకృపనుఁగాదె ♦ హరికిఁబ్రియము ।
హరునకైనఁగాదు ♦ గురునకు సంతుష్టి ।
గురునిదయను బొంద ♦ హరునదండు.

క. హరుఁడలిగిన గురువఁడే ।
పరిరక్షణసేయు, వలఁడ ♦ పదరిన నపుడే ।
నొరులాగ నేరితరముగుఁ? ।
ఖరమారుఁడును నడ్డపోవఁ ♦ బోలి నొప్పనుమీ.

కావుననే శాస్త్రోక్తరీతిని గురుభజనము కావించువాఁడు దాననేతీర్థాటన ఫలంబును వ్రతాచరణ గరిమంబును యోగాభ్యాస మహిమంబును దపశ్చరణసిద్ధియుం బడసి జ్యోతిస్స్వరూపముం గనెడిని. గురునివలన వర్ణాశ్రమ ధర్మాచార క్రియావివేకంబును భక్తివైరాగ్య ముక్తిపరోద్బోధనంబును గలుగు నవనవి.

అంతనింతటి సర్వదేవసమానుం డగు సద్గురుని మహత్త్వ వివరము నజుఁడు దెలుపఁజాలఁడు. గురునియాదరము పొందని నరుని గతి దొరకదు. గురుఁడుండమి సచ్ఛాస్త్ర శ్రవణంబు గలుగదు. శాస్త్ర భయముడుగదు. గురుని యండ లేకుండనే శాస్త్రము లెంతటి సులభసాధ్యములు శాస్త్ర యందలి తత్త్వ మవగత మగుటెట్లు నన్ను నంసారమునుండి తనయంత విడుట మార్గము దుర్లభము. కావున నుపదేష్ట గురుఁడుండినఁ గాని బ్రహ్మసాక్షాత్కార మబ్బ నేరదని తెలిసికొనుము. శ్రీగురు సంసేవనమునఁ గానిదేదియును లేదు. ఇందులకు “గురుశిష్యకథ” యొకండు నుడివెద నాలకింపుము.

మున్ను గోదావరీ తీరస్థమగు నంగిరసాశ్రమం బొకటుండెను. అది నానా తరులతాకీర్ణంబై పుణ్యారణ్య మృగ విహార భూమియై విరాజిల్లుచుండె. అచ్చోట బ్రహ్మర్షి ప్రవరులు తపోనిష్ఠాగరిష్ఠులై యొప్పారుచుండిరి. అందుఁ బైలపుత్త్రుండు వేదధర్మాఖ్యుండు విశ్రుతముం డొకండుండె. అతనితోడ వేదశాస్త్ర పారంబుఁ

గావించు శిష్యులు కొంద ఱుండిరి. వారిలో దీపకాభిధానుం డొక ఛాత్రవర్యుం డొప్పె. ఒకనాఁ డగ్గురుండు నిజశిష్యు లందఱఁ జేరఁ బిలిచి తత్తచ్చిత్త స్థైర్యంబు పరికింప, "నాయనలారా! నాయందు మీకందఱి కాదరము కలదేని నాపలుకు లాలింపుఁ' డనియె. అందులకు వారెల్లరుఁ గేల్మోడ్చి 'అయ్యా! మమ్ము దరిఁజేర్ప మీరేకదా దిక్కు? మీయాన శిరములఁ దాల్ప సంసిద్ధులము. గురువుల యాజ్ఞ కడుగు దాఁటువానికి నరకప్రాప్తి యగును. వారి పనుపుల నెఱపమి మాయాసముద్రమున మునిఁగి పోవును. దాన నధోగతి యగు. కావుననే కదా ప్రాఁజదువుల గురువులే తారకులని కల' దనిరి.

వేదధర్మవారి పలుకుల కలరి దీపకప్రముఖుల కిట్లనియె: 'బిడ్డలారా! వేలకొలఁది తొంటిపుట్టువుల నేఁజేసిన మహాఘం బెల్లఁ దపస్సుచే నంతతొలఁగించి కొంద మన్నను ప్రారబ్ధశేషము వెంట నంటియే యున్నది. తత్ఫల మనుభవించినఁగాని తీఱునది కాదు. అదిగాక ఫలాపేక్షతో నొనర్చు జపము మోక్షప్రాప్తి కంతరాయ మొదవించున దగును. కావున ఘోరపాపము నుపేక్షింపఁదగదు. తన తనువుననే యనుభూతము కానిది దానికి నాశము గలుగదు. కావునఁ బాప నివారణము కొఱకు వారాణసికిం బోయి తత్ఫలానుభూతిం గందును. అచ్చోటఁ బాటువడి నన్నేదవలయు. పురాణంబుల వరాణసీపురం బఖిలాఘ విధ్వంసకం బని చెప్పఁబడి యున్నది. వైశంబ నన్నటకుఁ గొనిపోవలయు. మీలోనను సాఁకఁజేకొను వారెవరో వాకొనుఁ' డని నంతనే పావనగురు సంసేవన ప్రాపకుండగు దీపకుండనువాఁడు దేశికుల కంజలి ఘటించి యిట్లు పల్కె.

దీప:— స్వామీ! పాపమొక్కింతయేని శేషింపనీయరాదు. ఒడలికి బెడఁదఁ గలిగించు నద్దానికి వెంటనే ప్రతీకారంబుఁ గావింపఁదగినది.

వేద:- ఔను. కిల్బిషము విషతుల్యము. దేహదార్ఢ్య మున్న ప్పుడే నరుఁడు పావిత్ర్యము కావించికోవలయును. అది తీర్థసేవన మునను ప్రాయశ్చిత్తమునను వ్యాధిరూప బాధానుభవమునను నశింపఁ జేసికోవలయునే కాని వేఱు కాదు. దేవర్షులకును జ్ఞానుల కుంగూడ దుష్కృత నిష్కృతి కావించికొనక తీఱదు సుమీ.

దీ:- అయ్యా! మీరన్నది యథార్థమె. ముదల యిడినఁ బదిలముగా సేవింప సంసిద్ధుఁడను.

వే:- నాయనా! నేనిఁక నిరువదియేండ్లు కుష్ఠవ్యాధి బాధితుఁడనై కన్నుఁ గాలుఁ బోయియుందు. ఇట్టి నన్నేల నీకలవి యైననే తలపడుమా.

దీ:- బాబూ! మీరంతకాలము దుర్భర వేదన నొందుచుండ నేనెట్లు చూచి సహించుచుండఁగలను? దయచేసి నామనవి వినుండు. ఏలినవారి పాపముఁ బాప మీకొఱకే నొప్పి తద్బాధ నొంద సంసిద్ధుఁడను. మీరందుల కనుగ్రహించినంగాని యీమీ పాదముల వీడను.

వే:- బిడ్డా! దొడ్డదగు నీయొడ్డమి నీకడ్డ వలనుపడదోయీ. ఎవ్వరి పాపఫలము వారే యనుభవించి తీఱవలయుం గాని నిజా శ్రిత శ్రీభృతుల నందులకు నియోగింపఁగాదు. కాన నేనే పొందు దును. నీవు ప్రేమమై నింతకాలము నాకుపచరింప నిచ్చగించుటే నదియే చాఁదగ్గమేలు. ఏలిక, గోగికంటఁ దత్సేవకుఁ డొందు నిడుమపాటు కడునధికమాయె. దీపకా! నీవందుల కోర్చి ప్రాపింపఁ గందేని ముందు నన్నుఁ గాశికిం గొనిపోయి నాకటనూడిగముఁ గావింపుము. నీయండనుండి నేను దొసఁగు వాపికొని ముక్తిఁ గందును.

దీ:- చిత్తము. నేనట్లు కొంపోయి మిమ్ము సాక్షాత్కాశీ విశ్వనాథునిపై సేవించువాఁడ.

అని స్థిరచిత్తుండగు నాచార్యవర్యుండు నిజగురువర సేవైక పరుండగుచుఁ గతిపయ ప్రయాణంబుల వేదధర్ముని వారణాసికిం జేర్చి యందు మణికర్ణికాఖ్య ఘట్టమునఁ గంబళాశ్వతర పరిసరోప విష్టుం గావించె. ఆతండు నట గంగాస్నాన పరిపూతుండయి విశ్వ నాథార్చన మొనరించి ప్రారబ్ధానుభవమునకుఁ గడంగె.

కుష్ఠ రోగమాతని నావహించె. కనులువోయె. పురుగులు పడి యొడలెల్లఁ జీమును రక్తమును స్రవింపఁజొచ్చె. మఱివోయి యతఁడడలేక యడలుచుండె. దీపకుండు నాతనినే విశ్వనాథునిఁగా భావించి యేహ్యములేక సకలోపచారంబుల నొనరించుచు భిక్షాన్నముం గొనితెచ్చి మెసవించుచుండెడివాఁడు. కాని సాధువులయ్యు వ్యాధి బాధితులైనంతనె క్రీడ వీడి యొరులఁ బీడించుచుంటకలదుగదా. అట్లనే యీరోగియుఁ బాప మా పాపని వేపఁ దొడఁగె. ఆదీపకార్యకుండతి శ్రద్ధాభక్తులతో నిజగురుండు నోపకుండఁ గావవలయు నని శక్తి వంచనలేకుండఁ బాటు పడుచున్నను మాట దక్కనీఁడు. ఒకనాఁడు తెచ్చిన యన్నము చాలదని కినిసి తినక పాఱవైచును. మఱుదిన మాతఁ డటనేఁ దిరిపెమెత్తి యెచ్చుగాఁ దెచ్చి ముందఱ నిడిన నైఁపదని విసుచును. వేఱొకనాఁడు రుచ్యచిత్రాన్నములఁ దెమ్మనును. ఇంకొక నాఁ డీకూర లాకూర లేవనును. తుదకా శిష్యుం డేపాటులో పడి యాకోరిన వెల్ల నమర్చ నాతనిఁ బడఁ దిట్టి కొట్టుచుండును. ఒకవేళ మెచ్చుకొన్న నంతలోనే వంతమూని విడువక తన గబ్బు నీరు కడుగవేమిరా యనుచు నడుమనును. ఈగఁ దోలు మని యట్లొనర్చుచుండ మాధుకరమున కేగవేమని యదలించును. ఇట్లు పాపిష్ఠకుష్ఠవ్యాధి పీడితుఁడాడు పరస్పర విరుద్ధ భాషణముల కంతు లేకయుండె. పాతకము మెండైనకొలఁది దీనత్వము నీచత్వము మచ్చరము నెచ్చయి మంచిచెడుగుల విచారింప నీయవయ్యె.

ఇదెల్లఁ బాపస్వరూపముగా నెఱింగియాతనిఁ బిచ్చివానిమాదిరిగా నెంచవలెను. అందీ వేదధర్ముని పుడావహించిన దష్టాదశకుష్ఠం

బుల మహాకష్టంబగు గళత్కుష్ఠంబు. అట్లయ్యు నిష్ఠురంబెల్ల సహించి యదరించినను బెదరించినను జెదరని సదముల హృదయంబున నాకుదిరికఁ గన్న పృథుకుండాతని మధుసూదనుండె యని భావించి సేవించుచుండెను. గురుండాపన్నుండయ్యెనను విన్నందనమ్మున నున్న యా చిన్నవాఁడాతని మన్నించుటకన్న నెన్నండుఁ గన్నెత్తి యన్యంబుఁ గానఁడయ్యె. తుద కామహాక్షేత్రంబున నేండ్లు తర బడిగ నుండియుఁ దీర్థసంసేవనంబునఁ గాని దేవదర్శనంబునఁ గాని బుద్ధి పోనీయఁడు. శ్రీగురునందే మూర్తిత్రయసత్త్వమెంచి తదా రాధనైక నిమగ్న మానసుండై నిజదేహ సంరక్షణాపేక్షఁ బాటిం పఁడు. ఱెక్కయార్చికొన దిక్కులేదు. ఇటవార్యంబు కాఁగల దని ధైర్యంబు చెప్పవెవ్వఁడు లేఁడు. వీనుల విందుగాఁ బల్కి కొంద లము డిందుపఱుప బంధుగులెవ్వరు లేరు. తుదకు నిద్రలేదు. ఆహారము లేదు. ఇట్లాతండు కడపిన దివసములు గావు. ఒక దినము కాదు. ఏండ్లు కడచెను. రోగియును నిప్పటికెన్నున్న వంతుల కనుగుణముగా సంచరించుచుండెనే కాని కనుఁగొందయ్యు విసుఁగొందఁడయ్యెనే! ఆహా! వ్యాధిగ్రస్తులఁ బ్రోదిసేసినవారికిఁగాని యాతని దిట్టము లూహింపఁగాదు.

ఇట్టి యాతని యనన్యసామాన్య గురుసేవా నిష్ఠాగరిష్ఠత కబ్బుర మందిన గబ్బురాలో కనాఁ డప్పానున నేతెంచి, 'అబ్బీ! నీనిబ్బరంబునకుబ్బితి. నీయభీష్టంబు నెఱవేర్పవచ్చితి. వరము వేఁడు' మనియెను. అందుల కబ్బాలుఁడు 'ప్రభూ! గురుని సెల వందక వరము నేన యెట్లు గైకొందు' నని, గురునిదగ్గఱ కేగి డాసరి యొగ్గి యిట్లు మనవి యొనర్చెః 'అయ్యగారూ! శ్రీకాశీవిశ్వనాథుఁడు నాకు వరమొసఁగఁ బ్రసన్నులైరి. సెలవిసఁ దమ కారోగ్యము గలుగునట్లు వరమందుదును.' 'దావరోగ శాంతి యగు' నను శిష్యు పలుకులు కలుకఁ జెందిన యా దేశి కుం డిట్లనుః—'ఏమిరా! చేయలేక యలసితివా? కాకున్న నా కుక్క వాయు నీక్రముకులేల? చాలుఁజాలు. పాపఫలమిప్పుడు పూర్తిగా

ననుభవింపక తప్పించుకోఁ జూచిన జన్మాంతర మందైన నెంట
నంటక మానునా? కలకర్మశేష మీయెడనే తీర్చికొనకున్న నది
మోక్షప్రాప్తి కాటంకముకాదా?' యను వేదధర్మ ప్రబోధిత ధర్మ
మ్మును వేదధర్మమ్ముగా నమ్మిన గురుభక్తి దీపకుండగు దీపకుండు
విశ్వేశ్వరుదెసకుఁ దిరిగి 'శంకతాలుపా! నీవింకఁజాలుపో. అయ
గారి మయికోలు లేదయ్యె. మీతో మాకిపుడు పనిలే' దనుడు
నీశానుఁ డచ్చెరువడి మరలి, హరిముఖానేక సురమండల మండి
తంబగు నిర్వాణ మండపంబున నిండు పేరోలగం బుండి యాదండి
శుశ్రూషంగూర్చి మెండుగాఁ గొనియాడె. అది విని మాధవుం
'డాశిష్యుండెవ్వండు? తద్గురుఁ డెవ్వఁడు? వారుండునదేడ?' ననెను.
అందుల కీశ్వరుం డిట్లను: 'ఎక్కడనోకాదు. ఇక్కడనే. గురుండు
గౌతమీ తీరవాసి, వేదధర్మాఖ్యతాపసుండు తద్గోపకుండో గురు
భక్తిదీపకుం డౌకదీపకుండు. తాదృశ గురుసేవాపరాయణుం
డీధాత్రి నింకెక్కండు గానరాఁడు. ఆబాలకుం జూచినంతనే
నాకమిత ప్రీతికలిగి నే వరమిత్తునంటి. గోవిందా! యేమందు?
'నీ వరము గిరముతోఁ బనిలేదు పదువు'మనెను. 'అయ్యో! చిర
కాల మహోరాత్రములు నాకొఱకుఁ దపస్సుఁ గావించినను రాని
వాఁడనురా. నాయంత నీపూర్వపుణ్యమునఁ బ్రసన్నుఁడనైన
వరముఁ గొనవేమిరా?' యని బలాత్కరించినను దుదకు నన్నుఁ
బరాభవించి యంపివైచెను. ఆహా! ఆతని గురుభక్తి యేమని
చెప్పుదు! ఆవేదధర్మనే త్రిమూర్త్యాత్మక స్వరూపునిఁగా భావించి
మనోవాక్కాయ కర్మంబుల శర్మంబున నాతం డనవరతము తదేక
దీక్షతో సేవించుచున్నాఁడుసుమీ. తనకిఁకఁ దల్లియైనను దండ్రి
యైనను దైవతమైన నాతండే యని నమ్మియున్నాఁడు. ఆతని గుణ
గణంబు లెంతని వర్ణింతు? ధర్మము జ్ఞానము యశము సర్వము
గురువే యను దృఢమతి ప్రాపించిన యాదీపకుండే కులదీపకుండు
నవిద్యాధ్వాంత దీపకుండు నాఁగాఁడే.' యని కొక్కలమై నొక్క

మ్మడి నగ్గికంటి యగ్గింప సద్గురు శిష్యుల దగ్గతి చూడఁ గౌతూహాలి మైన గరుడగమనుండు వెనువెంటనె మణికర్ణికకు వచ్చివారిలె.

అట్లు వచ్చిన లచ్చిమగఁడు చిచ్చుఱకంటి మెచ్చినదానికంటె నెచ్చుగు లచ్చనములు గల యాబుచ్చిగానింగని యచ్చెరువొంది యాతని మచ్చికం జేరఁబిల్చి ‘చిన్నవాఁడా! వెన్నుండఁ బ్రసన్నుండ నైతి. వరమిత్తు. కోను’ మనుడు దీపకుం డిట్లు బదులుపల్కె: ‘నారాయణా! నీవు రానేమిటికో నాకు వరమీయ నేమిటికో నాకు బోధ పడకున్నది. ఘోరారణ్యంబుల బహుకాలము నీకొఱకై మహాతపంబొనర్చు మౌనిశేఖరుల నుపేక్షించి తపమే యెఱుంగని నా తెరువునకు రానేటికయ్యా? నిన్నేను దలఁప లేదయ్యె; పిలువ లేదాయె. నాయోగ్యత యేమి విచారించి వరమీయ వచ్చితి రయ్యా.’ యనుడుఁ దద్భక్తి సమ్మోహన మోహితాంతరంగుం డైన భక్తవత్సలుం డిట్లనుః ‘నానా! ఏతపము లెందులకోయీ. నీవు గురునెడ నెఱపునదెల్ల నాకే చేరుట లేదా? గురుభక్తుండన మద్భక్తుండే సుమ్ము. నేనో భక్తపరాధీనుండ నైతి. తద్భక్తాభీష్టములం దీర్పకుండఁ గలనా?

తే. తల్లిదండ్రులఁ బూజించు ♦ తనయు లనినఁ
బతికి సహధర్మచారిణు ♦ ల్పడఁతు లనిన
విబుధ తాపస యోగీశ ♦ విహితు లనిన
హరిమహాప్తులు గురుభక్తి ♦ పరులు నట్లు

యను పురుషోత్తమోక్తులు విన్నంతనే యానచ్ఛాత్రుం డాతనికిఁ బ్రణమిల్లి మెల్లగ నిట్లు విన్నవించె; ‘స్వామీ! నావిశ్వాసమే మన, సకల నిగమాగమార్థంబులం గఱపి జ్ఞాననేత్రంబుఁ దెఱపించినది గురుండే కదా. దాననే కదా ముక్తిశ్రీయంబు లొఁగుట. అట్టి విజ్ఞానదాత యగు సద్గురుండే నాకు దేవుండు. ఇతర దైవతము లతో నాకింకఁ బనియేమి? నాకంతకు దేవతలు సర్వతీర్థములు నాతండె. అంతకన్నఁ బరమార్థము వేఱొండు మూరాన నారయ

వలయునా? మాగురువులకంటె సిద్ధులు యోగులు జ్ఞానులు నింకెవ్వరు లేరు. గురుకృప యబ్బినవెనుక నీశ్వరుఁ డింకెక్కడనో కలఁడనికోనా? దామోదరా! నీవిచ్చుమాత్రపు వరము మాగురువు లీయలేకపోరు. కొండ తలకిందఁ బెట్టుకొని గులకఱాలకై వెదకనేల?' యను నాతని మనోనిరూఢిం దెలిసి యమందానంద కందళిత హృదయారవిందుం డగునరవిందాక్షుం డిట్లను గ్రహించె: 'తండ్రీ! ధన్యుండవోయీ! నీకంటె నాకిఁకఁ బ్రాణమిత్రుండు లేఁడురా, నాయనా! నీభక్తిచే బద్ధులమైతిమి. ముందు విశ్వేశ్వరుఁడనుగను బిదప నేనయ్యు వరమీయ వచ్చితిమి. పేరులు వేఱైన నేమి? మేమొక్కరూప. నీకధీనులమైతిమి. తుదకు మానంతుష్టి కొఱకైన నీకుఁ దోఁచినదేదే నడుగరాదా' యను సాదర వాక్యములకు మోమోడిన యాశిష్యశిఖామణి సవినయంబుగా నిట్లర్థించె; 'భక్తకల్పద్రుమా! మీరంత యవ్యాజానురాగమున నాయెడ ననుగ్రహింప నున్నారగుట నాకోర్కె యిట్లు మనవి చేసికొనుచున్నాను: 'మా గురువులయెడ నాభక్తి దినదిన ప్రవర్ధమాన మగునట్లాశీస్సు లొసంగుఁడు. గురుస్వరూప విజ్ఞానమును ప్రేమలక్షణముం గటాక్షింపుఁడు. ఇంతకంటె నితరము నేను గోరను. మీరీయ నక్కఱలేదని సాష్టాంగ దండప్రణామంబు లాచరించెను.

అంత నాశ్చర్యానందంబులు పెనంగొన గోవిందుం డిట్లను: 'దీపకా! కులదీపకుండ వన్న నీవేకదా. ఏ గురుభక్తి నుపచరించితివో దాననే తరించితివి. ఇందే బ్రహ్మానందము నందఁగలవు. ధర్మము ననుసరించియు లౌకికబుద్ధిని బరదృష్టిని గూడ సర్వదా మనమున నాగురువునే నిల్పి కొల్చుచుండుము. దాన గురునికి సంతృప్తి యొదవనేని నాకు నయ్యెడిని. ఏవేద వేదాంగపారంగతులైనను దుదకుపనిషత్సారవేత్తలును సద్గురుమహత్త్వమే యెంచునది. గురుడే సాక్షాత్పరబ్రహ్మ స్వరూపమను సిద్ధాంతము గలవారే నాకత్యంతాప్తులు. కాన, గురునే భజింపుము. దేవత

లును నీకు సేవకులయ్యెదరు. 'గురు' పదాక్షర ద్వంద్వ సుధా సాగర వీచికావగాహం బొనరించిన దేహంబునకుఁ దాపత్రయా భీల దావానల జ్వాలాదాహ భయంబు లేదు. తద్వర్ణద్వయామృత పానంబున నమరత్వసిద్ధియు నిక్కంబుగాఁ గాను. ఇంతకు దైవానుగ్రహము లేకున్న సద్గురులాభం బొదవదు. మఱియు మహామూర్తి త్రితయమున నెవఁడిచ్చువరముగాని యాతఁడీయలేక పోఁడు. కావుననే గురువన్న త్రిమూర్త్యాత్మక స్వరూపముగా నెఱుంగునది. నీవిఁక యథానిరూఢిని బుధారాధ్యపదం బందెదు గావుత' మని మెచ్చరించుచు నాపచ్చనలువదారి వియచ్చరారూఢుండయి వచ్చినత్రోవఁ బట్టె.

ఇట్లా త్తహరివరుండగు దీక్షగురుమహిముండు ప్రేష్ఠగురు చరణుండైన నంత నాతండు 'హరి నేమడిగితి? అతఁడు నీ కేమియిచ్చె?' నని పృచ్ఛచేసె. అందులకు శిష్యుండు తన కయాచితముగా నైన లబ్ధిమగఁ డిచ్చినది మఱేమి లేదనియు గురుపాదభక్తియే నిశ్చల మగునట్టులఁ బ్రసాదించె ననియు మనవిచేసె. అదివిని ప్రసన్నుండైన యాతండిట్లు దీవించె; 'దృఢభక్తిభావా! చిరంజీవ! నీవిఁక నీకాశీ పురంబున సుఖంబుండుము. సిద్ధులెల్లరు నీయాజ్ఞా బద్ధులయ్యెదరు గావుత. నిధులెల్ల నీకొంగుబంగారమాఁగాత. నాకు నీవింతసంతుష్టిఁ గొల్పితివి గాన విశ్వనాథుండు నీకరిగాఁపు గానయ్యెను. నీనామస్మరణమాత్రమునఁ గష్టములెల్ల నడఁగి కుష్ఠము లడఁగి పుత్రకళత్రాది సంపదలెల్ల సంఘటిల్లెడు.'

ఇట్లాశీస్సు లిడుచు నవ్వేదధర్మ మునిశేఖరుండు క్షణమాత్రమ్మున దివ్యదేహమ్ము ధరించెసుమ్మ. కలీ! తెలిసికొంటివా? మాని నిజశిష్య భావపరీక్షార్థంబ కుష్ఠవ్యాధి బాధితునట్లు నటించనేకాని యంతటి మహాజ్ఞానికిఁ బాపశంక కూడనా? ఇఁకఁ గాశీయాత్ర యన్ననో లోకసంగ్రహార్థంబు. దీన ననేకజన్మాఘహారకంబగు కాశికా మహిమంబును దెల్లంబయినది కదా.

ఇట్లీ హరిహర గురువరాచార్య యుక్తంబగు కథను గలికిఁ జదువుల ముదుకం డెఱింగించిన తెఱంగెల్ల సూతుండు శౌనకాది మహర్షులకుం జెప్పె. కలియు నిదివిని వనజాసనున కెఱఁగి తదాజ్ఞానుసారియై పుడమిం జొచ్చి యాతఁడన్నదై నడపఁదొడఁగె.

ఓయీ నామధారకా! గురుభక్త్యనుభవుండు తరితవ్యభవార్ణవుండవుట కింక నబ్బురమా? ఎక్కడెక్కడ మిక్కిలిబత్తి జొత్తిల్లు నక్కడక్కడ మిక్కిలికంటి వేలుపు తక్కక దిక్కు కాఁ గలఁడు. ఎవఁడెవ్వండు నిజగురునందే మూర్తిత్రయంబు నారోపించికొని త్రికరణశుద్ధిగా సంసేవన మొనర్చునో వాని కచిరంబ దీపకునట్ల తత్తన్మూర్తు లధీను లయ్యెదరనుట నిస్సంశయము.

జ్ఞానకాండము — 3 దశకము.

సిద్ధుండు దొబోధించిన దెల్ల శ్రద్ధాభక్తులతో మనమున నాటించికొని బద్ధాంజలియగు నామధారకుండాతని కిట్టులనియె; 'మహానుభావా! పుట్టువులు మాపి గట్టెక్కింపఁ జాలిన దిట్టలు మీరు నాపూర్వపుణ్యమునఁ దారసిల్లితిరి. మీవల్ల నాకొందలమును సందియములు డిందువడియె. భవదీయ వాగ్ధారామృతంబుం గ్రోలుట నాకిదియది లభించినదని యేమి? మహానందాంభోనిధి నోలలాడుచున్నాఁడ. పరతత్త్వ మిపు డద్దమునందట్లు చూడఁ గలుగుచున్నాఁడ. ఇంకేమి కావలయు? మీధ్యానముం బోనముం దెల్పిన ఖానసీకుండ నయ్యెద.' అని తచ్చరణంబులపై వ్రాలినంత సంతుష్టిమై నాసిద్ధపూరుషుం డాతని సాశీర్వాదంబుగా దరిం జేర్చి తననుగూర్చి యిట్లు తెల్పె: 'భూసురా! నామనికి వినుము. గురుఁ డెటనెట నుండునో నేనటనట నుండు. తన్నామస్మరణంబును దన్మహిమామృత పానంబును నాకువిందు. ఎందైన నీగ్రంథంబు నేముందుంచుకొని భక్తితోఁ గనుచుండు. ఏలన నీగురుచరిత్ర పఠనశ్రవణాదుల వలననే భుక్తియు ముక్తియు నఖిలాభీష్టములు వెనువెంట నొనగూడెడిని. ఇది సప్తాహదీక్షతో సభక్తి

కంబుగా నెలకొన్న గోధనధాన్యాది సంపదలును పుత్రసంతానముం
జేకూరు. తద్భక్తులకు బ్రహ్మహత్యాది మహాపాతకములును
గ్రహరోగాదిపీడలు నుడిగి సంపూర్ణాయుర్దాయమును జ్ఞానసంప
దయు నొదవి తుదకు బంధమోక్షంబగును.

ఇవ్విధంబున గురుచరిత్ర మహామహిమాభివర్ణనంబుఁ గావించ వినిన నామధారకుం డమ్మహితుని కిట్లనియెఁ; "దయాసాగరా! జ్యోతిర్మయస్వరూపులరు నాకు సాక్షాద్గురుమూర్తులరు లభించితిరని యెంచి భజించుచున్నాను. తద్గురు కథాశ్రవణైకపరుండనై యున్నాను. దప్పిగొని యున్న పాంథుని కమృతంబు ద్రావనిచ్చినట్లిది యనుగ్రహింపుము. భానూదయంబైనంతనే యంధకార మంతర్ధాన మొందుపగిది గురుచరిత్ర శ్రవణంబున నాయజ్ఞానంబు బాపు' మనియె. అంత నాదుఃఖహారకుండు నామధారకు సమాశ్వాసించి యట్ల కావింతునని యభయదానం బొసంగి యాతని సద్గురు మూర్తి సేవితంబగు నశ్వత్థనామక జ్ఞానవృద్ధ కల్పవృక్షంబు దరిం జేర్చి కూర్చుండఁ జేసి యిట్లుపదేశింపఁదొడఁగె: "ఓయీ శిష్యా! గురునందు నీకు దృఢభక్తి లేదు. సంశయావిష్టచేతసుండ వౌటనే నీకు మనఃక్లేశంబు గలుగుచున్నది. ఎవ్వఁడు సదాచారుఁడై గురువందు నిశ్చలభక్తి గలిగి మెలఁగునో వాఁడు గురుస్వరూపమెఱిఁగి యిష్టార్థములఁ బడయు' ననవుడు శిష్యుఁడు గురునకు వినతుండయి కేల్మోడ్చి యిట్లనియె: "స్వామీ! యీనీసుఁ డజ్ఞానప్రవాహంబునం బడి సంసారాంభోనిధిం జేరియున్నవాఁడు. కామాదిగ్రాహ పీడితుఁడై తాపత్రయ బడబానల జ్వాలలచే నొడలెల్లఁ గ్రాఁగియున్నవాఁడు. వీని నెట్లయినను జ్ఞాననౌకపై నుద్ధరించి మీరు నాపితులరై భవదీయావిచ్ఛిన్నానుకూల దయావాయు ప్రసారంబున నవ్వలిగట్టున మెట్టింపవలయు' నని విన్నవించెను.

అంత నాసంయమిప్రవరుండు నిజకరం బాతనిశిరంబున నిడి యిట్లుపదేశించెను. "శిష్యాగ్రణీ! యిఁక భయక్లేశంబుల వీడుము.

నీకు భద్రంబయ్యెడు మెలఁకువఁగనుము. నీకిదె సందియములెల్లఁ బాపుదు. ఎవనికి నిశ్చలమగు లక్ష్యము కుదురదో వానికిఁ జింత లుడుగవు. అట్టియెడ గురునివలని ప్రయోజన మంద లేఁడు. నీవు సంశయిత వౌటనే దుఃఖభాగివైతివి. అందుచే నింకనైన సందియము వాపికొని నిలుకడగలిగి జ్ఞానివగుము. సంశయలేశమైనను లేక గురునిభజించిననే యిష్టార్థసిద్ధి యయ్యెడిని. గురుండనఁ గృపాసాగరుం డనునది నిగమాగమ విశ్రుతము. భూమిపై నాతని చరణంబులే శరణంబుగా నమ్మి భజించువానికి దుర్లభ మొక్కఁ డుండునా ? ఆతండఖిలాభీష్ట ప్రదాత.

తే॥ గురుఁడు చెట్టుల సమదృష్టి ♦ నరయుఁగాక
తత్కృపాసార మబ్బుటం ♦ దఱకుఁగాదు
గుటికలిమిఁగల్గుఁ గలుగదు ♦ కొఱవడనది
వరఁతమెరకలఁ గురిసిన ♦ వానపగిది॥

కావున మనోవాక్కాయ ధర్మంబుల నిర్మలభక్తి ననుసంధించి భజించెదవుగాక. ఏగురునికరము శిష్యశిరమునఁ జేరిన మాత్రనే యాతనికీ మాయామయ ప్రపంచమెల్లఁ బరబ్రహ్మ స్వరూపముగా నగపడునో యట్టియాతఁడు నిరుపముఁడు. అట్టి గురునిఁ గల్పవృక్షమన్నను జాలదు. ఏలన నయ్యది కోరిన వానినే యిచ్చును. గురుండో తాన యెఱింగి కోరనిదానిని గూడ సంఘటించును. కాఁబట్టి నీవు సంకోచములేక కామధేను ప్రాయుండగు జగద్గురుండే శరణ్యుండుగా భజింపు" మను తపసి బోధయెల్ల నాయిరుఁబుట్టువు గురుప్రసాదితముగా నిజమనంబున నిరవార నించుక ధ్యానించి నమఃపూర్వకంబుగాఁ దనవిజ్ఞప్తిం దెలిపె: "యోగీశ్వరా ! నాకగు వేల్పుగిడ్డివినీవే. నేనో, నీపాద సేవకుండ. బాము లుడిపి సేమమారయ మిమ్మే నమ్మియున్నాఁడ. మక్కువకొలఁదిఁ జక్కని మీవాక్కులెల్ల విన్నంత నామనంబు త్వత్పదాంబుజంబులందే నెక్కొనియున్నది.

మఱియు గురుచరితము వినఁ గుతూహలము మెండగుచున్నది. ఏలన శ్రీగురువరుండే త్రిమూర్తి స్వరూపుండైన నరుండై ధరలో జన్మింప నేమిటికో తెలియఁగోరెద" ననిన సిద్ధుండు మెచ్చి యాతని కిట్లనియె: 'ధాత్రీచూడామణీ! నీ ప్రశ్నము మేలైనది. దీన నస్మదీయ బోధాబ్ధి వీచికాపరంపరల కవకాశ మొదవె. గురుసేవారంభమున నందఁదగిన మహానందసమయ మేర్పడినది. వెంటనే బ్రహ్మానుభవము సంప్రాప్తము కానున్నది. ఏలన దేశదేశంబులం దిరిగివచ్చితి. కాని నన్నిట్లు ప్రశ్న చేసినవాని వేఱొక్కనిఁ జూడనైతిని. గురులీలామృతపానైకరతుఁడ వగు నీ వద్వితీయుఁడవు. ఐహికాముష్మికాపేక్ష కలవారికే యీకథ విన నింపౌను. సాదరనియతితో వినదగుఁగాక. గురునందు నీకు గుఱి కలిమి నట్లయగును. ధర్మార్థ కామమోక్షంబులం బడయుదు. గురుఁడు నిర్గుణుండైయు లీలావిహారార్థము సగుణ నరరూపమును దాల్చును. తచ్చరితము చెప్పుటావనుట వేదశాస్త్రవిహితము. దేవర్షులు నద్దాని నాదరింతురు. అతఁడు భూభారము తొలఁగించి భక్తుల నుద్ధరింప ధాత్రినవతరించి ధర్మసంస్థాపనము గావించెడి" నన్నంత నయ్యనంతాపరుం "డవతారంబులకగు నాదికారణంబు సవిస్తరంబుగా ననుగ్రహింపఁ గోరెద" ననెను. అంత నా బోధకుం డిట్లు సాదరంబుగా వివరింపఁ దొడఁగె.

"అనాదియు నద్వయమునగు నిర్గుణబ్రహ్మ మేదికలదో యదియే తాను గారణరహితమయ్యు బహుత్వావస్థ నందుదును గావుత మనికొని యాత్మీయంబైన మాయతోడి కూడికయే జగత్కారణమయ్యె. ఈ 'శబలంబు' న సత్త్వరజస్తమో గుణాత్మకంబులై యుత్పత్తిస్థితిలయంబు లొందింప బ్రహ్మవిష్ణు రుద్రాకృతు లేర్పడెను. ఇట్లు రజోగుణోద్రేకమున సృష్టికర్తయగు విధాతయనియు, సత్త్వోద్రేకమునఁ బోషకుండగు జనార్దనుండనియుఁ దమఃప్రాబల్యమున సంహారకుండగు హరుండనియుఁ దత్తత్కార్యానుసార నామధారణ మొనర్చినట్లు వ్యవహారము

కలదు. ఇవెల్ల స్వతంత్రమును మూలకారణమునగు నాబ్రహ్మ వస్తువువల్లనైన తత్తల్లీలలేకాని వేఱుకాదు. మున్నొకప్పుడు సూర్యవంశమున నంబరీషుండను నొకరాజు తేజరిల్లె. అతండు నారాయణైక సేవాపరాయణుండై సంతతైకాదశీవ్రతంబు నెఱపుచుండె. ఆఱేఁడి రేఁడు జగంబు లేలువాని నిలలో నయ్యై యవతారమునెత్త నిమిత్తము కావయ్యె. అది యెట్లనిన నానరవరుండు దీక్షగొని యేకాదశినాఁడెల్ల నిరశనుండై యనవరత హరిభజనం బొనరించుచుండె. ఇట్లుండ నొకనాఁడాతనికి వ్రతభంగము గలిగింప నేర్పడిన దుర్దైవతమోయనఁ దన్నివాసమునకు దుర్వాసాఖ్యక తాపసలోక భీకరుం డొకరుం డేగుదెంచెను. అలనాఁడు ద్వాదశి యొకగడియలోఁ బొడమనైయుండె. అతిథి ప్రవేశ సమయమునకు నిజాతిథియై యేతెంచు నాతిగ్మర్షిం గన భూతలేశునకుఁ జేతంబున భీతివొడమె. తానెదురేగి స్వాగతంబిడి యర్ఘ్య పాద్యాది విధులునడపి కేల్మోడ్చి కుశలంబడిగె. అంత ననుస్థితిం దడయక దయసేయవలయు ననియు నెడపక తాఁజేయు పారణం బెడపక నడపవలెననియు నిటలతట ఘటితాంజలిపుటుఁడై విన్నవించె. ఆజటివల్లభుండును వల్లెయని పరిసరతటినీ తటంబునకుం జనియె. అటనాతండు కృతస్నానుండై జపాద్యనుష్ఠానాచరణంబున కుపక్రమించె. ఘటికాతీతంబయ్యె. వ్రతియగు క్షితిపతి మతి కలఁతనొందె. అతిథినివిడిచి కుడువఁజెల్లకయు వ్రత ముడుగ నెడఁద నొల్లకయుఁ గొంతవడి చింతించి తుద నుదకపానంబుఁ గావింప నుభయ భంగములు వాయఁగలవని తలంచి యట్ల కావించుచుండె.

ఆక్షణంబున మరలిన యాభిక్షుపతి రూక్షుఁడై యాతని నందుల కాక్షేపించి శిక్షించెదనని తీక్ష్ణంబుగా వీక్షించె. విన్నవోయిన యన్నరేంద్రుండు తెన్నుఁగానక వెన్నుని నిజమనంబున నెన్న నాపన్నుండగు నామన్నని విన్నపంబును విన్నంత నాపన్నగ

శాపంబు పన్నమువాయఁ దిన్నఁగఁబాయనయ్యె. అయ్యెడ నయ్యంబ
చయ్యనఁ బలుబాములు ప్రాప్తించుట నునుచుండె. మునిపతి
వాక్యం బమోఘంబని జనపతివగచి యాజగన్నాథు పాదంబులు
బడనయ్యె. అంత నిజవత్సంబుం గానవచ్చిన గోవృత్తి నాథు
వత్సలుం డిట్లనియె: "తాపసేంద్రా! నాభక్తుని కీడ
యభయం బీయవచ్చితిని. నీశాపము నన్నందనిమ్ము. పాప
మింతేఁడది స్వైఁప లేఁదు. శరణాగత రక్ష
ణార్థంబే నదిభరింతు" నవపుడు దుర్వాసుండు తాపసయ్యాగ్ని
సంభవుండయ్యు నిట్లు వితర్కించె: "హరిద్రైన శాపవశమున
భువి నవతరించి భూభారంబు హరించును. పోనిమ్ము. చిరతప
శ్చరణంబునంగాని దిపుడిట్లు ప్రీతినగాను. శ్రీసతీయుతుండగు
శ్రీపతి భూపతితుండై నిజభక్తులఁ దరింపఁజేయఁగల్గును. శ్రీ
శాపము పరోపకారపర్యవసాయి కాఁగల్గునాయె. ఇంక నీ వేళ
హేలికజోలి కేలపోవలయునో" మ్మనిపోసి తన శాపము హరిగుతి
మని స్థూలసూక్ష్మమ్ములందెల్లెడ నిండియున్న విశ్వమయుండయ్యు
నింత్యాల మత్స్యాదిరూపముల దశావతారంబులఁ గాంచెడినని వివ
రించె. ఇట్లు తాపస శాపంబు తానొంది భూపునిఁ గాపాడిన యా
దయామయుని శిష్టరక్షణక దీక్షకిది దృష్టాంతమ్ము సుమ్మా.

అట్టి శ్రీవిష్ణ్వవతార విశేషంబులెల్ల శ్రీమద్భాగవతాది
గ్రంథంబులఁ బొందుపఱుపఁబడియున్నవి. అందొకకొన్ని బాహ్యం
బులయ్యు మఱికొన్ని గూఢంబులయ్యునున్నవి. వేదాతీతము
లగునప్పి బ్రహ్మాదులకు వేద్యములుగాని మానసులకెట్లు తెలి
యును? ఒక చమత్కార విషయము చెప్పెద వినుము: అత్రి
మహర్షిసతి యనసూయయనఁ బేర్కొఁగన్న యొక పతివ్రతాశిరో
మణి కలదు. ఒక్కనాఁడు నామెపాలికిఁ ద్రిమూర్తు లతిథులైవచ్చి
యాపెకుఁ దనయులైరి. ఇట్లు చెప్పఁదొడఁగిన సిద్ధుని నుడువుల చ్ప
ద్రువుఁగొలుప నామధారకుండయ్యనసూయాత్రుల కథయు వారి త్రి
త్రియము వారికి పుత్త్రులైన విధమును విస్తరంబుగఁ దెల్పుమనియె.

జ్ఞానకాండము — రదశము.

ఇహపరసాధనంబును సకలాఘవిచ్ఛేదనంబును మోక్షమార్గోద్బోధనంబునగు శిష్యసంప్రశ్నంబు గురులీలా ప్రారంభస్మారణంబగుట నెంతయు సమీచీనంబయని సృష్ట్యారంభ కథనంబుగా నత్రిజననంబుంగూర్చి యిట్లు వినిపించె: మున్ను కల్పాబ్ధియందు సృష్టిలీనంబైయుండ నాది నారాయణుండు వారిశయానుండయ్యెనని శ్రుతికలదు. ఆతండిచ్ఛామాత్రంబునఁ బూర్వకల్పమునందలి యయ్యె జీవవాసనాలేశంబులు లీనంబైనవాని నవ్యక్తంబుగ నండరూపంబునొందించె. అట్టి బ్రహ్మాండంబు హిరణ్యగర్భాఖ్యంబై దేవవత్సర పరిమితకాలంబట్లుండి తనయంత భేదిల్లె. దాన నీ జగంబుద్భవిల్లెనని తెలియనైనది. అదియె స్వర్గమర్త్య పాతాళములైనది. అందు భూమికడుగున నేడు లోకాలును బైననేడునైనవి. శ్రీమన్మహావిష్ణు నాభికమల సంజాతుండౌ ప్రజాపతి చతుర్దశ భువనంబుల నష్టదిక్కులఁ గాలత్రయాదులఁ బ్రాదుర్భూతంబులఁ గావించె. భూతాత్ముఁడు భూజానియానఁగొని సృష్టి పెంపొందింప మున్ముందుగఁ దపఃపూతుండై సనకాది బ్రహ్మనిష్ఠులను మరీచ్యాదుల మానసోద్భవులం గల్పించె. అందీ మహర్షులు సప్తసంఖ్యాకులు. వారిని మరీచియు నత్రియు నంగిరసుండును బులస్త్యుండుఁ బులహుండుఁ గ్రతువు వసిష్ఠుండునని లోకంబున వాకొందురు. మఱియు వనజోద్భవునివల్ల శతరూపంబుల మనువుల నేర్పడిరి. అందు స్వాయంభువ మనువుకూఁతు దేవహూతి యన నేర్పడె. ఆపె బ్రహ్మేచ్ఛా యోత్పన్నుండగు కర్దమప్రజాపతికిఁ బరిణీతయయ్యె. వారు మరీచ్యాదుల కత్తమామలైరి. అందు ధాతృనేత్రోద్భవుండగు నత్రివరించిన పుత్త్రి యనసూయాభిధాన. నిజభర్తృపదాబ్జరోలంబమగు నాయమ పాతూజ్జగదంబయని నిగదింపఁ బడియున్నది. అక్షీణ సౌందర్యరాశియగు దత్తాత్రేయునిఁ గన్న తల్లి సల్లక్షణ లక్షితాంగియని వేఱ చెప్పవలయునా? ఇంద్రాదు లాచంద్రాంబ సాంద్ర భక్తి

కదలి మూర్తిత్రయంబు కడకరిగి తన్మహిమాతిశయంబున నింకఁ దమకు స్వారాజ్యంబు దక్కదోయని మిక్కిలి వెక్కసపడి యిక్కరణిఁ బల్కిరి. ఓజగదీశులారా!

సీ. అతిథిపూజనపర ♦ నతివవేఁట సహస్ర
కరుఁడోపకకరంబు ♦ కరములార్పు
హావనీయముల్భర్త ♦ కమరించు యగ్నుల
కగ్గిబెగ్గలినిగ్గు ♦ తగ్గియుండు
దేవభావమెలర్ప ♦ దీపంబులిడునింతి
వాయువాయువుదక్క డాయఁడాయెఁ
బతిసేవఁ దగసతి క్షితియుత్తలంబంది
మెత్తులో స్థలినోయి ♦ మెత్తనాను.

వారు వీరేల నిర్జర ♦ వారమలుక!
ధరఁ బతివ్రతకేవల్గునఁ ♦ దలఁక కుందె?
యూపె కోపించి యిడుశాప ♦ మేపుమాపు!
బీద ధనిఁజేయుఁ దాదయఁ ♦ బ్రోదిగొన్న॥

అట్టి యనసూయా ప్రభావంబున మాకిఁకఁ బదచ్యుతి కానున్నదని వెఱచుచున్నాము. ఆయుపాయము ప్రాప్తింపకుండఁ దగి యుపాయంబేదైన యోజించి యనుగ్రహింపవలయు. లేదేని మేమా కోవాకిట బంటులమై పడియుండవలసిన గతిపట్టునున్నది సుండీ'' యని గోల్పున మొఱపెట్టుకొనిరి. బ్రహ్మ విష్ణు మహేశ్వరు లది విని యచ్చెరువడి యట్లయినఁ బతివ్రతాభంగముఁ గావించి యమలోక మార్గంబుఁ బట్టించి తీరవలెనని యుద్యోగించి ప్రతిజ్ఞ యొనరించికొని చివ్వున లేచి దద్వేషమున్న యావ్యాజతాపసులై యాశ్రమం బున నతిథిరూపంబులఁ డిగ్గిరి. అత్రి తపోనుష్ఠానంబునకై వనంబునకుంజని యుండె. అయ్యెడ నాతిని యుల్లాసితో నిట్లనిరి: "అమ్మా! మేమాఁకొని యున్నాము. వెంటనే మాకుఁ దలకొక పిడిచెడన్నముఁ బెట్టింపవలయు. లేదన్న మఱెక్కడికైనఁ బోవు

దుము. మీయింటికన్నాతురులై వచ్చినవారికి మీరు "నాస్తి" శబ్దము చెప్పరని విని వచ్చినారము. తరువాత మీయుత్తము, మీరు యథేచ్ఛముగా భోజనము పెట్టువారని మీకీర్తి దశదిశల వ్యాపించినది. అదివిని మృష్టాన్నమున కాసించి కాళులీడ్చుకొనుచు వచ్చి యిటఁ జేరితి"మనిరి. ఆ సాధ్వీమణియు సాభివందనముగా వారికిఁ బాద్యంబులొసఁగి యుచితాసనా సీనులంగావించి యర్ఘ్యాదికంబిడి గంధపుష్పాక్షతాదులతోఁ బూజించి చేతులు జోడించి యిట్లు విన్నవించెః "అయ్యలారా! మీ యాహ్నిక కృత్యంబులం దీర్చికొంటిరేని వంటయైనది కాన వడ్డించెదను. కాని మాయింటివా రనుష్ఠానమయి యింటికింక రారైరే" యనెను.

అది విని మువ్వురొక కంఠ్యముగా నాతండెప్పటికిరాఁగలఁ డోయని తమకు ముందిడుమనిరి. ఆపె "సరే" యని లోనికిఁ గొంపోయి పీటలువేసి దయసేయుండని విస్తళ్ళు బంతికివరె ముందు ముగ్గులుదిద్ది విస్తళ్ళు వేసి పాత్రాభిఘార మొనర్చి వడ్డన ప్రారంభించెను. అపుడు వారాపెను సంబోధించి "నీవు వివస్త్ర వై వడ్డింపఁగోరెదము. మాకోర్కి తీర్పుము. లేదేని మేము లేచి పోవుదు"మనిరి. అది శ్రుతింబైనంతనే వితాకుపడిన యా పతి వ్రతామణి కొంతవడికిఁ దెప్పిఱి యిట్లు యోజించెః "ఏమో కాని వీరింబరికింపఁగా మహాపురుష లక్షణము లగపడుచున్నవి. వీరి యందో కారుణికత్వము పొడకట్టుచున్నది. ఇట్టి వీరలిగి యరిగిన నీభవనము నిర్జన వనమై తీఱునాయె. నామనమో నిష్కళంకము గదా కాముఁడు కాదు వాని యబ్బ మాత్రము నన్నేమిసేయఁ గలఁడు? ఇంతకు నాపతి తపోబలము లేదా? ఇంక వెఱపేల?" యని కృతనిశ్చయయై 'యిదిగో యటులనే వడ్డింపఁబోవుచున్నాను. యథేష్టంబుగా భుజించెదరుగావుత' మని మహానసంబుం జొచ్చి యచ్చోనిట్లు ధ్యాసించెః

'తే. పతియెదైవమటను పతి ♦ వ్రతన యేని।
మదికిఁ గుదిరికయొదవఁద ♦ త్పదములాన।

నీయతిథులందు శిశుభావ ♦ మే యొసఁగుత।
నత్రిమునిసతి కగుత గాఁ♦యత్రిసాక్షి।'

యని భర్తృపదాంభోజంబుల నిజహృన్నీరేజంబున ననుసం
ధించుకొనుచుఁ దాఁగట్టుకొన్న పుట్టంబుటఁబెట్టి తదేకధ్యానంబుతో
నాసతీతిలకంబువడ్డింపరాఁగా నేమిచెప్పుదు? అహా! యాజగదంబ
యెట్లెంచె నట్లయ్యె. ఆదివ్యులేతెంచిన మువ్వురును బువ్వమానవని
మవ్వంపు పవ్వాలై యుండిరి. ఆయవ్వయు వారింగని సంత సివ్వఱ
వోడి చేతనున్నపాత్ర జారవిడిచెను. కొంతవడికిఁ దెలివిఁగని పాఱాడి
కనికరముగల్గఁ గనికరించు నాకనుఁగందులఁ బసిపట్టుల దరిఁజేర్చి
మురిపెంబుచూప మఱిమఱి ముద్దులాడెను. ఆకొమ్మ చేకొని వారాఁ
కొనిరని కొనునంతలో నాయమ కెదురుగ దురస్తన్యస్రావమొందెను.
అపుడాకూనల నొకనివెనుక నొక్కనిఁగాఁగొని చనుగుడిపె.

తే. బమ్మకనయము సృజియించు ♦ బడలి కడఁగ।
భువనములు కుక్షిఁ గలహరి ♦ పొందఁ దృప్తి।
నగ్గికన పంచముఖరుద్రుఁ ♦ డందశాంతి।
పాలుత్రావించె నాసాధ్వి ♦ భాగ్యమేమొ!॥

తే. ఏముగురమూర్తులందన్న♦నే మఖములో।
యాముపురె యత్రిసతిదుగ్ధ ♦ మానితనియఁ।
దెలివలకుఁ బోవ ననసూయ ♦ తెలిచెఁదోవ।
పతిని కొలిచెడి సతికి నే ♦ వ్రతములేల?

అహో! యిట్టి మూర్తిత్రయ మాతృతాగరిమంబు నందిన
గరిత మఱొక్కరిత త్రిభువనత్రయంబునఁ గాలత్రయంబునం గాన
ముగదా. ఇదెల్లనయ్యనఘులగు ననసూయాత్రులమహాతపఃప్రభా
వంబయ్యె. అంతనాబింబాధరయయ్యంభోజసంభవాదులగు కేళీలీల
లారఁగ జోలపాడుచు సప్తస్వరంబుల మేళవించుచు గానలోలుర
బాలుర డోలలూచుచుండె. ఇట్లుండఁ గృతాహ్నికులగు నత్రి
మహర్షులు పొలమునుండి మెల్లమెల్లఁగ నిలుసేరిరి.

తే. శ్రుతిహితంబయ్యె గాన సం ♦ గతుల గతుల।
శ్రుతిహితంబయ్యెఁగాన సం ♦ గతుల గతుల।
నతుల కుతుకముగాఁగందు ♦ రతివముందు।
నతులఁ కధికముగాఁగందు ♦ లతిథు లందు॥

ఈయపూర్వశ్రీజంగని యక్కజపడి సాదరమతినడిగి నిజదారని వేదితార్థంబు లెఱింగిన యాద్విజోత్తముండు వారజులని తెలిసి భజింపఁదొడఁగె.

ఆదంపతుల భక్తిభావంబులకలరిన యామహానుభావులు శిశుభావంబువీడి యథారూపప్రాదుర్భావం బొదవించుకొని నిమీలితాక్షులగు నవ్వారిని సంభావించి దీవించెదమేమికావలెననిరి. అంతసతీప్రేరితుఁడగునత్రి యాత్రితయంబ నిజపుత్త్రులయి ప్రాప్తింపనర్థించె. వారుమువ్వురు నొక్కమాఱుగా నట్లయాఁగావుతమని పురోహితంబువల్కి తిరోహితులైరి. కాలక్రమంబున ననసూయాగర్భంబునఁ దత్తదంశములొందిన మూగురుదయించిరి. వారికిఁ జంద్రశ్రీదత్తదుర్వాసాంకములిడి పొంకముగా నయ్యన్నులమిన్న పెనుచుచుండె. వారుపనీతులై విద్యాబుద్ధులంగఱచి పెద్దలైన వెనుక నందాచంద్ర దుర్వాసులెటకేనేగ నిజమాత్రనుజ్ఞ వడయఁబోయిరి. దుర్వాసుండు తన పర్యటనాభిలాషం దెలిపినంత సుధాకరుండిట్లను: "అమ్మా! నేనిఁక నిజమండలంబుం జేరఁగోరుదు. అనుదినము భవత్పాద సందర్శనంబుంగూర్చి మోదంబుఁగలిగింపవలయు. త్రిమూర్తి స్వరూపుండగు మన శ్రీదత్తుఁడు తప్పక నీవద్దనుండఁగలఁడు. అతఁడే సర్వవ్యాపి. నీయిచ్ఛవచ్చినయట్లు మెలఁగువాఁడు. అతఁడు నీవద్దనుండ నీకిఁక మా యెడబాపువలని క్లేశమక్కఱలే" దనవుడు నాజనయిత్రి యనుమతింప వారిర్వురు పనివినిరి. త్రిగుణాత్మకుండగు దత్తుండొక్కఁడ గృహాము వీడక యుండెను. పరమమగు గురుపరంపరామూలం బీతనిఁగా నెఱుంగుముని సిద్ధుండు సాధకునకు బోధింప నాతండిట్లడిగె: "యోగి

రాజా! దత్తాత్రేయావతార వివరము సెలవిచ్చితిరి. మఱి యాతనికి వేఱొక జని యెట్లు కలిగెనో నాయెడఁ గృపతోడ వినిపించి త్రిమూర్త్యవతార లీలావిశేషములం దెలుపవలయు" ననియె. ఇట్లర్థింప నట్లకావింతునని యాశుద్ధబుద్ధి శిష్యోద్ధరణోద్దేశంబున సావధానుండవగుమని యక్కథావిధానంబు బోధింపనయ్యె.

జ్ఞానకాండము — ౫ దళము.

సిద్ధుం డిట్లుపక్రమించె: నామధారకా! చెప్పెదవినుము. శ్రీమన్నారాయణుండు భక్తవత్సలుండౌట సంబరీష సంరక్షణార్థమయి నానావేషధరుండు కావలసెనని మున్ను చెప్పియుంటిని గదా. అవియె మత్స్యాది దశావతారములు. అందందయ్యధోక్షజుండు సాధుసంరక్షణమును దుష్టశిక్షణమునొనర్చి ధర్మసంస్థాపన మొనర్చియుండె. ద్వాపరాంతమునఁ గలిదోష సమాక్రాంతులగు బ్రాహ్మణులు జ్ఞానసంపదతొలఁగి దురాచారాదుల మెలఁగుచుందురని యెంచి ధర్మసంరక్షణోద్యోగులైన యుమ్మహానుభావులు శ్రీగురునాథులు మున్ను భగీరథ ప్రేరణమున జాహ్నవి యట్లు భూమిపై నవతరించిరి. అల దత్తాత్రేయుండు భక్తియోగాన్వితయగు నొక బ్రాహ్మణికి స్తనపాయియయ్యె. అదెట్లనిన మున్నొకప్పుడు పూర్వదేశమునఁగల పీఠికాపురాఖ్యనగరమున సద్వంశసంజాతుఁడొక విప్రుఁడుండె. అతని దాపస్తంబసూత్రము. పేరు రాజశర్మ. అతఁడు విధ్యుక్తకర్మాచరణ తత్పరుఁడు. సుమతియను తద్దార సదాచారయు నిజభర్తృపాదసేవక విచారయు గణనీయగుణగణప్రచారయుఁ బరోపకారాగ్రసంచారయునయి భక్తిమై నతిథి సత్కారాదులు నెఱపుచుండె.

ఒకనాఁడు వారియింటఁ బైతృకము జరుగవలసి యుండె. అట్టియెడనచ్ఛోటికిఁ దానతిథియై దత్తాత్రేయుండరుగుదెంచె. ఆ యిల్లాలు శ్రాద్ధనిర్వహణముకంటె ముందుగానె యాతనికి భిక్ష మిడెను. దాన నత్తలిరుఁబోఁడి బత్తిని గుర్తించి నదత్తుండు మూర్తిత్రయాత్మక నిజస్వరూపంబు నాతమ్మికంటికి దర్శనమొసఁగెను.

ఆభాగ్యశాలినియు వారిపాదంబుల కెఱఁగెను. అమ్మహాతుఁడిమ్మహిళామణి నభీష్టమేమని యడిగెను. ఆయమ వినయావనత వదనయయి యిట్లువిన్నవించెః 'జగన్నాయకా! విశ్వకారకుండవు సర్వతారకుండవు నీవకాదే? ఓహో పురాణపురుషా! భక్తవత్సలా!

ఆ. మునువిభీషణుండు ♦ నినుఁజేరరాజ్యంబు ।
నట్లధ్రువునకిడితి ♦ వచలపదము ।
భువనవిదితకీర్తి ♦ వవనిభక్తులఁబ్రోవఁ ।
గాదె యవతరింతు ♦ వోదయాబ్ధి ॥

ఈదీనురాలియెడ మీరుఁ గృపకలదేని మన్మనంబునంగల యడియాస లుడిగింపుమయ్యా, ఓయనాథనాథా! జగజ్జీవనా! మీరట్లనుగ్రహించినంగాని యీమీపాద జీవనజంబులవీడ' నని సాష్టాంగప్రణామంబుఁగావించెను. అంతనయ్యత్రిపుత్త్రుఁడామెను బ్రేమమైనుద్ధరించి, 'తల్లీ! నీవేదికోరిన నది తీరుపసంసిద్ధుఁడనై యుండ నడియాసలనికోనేమిటికి? సందేహింపక నీమనోవాంఛితమేమియో చెప్పుము. తప్పకసమకూర్తు' ననియె. అందులకాసుప్రత యిట్లను: 'బాబా! 'తల్లీ' యనుమీసంబోధనము నాయెడ సార్థకము కావింపవలయునని నాకోర్కి. నాకెంతయో పుట్టిగిట్టిరి. కనులుఁ గాళులు లేనివారై యేయిద్దఱో దక్కిరి. యోగ్యుఁడగు సుతుం డొక్కఁడైన లేఁడయ్యె. దురపిల్లఁజేయు మొఱకుపిల్ల లుండి యేమి? లేకేమి? సత్పుత్త్రుండు లేనిమనుగడవ్యర్థము. దీర్ఘాయువు శ్రీమంతుఁడు జ్ఞానవంతుఁడు జగద్వంద్యుండునగు భవాదృశ పుత్త్రరత్నమొక్కఁడు కలిగినఁగదా జన్మము సఫలముగాఁ గల్గును. అట్టిభాగ్యమునకై యపేక్షించుదాన' ననెను. శ్రీదత్తుండు నాపైదలికిఁ దాదృశుండగు గాఁదిలిసుతునిచ్చి మోదంబుఁ గూర్చిన దాన సజ్జనానేక ఖేదాపనోదంబు గాఁదగ్గ దేకదా యని నిజానుమోదంబుఁదెలుప నిట్లనియె: 'పతివ్రతా! నీకోరినట్లొప్పారుత. నీకిఁకఁ గల్గుకుమారకుండు కులోద్ధారకుండును దైన్యపాపతాపాప

పారకుండును భవాంభోధి నిస్తారకుండున్నై కీర్తిఁ గాంచెదిని. కాని తద్వాక్యపరిపాలన మొనసే నిలిచెదిని. లేదా నిలువ' దనుచు నంతర్ధాన మొందెను. ఆపోటిగయు మాటిమాటికి నీమాటలను స్మృతికిం దెచ్చుకొని విస్మృతినంపుచుఁ గొంత సేపటికి లోసికింకోయి జరిగినదెల్ల నిజవల్లభునకు నివేదించెను. అందుల కారాజశర్మ హృష్టాంతరంగుఁడై నిజాంగనం గని యిట్లనియె: 'ప్రేయసీ! అతం డెవ్వండో కాఁడు. దత్తాత్రేయుం డనుమ్ము. మధ్యాహ్న వేళల నాతండు ద్విజగృహంబుల కేగుచుండును. అనేకము పెక్కు-రూపులం దాల్చుచుండును. అట్టి యతిశ్రేష్ఠుని కన్నఁడు విముఖులము కారాదు. మాహురముఁ గరవీరముఁ బాంచాలేశ్వరము నాతని నెలవులు. అయ్యెడల నాతండు భిన్న రూపంబుల భిక్షువుగా సంచరించుచుండును. కావున విచారింపక యాతనికిఁ బ్రతిదినము లెస్సగా భిక్షయిచ్చుచుండవలయు' ననిపల్క. దాని చెప్పితి యప్పుడఁతి సరిగాని శాస్త్రముజరుగకముందే యావంటకములోనుండి భిక్షయిడిన యపరాధమునకుమాత్రము మన్నింపవలయు' నన్న నవ్వి యారాజశర్మ యిట్లనును: 'పిచ్చిదానా! యంతకంటెఁ గావలసినదేమి? దేనివల్లఁ బితరులకు సంతృప్తి కల్గునందునో యవసికిఁ దద్ద్వారమునఁ గర్మఫలమ్ములఁ జేయుచున్నదో యట్టిసాక్షాద్విష్ణువే తానై వచ్చి భిక్షాన్నముం గొనిపోయెఁగాదే? దానఁ బితరులుం గృతార్థులఁగసి పరలోకమునఁ జిరముగా నుండఁగలరు సుమీ. నాకు త్రిమూర్త్యాత్మకుం డేయగు నా దత్తాత్రేయుని సేవించిన ధన్యతం గన్న దానవగుట నట్టి నిన్నుంగన్న యాపెయు మాన్యతనందఁగలదు. తద్వరప్రసాదమున నీకు నిన్నుం తయముగా నట్టి సంయమీంద్రుండు నుదయించు' ననియె. ఆదంపతులిట్టి మనోరథంబులోఁ గాలముఁ గడపుచుండ సుమతి వేఁకటియయ్యె. మాసపూర్తియైన పిమ్మట నొకబాలు బ్రుట్టె. జాతకర్మంబు జరిగె. జ్యోతిషికులు జాతకముఖ్యంబులం దెలిసి యాపసిపాప ముందొక తపసి కానోపుననియు దాన దీనోద్ధారుఁడై జగద్గురువగు నను

వించికొఁ గల్గుననియు భావిఫలంబులం దెలిపిరి. అదివిని తలి దండ్రులలరి యాశిశువు శ్రీగురుప్రసాద జనితుండయని నిశ్చ యించుకొనిరి. ఆబురుకనిఁ బాదంబులంగల గుఱుతులంబట్టి శ్రీపా దుండనిరి. ఆపట్టియు గుణశాలియు బుద్ధిమంతుండుననఁ బెంపొందు చుండె. ఎనిమిదవయేఁట నుపనయనముజరిగె. అంతనావటువు బ్రహ్మచర్యము యథావిధిగా నడపుచు స్వాధ్యాయాధ్యయనం బును శాస్త్రాభ్యసనంబును గావించుచుండెను. ఆతనిపాఠశక్తియు ధారణాపటిమంబును దెలిసినవారబ్బురపడి యాతని నవతారపురు షునిఁగా నెంచుచుండిరి.

ఆతండు పిన్నటనే ధర్మశాస్త్రవేత్తృతయందును వేదాంత భాష్య పరిచయంబునను దుదకఖిలాగమార్థ జ్ఞానంబునను నద్వితీ యుండని ప్రఖ్యాతివడసె అట్లు సర్వకలాపరిపూర్ణుండౌతత నయ్యు వకుని నాతని తలిదండ్రులు పరిణీతుంగావింపఁ జూచుచుండ నాతండు వారిని వారింప నిట్లనియె: 'జననీ జనకులారా! సాభివంద నముగా నేనొనరించు మనవి వినుండు. నాకొకప్రోయాలిం గట్ట నాలోచించి నన్నుఁదంటాలఁ బెట్టకుఁడు. విరతివనితాసంగ ముది తుండనేకాని యొకమానిసినొల్లువాఁడంగాను. ఎల్లనారుల నాతల్లి తీరుగ భావింతు. ప్రవృత్తి పరాఙ్ముఖుండనై బ్రహ్మచర్యనిష్ఠతోఁ దపంబొనరించి యోగిని గావలయునని తక్క వేఱొక్కఁడేది యుం గోరనివాఁడను. ఈమిశ్రశ్రీపాదునిఁ గృతార్థతఁ గని యుత్తరమార్గానుయాయి కాఁజెల్లు శ్రీవల్లభునిఁగా నెఱుంగుఁడ' డనెను. అదివిన్నంతనే యందా మొలనాఁగ కలనాఁటి దత్తునినుడులు జ్ఞప్తికిరాఁగా నిజపుత్రుఁ డాదత్తుండయనియు నాతండన్నదానికి భిన్నంబుగాఁ బల్కిన బన్నంబుగాఁ గలదనియు నెంచి మెల్లఁగ ననుసరించి తనయార్తిం దెలిపి చూచి యాప్తైనాతని యభీష్టమెట్లో యట్లు పోనీయవలెనని నిశ్చయించుకొనియె. అందులకయి యచ్చ్వాలు వయు మచ్చికమెయి నిజసుతుదగ్గఱకువచ్చినదయి జాలిగొలుపఁ 'దండ్రీ! నీవేకదా మాకుసంరక్షకుఁడవని నమ్మియున్న మాకు

నాశాభంగము కలిగింపకుమోయీ' యని కన్నీటిని గార్చుచు గాలి తాఁకున కొరిగిన యరఁటికరణి ధరణిఁ బవ్రాలెను. అట్లు పడి యున్న తల్లిని మెల్లఁగ లేవనెత్తి బాష్పంబులం దుడిచి కౌఁగిలించి యిట్లను: 'అమ్మా! దుఃఖింపకుము. ఏమి కోరిన నది సమకూర్తును. మదికి నెమ్మది చిక్కించుకొని చక్కఁగాఁ గూర్చుండు' మని వేఁడెను. సుమతియుఁ దనతనయు ననునయవాక్యంబులచే మదికుదిరి గద్గద మృదువుగా నిట్లు పలికెను: 'నాయనా! నిన్నుఁ గన్నా దిఁగఁ గన్నంత నాకు ముందున్న తుందుడుకెల్ల నడఁగెనోయీ, కన్నతండ్రీ! నీవు మాపేదఱికముడిపి పెద్దతనమున మమ్మాదు కొందువని కదా మాయాస? కాటికిఁ గాళ్లు సాఁచుకొని యున్న ముదుసళ్లమగు మాకిఁక నున్న పిన్నవాండ్రలో నొకఁడు కుంటు వేఱొకఁడు గ్రుడ్డియు నాయెను. చిన్నఁగనున్న కన్యకవగు పిన్నా తఁడ వీనొక్కండవకదా. ఇట్టి నీవు సన్యాసులలోఁ జేరిన మాకిఁక దిక్కెవ్వ'రని యడిగెను. ఆమాటలు మనమున నాటుకొన్నంత నే యాలీలాపూరుషుండు దయార్ద్రహృదయుండై నిజాగ్రజన్ముల దెస సాధు దృష్టిని గృపావృష్టిం గురిపించెను.

తే. క్షణములోనఁ బంగ్వంధు లీ ♦ క్షణమువలన ।
సుపద సేత్రిత విజ్ఞత ♦ సుగతిఁ గని ।
రినుముసొన్నఁగఁ బరుసము ♦ టిన బరుసునఁ ।
గృపణతయిఁ జెన్న శ్రీదత్త ♦ కృపను గన్న.

అట్లఖిలార్థ సంపన్నతం గన్న యాచిన్నవాండ్రు వరుసునఁ బిన్నయయ్యగోసంబుల మిన్నయైన గరిష్ఠాని యోగసిద్ధిగరిష్ఠుని సంఘటితాగ్రజాపూర్వైశ్వర్య సహితస్థుని సాక్షాద్విష్ణునిగాఁ దెలిసి వినతులైరి. శ్రీపాదుండు నయ్యన్నలమీఁదఁ బ్రసన్నుండయి వారలఁ గవుఁగలించుకొని సంతత జనని జనకానంద దాయకులుగా నైహికాముష్మిక సుఖంబులెల్ల ననుభవించి తుదకుఁ గైవల్యం బందునట్లనుగ్రహించె. అంత నాతండు తనతల్లి దెసకుఁ దిరిగి

యిట్లను: 'అమ్మా! యీయిర్వురు కొమరులవల్ల నీకానందంబు గనుము. వీరు వేదోక్తపరిపూర్ణాయుస్సంపదతోఁ జెంపొందురు. వీరొక పెక్కండ్రుమనుమలఁ గందురు. ఇంక నీవంగడము ధనధాన్యసంపదలు కొఱవడవు. యశస్సంపదయుఁ దిరమైయుడెడిని. ఏతద్వంశజులెల్లరు వేదశాస్త్రపారగులయ్యెదరు. కావు నీవిఁక వెతనంద నక్కఱ లేదుగదా. ఇఁక నాకు సెలవీయవలయు కాదనవలదు. సాధువులకు దీక్షప్రసాదింప నుత్తరమార్గంబున బోవుదు' నని యాయమకు సాష్టాంగదండప్రణామం బాచరిం భక్తిభావనుండై తదనుజ్ఞవడసి తత్క్షణంబ వెడలి లీలావిహారబుగా ముందల్ల యోగిసద్మంబగు జగత్పద్మంబుం దొట్టి బదకాదులన్నట్టి నరనారాయణ ప్రముఖుల సందర్శించి యస్థైర్యము లంగల యాత్మీయభక్తులఁ బరామర్శించి దీక్షాదానంబొనర మనోగమనంబునం జనుచుఁ దుదకు గోకర్ణంబునన్నిలిచె' నని సిద్ధవచస్సుధారసం బల్ల నామధారకున కింతయుఁ గర్ణపేయబగుచుండె.

జ్ఞానకాండము — ఒదశము.

అపుడు నామధారకుండు శ్రీపాద శ్రీవల్లభులు భూమండలంబెల్లఁ దిరుగనేలయనియుఁ బెక్కుమహాక్షేత్రంబులుండ నవెల్ల వీడి గోకర్ణంబుననే వసింపనేమిటికనియుఁ బ్రశ్నించె. అందులకు సిద్ధుండు సహర్షంబుగా రమ్యగురు లీలావివరణం బగున ట్లుద్బోధింపందొడంగె: 'దత్తాత్రేయుండు తాను త్రిమూర్త్యాత్మకుండగు తీర్థస్వరూపుండయ్యుఁ దీర్థాటన మిషంబున భక్తుల దరిఁ జేర్పఁ దిరుగుచుండును. శంకరరూపుండగు తన నెలవు గోకర్ణంబయని ప్రథితంబుగావింప నటనిలిచెనుమ్మీ. నిరుపమమగు తత్క్షేత్రమహాత్మ్యంబు నీకుఁ జెప్పెదనాకర్ణింపుము. అచ్చోటఁ బెక్కు రిష్టార్థములంబడసిరి. అచ్చోట శ్రీవిష్ణునాజ్ఞనుగొని గణేశుండు మహాబలేశ్వరాఖ్య శివలింగప్రతిష్ఠ గావించియుండె' ననవిని శిష్యుం డక్కేల

శాపింపఁబడిరయెనో నుడువుం" డన గురుండు సకలాభీష్టప్రదాయకం బగు శ్రీమహాబలేశ్వరగాథ నివ్విధంబునఁ జెప్పెః—

మున్ను పులస్త్య బ్రహ్మకుఁ గైకసియను ప్రేయసి యుండె. ఆమె నిరంతర శివారాధనైక తత్పరయై తదర్చన నొనర్చినఁగాని భుజింపనిదై యుండె. ఇట్లుండ నొకనాఁడామె పూజింప శివలింగము లభింపదయ్యె. అపుడామె వ్రతభంగము గాకుండ మృణ్మయలింగం బొక్కటి నిర్మించి భక్తిమీఱ నద్దాని నారాధించుచుండె. అపుడామె తనయుఁడును గ్రూరాత్ముండునగు రావణుండది గాంచి తల్లి నిట్లడిగె: "అమ్మా! నీవు చేయున దేమి? నాకుఁ జెప్పితీఱ వలెను. సిద్ధుల నెల్లరఁ గాలిబంటులఁ జేసికొనఁబూనిన యీనాకు నీవు తల్లివనిపించుకొనుచు నీచవంటి యిట్టిపనులకుఁ దంష్ట్రప్రసాదంబు లిడుచుండు దౌర్భాగ్యంబునకుఁ జాల్పడఁజూచి సహింపఁజాల కున్నాను. ఇంతకును దీనివల్లనగు లాభమేమో చెప్పవలెనే" యనవుడు నామె కైలాసప్రాప్తి యిట్లనప్పు దాననని యనెను. అది విని యాదశకంధరుండిట్లనె: "ఏమో యనికొంటినే! ఆభాగ్యము నకా? ఎంతవృథాయాసపడుచున్నదానవమ్మా! నాతోఁ జెప్పిన నిప్పుడె యొకరెప్పపాటగునంతలోఁ జప్పున నప్పురహరు నిలయంబ తెచ్చి యిచ్చోట నుంచుదునే!

కం. వృథ కాదు నాదు నుడి యిది ।
వృథ కర్పనిదర్పతంబు ♦ వినుమిదె యమ్మా! ।
విషహరుతోడఁ దెత్తు ని ।
మిషమున నిట వృత్తువిడుము ♦ వృథఁ జేర్పడకే.

అని మనోవేగంబునఁ గైలాసంబునకై లంఘించిన యాలోకరావణుండు భీకరాకారుండై

మ. తన కేలిర్వదిసాఁచి రౌప్యనగము ♦ నట్టుండు గాఁజుట్టి ప ।
ట్టినపట్టు న్విడకుండ సత్తులు పదిం ♦ టిం గొండ కావించి పై ।

త్తి నిజోరుద్వయి నూఁది పండ్లు బిగియ • నీడ్చెంద్రంబుగా నూఁపిరు
మ్మసి కుప్పించుచు లేవనెత్తె దిశల • న్హాహారవం బారఁగన్.

మ. ప్రళయం బోయనఁ దల్లడిల్లె నిఖిల • స్వర్లోక పాతాళము
ల్చలనం బందె సశైలకాననముగా • సర్వంసహాచక్రము
ల్లలనాడెన్ ఘనకాచలం బమరులె • ల్లన్ స్వర్మభోగీశ్వరు
ల్తలఁకుం జెందగణంబులుల్కనుమ భీతం జేసె దైత్యోద్ధతిన్.

అట్టియెడ నాసర్వమంగళ నిజేశునీశు నుద్దేశించి, 'యీయ్య మంగళం బేమి? కైలాసము కూలనున్నదా? సభాగారములూఁగులాడుచున్నవే అఖిలదిక్పాలరగు మీ కీనిబ్బరమేలా? అయ్యో! యింకఁ జూచెదరేమి? ప్రతిక్రియకై యోజింపరే! దయఁ జూడరే! కృపాభావా! మహాదేవా!' యని మొఱవెట్టుకొన్న నయ్యీశానుండదరక ముదితకు బదులిడెను: 'హైమవతీ! యింత ధృతివీడుదేమే? మనభక్తుఁడు పౌలస్త్యుఁ డాడుకొనుచున్నాఁడు. అంతకంటె మఱేమి యుపద్రవము లేదులే. భయపడకు' మనెను. అందులకా శర్వాణి యిట్లనె: 'పాపమా గీర్వాణుల దెసఁ జూడుండి. వాని చెర్లాట మాడుటలో నెంతకీడు మూడనున్నదో! వెక్కస పాటున దిక్కుకాన కొక్కుమ్మడిం గ్రిక్కతిల్లుచున్నారే!' యని ప్రక్కనున్న యింతి యాచక్కటిం జూచి నక్కలకంఠుండు చక్కన నవ్వుచు నొక్కక్షణంబునఁ దనడాకేల నొక వ్రేలిని కైలాసంబునం గీలించినంత.

కం. డొంకిన గిరిక్రింద నసురుఁ
డంకిలిఁగొని జంకుచు శర • ణాగతరక్షా!
కంకునకుం గంకుఁడవగు
శంకర! కింకరుఁడఁ బ్రోవు • చచ్చితి ననుచున్.

మున్ను మిన్ను మన్నుఁ గనకున్నను దానాఁబన్నుఁడై ప్రపన్నుండైన తన్నక్తంచరాధీశునెడఁ గిన్నరేశాప్తుండు దయఁ గొన్నవాఁడై కన్నత్తక వానిం దిన్నఁగాఁ బోనిచ్చెను. అట్లుసుమతి

శేఖరుచే విడువంబడినయాణిడు గవ్యూత నడతడఁబడ నీవలికివచ్చి
తలలు తడవికొనియె. అంతఁ దన మనుగడ కేడుగడయైన మృదు
నేడఁ గృతజ్ఞుఁడయి ముఖరనిజముఖ దశకంబు వీణానుగంబుగా
స్వరసప్తక మిళితంబుగ షట్త్రింశద్రాగిణీ రాగషట్క సహితం
బగు హృదయంగమ గానాలాపంబులతో నన్నటరాజశేఖరుం
దనిపె. గిత్తతత్తడిటేఁ డాదైత్యేశ్వరు బత్తికిం జిత్తంబలరఁ
గృపాయత్తుండై సాక్షాత్కరించి వరమడుగు మనుటయు నవుడా
పూర్వదేవుం డిట్లుపలికెడి: "శర్వా! కలుములబోటి నాకు బోన
కత్తె. నవనిధులు నాయాజ్ఞ కడుగుదాఁటకయుండు. చతుర్ము
ఖుండు నావద్దఁ బంచాంగము చదువు బాపనయ్య. ముప్పది
మూడుకోట్ల దేవతలును నాయానతికి బద్ధులుసుమ్మి. శుచియే
మాకగు చాఁకలి. జముఁడైనను నాసెలవందకుండ నేరిని ద్రుం
చింపఁడు. నాయనుంగు సోదరుఁడు కుంభకర్ణుఁడు. కొమరుఁ
డింద్రజిత్తు. దివౌకసులకు రాకాసులకు నెట్టరాని వారాశి
మధ్యస్థిత మొకదీవియూరాపు. వేలుపుగిడ్డి నే మా
దొడ్డిలోఁ గట్టించి యుంచినాఁడ. నాకాయుఃపరిమితి వేయికోట్ల
యేండ్లవఱకున్నది. కంచుకాగడాలుపెట్టి వెదకినను నాకేక దీటె
వ్వారుం గానరారు. నాయోగ్యతలు నీవెఱుంగనివికావు. ఇఁక
నాయీరాకడయున్నదో మాతల్లిగారికొఱకై కైలాసముం గొంపో
వుదమనియే కాని మఱేమిలేదు. నేనట్లు తీసికొనివెళ్ళిన నావె
మిమ్ముఁ బూజించునారె. మీరిప్పటికైనఁ గృపాలోకంబున
నాయీకోర్కె దీర్పుఁ' డని హస్తవింశతికంబున నమోవాకంబు
గాఁబల్కె. ఆ లంకాధిపు శంకరుండిట్లు సంతృప్తిపలచు: "మం
చిది. నీగానంబున కానందించితి. కాన నెవ్వరికివందరాని యాత్మ
లింగంబే నీకుఁ బ్రసాదించువాఁడను. నీకిఁకఁ గైలాసంబుతోఁ బని
యేమి? అస్మత్ప్రాణ లింగార్చనంబుననే సకలార్థంబులుం
జేకూరు. త్రిసంధ్యములను రుద్రాభిషేక పూర్వకముగాఁ బూజిం
చుచు షట్కోత్తరశత షడక్షర మహామంత్ర జపంబుఁ గావించు

చుండుము. మూడేండ్లు విడువక యీదీక్ష నడపినయెడ నెట్లో అని కోర్కెయుండదు. ఇది యది యని యేమి? తుదకు నీవే నా రూపమొందెదవు. ఈ యాత్మలింగమున్నదే? కాలుండు గీలుండు మూలకుం బోవు. తత్సందర్శన మాత్రమునఁ బాపంబులెల్లరూపు మాయు. నీవుగమనింపవలసినదొక్కటి. ఇదిమాత్రము నీవులంక కుం జేరుదనుకఁ ద్రోవలో నెక్కడను గ్రింద నుంపఁ గూడదు. వర్షత్రయ సంపూజనమున నీవే మహేశ్వరుండ వౌటయుం నీలం కయే కైలాసంబు కాఁగల్గునని యది ప్రసాదించినంత నయ్యం దారి వీరుండు సాంద్రభక్తి యుక్తుండయి చంద్రశేఖరు చరణ యుగళంబునకు సాష్టాంగ దండ ప్రణామంబు నల్పి తిరిగి లంక త్రోవఁబట్టె.

రావణుండు మళ్ళినంత మనముళ్లయతి యదివిని యింద్రు పాలికిం బరుగునం బోయి యిట్లు మందలించెఁ. ఏమోయీ! నీకొంపమోపుచుండఁ గాలిమీఁదఁ గాలూని కూరుచుందువే. ఇంక నీయైశ్వర్యమెల్ల రావణాధీనమౌచున్నదిలెమ్ము. నాఁడు శివునివల్లఁ బ్రాణలింగముం గొని చిరాయువగుచున్నాఁడు. మూడేండ్లది పూజించినఁ దనరూపే కలుగుననియు వానికింకఁ జావుండదనియు లంకయే కైలాసమగుననియు వానికి శంభుండు చెప్పినాఁడు. ఇట్టి వరంబులొందిన యాదివిషద్విషుండు పట్టఁ బగ్గాలు లేకుండ నెగురుచుఁ బోవుచున్నాఁడు. వాఁడు బంధించిన త్రిదశుల కింక మోక్ష మెక్కడిది? ఇంక నారందలు తత్కృపంగన రంభోర్వశ్యాదులం గానుకలుగాఁ గొనిపోయి లంకలో నాతనికరిగాఁ పడియుండ వలసినదేసుమ్మను నారదోక్తుల కదరిన పురుహూతుం డమరసహి తుండై యమ్మునివర చరణంబులకెరఁగి తిమగతి యింక నేమని యడిగె. అందుల కా జడదారి త్వరితగాఁ బోయి యాసురజ్యేష్ఠుని పాదములమీఁదఁ బడిననేమైనఁ దెగువున్న వలఁదే సూకవలయు' ననిరెను. అంతటఁ దన్మునిపురస్సరుండై పురందరుండు సత్య లోకంబునకరిగి జరిగినదెల్ల నయ్యరవిందోదరున కెఱింగించి కర్త

వ్యంబుఁ దెల్పుమనిరి. అదివిని యాపెదవేలు పసురాంతకు దెసకుంబోయి విన్నవించెదమనెను. అంతవారు ముగ్వురు వైకుంఠంబునకేగి యాశంఖహస్తున కిట్లనిం దెల్పిరి: "శౌరీ! శివ ప్రాణలింగంబుఁగాని సాంగాదులంకాధిపు భంగంబొందించినం గాని మనంగలవారము గాము. ముందింక వాఁడే లింగంబు గొను న్నాఁడు. అపుడు వానివశంగం జేయ నెవ్వరికింగాకుండు. ఇప్ప టికే వానిచెఱసాలలెల్ల సురవారములతో నిండియున్నవి. ముప్పు ముందింకేమి వాటిల్లనున్నదో! హరీ! యాయాగం బొడిఁగొనఁ ద్వరపడవలయును. నీవు ధరణి నవతరించినంగాని వీలులే దన నుడు నీయనర్థంబు సంఘటిల్ల నేమిటికని కినిసిన వనమాలి దిగ్గన లేచి రజతాద్రికి డిగ్గి యయ్యగ్గికంటి కిట్లను: "కృత్తివాసా! మత్తా సుర మత్తేభంబు బత్తిసేసిన మాత్రన ప్రాణలింగం బిత్తువే? క్రూరరాక్షసుఁ డెయ్యెడ. నాఁడా గడంబునఁ దాగడించిన బాన వాలుల గాసినొందుటెఱుంగవా? దుష్టుల కిష్టంబులుఁగూర్చు టెల్ల గాలిమేఁతరికిం బాలువోసిన లీలనేఁగదా. చూడుము. వాని కిపుడమరత్వంబు ప్రాప్తించనున్నదాయెను. స్వర్గము వానికే నము కానోనే' యని వగచుచున్న వైకుంఠునకు శ్రీకంఠుండిట్లను ఁ అరవిందలోచనా! నీవు పొందినమాట నిజమే. వాఁడు నిజ శిరంబుల వీల్చి యందు వీణెయగా సమర్చి స్వరయుక్తంబుగా సామగానంబొనర్చె. తద్భక్తిచేఁ బరవశుండనైతి. నేనేమి? మాగౌరియు నారీతినే సమ్మోహితాంతరంగయై లింగంబొసంగ నంగీకరించె. అపుడాతనిచేతఁ జిక్కితి ననెను. శ్రీధరుం డందులకుః " భూధరేశా! యెవ్వనను నీవు బాధకంబులగు వరము లిచ్చి నన్ను వేధింపక మానవుగదా. దుష్టులు మదోన్మత్తులు నయి దేవబ్రాహ్మణ పీడాకరులైన భయంకరాసుర సేనలు ప్రబలి నంతనే వారిఁ బరిమార్ప నేనేదో రూపున నాపుడమిపైఁ బుట్ట వలసి వచ్చుచుండును. అయినదయినది. ఇంతవఱకు నీవా లింగమిచ్చి యెంతసేపై యుండును? వాఁడెప్పటికింక లంకకుఁ జేరు

యుండఁడుగదా." యని యడిగెను. సాంబుఁడైదు గడియల కంటె మించలేదనెను.

వెంటనే వెన్నుండు ప్రొద్దుఁజూడవచ్చి నట్టీవలికి వచ్చి కనుసైగసేసి నారదుంబిల్చి చెవిలో నిట్లనెను: "చూచితివా? వాఁడదిగొంపోవుచున్నాఁడు. నీవిప్పుడు చచ్చిన వానిని త్రోవలోనే కలిసికొని యేవో మాటలతోఁ గొంత కాలయాపనము సేయువలయు. వాఁడిప్పటికింక నింటికిఁ జేరి యుండఁడులే. ఎట్లయిన సూర్యాస్తమయ మగునంతవఱకుఁ గడపఁగలుగుదువేని వాఁడయ్యెడ సంధ్యావందనమునకయి కూరుచుండక మానఁడు. అప్పుడైన నేదో భంగపాటు సంభవింపకపోదు. చూతము. త్వరగాఁబొ"మ్మనెను. అది విన్నంతనె యామునియు గృహాభిముఖుండై నడచుచున్న యారాత్రించరేశ్వరుని మార్గమధ్యంబునం గలియ మనోవేగంబునం బోయెను. అంత నామాయలమారి శౌరి విఘ్నకారియగు హేరంబునిఁ బురికొల్పనెంచి యాతనిం జేరఁబిలిచి యిట్లనుః "ఓయీ! రావణుఁడు నిన్ను లెక్కసేయకున్నాఁడు. ఇప్పుడే మీనాయనను మెప్పించి ప్రాణలింగ మపహరించికొని పోవుచున్నాఁడు. కాఁబట్టి నీవిప్పుడే విప్రార్భకరూపమున వానిం గలిసికొని యేదేనొక విధముగా వానిని వంచింపవలెను. సాయంసంధ్యాకాలమున వాఁడర్ఘ్యప్రదాన మొనర్చును. అది మార్గమధ్యమునఁ గావింపఁజేయ మునుపు మాన నారదుండు నడచినాఁడు. ఎట్లయినను వాఁడు శివాజ్ఞ మీఱి యాలింగము క్రిందను బెట్టఁడు. మఱి త్రిసంధ్యాది కాలములందు దానిని దనచేతను ధరింపఁడు. అట్టియెడ నీవు వానికి ముందు నమ్మకము గలుగఁజేసి వాని చేతిలోనుండి యెట్టయిన నద్దానిని సేకరించి పరాకునఁబెట్టి నట్లాలింగమును భూమిపై నిడుము. ఇఁక నది కదలదు. ఈపని నీవల్లఁగావలె" నన్నంతనే "సరే" యని యాబొజ్జవేలుపు తనకు "దారిబత్తెమిత్తు"వని యడిగెను. మాధవుండు నాతఁడు కోరినట్టుఁ బంచభక్ష్య

మోదక లడ్డుకాదిక భక్ష్యానేకంబులను నారికేళేక్షు సాదిమాద్రి ఫలవారంబులంగట్టి యిచ్చె నంత వటువేషధారియగు వెనకచ్చె వెడలె. ముందరిగిన దేవర్షి రావణునిఁ ద్రోవలోనే కలిసికొని 'యెక్కడినుండి రాక' యనవుడు నాదానవుండు నడచినదెల్ల వానికి నివేదించెను. నారదుండది విని వానితో నిట్లనియె: "ఆహా! యిప్పుడు గదా నీయదృష్టము పండినది. ఏది? కొంచెము కూర్చుండి నాకాలింగ మొక్కమాఱు చూపవా?" యని యడిగెను. ఆనిశాచరుఁడట్లయిన సందేహములోనే కొంతమెల్లఁగ నుత్తరీయము క్రిందనుండి యద్దానినగపఱచె. అదిచూచి దైత్యేశుం గూర్చుండఁజేసి యామహానియు నిట్లభివర్ణింపఁ దొడఁగె: "దీని పూర్వోత్తర వివరము నేనెఱుఁగుదునులే. ఇదియెట్టిదో నీకుఁ జెప్పెద సావధానుండవై వినుము. పూర్వమొకప్పుడొక మూఁడు కొమ్ముల మృగము కాలాగ్ని సదృశాకారముతో నడవియందు సంచరించుచుండెను. దానికి మహిషాది వన్యమృగములెల్ల నాహారములగుచుండెను. ఒకనాఁడు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు వేటకయ్యటవికేగిరి. వారద్దానిం బరిమార్చి దానిమెదడు చీల్చి కొనితినిరి. పిదప దాని కొమ్ములక్రిందనున్న మూఁడులింగాల తలకొక్కటిగాఁ దీసికొనిరి. వానిని వారు ప్రాణతుల్యముగా సంరక్షించుకొనుచుందురు. అందు శివుఁడందినది దీని. దీని మహాత్మ్యచెప్పెద. శ్రద్ధగా వినుము. మూఁడేండ్లెడ తెగక యి[illegible] నెవ్వఁడు పూజించినను దద్భక్తుండు యీశానుండగు. ఇది యెచ్చోటనున్న నచ్చోటే కైలాసంబయ్యెడిని. లింగధారణము నకే మూర్తిత్రియు మాహాత్మ్య మొదవెడిని. ఇదింకొక్క-మహాత్మ్యముకూడఁ గలదు. చెప్పెద విను" మనుచు నింకేమియో ప్రసంగింపఁబోవ దశకంధరుం "డిఁకవిన నవకాశము లేదు. నేను త్వరగా లంకకుఁబోవలయు. పోని" మ్మనియెను. అపుడాతపసి "వీఁడాగునట్టులే" దనికొని "మైనను సంధ్యాకాలమైనదాయె. నీవో బహుళవేదాధ్యయన పరుఁడవయితివి. విధివిహిత సకాల

సంధ్యావందన ముడిగి యెట్లు నడతువయ్యా! ఏమిరా నాకింగులకు? నా సంధ్యాకృత్యములను నేను నిర్వర్తించుకొనదగాత" మని కూర్చుండెను.

ఇంతలో వర్ణివేషధరుండగు వర్ణాత్మజుండు నాగదృష్టిపథంబున సమిత్తులం ద్రుంచుకొనుచున్నట్లగపడెను. అతనిం జూచి వంత రావణుండు తనలో నిట్లనుకొనును: 'సంధ్యావందనము మానిన వ్రతభంగమగునారా. త్రిసంధ్యాకాలంబున నీలింగంబు నేను బట్టుకొని యుండనుగూడదు. క్రిందను బెట్టనుగూడదాయె. ఈసింధుతీరంబునం దిరుగాడుచున్న వటువుచేతి నిది నొక్కింత సేపుంచి నిత్యకర్మంబు నెఱవేర్చికొనదంగాక. ఈబ్రహ్మచారి విశ్వాసఘాతుకుఁడు కాఁగూడదని నిశ్చయించుకొని వానిసమీపించెను. వాఁడీపదితలల వానినిజూచి బెదరెనోయనునట్లు పాఱఁ దొడఁగె. రావణుఁడు వానికభయదానమొసఁగి మృదువుగా 'నాయనా! నీవెవ్వఁడవో నీతలిదండ్రులెవరో చెప్పుమా' యని యడిగె. అందుల కాగోఁచిబాఁతఁ డిట్లను: 'ఏమయ్యా! మాతలిదండ్రులెవరని యడుగుదురే. వారెవరైన మీకేమి? మీవద్ద నేనేమైన నప్పుఁగొన వచ్చితినా?' యనుచు రావణుఁడు వాని చేతులు పట్టుకొని 'కాదోయీ' మిత్రభావమునఁ బ్రశ్నచేసితి' ననియె. అపుడావటుఁ డిట్లుచెప్పె: 'మానాయన పేరు శంకరయ్య ఆయన తలవెండ్రుకలు జడలుకట్టి యుండును. ఒంటిబూడిద పూసికొని రుద్రాక్షమాలికలు వేసికొని యింటింటి కుపాదానమునకుఁ బోవుచుండును. మాయమ్మగారి పేరో 'ఉమ'. సరిగాని యెందులకో యీపుట్టుపూర్వోత్తరములెల్ల నడుగుచున్నారు. నేనో చిన్నవాఁడను. మిమ్ముఁజూడ నాకు భయమగుచున్నది. వదలుఁడు. నాచేయి వదలుఁడు. నేనింటికిఁ బోవలెనను. పాప మారావణుఁడదివిని వీఁడెవఁడో బీదబాఁపని కొడుకనికొని వాని కిట్లానఁగొలిపె: 'అబ్బాయీ! మీనాయన యడిగి[illegible]ని తినువాఁడాయె. పాపము. నీకుఁ గడుపునిండ సన్నమైన నుండదుగాఁబోలు.

దనచేతఁ గలలింగమును నేలమీఁద నుంచెను. పుష్పవృష్టి కురిసె. రావణుండు నర్ఘ్యప్రదానానంతరమున వెనుకకుఁ దిరిగివచ్చి లింగము క్రింద నుండుటఁ జూచి యాకొంటెపిల్లగాఁడు బుద్ధిపూర్వకముగ నట్లొనర్చెనని వానితుంటరితనమునకు వగచి పదినోళ్లతోఁ బడదిట్టుచు వానిఁ గొట్టఁబోఁగా వాఁడేడ్చుచు 'నిరపరాధిని నన్నుఁ బట్టుకొని కొట్టవచ్చుచున్నావా? మా నాన్నతోఁ జెప్పెదనుండు' మని పాఱిపోయెను. అంత రావణుండు వంగి లింగముం గైకొనఁ బోయెను. ముందొకచేతఁ బిదప రెండుచేతుల నిట్లు తుదకాదోర్బలుండు తనయిరువది కరములతో నూఁపి పెకలింతమన్న నాతని తరము కాదయ్యె.

విసిగి యసురుండు వసుంధర కంపింపఁ దనశిరస్సునేఁ బడ బాదికొనియె. అలనాఁటినుండి యాలింగమును మహాబలేశ్వరమనియుఁ దన్నిపీడనంబున గోకర్ణాకృతి నొందిన యాప్రదేశమును గోకర్ణమనియు ననఁజొచ్చిరి. రావణుండటఁ దపం బాచరించి వరములందెను. అప్పటినుండి దేవతలు కూడ నటవసించుచుండిరి. ఇట్లాక్షేత్రమాహాత్మ్యము స్కాందంబునఁ జెప్పంబడి యున్న' దని సిద్ధుండు వివరించె.

జ్ఞానకాండము — ౭ దళము.

నామధారకుండు 'గోకర్ణంబున నెవరెవరు వరములఁ బడసిరో యార్యావర్తమునఁ గల యితరతీర్థములెల్ల విడిచి శ్రీపాదులు గోకర్ణంబుననే నిలుపనేమిటికో సాకల్యంబుగ నాకర్ణింపఁ జేయుఁడు. సద్గురు భక్తులకెల్లఁ దత్తీర్థమాహాత్మ్యంబు శ్రోతవ్యంబకాదే' యనవుడు సిద్ధుండిట్లు చెప్పందొడంగె: "మున్నిక్ష్వాకువంశమునఁ బరాక్రమసంపన్నుఁడును ధార్మికాగ్రేసరుండును దయాశాలియు నగు మిత్రసహుండను భూజాని తేజరిల్లె. అతఁడొకనాఁడు క్రూరమృగానేక శరణ్యంబగు నరణ్యంబున వేఁటాడఁబోయి పెక్కులు వ్యాఘ్రాదికంబుల నుక్కడంచె. అయ్యెడ భీకరాకారు నొక్కరక్కసుం బొడగని యాగ్రహమ్మునఁ బెక్కమ్ముల

నొక్కమ్మఋషిం గురించి చెక్కాడె. వాఁడసువుల విడుచుఁ దన గతికి వగచు నిజానుజాన వెలుగత్తి తనను బొలియించిన వాని నెట్లని మడియింపఁ గోరద' యనుచు మృతినొందెను. పిదపఁ దదనుజన్ముండగు మాయావి నరరూపము ధరించి భూపుని ననుసరించి యాతని కొలువునఁ జేరి యానుకూల్యముఁ బడయవడఁగి మడఁగి చరింపఁజొచ్చెను. నాఁటి మృగయావిహారంబు ముగిసిన వెనుక సపరివారుండయి రాజేంద్రుండు తిరిగినిజపురంబునం జేరెను. ఆకైతవ వేషధారియుం జేరి యుద్యోగంబులు సలుపుచుండె. ఇట్లుండ నొకట మిత్రసహుండు పితృకంబు నిర్వర్తింప వలసె. అందులకై వసిష్ఠాదులు నిమంత్రితులైరి. అట్టియెడ నాతఁడు పాచకుపనుపుల నెఱప నీకపటసేవకు నియోగించెను. వాఁడును వల్లెయని యేరెఱుఁగకుండ మోసపుచ్చి నరమాంసము వండించెను. వడ్డింపఁబోఁగా శిష్టుండగు వసిష్ఠుండది నరమాంసంబని తెలిసికొని కోపించి నృపతింగని యట్టి యభక్ష్యపదార్థ మిడినందున బ్రహ్మరాక్షసుండ వయ్యెదవుగావుత మని శపించెను. ఏపాపమెఱుంగండగుట నరేంద్రుండు పందులకలిగి యకారణముగాఁ దనను శపించినందునఁ దాను బ్రతిశాపంబిడెదనని జలాంజలి వట్టెను. ఆసమయమున దమయంతి యను తన రాజ్ఞీమణి వారింప నూఁడిల్లి పుడిసిటఁగల నీరము జారవిడిచెను. అట్టి కలుషితజలము చింది నిజపాదంబులం బడియె. దాన నాతండు కల్మాషపాదాభిధానుండగు బ్రహ్మరక్కసుండు గానయ్యె. అంత నాదమయంతిమతల్లి యామునితల్లజు పాదంబులంబడి "స్వామీ ! మీబిడ్డనుగదా. కరుణించి నన్నుద్ధరింపఁ బతిభిక్ష పెట్టరే" యని దీనంబుగా నడుగ మునివరుండు శాంతుండై దివ్యదృష్టివల్ల యథార్థం బెఱింగి తానన్న దమోఘంబుగానఁ బండ్రెండేండ్లు మాత్ర మట్లుండి పిదప యథాస్థితిం గనుఁగావుత మని యనుగ్రహించి నిజాశ్రమంబునకుం బోయెను. అట్లు రాజును రాక్షసుడై కర్మవశమున మహాటవిం జేరి పసుల మానిసుల మెక్కఁదొడఁగెను.

ఇట్లుండ నొకనాఁడవ్వన మార్గంబునఁ బోవుచున్న విప్ర దంపతులం గని క్షిప్రంబుగాఁ దాఁబోయి వ్యాఘ్రంబు వృషం బునట్లుం దా మగవాని బిగియఁగొనియె. అప్పుడు విభీత చేతసయగు నాపుణ్యాంగన యశ్రుల రాల్చుచు నిట్లు మొఱ్ఱవెట్టె. "బాబూ! నాకుంకుమ నిల్పుము. నా విన్నపమిది వినుము. నాప్రాణేశ్వరు నందుకంటె నా ప్రాణమునందు నాకెక్కుడు తీపిలేదు. వారిని దక్కించి నాదుఃఖంబు వారింపుము. లేదా ముందు నన్నుఁ గబ ళింపుము. సతులకుఁ బతిలేని బ్రతుకు వితగాదే! కటాక్షించి పతిభిక్ష పెట్టుమా. అయ్యో! నన్నుఁ దిక్కుమాలినదానిఁ జేయకుమా. ఇక్కుమరుఁ బాయుంపునాని బక్కనినా యొకమినాని బిక్కలిగాఁ జదివినవాని నీయొక్కని భక్షింపక నాకు దక్కించి తేని జగమెల్ల రక్షించినంత పుణ్యంబు నీకు దక్కెడిని. ఓయి జెట్టీ! నన్ను నీపట్టినిగా భావించి దీవింపుమా. మాకడుపునఁ బుట్టినవారికి నీనామంబుఁ బెట్టికొందుము, తండ్రీ!" యని పరి పరి విధములఁ బరివేదనంబొనర్చినను బాపమాత్మయైనయది పలుకు లం జెవులం జొరనీయ కామె యేలికం జీల్చి నాలికసాఁచి వక్షంబు వ్రీలిచివైచె. తన కట్టెదుట నాథునట్లు తనపెన్నిటిని గొట్టు పెట్టుటంగనిన యాబోటిక బిట్టేడ్చుచు నాహంతకు శాపోప హతుం గావించునదయి యిట్లనియె: "ఓయీ! అక్కవంగ జోడవైన యువతీపతివైయు శాపవశంబున దిక్కుమాలిన గక్కసి వైతివి. పండ్రెండేండ్లిట్లు పడియుండిన పిదపఁ బునస్సంప్రాప్త రాజ్యుండవు కానేర్పడియుండె. ఇఁక నట్టియెడ నాకుందు నీవంద నీసుందరిఁ బొందఁ గోరెదేని నీవప్పుడ మ్రిందెదు గావుత. అట్లే బ్రహ్మహత్యాపాతకఫలం బనుభవించి తీఱెద' వని యాపతివ్రతా మణి శపించుచుఁ గ్రిందఁ జిందఱవందఱగాఁ బడియున్న యాయ స్థులఁ బ్రోవుసేసి చితిఁ జేర్చి యందవిచేర్చి కేలొన్నడ్చి యుమ్మలిక న్నమ్మాలు చుట్టుఁదిరిగి యందుఱికెను.

మారునకు నీకిట్టి వనవాసశ్రమం బేల? ఇంత చింతాకులిత చేత
స్కుండవు కానేమిటికో తెల్పు'మనియె. క్షితిపతి యతిపతి కిట్లనియె:
'విధివశంబున ముందు విప్రశాపంబు వంత బ్రహ్మహత్యా మహా
పాపంబును నాకు దాపరించె. అందులకెంతయుఁ జిత్తంబునఁ
గుంది ప్రాయశ్చిత్తంబునొంది యందందు ముక్కలిడి సంతత మహా
దానాచరణంబునఁ దవిలినను గ్రిందుకొనియున్న దురితంబింకని
వార్యంబుగా ననుసరించుచున్నది. కాని నేఁటికి నాజన్మంబు
సఫలతనంద నైనదని యెంచుచున్నాను. మహానుభావులరగు
దేవరవారి పాదాంభోజ ద్వితయంబు దృష్టంబుగాన నదృష్టంబు
కల్మి నింకఁ గష్టంబులెల్లఁ బాయుట స్పష్టంబకాదే?' యని సాష్టాంగ
దండప్రణామంబొనర్చె. కృపాసింధువగు ఋషిసింధువందుస్సై
నిట్లనియె: 'ఓయీ! నీకింక జంకువాయుఁగాత. శంకరుండ నిశ్శం
కంబుగా నీయంకిలిఁ బాపుఁగాత. బ్రహ్మహత్యను వినాశకం
బగు నొక తీర్థరాజంబుఁ దాసృజించుట మృత్యుంజయుండు
స్తుత్యుండు కానయ్యె. అది పావనగోకర్ణాఖ్యంబు. స్మరణమాత్రం
బున నిట్టి మహాఘంబులెల్ల దగ్ధంబులు కానయ్యెడి. సదాశివుం
డటనుంట ముదావహంబు. ఆపట్టున స్నాటినఁ గలానసానంబు
నను మందర కందరంబునఁ గందుమే ఫలం బదిపొందనౌను. అది
కర్పూర గౌరీశవసతి స్థలంబు. తత్తీర్థంబు తేజంబునఁ ద్యుతిక్కృత
ఘుసృకరసమానకంబు. నిశీధినులం దగ్గరివెల్గు లంధకారబంధురత
డిందఁజేయు నరవిందబంధుని కిరణసందోహంబునందలి యోజస్సు
బీజంబగు నోజ నయ్యైతీర్థంబులు పాపలేశాపనోదన క్షమంబులై
యెల్ల స్తోత్రపాత్రంబగు క్షేత్రోత్తమంబు గోకర్ణంబా కోటి యాధా
త్రీస్థలంబున వెలయుటనుమ్ము. తత్స్మరణమాత్రం బఖిలాఘ
విస్రంసకంబన నీకఁ దద్దర్శనంబు బ్రహ్మహత్యాసమాన ధ్వంస
కంబౌట కబ్బురంబె? ఇంద్రోపేంద్ర విరించ్యాదులటుఁ దపం
బొనరించి యిష్టార్థంబులందిరి. ఏలనఁ దత్ప్రదేశ ప్రభావంబున
నచ్చోటఁ గావించిన జపదానాదులవలని ఫలంబు లక్షగుణంబై

యేర్పడుచుండు. బ్రహ్మవిష్ణు పురందరాదులే యచటవసించి సిద్ధిఁ గనిరన నింకనచ్చోటి మహాత్త్వంబెట్టిదని పిచ్చలింపఁ బెచ్చుగ నుచ్చరింపవలయునా? అది హరియానతిఁ గరివదనునిచే నిరవారం జేయఁబడిన సాక్షాత్కైలాసంబనుమ్ము. మహాబలేశుండన సాక్షా న్మహేశుండుగా నెఱుంగుము. ఆపవిత్రక్షేత్రంబు విధిమధుసూద నాద్యఖిల బుధానీకావసథంబు. సూర్యచంద్ర వసుప్రభృతులటఁ బూర్వద్వారంబు నివాసంబుగా నమ్మహాబలేశు నుపాసించుచుం దురు. యమాగ్ని చిత్రగుప్తులును రుద్రపితృగణంబులును దక్షిణ ద్వారంబునను సురలువరుణముఖ్యులుం బశ్చిమద్వారంబునను గుబేరుండును భద్రకాళియు నుత్తరద్వారంబునను వసించి భసి తాంగ నిషేవణంబుఁ గావించుచుంద్రు. అట్లైపైన నంతటఁ దిరు గుచు విశ్వావసు చిత్రసేనాది గంధర్వవారంబు మనోహరగీతాది కంబులతోడను గశ్యపాత్రి వసిష్ఠాది మునిప్రవరానీకంబు తపో నుష్ఠానంబునను నూర్వశీమేనకాఘృతాచీతిలోత్తమాద్యప్సరస్స మూహంబు చిత్రవిచిత్ర నర్తనంబులతోడను నింద్రకళాధరుఁ దన్పుచుండు. జాబాలిశైబుని విశ్వామిత్రాదులు సిద్ధినందిన తావదియని సుప్రసిద్ధము. సనకాదులు నారదాదులు మరీచ్యా దులు సిద్ధులు సాధ్యులు మానులు యతులు బ్రహ్మచారులు వీరు వారననేల యెల్లరు నటఁగొలుచుచుంద్రు. అస్థిచర్మావశిష్టులుం దాపసులై యా జగదాధారు నర్చింపకమానరు. గంధర్వులుం బితరులు వసువులు విద్యాధరులును గిన్నరులు మున్నగువారెల్లరు మహాబలేశ్వర సందర్శనార్థులయి కలుమలఁ జేరుదురు. గుహ్యగ కింపురుషులు శేషనాగాదులును భూతపిశాచ భేతాళాదులుఁ గూడ నట్లచూడవచ్చుచుండు. దివ్యభూషణ భూషితాంగులై దేవీదేవతావితానంబులు సూర్యసంకాశ విమానారూఢులై చేరు చుంద్రు. అందుఁ గొందఱు బ్రహ్మస్తోత్రంబు లొనర్చుచుందురు. మఱికొందఱు పాడుచుందురు. ఇంకఁగొందఱు నృత్యమ్ములు సల్పుచుందురు. ఇతరులీశానుఁ బూజించుచుందురు. ఎవ్వరెవ్వరి

డెందంబులం దేయే వాంఛలున్న నవ్వెల్లఁ దత్సందర్శన మాత్రం బున సిద్ధించుచుండెడి. అగస్త్యాదులగు మహర్షులును గామాదు లగు దేవతలును బ్రియవ్రతాదులు రాజేంద్రులు నట నభీష్ట వర ప్రదానంబులం బడసిరి. శిశుమారుండును భద్రకాళియుఁ ద్రిసంధ్య మట నీశానుఁ బూజించుచుందురు. నైసర్గిక పగప్రగ విరుద్ధ భావం బుల నొప్పు గరుడపన్నగాదు లచ్చోట నొండొంటి హింసింపఁ బోవు. ఇంతయే కాదు. అవ్విదేశమున లబ్ధాభీష్టులై రావణాది క్రూరరాక్షసులును విభీషణుండును ననవరత శివార్చనంబులం దగిలి యొరులకు సేగిఁదలఁపరు. ఇవ్విధంబున వీరువారన కెల్లరు దేవ దానవానీకంబు లయ్యీశానారాధనంబున నిష్టార్థంబు లందు చున్నారు. అందఱు నట వారివారి పేరులతో లింగంబులను బ్రతి ష్ఠింత్రి. పెక్కురు పురుషార్థంబులందిరి. గణేశ కార్తికేయాదులు నజుండు నట నట్లు నూతన ప్రతిష్ఠలఁ గావించిరి. ధర్మక్షేత్రపాలురు దుర్గాశక్త్యాదులు వారివారి ననుసరించిరి. అందుచే నట నడుగడు గున నొకలింగంబుం గనుచుందుము పెక్కులేల? అచ్చోటి పాషాణంబులెల్ల నీశానులును నీటిపట్టులెల్లఁ దీర్థంబులుంగా నెంచం గొనది. శ్రీమహాబలేశలింగంబు కృతంబున సితంబును త్రేతను రక్తంబును ద్వాపరంబునఁ బీతంబును గలిం గృష్ణ వర్ణాత్మకంబు నయ్యెడిని. సప్తపాతాళవ్యాప్త మహోన్నత స్థాణుస్వరూపం బెల్లఁ గలికాలంబున మృదు సూక్ష్మాకారంబునం గానుపించు. ఇట్టి మహాత్రక్షేత్రం బీభరతఖండమునఁ బశ్చిమాంబుధి తీరం బున విలసిల్లుచున్నది. నరున కట దురాచార భవంబులును బగ దార గమనాత్తంబులు బ్రహ్మహత్యాదితంబులునగు కిల్బిషంబు లెల్ల డిల్లపోవ మోక్షంబనపేక్షితంబుగాఁ జేకూరు. ఎవ్వరైన నేపుణ్య దివసంబునైనన నటనుండి భక్తితో నీశ్వరాధ్యర్చనం బొనర్చినఁ దప్పక రుద్రలోకంబు నందుదురు. ఎప్పుడైన నెవఁడైన గోకర్ణక్షేత్రంబునఁ దల్లింగంబున భక్తితో నొక బిల్వదళంబుం చిన మాత్రన బ్రహ్మలోకావాప్తిఁగనును. ఇఁక నేపుణ్యపురు

ముండైన రవీందు సౌమ్యవాసరంబులఁ బూర్ణిమాది పర్వదివంబులం దట సింధుస్నానంబుఁ గావించి యీశునారాధించి పితృహోమ జపదాన బ్రాహ్మణభోజనాదులు సలుపునేని వానికగు ఫలం బింతయని నుడువ వశమ్ముఁగా దను. ప్రదోష సంక్రాంతివ్యతీపాతంబులనెడలను శివరాత్రులందును దదీశ్వర సంపూజనంబున ననంత పుణ్యంబు చేకూడెడి. మహాశివరాత్రినాఁ డచ్చోట బిల్వపత్త్రి పూజ సల్పిన ననల్పంబును త్రైలోక్య దుర్లభంబునగు మహాఫలం బబ్బు. ఇట్టి మహాస్థలంబున మెట్టినవాఁడు గట్టెక్కియుఁ జెల్లు. తన్మాహాత్మ్యంబుఁ జెవినిడనివాఁడు కడుబధిరుఁడనుమ్మా. తత్సన్నిధి నుపవసించి జాగరంబొనర్చినవారి కపవర్గంబునకు మెట్లులు కన్నులఁ గట్టినట్లుండు. అట్టి గోకర్ణంబునకుం దుర్గంబుగాఁ బోయి యటఁ గల తీర్థసాంఖ్యంబులఁ గ్రమావగాహనాల సుచితఁ బడసి మహాబలేశు నుపాసించేసి నిజచతుర్విధపురుషార్థంబు లచిరంబ పడయుదువు నమ్మని గౌతమ మునివరుం డుద్బోధించె.

అంత మిత్రసహుం డిట్లనియె: స్వామీ! నాయెడఁ దయకొని విన పేరుకొలఁది గోకర్ణమాహాత్మ్యంబు వర్ణించి వచించితిరి. సరికాని యెంచరానంతటి మించినపాపంబు నాయట్టి గావించిన వారెవ్వరైన మున్నిండి గోకర్ణేశ్వరు సేవించి తరించిరే యది యించుక తెల్పి నన్నుద్ధరింపఁదగు నావ్రతమని విన్నవించు నాఁడాయన జేనికి మౌని యిట్లనియె: అట్లయినఁ దన్మాహాత్మ్యంబింకఁ జెప్పెద వినుము. అక్కడ మహాపాతకంబులు రూపుమాయు ననుటకు నేనసాక్షిని. ఒక మాఘంబున మహాశివరాత్రినాఁడు నేనా క్షేత్రంబునకుం బోయితి. పెక్కండ్రు యాత్రికు లక్కడికివచ్చిరి మలు నటి మధ్యాహ్నమం దేనొక చెట్టునీడను గూర్చుండియుంటి. అయ్యెడఁ గడుపుమాడి మోమువాడి వ్యాధిపీడితయగు నొకబడుగు ద్రొక్కుకనుగానక తడవికొనుచు నడవలేక పడుచు లేచుచుఁ గాలు లీడుచుకొని మెట్టులో నెట్టుకొని వచ్చి యాచెట్టునీడం బడిపోయె. ఆచండాలి గండమాలోదర రోగవ్యధితయై యాట నెండకోర్వక

రొంటలెల్లఁ జీముగాఱఁ బొడుకంపు గొట్టుచున్నదై యుండెను. కఫము కుత్తుకకడ్డుపడి నోటమాటరాక యుటుఁబడియుండి కొంతవడికిఁ బ్రాణమువిడిచె. అప్పుడ యొకవిభావసు ప్రభాకరంబగు విమానం బచ్చోట నాకస్మికంబుగ డిగ్గె. అందు త్రిశూలఖట్వాఙ్గధారులుం గిరీట కుండలాలంకారులునయి చంద్రుగూడ బరుపించు నందంబు పొందువడు నిందుశేఖరదూతలందటి నల్వురు ప్రశస్తనికులు కానవైరి. అది కాంచినంత విస్మితాంతరంగుండనై వారటు రానేమిటికని యడుగఁ దానూకవమును గైలాసమునకుఁ గొంపోవ నేగుదెంచితిమనిరి. అది వినినంత నాకు మరింత విస్మితివాడను. అంత వారి కేనిట్లంటి: "శివదూతలారా! యేమిది? యీగవులు గొట్టుచున్న దిక్కుమాలిన యీయిబిగిపుండ చచ్చుపీనుంగేడ? విచిత్రంబుసువిరాజితంబు వనవ్యతేజోమయంబు నగు నాదివ్యవిమానంబేడ? పవిత్రులరగు మీరిది స్పృశించి యందుంచుటేడ? ఎవఁడేని శునకము నందలమునెక్కించునా? ఇది పాపంపుఁ బుట్టువాయె. పశుమాంసాహారంబు మెక్కి పెరిగె నాయెను. దయాసత్యశౌచంబులు నల్లనివో తెల్లనివో యెఱుంగ దయ్యె. సంతత జీవహింసాపరత్వమునఁ దపస్సాధనంబులకెల్ల దూరగురాలయ్యె. పంచాక్షరియా విని యెఱుఁగదు. శివలింగమా కనియెఱుఁగదు. తుదకుఁ దన్నామస్మరణ స్మరించినది కాదయ్యె. శివరాత్ర్యుపోషణాదికము విషయమునఁ జెప్పనేల? ఒకరికి దానమా తనకేమున్నదని చేయును? పర్వంబులఁ దీర్థస్నానంబులు వ్రతాచరణంబు లేనాఁడైన నెఱపియుండునా యను నది కలలోనివార్త. ఎన్నిజన్మముల మహాపాతకమో యిప్పుడిట్లయి మూర్తీభవించెననఁ బూయోద్గత దుర్గంధ దూషితాంగి యయి నోటఁ బురువులు వడియున్న యీపాపిష్ఠకుష్ఠినిం గొనిపోయి కైలాసశైలంబు నెక్కించుటయా?" యని నేనడుగ వారు నవ్వ యిట్లు తత్పూర్వ చరిత్రంబెల్ల వివరించిరి: తొంటిపుట్టువున నీమె సౌమినీనామక విప్రకుమారియై యుండెను. తజ్జనకుఁడు చక్కనివా

సక్కన్నియ కనురూపుండగు వరుఁడొక్కండు నేదిక్కునఁ గానరామిఁ గను వెక్కసపడెను. తుదకతఁడు వేసారి వివాహయోగ్య వయస్సు మీఱుచున్నయను వెఱపున నవఁడొకయుక సాధారణ విప్రకుమారునికిం దత్సుతనిచ్చి గృహ్యోక్త విధిని పాణిగ్రహణంబు ప్రవర్తిల్లఁ జేసె. ఆ నవోఢ తనభర్తతోఁ గాఁపురము సేయసాగె. దైవయోగంబున నాచిన్నదాని పెనిమిటి కొలఁది దినాలలోనె స్వర్గతినందె. అట్టి దౌర్భాగ్యంబు ప్రాప్తించిన తమగారాపుఁ బట్టిని బితరులు దుర్భర వేదనంబుతో నిజాగారంబునకుం గొంపోయిరి. యౌవనంబున నున్న నాకామిని కామంబడంచికోలేకదయ్యె. చాటునమాటున జారత్వంబుఁ బ్రారంభించె. పాపంబు గోపనీయంబు కామి నాస్వైరిణి దుశ్చారిత్రం బూరెల్లవ్యాపించె. విషయాసక్తయుం జలచిత్తయునగు తత్తరుణి నింటనుంచి సహించు తన్మాత్రపితల సబంధు మిత్రంబుగాఁ గులము వెలివేసిరి. అంత దుశ్శీలాకాంత నాకాంతం దలిదండ్రులు బలవంతముగా వెడలించి తాము సిద్ధపిహాత ప్రాయశ్చిత్తానంతరమున నాంతఁ దొలఁగించికొనఁగలిగిరి. ఇంక జంతువాసిన అంగరూటాలాపురంబున నేయొక చక్కని వైశ్య యువకునిఁ గని మోహించి వానితోఁ గాఁపురంబు సేయఁజొచ్చె.

తే॥ నారులాకడదారయు ♦ జారిణులయి ।
బ్రాహ్మణులు హీనసేవను ♦ బాడగుదురు ।
నరపులునశింతు బ్రహ్మద ♦ ఘనవసువలన ।
యతులు పతితులుగారె భో ♦ గతిలఁదగిరి ?

ఏమి చెప్పుదు నా కోమలికి మున్న సంతానంబుం గలిగె. క్రమముగా మధుమాంగన సమీపంబున మరగి మగ్గమున యాలోచించి తంబున కగునట్లు సంచరించుచుండె. అది రాత్రి వాఁడు నమించినబిడ్డ యొప్పుదాఁడంగని తీకయుని భ్రాంతిఁ గొని దానిని ఖండించె. అంత దానిశిరము నోకయుట్టునుండి తన్మాంసమును వండికొనితినెను. మధుపానమత్త యగు

నమ్మత్తకాళిని యారేయిని గాఢనిద్రఁజెంది మఱునట వఱువాత లేచి దూడను విడువఁబోయి చూడ నావుదూడ యుండుతావునఁ జెల్లమేక యుండుటయు వ్రేలాడునట్టిప్పె నాదూడతల గానుపించుటయు నైనంతలో నూహించి తానొడఁబెలుఁగక గావించిన మహాపాపకార్యంబున కెంతయుఁ జింతాక్రాంతస్వాంతయై శివశివ, పాపాత్మురాల నెంతటి పాతకంబున కొడిగట్టిన దానవైతి. ఆహా! యజమానుఁడు కోపించునే! యేమిచేయుదు'నని ససంభ్రమంబుగా నాధేనువత్సపు శిరంబును దచ్చర్మాదికంబుం బూడ్చిపెట్టి తాఁబోరుగింటికరిగి మఱలునంతలోఁ బులిదానిని మ్రింగివైచెనని యెలుఁగెత్తి విటునెదుట నేడ్వఁదొడఁగె. ఇట్టి దురాత్మురాలొనర్చిన పాతకంబులకు మితిలేదయ్యె. కొంతకాలమున కాదుశ్చరితయుం దత్పితరులు గతించిరి. యమదూత లవ్వారిని రౌరవాది నారకంబులకుం దారిచిరి' చిరంబట్టి దుస్సర యాతనానుభవంబులైనవెనుక నావనిత గోవధమున కగుఫలముగా మాదిగదై యీధరిత్రిపైఁ దాజనించె. అనృతంబులాడుట నంధురాలయ్యె. జారకర్మంబునం జేసి గళత్కుష్ఠకానయ్యె. పసితనమునఁ గన్నవారు వీధులలోని యెంగిలియాకులందలి మెదుకులనేరి మెసవించిరి. ఇదియెదిగిన కొలఁది దీనియొడలెల్లఁ బుండ్లతో నిండియుండె. బాల్యముననే తలిదండ్రులుతీఱిరి. అన్న లేవగించి పాఱఁదోలుట దిక్కుకానక ల్లాడుచు మెల్లఁగఁ బురవీధులఁ దిరిపెమెత్తి యెటులెట్టులో దినములు కడపుచుండెనే కాని కడుపునిండ కుండె. అఁకొని పూర్వకర్మవశమునఁ గుష్ఠవ్యాకులితయై యిట్లు బీదఱికము వ్యాధిభరము నొండొంటి నతిక్రమింప గర్హ్యాకృతి నేండ్లతరబడిగ నురువేదన నొంది తుదకీ ముదుగు కానయ్యె. ఊరూర బాటప్రక్కఁ బడియుండి త్రోవంబోవువారినెల్ల నొక ముద్దయిదుండని కడుంగడు నడిగికొనుచుఁ బురాకృతాఘవిశేషంబునఁ బిడిచెడైన దొరకమి బెడిదంపు వెతఁద యుదుగకుండె. ఈశివరాత్రి కన్నిదెసలనుండి యాత్రికులి గోకర్ణక్షేత్రంబుం జేరి

నేత్రోత్సవంబుఁ గలిగించిరో నాఁ దిరుగుచుండిరి. నానావాహనా రూఢులై బాలకులుం బాలికలుం దరలి చాతుర్వర్ణ్యములవారును స్త్రీలుం బురుషులు నాబాలగోపాలముగాఁ గిలకిల నవ్వుచుఁ బిల పిల లాడుచు నాడుచుం బాడుచు కలకలనాదం బొనర్చి జయజయ ధ్వానంబులతోడఁ బోసాగిరి. అందు అనేకధారులును భిక్షాను సారులుం గలరు. అందొక చండాలియొకతె. పూర్వజన్మమున 'శివ' యని యొకమాటుచ్చరించిన మాహాత్మ్యమున నిపుడు గోత్రంబున మెట్టఁగలిగె. అఁకొని యున్నదై చేతులుసాఁచి తోవంబోవు వారి నెల్ల బూవకోవతెనని యిట్లు దీనస్వరించె: 'అయ్యలారా! యీపా పాత్మురాలి యాఁకలి దీర్పుఁడు. అమ్మలారా! కట్టుగుడ్డ లేనిదాని కొక బట్టపడవేయుఁడు. బాబులారా! కనుపు గాలుచున్నది. తల్లులారా! పణఁకపోవుచున్నాను. తండ్రులారా! పుణ్యము ఉఁడగ' నని కుంచేలంబడి యంతగోలపెట్టిన నాలకించినవాఁడు లేకైరి. నిన్న నన్నము దొరకదు శివరాత్ర్యుపవాస ఫలంబు దక్కెం. తుదకు రాత్రి వేళ నొకపుణ్యాత్ముఁడు దయదలఁచి “అమ్మా! నేఁడు శివరాత్రి నీకన్న మెట్లు దొరకును? అయ్యో! పాప” మని తనచేతంగల యొక బిల్వఫలము నిచ్చెపుటాలి చేత రాలిపోను. ఇది మహాదేవు పత్రమని కానఁజూచి శివుఁ దగ్గరి కాదని కనుపుమంటకోర్వక పనరొత్త చదువు. అలింగోద్భవ కాలమున నది యాకస్మికముగ నొక లింగంబుసం బడెను. దాన శివపూజాఫలంబును దక్కెం. ఇంక నేమి కావలయు? అయత్న ముగా నింతటి పుణ్యము చేసెఁ గాన భవతారకుండగు భవుం డింతటికే సంతుష్టిఁ జెందెను. కట్టడి చండాలిగ పుట్టిన నట్టి వ్రతఫలం బిట్టిదని చూచితిరా? తొడిసముసను దాఁటిరి పెంబునకే వడలె. కాని రోగభరంబున నుపవాసశ్రమంబున నత్యంతము బడలి యుండుగుటఁ గడ తెన్నుగాపర వీచి వేలుపుదాడి కోర్వక యీ పట్టునెడ కట్టకొలఁకు రాత్రి యీడేచుకొనుట్టె. ఎట్టులయిన శివరాత్ర్యుపవాసంబునను శివునకు బిల్వార్పణంబు

వను జాగరణంబునను నుపాత్తంబగు పుణ్యంబే శతజన్మార్జిత పాప ఫలంబుకన్న మిన్నయై శివానుగ్రహపాత్రంబు గానయ్యె. గాన నాతండ దీనింగాని తేనాశతిచ్చ్వ' నని వారు నాకుం జెప్పి యా శవంబు నమృతసేకంబున దివ్యాకృతి నందించి నాకంటియెదుట మింటికిం గొంపోయిరి. గోకర్ణ మాహాత్మ్యంబిట్టిది. రాజా! నామాటవినుము. నీవట కేగిన మాత్రనే పూతుండవయి మోక్షంబుఁగందు' వని గౌతమ బోధితుండయిన మిత్రసహుండా క్షేత్రంబున కేగి వీతపాపుండు గానయ్యె. అంతటి పవిత్ర మహా స్థలంబగుట శ్రీపాదుండట సుస్థిరుండయ్యె సుమ్మా.

జ్ఞానకాండము — ద్వాదశము.

నామధారకుండు సిద్ధున కిట్లను: "స్వామీ! గోకర్ణ మహిమంబుఁ గర్ణపేయంబు గావించితిరి. సరియే. ఇఁక శ్రీపాదులచ్చోట నెంతకాలంబుండిరో యంతట నేమేమి గావించిరో వారి చారిత్రంబు సాకల్యంబుగా నూఁకొనఁ జేయుదురు గావుత మని మీకిదె మనవి" యనవుడు, సిద్ధుండును "జెప్పెద సావధానుండవై కూరుచుండు" మని యిట్లు ప్రారంభించె: శ్రీపాద శ్రీవల్లభులచ్చోట మూఁడేండ్లుండి యంత లోకానుగ్రహదృష్టితో శ్రీపర్వతంబునకుం జనిరి. "చరణం పవిత్రం వితత" మ్మని శ్రుతి వల్కునట్టులే పాదంబులం జూచినమాత్రన జనులకు సర్వతీర్థ దర్శనోదిత మహాఫలం బబ్బునట్టి శ్రీపాదుల దేశాటనంబున వారు జంగమతీర్థ సదృశులైరనుట కబ్బురమా? వారాకొండపై నాల్గు నెలలుండి నివృత్తి సంగమంబునఁ గృతస్నానులై యంత నాకురు పురంబుం జేరిరి. అటఁగల శ్రీకృష్ణవేణీ తటనీవతంస మహిమంబు నెన్న ముల్లోకంబుల నెనలేనిది. అది యిందిప్పుడు పొందుపఱుపఁ బూనిన గ్రంథవిస్తరంబు గానౌనని కించిన్మాత్ర మిట సూచించివిడుతు. శ్రీపాదులట మెట్టిననాఁటినుండి తత్స్థల మహత్త్వంబు రెట్టింపై యిపుడది 'కురుగండి' యను విఖ్యాత నామంబు వడసి యున్నది. అచ్చట భక్తితో సేవించువారికిఁ

పుత్త్రపౌత్త్ర సంపదయు ధనధాన్యాది సమృద్ధియుం గలుగుట నిస్సంశయంబనుటకంటె నిటవివరింతును. ముందించుక శ్రీపాద చారిత్రంబువక్కాణెద. పేరొక్కరూపుఁ దాల్చియు వారొక్కడనే నొక్కొక్కని మక్కువఁగనిరి. అవతారాంతరగ్రహణ విధానంబుం గూర్చి వివరించెద నిదివినుము: ఆయూర వేదశాస్త్ర పారగుండగు పాలుండొక్కరుండుండె. అతని సతి పతిసేవానిరత. సుశీల. ఆమె సంబిక యని పిలుతురు. ప్రారబ్ధవశమున నా దంపతుల కెందఱో పుట్టిచచ్చిరి. అంతఁ బెక్కుతీర్థంబుల సేవించి మొక్కఁగా మొక్కఁగాఁ దుదకొక్కండు దక్క వాఁడు మందమతియయ్యె. ఆ వైదికుఁ డిందఱు దైవతములకు మ్రొక్కినందుల కీమందుండా నాకుందనయుండౌటని తనమంద భాగ్యతకుం గుందుచు నన్యరీతుల శిక్షింపఁజూచి దానఁ బ్రయోజనముఁగనక వేసరి నిజకులగౌరవం బడుగంటనున్నదే యని తన సత్త్రిని బాదుకొని కొడుకని నోర్మదఁదొడఁగె. అపుడాయిల్లాలు తనపిల్లవాని కడ్డుపోయి కనులనీరు వెట్టుకొని పెనిమిటితో నిట్లనుచుండె: 'ఎందఱో నష్టముకాఁగాఁగష్టానసీయొక్కఁడే దక్కినాడు. వీనినైన నాలుగు కాలాలపాటు బ్రదుకనిండు. కాఁకసింతఁ బుట్టియు మనపాపంబున నీపాపం డిట్లయ్యెననికోపలసేకాని కొట్టినందువల్ల లాభ మేమి? అసలర్భకుండాయె. అట్లుకొట్టినఁ బ్రాణాలు కడవట్టునేమో' యనుచు నిజాంగన తనచేతులు పట్టుకొఁగా నది తమ ప్రారబ్ధ ఫలంబయని యూరక నూరకుండెడివాఁడు. కొంత కాలమున కావిప్రుండును వ్యాధిగ్రస్తుండై తుదకస్తమించెను. పాపమా బ్రాహ్మణి పతి గతప్రాణుండైనందుల కొంతు వెతకంటె దారిద్ర్యదోషంబును మతిహీన సుతప్రాణంబును జతపడినందునఁ బట్టనైనగతి దుర్భరంబు కానయ్యె. తలచెడి యొకమూలఁబడి యుండనైన వీలుపడదయ్యె. వీరిని వారిని బిచ్చమడిగి జీవింప వలసె. నిరుపాధికుఁడగు నామెబాలకునికిఁ బిల్లనిచ్చినవారు లేరైరి. లోకులు వానింగని యిట్లనుచువచ్చిరి: 'ఓయీ! మొద్దబ్బాయీ!

సోమరివై కూర్చుండక యింటింట నీళ్లయినఁబోసి బ్రదుకనేర్చితో రాదటరా? ఇంకెన్నాళ్లు మీయమ్మ తెచ్చిపెట్టునురా! మీయమ్మ చచ్చినవెనుక నీకు బిచ్చమెవ్వరు పెట్టుదురురా? నీమొగమెవ్వరు చూతురురా? ఓరీ! పట్టి కులపాంసనుఁడవై పోయితివిగదరా! కాకున్న నంతటి సదాచారసంపన్నుండగు వేదవేదాంగ పారంగతునికి సుతుండవైయు నింత బండవైపోయితివే. తండ్రికడుపు చెడఁ బుట్టిన దౌర్భాగ్యుండవై పితరుల నెల్ల నధోగతిపాలుసేయ నీవీవ్యర్థజన్మమెత్తి భూమికి భారమగుటకంటెఁ బోయి యేగంగలోనైన మునుంగరాదటరా' యని జనులనంగా ననంగా విని దుఃఖితుఁడైన యామూఢుఁడు తల్లితో నొకనాఁడిట్లనియె: 'అమ్మా! అందఱు నన్నుఁ దిట్టుచున్నారు. నీవో నన్నుఁబోషింపలేక బాధనొందుచున్నావు. నేనిఁక బ్రదుకుటకంటెఁ జచ్చిన మేలనికొనుచున్నాను. నేనడవికిఁ బోవుదు'నని కొడుకన్నంతనే యాతల్లి కడుపుపగుల గొల్లున నేడ్చెను. అంత వంతతో ముందుకొడుకు వెనుకఁ దల్లియు నడచినడచి కృష్ణాతటినీ తటంబుం జేరిరి. అచ్చోట మునిశ్రీపాదులఁ గని వారిద్దరుం దత్పాదద్వయంబునంబడి విలపించి తుదకిట్లనిరి: 'స్వామీ! ప్రాణములు తీసికోఁగూడదని యైనను లోకులకు భారమగు మనుగడకన్న నిన్నదీమధ్యంబునం బడిపోవుట మేలని యిటకువచ్చితిమి. మాకు సద్గతిగలుగునట్లు మీరనుగ్రహించి యాజ్ఞయిచ్చినఁ గృతార్థతఁ గందుమని విని మిమ్మందులకై కోరుచున్నార'మనిరి. దయామయుండగు నామహామహుండు వారికేపు డాత్మహత్య కావించుకోవలసినంతటి సంకట మేమికలిగెనో తెలుపుమనియె. ఆబ్రాహ్మణి యిట్లు బదులుపలికె: 'ఓభక్తవత్సలా! నావిన్నపమాలించి మమ్ముఁ బాలింపుఁడు. ఎన్నోతీర్థాలసేవించి యెన్నో వ్రతాలాచరించి యెందఱో దేవతలంగొలిచిన మీఁదట నాకు నిలిచినవాఁడీబిడ్డఁడు. ఈయొక్కఁడు దుర్మతియై లోకనిందపాలయినాఁడు. మహానుభావా! మావారో వేదశాస్త్రములందుఁ జేరొందినవారు సుండి. అట్టి ప్రాజ్ఞవరుని కడుపునఁబుట్టియు

వీఁడిట్లయినాఁడు. మహాత్మా! భవదీయ దయాపరిభావంబున ముందు భవంబునన్నైన సత్సంతానంబు గల్గఁగోరద. ఎన్ని జన్మాలకైన నిట్టి మొక్కమాత్రము నాకీఁకవద్దు. బాబూ! ఏసుకృత లేశమునన్ దైన్యహార్తలరగు మీచరణంబులు మాకిపుడుదొరకె. ఇందనుకఁ గల నాయనుభవమున సంసారమెల్లఁ గష్టభూయిష్ఠము యని స్పష్టమయ్యె. సుఖమన్నదే యదృష్టమయ్యె. సత్సంతతి యెల్ల నష్టమయ్యె. నా సౌభాగ్యంబుకూడ భ్రష్టమయ్యె. అజాగళస్తన కల్పుండైనకష్టదుం డీనికృష్టుండు జనించె. ఇంక నాయభీష్టార్థ ప్రదులరగు మీ శ్రీపాదాంబుజ ద్వితయము నా యదృష్టలేశంబున నేటికి దృష్టంబు లైనందులకు భావిజన్మంబుననేని సత్పుత్రోదయంబు బొందన్యంగాపుత. మహాప్రభూ! అందఱు వందనముల నందికొనఁదగినవారిం దనయునొందు నుపాయం బీవందారు భక్తురాలికిం దెలుపందగు. నాకుంగల వాసనాశేషం బియ్యదియు.

తే॥ కులముచెడఁబుట్టు దుస్సుతు ♦ లొక్కఁడుకులేల?
భవ్యచరితుండు మహితభ ♦ వాదృశుండు
చాలునొక్కండ యిహపర ♦ సాధకుండు
ముందుముందట్టి కందునేఁ ♦ గందుననుఁడి.

యనుచు శ్రీపాదు పాదంబులం బడినంత మేసురంబగు నాదరంబున నాదయామయుం డిట్లనుగ్రహించె: "తల్లీ! గోవ్యంబగు నొక వ్రతంబుగలదు. తదాచరణంబున నిశ్వగారాధనంబుఁ గావింతువేని మాన్యు నందానియింట సరవింబాతిస్సుండు నందనుండై యానంద సంధాయకుండైనట్టి భావిభవంబున భవప్రసాదంబున నీకు సత్పుత్త్రుండు ప్రభవించెడి" ననియె. అది విని యాశివప్రాంగన యామహాత్ము నిట్లు ప్రచ్ఛసేసె. "ఆర్యా! గోవ్యంబని తాము సెలవిచ్చిన యాశివపూజావిధానం బెట్లు తెలియునయ్యె? ఎవరెందఱిట్టివ్రతము సలిపిరి? సదయులరై

విదితంబుఁ గావించిన నేను నయ్యది విధివిహితంబుగా ముదము తోడఁ జేయుదు" ననుచుఁ దత్పాదంబులం బడి వీడకుండె.

అపుడు శ్రీపాదులు, "అమ్మా! ఆగోపాంగన శనిప్రదోషంబున శివారాధన విధానంబుఁ దెలిసి సలిపెనని స్కాందమునఁ గలదనిరి. అంబికయు "నిదేదో విచిత్రంబు నశ్రుతంబునని కొని ప్రదోషేశార్చనంబుననా కృష్ణజననము? అట్లయిన నేను నది యనుసరించిన మాత్ర నంతటి భాగ్యంబు గల్గునా? ఇంతకుఁ దదర్చావిధానం బెయ్యది?" యని తిరిగి ప్రశ్నింపఁ దత్పురాణోక్తగాథ యిట్లుదాహృతంబు కానయ్యె: "ఒకానొకప్పుడు పవిత్రంబగు నుజ్జయనీ నగరంబున నొక విచిత్రకథ జరిగె. అదేమన నటఁ జంద్రసేనాభిధానుండగు ధార్మికోత్తముండు రాజై యుండె. ఆతనికి మాణిభద్రాఖ్యుం డొకమిత్రుఁడుండె. ఆతండు శివభక్తుండయి సంతత మహాలింగార్చనైక దీక్షుంబరఁగి పరమేశ్వరుఁ బ్రసన్నుం గావించుకొని కోటిసూర్య ప్రకాశంబున నొప్పు చింతామణిం బడసె. ఆమణి నాతండు నిజకంఠాభరణంబుగా ధరించుచుండె. తన్మణి ప్రభావంబు వాచాతీతంబుగ నొప్పె. తత్తేజః ప్రసారమాత్రంబుననే లోహంబు సువర్ణంబుగాఁ జొచ్చె. దానిని ధరించినవారు నిజమనంబుల నెద్దానిందలంచిన నద్దియగా చుండె. తన్మహిమంబుం గూర్చి వినఁగల్గిన పెక్కురు భూపాలురు కొందఱు స్నేహమిషంబునను మఱికొందఱు కౌతుకంబునను నింకఁ గొందఱు బలాత్కారంబునను నితరులు మూల్యంబునకుం గైకొనఁ జూచిరి. కాని యెవ్విధంబున నాతండది వీడమిని వారు పోరిమైనఁ జూఱకొందుమని బెదరువెట్టిరి. ఆతండేదియు నరకుసేయమిఁ గొందఱా రాజ్యమును ముట్టడింప ససైన్యముగా వెడలుచుండిరి.

అట్టియెడ నొకనాఁడు శనిత్రయోదశి కానయ్యె. నాఁటి ప్రదోషకాలమునఁ జంద్రసేనుండు మణిభద్రసహితుండై విధివిహితముగా మహాకాళేశ లింగారాధనముఁ గావించె. అపు

యచ్చోటి గోపాలబాలకు లాపూజావిధానముం గనిరి. అది చూడఁ దామునట్లు పూజసలుప మనస్సైనందునఁ బరుగిడి వారి యిండ్లముంగిట రాలతో నొక బొమ్మదేవళము నప్పుడ యమర్చి కొనిరి. అందు నడుమ నొక పొత్తరముం బాతిరి. అంతఁ బత్తిరిం బూవులం గొనితెచ్చి దానిన త్తిని బెట్టి యున్నినీళ్లు నైవేద్యము వెట్టుచుండిరి. కౌతుకంబున వారుండఁ దన్మాతలాప్రేత లాతఱిం జేరి వారి వారి బిడ్డలఁ దిండ్లకై యిండ్లకుం గొంపోయిరి. అందొక్క గోపబాలకుండు మాత్రము బత్తిం దదేకాయత్త చిత్తుండై యచ్చోటఁ బాయకుండె. వానిం బిలువ పరలవచ్చిన యాపిల్లవాని తల్లియగు గొల్లత చెల్లఁగ వాని వీపుపై బాది, "యేమిరా తిండివేళ మించఁగా నీయపరరాత్రి యందీ చీఁకటిలోఁబడి యేమిచేయుచున్నావురా? ఇఁకనైన లేరా" యన్నను వాఁడు లేవకున్నందున మిక్కిలి కోపించినదయి వాఁడు ముందుంచుకొని పూజించు నాతాతిని జేతంగొని గిరగిరఁ ద్రిప్పి యావలఁ బాఱవైచి వెడలిపోయెను. పాప మాపిన్నవాఁడు తన పూజయెల్ల బుగ్గియయ్యెనే యని బిగ్గరగా నేడ్చి శివలింగ స్వరూపంబునే ధ్యానించుచు నచ్చుకూర్ఛనొందె. అట్లు తనకై ప్రాణంబులు వీడనున్న యా నాగొల్లపిల్లవానిం దెలిసి యల్లవిరూపాక్షుండు సాక్షాత్కరించెను. క్షణమాత్రంబున నయ్యంగణంబున నింగినంటెడి గోపురంబుం గల్గి యాలయంబు నందుఁ గోటిసూర్య ప్రభంగ్రాలు శివలింగంబు నేర్పడె. మూర్ఛఁ దేరిన బాలుండది కని నివ్వెఱపడె. అంత నిశాంతసంతోషాక్రాంత స్వాంతుండై సుమకాంతుండు తనమేనితో నటఁ బ్రాదుర్భవించి యాబుడుతనిఁ దనతొడపై నిడికొని బుగ్గలుపుడుకుచుఁ బుడుకుఁ దొడుకునై సెడఁదం గలకోర్కె లడుగు మిత్తునని యె. అది విని యాపృథుకం డంజలి ఘటించి కానిట్లు వచించె: "స్వామీ! ముందు మాయమ్మ మీరొంటఁ జేసిన యపచారమునకుఁ గోపింపక కృపఁజూడుం డనవుడు దయాంబుధియగు సాంబుండు కిరి

మీఁఱ నిట్లను: "బిడ్డా! నీతల్లి చెడ్డదైనను దొడ్డదగు ప్రదోష పూజం జూచెఁగాన నాపె ముందు జన్మమందు వెన్నునికిం గన్న తల్లి కానై యున్నది సుమ్ము. ఇఁక నీవో తత్పూజ సల్పినవాఁడ వౌట నీమనంబున నేదెప్పుడు తలంచిన నది యప్పుడె తీఱెడిని. నీవిఁక సుఖంబుండుము. నీవల్ల నీకులమెల్లఁ బవిత్రింబయ్యె" ననుచు సదాశివుండు ప్రముదాకరుండుగ వరప్రదానంబు గావించి నిజపదారవిందంబుల కాసుదారకుండు మ్రొక్కుచుండఁ దిరోహితుండు కానయ్యె.

లోకులెల్ల రాకాంతి తిరస్కృతార్కబింబంబగు శంభులింగంబుయొక్క దీప్తి కచ్చెరువడిరి. పెక్కేల? ఆరతనంబుకై పోరవచ్చిన భూరమణులు జంకువొడమ నాపావన పురవరంబున మిత్రుండు రాత్రులందుం గాచుచుండుం గావలయునని కొని దోషంబులేనిచోట ద్వేషంబు వాసిమెలఁగుటయు శ్రేయంబుగా నెంచి యింద్రసేను నాసేంద్రానురాగంబున సందర్శించి పోవుదు మని దౌత్యంబు నడపిరి. ఆరాజేంద్రుండు నంపుల కియ్యకొని నెయ్యంబుమీఱ వారిం గొనిపోయి గౌరవించె. అట్టయెడ జరిగిన సుహృత్సల్లాపంబులలో వారాతని "రాత్రివేళ భాస్కరుం డిటుఁ బ్రకాశింప నెట్టు సంఘటిల్లె?" నని ప్రశ్నించిరి. అపుడా కౌతుకాన్వితులగు భూతలేశులం గొని చంద్రసేనుఁ డభినవ నవరత్న ఖచితాలయంబు సందర్శింపంబోయి యచటి శివలింగంబుం గనఁగలిగె. వారా గోపాలబాలువలనఁ గలవృత్తంబెల్ల నెఱింగి హర్షపూరితులయి వానిని బహూకరించి యెవరిండ్లకు వారేగిరి. అంతఁ జంద్రసేనునకును శాత్రవులవలని భయంబుడిగె. ఇదెల్లఁ బ్రదోషపూజాఫలంబ సుమ్ము.

ఇఁక శైవాగ్రేసరుండై యుహాష్టవరుండైన యాగోపార్భకుం డపుడింటికిఁబోయి తనతల్లి కిట్లను: "అమ్మా! ముందు జన్మమున నీకడుపున విష్ణుమూర్తిని గందువమ్మా. ఈశ్వరుండు ప్రసన్నుండయి యట్లు వరంబిచ్చెసుమ్ము. నీవాసర్చిన యప

రాధము క్షమింపఁగోరితిని. అతఁడట్లయని నాకింక వరంబులిచ్చి ” నని యాపె యచ్చెరువడఁ జెచ్చెర నివేదించెను. పరమేశ్వరుండె సాక్షాత్కరింప నింకఁగొఱయేమి? పాఱుతా! ప్రదోష పూజాదర్శన మాత్రంబుననే యెంతటి ఫలోదయంబో నమ చితే! ఇఁకనైన సత్సంతానంబు నపేక్షింతేని శివుం బ్రదోషకాలమునఁ బూజింపుము. తప్పక మహాదృశుండగు సూనుండు నీకుదయించు” నని యోగురుస్వాముఁడు బోధించి భావి శుభోదయంబు సూచించినను సంప్రాప్తదుఃఖంబువారించుకోఁ జాలకున్న యాయన్నుమిన్న యెడఁ బ్రసన్నుండై తత్సూనుం జేరఁబిలిచి నిజహస్తం బాతని మస్తకంబున నిలిపె. ఆహా! మహామహుల కృపగల్గినఁగానిదేమి? ఇందనుక మొఱ్ఱకైయుండిన వాఁడప్పుడ తెరువువాసి యఖిల నిగమాగమవేదియు మహాజ్ఞానియునై ప్రకాశించె. అంతలోఁ గల్గిన యావింతమార్పున కెంతయు సంతోషాశ్చర్యంబులు పెనఁగొన నాయింతి విభ్రాంతిఁగొని కొంతసపటికిఁ దెప్పిఱి యాసద్యోహృద్య విద్యాప్రదాత చిద్యోగాంచితుండగు నవిద్యాతీతుండయని వేద్యంబుగా ననంతసత్యంబు భక్తిం బ్రణమిల్లి యిట్లువల్కెఁ: ‘దేవా! దేవరవారీభూవలయంబునఁ గేవల భక్తనీకంబునకుం దావలంబుగా నవతరించితిరేకాని వేఱుగాదు. మీకంటె నీశ్వరుం డొరుఁడుకానరాఁడు. మీవాక్యంబు లమోఘంబులని నేఁ దెలిసికొంటి. ప్రదోషకాలంబున నభీష్టప్రదాతల మిమ్మె సేవింతుదాన. మీవంటి పుత్త్రరత్నంబు నాకుదయింపకుండెడి నే?’ యని మఱల సాష్టాంగ దండప్రణామం బాచరించి తత్పద జలజంబుల నిజహృన్నీరేజంబున నిల్పికొని స్వగ్రామంబునకు న్మరలి తదేక దీక్షతోఁ బ్రదోషకాలంబున శివారాధనంబుఁ గావించుచుండె. ఆయమారికొల్లగ మున్ను తా పెంచిన ముద్దుబ్బాయి కొడుకింతలో నింతటి దబ్బఱకాని పాండితి నార్జింపఁగల్గుటెట్లని యెంతయు నబ్బురమందిరి. ఆఁడుపిల్లలఁ గన్నవారెల్లరు మేము మేమని తమ తమ దుహితలం గొనివచ్చి పరిగ్రహింపుమనియాతని

కాళ్లపైఁ బడవైచిరి. అందాతం డొక సుందరాంగిఁ 'బాణిగ్రహణంబు కావించికొనియె. వారు క్రమంబుగాఁ బుత్త్రపౌత్త్రాది సంపదలతోఁ బెంపొందనైరి. నామధారకా! గురుకృపయున్న నెట్టిదో యిపుడైనఁ దెలిసెనా? ఆతండు కృపాసింధుండు భక్తబంధుండునై తనను నమ్మినవారియెడ సానందంబుగా నన్నిసంపదలు పెంపుసేయు'నని సిద్ధుండిద్ధంబుగాఁబల్కె.

జ్ఞానకాండము — ౯ దళము.

శ్రీపాదులంగూర్చిన పైగాథ తెలియ నాభక్తుండడుగఁగృపాయత్తుండగు సిద్ధుండువల్కె: ఆకురుపురనగంబున నొక చాఁకలి తత్సేవకుండయ్యె. అదెట్లనిన, గురుండు తాన జంగమతీర్థ సదృశుండకానయ్యు లోక సంగ్రహార్థంబుగా ననుదినంబుం దానుషఃకాలంబునఁ గృష్ణాతటంబునకుంబోయి యథావిధిగా స్నానజపాదికంబు సలుపుచుండె. అట్టియెడ వస్త్రక్షాళనంబుకై యచ్చోటఁ జేరుచుండిన యా రజకునకు నెమ్మది న్మన యీ గురునెడ భక్తిలతాంకురంబు లొదవ నొకనాఁ డీతని డాయవచ్చి దండప్రణామం బొనర్చె. అంత నిశ్చలభక్తితోఁ బ్రత్యహము నట్లు కావింపఁ జొచ్చె. ఇట్లు కొంతకాలంబు గడవ నొకప్పటికి శ్రీవల్లభుండు వానియెడఁ బ్రసన్నుండై వాఁడు బట్టలారవేసికొనుచుండ వానిని సంబోధించి యిట్లువల్కె: 'ఓరీ! నీకీకష్టమేల? నేను నీభక్తిచేత సంతుష్టుండనైతి. నీకు రాజ్యంబుఁగూర్తు. నీయిష్టము. నీకగునట్లలికొను' మనియె. వాఁడును జేతనున్న గుడ్డ ముడివేసి కేల్జోడించి యిట్లు పలికె. 'బాబూ! ఏలినవారేదనుకొన్నఁగాదు? మీరీసరులు నేనో మీదాసుఁడ' ననుచు నంతటినుండి సంసారచింతమాని శ్రీపాదసేవకుండై తోవంబోవుతఱింగూడ దూరాననుండియే బత్తితో నిత్యంబు దండప్రణామంబు లిడుచుండె. ఇంకఁ బ్రతిదినమును గురుమఠాంగణంబుననూడ్చి కలాఁపిఁగొట్టుచుండె.

ఇట్లు చాలకాలము కడచె. అంత నొక వసంతర్తువునఁ గృష్ణాస్రవంతి నొకమ్లేచ్ఛభూజాని వినోదార్థము బహుభూషణ

భూషితాంగుల నిజాంగనాశ్రితయంబుంగాని వారాయాధుండై పోవుచుండె. వారిపడవ యేటినడుమ సాగుచుండ నిరుఁగెలంకుల ద్వీపఘోటకాది జంతుపటలంబును ఢక్కామృదంగ పటహంబులతోఁ బటు నినదంబులతోడి పదాతి భటనివహంబులుం బోవుచుండె. భూమ్యంతరిక్షంబుల నిండి నిబిడీకృతంబగు నానమ్య కోలాహలంబు గ్రామ్యజనానీకంబుల నాకర్షింప రమ్యావనీశ వైభవ దిదృక్షువులగు ప్రేక్షకులతోడ నాక్షణంబున మనరజకుండుం దాఁజేయు గురుసేవాకృత్యంబుడిగి వెడలనయ్యె. వాఁడటకేగి యయ్యవనావనీనాథ విభవంబున కద్భుతపడి భువిపై భవముంగని నందుల కిట్టి యనుభవము కలుగవలెఁగాని లేదేని మానుషత్వంబునం గలవిశేషంబేమి ?

కం॥ తోషాకరయోషాన్విత ।
భూషామయవేష నవ్య ♦ పూషుఁడశేష ।
ప్రైమణికగ్ర్భాభ్యంతర ।
దోషాకరుఁడీనరేశు ♦ తులఁగనమహాహా ॥

జన్మంబన్న నీతనిదేజన్మంబకాదే? ఈతం డీశ్వరానుగ్రహంబుఁ బడసియుండు. లేదా యింతటి పున్నెంబెట్లబ్బు? కాదా, యే గురూత్తము పదంబులైన నొత్తియుండు. కాకున్న నింతటిమహాభోగం బాదవెడినే?' యని తనలో ననుకొనుచు మతంబునకు మరలి గురులపాదంబులకు మ్రొక్కె. శ్రీపాదులు భక్తవత్సలులౌట నిజసేవక చిత్తవృత్తిం దెలిసి తన్మనోగతంబడిగిరి. అందుల కాఁడాఁ కేల్మోడిచి యిట్లు బదులువలికె: 'కృపాసారా! దానశూరా! నేనిపుడొక తేనివైభవంబుఁ గన్నులారఁ జూచి వచ్చితి. ఆతండు శ్రీ గురుదాసుండై యుండునేమోయని యెంచుచున్నాను. పూర్వజన్మమం దొనర్చిన దైవారాధన మింతటి మహాదశకు మూలకందంబు గావలయుననుకొంటి. దీనికేమి? అవిద్యాప్రాబల్యంబున నపుడప్పుడిట్టివాసనాలేశమ్ము లేవేనవ

యించుఁగాక. ఈవిషయంబు లెట్లయిన క్షుద్రంబులు. వీనితోఁ బనియేమి? నాకింక భవచ్చరణ సేవాచరణంబే సుఖదంబు కాదే?' యని విన్నవించెను.

అది విని ముదితాంతరంగుండగు నావల్లభుండు సల్లలితంబుగ నిట్లనియె: 'పాపము! పుట్టినది మొదలు కష్టభాగివౌట నెట్టులైన రాజ్యభోగేచ్ఛ యొక్కింతనీకున్నదన్నఁ దప్పులేదు. ఇంద్రియములఁ దృప్తినందింపకుండుమేని మనస్సు నిర్మలము కానేరదు. వాసనల శేషింపనిచ్చిన మరలమరల ధరపై జన్మింపవలసినకష్టంబు తప్పకుండును. కావున రాజ్యసుఖంబులు ముందనుభవించెదవుగాత' మని యా మహానుభావుండు దీవించె. అదివిని యా సేవకుండు కేలొగ్గి 'దయాసాగరా! యేమైన మీదాసుని మీరుపేక్షింపవల'దని మనవియొనర్చె. గురుఁడపుడు 'నీకు రాచరికపు మనసుతీఱ మ్లేచ్ఛకులంబునం బుట్టుదు' వన్నంతనే రజకుండు 'ముందు మీ చరణ వియోగంబుఁ గందునేయని నామనంబు డిందుచున్నది. పునర్దర్శనం బెట్లనుగ్రహింతురో కదా!' యని చింతింప శ్రీగురుండిట్లు సెలవిచ్చె: 'ఓయీ నీవింక వైదూర్య పురంబున నుదయించి యైశ్వర్యరాజ్యసుఖంబులెల్ల ననుభవించిన వెనుక నంతకాలమున నాసందర్శనము నీకయ్యెడిని. నన్నుఁ జూచిన మాత్రన పూర్వజ్ఞానంబు నీకుఁ గలుగును. కావునఁ జింతవాయుము. కార్యవశమున నాకపు డేర్పడు నవతారము 'నరసింహసరస్వతి' యను సంజ్ఞ కలదగు' నని చెప్పి దిగులుడిపి వానిని దగ్గఱకుఁ బిల్చి 'యింతకు సేవావైభవ మిప్పుడు పొందఁ గుతూహలం బందు దేమో చెప్పవైతివో' యనెను. అందుల కానిర్ణిజకుఁడిట్లను: 'అయ్యగారూ! పెద్దవాఁడనైపోయితిని. దేహపాటవంబు తప్పె. ఇప్పుడు యోగించిన నేను భోగించునదేమియుండు? జన్మాంతరంబుననైన నేమేలు. జవ్వనంబున ననుభూతంబౌనదే ప్రీతిదంబు కాదే?' యన్నంతనే గురుపాదులు 'జన్మాంతరంబుననే రాజ్యభోగంబునందెదవుగాత' మని వరమిచ్చె.

అంత ననతికాలంబున కావృద్ధరజకుం డంతరించి తృణజలూకన్యాయంబున వైడూర్యనగరంబున నొక మ్లేచ్ఛాంగనాగర్భంబునం జొచ్చె. విచిత్రంబగు తత్కథాదికంబు ప్రస్తావికంబుగా ముందు రాఁగలదు. ఇఁక శ్రీపాదులఁగూర్చిన తదనంతరవృత్తాంతం బొక్కింత వినుము. వా రేతాదృశమహాత్మ్య ప్రతిపాదక పత్రప్రదానంబులతో మఱికొంతకాలం బటఁగడపి విఖ్యాతివడసిరి. అవెల్ల వివరింప మొదలిడిన గ్రంథవిస్తరంబౌనుగాన సంక్షేపంబుగాఁ బల్కుదు. తన్మహిమమంతయుం జెప్ప నేనెంతటివాఁడను? తుదకు వారుమెట్టిన తావున కబ్బినప్రభావంబైన నే వాకొననా నే? వారటఁ గొంతకాలంబున్న మాత్రనే యాభూమి సర్వాభీష్టదంబు కానయ్యె. అట్లు భగవానులిచ్చవచ్చిన ట్లచ్చోటఁ గొన్నియేండ్లుకడపి తుద కొక హస్తాప్రయుక్తాశ్వయుజ కృష్ణద్వాదశినాఁడు తత్ప్రాంత కృష్ణాతరంగిణిం గాయంబువిడిరి. సాధారణ దృష్టికి గోచరింప కున్నను భక్తుల కిప్పటికి వరదులుగ" నటనుండ్రు. జ్ఞానుల దృష్టిపథంబునం గానవత్తురు. వారటఁ జిరస్థాయియుంటకుం దార్కాణ కలదది తెలుపుదు. ఆక్షేత్రం బిపుడు కురుపురంబని ప్రఖ్యాతంబై విలసిల్లు.

జ్ఞానకాండము — ౧౦ దశము.

నామధారకుండు శ్రీపాదుల యక్కడి వసనంబుం దదవతారాంతర గ్రహణంబు నెట్లుపొసంగెనో వివరముగాఁ బల్క మనవుడు సిద్ధుం డవ్వలికథఁ జెప్పెడి. శ్రీపాదుల మాహాత్మ్యం బేమని చెప్పుదు? అతఁడు విశ్వవ్యాపియై పెక్కు రూపుల దీపించు నా పరాత్పరుండసుమ్ము. భక్తవరదుం డాతండు కార్యార్థ మవతరించనేకాని గుప్తరూపంబున నెప్పుడా కురుక్షేత్రంబున నుండువాఁడె చూవె. పరశురాముండు చిరజీవియై యిపుడున్నవాఁ డేకదా. అతని వెనుక వైష్ణవావతారము లెన్ని యేర్పడనయ్యెనో చూచితివా? సృష్టిస్థితిలయంబులకై మూర్తిత్రయంబైన వ్యాపించేకుండ నిజ భక్తరక్షణైకపరుండై దుర్వాసులశాపం బంగీకరించి పలుమారు

తిలలో నవతరించి దేవభూదేవతాదుల సాధులం బ్రోదిసేయుచు పెట్టుంగమా? ఇందుల కంతుకలదా? అట్టి త్రిమూర్తి వసతి స్థలంబగు కురుపురంబ నిధానంబకాదే? ఎవరెవ్వరికేయే కోర్కులున్న నవెల్ల నచ్చోట మెట్టినమాత్రన నెట్టనఁగల్గుచుండు. పెక్కేల? ఆతావు వేల్పుటావు. ధరణిని దానిగరిమ నెవ్వ నాతరముకాదు. సరికద. మఱెవ్వరికాను? నీకు గురుభక్తి మెండుకాన భక్తమార్గప్రతిష్ఠ కుండౌనాతండు నిజభక్తుల నుపేక్షింపఁడనుటకు మాత్రమొకనిదర్శనము చూపఁగలను. ఆతనియెడ బత్తి యతిశయించిన కొలఁది నిహపరసుఖంబులు కలిగి మోక్షంబు చేకూరు. ఎట్లన్న నిందుల కొక పూర్వవృత్తాంతం బొక్కింత వక్కాణింతు. వినుము.

మున్ను కాశ్యపగోత్రజుఁడు వల్లభేశుండనువాఁడు శీలాచార సంపన్నుండగు విప్రుండుండె. ఆతండు కుటుంబ భరణంబుఁ గావించుకొనఁ గ్రయవిక్రయ వ్యాపృతిన్మెలంగె. ఆపాటుండు వ్యాపారమిషంబునం దిరుగుచు నేఁటేట శ్రీపాద దర్శనార్థ మేగుచుండె. ఒకానొకప్పు డాతఁడు తనకిష్టార్థంబు చేకూరిన నాల్గువేలు భూసురులకు భూరి సమారాధనముఁ గావింతునని నిజమనంబున గురుపాదుల ధ్యానించుచు ననుకొనియె. అంత నాతనికిఁ బోయిన చోటనెల్ల నిమిక్కిలిగాఁ గలిసిరాఁగాఁ దనిసి యింటికిం జేరె. వెండియు నురుభక్తిం గురుపురంబున గురుసన్నిధి భూసురుల కన్నదానంబుఁ గావింపధనముం జేకొని వెడలె. అది తెలిసిన కొందఱు చోరులు కైతవ స్నేహంబగపఱచుచుఁ దామును గురుపాద దర్శనార్థంబ వెడలితిమనుచు నాతని ననుగమించిరి. పాపమా యమాయికుండు నిజమేయనినమ్మి మంచి సావాసము దొరకెఁగదాయని యుబ్బి డబ్బున్నదను తెలుపులేక నిబ్బరంబునఁ బోవుచుండె. మార్గమధ్యమున నొక నిర్జనారణ్యంబు దాఁటవలసె. తన్మధ్యమున నొక యద్దమరేయి వావద్దులాడిన బుద్ధిమాలిన దొడ్డకాండ్రాతనిం దద్దయుం దలబ్రద్దలుసేసి యాతనివద్దనున్న ధనమెల్లం గొల్లవెట్టిరి. ఆపన్నుండగు నా బాఁపనుండు శ్రీపాదుం దలపోసినంతనే యా

భక్తవత్సలుండగు భస్మలిప్తజటివేషధరుం డాశూలపాణి యట
ప్రాలి చోరాళి దద్దరిల్లఁగ గద్దించుచు నద్దిరపాటున వ్రేటు వేటున
గీటడంచె. ఆతస్కరులంజేరిన యొక్కరుండుమాత్ర మాతని
జగన్నాథునిఁగా నెఱింగి తనయెడఁ గరుణింపుండని శరణాగతుండై
యిట్లనియె: 'స్వామీ! నేనూరక వీరలం జేరియున్నవాఁడనే కాని
యింకేయపరాధం బెఱుంగ. వీరు దొంగలేయని మున్నెఱింగిన వీరి
సంగతిం గోరకుందు. విశ్వాత్మవు. సర్వసాక్షివి. నీ వెఱుంగనిదేమి?
నన్ను రక్షింపవలయు' నని శ్రీపాదులపాదంబులం బడినంత నామొఱ
విని దయఁగని వాని నభయంబిడి యిట్లాజ్ఞాపించె: 'ఈభస్మము
నావిస్మృత విప్రుశిరంబున రక్తస్రావంబగు తావునన్మర్ది తత్తను
వుసంగూడ నొత్తుగాఁ బూయుమని' వాఁడట్లు గావించుచుండ నిజా
మృతదృష్టి పరిసారంబునఁ బ్రాణప్రతిష్ఠఁ గావించె. సూర్యోదయం
బపుడు కానుండ నయ్యార్యోత్తముం డంతర్హితుండయ్యె. అంతఁ
బునరుజ్జీవిత ద్విజుండు నిదురనుండి మేల్కాంచినట్ల లేచి తన
కుపచరించుచున్న యానసహాచరుం గని 'యిదేమి? అయ్యో! వీ
రెల్లరు హతులైరే. ఇదెట్లు పొసఁగె' ననియడుగ వాఁడిట్లుత్తర
మిచ్చె: 'బ్రాహ్మణోత్తమా! యీరాత్రి యిటజరిగిన విచిత్రం
బేమని చెప్పుదు? ఎవరో మహామహులగు మస్కరు లీముష్కర
తస్కరమస్తిష్కములం జీల్చివైచిరి. విభిన్నశిరస్కుల నిమ్ము
భస్మమాత్రలేపనంబులం బునరుపాత్తజీవనులఁ గావించి యుప
చారార్థము నన్ను నియోగించి యిటనున్నట్టుండి యిప్పుడె
యదృశ్యులైరి. వారెవరో యేనెఱుంగను గాని వారి మూలముఁ
బ్రాణదాతలైరి. బూది బూసికొని జడలు ధరించియుంట నా
మృత్యుంజయుండె కాఁబోలు ననుకొందు. మీపయి వారి భక్తులరసి
యెంచుచున్నాను. కావున నే మీపాదసన్నిధిఁ గాపాడ మీ
పాలి కాశూలి రానోపు' ననియె. అది విన్నంతనె నిజ రక్షకులు
శ్రీపాదులేయని యెఱింగి వారాపన్నులైనంతఁ గానవైతినే
యని ఖిన్నుండై తన్నేదినవానిం బోఁ దెచ్చిన దానింగోని మరు

పురంబుం జేరి గురుపాదుకారాధనంబుం జతుస్సహస్రావనీసుర సమారాధనంబుం గావింపఁగలిగె. ఇట్లు తత్కృపాసార ప్రసారంబునఁ గృతార్థులైన వారెందఱో కలరు. వారాయూరనుండుట నది పేరుగాంచె. సర్వవ్యాపకులగు శ్రీమన్నారాయణులే యట్లవతరించినవారై యట నదృశ్యరూపంబున సదావసింతురు. వారే సుమీ పిదప నరసింహ సరస్వతులై యవతరించినది.

జ్ఞానకాండము — ౧౧ దళము.

నామధారకుండు శ్రీపాదుల తదనంతరావతారమేటన యెవ్వానాతం డేమిచేసె నది సెలవిండన సిద్ధుండది ప్రారంభించెః అట్లయినవినుము. మున్ను విప్రస్త్రీకై వారు కావించిన యొక వరప్రదాన విషయముఁ గూర్చి చెప్పియుండలేదా? అల్లయంబిక గురూపదేశానుసారముగా సర్వేశ్వరు శని ప్రదోషవేళం బూజించి కడతేఱె. మఱుజన్మమున నాయమ యుత్తరదేశమునఁగల కరంజపురంబున వాజసనేయ శాఖలోని యొక బ్రాహ్మణునికిం గుమార్తయయ్యె. ఆముద్దారు బిడ్డం బెద్దఁజేసి యీడు రాఁగనే కన్నారఁ జూచుకొనుచుండ నాయూరనే మాధవాభిధుండగు నొక యనురూపవరుంజూచి మహావిభవంబుతోఁ బరిణయముఁ గావించిరి. మాధవదార పురాకృత సంస్కారగరిమను శుభాకారయు నయోదారయునగుటంగాఁ బ్రకాశించె. ఆ నూతన దంపతులిర్వురుఁ బ్రదోషంబునం దనుదినంబును శ్రద్ధాభక్తులతోఁ బూజింపఁ దొడఁగిరి. శనిప్రదోషంబున నింకవిశేషముగా గావించుచుండిరి. పదియాఱవయేట నంబ గర్భము ధరించె. మూఁడవ నెలఁ బుంసవనము జరిపిరి. లోని పిండమునకు జ్ఞానోదయంబైనంత గర్భిణికిం దత్త్వజ్ఞానం బలవడెను. మాసపూర్తియయ్యె. అపుడు సీమంతము యథావిధిగా నెఱపిరి. పిదప నొక శుభముహూర్తమున నాబింబాధర చంద్రబింబంబుం బోనివానిం బుత్త్రుం బ్రసవించె. తండ్రి సంబరపడె.

కం. ఓంకార నాద మొదవెను।
శంకరులిల జననమందు ♦ సమయమగాటం।
గింకరులుంకఁగ వంకము।
శంకాతంకముల నం ♦ కసాధుల కింకన్॥

పిత సుతుఁగాంచి స్నాతుండై జాతకర్మంబు నెఱపి వేద విప్రులకు భూరిదక్షిణ లొసఁగె. అంత జ్యోతిషికుల రావించి వారు జాతకంబు గుఱించి ప్రీతిమై నిట్లనిరి: "ఈజాతకుఁడు కారణికుండై పరమ గురుండు కానోపు. ఈతని యనుగ్రహంబుఁ బడసిన వారు లోకవంద్యులు కాఁగలరు. పలికిన దెల్ల వేదవాక్యముగును. పాద మంటినఁ జింతామణిగా ఫలించు. ఈతండున్న త్రోవున సిద్ధులరి గాపు అవుదురు. నిధులకది కాఁపురంబౌను. ఈజాతకమున వివాహ సంతానయోగములు కానరావు. జాతకుఁడు మాత్రము లోక త్రియపూజ్య పవిత్ర చరిత్రుండౌట నిస్సంశయంబు. కాఁగను వారినెల్లఁ బావనులం జేయఁజాలెడిని. పెక్కులేల? పరమేశ్వరుండ యిట్లవతరించి యుండనోపు. ఈ మహాత్ముండు కలికల్మషహారి. మీకు దైన్యహర్త. మీ కోరిక లేవేని వానియంత సఫలము. ఈ సుధి మీయింట నుదయించిన బుధగణ్యంబగు పెన్నిధియని తోఁచుచున్నది. జాగరూకతతోఁ బెంచి పెద్దసేయుం"డని వారు మంగళాశీస్సులొసంగి వసనభూషణాది సత్కారంబులంది సెలవం దిరి. బిడ్డకు దృష్టిదోషంబువాయ రక్షాబంధంబుఁ గట్టిరి. పుట్టుకతో నోంకార నాదంబు సేసెనని విన్న యిరుగు పొరుగువారు బంధుమిత్రాదులు నాశిసువుం జూడరాఁగా వానిం జూపనొల్లకయ్యె. తలిదండ్రుల మోహపాశ విషంబ కాని పరాత్పరునికా వృషమా? అయినను బూదిఁబూసి జడత్రాడు ముడివేయఁజేసిరావు. పండ్రెండవనాఁడు బారసాల జరిగినది. వరహారియని పేరుపెట్టిరి. తల్లి పిల్లనిఁ దనపాలుచాలుటలేదనికొని పెదయింటిలో బాదినో యొకమేకనో పెదకి తెండనెను. తల్లిమాట లాలకించిన యా యుష్ణవాహ తన చిట్టిచేతితో మాతృస్తనంబు స్పృశించె. అంతలో

వింతదోఁచఁ బొంగారి యమృతోపమ దుగ్ధంబు ముప్పదిరెండు రెట్లధికమై అవిక తడిసి స్రవింపఁజొచ్చెను. మొదట విస్మితయై యుఁ బిదప సస్మితగాఁ దన ముద్దుబిడ్డని నాడించుచుంగొనిపోయి మంచముపైఁ బరుండఁబెట్టిన నందు నిలువక నేలకుం బ్రాఁకులాడి యటఁ గ్రీడించుచుండె. నెలలుకడచి పలుకఁదొడఁగినఁ బ్రణవంబుఁదక్క నన్యంబు పలుకఁబోఁడు. కొడుకు మూఁగవాఁడౌనో యని పితరులు ఖిన్నులైరి. దైవజ్ఞుల రావించి యందులకుం గారణం బారసి తత్పరిహార మార్గంబుం దెలియఁగోరిరి. వారు కులదేవతా రాధనంబుఁ గావించుకొమ్మనియు నాదిత్యవారంబులందు రావి యాకుల విస్తళ్లలో బూవయునపంపుమనియుం జెప్పిపోయిరి. ఇంటికి వచ్చినవారెల్ల నెవరికిఁదోఁచినట్లు వారనఁజొచ్చిరి. ఎవరేమన్న నాబిడ్డఁ డోంకారము విడువఁడయ్యె. ఇట్లేండ్లుగడచె. తుదకేడేండ్లునిండె. తండ్రి పురోహితునితో యోజింపఁ బిలిపించి కొడుకనిం జూపెను. భార్యాభర్తలాతనితో నిట్లు వాపోవఁజొచ్చిరి: 'మావానికింతవఱకు మాటలే రావాయె. ఇపుడష్టమ వర్గము ప్రవేశించె. ఉపనయనము జరుగవలెఁగదా. మంత్రోపదేశ మొనర్చి వీనిచే నుచ్చరింపఁజేయుటెట్లు? అయ్యో! యేమి యీ దుర్యోగము! సోమేశ్వర పరప్రసాదమున సల్లక్షణ లక్షితాంగుం డుదయించెం గదాయనికొన్న మాటలు రావయ్యెనే! ఏమి చేయుదుము? మాకుఁగల్గినవాఁడా వీఁడొక్కఁడేయాయెను. చూడఁగా వీఁడిట్టివాఁడాయె. ముందువీఁప మాకొడరువెట్టెడు? ఈచింత వెంటనంటుట మాకోరిక తీరబడదయ్యెనే. కనిప్రదోషకాల సంపుటి ఫలంబిదియా?' యని కన్నీరుగార్చు నిజమాతను దరినున్న బాలకుఁడు చేసైగనూరార్చి లోనికింబోయి యొక యినుప తునకను నిజకర స్పర్శమాత్రమున స్వర్ణమయుం బొనరించి తెచ్చి యాయమకు సమర్పించె. అంబ యదికని విస్మయంబంది నిజపతికిం బ్రదర్శించె. వారది యొరులకు మఱుఁగుపఱచి యాబుడుతని గృహాభ్యంతరంబునకుం గొంపోయి వేఱొక లోహపు ముక్కను

వానిచేత నిడినంత నదియు నప్పుడ సువర్ణంబుగా మారెను. ఇంతలో నాతండు నలుదెసలం దేటిచూచినం దా యింటంగల లోహమయ సామగ్రియెల్ల రంగారు బంగారమయంబుగా నొప్పారె. వారిదం బొంగి నిజాంగజు నాలింగనంబుం గావించుకొని యిట్లనిరి: 'నాయనా! నీమహత్త్వ తెలియక యేమేమో యనుకొంటిమి. తండ్రీ! మాకిఁక నీవే తారకుఁడవు. కులదీపకుఁడవు. నీవల్లనే మాయిల్లునిండ మాకెల్ల సౌఖ్యములు పొందఁగానున్నవి. నీవిట్లు మానవమందాల్ప నేమిటికో మాయలోఁ జిక్కియున్న మా కెఱుకరామి నేమేమో యంటిమి. బిడ్డా! నీవవి పాటింపక నీవచనసుధాబిందువుల మాకుఁ గర్ణపేయంబు గావించి మాకహితంబుం దీర్పుమీ' యని బతిమాలిన లేనవ్వుతో నానరహరి చేసైగసేసి మౌంజీబంధన యజ్ఞోపవీతధారణంబుల నంతం బల్కెదనని సూచించె.

అంత సంతోషమునతో నుపనయనముహూర్త నిశ్చయంబు సేయించిరి. వేగవేగంబుగా సోత్సాహంబుగాఁ దన్మహోత్సవమ్మునకుఁ గావలసిన సంభారమ్ములెల్ల సమకూర్చుకొనిరి. జ్ఞాతి బంధుమిత్రాదుల నెల్లరఁ బిలువనంపిరి. కనకమయంబు గావింపఁ బడిన తమయింటఁ గుడ్యముల సుధామయంబుఁ గావించుకొని ముందు పందిళ్లువేసి యంగణంబున రంగవల్లుల శృంగారించి మంటపంబు నమర్చిరి. ఆమండలంబునఁగల పండితమండనులఁ జతుర్వేద పారగుల రావించిరి. గ్రామాంతరాగత బంధుసమూహములు వారియభినవ విభవమునకు నివ్వెఱగువడి మెచ్చుచుండిరి. ఎచ్చుగా ధనము వెచ్చింపఁబడుచుండె. మంగళతూర్యాది పరిఘోషంబులు సెలఁగె. ఊరివారెవరికిఁ దోఁచినట్లు వారనుకొనిరి. 'ఈభోగమెల్ల నామూఁగవాని వడుగునకా?' యని యొకఁడును, 'బాపమీతాఁకునకిఁ బిచ్చి యెత్తినాయేమి? తాఁగూడఁబెట్టుకొన్న నాలుగుడబ్బులను బాడుచేసికొనుచున్నాఁడే' యన్నవాఁడు మఱొకఁడును, 'బోనిండు. మాటలెన్నివదలిన మాటపొదలలేని వానిచే మంత్రమెట్లు పలికించునయ్యా' యనువాఁడు వేఱొకఁడు

నైరి. ఇతరులు గొందఱవ్వారి సొమ్మొట్లుపోయినఁ దమకేమనుగాని నాల్గుదినములు మృష్టాన్నము దొరకునుగదా యనిసంతసించిరి. ఎవరేమనికొన్నను బితరులుమాత్రము తమసుతుఁ డీశ్వరాంశసంభవుండయని గుర్తెఱిగినవారాట దృఢభక్తివిశ్వాసములతోఁ బనులు నడపుచుండిరి. దైవజ్ఞనిర్ణీత ముహూర్తమునకుం బూర్వదినముననే బాలకు నభ్యంగనస్నానము సేయించి పెండ్లికొడుకును జేసి యథావిధిగాఁ జౌలకర్మము నెఱపిరి. మఱునట గృహ్యోక్తవిధ్యనుసార పూర్వాంగ కృత్యంబును నిర్వర్తించిరి. వటువును నిజమాతతోడ భుజింపనంపిరి.సుముహూర్తమున నాతఁడు మౌంజీబంధనయజ్ఞోపవీత ధారణములకై మాతృనుజ్ఞవడసి పితృసన్నిధింజేరె. ఆగురుండు నాతని యజ్ఞానముడిపి ప్రజ్ఞానిధింజేయు యజ్ఞోపవీతంబు ధరింపఁజేసె.

కం॥ ఏయది పరమ పవిత్రము।
పాయక జపియింప సర్వ ♦ పాప లవిత్రం।
బాయది జ్ఞానపునేత్రము।
గాయత్రిని బోధసేసెఁ గా ♦ త్రయి మొగగాఁ॥

వటువు లోలోన జపించె. కటిస్థలంబున మౌంజీబంధనంబుం గావింపఁబడియె. అపుడా బ్రహ్మచారి మాతృభిక్షకై యాయ రాఁగాఁ బృథుకుని సుధామృదూక్తుల విని బధిరంబువాపికొ నంబ సంబరంబుననెద న్నాభవించి దీవించి ముద్దులు వెట్టుచుండె.

తే॥ చదివె 'నగ్నిమీళే' యని ♦ ప్రథమముననను।
బలికెను ద్వితీయమున 'నిషే ♦ త్వా' యటంచు।
నంతమున 'నగ్న ఆయాహి' ♦ యనియె వటువు।
జనులు వెఱఁగొంద ఋగ్యజు ♦ స్సామములను॥

'ఆఁ! ఆఁ! ఏమిది?' యని సదస్యులెల్లరు ముక్కులపై వేసి కన్నవ్రేళ్ళతీయక నిశ్చేష్టులై చూచుచుండిరి. 'పూర్వపక్షణము

వఱకు మూఁగవాఁడై యింతలో నింత వేగవేగముగా నాగమంబుల నెల్ల నుదాత్తానుదాత్త స్వరితములతో నిట్లుచ్చరింపఁగలిగెఁ! ఆహా! ఈతండు నరమాత్రుండు గాఁడెవ్వండో దేవాంశ సంభవుండగు పరమపురుషుండు జగద్గురుండు కావలయు' నని సభాసదులెల్ల రా వేదపాఠియా వటువు దెసఁ గేల్మోడ్చి చూచుచుండఁగా నాతలిదండ్రులకుఁ గలిగిన సంతోషమునకు మేరయే లేదయ్యెను. అంత ద్విగుణీకృతోత్సాహముతో సమాగతు లందఱకు బహువిధ భక్ష్యచిత్రాన్నాదులతో భూరిసమారాధనంబుఁ గావించి యందలి వేదవిప్రులకు సువర్ణ దానంబులును బంధుమిత్రాదులకు వస్త్ర సత్కారాదులుం గావించి సబహుమానంబుగా వీడ్కొల్పిరి.

అట్లుపనీతుండైనంత నా బ్రహ్మచారి యొక్కసారి మాత్రంతికంబునం జేరి హస్తద్వయంబుం గూర్చి యిట్లు కోరె: 'అమ్మా! భిక్షార్థము సెలవిచ్చితివిగదా. నీనోటిమాట వ్యర్థముగాదు. తీర్థయాత్రల సేవింప ననుజ్ఞ యొసంగుదే నిప్పుడ వెడలువాఁడ. బ్రహ్మచర్యదీక్షతో వేదాంతనిరతిన్మెలఁగి యింటింట భిక్షాన్నగ్రహణము గావించుచు లోకానుగ్రహకారిం గావలయునని నాకోర్కి' యను సుతుని పల్కులు ముల్కులై యుం జెవులం బడినంత నాయమ కన్నుల నీరుగాఱ సద్యఃపాతిత పాదపంబుభాతి భూతలంబున వ్రాల బాలుండు మెల్లఁగ లేవఁదీసె. అప్పుడామె నిజార్భకుం జూచి డగ్గుత్తికతో నిట్లుపలికె: 'నాయనా! నీవు మమ్ముల నుద్ధరింతువని గంపెడాస పెట్టుకొని యుంటిమే. అదెల్ల నడుగంటి పోవలయునా? నీవు పుట్టినదాదిగా నీముద్దుముచ్చట లాలకింప నోఁచనైతిమాయె. నేఁటికిఁగదా నీనోట సూక్తు లానసూక్తులట్లు వినఁగల్గినది? చేసిన యీశ్వరారాధన మీనాఁటికి ఫలించె నిఁకనీవల్ల సుఖంబందుదు మనుకొనుచుంటిమే. కన్నతండ్రీ! మాఁగతి నింత యోచింపక యింతలో నీమంతనంబున నిట్లంటివే నిలమూచింత కింకెవతుండునా?' యని యాపురుమనె. అపుడతఁడామెను గాఁగిలించుకొని

యూరార్చి మరలనిట్టుల నుడువఁదొడఁగెఁ: 'అమ్మా! నామాట వినుము. బ్రహ్మజ్ఞాన మలవడిన దుఃఖింపఁదగినదికాదు. నేనో కేవల ధర్మసంరక్షణైక దృష్టితో నీధారుణీస్థలి నవతరించినవాఁడ సుమ్మా. నీకో ముందిఁక నలుగురు తనయులు కలుగనున్నారు. వారు మీకుపచరింపఁగలరు. ఇది నిస్సంశయముగా నమ్ముము. పూర్వజన్మమందు నీవు భక్తితో శివారాధన మొనర్చితివి చూడు' మనుచు నాతఁడామెకుఁ బూర్వస్మృతి యబ్బునట్లుద్దేశించియుం బా శిరంబందుం గరంబుంచె. అంతనాదినుండి యంతయుం దెలిసి తన తనయుండు శ్రీపాదుండయని ప్రబోధితయై యానంద బాష్పంబులతో నాబుడుతని యడుగులందడిపె. సరిమారి తల్లినల్లంత లేవనెత్తి తనకుమాత్రికాని యిట్లని చెవిలోఁజెప్పె: 'అమ్మా! యిది రహస్యమెవ్వరికిం దెలుపకుమీ. సరికాని నాకనుజ్ఞ యిమ్ము. సంసారంబునంజొరక సన్యాసము నాశ్రయింతు. అయ్యయి తీర్థంబుల సేవింతు'నన్నంత నాపిన్నవాని కాయమ్మయిన్న వాకొన్న దేమన్న: 'బిడ్డా! నీవు నన్నిట్లు విడిచిపోయిన నాబ్రతుకిఁక నబద్ధము. నన్నిట్లు దిక్కులేకుండఁ జేసిపోవుట యెక్కడిధర్మము? చిన్నప్పుడే సన్యసింపవలెనని యెక్కడనున్నది? ముందు పండ్రెండేండ్లవఱకు గురుకులవాసముచేసి స్వాధ్యాయాధ్యయ నాదికము పూర్తిచేసికొనవలెను. అంతఁ బుణ్యోపార్జనమునకు ముఖ్యసాధనముగార్హస్థ్యము. శాంతియు దాంతియు నలవడిన వెనుక సన్యాసము గ్రాహ్యము. బ్రహ్మచర్యమున వేదాధ్యయనమువల్ల ఋషులఋణముఁ దీర్చికొనవలయు. గేస్తయి కర్మాచరణంబున దేవఋణంబును సత్సంతానంబుంగనుటఁ బితౄణముం బాపికొనవలెను. అప్పుడైన సన్యాసమువల్ల మోక్షమబ్బునుగాని ముందు కనుగందవు. నీవు తొందరపడఁగూడదు. తపశ్చరణాది ద్వారంబున నీవింద్రియములను గ్రమక్రమముగా లోఁబఱచుకొని కోరికలెల్ల నడంచికొని యథావిధిగా నపుడు యతిత్వంబునందనోనుతె' మ్మన బుడుతండు నవ్వుచు నాయమ్మకుఁ దత్త్వంబు సెప్పఁబూనె.

జ్ఞానకాండము — ౧౨ దశము.

శ్రీ గురుండు జనయిత్రికిట్లనియె: "అమ్మా నీవట్లనవలదు. క్షణభంగురమగు నీభౌతికదేహము నెడ నింతప్రేమమేమిటికి? మన యీశరీరములెల్ల ననిత్యములే కదా. ఈవిభవములా, శాశ్వతములు కావాయె. ఎప్పటికప్పుడు మృత్యువు మీదనున్నదని ధర్మాచరణంబునకుం గడంగవలయు. నీవనునదా, యెవండైనను చిరజీవి యగువానియెడం జెప్పఁ జెల్లుఁగాక. ఈతనువును ధనము ననిత్యములని తెలిసినప్పుడు నూటికి నిబ్బరమెట్లబ్బునమ్మా? పుట్టిన వారిలో గిట్టనివారు లేరు. చావులేనివాఁడే భూవలయంబునం గానరాఁడు. దేహపాటవంబున్నప్పుడే పుణ్యంబు సమకూర్చికోవలయును. మృత్యువును జయింపఁగలవాఁడు నీబోధ ననుసరించి క్రమముగా ధర్మంబు నెఱపఁగలుగును. కాని యనుక్షణంబును నాయువు క్షీణించుచుండఁ జిన్నతనమునను వేవేగ ధర్మసంగ్రహణంబుఁ గావింపవలదా?

ఆ. కాలుఁడినీటఁ జేవ ♦ వలె నరుఁడల్పాయు।
పోనోనర్ప ధర్మ ♦ మలవెడలను
నినుని తేరు నిముస ♦ మిర్వదిరెండుచే।
ల్గ్రీపుము లెటులాయు ♦ వాపుయుఁజను.

ఆ. వినవము వాన సిరు ♦ పిప్పలకర్ణాగ్ర।
పతితమైన నపుడ ♦ పడదె పుడమి ?
సటునెలె యుఱుకు దేహ ♦ మస్థిరంబు కాదయ।
బుద్ధినార లేరు ♦ గిట్టకుండ్రు?

ఈ నెమొదలు మాటికొన్ని దినాలు పెరుఁగ పోవు? పెరుఁగ లేవు? కాంక్షమము ముందో వెనుకనో ప్రమందనుచు కాని నింక నమ్మం దగునా?

ఆ. పండుటాకుమాఁదిరిఁ ♦ బడునిక్కయని యొప్పు।
ధర్మమాచరింపఁ ♦ దగునరుండు

వృద్ధిఁ గొలుచు నెట్లు ♦ ఋణదాత లెక్కించు।
నటులె దివసము లెంచు ♦ యముఁ డడంప.

ఆ. జలముఁ గొంచు నదులు ♦ సాగరంబునఁ జేరి।
మరల నెట్టు లవ్వి ♦ మఱలఁ గనవొ
యటులె కడచిపోవు ♦ నాయువు రాదింకఁ।
బవలు రేయుఁ గొంచుఁ ♦ బరువు లిడఁడి.

ఇట్టిదని యెఱింగియుఁ బుణ్యం బార్జించుకొననివాఁడు పశుప్రాయుండు కాఁడే? నరుఁ డేనాఁడు పుణ్యకార్యం బేయొక్కటియుం బొనర్పండో నాఁడు వ్యర్థముగాఁ గడచిన ట్లెంచవలయు. యముఁడు మనయెడల దయఁదలఁపఁడు. కాన నున్నంతలోఁ బుణ్యంబు పార్జించుకొన్న మేలుగదవే. గృహధన దారపుత్త్రాది సంపదలును రక్తమాంసాస్థి చర్మమయంబగు నీబొందియు సుస్థిరంబు లనుకోఁగూడదు. దుస్తరసంసారాంబుధిలోని మొసలివలె ముదుసలితనము మనుజునిఁ గబళింపఁ గనిపెట్టుకొని యుండునాయె. కానఁ బూర్వవయస్సుననే పుణ్యసమార్జనంబు కర్తవ్యంబుగాఁ దలంచు నన్నిట్లు వారించెదేల ?

తే. సారరహితంబుగాదె సం ♦ సారమరయ।
మాలతియుఁబోలె నసుక్షణ ♦ భంగురంబు।
దేహ మొనరించునదె కాని ♦ తిరము కాదు।
మెఱపుఁ దీవియ వలెనంత్రు ♦ మేదిని నిది॥'

యని నిర్భయంబుగాఁ దన తనూభవుం డుపన్యసించుటం గల యప్పూర్వానుభవంబునకు విస్మితిఁ జెందిన ద్విజనందనుఁడు గాఁడని వందనములర్పించి యిట్లువచించె: 'పుత్త్రా! జ్ఞానామృతంబు వర్షించి యభినవాంకురోదయం బొదవించి నన్నుద్ధరించిన మాకులదైవతమవోయీ. నాయనా! నాకింకఁ దనయు లుదయింతు రంటి వందు నాకింతయు విశ్వాసంబు గొలుపకున్నది. కావున మహోత్కృష్టుఁ

డైనఁ బ్రభవించుదనుక నిటనుండుము. పిదప నీవు యథేచ్ఛం జరింప సమ్మతింతు. ఇఁక నాయనుమతి వడయకయ చనదేని నేను ప్రాణత్యాగం బొనర్చుకొందుసుమ్ము. నీవు నాపుత్రుండవు సంరక్షకుండవుం గులదీపకుండవు నాదేని నీవన్నమాట నెగ్గించుకో వలయు' ననుజననీవాక్యములు శ్రీగురుం డాలించి నవ్వుచు నిట్లు బదులువలికె: 'అమ్మా! నాయది సత్యవాక్యము. ఇది సుస్థిరము. కాని నీవన్నది ముందునిల్పకొఁజాడుము. ఒకఁడు కాదిద్దఱు పుట్టినవెనుకనైన నట్టన నాకాజ్ఞయిడుగావుత. పిదప నేనైన నేనాగనుసుమీ. నీమాటమాత్రము దబ్బరకానీకుము. ఇంకొక సంవత్సరకాల మీయింటనుండు. నీకోర్కి తీరినవెంటనే నాకు సెలవొసంగు' మని యాతండట నిలిచె.

అయ్యెడ నాతండు సచ్ఛాత్రులతోడ సాంగవేదాధ్యాపనంబుఁ బ్రారంభించెను. ఈతండు చతుర్వేదములును షడంగములును బోధసేయఁగలఁడని విని కౌతుకమున వేదవిదులుం దత్తచ్ఛాత్రప్రజ్ఞులుం జేరి తచ్ఛిష్యులైరి. ఇట్లఖిలార్థనిధియై యుదయించిన యాబుధలోక గణ్యుండగు బాలగురుండు శుద్ధాంతఃకరణుండన గుణవృద్ధుండై శ్రద్ధాభక్తులతో బద్ధాంజలులైన వృద్ధాంతర్వాణు లంతేవాసులుగా నిద్ధంబగు బోధనల్పుచుఁ దత్త్వధర్మసిద్ధాంతంబులం దెల్పుచుం బ్రసిద్ధిఁ బడసె. తన్మాతయు నాతని దేవభావంబునం జూచుచుండె. అంత నాయమ గర్భముధరించి పదియవ నెలలో సుతులనిర్వురఁ గనియె. తలిదండ్రుల కమితానంద మొదవె.

తే. ఉత్తమగురూక్తులెన్నఁడు ♦ రిత్తవోవు |
కాన నందెప్పు విశ్వాస ♦ మూనవలయు |
మదిని జెదరమిఁగుదిరెడిఁ ♦ జెదరఁగుదుర |
దేవఁడు భావించునెట్లు ఫ ♦ లించునట్లు ||

శ్రీగురుండును నిజానుజన్మయుగ్మంబునకు మూఁడవనెలలోఁ దా నేర్పఱచికొన్న పరిమితకాలం బగుహాయనంబు పూర్తియగుడు

నొకనాఁడు తనజనయిత్రిని డాయవచ్చె. ఆయమ పెనిమిటినూచు చుండ నాకవలవారిని ముద్దాడుచుండె. అట్టియెడ జ్యేష్ఠసుతుండు మాతకిట్లనుః ‘అమ్మా! నీమనోభీష్టము నెఱవేఱినదిగదా. ఇఁక సుఖంబుండుము. మున్ను నీవన్నదిపుడైనఁ జెల్లించెదవుగాక. సంతోషముతో నాకింతట సెలవీయవేఁడెద. మీకా మఱి యిర్వురు పుత్త్రిలు పుట్టిరావె. ఇంకనిర్వురు కొమరులుం గొమ రెలుం గలిగెదరులెం' డనవుడుఁ దత్పితరులు సంతసించి యాతనితో సవినయముగా నిట్లువల్కిరిః ‘బాబూ! నీవే మాకులదైవతమ వనుటకంటె మేమింకేమనఁ జాలము. మాయామోహితుల మగు మాకు నీనిజస్వరూపం బెఱుంగుటకుఁగాని నీమహత్త్వంబు గుర్తిం చుటకుఁగాని వలనుగాక యున్న' దనిరి. అంతనాయంబ దోసిలి యొగ్గి మఱిమఱి వాపోవఁజొచ్చెః ‘స్వామీ! నీవు నాకడుపునఁ బుట్టుటచే బిడ్డఁడవనుకొని నిష్ఠురంబులఁబల్కియు నిలువెడలకుండ నిల్పియు నిద్రాహారాదులకై బాధించియు వేధించితిని. తుదకు సరిగా నిన్నెత్తికొననైన లేదేమొ! నావల్లఁగలిగిన యెల్లలోప ములు సైరింపఁగోరెద. నాయనా! మావంశతారకుఁడవై యిట్ల వతరించిన మహానుభావుండవుకాని వేఱుకాదు. నాపరిదోష పూజాఫలంబు నీజననంబనుట నిస్సంశయంబు. అహా! దయా సాగరా! ఇఁకముందు మాగతియేమి? దయచేసి భవరాహిత్యం బగునట్లనుగ్రహింపుము. సగరులు గంగాంబుస్పర్శ పరిపూతులై నట్లు నాగర్భంబున నీవావిర్భవించుట నాయొడలు మావంగడముం గూడఁ బావనంబులయ్యె. తండ్రీ! యీదుస్తర సంసారార్ణవం బున నింకెంతకాలము మునింగియుండుమందువు? నిన్నుఁగన్నారఁ జూడకుండ జీవితంబింకేల?' యను జననీవాక్కు లాలించినంత శ్రీగురుండు కృపారసంబొలుక నిట్లుపలికెః అమ్మా! నీమనమున నన్ను దర్శింప నిచ్ఛపొడమినంత స్మరణమాత్రంబున నీయెదుట నిల్చుచుండు లెమ్ము. ఇఁకఁ జింతవీడుము. ఇదిగో చేతఁజేయివైచు చున్నాను. మీకింకఁ బుత్త్రీపుత్త్రకులుదయింతురు. ఈయింట

దైన్యంబు శూన్యంబగు. ఈవంశం బింక సిరులతోఁ దులఁదూఁగు చుండును. ఇదెల్లఁ బురాకృతశివారాధన ఫలంబనుమ్ము. దాన నైహిక సౌఖ్యంబును బారత్రిక మోక్షావాప్తియుం జేకూరు. కాన మీకింక జన్మంబు గలుగఁబోదు. భక్తిమీఱ శంకరస్వాం కర్యంబు నెఱపుటన నాఁజనవంబున నింపారి మీకోర్కులు నెఱ వేఱ. ఆజ్ఞయిడుము. ఇదె బదరికకేగువాఁడను ? అనిసాభినంద నముగా వీడ్కోలుకైకొని ఛాత్రసహితుండై బయలువెడలెను. ఎదురాడనోడిన తత్పితరులుం దోడఁ గొంతదవ్వుగ వచ్చిరి. ఊరి వారెల్ల రాజాడ తెలిసి సాగనంపవచ్చిరి.

సీ. ఏఁడేండ్లునిండని ♦ వాఁడిల్లువీడఁగాఁ
దలిదండ్రు లొప్పిరె ♦ ట్టులనటంద్రు
పసిమూనయేమి త ♦ పసి కాఁజనుటిదేమి
వీడ్కోల్పవచ్చిరే ♦ పితరులంద్రు
కసుగందునోయేమొ ♦ కసుఁగందునడపింప
నిబ్బరంబెట్లబ్బె ♦ నబ్బయంద్రు
కన్నబిడ్డండేగఁ ♦ గన్నీరువెట్టరే
గుండెలాయవి? కావు ♦ బండలంద్రు ।

తే. కొండఅది కాదమహాబుధ ♦ బృందములకు ।
నిఖిల నిగమాగమంబుల ♦ నేర్పునతఁడు ।
బ్రహ్మనిష్ఠుండు కానేగు ♦ బ్రహ్మచారి ।
మునివినుతకీర్తి దక్షిణా ♦ మూర్తియంద్రు ॥

ఇట్లు పరిపరివిధముల భాషించునాగరులనెల్ల సాదరవాక్కులతో మఱలించియుఁ బ్రణతచ్ఛాత్ర పటలంబును సాశీర్వాదంబుగా వీడ్కొల్పియు మఱికొంతదవ్వు తన్ననుసరించిన జననీజనకులకు శ్రీపాదస్వరూప సందర్శనంబనుగ్రహించె. వారలు నాత్రిమూర్త్యాత్మక కర్పూరగౌరాకృతిం దాల్చిన పురారికి జోహారులర్పించి యిట్లువిన్నవించిరి: ఓయిత్రిమూర్తీ! జగద్గురుమూర్తీ!

శ్రీపాదపాదదర్శనంబున మాకగణ్యపుణ్యంబు చేకుఱె. విశ్వతారకుండ వీవిట్లు మమ్ముద్ధరించుట నెంతయు ధన్యులమైతిమి. మఱల మఱల దర్శనమనుగ్రహించు చుండఁగోరువార' మనవుడు నాతం డట్లయని యింక నిలువుండన వారుభయులు తచ్చరణారవిందంబులం దమశిరంబులుంచి కన్నీటఁ బాద్యంబిడినంత శ్రీగురుం డవ్వారిం బ్రేమమీఱ లేవఁదీసి కౌఁగిలించుకొని సాదరవచనములతో నూఱడించి యెంతో బలవంతాన నాతలిదండ్రులఁ బనివినిచె. వారలుం దామిఁక నిలిచెదమని యింటిత్రోవఁబట్టి యడుగడుగునం దిరిగి చూచుచుం బోయిరి.

నరహరియుం బదరీవనమార్గంబున నానందవనంబనంగల వారాణసీక్షేత్రంబున కపుడిచ్ఛామాత్రంబునం బోయె. ఆతండు లోకత్రయంబున నిరుపమంబగు నాయవిముక్తపురంబున విశ్వేశుండతానమైయుం ద్రికాల గంగాంబుస్నాన పరిపూతుండయి యాత్మారామ సందర్శనానుష్ఠానంబున నష్టాంగయోగ నిష్ఠాగరిష్ఠుండు కానయ్యె. అచ్చటి తాపసులును యతులు నవధూతలుంగని 'ఓహో! యీతండెవ్వఁడో యోగాభ్యాస పారీణుండు. బ్రహ్మచారియై దుశ్చర తపంబాచరించుచున్నాఁడు. విషయాసక్తియున్మమత్వంబును బాసిన విరాగి యీతం' డనుకొనుచుండిరి. అందొక బ్రహ్మజ్ఞుండు కృష్ణ సరస్వతి యను యతికుల వృద్ధుండు గుఱుం దెలిసి యాతని భక్త్యనురాగంబులతోఁ జూచుచుఁ దోడియతులతో నొకనాఁడిట్లనియె: 'ఈమహామహునిం జూచుచున్నారు గదా. వయసునఁ జిన్నయయ్యు మహిమంబున మిన్నయౌట నెంతయు వంద్యుండు. ఈతండు భువనత్రయ మాన్యుండు. త్రిమూర్త్యవతార పూరుషుండు. తురీయంబునఁ జాతుర్వాస్య లెచ్చయిన వారికంటె నితరులులొచ్చని కొలితనియెడఁగాదు. లోకానుగ్రహ సమర్థుండగుట సన్న్యాస మార్గసంస్థాపనము గావించి పరోపకారం బొనరింప మనమందఱము సాభివందనముగా నర్థింప వలయు. దేహధారులకెల్లఁ దానుగురుండై పతితులను నిజదర్శన

మాత్రంబునం బవిత్రులఁగావింపఁజాలు. ఇట్టి యీతని నాశ్రయించేసి కృతార్థతఁ గందమనియె. అంత నటఁగల మునివరులెల్లరు నాబాలతపస్విం జేరి యైకకంఠ్యంబుగా నమోవాకంబుతోఁ బల్కిరి:

'ఓయీ తాపస శ్రేష్ఠా! మా ప్రార్థనం బంగీకరింపుఁడు. లోకానుగ్రహార్థము సన్న్యాసముఁ గొనుఁడు. మమ్ముద్ధరింపుఁడు. కలిలో సన్న్యాసము నింద్యమనుచున్నారు. తన్మార్గ సంస్థాపనం బొనర్ప దక్షుండు వేఱొండు కానరాఁడు. అగ్నిహోత్రము గవాలంబము సన్న్యాసము పలపైతృకము దేవరకృతసుతోత్పత్తియు ననునైదును గలివర్జ్యములుగా నొక్కెడఁ జెప్పంబడియుంటఁ గొందఱిపుడు సన్న్యాసము నిషిద్ధముగా నెంచుచున్నారు. కాని యది వేదసమ్మతమని విశ్రుతమాటను వర్ణవ్యవస్థ పాటించునంతకాలము వేదము ప్రవర్తకమగువఱకు నగ్నిహోత్రము సన్న్యాసమును గలిలోఁగూడ నంగీకార్యములే యని శ్రీమచ్ఛంకర భగవత్పాదుల వారు సిద్ధాంతీకరించుట నిట్లనుష్ఠింపఁ బడుచున్నది. ఏమైనం బామరులు గొందఱింక నద్దాని నిందింపమానకున్నారు. కృపాసాగరా! మౌనిశేఖరా! సంసారతారకుండవై తురీయాశ్రమోద్ధారంబున లోకోపకారంబుఁ గావించి సైరింపవే' యని యొక్కపెట్టున మ్రొక్కనంత ననుమోదంబుఁ దెల్పి గురుండప్పుడ వృద్ధకృష్ణసరస్వతులు గురువులుగా విధివిహిత విధానంబునఁ గ్రమ సన్న్యాసగ్రహణంబుఁ గావించె'నని సిద్ధులన్నంతనే విన్నయన్నామధారకుండు జగద్గురుండగు త్రిమూర్త్యవతారమూర్తికి నొక గురుండు కావలసెనే' యని ప్రశ్నించె. సిద్ధుండాతనికిట్లుత్తరంబిడె: 'నామధారకా! యిందాశ్చర్యమేమున్నది? మున్ను శ్రీరామచంద్రులకు గురువులు వసిష్ఠమహర్షులు కాలేదా? అందఱితోఁ బాటుగా శ్రీకృష్ణభగవానులు సాందీపునితోడం జదివెనని యెఱుంగవా? అట్లే మన యీ శ్రీగురుండును విజ్ఞాన వయోవృద్ధుండగు శ్రీకృష్ణ సరస్వతీ ప్రవరుల గురులం జేసికొనెనని యెఱుంగుము' నని బోధించెను. శిష్యుండపుడిట్లు మరలఁబృచ్ఛసేసె: 'స్వామీ! సరిగాని

యిందఱు యతులుండఁగా నాకృష్ణ సరస్వతులే పరమగురువులు కానేల? వారల మూలపీఠంబెయ్యది?' యన సిద్ధులిట్లుద్బోధించిరి:

సాక్షాచ్ఛంకరులే గురుపారంపర్యంబునకు మూలకారకులు. పిమ్మటఁ గ్రమముగా విష్ణువు బ్రహ్మ వసిష్ఠుఁడు శక్తి పరాశరుండు నారాయణుఁడే తానా వ్యాసుండు శుకుండు గౌడపాదుండు గోవిందాచార్యులు నపరశివు లాదిశంకరులు విశ్వరూపులు బోధజ్ఞానగిరులు సింహగిరులు నీశ్వరతీర్థులు నృసింహతీర్థులు విద్యారణ్యఖ్యాతిఁగాంచిన విద్యాతీర్థులు మలయానందులు దేవతీర్థులు యాదవేంద్రసరస్వతులు తుదకీ వృద్ధకృష్ణసరస్వతులుం గురువులుకానైరి. భగవాను లిప్పుడు సన్న్యాసమార్గ సంస్థాపనార్థమై వారికి శిష్యులైరి. వీరే తుర్యాశ్రమసంగతులు మన నృసింహసరస్వతులు. వీరలు వారణాసియందు సమాగతులకు వేదార్థబోధఁ గావించి యందఱి మన్ననలంగొనిరి. అచ్చటియతు లందఱిలో నగ్రగణ్యులని విఖ్యాతిఁగన్న శ్రీగురుప్రవరు లఖిలయతి విబుధసేవితులు కానైరి. అంతట వారు లోకోపకారార్థము బహుశిష్యసహితులయి తత్తీర్థంబుల దర్శించుచుఁ దుదకు బదరికాశ్రమముం జేరిరి. అట మేరువునకు సవ్యముగాఁ దిరిగి యంత నవఖండావనీతల తీర్థంబులం జూచుచు భూప్రదక్షిణమొనరించి త్రివేణీసంగమంబునకుం బ్రయాగ కేగిరి. వారటనటఁ గావించిన లోకోద్ధారక మహాకార్యంబు లన్నియు నభివర్ణింప నేరితరము? అనేక లీలావివరణంబున గ్రంథవిస్తరభయాను గాన శక్తికొలఁది నొకింత వక్కాణింతు.

శ్రీగురులు ప్రయాగం జేరినట్లువిని తద్దర్శనలాలసమానసుండగు మాధవాఖ్యుండొక ద్విజశ్రేష్ఠుండు సమాగతుండయ్యె. ఆతండర్థింప గురుండు కృపతోడఁ దుర్యాశ్రమంబొసంగి తత్త్వబోధఁగావించె. గురుపాదుల కాశ్రితులైన వారనేకులు కలరు.

కాని యీమాధవ సరస్వతియెడ వారి కత్యధికప్రీతి యేర్పడ సయ్యె. అంత నిజాశ్రితులనుసరింప వారన్యతీర్థంబులకుం బోయిరి.

జ్ఞానకాండము — ౧౩ దళము.

నామధారకుండు కేల్మోడించి సిద్ధున కిట్లను: "భవతారకా! చెవులారఁగా నిది విన్నకొలఁదిఁ దనివితీఱకున్నది. ఆఁకొన్న గిడ్డికిఁ గావలసినంతగడ్డివాము యగపడిన నెట్లది విడిపోనొల్లదో నామదికిపు డట్లున్నది. ఏనాఁడునిన్ని మజ్జిగనీళ్లయిన నెఱుంగనివానిం బాలకడలివద్దఁ జేర్చిన వాఁడదివిడుచునా? అట్లే యల్పజ్ఞుఁడను నవిద్యావేష్టితుఁడనై కష్టస్థితి నున్న నాకుఁ దయంబుఁ బావ జ్యోతిస్స్వరూపులరై గురుసందర్శనం బొదవించువారైతిరి. ఇంతటిమేలు నాకొదఁగూర్చిన మీ కేనేమి ప్రత్యుపకృతి గావింపఁగల్గుదునో బోధపడకున్నది. దేనికేని ప్రతి సేయవచ్చుఁ గాని కల్పవృక్షమును జింతామణిని బ్రసాదించువారి ఋణము తీర్పఁగా నలవియౌనా? నేనొక్కండనుగాను మావంశపారంపర్యముగాఁ దరతరంబులుగఁ దీర్చినం దీఱునదా? భవార్తిహారా! మీ బోధవల్ల నిరంతర సంతోషంబును వరగురుభక్తియుం జేకుఱె. ఇఁక శ్రీగురుపాదులు మాధవసరస్వతులకు దీక్షాదానం బొసంగిన వెనుకఁ బ్రయాగవీడి యెటకేగిరో సెలవీయరైతిరే' యను శిష్యుని వచోరచన కలరి ప్రసాదదృష్టిని దన్మస్తకంబున నిజహస్త కమలంబుంచి ముదముతోఁ బైకథవినిపింప నిట్లు మొదలిడెను.

“ఓయి గుణమణీ! శిష్యాగ్రణీ! గురుపాదంబులు నీకిఁక దొరకినవి. ధన్యుఁడవోయీ! సంసారపంకంబు నీకింకనంటదు. గురుభక్తి కుదిరెఁగావుననే యిట్లడుగుచున్నాఁడవు. నీసంప్రశ్నంబు నాకత్యంతానంద జనకంబుసుమ్ము. చెప్పెద నిఁక వినుము: శ్రీగురుస్వాములు కొంత కాలము ప్రయాగలోనుండి మాధవసరస్వతులకు దీక్షాదానంబుఁ జేసిరి. పిదప నెందఱో

వారి శిష్యులైరి. అందు ముఖ్యుల నేడ్వురఁ బేర్కొందు. వారెవ్వరనిన బాలసరస్వతి కృష్ణసరస్వతి ఉపేంద్ర సరస్వతి మాధవసరస్వతి సదానందసరస్వతి జ్ఞానజ్యోతి స్సరస్వతియుం గడపటివాఁడనేన. ఇందుత్తరోత్త రాధిక్యముం దెలియఁ దగినది. శ్రీగురుస్వాములు తత్తచ్ఛిష్యానీక సహితంబుగాఁ బెక్కుక్షేత్రంబు లన్మెట్టి తుదకు మాతృవందన మొనర్చి నిజజన్మ పురంబగు కరంజనగరమ్మున కేగిరి. అచ్చోటఁ గన్నవారిం దోడి వారి నూరివారిం బ్రేమమీఱ గౌరవించి వారివారి సపర్యలందు చుండె. ఏకకాలంబుననే పెక్కఱచే నిమంత్రితులయ్యుం గాదనక బహురూపధారులై యింటింట భిక్షాన్నగ్రహణంబు గావించు చుండిరి. లోకులదికని విస్మితులై యీతండు యతివేషంబున భూమికిం డిగ్గిన వెన్నుండ. ఈతఁడు నరమాత్రుం డనుకొన్న నారకంబు ప్రాపించు 'ననికొనిరి. ఆతండు కార్యార్థ మవతరించిన శ్రీమూర్త్యవతార పూరుషుండని యెఱింగిన తలిదండ్రులుం బూజలసల్పిరి. అయ్యెడ స్వాములు ప్రసూపూర్వస్మృతి ప్రసాదార్థము శ్రీపాదాకృతి నగపడిరి. అపుడాయమ తత్పాదంబుల కెఱఁగి తత్సత్యసంకల్పంబును బ్రదోష పూజాఫలంబును గుర్తించి భర్తతోఁ దాను బ్రాగ్జన్మంబున విశ్వవంద్య పుత్త్రప్రాప్తింగోరినం దుల కిట్లనుగ్రహించి శ్రీపాదులు ప్రసన్నులై తన్ను ధన్యం జేసిరని తెల్పుచు భవార్ణవంబునుండి తరింపఁజేయుమని గురుస్వాములకు శరణుఁజొచ్చె.

స్వాములంబ కిట్లు తెల్పిరి: 'కులమున నొక్కండు తుర్యంబున మెట్టఁగలిగిన నాతనికి ముందిరువది యొక్కటియు వెనుక నిరువదియొక్కటియుం దరముల వారందఱ నుద్ధరింపఁ జాలెడిని. మఱియుం దత్కులసంజాతుల కిహాముష భయదుఃఖాదులు లేక శాశ్వతబ్రహ్మపదంబు ప్రాప్తించెడిని. మున్ను నారకం బనుభవించువారు నూర్ధ్వగతికి మఱలుదురు. ఇంకేమి చెప్పెదు ? ఇంక నేను మీ కడుపునఁబుట్టి యిట్లాశ్రమినౌట మీకు యమునివల్ల

భయమే లేదు. బ్రహ్మపదంబు మీకబ్బుట నిస్సంశయంబు. తక్కిన మీసంతతి యష్టైశ్వర్యములతో వేదోక్త పరిపూర్ణాయు స్సంపద నందఁగలిగెడి. మీరు తత్పుత్రపౌత్ర సుఖానుభూతింగని చరమమునఁ గాశికిఁ జేరఁగలరు. అయ్యది మోక్షస్థానంబు కాదే! ఇంకఁ జింత యేమిటి'కని యిట్లుపన్యసించుచుండ నంబాగర్భ ముక్తాఫలంబ యగు రత్నాంబ నిజాగ్రజస్వాముల పదాబ్జములంటి సవినయంబుగా నిట్లనె:

'భక్తకల్పద్రుమమా! భవాంబుధిన్మునింగి మోహంపువలను జిక్కియున్న యబలను. తాపత్రయ బడబానలంబున వగచుచున్న దానను. నాయెడ ననుగ్రహించి నిర్లిప్తతఁ బ్రసాదింతురే నేటకే నేగి తపమాచరింపఁ గోరుదాన'ననినంత స్వాములు చిఱునవ్వుతో నిట్లు బదులువల్కిరి: 'సౌభాగ్యవతీ! సతులకుఁ బతిసేవకంటె గతి వేఱుండెడినే? నీకేమి? తపస్సేమి? తగదు. తగదు. పాతివ్రత్యంబున కలరి పశుపతి సద్గతిఁగూర్చు. దాన నిస్సంశయముగా నిష్టాప్తి యగు. కావునఁ బతిసేవయే భవతారకమను మనోనిశ్చయంబున నిజపతియే పశుపతియని కొలిచి శ్రుతివిహిత సద్గతింగనుము. చింత వాయు' మనవుడు నారత్నాఖ్యయువతి కేలొగ్గి యిట్లడిగెను: 'స్వామీ! మీరలు సర్వజ్ఞులరౌట నస్మత్ప్రారబ్ధ భవితవ్యాదికంబులం దెలుపఁ గోరెదనని. అందుల కాయతికులతిలకులు పలికిరి: "అమ్మాయీ! నీవు తామసవాసనాకలితవు. నీవనుభవింప వలసిన పాపసంచితం బింకఁగలదు. తొల్లిటి పుట్టువున నీవుకొట్టిన దెబ్బవల్ల నొకగోవు మృతినందె. పొరుగింటి భార్యాభర్తలం గలహంబు కల్పించిన దానవైతివి. తత్కర్మవిపాకం బిఁకఁ జెప్పెద వినుము. ధేనుప్రహార దోషఫలంబై నీదేహంబునఁ గుష్ఠవ్యాధి యేర్పడు. మున్నుకూడియున్న కాఁపురముఁ గూలఁ ద్రోసినందులకగు ఫలితంబై నీపతి యతియై నిన్నుఁద్యజించెడి' నని నుడివిరి. అది విన్నంత నతిఖిన్నయగు నాయన్ను తన్నుద్ధరింప వలయునని యతిపాదంబులంబడి విడువకుండెను. అపుడు

గురుస్వామి యిట్లనుగ్రహించె: "బాలా! కొంతకాలము సుఖం బుండుము. ముదిమిని బతి యతి కానొనులెమ్ము. అపుడే నీదే హంబునఁ గుష్ఠంబుగల్గు. ఇట్లు పాపఫలం బనుభవించిన వెనుక నంతమున సద్గతియే యబ్బునులెమ్ము. ఇఁక నీయొడలియందుఁ గుష్ఠం బంకురించినప్పుడు నాదర్శనంబు నీకయ్యెడిని. భారత వర్షంబున దక్షిణదిక్కున భీమామరజాసంగమ స్థలంబున గంధర్వ నగర విఖ్యాత పాపనాశతీర్థంబుం జేరుము. నన్నటఁజూడఁగల' వని చెప్పి స్వామి యచ్చటువాసి గౌతమీనది యుదితంబైన నాశి కాఖ్య త్ర్యంబకక్షేత్రంబునకు ఛాత్రసహితుండయి నడచె. అక్కడ నడచిన వృత్తంబెల్ల వివరింప మొదలిడిన గ్రంథ విస్తర మౌను. సంక్షిప్తంబుగాఁ బల్కెదు.

గోదావరీ మాహాత్మ్యం బనన్యదుర్లభంబు. తదవ్యర్థ గంగాతటంబుల నిటునటు నిండుగాఁ దీర్థంబులు విరాజిల్లు చున్నవి. ఈసరిద్వరంబు సర్వేశ్వర జటాజూటంబునుండి భూ మండలంబునకు మహర్షి ప్రేరణంబునం దేఁబడినది. మున్ను మునిసత్తములు మంత్రబలంబున నిష్టార్థంబు లందెడినారు. ఒక ప్పుడు గౌతమమహర్షి శాల్యాహారభక్షణ దీక్షంగొని తపం బాచ రించుచుండె. కొంతకాలమున కటఁజేరిన మౌనులు కొందఱు తమలోఁదామి ట్లనుకొనఁదొడఁగిరి: 'ఈగౌతముఁ డీశ్వరభక్తుండు సుమహాత్మమహిముండు. ఈతండు తలపెట్టిన నట్లన నట్టి [illegible] బైన నట్టిఁగలఁడు. గంగావాహిని నవనికిం జేఁగల్గనేని మనకుఁ ద్రికాలస్నానమహాలంబుగా నుండెడింగదా. గౌతమీతీరంబు నందున్న మాత్రంబునఁ గోటివర్ష తపఃఫలంబు చేకుఱు. అట్టిది మనకు లభించుటకు గౌతముల [illegible] యావశ్యకము. వారో యొదేని సంకట మొదవినఁగాని [illegible]. కాన మనము యోజించి యాతని కొక [illegible] కొనుచు దూర్వామయంబుగా నవత్సగోరూపము నేర్పఱచి ప్రాణప్రతిష్ఠఁ గావించి గౌతమర్షి క్షేత్రమున ధాన్యము నమలివేయ విడిచిరి.

జపానుష్ఠానమున నున్న యమహర్షిని గోవొక దర్భపోఁచ నభి [?] మంత్రించి యద్దాని నావలికిఁ ద్రోయఁబట్టి విడిచె. అదియు వజ్రాస్త్రమయి యాయాధేనువును బరిమార్చెను. దాన గౌతములకు గోహత్యామహాపాతకంబు సంప్రాప్తమయ్యె. అప్పుడయ్యెడఁగల యామునులందఱేకముఖంబునఁ బ్రాయశ్చిత్త నిరూపణం బొనర్చిరి. అతనితో గంగం దెచ్చి యందు మునింగినఁ గల్మషం బడంగుననిరి. గౌతముండును వల్లెయని తదానయనోద్యోగియై దీక్షనూని మహాతపంబుం బ్రారంభించెను. అట్లొక్క-వేయేండ్లంతయు ఘోరతపంబునల్ప గంగాధరుండప్పటికిఁ బ్రసన్నుండై వరమడుగు మిత్తుననియె. గౌతమమహర్షి లోకోద్ధరణార్థము గంగం బ్రసాదింపుమని యభ్యర్థించె. వ్యోమకేశుండు వందుల [?] కలరి [?] మానవ పాపహారిగా నద్దానిం బుడమికి విడిచె. గౌతమీనది భాగీరథీసమ ప్రభావాంచిత తానయ్యె. కావున శ్రీగురుండు లోకానుగ్రహార్థము తత్తటస్థితానేకతీర్థపర్యటనంబుఁ గావించుచు మంజరీకంబున మాధవారణ్యుండను నొక మౌనిం బొడఁగనెను. అతండు నృసింహభక్తుండు. తాను మానసపూజావేళల ధ్యానించువల శ్రీగురు స్వరూప సాక్షాత్కార మాతనికిఁ గలిగె. ఇపుడా రూపమునే తేటపెల్లు [?] నీ మహామహుని గనినంత విస్మితుండై సాష్టాంగ ప్రణామ పూర్వకంబుగా బహుప్రకారంబుల సంస్తుతించె. సంతుష్టాంతరంగుడైన గురుస్వామి యాతని ననన్యగ్రాహ్యబుద్ధికి మెచ్చి తానామానికి ధ్యానగమ్యుండై తన్మనఃఫలకమున ననవరతము నిలుతునని యనుగ్రహించె. ఇట్లనుచు నాశ్వాసించి దివ్యాకృతి నగపడెను. అట్టి శ్రీగురుస్వామి నుత్తమ కర్పూర గౌరాకార సాక్షాత్కారంబైనంతనే యగణ్యపుణ్యుండగు మాధవారణ్యుండు వినయావనత వదనుండై కేల్మోడ్చి యిట్లు పలికెను: 'ఓ హరీ! జగద్గురూ! సామాన్య దృష్టిని మీరలు నరులుగా నగపడినను సాక్షాత్పరంజ్యోతి స్వరూపులగు త్రిమూర్త్యవతార పురుషులరు. లోకులఁ దరింపఁజేయ నేర్పడితిరని యెఱింగితి. భవచ్చరణాంభోజ

సందర్శనంబునఁ గృతార్థత చేకూఱె' ననుచు నానందబాష్ప పూరి తాత్ముం డయ్యె. అంత శ్రీగురుస్వాము లిట్లనుగ్రహించిరి: ‘మాధవా! నీకు మంత్రసిద్ధియైనది. సద్గతి దొరకినది. శాశ్వత బ్రహ్మలోకావాప్తియు నిస్సంశయంబు. నీవనుదినమును నీమానస పూజలో నృసింహాకారునన్ను ధ్యానించితివి. ఇపుడు ప్రత్య క్షముగాఁ గనఁగలిగితివి. నీవేదికోరెద వది యందెదవు గాత' మని ప్రసాదించి యచ్చటువాసె.

అంత సద్గురుండు సాశ్రువుండై తత్తీరంబుననే తగు వాసర బ్రహ్మేశ్వర క్షేత్రంబునకు స్నానార్థమరిగి యచ్చోట శూలరోగ పీడనహింపలేక యసువులు వీడవచ్చిన యొక్కవిప్రునిఁ జూచె. పాపమా బాఁపనికి భోజనముసేయుచున్నం బరిణామ శూలవల్ల మరణ మాసన్నమయిన ట్లుండెడిది. కాన నాతఁడు కడుపార భుజింప నెఱుంగఁ డయ్యెను. నెలకో పదేను దినాలకో పిడికె డన్నముఁ దినినంతఁ గడుపునొప్పిచే గిలగిలమని తన్నుకొనుచుండె. అట్టి యాద్విజుండు తత్పూర్వదినముననే నాల్గుమెతుకు లెక్కువ మెక్కుట వెక్కసమగు నక్కడుపునొప్పి కోర్వలేక గంగలోఁబడి ప్రాణత్యాగంబొనర్పఁ గృతనిశ్చయుండై యెటులో యటఁ జేరి పెద్ద పెట్టున నిట్లని విలపింపఁదొడఁగె: ‘అయ్యో! యీ పాపపుబ్రతు కెందులకు? ప్రాణాధారమగు నన్నము తినలేని మనికి కంటె మరణమే మేలు. ఛీ! యీజన్మమేల?' యనుచు మెడకొకరాతిని వ్రేలాడఁగట్టుకొని యీశునుద్దేశించి యిట్లు ధ్యానించె: ‘స్వామీ! భూమికి భారమైతిని. ఒరులకింతయన్నము పెట్టనైతిని. జన్మాంత రంబున నేపుణ్యంబుం జేయనైతిని. బ్రాహ్మణ ద్రవ్యము నే హరించితినో గోవులముందున్న గ్రాసమే తీసివేసితినో విశ్వాస ఘాతుకుండనైతినోకాని యింతటి కష్టంబు సంప్రాప్తమయ్యె. ఈశ్వరారాధనం బెఱుఁగమినో తలిదండ్రుల గౌరవింపమినో గురు వుల నిందించుటనో బ్రాహ్మణోత్తములఁ దూలనాడుటనో యతి థుల వెడలఁగొట్టుటనో యిట్టిపాపఫలం బనుభవింపవలసె. ఆహా!

కాఁపురములఁ గూలఁద్రోసితినో వనముల నగ్గిని రగుల్కొల్పితినో జననీజనకుల విడిచి దూరతోడఁ గుడిచితినో యింకే పురాకృతాఘ సంచితం బేర్పడెనో నేఁటి కిట్లనుభవమునకు వచ్చె” నని యేడ్చి యేడ్చి గోదావరిలోఁ బడ్డవానిం జూచి శ్రీగురుండు శిష్యుల కిట్లాజ్ఞాపించె: “అరరే! యెవఁడో యాత్మహత్య చేసికొను చున్నాఁడు. అయ్యో! యెంతపాపకృత్యము! పోండు. ఎందులకో యడుగుఁడు. వాని నిటు కొనితెం” డనవుడుఁ దచ్ఛిష్యులం గొందఱు పరువిడి నీటిలోనుండి వాని నీవలికీడ్చి గురుసమ్ముఖంబున నుంచిరి. అయ్యనాథనాథుం “డిదే మిట్టి యాత్మహత్యా మహాపాతకంబున కొడిగట్టుకొను చున్నాఁడ' వని యల విప్రునడిగె. అతఁడందుల కిట్లనె: “అయ్యా! యెందులకు మీరట్లడిగెదరు? మీ రేమి సేయఁగలరు? నాదొక పనికిమాలిన పాడుజన్మము. భూమికి భారమైతిని. పదేను దినాలకో నెలకో యొకమాఱు గుప్పెడు మెతుకులు తిన్న నవి కడుపునఁబడి యుదుమలఁ గుదుపుచున్నవి. ఈ బాధ నోర్వలేక ప్రాణములం దీసికొనుటే యంతకంటె మేలనిపించి యేటిలోఁ బడితిని. స్వామీ! యీ దేహ[illegible]మ సమాయె. అన్నద్వేషము కలిగిన వెనుక మనికి యేమిటి?' కనియె. గురుస్వాములు కృపాయుక్తులయి యిట్లు పల్కుచున్నారు: “ఓయీ! నీవు మిక్కుటమగు బాధ నొందుచున్నావు. ఇపుడు నీకొక యౌషధమును జెప్పెద. వెఱువకుము. సంశయింపన నక్కఱలేదు. వ్యాధి [illegible]యు ముందికె నీభూమ్యంతరగ[illegible]నంతవఱకుఁ గడుపార పిష్టాన్నభోజనంబుఁ గావించు [illegible]గాక” మనిరి. అట్లు గురుస్వాములు పల్కినంతనే కొంత శాంతి వందిన మంతనంబుతో నా[illegible]వ్వారి పాదంబుల నిజశిరంబు వ్రాల్చె.

అయ్యవసరంబున నొకగ్రామాధికారి యగు బ్రాహ్మణుం డచ్చోటికి స్నానార్థ మేగుదెంచినవాఁడై శ్రీగురువరేణ్యులం గనఁ గల్గినంత నమితభక్తి వొడమఁ దత్పాదంబులకు సాష్టాంగ దండ

ప్రణామంబుఁ జేసె. అతనిం గని దయతో గురువు లరసినంత నిజవృత్తం బిట్లు తెలిపె: "స్వామీ! మాయది యాపస్తంబశాఖ, కౌండిన్యసగోత్రజుఁడ. నన్ను సాయన్దేవుఁడని పిలుతురు. మా కాఁపురము కాంచీపురము. ఉదరపోషణార్థై యవనావనీపాలసేవ కుండను గావలసి పరిసరగ్రామాధికార పదంబంది యొకసంవత్సర కాలమునుండి యిట్లున్నవాఁడను. నేఁటికి నాపూర్వపుణ్యవశమున నేలినవారి పాదదర్శనలాభం బొదవుటఁ గృతార్థతఁ గంటిని. జన్మాంతరకృత కిల్బిషంబు లెల్ల నంతరించె. మీకృపఁ బడసిన భవార్ణవతరణ సాధనం బదియౌననుట కబ్బురమే? ఎంత తపం బాచరించిననో కాని లాభింపని భవత్పాదసందర్శనంబు నాకిప్పు డప్రయత్నముగాఁ జేకుఱె.

ఆ. గంగవల్ల నడఁగుఁ • గలుషంబు లెల్లను
దమ్ములపగవాఁడు • తాపముడుపు
ధరను గల్పకంబు • దైన్యంబుఁ బోఁగొట్టుఁ
దారొ పాపతాప • దైన్యహరులు.

మీకృపావీక్షణంబు ధర్మార్థకామమోక్ష ఫలప్రదంబ కాదే" యని పునః పునః కృతప్రణాముండు కానుట్యు. అప్పు డాతని గురుపాదులు సాదరంబుగా దరిం గూర్చుండఁ జేసి యిట్లు చెప్పఁ దొడఁగిరి: "ఓయీ! నేను జెప్పునది గుఱుతుగ వినుము. పాపమీబాఁపఁడు జఠరవ్యగ్రతుండై యున్నవాఁడు. ఆఁకలివల్లఁ బ్రాణంబులుం బోవును. ఈతనికి శూలరోగోపశాంతికై. భూసుర మీయింటికిం గొనిపోయి మధురాహారం బిడుముతని. దాన వీని యాఁకలి యడఁగి రోగంబు నడుగు. అఁకొని యున్నాఁడు. త్వరగాఁ దీసికొనిపొమ్మని యాజ్ఞాపించె. సాయందేవుం డది విని "స్వామీ! అట్లచేయుదుం గాని యన్నము తిన్ననే యాతనికి ముప్పువాటిల్లునే. నెలదినాలకు నిన్న నేమాత్రమో యింత తిన్నంత బాధ దుర్భరమై యేటిలోఁ బడవచ్చెనే. ఇప్పుడింక నేను వండించిన నీతండు బ్రదుకునా? పుణ్యమునకుఁ బోయి పాప

మొదటఁ గట్టుకో వలయునేమో! బ్రహ్మహత్య దాపరింపదుగదా?” యనెను. శ్రీగురుం డందుల కిట్లనును: “నేను చెప్పుచున్నాను గదా. గారెలు బూరెలుఁ బరమాన్నమే వీనికి మంచిమందు. అట్టి యాహారంబిడిన నీతనివ్యాధి నివారణమై తీఱును. అనుమానింపక త్వరగాఁ బెట్టు” మనెను. సాయందేవుం డట్లయని సద్గురుస్వాముల నిజగృహంబునకు భిక్షార్థము శిష్యసహితులరై దయసేయుండని యభ్యర్థించె. స్వాములు నంగీకారసూచక నారాయణస్మరణ మొనర్చిరి. భూదేవుండు హర్షపూరితుండై స్వాముల వారిని దదనుచర శిష్యవర్గమును శూలరోగియగు విప్రునిం దన వెంటఁ గొనిపోయె. తద్గృహిణియా పతివ్రతామణి వారింగని యుప్పొంగి షోడశోపచార పూజలం గావించ నిజభర్త కన్నిటఁ దోడునీడయై మెలంగె. వారల పూజావైచిత్ర్యంబు శ్రోతవ్యంబు. నాకన్నులారఁ జూచితి. సమాగతులం బూజింప నందఱకు వేయువేయుగా మండలంబు లమర్పఁబడియె. ఒక్కొక్క దానిలోఁ జక్కని పలురంగుల ముగ్గులు దిద్దఁబడియె. అంత నతిభక్తి వినయ సంభ్రమంబులు పెనంగొన నాదంపతులు యతులకు సాష్టాంగప్రణామ పూర్వక స్వాగతమొసఁగి మధ్యస్థితమంచలంబునఁ జిత్రాసనాసీనులం గావించిరి. తచ్ఛిష్యుల కుచితాసనంబుల నొసంగిరి. వెండియు గురులకుఁ బాద్యార్ఘ్యాద్యుపచారంబుల నలిపి పంచామృతాదులతో రుద్రసూక్తపఠన సహితముగా నభిషేచించి వస్త్రమాల్యాదుల నమర్పించి పాదతీర్థగ్రహణానంతరమున నీరాజనం బొసంగి గీతాదికంబులఁ గన్పిరి. ఇట్లే తచ్ఛిష్యులకుం గూడ షోడశోపచారంబులు జరిపి దేవభావంబునఁ బుష్పాంజలి ఘటించ గురుస్వాములు వారలభక్తి కలరి సత్సంతాన సౌభాగ్యాభివృద్ధి యిచ్చి తద్వంశజు లందఱు దైవభక్తులయ్యెదరు గావుత మని యాశీర్వదించిరి. అంతట భోజనంబు లమర్చి భోజనీయ వివిధమధురాహార పదార్థార్పణంబుల సంతర్పణంబు గావింపఁబడియెను. గురుపరివృతులతోడ మన చరితావ

కూలియు యథేష్టంబుగా భక్ష్యభోజ్యంబులం గడుపారఁ గుడిచిన నాతని కెట్టి బాధయుఁ గలుగదయ్యె. విప్రుని కానందమునను తత్రత్యుల కాశ్చర్యమునం బరవశత కలిగె. పరుసవేదికాఁకున లోహంబు సువర్ణత నందుకైవడిని శ్రీగురుకృపాప్రసార మాత్రంబున నావిప్రునికాయంబు వజ్రతుల్యంబు కానయ్యె. తత్కృపాప్తిని దైన్యనాశం బౌదవుట కబ్బురమేమి? భానూదయంబున నంధకారంబు వాయకుండెడినే? చూచితివా నామధారకా! శ్రీగురు కృపావృష్టి యెవ్వరిపైఁ గురిసిన నవ్వారి జన్మాంతర దోషంబులెల్లను గొట్టుకొనిపోయెడిసుమీ! ఇఁక రోగాలు పోవుటొక లెక్కయా?

జ్ఞానకాండము — ౧౮ దశము.

నామధారక సంప్రశ్నంబువిని సిద్ధుం డవ్వలికథ యిట్లు వచించె: 'భక్తిప్రకారవేత్తయైన సాయందేవుని సంపూజనంబున కలరి ప్రసన్నుండయిన శ్రీగురునాథుండు సాంజలియై యిట్లు సంస్తుతించె: "స్వామీ! మీరు మాయామానుష విగ్రహులరు. వేదాతీతులరగు త్రిమూర్త్యవతార పురుషులరు. విశ్వవ్యాపకులరైయు భక్తులనుద్ధరింప నిట్లవతరించితిరి. భవన్మహిమాభి వర్ణనంబొనర్ప నే నెంతటివాఁడను. మద్వంశజులకుఁ బుత్రపౌత్రాది సౌఖ్యంబును మీపాదభక్తియుం గలుగ ననుగ్రహించితిరి. ఇఁక నొక్క మనవి కలదు. దయచేసి యవధరింపుఁడు. నేనొక క్రూరరాక్షస కల్పుండగు యవనాధిపుని కొలువునలుపువాఁడను. అతఁడేటేట నొక బ్రాహ్మణునిఁ జంపుచుండు. ఇపుడది నాపాలఁ బడనున్న దేమో! ఇప్పుడ చెప్పిన రమ్మని యాఘాతుకుఁడు వర్చిలువనంపె. దరిచేరినఁ బొరిగొనును. ఏమైనఁగానిండు. ఇదిగో మీచరణములనునమ్మి శరణుఁజొచ్చితి ననిరా. అదివిని గురుండు తచ్ఛిరంబున నిజకరంబుంచి సాదరవాక్కుల నిట్లభయప్రదానంబుఁ జేసె: "ఓయీ నీవిఁకఁ జింతింపకుము. నిర్భయంబుగఁ జనుము. యవనుండు క్రూరుఁడైన నేమి? నీజోలికి రాఁడుతెమ్ము. నిన్నుఁ క్షేమతో

మాట్లాడి యంపివేయును. పొమ్ము. నీవిటు తిరిగి వచ్చుదనుక నేనిట నుండును. నీవుమఱలిన వెనుకనేఁ బోవుదు. నీవు నాభక్తుఁడవైతివి. నీవంశజులో యింకెట్లు కానున్నారు. అట్టియెడ నీనిష్టార్థంబులఁ బడయకుండెదవె! నీవింకఁ బుత్త్రపౌత్త్రాభివృద్ధిగా సుఖంబుండెదవుగావుత. నీవును నీవంశజులెల్లరు దీర్ఘాయుష్మంతులై యఖండ కారోగ్యైశ్వర్యాహ్లాదంబులతోఁ బెంపొందెదరుగాక' మను శ్రీగుర్వాశీర్వాదంబు లందిన గ్రామాధికారి సాహసించి యవనాధిప దర్శనార్థమరిగె. అకటకట తురక కాలాంతకోపమ కష్టాత్ముండయ్యు నీవిప్రునిఁ బొడఁగని కాఁగుపితుండైయు హింసింపక విముఖుండై లోనికేగెను. సాయందేవుండు చకితాంతరంగుండై శ్రీగురుసంస్మరించె.

ఆ॥ చిచ్చునచట నేని ♦ చెదలంటఁగలుగునే ?
గరుడుఁ జంపనొన ♦ యురగములను ?
హరినిమ్రింగునెట్లు ♦ నైరావతంబల్లి
కలదె గురుకృపాప్తిఁ ♦ గలిభయంబు ?

సద్గురువర చరణారవిందము లనవరత మెవ్వని మదినంటియుండు నవ్వానికిఁ గాలమృత్యుభయంబె లేకుండునన నిఁక నపమృత్యుభయం బేలయుండెడిని? యమునిభయమె లేనప్పు డిఁక నొక యవనునివల్లనా భయము? అట్లేచ్చుఁడే గురుభక్తిభావుండా సాయందేవుని పొడఁగనినంత భ్రాంతచిత్తుండై యంతఃపురంబుఁ జేరి తూఁగి పడి స్మృతిఁదప్పె. అంతటఁ దద్దేహంబు గ్రాఁగినట్లై ప్రాణాంతికవ్యథ నొందఁదొడఁగె. అపుడావిప్రుండు తనను శస్త్రంబులతోడఁ జిత్రవధ గావించుచున్నట్లు కలఁగని యంతలో మేలుకువరాఁగాఁ బరువిడి తూలిపడుచు నీవలికివచ్చి దోసిలియొగ్గి యిట్లనియె: "అయ్యా! మీరే మారాజులు. బాబూ! మిమ్మిపుడెవ్వరు పిలిచిరి? మీరింక దయసేయుం" డని గాంగేయచేలాభరణాదికంబు లర్పించి సగౌరవంబుగా నాతని పంపివైచె.

పెద్దపులి పిల్లియైనందుల కత్యద్భుతానంద పారవశ్యంబునందిన సాయందేవుండు తన్నుం దరింపఁజేసిన గురుం దలపోయుచు సత్వరంబుగఁ దత్సందర్శనంబు సేయవచ్చెను.

నిజగ్రామ పరిసర నదీతీరంబునకు స్నానార్థ మరుగుదెంచిన శ్రీగురూత్తములం గాంచి వారికి సాష్టాంగ దండప్రణామ పూర్వకానేక స్తుతివాక్యంబులతో రాజదర్శన వృత్తాంతంబు సాకల్యంబుగా నివేదించె. గురువు లందుల కానందించి యాతని దీవించి డించి యన్యతీర్థంబుల సేవింప దక్షిణదేశంబుల కేగ నెంచెదమనినంత సంప్రాప్త సహోదయుం డీనూతన శిష్యుండు కేల్మోడ్చి యిట్లు విన్నవింపఁదొడఁగె: "స్వామీ! నేనును మిమ్మనుసరింతు. భవహారకంబులౌ మీచరణంబులు వీడి క్షణమాత్రంబు నేనిట నిలువనేర్తునే? మున్ను నగరు నుద్ధరింప జాహ్నవియట్లు నాకు మీరలైతిరి. భక్తవత్సలా! నన్ను వీడకుఁడు. మీతోడనే యుండువాఁడ" నని గురుపాదంబులం బడియె. అందులకు స్వామి ముదితుండై యిట్లు బదులిడియె: 'భక్తా! నేనిప్పుడు కార్యార్థము తీర్థాన్వితంబగు దక్షిణదిశ కేగుచున్నాఁడ. తిరిగి వచ్చునెడఁ బునర్దర్శనం బొసంగెదను లెస్సు. చింతింపకుము. అరిష్టంబు వాసె. సుఖముగా మను' మని తచ్చిరంబున నిజకరంబిడి యాతని నాశ్వాసించి మఱలించి సానుచరుండై కతిపయ ప్రయాణంబుల నారోగ్యభవానీ విరాజిత వైద్యనాథక్షేత్రంబుఁ జేరి యట గురు లంతర్హితులైరని సిద్ధుండు పలికె. అది విన్నంతనే యాశ్రోత 'గురులట గుప్తతఁగన నేల? అపుడఁ దచ్ఛిష్యులెటనిల్చిరి? సెలవీయరే' యని పృచ్ఛసేసె.

జ్ఞానకాండము — ౧౫ దశము.

గురుపదంబుల నామధారకున కొదవిన దృఢభక్తికిఁ గుబ్బి సిద్ధుండు తద్గోపనప్రకారం బిట్లు తెలిపె: అప్పటికిఁ దన్మహిమము క్రమముగా వ్యాప్తమౌట లోకులు వారి వారి కోర్కెల్లం దీరిచికొన దూరదేశములనుండి తత్సందర్శనార్థము రాఁదొడంగిరి.

ఈకలిలో సాధువులు నసాధువులు ధూర్తులుంగూడ పాత్రులుగాఁ జేరవత్తురు. మున్ను భార్గవుం డగణ్యు రాజుల నెల్ల నుగ్గడించి భూదేవుల కఖిలావనీతలం బధీనముగావించి తాఁదపంబొనరింపం బశ్చిమసముద్రతీరంబుం జేరె. కొందఱువిప్రు లక్కడను నాతని ముక్కుమూసికొని కూర్చుండ నీయకైరి. వారానకొలఁది దేవ్రు రించుచు నాతని వెంటఁబడి తుద కోరులకు దానమొనర్చిన నేలపైఁ గూర్చుండు టేమిటికనిరి. అతండదివిని విసివి జలధివల్ల నుండి సహ్యదక్షిణస్థిత కొంకణాఖ్యామల భూతలంబుం గొని యాచకు లచ్చోరువడ నచ్చటువాసె. అట్టి శ్రీగురుమూర్తియుఁ దననుజేరి కోరువారి కెల్లఁ బాత్రాపాత్రవిచక్షణంబుడిగి వరము లిడు టనుచితంబని తాన తిరోహితుండయ్యె. అతండు మాయాతీతుండైన జగద్వ్యాపకుండైయు సోపాధికుండైన యీశ్వరుండ కాడే? ఇఁక నశ్వరంబులగు వరంబు లిడుచుం దిరంబుగ ధరం బరంగునే? కావున నృసింహమూని యొక్కనాఁడు సిజానుచ రాశ్రితాళికంబు నెల్లఁ జేరఁబిలిచి యిట్లుపలికె: 'పాత్రులారా! తీర్థయాత్ర లొనర్చుచుండుఁడు. శ్రీశైలంబున మరల నన్నుఁ జూడఁగల" రన్నంతనే వారొండొరుల ముఖంబులం జూచుకొని యొక్కుమ్మడి నేలకువ్రాలి యిట్లు మొఱపెట్టిరి: "గురురాజ! కృపామూర్తీ! మిమ్ము నమ్మియున్న మమ్మెల్లర నుపేక్షింప నేల? భవత్పాద దర్శనంబునన సర్వతీర్థ సంసేవనా మహాఫలంబు లభించునామె. అట్టిదీనిని విడిచి యిటుం గేగంగనుమునుంగం గల్గు ఫలంబేమొకో యెఱుంగరాదు. భవచ్చరణంబులందే యఖిల తీర్థంబులుం గలవని నిగమాగమప్రసిద్ధంబ కాదే?

ఆ. బిచ్చమెత్తనేల ♦ పెన్నిధి దరినుండ ।
గులకరాలవేల ♦ కొండదండ ।
ముండ్లమొక్కలేల ♦ ముందుండఁగల్పకం ।
బేటితేలమాకు ♦ బీరుగాక ॥

యన విని స్వామివరులు వారికిట్లుద్బోధించిరి: 'సన్యాసులపాట నొక్కట నైదు దినాలుండఁగూడదు. మనకుఁ దీర్థాటనము కర్తవ్యము. ఇఁకఁ జిత్తస్థైర్యమొదవ నేకాంతవాసం బనుష్ఠేయము. నేను జెప్పినరీతి నాశ్రమ ధర్మంబు నెఱపునది. ఓయతులారా! మీరిట్లే నడచి యాయాతీర్థంబులఁ గనుచు బహుధాన్యనామ సంవత్సరమున శ్రీశైలక్షేత్రంబున మెట్టుఁడు. నేనయ్యెడ మీకుఁ బునర్దర్శనం బొసంగుదు'నని యాన వెట్టెను. అంతనాయతి శిష్యులెల్లరు కృతప్రణాములై యిట్లు విన్నవమొనరించిరి: 'గురూత్తమా! మీసెలవునకు బద్ధులమాట నట్ల కావింతుము. గురులయాజ్ఞ కడుగు దాఁటినవారికిఁ బరేతరాజపురంబున రౌరవంబు ప్రాప్తించు నామె. ఇదిగో మీపాదంబులాన. పోయివత్తుము. కాని దయచేసి మేము సేవింపఁదగిన తీర్థంబులెవ్వియో సెలవిత్తురే నవి హృదిని నిలిపి యాచారింబోవువారము. మీరువల్కిన నదిమాకు సర్వసిద్ధిప్రదంబయ్యెడు' ననవుడుఁ బ్రసన్నులై గురుస్వాములు వారికిట్లాయాతీర్థంబులంగూర్చి తెల్పిరి:- బ్రహ్మాండగోళంబునఁ బ్రఖ్యాత తీర్థరాజంబు ప్రయాగాఖ్యంబు. వారణాసిని గంగాస్నానంబు నవశ్యాచరణీయంబు. పవిత్రభాగీరథీయాత్ర యిఱువది యోజనములు పరిమితిగలది. దానవష్టి కృచ్ఛ్రఫలంబులభించు. గంగాద్వార దర్శనంబునదది ద్విగుణంబగు. యమునాయాత్ర యిరువది యామడల దూరముండును. తదనుగుణఫలంబుచేకుఱు. సరస్వతియుం గుమారియుం జతుర్వింశతి యోజనపరిమితములు. ఎటనెన్నియోజనము లన్నికృచ్ఛ్రములుగా నెఱుంగునది. తత్ర తీర్థసేవనమునఁ బితృతర్పణము యజ్ఞఫలమును బ్రహ్మలోకావాప్తియు నయ్యెడిని. వరుణయుఁ గుశావర్తయు శతద్రువును విపాశయు శరావతియు వితస్తయు నసిక్నియు మరుద్వృధయు మధుమతియుఁ బయస్వతియు ఘృతవతియు సేవింపఁదగినవే. ఇవి దేవనదులని ప్రఖ్యాతములైనవి. ఇవి యొక్కొక్కటి పంచదశకృచ్ఛ్ర ఫలాన్వితములు. అందందు మునుఁగిడిన బ్రహ్మహత్యాది మహాపాత

కంబు లడంగి పవిత్రతకల్గు. ఇంకఁ జంద్రభాగను రేవతిని సరయూ గోమతులను వేదికాకౌశికీ నిత్యజలా మందాకినులను సహస్ర వక్త్రను బూర్ణాపుణ్యనదులను బాహుదారుణాలను షోడశయోజ వార్ష ఫలంబుగలుగు. తత్తన్నదీ సాగరసంగమ స్థలంబులఁ గృత స్నానులైనఁ ద్రివేణీస్నాన ఫలాప్తిసుండు. మఱియు వైరోచనియుఁ బుష్కరతీర్థంబును ఫల్గునదియు గయాక్షేత్రంబును బదరీనారా యణంబును నలకానంద మహాస్థలంబును గురుక్షేత్రంబును మహా పుణ్య ప్రతిపాదకంబులు. శ్రీశైల మనంతపుణ్యదంబు. వెండియు రామేశ్వరము సేతువు శ్రీరంగముఁ బద్మనాభము నైమిశారణ్యము పురుషోత్తమాఖ్య మహాస్థలంబు సకలసంసేవ్యంబులు. మహాలయ తీర్థం బత్యంత పితృతృప్తిదంబు. అట మెట్టినవారికి ముందిరువది యొక్కటి వెనుక నిరువదియొక్కటి తరములవారెల్లరుం దరింతురు. ఇంకఁ గేదారము కోటిరుద్రము నర్మదయు మహాఫలదాయక ములు. మాతృకేశముఁ గుబ్జతీర్థముఁ గోకాముఖయుఁ బ్రసాద తీర్థము విజయముం జంద్రతీర్థము గోకర్ణము శంఖకర్ణము సేవింప వలసినవి. అయోధ్యా మధురానగరంబులును గాంచీద్వారవతు లును మోక్షదాయకములు. శాలగ్రామ శబలగ్రామంబులును ముక్తిదంబులే. షడ్యోజన సమ్మిత గోదానదీతీర యాత్రవల్ల వాజపేయఫలంబు సంప్రాప్తమయ్యెడు. సవ్యంబుగా ముమ్మాఱు గోదావరీప్రదక్షిణముఁ గావించిన మహాపాపంబులెల్ల దగ్ధమయి దివ్యజ్ఞానంబు కరతలామలకంబు కానయ్యెడు. ప్రయాగకుఁ దుల్యఫలదంబులు మఱిరెండుగల వవి చెప్పెద వినుఁడు. అవి భీమేశ్వర పంచరాఖ్యంబులు, పరమ పావనంబులు. కుశతర్ప ణంబు గలదట ద్వాదశ కృచ్ఛ్రఫలాప్తియగును. గోదాబ్ధి సంగమ స్థలంబున ముప్పదాఱు కృచ్ఛ్రంబులుగా నెఱుంగునది. పూర్ణానదిని ముప్పదియోజనముల కగుపున్నముపోరకు. కృష్ణను వేణను బదేను కృచ్ఛ్రంబుల సత్ఫలంబబ్బు. తుంగభద్ర పన్నె ండిరువదియేను. ఇంకఁ బంపాసరస్సును బవిత్రమయినదే. హరి

హరక్షేత్రం బన్ననో సర్వపాప హారకంబనుండు. భీమానదీ తట
యాత్ర దశకృచ్ఛ్రఫల ప్రమాణంబుగలది. అటఁ బాండురంగని
మాతులింగముం జూడఁగలరు. తత్తీరస్థిత గంధర్వనగరంబు సర్వో
త్తమంబు. అచ్చోటఁ బెక్కులు తీర్థంబులును వరప్రదాతలు దేవతలుం
గలరు. పెక్కేల? భీమామరజా సంగమస్థలంబునఁ గోటితీర్థంబు
లొప్పారు. అటఁగల రావిచెట్టొక్కటియే కల్పతరువలె నెల్లరకిష్టా
ర్థంబులొసఁగూర్చు. తత్సమ్ముఖంబునంగల యదినృసింహతీర్థము.
తదుత్తరంబుననే పురాణ ప్రసిద్ధ వరాణసీసమాన మహాక్షేత్రం
బఖిలాఘ తూలాగ్నిహోత్రంబగు క్షేత్రంబుకద్దు. వడమటఁ
బావనపాపవినాశ తీర్థంబలరారు. ఆపైన మహాకిల్బిష విచ్ఛేద
కంబు రుద్రపాదాఖ్యం బొప్పెడిని. ఇంకిటఁ జక్రతీర్థంబు గలదు.
కేశవుం డచ్చోటి దేవనాయకుండు. తరువాతఁగలవి కోటితీర్థ
మన్మథతీర్థంబులు. అందుఁ గల్లేశ్వరుం డొప్పునది సాక్షాద్గో
కర్ణంబ యనఁదగ్గ మహత్తుగలది. ఇఁక గంధర్వపురం బన్ననో
యది సిద్ధభూమి. అచ్చోట జపానుష్ఠానంబు సల్పిన శీఘ్రం
బుగా ఫలసిద్ధియగును. కల్పవృక్షంబున్నెడ నేదికలుగదు?
మఱియుఁ గాకిణీసంగమ స్థలం బనంతపుణ్య ఫలప్రదంబు. అది
ప్రయాగ కెనయనఁదగినది. తుంగభద్రానదియు వరదాయిని
యగును. తత్సంగమంబున నగుఫలంబెచ్చు. మలాపహా నదీ
సంగమ స్థలంబు శతజన్మ కృతాఘ సంహారకంబు. నివృత్తి
సంగమంబు బ్రహ్మహత్యాత్త దుష్కృతినైన నిష్కృతిసేయు.
ఓహో శిష్యులారా! విశేషంబుకల దిదివినుండు: బృహస్పతి
సింహరాశి స్థితుండౌనెడ గోదావరియుఁ గన్యను బొందునప్పుడు
కృష్ణయుఁ దులనుండఁ దుంగభద్రయు నుచ్చంగతుండైన మలా
పహాయు గంగాయుతంబు లయ్యెడింగావున నయ్యైయెడల నటనట
స్నానదానాదులఁ గావించినంత బ్రహ్మహత్యాదు లడంగు.
భీమానది కృష్ణలోఁ గలిసినతావున స్నాతుఁడైనంత నరుండు
శుద్ధుండయ్యెడి. దాన నఱువది జన్మములవఱకు బ్రాహ్మణ

త్వంబ లభింపఁజాలు. తుంగభద్రా కృష్ణా సంగమంబున నంతకు మూడురెట్లు ఫలము. నివృత్తి సంగమంబున నాలుగంతలు. పాతాళగంగస్నానింగి శ్రీమల్లికార్జును దర్శించుట నాలురెట్లు పుణ్యమబ్బు. ఇంక నేమి చెప్పుదు? ప్రసవఁ బుట్టువే యుండఁ బోదు. యుగాలయంబున ద్విగుణ సుకృతమబ్బు. ఇంకఁ గృష్ణాసాగర సంగమంబునను గావేరీ సింధు సమాగమ స్థలంబునను బదేనురెట్లు పుణ్యఫలంబు. తామ్రపర్ణి మహాపుణ్యద. కృతమాల పాపహారి. పయస్విని భవహారి. సముద్రస్కంద సందర్శనంబున నెల్లకలుషములు వాయు. భూమిపైఁగల శేషాద్రియు శ్రీరంగనాథుండును బద్మనాభుండు ననంతుండును మల్లికార్జునుండును బూజ్యులు. కుంభకోణంబున నొక్కట నెల్ల తీర్థంబులంగల్గు ఫలంబు చేకురు. కన్యాకుమారి మత్స్యతీర్థముఁ బక్షితీర్థము రామేశ్వర ధనుష్కోటితీర్థము శ్రీరంగనాథ సమీపస్థిత కావేరీతీర్థంబును సంసేవ్యంబులు. పురుషోత్తమ చంద్రకుండంబులు మహాలక్ష్మీపురంబును బాపహారములు. కరవీరము దక్షిణకాశి యనఁదగ్గది. కృష్ణానది యుదితంబైనతావున మహాబలేశుండు వెలయుచుండుఁ దత్తీరస్థితమగు నుభయ రామేశ్వరంబును బావనంబులు. శ్రీ[illegible] పుణ్యస్థలంబు. అట నృసింహదేవుండును సదాశివుండును నుండుదురు. కృష్ణాతీరంబున భిల్లవటియను యొకటికలదు. అట శ్రీ[illegible] భువనేశ్వరి పాలించు. అటఁ దపంబు సేసిన సర్వసామ్రాజ్యం బొందవచ్చు. ఇంక వరుణా సంగమ స్థలంబున స్నానమొనర్చువారు మార్కండేయ తుల్యులయ్యెదరు. కృష్ణావేణీ పంచగంగా సంగమస్థలం బమరపురంబట మాఘస్నానంబు లోనర్పఁ బ్రయాగనార్జించు పుణ్యంబుకన్న మిన్నయై యుండును. [illegible]మానులు తపశ్చరణంబున సిద్ధిగనిరి. సర్వతీర్థంబు లటఁ జేరుట నట మున్కలిడిన నఖిలార్థ లాభంబౌట విన్నంతయంబు. అంతంగల యుగాలయ సంకీర్తనము ముక్తిప్రతిపాదకము. పూర్వాలయంబును బావనంబే.

అట్టి విశ్వామిత్ర స్థానంబు మలాపహారకంబు. కృష్ణాసంగమంబు సర్వదోషహారంబు. ఇంకం బ్రితంసార్థము సాక్షాద్విష్ణు ప్రతిభా దృశుండు కపిలుని యాశ్రమంబు. అటఁ గృష్ణాపగ యుత్తరవాహిని యయ్యె. అచ్చోట నేమహామంత్రమైన నొకమాఱుచ్చరించిన మాత్రన కోటిగుణితముగా ఫలింపఁగలదు. తరువాతఁ జెప్పఁదగి నది కేదారతీర్థము. మఱియుఁ బీఠపురంబుకల దదిదత్తాత్రేయ నిలయంబు. ఇంక మణిగిరియను మహాతీర్థంబుగలదు. అట ఋషి సత్తకము మున్నొకటఁ దపంబు సలిపిరి. ఋషభాద్రియు నొకపుణ్య స్థలంబు. కల్యాణనగరంబు ముక్తిదంబు. అహోబల సందర్శనం బున నలువది జన్మములొనర్చిన పున్నెంబులభించు. శ్రీరంగనాథ సందర్శనంబుననో మఱి భవంబులేదు. ఛాత్రులారా! యిట్లు క్షేత్రంబులెల్ల సేవించి పవిత్రితఁగనుఁడు.

ఇంకఁ బ్రిజావబోధంబు కొఱకీ నియమములును మీఱక ఉంగఁదగినవి. రజస్వల యగునింతి నదీస్నానం బొనర్పఁగూడదు. దక్షిణాయన ప్రవేశానంతరము రెండు మాసములఁ దత్తన్నదీ తీరవాసులుగా కితరులు జీవనదీస్నానంబు లొనర్పఁబోరాదు. వర్షాకాలంబులందెల్ల సరిద్వరములును సుమవతులౌటనె యందుఁ బ్రజలు మునుంగఁజనదు. అందు భాగీరథీ చంద్రభాగలకు సింధు గౌతమీ సరయూ నర్మదలకు మూడుదినాలురజోదోషము. వర్షా కాలంబుననో యెల్లనదులకుఁ బదిదినాలు రజస్వలాత్వంబని తెలి యునది. వాపీకూప తటాకంబుల కొకరేయిన [illegible] మాత్రమా దోషంబు వ్యాపించు. క్రొత్తనీరుగ నగపడు నెడనది రజోదోష యుతత్వంబుగ గ్రాహ్యంబు. ఆనీట స్నానంబు దోషంబుఁగూర్చు. ఈసాధారణవిధి తీరవాసులకు వర్తింపదు. యాత్రికులకు తీర్థంబు సేవింపఁ బోయినను దప్పక క్షౌరస్నానోపవాసాదులు కర్తవ్యము, లను శ్రీగురుబోధ నాలకించిన వారెల్లరుఁ దద్వాక్యము కామ ధేనువేయని ప్రసాదరూపముగాఁ గొని యొక్కొమ్మడింబల్కి యొక్కొక్కరుగాఁ గృతప్రణాములై సెలవుఁగొనిరి. తుదకు నేనో

క్కుండను మాత్రము గురుసేవయే కోరి తత్సన్నిధినుండ ననుజ్ఞాతుండనైతి. ఇఁకనతఁడు చరిత్రం బింకను మనోహరంబని యాసిద్ధుండు తెలిపె.

జ్ఞా న కాం డ ము — ౧౭ ద శ ము.

నామధారకుండు వినతుండై స్వామీ! యాత్రార్థమేగిన శిష్యులెవరెవ్వరో యిమ్మున వశీకరింపఁజేసు నవకాశమెట్లాదవెనో యవ్వలివృత్తం బేయదో వినిపింపఁగదరే' యన్న నక్కథకుం డిట్లుపక్రమించె: భక్తచూడామణీ! నేను బరాకుపడినను నీవు విడుచువాఁడవు కావు. నీప్రశ్నము నాకెంతయు నానందదాయకము. నీవు నాకుఁ గూర్చుశిష్యుండవు. నీమూలాన నేకదా యీగురుచరిత్ర మెల్ల స్మరింపఁబడుచున్నది. తిరిగితిరిగి వేసరి యున్న నన్ను నీవు కథామృతసాగర నిమగ్నుం జేసినవాఁడవైతివి. దాన నామది కెంతయు శాంతిరాదవుట నాకిది మేలయ్యె. కావున నీకుఁ బుత్రపౌత్రాది సమృద్ధియు ధనధాన్యాభివృద్ధియుం గలిగి సుఖంబుగా మనెదవుగావుత. గురుకటాక్షంబుకల్మి లోకమాన్యతయు నబ్బెడి. నీకింక సందియములెల్లఁ బాయ విపులంబుగాఁ జెప్పుచున్నాఁడ. చెలఁజేయి వైచువాఁడ.

శ్రీ గురుస్వాములు వైద్యేశ్వర సమీపంబున నేరెఱుంగకుండఁ జేరిరి. అనుచర శిష్యవర్గము విడిపోయె. నేనక్కడఁ దత్పాదసేవ సల్పుచు దరినుంటి. అచ్చోట వారొక వత్సరకాల మొరులు గుర్తింపకుండ నుండిరి. ఆయ్యెడ కొక్కఁట నొక విప్రుండేతెంచి గురునాథులకు సాష్టాంగంబుగాఁ బ్రణమిల్లి తత్పాద ద్వయన్యస్త మస్తకుండై యిట్లర్థించె: "స్వామీ! అజ్ఞానాంభోధి నిమగ్నుండను. ఎంతకాలమునుండి నిను మెప్పించినను నాదుర్గతి యేమోకాని యిప్పటికిని నామది కుదిరికఁ గనదయ్యె. మంచిదారి దొరకదయ్యె. జ్ఞానమబ్బనిది నావద్ద పాటెల్ల వ్యర్థమేకదా. దేవా! యిప్పటికి నాకు మీపాదంబులు దొరకినంత

నామంతన మెంతయు హర్షపూరితము కానయ్యె. మనమున కిందనుక నిలుకడ కుదురమికిం గతంబుఁగానము. మీరు తారకులరు. సద్గురువులరు. కావున దయయుంచి యుపదేశించి సత్వరంబుగా జ్ఞానంబుఁ జేకూర్పవలయు" ననవిని మౌనివర్యులు చిఱునవ్వుతో నాతనిఁగని "ఏమయ్యా, తాపసీ! గురువుండమిఁ దవమేమి చేసితి" వని ప్రశ్నించిరి. అదివిని యాతండు విషాదాక్రాంత చేతస్కుండై కన్నీరు విడుచుచు నిట్లుపలికె: "బాబూ! ఏగురువు నాశ్రయింపని వాఁడఁగాను. ఒక్క తీక్ష్ణమూర్తి నాకతికష్ట సాధ్యంబగు నొక్క తపశ్చరణ విధానముం గఱపె. అది యనుష్ఠించుట నెంతయు వెతనందితి. ఆతఁడు వేదశాస్త్రంబులఁ దద్భావ్యంబుల నుద్బోధించిన వాఁడుకాఁడు. కసరుచు విసుగుతో నొకపంథను జెప్పెం గాని దాన నామనమునకు స్థైర్యము చేకూఱదయ్యె. తుదకు వారు చెప్పినట్లు నేను జేయఁజాలనైతిని. ఆతండు కుపితుండయ్యె. ఏమయ్యో నేమి సేనాతని వీడివచ్చితి" ననియె. అది విని గురుస్వాములు నవ్వుచు "అయ్యో! యేమిది? నీవాత్మఘాతుకుండవైతివే. ఇది యెట్లున్నదన నెవ్వఁడో నొక మూఢుఁడు దేవాలయమున మలవిసర్జనము సేసి తిట్టి యీవలికి వచ్చి తానదృష్టవంతుఁడనోట నట్లొనరింపఁగల్గితి ననుకొన్న చందమైనది. ఎవఁడే నొరుల కపటకునము కల్పింపఁ దనముక్కుం జెవియుం గోసికోఁ జూచునే? కాకున్న గురువులయెడ నవజ్ఞతతో మెలంగువాఁడేమి? జ్ఞానంబు నందుటేమి? నీవే గురుద్రోహివై పైపెచ్చు గురునిందకుంగూడఁ గడంగుచున్నాఁడవే! నీచేసిన పని చూడ ముంగిటి పెన్నిధిం దన్ని యడవిలోఁ బడినరీతి నున్నది. ఓయీ! కామధేనువును విడిచి పాలిపచ్చినవానిని నిన్నే చూచితిని. నీనోటనే కదా గురుదూషణ మే నిపుడువిన్నది? ఇట్టి నీకా, మనస్థైర్యములేదనుచున్నావు? గురుద్రోహికేడ? జ్ఞానం బబ్బుటెడ? గురువులఁ దూలనాడినవారికి నిహమునను బరమునంగూడ సౌ

ఖ్యంబు నున్న. ఇట్టి యజ్ఞాని నవజ్ఞుఁడవు నీవేవ ? జ్ఞానంబు లభించు కొడ ? గురుసంసేవన విధానం బెఱింగినవానికి వేఱె వేద శాస్త్రంబులతోఁ బనియేమి ? గురుని సంతుష్టిపఱుపఁ జాలిన సర్వజ్ఞత కలిగినట్లు సుమీ. దాన నణిమాది సిద్ధులుం గలుగు. నిగమాగమంబులు క్షణమాత్రంబున నక్లేశంబున నలవడు' నన విప్రుండదివిని గురుదృష్టిపాతుండైన తనయుశుభాప్తి కాంతయు వగచి వినమ్రుండై దీనవాక్కుల నిట్లు విన్నవించెః 'ఓహో జ్ఞానాంభోధీ ! సద్గురూత్తమా ! నేను దుర్మతిని. నిర్భాగ్యులు తామె నన్నిట్లయిన నుద్ధరింపవలయు. మాతాపితాల వేష్టితుండనాట గురు మహాత్వంబు గుర్తింపఁ జాలనైతి. మీరు కృపఁజూచినం గాని జ్ఞానము కలుగనేరదు. స్వామీ ! గురువులఁ దెలిసికొనుటెట్లు? తత్సేవావిధానం బెయ్యది ? దయచేసి బోధింపఁగదరే. ఎవ్విధంబున నామనంబునకు స్థైర్యంబొదవు ? సన్మార్గంబు వేద్యంబు గాఁదగునట్లు కరుణింప మీరుదక్క నాకింకెవరు లే' రని తత్పాదంబులంటె. అంత గురునాథులు సంతసించి యిట్లనిరి: 'తాపసీ ! చెప్పెదవినుము. తల్లియుఁ దండ్రియు మేలుసేయువాఁడును నుపదేష్టయుం గురువులుగా నెఱుంగుము. విద్యాప్రదాతయగు గురుండన్న సాక్షాన్మూర్తిత్రయాకారుండ యని దృఢమతినినమ్మి యాతనిఁ బూజసేయవలయు. ఇందుల కొక భారతగాథ కలదు. చెప్పెద నాకర్ణింపుము.

ద్వాపారంబున ధౌమ్యుండను పేరిటి బుద్ధిశాలి యొక భూసురుండుండె. ఆతనికి మూగురు శిష్యులుండిరి. వారు గురుసేవానిరతులై యాతనితోడ వేదాధ్యయనముఁ గావించుచుండిరి. వారరుణాబైదోపమన్యు నామకులైయుండిరి. పూర్వగురు సంప్రదాయమున శిష్యుల మనశ్శుద్ధిం బరీక్షింప సేవఁగొనెడివారు. అంత వారి యంతఃకరణశుద్ధియు దృఢభక్తియుం దెలిసి కృపఁజూపువారు. అట్లె ధౌమ్యుండును నిజసేవ చేయుచున్న శిష్యులం దరుణుండనువాని నొక్కనాఁడు సంబోధించి యిట్లనెను: 'ఓయీ !

త్వరగా నీవు పొలమునకుఁ బోయి యదెల్లఁ బూర్తిగాఁ దడియు వఱకు నీరుపెట్టవలెను. నీరులేనిది నాఱు బ్రదుకదు. కావున వరిచేనెల్లఁ దడిపిరమ్మని యాజ్ఞాపించెను. అయ్యానతిఁగొన్న శిష్యుఁడు సత్వరగతి నరిగి బోదెసేసి చెరువులోనుండి చేనికి నీరుపెట్టఁ బోయెను. ఇట్లుండఁ దత్తటాకమునకు వేఱొకదెస గండిపడి యందలి జలమెల్ల హోరున ధ్వనిసేయుచు నామార్గంబునఁ బాఱుచుండె. అపుడయ్యారుణుండు తనమనంబున నిట్లనికొనఁ దొడంగెను: 'అయ్యో! నీరెల్ల నామార్గంబునఁ బోవుచున్నదే గురువులు కోపింతురా? ఏమిసేయువాఁడ' నని ముందు మంటితో నాగండి కట్టఁజూచెనే కాని యది కొట్టుకొని పోవఁజొచ్చె. అంతఁ దాను మోయఁగలిగినంతటి పెద్దపెద్దరాలు తెచ్చి యడ్డువేయ సాగె. అప్రవాహవేగమున నవియుం దొలఁగిపోవుచుండె. ఎన్ని తంటాలుపడిన నానీరు కాఁదడుపఱచిన పొలములోని నొక్క చుక్కయయిన నెక్కకుండె. అపుడా శిష్యుఁడు 'శ్రీహరీ! ఏమి సేయుదు? పొలము తడియదేని నాప్రాణంబులైన విడుచువాఁడ. రాలు కొట్టుకొనిపోయినతావున నేనే యడ్డుగాఁ గూర్చుందును. అట్లయినను గురువుగారిచేను తడియకుండునా? చూత' మని కృతనిశ్చయుండై గురుపాదంబులు హృదిన్నిలిపి పాఱునీరంబు నరికట్టఁ బోయె. ఆగండి కొకకట్టను దనశిరంబును రెండవదానికి నిజపాదంబులుం దన్నిపట్టి యటఁబడి యుండఁగాఁ బాఱునీరంబువం కొంత యడ్డుపడి ధౌమ్యులవారి పొలమువైపునకుఁ బాఱఁ జొచ్చె. అట్లాతఁడు గురుకార్య నిర్వాహైక దీక్షనూని తనదేహమందుల కర్పించి యొట్టకేలకుఁ దాఁబూనినదానిని నిర్వహింపఁ జాలెను. సాయంసమయమున ధౌమ్యర్షి తనపొలముఁ గనవచ్చె. అదియంతయుఁ దడిసియుంట కెంతయు సంతుష్టాంతరంగుండయ్యె. అంతఁ దనపనుపు నెఱపిన యరుణునికొఱకు నలుదెసలం బరికించె. పొద్దుగ్రుంకుచుండె. శిష్యుఁడగపడఁడయ్యె. అయ్యో! పొలముఁ దడుపవచ్చిన బిడ్డని నేదుష్టమృగంబైనఁ గబళించి యుండలేదుగదా

యనికొనుచు నెంతయు వగచుచు 'నాయనా! అరుణా!' యని పేరెలుంగున ముమ్మాఱు పిలిచె. ప్రియరసం బొలుకు గురు వాక్కులు శ్రోత్రపుటంబులం జేరినమీఁదట నీటికిని వలిగొని బిఱ్ఱబిగిసియున్న నిజాంగంబులు కొంతవడికెట్లో సడలించుకొని మెల్లఁగ లేచివచ్చి గురువర చరణారవిందంబులంబడియె. ధౌమ్యులా ప్రియశిష్యాగ్రణిం జూచి సంతసానిం దనహస్తం బూనిచి లేవఁ దీసి కూర్చుండఁజేసి మేనునిమురుచు జరిగినదెల్ల నడిగియాతనివల్లఁ దెలిసి యాతనిభక్తి కెంతయు నబ్బురపడి వేదశాస్త్ర ప్రవీణత యబ్బునట్లు వరప్రదానంబుసేసె. తత్క్షణ మాతఁడు కృతజ్ఞుడై యాగురుపాద ద్వంద్వంబునకు మ్రొక్కె. ధౌమ్యుండు సంతుష్టుండై యరుణుని కిలుసేరి గృహస్థాశ్రమ స్వీకారమునర్ప సెలవొసంగె. ఆతండు వోయెను.

ఇఁక ధౌమ్యుఁడు తనవద్ద శిక్షించిన శిష్యులందు బైదుని మనోరూఢిం దెలియ నిట్లాజ్ఞాపించె: 'నాయనా! పొలమునకుఁ బోయి యటఁగాఁపుండి ధాన్యమును సురక్షితముగా నింటికిఁ జేర్పుమోయీ' యనియె. బైదుండది వినినంతనే వేగముపోయి కోఁతకనుకూల మగుదనుక నట శీతాతపంబులకోర్చి కావలిగాచి తాఁగోసిగింజలు రాలఁగొట్టి కుప్పసేసి గురుసవిధంబున కరిగి యిట్లు విన్నవించె: 'అయ్యగారూ! పొలమున ధాన్యము రాశిచేసివచ్చితిని. ఇంటికిఁ జేర్ప సెలవా? ' యనెను. అందులకు ధౌమ్యులిట్లు బదులు సెప్పిరి: 'శిష్యాగ్రణీ! కష్టించి పనిపూర్తిచేసితివి. సరిగాని వాని నీబండిమీఁద వేసికొనివచ్చి త్వరగా నింటఁజేర్పు'మని యొక దున్ననే పూన్చిన శకటంబుం జూపె. బైదుండట్ల కావింతునని డాపటఁ దానలాగికొనివచ్చి ధాన్యమంతయుఁ దానొక్కండ పండ్రెండు బస్తాలలోనికెత్తి మూఁపునఁ బుండువడ నెడకుం బెడకీడ్వ నట్లేలాగుచుండె ఇంతలో మార్గమధ్యమున నాదున్న యొకప్రక్క కీడ్చి బురదగుంటలోఁ బడెను. దానినందుండి బైదుండీవలికిఁ బెకలింపలేక పోయెను. తుదకది యందుఁ గూరుకొనిపోయె. దానఁ

గదుఁ జింతాక్రాంత స్వాంతుండైన బైదుం డమ్మహిషంబును యగ్గంబునుండి తప్పించి తనబలముకొలఁదిఁ బెనఁగులాడుచు లాగలేక మూర్ఛిల్లిపడియుండె. ఇంతలో ధౌమ్యముని యాతని యెదుట నిలిచి యటఁగ స్తినందియున్నవాని నిజశిష్యుంగని వాని యెడ దయఁగొని సంకటముడిపి ప్రసన్నుండై వానిం గవుంగలించు కొని నిగమాగమజ్ఞత యప్పుడ యబ్బునట్లు ప్రసాదించెను. తద్వరదాన మాత్రంబునన యట్లయయ్యె. అంత నాతండు గురు వాజ్ఞ నిలుసేరి గేస్తయి కీర్తికెక్కె.

గురువులదరి సేవించినవాఁ డుపమన్యుఁడు. వాఁడు విద్యాభ్యాసంబున స్థిరమతిఁ గనకుండె. మిక్కుటంబుగ మెక్కుచుంట యామందమతితకుం గతంబు గానోపునని యెంచి ధౌమ్యుండు వానిని బ్రతిదినమును గోవులనటవికిం దోలుకొనిపోయి సంజవడు దనుక మేపికొని రావలెనని నియోగించె. శిష్యుండట్లు ప్రతి దినంబును గొనిపోయి తనకాఁకలి నైనంతనే పసులం దోలుకొని వచ్చి యిలు సేరుచుండె. అదిగని గురువులు వాని నొక్కెడ నిట్టుల నందలించిరి: "ఏమిది? అనుదినము నింత వేగముగా మఱలి రానేల? ప్రొద్దు క్రుంకువఱకుఁ గదా నిన్నావుల మేపుమంటి" యనియె. అంత నుపమన్యుండు మున్ను తానట్లు చేయుచుండునని మఱునట నటవికి గోవులఁ గొనిపోయి క్షుధాతురుండై గురులకు వెఱచిన వాఁడౌట నింటికి మఱలక వాని నటఁ గట్టి వైచి పరిసర తటినీతటంబునకుం జని యటస్నాన సంధ్యావందనాది కృత్యంబులం దీర్చికొని చేరువనున్న బ్రాహ్మణాగ్రహారంబున కరిగి మాధుకరము సేకరించి భుజించి పోయి ధేనువులనూడఁదీసి మేపఁ బోడఁగె. ఇట్లే తానొవ్వకుండఁ బ్రత్యహంబునను బసుల మేపికొని చీఁకటి పడ నిలుసేరుచుండె. ఎన్ని దినాలయినను దేహమునఁ గార్శ్యంబునందక చెక్కుచెదరకున్న వానిం గడపటి శిష్యుంగని గురుండు 'నీవిన్నాళ్లుపవసించినను నీదేహపాటవంబు సడలమికిం గతంబే'మని యడిగెను. అందులకు శిష్యుండు

తానను దినంబును వనసవిధస్థిత విప్రాగ్రహారంబునఁ బరిగ్రహిం
చిన భిక్షాన్నంబు మెసవి యాలఁగాచి సాయంవేళ కిలుసేర్చు
చున్న వయిఖనముం దెలిపె. ధౌమ్యుండాగ్రహంబున "ఓరీ!
నన్ను విడిచి నీవెట్లు భుజించు చుంటివిరా చాలుఁజాలు! ఇంతటి
నుండి నీకట లభించిన భిక్షఁ గొనితెచ్చి నాకిడిపోయి గోసంరక్ష
ణముసేసి సంధ్యావేళ కిలుసేర్చు చుండవలయు" నని మందలించె.
అంత నాతండు 'చిత్తమట్లయొనర్చువాఁడ' నని మఱునాటి దిన
మున నావులఁ దోలుకొనిపోయి యటడించి భిక్షాన్నంబుం గొని
తెచ్చి నిజగురువులకు సమర్పించుచుండె. అందుఁ దనకు మిగులు
నది స్వల్పమై కడుపునిండకుండె. దాన నాతండు తిరిగి యట
నట మాధుకరంబు గ్రహించి కడుపునింపుకొని గోవులఁ గాచు
చుండె. అంతటినుండి వాఁడు ప్రతిదినమును రెండుతడవలు
భిక్షాన్నంబునకై తిరిగి యందు మొదట లభించినంతవఱకు గుర్వ
ర్థముగను బిదప దొరకిన దాత్మార్థముగను వినియోగించు
చుండెను. ఇట్లు చూచిన నెన్నిదినాలకును దేహసౌఖ్యంబుడుగ
కున్న వానింగని ధౌమ్యులిదేమని యడుగ నుపమన్యుఁడు తానా
నర్పు ద్వివారభిక్షాటన విధానం బెఱింగించె. అందుల కాతండు
కినిసి వానికిరు తేపలు దొరకినదియుఁ దనకే తెచ్చిపెట్టు చుండు
మని యాజ్ఞాపించె. వాఁడు 'సరే' యని యంతటి నుండియు
నట్ల కావించియుఁ గృశింపకుండె. ఆతండాలమేపి క్షుధితుం
డౌనెడ నందయ్యావి వానివాని దూడలు త్రావి తనిసిన వెనుక
స్రవించు క్షీరంబులఁగని యవివృత వోవకుండఁ దనదోసిటఁ బట్టి
త్రావుచుండె. ఇట్లు తాను కుక్షింభరణంబు సేసికొనుచు
ద్వివార భిక్షాన్నంబు గురువుల కొఱకు సమర్పించుచుండె.
కొన్ని దినాల కా గుమ్మపాలుత్రాగి గుమ్మడికండువలె నున్న
వానిం గాంచి గురుం డిట్లు దేహ స్థౌల్యం బేర్పడె
నెట్లని పృచ్ఛసేసె. అతండును దాఁజేయుచున్న దెఱింగించె.
అగ్గురుండిట్లుబోధించె: 'ఓరీ! ఉచ్ఛిష్టక్షీరపానంబున మందమతివై

దోషభాగివైపోవుచున్నాఁడవుగదరా' యనెను. ఇఁక నా మాఱు వాఁడు వాఁడాఁకలిగొని యతికర్తవ్యతామూఢుండైయుండ నొక జిల్లేడు మొక్కనుండి పాలుగాఱుచుండుట వాని కన్నులఁబడెను. అదిచూచి వాఁడు, ‘ మేలుమేలు. ఇది యుచ్ఛిష్టము కాదుగదా యనియొక యాకుఁగోసిదొన్నెఁగాఁ జేసియందొక్కొక్కచుక్కగాఁ బాలుపట్టి తననోటఁబోసికొనఁబోయెను. ఆగర్భాత్రిమున నవి పొరలి వాని కనులంబడెను. దానఁ గనులువోయె. గోవు లెటకోతప్పి పోయె. తెన్నుఁగానకవాఁడుదురంతచింతాక్రాంతస్వాంతుండయ్యె. చేతఁగొన నొక కఱ్ఱయైన లేకపోయె. కనులు లొట్టలువోయి గోధనముకొఱకై తడవికొంచుంబోయి యొక పాడునూతిలోఁబడి యేడ్వఁదొడఁగెను: అయ్యో ! ఆవులు వానియంత నవి యింటి త్రోవఁ బట్టెఁగాఁబోలు. గురువుగారు నన్నుఁ గూఁకలు వేయుదురే' యని కుందుచుండఁ జీఁకటివడెను. శిష్యుండప్పటికి నిలుసేరఁ డయ్యెనే యందులకుం గతంబేమైయుండునని ధౌమ్యులు వాని కొఱకు వెదకికొనుచు నటవి కేగి యట ధేనువులుమాత్ర ముండఁ గాఁ గాపరికానరామికి వగచి గొంతెత్తి పిలిచె. అదివినినూతిలోని గ్రుడ్డివాఁడు ప్రతివల్కె. ధౌమ్యుఁడాలకించి యుపమన్యుస్వనంబు విననైన దెసవట్టి యాగోతిలోఁబడియున్నవానివల్ల సంప్రాప్తావస్థా వివరంబుం దెలిసి ప్రేమమీఱ వానిం జేతఁగొని యుద్ధరించి సమంత్ర కంబుగ నశ్వినీదేవతల సంస్మరింపుమని బోధించె. ఆ శిష్యుండు నట్లు కావించినంతఁ దాఁజూడఁగల్గె. అపుడాతఁడు భక్తిమీఱ గురు పదాబ్జాతంబుల కెఱఁగియెంతయు సంస్తుతించె. అప్పటికి సంతుష్టి నందఁజాలిన ధౌమ్యమహర్షులు ప్రసన్నులయి వానిశిరంబునం దమ దక్షిణకరంబు ననుసంధించి నంత నాతనికి వేదశాస్త్రాది నైపుణ్యమొదవె. అంతఁగృతార్థతఁబడసినయాతనికిగురుండిట్లనియె: ‘నాయనా! యింక నీవిలుసేరి సుఖంబుండుము. అనురూప కన్యా గ్రహణంబున సౌఖ్యంబునందుము. నీయశస్సు దిక్కులకెక్కును. నీకడ నిన్నుఁజేర్మినందించు సచ్ఛిష్యులు చేరుదురు. అందు నుత్తం

సౌఖ్యండు భూమండలంబున ఖ్యాతిగాముండ్ర యశేష విషాహుల జయించి నాగలోకంబునుండి కుండలంబులంగొనితెచ్చి నీకు గురుదక్షిణగా సమర్పింపఁగలుగఁ సుమ్ము. అతండే జనమేజయ మహీపాలుండు సేయనున్న సర్పయాగంబునఁ బాములనెల్ల హోమంబు సేసి తుదకుఁ ద్వత్కృపాప్తిఁ దక్షకు నింద్రుతోడ రావింపఁజాలి నాన జగద్విఖ్యాతుండు గానయ్యెడు' నని శుభోత్కరవాక్యంబులతో నాతని వీడ్కొల్పె.

గురుద్రోహులగువారి కిహామునను బరముననుఁ సౌఖ్యంబు మృగ్యంబు. వారికొఱకే కుంభీపాకం బేర్పడియున్నది. గురులను సంతుష్టిపఱచిన నింకఁ గలుగనిదేమి? గురులలరిన క్షణమాత్రంబున నిగమాగమంబులెల్లఁ గరతలామలక ప్రాయంబులు గాకుండెడినే? ఈ మర్మమెఱుంగలేక మాయామోహితుండవై వ్యర్థముగా నిటునటు తిరుగక తిరిగి మీగురువులదరికే దారిఁ బట్టుము. ఆతండ నిన్నుద్ధరింపఁగలఁడు. అతండు తుష్టివడసినంత నీకు సర్వమంత్రఫలంబు చేకుఱు ననినమ్మి మీగురువులకే శరణుఁ జొచ్చిన నీకింక మేలయ్యెడు' నని యావిప్రునకుపదేశింప నాతండది విని వివేకియై తద్గురుచరణంబుల నిజశిరంబుంచి యిట్లు మనవి యొనర్చె: 'స్వామీ! పరార్థ సాధనోపాయంబు చక్కఁగా నుపదేశించితిరి. నేను గురుద్రోహిని. మహాపరాధంబుఁ గావించినవాఁడను. మఱిగురువులమనసు విఱిగియుండునాయె. అట్టిది మరల నదుకువడు టెట్లు? తునిఁగిన సువర్ణశకలములనైన నదుకఁ వచ్చుఁగాని ముత్తెపుఁజిప్పల నొంటింటిఁ జేర్చి సరిపఱచనేర్తుమే? అట్లే విభిన్నంబయిన యస్మద్గురువరు చిత్తంబు మరల నదుకుపెట్ట నాతరమగునా? అయ్యో! యింక నేను బ్రతికిన లాభమేమి? నాకుజీవితాశ లేదు. గురుద్రోహినై నేనింక నిట్లు మనుటకంటె గురువులకొఱకు నాయసువుల నిప్పుడవిడువాఁడ' ననుచు నాతఁడు ప్రాణత్యాగంబొనర్ప నుద్యుక్తుండయ్యె. ఆ బాఁపని పశ్చాత్తాపంబునఁ దత్పాపమెల్ల దగ్ధమయ్యె. నిప్పుసెగతగిలిన మాత్రమున

నెంతపెద్దగడ్డివామియయినఁ జిచ్చున భస్మమైపోవువగిది నగ్గియంటి నంతనే కర్పూరపు ముద్దయెల్ల రూపుమాయు చందమున నను తాపాగ్ని దగ్ధంబులయి కతజన్మార్జిత మహాఘంబులైన నాశంబు నందుఁజువ్వె.

అయ్యెడ నాత్మహత్య గావించికోఁబోవు నాభూదేవు నుద్దేశించి శ్రీగురుండిట్లు పలికె: "ఓయీ! నీవింకఁ జింతింప నక్కఱ లేదు. నీకలుషంబులెల్ల నడంగె. వైరాగ్యంబు నీకబ్బె. నీ వింక నిజగురూత్తముసేవి హృదంతరంబున నిల్పియుండు" మనియె. అదివిని యాద్విజుఁడు గురుపాదద్వంద్వంబంటి కేలొగ్గి యిట్లు పలికె: "ఓహో! జగద్గురూ! నీవు త్రిమూర్త్యవతారమవు. నన్నుద్ధరింప నేర్పడిన మహానుభావుఁడవు. సకల చరాచరా ధార భూతుండవగు నీకృపాదృష్టివల్ల నాకిల్బిషంబులెల్ల క్షాళితంబులై పోవుటొక యబ్బురమా? భానూదయంబైన నంధకారంబు వాయకుండెడినే?" యని భక్తిమీఱ నగ్గురూత్తము నగ్గించి యగ్గించి తుదకు డగ్గుత్తికపడ రోమాంచ మొదవ నిర్మలమతి నవ్విప్రుండాతని పదములంబడి "నన్నుద్ధరింప వలయు నన్నుఁ బ్రోవ నీవ దిక్కనుచు మఱి మఱి ప్రార్థించె. అక్షణంబుననే గురుకృపాప్తిని జ్ఞానోదయంబై వేదశాస్త్రాది పరిచయంబొదవె. గురువులు ప్రసన్నులైనఁ గానిదేమి? అయస్సునకు స్పర్శస్పర్శంబు కలిగినట్లయ్యె. అయ్యెడ సానందుండగు నయ్యాశ్రితునకు శ్రీగురుండిట్లనియె: 'ఓయీ! నామాటవిని నీవు విడిచివచ్చిన గురువులదరికిపు డేగుము. అతండు నినుఁగన్నంతనే ముదమొంది నీ వందనమందినంత నానందపారవశ్యంబునందుసుమ్ము. అతండే నేనని సాక్షాత్పరబ్రహ్మ స్వరూపంబునుగాఁ దెలిసికొనుము. సంశయము వలదను శ్రీగురూక్తుల నాభూమీసురుండు కేల్మోడ్చి శిరంబునఁ దాల్చి యట్లకావించి కృతార్థతఁబడసె. వెండియు శ్రీగురులు కృష్ణాతీరస్థితమగు భిల్లవాటియను గ్రామంబుఁ జేగి భువనేశ్వర సన్నిధానమునఁ గృష్ణావేణీ తటిద్వయ పశ్చిమ తటంబున నొక యుదుంబర

వృక్షమూలంబున నుపవిష్టుండయ్యె. తత్క్షేత్రమాహాత్మ్య శ్రవణంబు సర్వసిద్ధిప్రదం'బని సిద్ధుండెఱింగించె.

జ్ఞానకాండము — ౧౭ వశము.

సిద్ధుండు నామధారకు సంబోధించి యిట్లనియె: ‘ఓయీ! నీవు గురుపదారవింద మిళిందమవుగదా. తూర్పు గాడ్పు వీచిన వెంటనే జలదములు కదలునట్లు నీగురుకథాశ్రవణైక దృష్టివల్లనే కదా పాపదైన్యహారక కామధేను సదృశంబిది వివరింప నగు చున్నది. సావధానుండవై యాకర్ణింపుము.

కృష్ణాపగాతటంబున శ్రీగురుం డౌదుంబర మూలంబున జపానుష్ఠానంబు సల్పుచు నాల్గుమాసములు కడచె. అటవారు నిగూఢవృత్తిని దినములు కడపినను దన్నివాసమాత్రంబునన యాస్థలంబెంతయుఁ బావనంబయ్యె' నను సిద్ధోక్తులు శ్రుతిగోచరంబులయినంత నామధారకుండువల్కు: ‘సాక్షాత్పరుండగు గురుం డట్లు గుప్తస్థితినుండ నేల? వారనుష్ఠానంబు సలుప నేల? సర్వసిద్ధు లందవి సంతృప్తిఁగన్నవారికి భిక్షాటనంబేటికి' యనవుడు సిద్ధుండు బదులుపల్కెఁ: ‘నాయనా! వినుము. పినాకి భిక్షువుగదా. మూర్తిత్రయంబున నాతండొక్కండె కాన నీత్రిమూర్త్యాత్మకునకు భిక్షాటనమ్ము కర్తవ్యంబు కానయ్యె. అయ్యది భక్తానుగ్రహార్థంబ సుమ్ము. తత్తీర్థాటనాదికంబెల్ల లోకసంగ్రహార్థంబు. కాలక్రమంబున సంసేవ్యతీర్థంబుల నెల్ల లోకానుగ్రహంబు సేయ నాతండు వ్యక్తంబు సేయు. తానే తీర్థస్వరూపుండయ్యుఁ దీర్థాటనంబొనర్చుట పరోపకారార్థంబ కాదే? ఇట్టి గుప్తస్థితియొలవ ఖలుల వంచింపనేయని తెలియుము.

తే. భానుఁ దేజస్వి నెల్లను ♦ మఱుఁగుపఱుపఁ
బరిమళమడంపనౌనె క ♦ స్తూరిని గప్ప
దరిఁదగ నెఱుంగ మింగల్గ ♦ తరుపోనఁగడె?
యట్లె గురువుల మహిమంబు ♦ నెట్లుడాఁగు॥

అచ్ఛోట వారిమయమంబు వెలువడ్డ తెలుఁగుటీఁగించెద నాకర్ణింపుము: కరవీరనగరంబున వేదవేత్తయుఁ దర్కవ్యాకరణాభిజ్ఞుండును బురాణధర్మశాస్త్ర విశారదుండునగు కణ్వశాఖయుండు విపశ్చిద్వరేణ్యుండు విప్రుండొకండుండెఁ. అతండు స్వకర్మనిరతుండై నెగడుచుండె. అతనికిఁ గౌమారదశయందొక సుతుఁడుదయించె. వానికి ధీమందుండని నామంబిడెను. తజ్జన్మ నక్షత్రదోషంబునం జేసి యనతికాలంబునన పితృమారకంబుకలిగె. ధీమందుండు పెరిఁగి పెద్దవాఁడై తిరుగుచుండె. ఏడేండ్లు నిండఁగనే వానికి నుపనయన సంస్కారము గావించిరి. కాని వాని పశుప్రాయత యేమని చెప్పుదు? ఎన్నాళ్ళు బోధించినను సంధ్యావందనముగాని తుదకు గాయత్రీమూలమంత్రమైనఁగాని వాని కబ్బదయ్యెను. ఇఁక నిట్టి యభాగ్యున కధ్యయన మెట్లుపొసఁగు? ఏమైన నాతని నొక వేదపాఠకడ నుంచిరి. అతనికడ స్వాధ్యాయాధ్యయనము గావించు పెక్కురు శిష్యులతోడ మనధీమందుండును గొంత కాలంబుఁగడపె. వీనినోట నేరొక్క ముక్కయైన నుచ్చరింపఁ జేయుదమన్ననే దుర్ఘటమయ్యెడివి. తుదకెట్లో పలికించి వల్లె చెప్పుమటన్న నదిగురుదక్షిణగా వారికప్పుడ సమర్పించుచుండె. తోడివారుం గనువారెల్లరు వానినిట్లు నిందించుచుండిరి: ఓరీ, దుర్మతీ! కులపాంసనుండవైతివే. అయ్యో! యెంతటి మహా విద్వాంసుని కడుపు చెడఁబుట్టితివిరా! బండవై యుండి యాయువుతో మనుటకంటె మెడకొక బండను గట్టుకొని యేనూతిలోనో గోతిలోనో పడరాదటరా!

తే. ధరను నరుఁ డందుఁ బేర్మి వి ♦ ద్యనుగఱచిన।
ధనమునార్జింప వచ్చును ♦ దానివలనఁ।
జదువరికిదాన భోగము ♦ ల్సంపదలగు।
సర్వసంపూజ్య పదము య ♦ శంబునబ్బు॥

వయసునఁ జిన్నవాఁడైనను విద్దెయున్ననే మిన్నగా నెంత్రు. పసూపురాని ముద్దు తానెదిగి పెద్దవాఁడైనను జీదరింతురేకాని యాద

రింపరు. సోదరులు లేనివారికి విద్దెయే యాదరువునుమ్ము. బుధుఁడు తనవారులేని యేదూరదేశమున కేగినను దత్రితుల్యులాప్తబంధు సదృశంబుగా గౌరవించెదరు. విద్యవల్లనే కదా జ్ఞానమొదవునది? విబుధాంగంబులనే విబుధానీకంబాశ్రయించు. కావుననే సర్వత్ర పూజలొందు. లోకవంద్యుండగు భూపాలకుండును విద్వాంసు నర్చించుచుండును. ధనములేకున్నను విద్యాధనంబున్నఁజాలు. విద్యావిహీనునిఁ బశువుగా నెంతురు. కావున విద్యాభ్యాసం బవశ్యకర్తవ్యం'బనుబోధ మనధీమందుం డాలకించి యిట్లనియె: 'నిజమె. కాని పూర్వజన్మమున నేను విద్యాదాన మొనర్పలేదై యుండవలెను. కాఁబట్టియే యిపుడబ్బలేదు. నాకుఁ జదువు రాఁదగిన యుపాయమేదైన నున్నం జెప్పుం' డనియె. అందులకా బుధులు నవ్వుచునిట్లనిరి: 'పైజన్మమందుఁ బ్రాప్తింపవలయుఁ గాని యింక నిపుడబ్బు టసంభవము. నీకేల? విద్దెలభించుటేడ? నీవు ద్విపాదపశువవన నూరూర నడుగుకొని మనవలసినదే కాని గత్యంతరములే' దనిరి.

అంత, ధీమందుం డనుతాపంబున విరాగియై యటవికేగి యిట్లనికొఁదొడఁగె: "బుద్ధిహీనుఁడవని నన్ను లోకులు దూషించుచున్నారు. కాఁబట్టి ప్రాణములు విడుదు. ఈనాపశుప్రాయ జీవితం బేమిటికి? నాకంటె శ్వానంబు మేలు. ఇట్టిమనికి చాలింతు' ననికొనుచు భిల్లవాటిం జేరి కృష్ణాపాత్రితటస్థిత భువనేశ్వర సందర్శనంబుఁగావించి దుఃఖభరంబున నటఁ బ్రాయోపవిష్టుండయ్యెను. అట్లు మూనాళ్లు స్నానపానాదిక వివర్జితుండై యుండియుండె. కలలోనైనను దేవీప్రసాదంబు గలుగదయ్యె. అపుడు వాఁడు 'భవానీ! నన్నుపేక్షించెదేల?' యనుచు నాకోశంబున నొక కరవాలంబుంగొని తన నాల్క చీల్చికొని తన్మాహిష్మతీ చరణారవిందంబుల కర్పించుచు నిట్లు సూచించె: 'అంబా! యిప్పటికిని దయఁగనవేని నాయీశిరంబుం ద్రుంచి నీపదంబుల కడ నుంచువాఁడ' ననుచు నిజశిరంబునఁ గరంబూనిచి యానిశిత

శరంబెత్తునంతలో నాకాళీమహాదేవి తెప్పపాటున వానికిఁ గునికి పాటుఁదెచ్చి నిజభక్త హృదయంబుసొచ్చి యిట్లెఱుంగఁజేసె: 'క్రోధంబునఁ గార్యంబుగాదు. అవ్వలిగట్టునఁగల మేడిచెట్టు మొదట నొకమహాత్ముండు శివావతారుండు గలఁడు. ఆతనికి శరణుఁజొచ్చిన నీకభీష్టసిద్ధియగు' ననిచెను. అట్లు ప్రబోధితుండై సత్వరంబునఁబోయి కృష్ణాప్రవాహంబునంబడి యీఁది యవ్వలి గట్టునంజేరి యటనుపవిష్టుండైయున్న శ్రీగురు సందర్శింపఁగలిగె. వాఁడురోజుచుఁబోయి యాస్థకొలఁదిఁ దత్పదంబులంబడి వీడకుండె. అపుడు వారు ప్రసన్నులయి వానినాశ్వాసించి నిజహస్తంబుఁ దన్మస్తకంబున న్యస్తంబుఁగావించిరి. క్షణమాత్రంబున మున్ను ఛేదింపఁబడినజిహ్వ యథాపూర్వంబుగానేర్పడె. ధీమందున కయ్యెడ జ్ఞానోదయంబయ్యె. వేదశాస్త్ర రహస్యంబులెల్లఁ దన్మనంబున కెక్కెను. అపూర్వమనీషా ప్రభావంబున ధీమందుండు ధీమంతుండనఁ బూజార్హుండు కానయ్యెను.

'ఆ. కాకియంచయౌను ♦ గద మానసంబునఁ ।
బరుసమంటి యినుము ♦ పయిఁడియౌను ।
స్వర్ణమౌనుమన్ను ♦ జంబూనదింబడి ।
జిహ్వ లేమి వేత్తఁ ♦ జేయుగురుఁడు॥'

చూచితివా నామధారకా! శ్రీగురుమహిమం బిట్టిదని చెప్ప నాతరముకాదు. పోయిన యింద్రియములంగూడ నొనగూడఁజేసె. ఆతండు వసించినతావు పావనంబయ్యె ననుట కబ్బురమా?' యని సిద్ధుండువలికె.

జ్ఞానకాండము — ౧౭ దశము.

నామధారకుండు సిద్ధునిసంబోధించి యిట్లులడిగె: స్వామీ! మీరు కరుణాపరతంత్రమతులరై మత్కర్ణంబుల శ్రీగురుకథాసుధాపూర్ణంబులఁ గావించుచున్నను దనివిఁగనఁజాలకున్నాఁడను. ఇంకఁబిపాస వృద్ధియగుచున్నది. వినిపింపుము వినిపింపు' మని తప్ప

దంబు లంటివంత సిద్ధుండు మందహాసంబుతో నిట్లు చెప్పఁదొడఁగె: సవిస్తరంబుగాఁ జెప్పెదు నాకర్ణింపుము. శ్రీగురుపదభక్తిచే ధన్యతఁగంటివోయీ. నీసంప్రశ్నంబునఁ దత్పదాబ్జలగ్నచిత్తుండ నౌట నాకును ధన్యతగలిగె. ఉదుంబరస్థానంబున నగవలచిన మహిమంబు వివరించితిఁగదా. అచ్చోట నాథభక్తతారకులు కొండొక కాలంబు వసించిన మీఁదట వరుణాసంగమస్థలంబు సందర్శించి యటనుండి దక్షిణకాశిం జేరిరి. కృష్ణావగాతీరస్థిత తీర్థంబులు పావనంబులగుటఁ దత్పంచనదీ సంగమస్థలంబున ద్వాదశ వర్ష పరిమితకాలంబు శ్రీగురూత్తములు గడపిరి. ఆకృష్ణాపంచనదీ సంగమమహాస్థలంబు వారాణసీ ప్రయాగా సదృశంబును గురుక్షేత్రాధి పుణ్యదంబునగుట వారటసుస్థిరులైరి. పురాణోక్తములౌ నా పంచగంగలం బేర్కొందు. అవి శివాభద్రాకుంభీభోగవతీ సరస్వతులు. ఈపాపనోదక తీర్థపంచకంబు కృష్ణాంభస్సంగతంబులయ్యె. దాన నమరావతి దక్షిణప్రయాగ యననైనది. ఇష్టార్థదం బుదుంబరం బపరకల్పద్రుమంబు. షట్కూలతీర్థసమీపంబున నమరేశ్వరుండు సాక్షాద్విశ్వేశుండ. తత్సన్నిధిం జేసి యటఁ గృష్ణాతటినీజలంబు భాగీరథీసమంబుగా నయ్యె. అదిచతుష్షష్టి యోగినీసమాశ్రితంబు. అటఁగల విఖ్యాతశక్తితీర్థంబు లోకపావనంబు. తత్సేవనంబున మర్త్యులు నమర్త్యులయ్యెదరు. మాఘమాసంబునఁ బ్రయాగను మునింగినదానికంటె నటఁ గృతావగాహత శతగుణంబుగా ఫలంబుగల్గు. వేయేల? అట కుంభోయి స్నానంబొనర్పవలె ననుకొన్ననే యధికఫలప్రదంబదాను. అయ్యమరేశ్వరుండు సాక్షాత్పరబ్రహ్మంబగుట నటఁ గోటితీర్థంబు లేర్పడెను. గ్రంథవిస్తరంబునకు వగచి యిట దిఙ్ముఖంబుగ మాత్రమే పేర్కొందును. కృష్ణాపరిద్వారంబు పశ్చిమవాహినియైన తావున నుదుంబర సమీపస్థితంబు శుక్లతీర్థంబు బ్రహ్మహత్యాది మహాఘహారకంబు. కామ్యవరదామరేశ్వర నామకంబులు మఱిమూఁడుగలవు. లెక్కకుమీఱిన తక్కుంగల

పెక్కులతోఁ బనియేమి? కృష్ణావేణీ పంచనదీ సంగమస్థలమహాత్వం బిట్టిదట్టిదని వర్ణింప నేరితరము? తద్దర్శనమాత్రంబు ననే యఖిలాభీష్టంబు లొనగూడుచుండ నచ్చోటి స్నానమహిమంబు నెన్ననౌనే? కల్పవృక్షంబు గలతావున నదులకు వారక నిధి కూడ నుండునే? కలిలోఁ గాలవశంబున గుప్తంబైనదానిని శ్రీగురుండు భక్తోద్ధరణార్థం బద్దానిని ప్రకటింపనెంచి తామటఁ బండ్రెండేండ్లు కడపిరి.

అయ్యెడ వారనుదినంబును భిక్షార్థ మమరపురగ్రామంబు నకుం జేరుచుండిరి. అందొక నిరుపాధిక వైదికవిప్రుండుపాదానము సేకరించుచు స్వకర్మరతుఁడై పతివ్రతయగు కులసతితోడఁ గాఁపురంబు సేయుచుండె. అతని పూరియింటిముంగిట శాకవల్లి విస్తరించి పెరిఁగె. దానికిఁ గుటుంబభరణ క్షమంబులగు పెక్కుశింబము లేర్పడియుండె. ఆవిప్రుండు తిండికి గింజలు దొరకనినాఁడవి వండించికొని తానుంగుటుంబము వదిమెక్కి మన్కిఁగనుచుండిరి. ఆతండు రిక్తుండయ్యుఁ బంచయజ్ఞంబుల నతిథిపూజనంబు నెఱపుచుఁ గాలంబు శాంతంబుగాఁ గడపుచుండె. అట్టి యాబ్రాహ్మణోత్తమునింటికి శ్రీగురుండు భిక్షార్థమరుగుదెంచె. భూసురుండెదురేగి వారికి స్వాగతంబిడి షోడశోపచారంబులతోఁ బూజించి భక్తిమీఱఁ దమకుంగల శాకంబు మెసవనిడెను. ఆశాకభిక్షంబే గ్రహించి గురుండు చాలసంతుష్టిపడసి యాగృహమేధి నాశ్వాసించి యాతనికింక దారిద్ర్యనాశంబు గల్గునని మఱలుచుఁ దదంగణంబునఁ బెచ్చుపెరిఁగియున్న యాతీవియంబూచి మూయం దొలఁగఁ ద్రోసినోయన నద్దాని న్వామకరంబునం బెకలించి యవ్వలఁ బాఱవైచి సంగమస్థలంబునకుఁ ద్రోవఁబట్టె. అదికని యాయిల్లాలు, 'నాపిల్లల నింకెట్లు సాఁకఁగల్గుదు? అయ్యో! మాకు జీవనాధారమైనదానిని నిర్మూలించెనే! యతివరులయెడ నేమి యపచారంబొనర్చితి' మని రోదనంబు సేయఁజొచ్చె. అంత నాకాంతను గాంతుండిట్లు మంతలించె: ఓసీ! దుఃఖింపరాదు.

ఇది యదృష్టసూచకముగా భావింపవలయు. చేయుమందు రోగ
బాధను దొలఁగించునని యెఱుఁగవా? గుప్తోపాయము. ఇయ్యది
శ్రేయోదాయకంబయగు. ప్రారబ్ధము ప్రబలము. శ్రీచంద్ర
మౌళీశ్వరేచ్ఛ నెదెప్పుడెట్లుకావలయు నట్లయొనరించుండు. జగ
మెల్లఁ దదధీనంబకాదే? అతండిచ్ఛామాత్రంబున గుణకర్మవిభా
గంబుల సృష్టిస్థితిలయంబులఁ గావించుచుఁ దా నసక్తుండు నన
హంకారుండునయి పిపీలికాది సర్వభూతకోటికి నన్నంబుఁ బెట్టు
చాలనున్నాఁ. 'అయురన్నం ప్రయచ్ఛతి' యనవినమె? గర్భ
స్థంబున కన్వహంబు మాతృభుక్తంబు నాహారంబుగా నొసంగఁజాలును
గదా. అద్వైతంబుముందుగా నీరంబునుసృజించి యాపైన నెవారు
పోసెనుమ్మా. ఆహారమేర్పఱపకయ యీరెనుబదినాల్గులక్షల
జీవరాసులఁ గల్పించెనను కొందువేమి? ఆపరాత్పరుం డొకఁడు
ధనికుఁడని వేఱొకఁడు దరిద్రుఁడని భేదదృష్టినిగనఁడు. అందఱ
సమదృష్టింగనుచు వారివారి పురాకృతంబు ననుసరించి ప్రసా
దించుచుండు. ప్రాగ్భవార్జిత పుణ్యపాపఫలంబు లెవరివివారనుభ
వించి తీఱవలెనేకాని యొరులందు భాగంబునందవత్తురే? తానసుభ
వించునది తనకర్మఫలంబు కా కన్యంబనుకొనువాఁడు మూర్ఖుండ
సుమ్మా. నీవు మున్ను చేసికొన్న దానిఫల మిప్పుడనుభవించుచున్న
దానవనికొక యతిదూషణ మొనర్చెదేల? మాయలోఁజిక్కి వారి
వల్ల మనగ్రాసంబువోయెనని కొనుచున్నావు. వారు మనలనుద్ధ
రింప నేఁడు మనయింట నిహారాసు భుజించిరేగాని వారియాఁకలిఁ
దీర్చుకొనుటకనుకొంటివే? దీనమున దారిద్ర్యనివృత్తి కలుగనున్నది.
అభగవానుఁడు నేను నాఁడియును నిగట్టి మోహగ్రంథిని దీఱఁ
జేయు జ్ఞానమూర్తిసుమీ' యని బోధించి నిజదారనూఱడించి
తునిఁగిన తీఁగ నావలఁబాఱవైచి మున్నున్న మొదలునకొకబోడ
త్రిప్పఁబోయె. అందు గురుప్రసాదఫలంబయి యొకసువర్ణనాణక
మహోరుఘటంబు లభ్యంబుకాఁ బడెను. దానినీవలికిందీసి లోని
కిం గొనివచ్చి గృహిణితో నిట్లను: 'ఓసీ! యీవిచిత్రంబుఁ

జూచితే! యతివరులు ప్రసన్నులయి మాయావరణమెడలించి జ్ఞానంబుఁ బొడసూపు భాతి నాపాదనడలించి యీమహానిధి దృగ్గోచరంటుఁగా నొనర్చిరి కాదే. ఈతండు యోగిమాత్రుండు గాఁడు. సాక్షాన్మహేశ్వరుండ మనదైన్యముడంప నీరూపంబున సాక్షాత్కరించెఁ జూవె. కావున లేలెమ్ము. తద్దర్శనమ్ముఁగావించి కృతజ్ఞతాపూర్వక ప్రణామంబు లర్పించి వత్త'మని ధర్మపత్నినమేతుండై యాకుంభినీసురుండు గురువులు వసించుతావున కరిగి తచ్చరణ ద్వయంబునకు మ్రొక్కి నిక్షేపప్రాప్తింగూర్చి విన్నవించె. శ్రీగురుండదివిని యిట్లుపల్కెఁ: 'ఓయీ భూసురా! నీవెవ్వరికి నీవివరం బెఱిఁగింపకుము. వెల్లడింతువేని లక్ష్మి నీయింట నిలువ నేరదు. మత్ప్రసాదంబున నీవఖండైశ్వర్య సంపన్నుఁడవై పుత్త్రపౌత్త్రాది సంపదలతో వర్ధిల్లెదవుగావుత' మని వరంబిడెను. అట్లు గురువరంబు నాజ్ఞయుంగొని యావిప్రదంపతులు మఱలిరి. గురుకృప యన్న సామాన్యంబుగాదు. ఎట్లది దైన్యహారకంబయ్యెనో చూచితివా? ఇట్లే తత్కృపా ప్రసాదం బెవరెవ్వరి నొందంగల్గు వారెల్ల రపేతదైన్యులయ్యెదరని వేఱనుడువనేల? ఎవనిముంగిటఁ గల్పకంబుద్భవిల్లు వానియింటదరిద్రదేవత యింకఁ గాఁపురంబు సేయ నేర్చునే? ఏఁడేని దీనుండై గురుభజనంబొనర్చునేని లౌకిక పూజ్యపదంబునంది తుదకు మోక్షంబు నందఁజాలు. ఎవ్వఁడు గురుభజనంబొనర్చు నవాఁడిహపరంబుల సిద్ధిఁగనును. తద్గృహంబున నఖండ లక్ష్మీవిభవంబులు గలిగి యాష్టైశ్వర్యంబులుం బెంపొందుచుండు. గురుమహిమం బిట్టిది. నామధారకా! కావుననే గురుభజనం బొనర్పుమంటి. దానం గామధేనువు మీముంగిట నిల్చు' నని సిద్ధుండు బోధించె.

జ్ఞానకాండము — ౧౯ దశము.

సిద్ధచరణంబులంటి నమస్కరించి శిష్యుండగు నామధారకుండిట్లుపల్కె: 'అజ్ఞానధ్వాంత భాస్కరా! సద్యశస్కరా!

మీరు భవాంభోధి తారకులరు. నామనమీ మోహరాత్రియం దజ్ఞానాంధకారంబున నిద్రించుచున్నది. అట్టి నామనంబును మీరు మేల్కొల్పి గురులీలామృతంబుం బ్రసాదించితిరి. అస్మన్మనో వీధిని జ్ఞానార్కోదయుం బొడమింపఁజేసి నన్నుఁ బ్రవృద్ధచేతసుం గావించితిరి. యోగీంద్రా! అవ్వలి కథావిశేషంబు లెఱింగింపవే' యని కేలొగ్గి యర్థింప సంతుష్టస్వాంతుండై సిద్ధుండిట్లు చెప్పం దొడంగె: 'అనుపమంబగు గురుమహాత్వంబింక నెఱింగించెదను వినుము. శ్రీగురుం డుదుంబరవృక్షమూలంబునం గూర్చుండియుండె' నన్నంతనే నామధారకుండిట్లు ప్రశ్నించె: 'స్వామీ! యేమిది? పావనపాదపానేకంబు లుడిగి యా మేడిచెట్టు నీడంజేరనేల? అశ్వత్థంబు పవిత్రంబని నిగమోదితంబయి యుండ మనగురువు లుదుంబర వృక్షంబు నాశ్రయించిరేల?' యనియె. సిద్ధుండాతని సందియంబిట్లు నివారించె: 'ఓయీ! అందులకొక కారణంబుగలదది నుడివెద నాకర్ణింపుము. మున్ను హిరణ్యకశిపుండను దైత్యుని సంహరింప శ్రీమన్నారాయణుండు నృసింహాకృతిం ధాల్చెనని విని యుందువుగదా. తద్రక్షస్సంహారంబునకై క్రుద్ధుండైన యా నృహరి నిజ నిశితనఖాయుధంబులతోఁ దన్నసురంచరు కోష్ఠంబు వ్రీల్చి వాని ప్రేవులఁ బెకలించి మాలలుగాఁ దనకంఠదేశంబున ధరించె. అయ్యెడ నా రాకాసికడుపున సందహ్యమాన బడబానల సదృశంబయి కాలకూటంబుభాతి నసహ్యంబైన విషంబు తన్నఖంబులందు లగ్నంబయ్యె. దాననా గోళ్లు మలమల మాడిపోయెను. దుస్సహవేదనంబు కలిగె. హరికిం దాపోపశాంతిఁ గావింప నజ్జలధి మేడిపండ్లొసంగె. అయ్యవి స్పృశించిన మాత్రమున నావిషాగ్ని బాధయుడంగి యా యుగ్రనృసింహమూర్తి ప్రశాంతుండై లక్ష్మీసమాలింగనంబొనర్చె. అపుడా లక్ష్మీనృసింహులు ప్రసన్నులై మేడిచెట్టున కిట్టులఁ బ్రసాదించిరి: 'ఓ యుదుంబరావనీరుహంబా! నీవు కల్పవృక్షంబవై సర్వకాలంబు ఫలప్రదాత్రివగుచుందుము. నిన్నాశ్రయించువారి కిష్టార్థంబులు వెనువెంట నొస

గూడుచుండు. నిన్నుఁజూచిన మాత్రముననే యెట్టి హాలాహాలంబైనం జల్లారు. నినుఁగొల్చువారి కభీష్టసిద్ధి యటుండఁ బాపక్షయంబు నయ్యెడు. నిన్నారాధించినంతనే గొడ్రాలు బిడ్డలతల్లి యౌను. నిఱుపేద ధనసంపదఁగనును. ఇంక నీనీడనుండు జలమున జలకమాడుట గంగాస్నానఫలంబు దక్కుసుమ్ము. నీనీడం గూర్చుండి జపానుష్ఠానంబుఁ గావించుట ననంతఫలంబు నిష్టలాభంబునొదవు. నిన్నర్చించువారికి వ్యాధిబాధయుండదు. దేవతలెల్లరు నీకధీనులయ్యెదరు. లక్ష్మీనృసింహులము మేము నీయందవసించువార' మని వరప్రదానంబు సేసిరి. నాఁటినుండి యయ్యుదుంబరవృక్షంబే కల్పతరువు కానయ్యె. కావుననే శ్రీనృసింహసరస్వతు లావృక్షచ్ఛాయం జేరిరి. గురులటఁ జేరిన నాఁటినుండియుఁ దరువధిక ఫలప్రదాత్రియయి విరాజిల్లుచుండు. భక్తోద్ధరణార్థమియ్యిల నవతరించిన త్రిమూర్తిస్వరూపులా నృహరులా కల్పద్రుమంబుదరి కుత్తరూపంబుననుండఁ బ్రతిదినమునను మధ్యాహ్నవేళను మహోత్సవంబయ్యెడిది.

అమరేశ్వరమునుండి యిఱువదినలువురు యోగిను లచ్చోటికేతెంచి బత్తిమీఱ గురువుల నభ్యర్థించి నిజాశ్రమంబులకుంగొనిపోయి గంధపుష్పాక్షతాదులతోఁ బూజించుచుండెడివారు. గురులు వారిసపర్యలంది యౌదుంబరచ్ఛాయనే యాశ్రయించి యుండెడువారు. ఈగోప్యార్థం బెఱుంగని యచ్చోటి విప్రులీయతులెడకు భిక్షాటనమొనర్పఁ బోరేమని కొనుచుండెడివారు. కొంతకాలమునకు వారికచ్చెరువుదోఁచ వీరికి భిక్షంబెట్లు లభించునో తెలిసికోవలెనని కుతూహలము మెండుకాఁగా నొక్కనిఁ దద్గుప్తచేష్టం దెలియఁ గావలియుంచిరి. వానికట మధ్యాహ్నవేళంగూడ నొంటరియైయుండ వెఱపుగలిగెడిది. మఱియు గురువులగోప్యార్థంబులం బరికింపఁగోరువారికి నరకప్రాప్తియౌనానాఁడు వాఁడెందులకుఁగాని వెఱచిపాఱి యిలుదూఱె. అంతనొక్కనాఁడు దైవయోగంబున గంగానుజుండను భక్తుండొకచేలకాఁపరి వానిపూర్వపుణ్య

మున నౌకవినోదంబుఁ జూడఁగనిగ. తన్నదిజలంబు రెండుపాయలగు టయునదుమ నౌకమార్గంబు గలుగుటయును దానిలోనుండి యోగి నులు వరుసగా నీవలికివచ్చి యాయొడ్డున మేడిచెట్టుక్రిందఁ గను లుమూసికొని తపస్సు చేసికొనుచున్న యతివరు పాదాబ్జ ముల సన్నిధిం జేరి ధ్యానించి పూజలుసలిపి తామువచ్చినత్రోవనే యాతనిఁ గొనిపోయి యదృశ్యులౌటయుంగని విస్మితాంతరంగుండై “యీయతియెవ్వండు? నీటినదుమ నీబాటయెట్లేర్పడె? ” నని తనలో నాలోచించుకొని ‘యీశ్వరుండ యిట్లవతరించి యుండనోపు. కొల్చినవారు దేవకన్యకలై యుందు’ రని నిశ్చయించుకొని మఱునట శ్రద్ధనై వేచియుండి పూర్వదినము నందువలెనే నడచిన మహోత్సవం బెల్లం గాంచి వారు తిరిగి వచ్చిన త్రోవనే యా స్త్రీవాహ మధ్యంబునం బోవుచుండ వారి వెనువెంటం దాను నందుం బ్రవేశించె. అట్లందుఁజొచ్చి నవరత్న ఖచిత గోపురా నేక మండితంబగు నొక్కపురంబుఁ గన్నుల పండువుగాఁ జూడఁ గలిగెను. ఆయోగిను లెల్లరు జ్యోతులు వెలిఁగించి యాజ్యోతి స్స్వరూపునకు నీరాజనంబులు సేసిరి. అంత వారు సొరున నమ రావతిని దేజంబున భానుమండలంబుం బుగుడించు నిజపురవరం బున కాతనిం గొనిపోయి రత్నఖచిత సింహాసనాసీనుం గావించి విధివిహిత షోడశోపచారపూజలు సక్రమంబుగా నడపి వివిధ భక్ష్యానేక సహిత చిత్రాన్నంబులం గుడిపి సంతుష్టినందించిరి. అయ్యెడ మనగురు లచ్చోటునఁ జొచ్చిన యాయపూర్వునిం గని “నీవెవ్వఁడ విందేల వచ్చితి” వని ప్రశ్నించిరి. అందులకు గంగా నుజుం డిట్టుల బదులు పలికె: “స్వామీ! భవత్సందర్శనార్థినై వచ్చినవాఁడను. త్రిమూర్తులు కలరని వింటినే కాని యుందనుక మీస్వరూపం బెఱుంగనైతి. ఓయీ దయాబ్ధీ! సంసారాంభోధి నిమగ్నుని నీదీను నుద్ధరింపఁ జేయరే. మీరు విశ్వతారకుల రయి యిట్లవతరించిన మహానుభావులరు గదా. అజ్ఞానాంధ కారంబునం బడియున్న లోకులకు జ్ఞానదానంబు సేసి వెలుఁగొఁ

జూపు స్వయంప్రకాశ స్వరూపులరుగదా. మహానుభావులరగు మీపాద సందర్శనం బెవ్వరికి లభించు నవ్వారి క్రైహికాముష్మికార్థంబులెల్ల నచిరంబ సంప్రాప్తంబులు కానయ్యెడుంగాదే" యని పెక్కుభంగుల నగ్గురునగ్గించ నాతండు సంతుష్టిఁగని వానిని దగ్గఱకు రావించి యిట్లు సానుగ్రహ వాక్యంబులం బల్కిరి: "ఓయీ! నేఁటితో నీదైన్యంబెల్ల నడంగు. నీమనమునంగల యెల్లకోర్కులును నీవందఁగలవు. సరికాని నేనిట నుండునంత కాలమును నీవిక్కడఁ జూచినవిషయములను వెల్లడింపఁ గూడదు సుమీ. నీకో యింక సద్గతి కలుగఁ బ్రసాదించువాఁడ' నని యథాపూర్వంబుగ నౌదుంబరచ్ఛాయం జేరె. ఇంక గంగానుజుండు భక్తిమీఱ గురువులకుఁ బ్రణమిల్లి వారిసెలవంది స్వక్షేత్రంబుం జేరి గురుప్రసాదంబున నచిరంబ యాతని కొక నిధి లభింప మహానందభరితుండై సర్వసంపదలు పెంపుమీఱ విరాజిల్లుచుండె. అతండనుదినమును సకళత్రంబుగా నదీతీరంబునకుం బోయి గురుపాద జలజంబులకు మ్రొక్కి వచ్చుచుండె.

ఇట్లు కొంతకాలము నడచిన వెనుక నొక్కట మాఘపూర్ణిమనాఁడాతండు నదీజలంబులఁ గృతావగాహుండై గురువులకు సాష్టాంగ ప్రణామంబు సేసి వినయావనత వదనుండై యిట్టులడిగె: "గురువరా! ప్రయాగలో మాఘస్నానంబు సల్పుటచే మహాఫలంబు గలుగునని వినియుంటి. మఱియుఁ గాశికాపురీ మహిమంబును బహుముఖంబుల శ్రుతం బయ్యె. ఆవారణాసి యెట్టిదో ప్రయాగ యెయ్యదో జాతిహీనుండనగు నాకెఱుకపడ దయ్యె. నాయెడ ననుగ్రహించి సెలవీయరే" యని ప్రార్థించె. ఆభక్తుని పల్కులాలించి శ్రీగురులు చిఱునగవున నిట్లనిరి: 'ఓయీ! యీకృష్ణాపంచనదీసంగమంబ ప్రయాగనా నెఱుంగుము. ఈసంగమ పరిసర ప్రదేశంబే కాశి యని తెలిసికొనుమీ. కొల్లాపురంబే గయ యని మదిం దెలియుము. ఇవి దక్షిణదేశస్థ త్రిస్థలీ ప్రఖ్యాత మహాస్థలంబులు. ఏమైనఁ దత్తన్మహాస్థల సంద

ర్శనంబు కోరువాఁడవట నీకిప్పుడె చూపెద ననుచు వ్యాఘ్రాజినాసీనుండై శ్రీగురుండు పాదుకలను దృఢముగా ధరింపఁజేసికొని యట్లపోయి ప్రయాగను స్నానంబు సేయించి యటనుండి కాశీకాపురంబుం జేర్చి యట విశ్వనాథు దర్శింపఁజేసి మధ్యాహ్నవేళకే మనోవేగంబున గయాక్షేత్రంబున స్నట్టించి సాయంకాలమునకు నిజాశ్రమంబుం జేర్చెను. గంగానుజుం డిట్లు తత్త్రిక్షేత్రయాత్రలేకైకదినంబునం గావింపఁజేసిన తెఱంగుంగని విస్మయానంద భరితుండయ్యె. జగన్నాటక సూత్రధారుండాతం డిచ్ఛామాత్రంబునం జేయఁ జాలనిదున్నే? స్వయంప్రకాశు నెవ్వరెంతకాలము కప్పిపుచ్చఁ గల్గుదురు? క్రమముగా నానాట నానాటఁబడి శ్రీగురు ప్రతిభావిశేషంబు దశదిశలకుం బ్రాఁకె. తత్స్థలమహాత్వంబును గ్రమముగా వెల్లడియయ్యె. అంత శ్రీగురుం డమరేశ్వరు ననుమతివడసి యచ్చోటువాయ నుంకించుచుండెను.

అయ్యెడఁ బోవనున్నవాని నాతని నయ్యోగిని జనంబు దర్శింపవచ్చి చేతులు మొగిడ్చి యాతని మదికరఁగ దీనముగా నిట్లు పల్కిరి: ' బాబూ! మిమ్ముం గనుపెట్టుకొని నిత్యము మిమ్ము సందర్శింపఁ జాలుటం దాపత్రయంబు లడంగఁ గాలంబు పుచ్చుచున్న మమ్ము నెట్టడించి పోవుట మీకుఁ బాడియా? తండ్రీ! అన్నపూర్ణా సహితులరు మిమ్ముపీడ నెవ్వరిమనముల కింపుగొలిపెడి? ' యనవుడు నాభక్తవత్సలుఁ డవ్వారికి వరప్రదానంబు సేయువాఁడై యిట్లుపలికె: ' నేఁడెక్కడికిఁ బోవుదును? ప్రచ్ఛన్న రూపంబున నీయుదుంబరంబునన సతతంబుండువాఁడను. మనోహరంబగు నీకల్పతరువు నాశ్రయించి మీరలు నుండెదరు గావుత. అన్నపూర్ణ నిచ్చోట ధ్రువముగా నిల్పువాఁడ. అమరపురంబునఁ బోల్చ మదికను నానెలవయి యుండు. మిమ్మర్చించు వారికి మీరలు నిష్టార్థంబు లొసంగఁ గల్గుదురు. మిమ్ములను నీయుదుంబరంబును నా పాదుకలం బూజించువారికిఁ గామితార్థంబు లొనగూడు. ఇట నన్నపూర్ణ వెలయుట నిత్యంబును బ్రాహ్మణ సమారాధ

నంబు జరిగి పురుషార్థదం బయ్యెడు. పాపనాశక్షేత్రంబునఁ గామ్యతీర్థంబునను సిద్ధతీర్థంబునను మున్కలిడి యుదుంబరంబును మిమ్మ్రను సప్తవారాభిషేచనం బొనర్చునింతి ముదుసలి యయినను గొడ్రాలయినను దీర్ఘాయుష్మంతుండగు సత్పుత్త్రుఁ బడయఁ జాలు. తదవగాహనంబున నివి యవి యన నేల? బ్రహ్మహత్యా మహాదోషంబయినను రూపుమాసి పోవును. సోమార్కోపరాగ వేళలయందును సూర్య సంక్రమణ కాలంబులందు నట స్నానదానంబులఁ గావించువారి కశ్వమేధం బొనర్చుకన్న మిన్నయౌ ఫలంబు చేకుఱు. మఱియు సోమవత్యమావాస్య యగుతఱిం గాని వ్యతీపాతాది యోగంబులం గాని యందొక్కసారి మునింగిన మాత్రముననే వెండిగిట్టలును బంగరు శృంగంబులునుగల కపిలధేను సహస్రంబును గంగాతీరంబున నుత్తమవిప్రులకు దానంబొనర్చిన దానికంటె నధికంబౌ ఫలంబు లభించు. అటనొక్క బ్రాహ్మణుని కాపోశనం బొసంగినఁ గోటి వేదవిప్ర సమారాధనంబుఁ గావించినంత ఫలంబు దక్కు. మఱియు నట విశుద్ధమతి నేమహామంత్రం బేనొక్కమా ఱుచ్చరించినను బరిమళద్రవ్యంబు లగ్గికర్పించినను గోటిజపహోమ ఫలంబు సులభంబుగాఁ జిక్కు. అట రుద్రాభిషేకంబుఁ జేయించిన నతిరుద్రాభిషేక ఫలంబబ్బు. అటఁ బ్రదక్షిణంబొనర్చుట నడుగడుగున వాజపేయంబు సల్పినంత ఫలితము చేకుఱు. రెండు పర్యాయము లటసాఁగిలఁబడినంత నఖిలాఘంబులుం బోవు. గళత్కుష్ఠవ్యాధి బాధితుండై యంగహీనతఁ గన్నను లక్షప్రదక్షిణంబు లొనర్చినమీఁదట దివ్యదేహంబునందును. ఇది యింతటి పవిత్రమహాస్థలంబని యెఱిఁగి యీతీరంబునంగల యీకల్పభూరుహంబు చెంత నేరికింగానరాకుండఁ దపంబొనర్పఁ జేరినాఁడ' ననుచు నటనున్నట్లెయుండి యాకస్మికంబుగాఁ దిరోభూతుండై భీమామరజాసంగమ స్థలంబునంగల గంధర్వనగరంబునం జేరె. అట్లయ్యు నాతండు విశ్వరూపుండౌ జగన్నాథుండౌట సర్వగతుండై

యయ్యౌదుంబరంబున నిత్యనివాసంబుఁ గల్పించుకొనఁజాలెసుమ్ము. లోకుల దృష్టిని వేఱొకతావున నున్నట్లగపడినను నుదుంబరంబున మాత్రము గురుండుండకపోఁడని యెఱుంగుము. నామధారకా! కృష్ణాతీరంబున సద్గురుమహిమం బిట్లు పేర్మినందె. ఇంక గంధర్వపురంబున న్నడచిన కథావిశేషంబు ముందు నీకు శ్రుతంబయ్యెడు.

జ్ఞానకాండము — ౨౦ దశము.

అంతనామధారకుండు భక్తిభావంబునఁ గేల్మోడ్చి సిద్ధవరేణ్యు నిట్లుపృచ్ఛసేసె: 'స్వామీ! శ్రీగురుండు గంధర్వపురంబునకుం బ్రస్థితుండయ్యు మేడిచెట్టును వీడకుండెనంటిరి. యోగినీజనంబులకు వరదానంబుసేసి యచ్చటువాసియు వటనే యదృశ్యాకృతినుండి వరదుండైచుండుననియు సెలవిచ్చితిరామె. అయ్యది యెట్లు పొసంగునో వెండియు నయ్యౌదుంబరంబుం జేరినవారెవరెవ్వ రేయేవరంబు లందఁగలిగిరో సాకల్యంబుగాఁ దెలుపఁగదరే' యని ప్రార్థించె. శిష్యునికోర్కి తీర్ప సిద్ధవరు లిట్లనుడువఁగడఁగిరి: 'బిడ్డా! కృష్ణాతీరమహాత్త్వంబుఁ దెలుపు కొన్నిలీలలం దెల్పెదు. వినుము. గురుండు ప్రీతినై నెటనిల్చునట ఫలంబు దొరకుచుండు. కల్పవృక్షంబున్నతావున లభింపని దొకటి యుండడినే? తత్స్థలమహాత్త్వం బిట్టిదని నేను వివరింపఁజాలను. కాని యొక్కనిదర్శనంబు చూపఁగలను.

శిరోలాఖ్యపురంబున గంగాధరుండను వేదవిప్రుని సహధర్మచారిణి యొక సాధ్వీమణియుండె. పాపమాయమ యైదుగురు తనయులుదయించియు నొక్కండును దక్కఁడయ్యె. ఎందఱో దేవతలకు మ్రొక్కులిడెను. ఆమెయొనర్చిన యుపవాసవ్రతాదికంబు లిన్నియనిచెప్ప మితిలేదయ్యె. కాని పురాకృత దుష్కర్మఫలంబువీడకుండె. అయిల్లాలొకనాఁడు కర్మవిపాకజ్ఞుం డొకవిప్రునిఁ గని తాను మున్నేమహాపాతకంబు లొనర్చుట నిట్టిగర్భశోకం బను

భుక్తంబు గానయ్యెనో తెల్పు' మని యడిగె. ఆదైవజ్ఞుం డావెట్లు బోధించె: 'అమ్మా! సంతతినిలువమికిఁ గారణంబైన ప్రాగ్భవార్జిత మహాదోషంబెఱింగించెద. వినుము. జన్మాంతరంబున గర్భపాతంబొదవించినను బరద్రవ్యము హరించినను గోవుల నశ్వములం జంపినను వానికిఁ దదనంతరభవంబునఁ బిల్లలుపుట్టి చచ్చుచుండ్రు. అందీవొనర్చినదిది: నీవు తొలిభవంబున శౌనకగోత్రజుండగు నొక విప్రుని ద్రవ్యము నూఱు రూపాయ లపహరించితివి. అతండెన్ని విధాల నడిగినను దీర్పనైతివి. తుదకతఁడు వేసారి నీవు చేసిన జోగిమై మన లేక మహాదోషాకరంబగు నాత్మహత్యకుం బాల్పడెను. అతండిప్పు పిశాచరూపముం దాల్చి నీసంతతినెల్ల నశింపఁ జేయుచున్నాఁడు. నీపూర్వకర్మం బిట్టిదాటఁ దత్ఫలం బీవనుభవించి తీఱవలెను. కాని ప్రారబ్ధక్షయంబునకు మార్గాంతరంబు గానరాదనెను. అదివిని ఖిన్నురాలైన యాయువిద యనుతాపంబునఁ దద్దైవజ్ఞుని పాదాబ్జాతంబులం బడి యతిదీనముగా నిట్లు మనవి యొనర్చెను: 'విప్రోత్తమా! నేను బ్రాహ్మణద్రవ్యరూపదుర్విషంబు మ్రింగిన మహాపాపాత్మురాలను గదా. దానినుడిపి యాకిల్బిషంబడంపు నౌషధప్రదానంబొనర్ప మీరేదిక్కుసుండీ' 'యని మొఱ్ఱపెట్టుకొ నావిప్రుండిట్లను: 'నీవు కారణముగా నాతండు మరణించినందున బ్రహ్మహత్య నీవొనరించిన దాన వైతివి. అతండామృతినంది పైశాచరూపమొందె. అతని కౌర్ధ్వదైహిక విధులాచరించినవారు లేరైరి. నీవాతనిసొమ్మపహరించిన దాన వైతివి. కావున నాతని కూర్ధ్వగతి కల్పింప నంత్యసంస్కారంబులు నీవ నెఱపించి యాతనివారసుల కానూఱురూకలు సమర్పింపుము. దాన నీకుఁ గృతార్థతకలుగును. అంతఁ గృష్ణా పంచగంగా సంగమస్థలంబునకుం బోయి యొక్క నెలదినాలు నిత్యస్నానోపవాసదీక్షలతో మేడిచెట్టునకుఁ బ్రదక్షిణములు సేయుము. పాపనాశ తీర్థంబున స్నానంబొనర్చి యేడుసారు లౌదుంబరాభిషేచనంబు గావించునది. వెండియుఁ గామ్యతీర్థంబున విధివిహితస్నానం

ణానరించి యొక నెలదినాలు శ్రీగురుపాదుకాభిషేకంబు నల్పి భక్తి
మీాఱఁ బూజసేయువలయును. అప్పుడాపాపసు నృసింహ సరస్వతీ
స్థానంబున నీదోానఁగులెల్ల నశించి సత్సంతాన ప్రాప్తికిది సాధ
కంబగు. దాన శ్రీగురుకృపగలిగి నీ కుదయించు పుత్త్రుండు
సంపూర్ణాయుస్సంపదతోఁ బెంపొంపఁజాలు' నను దైవజ్ఞబోధ
విన్నయా పేదరాలు, 'అయ్యా! మీారు సెలవిచ్చినవానిలో స్నానోప
వాసాభిషేచనాది కృత్యంబులు నేను దదేకాయత్త చిత్తంబు
నంబొావరింపంజాలుదునే కాని వందరూపాయలు మాత్రము
తేఁజాల. నన్నేమి సేయుమందు?' రనెను. అయ్యంతిదీనాలాపంబు
లాలించిన విప్రుండిట్లనియెఁ: 'అమ్మా! రొక్కముచిక్కదేని
మిక్కలి బత్తితో సద్గురుపాదంబులనే యాశ్రయింపుము. ఔదు
దుంబరవాసి కృపాలోకంబునన నీదోషంబు వాయఁజాలును లెమ్ము.
గురునానతి యథాశక్తి ద్రవ్యవ్యయంబ కావించెదవుగాత' మనినను.

దానసంతుష్టిఁగన్న యాయమ్మ తిన్నఁగా నన్నరసింహ
సరస్వతీ స్థానంబుఁజేరి తత్సాగమంబునంగల పాపనాశతీర్థంబున
నవగాహంబొనర్చి మేడిచెట్టుమొదట నేడుదోసిళ్ల నీరనుంచి
ప్రదక్షిణంబులు సేసి యంతఁ గామ్యతీర్థంబునం దిరిగి మునిఁగి పాదు
కాభిషేచన ప్రదక్షిణాదికంబులు నెఱపుచు మానసపరిమితోప
వాసవ్రతం బుపక్రమించె. ఇట్లు మూడుదినాలు కడచునప్పటి
కాయమకు స్వప్నంబున నొక చిత్రవృత్తాంబునడచె. ఆస్వాప్న
మగపడి యిట్లు భీకరంబుగాఁ బల్కునట్లు మదికిఁ గాడకట్టె: 'ఓసీ!
నాడబ్బెగవేసి బాగుపడుదు ననుకొంటివేమి? ఇప్పటికైన
నాడబ్బిచ్చివేయుము. లేదా నీవంశమెల్ల నాశనమొనర్చి తుదకు
నీప్రాణములే తీసికొందునుసుమీ. నీపాపముల్లె నా మెల్ల వ్యర్థము.
నీకిఁక సుతుఁడెకలుగఁడు. కలుగ నేఁడ బరిమార్పఁ సంసిద్ధుండనై
యున్నాఁడ' నని బెదరువెట్టి నిర్గాతపడిన ట్లదరుఁగొని యున్న
యాయబల కదుంబరంబున శ్రీగురుండు దర్శనంబొసంగె. దాన
నాయమపాలింబు లెప్పిఁటినట్లుకాఁగాఁ దచ్చరణంబుల నాశ్రే

యించె. శ్రీగురుండపుడాయమ కభయప్రదానంబుసేసి పిశా
చంబును సంబోధించి, 'నీవామె పీడుపడఁ బెఱుఁదుకొన నేమిటి'
కని యడిగె. అందులకా బూచివాఁడిట్టులనియె: 'ఇది తొలిపుట్టు
వున నాకష్టార్జిత ద్రవ్యమపహరించె. దాననాకడుపుదగిలి యురి
వోసికొంటిని. ఇపుడీరూపమున నాయరిం బోరిగొనవచ్చితిని.
తాపసోత్తములరగు మీకుఁ బక్షపాతంబు తగదు గాన నిట్టిపర
ద్రవ్యాపహారిణియగు దుష్టురాలి కాశ్రయ మొసంగఁగూడ'
దనియె. ఆపిశాచోక్తులకుంగనలిన నృహరి యిట్టులమందలించు:
'ఏమీ! నాభక్తురాలి నింక బాధింతువేని నిన్ను శాసింతుఁజుమ్మీ.
నీకింకనైన సద్గతికలుగ హితంబువల్కుదు. నీవు నామాటవిన్ననే
నీపిశాచత్వంబునుండి విముక్తిఁగందువు. కాని వేఱొక తెఱఁగు
నంగాదు. ఈపె శక్తికొలఁదిఁ దీర్పఁదగునంత తీర్చును. అద్దానిం
గొని సంతుష్టిఁగనవేని నీకింక గతిలేదు. ఇఁకఁబొమ్ము. నాభక్తు
రాలికి వంశవృద్ధి యగునట్లు వరంబొసంగువాఁడ. కాక నీవు తిరిగి
యామె తెరువునకు వత్తువేని దండ్యుండవయ్యెద' వను శ్రీగురూక్తు
లాలించిన యాదయ్యము సెయ్యంబుదోఁప నిట్టుల విన్నవించె:
'స్వామీ! నేఁటికి మీపాద దర్శనంబగుటఁ గృతార్థతఁగంటి.
క్షమించి నన్నుద్ధరింపుఁడు. అందులకెట్లువీలయిన నట్లుకావింపుఁడు.
మీయాజ్ఞకు బద్ధుఁడ'ననెను. అంత గురువరులిటు లానవెట్టిరి:
'ఓయీ! యీయమ శ్రద్ధాభక్తులతో యథాశక్తిని నీప్రేతత్వ
విముక్తికగుకర్మంబు జరుపు. దాన నీకు సద్గతికలుగు'నని యా
బ్రాహ్మణి కిట్లాజ్ఞాపించెను: 'సౌభాగ్యవతీ! నీవు శక్తివంచన
లేకుండ ద్రవ్యము వెచ్చించి యీబాఁపని యౌర్ధ్వదైహిక విధులు
నెఱపింపుము. దాననీకు బ్రహ్మహత్యా దోషంబువాసి శతాయు
స్సంపత్తిమీఱు తనయులుదయించి పెంపొందఁజాలుదురు. అష్ట
తీర్థస్నాన పూర్వకంబుగా నాతనిపేరిట నంత్యక్రియలుసేయించి
యేడుదినా లుదుంబరాభిషేచనంబు సేయుమని శ్రీగురుండు
తనకుఁగలలో నుద్బోధించినట్లయి యంతలో మేల్కాంచి చకిత

దృష్టిని దిక్కులుపరికించి కనులుమూసికొని జరిగినదానిని మరల మరల జ్ఞప్తికిం దెచ్చికొనఁజొచ్చె. అంతంబోయి గుర్వాజ్ఞానుసారిణియై యనుష్ఠింప మొదలిడిన బ్రహ్మహత్యాదోషంబువాసె. పిశాచంబు వీడిపోయె. అంత నొకనాఁటిరాత్రి తిరిగి యామెకు స్వప్నంబున శ్రీగురుం డగపడి రెండు నారికేళముల నామెచేత నుంచి, ‘అబలా! యింకవ్రతముఁ జాలించి పారణానంతరమున నీఫలంబులు భుజింపుము. దాన నిస్సంశయముగా నీసంతతి వృద్ధిఁ గను’ నని యనుగ్రహించె. అంతనాయింతి మేలుకొనఁగని నిజపతికి జరిగినదెల్ల నివేదించి యథాప్రోక్తంబుగాఁ బ్రవర్తించె. గురుప్రసాదంబున నామెకుఁ గ్రమముగా నిరువురుసుతులు జన్మించిరి. అతలిదండ్రులు వారిని మురిపెంబునం బెంచికొనుచు నానందవారాంనిధి నోలలాడుచుఁ గాలంబు పుచ్చుచుండిరి.

ఏడేండ్లకందు జ్యేష్ఠుని కుపనయన సంస్కారంబు జరుప సంభారములు సేకరించిరి. పెండ్లికుమారుం జేసి మఱునాఁట లగ్నమని సంబరపడుచుండ నాకస్మికముగా నారాత్రి వానికి ధనుర్వాతం బేర్పడి వానికాలుసేతులు కొంకరలువోయి వాఁడొకలెఱుంగక మూఁడుదినాలిటునటుం గొట్టుకొని తుదకు గతప్రాణుండయ్యె. వానితల్లి తననెత్తిమీఁదను గడుపునను జాతితో బాదుకొనుచు బహువిధములవిలపింపఁదొడఁగెను. వానిగుణవిశేషములు మఱిమఱి మదికిరాఁగా నవెల్లఁ జెప్పుకొనుచు నేడ్చియేడ్చి తుదకు మూర్ఛిల్లి నేలంగూలెను. కొంతవడికి మరలలేచి యాశవముపైఁబడి కౌఁగిలించుకొని పెద్దపెట్టున రోదనంబుసేయుచు మాయావేష్టితయయి యిట్లనఁదొడఁగె: ‘అయ్యో! నిన్నుఁజూచుకొని వెనుకటి దుఃఖాలు మఱచితిఁగదరా. కన్నతండ్రీ! నాకాదరు వౌదువనుకొంటినిరా. ఎక్కడికిఁబోయితివోయీ! నాయనా! పలుకవేమి? నీ మనస్సింత కఠినమై పోయెనా! ఎక్కడికయిన నాడుకోఁబోయినాఁడవా? బిడ్డా! పాలిత్తును రావోయీ. బాబూ! కోపమువచ్చెనా? రావా? అయ్యో! నీగుణములు మఱపుదగు

జాలితే? ఆవచ్చిన బ్రహ్మచారి యెవ్వండనుకొనుచున్నావో? ఆ రూపంబున సాక్షాత్కరించిన యాభక్తవత్సలుండగు త్రిమూర్త్యవతార భూతనృసింహ సరస్వతులే కాని యన్యులు కారుసుమ్మీ. తల్లీలా వివరణం బింకఁ గానన య్యెడు' నని సిద్ధుండు పలికెను.

జ్ఞానకాండము — ౨౧ దళము.

సిద్ధుండు వర్ణిస్వరూప నృసింహగురుబోధాక్రమం బిట్లెఱిం గించె. బిడ్డనిఁగోల్పోయి ఖిన్నురాలై యేడుచున్న యాయన్నన కుం డెన్నఁజూపవచ్చిన యన్నారసింహుఁడాయమను సంబోధించి యిట్లుబోధించె: 'మౌఢ్యంబున దుఃఖింపరాదు. క్షణభంగుర మగు నీసంసారంబునఁ జిరజీవియెవ్వండు? పుట్టువాఁడు గిట్టువాఁడు నెవ్వండు? ఈపుట్టున దెందులకో యోచింపవైతివే. మనకనుల కగపడు నీదేహములెల్ల బుద్బుదప్రాయములని యెఱుంగవా? కర్మవశమునఁ బాంచభౌతిక సంయోగమై యేర్పడిన యీతనువు తత్కర్మక్షయం బయినంతనే నాశంబుఁగనుచుండును. మాయా బంధంబునం జిక్కినవారీ పంచ భూతాత్మక దేహములే దార పుత్రాదులుగా భావించుచుండుట కేవలభ్రాంతిసుమ్ము. మాయా మయ సత్త్వరజస్తమో గుణంబులచే మనోవికారంబు లొదవు చుండును. దాన నేను నాదేహము నాభార్య నాబిడ్డ' లనికొను భ్రాంతి కలుగుచున్నది. సత్త్వప్రాబల్యమున దేవత్వమును రజః ప్రాచుర్యమున మర్త్యత్వమును దమోగుణప్రకటనంబున నధ మతయు జీవునికిఁ గర్మానుసారముగాఁ గలుగుచుండును. పురా కృత సుకృత ఫలంబైన సుఖంబును దుష్కృతవశమగు దుఃఖంబు నెవ్వనిదివాఁ డనుభవించి తీఱవలెను. తత్తద్గుణ వాసనానుగుణ ముగాఁ దదధీనములయిన యింద్రియములు వానివాని పను లవి సేయుచుండును. మాయాపాశబద్ధులగు జీవులు వానికిలోఁబడి సుఖదుఃఖంబులం గనుచుందురు. ఇట్లు సంసారమునం జిక్కిన యీ స్వకర్మ గుణోద్భవులగు జీవులు 'చేసికొన్నవారికిఁ జేసికొన్నంత'

యున్నట్లాయా సుఖదుఃఖానుభవములం గనుచుందురు. ఇఁకఁ గల్పకోట్యాయుః పరిమితిగల దేవతలైనను గర్మమనుభవించి తీఱవలసినదే. నరమాత్రులమాట చెప్పనేల? జీవులా దేహాధీనులు. దేహంబు కాలాధీనంబు కాఁగా దేహధారి నానా గుణకర్మవశగుండై ప్రవర్తిల్లుచున్నాఁడు. దేహధారికి షడ్వికారంబు లేర్పడు. ఇట్టిదేహమునకును వానిసంబంధము గలవానికిని నిలుకడ యెక్కడిది? లేదు గనుకనే వేత్తలగు విబుధులు తమకుఁ బుత్త్రిలుదయించునెడ నానందమునుగాని తన్మరణంబున విషాదంబునుగాని పొందరు. జీవుండవ్యక్తముగనే గర్భంబునఁ బ్రవేశించి పిదప వ్యక్తుండయ్యెం దుదకవ్యక్తతఁ గనును. దేహములు నీటిబుడగలవలె నస్థిరములు. ఎప్పుడు గర్భస్థమయ్యె నప్పుడె స్థైర్యంబుపోయె. కర్మానుబంధ ముండువఱకు సుఖదుఃఖఫలానుభూతి తప్పదు. తత్తదుపార్జిత కర్మఫలానుసారముగా నొకఁడు బాల్యముననె వేఱొకఁడు యౌవనమునను మఱొకఁడు కౌమారమునను మరణించును. మాయాపాశంబులం జిక్కిన మూఢులు మాతపితలయెడం బుత్త్రకళత్రాదుల యెడలం దమవారను భ్రాంతితో మెలంగుచుందురు. బాహ్యమునకుఁ బరిశుభ్రముగా నున్నట్లగపడినను లోపల మలమూత్ర మాంసాదియుతమై రేతోరక్తోద్భవంబగు తోలుబొమ్మ యెట్లు శుచియౌననుకోఁదగును? విధి నుదుటవ్రాసినరీతిని శుభాశుభంబు లెల్ల రనుభవించి తీఱవలసినదే యౌను. కాలకర్మంబులను జయింపఁ గలుగువారెవ్వరును లేరుగదా. ఇఁక నిట్టి యీదేహము నిత్యమనికొననా? అట్లని కొనుట కలలో దొరకిన పెన్నిధిని మెలఁకువం గన్న యైంద్రజాలిక కర్మంబులను నమ్మినచందమౌఁగదా. కాక జీవులకుండు సంబంధము నిత్యమనుకొందేనిఁ బూర్వజన్మమునం దీవునరజన్మమే యెత్తియున్న నెవ్వనికిఁ దల్లివో యేతనికి సతివో మఱి ముందు భవంబున నెవ్వరిదానవు కానుందువో చెప్పఁగలవా? లేదు. ఇఁక నీపాంచభౌతికమగు చర్మపుఁదిత్తిపై మమత్వము కల్పించుకొని

వృథాశోకంబునందనేల? ఇంక వీఁడు నీకొడుకనుకొనేల? ఇట్టేఁడు మరణించెనేయని భ్రమపెట్టుకొని యేడ్వనేల? శాస్త్రోక్త పద్ధతుల ననుసరించి యింకనైన నాశవంబును సంస్కారార్థ మిచ్చివేయు" మనియె.

ఆయపూర్వ బ్రహ్మచారి మహోపదేశంబును విన్న యాయన్నమిన్న యిట్లన్నది: "అయ్యా! మీ రెవ్వరో నాకుఁ బరమధర్మముం గఱపితిరి. కాని నామనమున కింక స్థైర్యంబు గలుగదయ్యెను. ఏమన మీరన్నట్లు ప్రారబ్ధమే ప్రమాణమగు నేని దైవారాధన మెందులకు? లోకంబున నేదియొకట్లేర్పడిన నట్లే యుండవలెనన్నఁ బరుసమంటినందువల్ల నినుము బంగారముకానేల? మున్నే దైవతము నెఱుంగని నేనాగురుపాదంబుల నాశ్రయించి నంత నాకభయప్రదానంబు చేసినవాఁడతఁ డిప్పుడు నన్ను పేక్షింపఁదగునా? జ్వరపీడితుఁడై పడియున్నవాని కౌషధమొసం గిన నది మేలుఁగూర్పదే? ప్రభువు తలఁచిన శరణాగతుఁడగు నాపన్నుని సంపన్నునొనర్పఁ జాలఁడా? నేనాశ్రయించినదో సాక్షాత్త్రిమూర్తియగు గురుమూర్తినయ్యె. వరమా పొందితి నయ్యె. అట్టిదానికి మార్పుండదని యాతని మాటలనునమ్మి చింతవీడియున్న నాయెడఁ దుదకాతండే విశ్వాసఘాతుకుండై నాకొంపఁదీసినాఁడే! అయ్యో! యెంత బుద్ధిమాలినదాననై యామునఁగొమ్మను బట్టుకొని వ్రేలాడుచుంటిని? ఏమయిన నేనాగురుమూర్తియెదుట నాయసువులన్నీడుదాన. ఈ దేహంబు నాతనికి సమర్పింపఁ బోవుచున్నాను. ఆతండు నన్నిట్లు మోస పుచ్చెననికూడ నందఱు నాతనింగూర్చి చెప్పికొనిరమ్మనవుడు నాయమ మనోగతంబెఱింగిన యావామనాకారుం డిట్లాపెకొక యుపాయంబును బోధించెను: "సరే, నీమనంబు దృఢమైన గురునిష్ఠా గరిష్ఠంబైయున్నది. నీవందినవరమునం జేసి పూర్ణాయువగు పుత్త్రునిఁ గంటివి. దైవయోగంబున వాఁడిపుడు మృతుండయ్యె. కావున

నీవేడ వరంబుఁగంటివాడఁ గృష్ణాపంచనదీ సంగమస్థలంబున నుదుంబర పరిసరంబునను శరీరత్యాగంబు కర్తవ్యంబనియె. అది విన్నంతనే యావిప్రాంగన 'యౌనా నట్లచేయుదాన' ననుచు నా శవముం దనకడుపునకుం గట్టుకొని యయ్యుదుంబర స్థానంబునకుం బోయి నరహరిపాదుకలం దనశిరంబును మొత్తిమొత్తి కొట్టుకొన్నదై రుధిరాభిషేచనంబుఁ గావించె.

పాపము, పుత్రశోకమును మించినది లేదు. అది కన్న తలిదండ్రులను క్షయరోగమువలెఁ దీర్చి పిప్పిసేయునుగదా. అప్పటికానాఁడు సూర్యాస్తమయము కానుండె. ఆమె వెంట వచ్చేటికితెంచిన బ్రాహ్మణు లప్పటికైన నామె శవసంస్కా-రంబున కంగీకరించునేమోయని విసువుకొలఁదిఁ దుదకిట్లనిరి: 'ఏమమ్మా! చీఁకటిపడుచున్నది. యీదిక్కుమాలిన యడవిలోఁ బడి మమ్ముఁగూడఁ జావుమందువా? యిప్పటికైన నాపీనుఁగు నవలఁబడవేయవే!' యన్నను వారికామె ప్రత్యుత్తరమిడదయ్యెను. శ్రీగురుపాదుకలంబడి పెద్దపెట్టున నేడ్చుచుండె. అపుడా వెంట వచ్చినవారెల్ల రిట్లనికొనిరి: 'పొద్దుగ్రుంకుచున్నది. ఈ మొండి దిప్పుడది విడుచునట్లు లేదు. ఈప్రాంతమందు దొంగలవలని భయముకొండు. మనమిఁక నిట మసలఁగూడదు. త్వరగా స్నానాలు చేసి యిండ్లకుఁబోయి యీరాత్రి తిండ్లు తినకుండఁ బడుండి రేపటియుదయ మిక్కడికిఁ దిరిగివత్తము. ఈరాత్రి యంతయు మేలుకొని గవులుగొట్టిన మీఁదటనైన విడువకయుండునా? అపుడాపైపని చూతము' అని శవజాగరణాం బొనర్ప నాయమ నట డించి పోయిరి. ఆమెకుఁ దోడామె పెనిమిటి మాత్రము కూరుచుండెను. ఒకజాము గడచె. రెండుజాములయ్యె. ముందు మూన్నాళ్లు బిడ్డనివ్యాధిభరంబునను బడపరిన్నాళ్లనుండి శవజాగరణంబునను నిద్రాహారములు లేక యేడ్చి యేడ్చి బడలికఁగన్న యాతలిదండ్రులా నిర్జనప్రదేశమునఁ గునుకువట్టెను. అపుడా

చానకు స్వప్నాన నొక్క దేదీప్యమాన మానికుంజ రాకారుండు కానవచ్చెను.

తే॥ జడలువ్రేలాడ నొడల భ ♦ స్మంబుగ్రాల
మెడను రుద్రాక్షమాలిక ♦ ల్గడలు కొనఁగ
నమరశూలంబు యొగదం ♦ డముఁ గరముల
జటికనంబడెఁ బులితోలు ♦ కటిఁగలాఁడు॥

ఆతండాపెకిట్లను: "ఏమమ్మా! నన్ను దూషించెదేల? నీబిడ్డనికి వచ్చిన భయమేమి? ఇదిగో చికిత్స చేయుచున్నాను. వాలోప్రదేశంబున మృతినందిన నిందుఁ బ్రాణవాయువు ననుసంధించి వీనిం బునరుజ్జీవితు నొనర్పఁగల" నన్నవాక్కులా తల్లికిఁ గలలో విన్నట్లయి మెలఁకువఁగని వెఱఁగుపడి దిగ్గున లేచి యిట్లను కొనును: "అయ్యో! యింకెక్కడి భ్రాంతి! చచ్చిన వాఁడింక బ్రదికివచ్చునా? లేదు. లేదు. మనసులో నేమనికొన్న నయ్యది కలలో నయినట్లుండునే కాని యిదియెల్లఁ గలలోనివార్త కాదా? ఆనృసింహలుండెక్కడ? నాయీవెఱ్ఱి భ్రాంతియెక్కడ? నాప్రారబ్ధమున కాయన యడ్డువడునా? నామూర్ఖ్యముకొలఁది నాగురువులు విశ్వాసఘాతుకులైరని కొనుటే కాని యదికల్ల" యనికొనుచు నాసవీడియుండ ముహూర్తమాత్రంబున నాకళేబరమంతట నుష్ణంబు వొడమెను. నాళ్లయందుం గీళ్లయందును జైతన్య మొదవెను. అల్లది కని శోకాకులచిత్తయా నాకామిని "యేమిది! యేదైన భూతం బాశించెనా?" యనికొనుచు విభీతచేతసయయి యాశవమ్ము నావలకుఁద్రోసెను. క్షణమాత్రంబున బాలుండు లేచి కూరుచుండి "అమ్మా! ఆఁకలియాచున్నది. త్వరగా నన్నముపెట్టు" మని యేడ్చుచు లేచి తనతల్లిదరికి వచ్చెను. ఆపె కయ్యెడ నత్యద్భుత స్తన్యస్రావ మొదవె. అపుడాపె తన బిడ్డని నొడిలోఁ గూర్చుండఁబెట్టుకొని చనుగుడిపెను. మొదట నాయమకు భయాశ్చర్యంబులు పెనఁగొంచు నొదవినను వాఁడు

పాలు శ్రీవిభుమీఁదట సంశయములెల్ల వీడెను. దాన నమం
దానంద కందళిత హృదయారవింద యగు నామందయాన తనభగ
వత్ప్రసాదితాపత్యంబునుగొని భర్తను దరిసి యాతని న్నిద్దుర
నుండి మేలుకొలిపి మెల్లఁగ నాతనికి జరిగినదెల్ల నివేదించి
బిడ్డనిఁజూపెను. వారానంద బాష్పంబులతో నాపునరుజ్జీవి
తార్భకుఁ గృతస్నానుం జేయుచుఁ గఱవుదీఱ ముద్దాడిరి. అంత
నాదంపతులు సపుత్త్రికులయి పోయి నదీజలంబులఁ గృతావగా
హులై యౌదుంబర ప్రదక్షిణ నమస్కారంబులొనర్చి భక్తిమీఱ
శమీపత్త్రపుష్పాదులతోఁ బూజించి నీరాజనంబిడి పుత్త్రభిక్షంబు
పెట్టిన నారసింహు నిట్టుల స్తుతిచేయఁ దొడఁగిరి:

దోదక. నీమహిమంబు గ ♦ ణింపఁ ద్రిమూర్తీ ।
ఏమొకొ పేర్మిటి ♦ నేలు హితార్తీ ।
ప్రేమ నుదుంబర ♦ వృక్షనివాసా ।
కామితమిత్తు జ ♦ గన్నుతభాసా ॥

తోటక. పరిపాలితభక్తకృ ♦ పాజలధీ ।
శరణీయఁడ నీవ య ♦ శః పరిధీ ।
నరసింహ క్షమింపుము ♦ సద్వరదా ।
గురుమూర్తి మదిన్నినుఁ ♦ గొల్తు సదా ॥

యని భావజ్ఞుండగు భావనామయు సద్భావంబునం
బ్రార్థించు తఱి నరుణోదయంబయ్యె. అయ్యెడఁ బూర్వసాయం
కాలము వారిని డించిపోయిన విప్రులూరినుండి శవదాహంబుఁ
గావింపవచ్చిరి. వారామృతబాలుం డిప్పుడు సజీవుఁడయి యుంటం
గని నివ్వెఱపడిరి. ఆబిడ్డని జననీజనకులు మహోత్సాహంబున
జరిగినదెల్ల వారికెఱింగించి యట భగవత్ప్రసాదంబు సేకరించి
పోవుదమనిన వారెల్ల రత్యానందంబున నట్లకావించిరి. మహి
మంబుఁ దెల్పు మొదలిడిన నింకెన్నియో గాథలుగలవు. అట
శ్రీగురుండు సుస్థిరుండై యుండును. తదారాధనంబున నచిరంబు

యిష్టాప్తి నిక్కువంబు. గొడ్రాండ్రకు బిడ్డలును నిఱుపేదలకు సంపదలును రోగులకారోగ్యంబు నబ్బు. అచ్చోట నపమృత్యు భయంబు లేదు. అంగహీనుండయినను గుష్ఠవ్యాధి బాధితుం డయినను భక్తితో శ్రీగురు పాదుకాభ్యర్చనం బొనర్చిన నదివోయి సువర్ణదేహం బేర్పడు. దాన మూకబధిరత్వాదులునడంగు. ఇవియవి యననేల? అది యఖిలపురుషార్థదంబను' మ్మని సిద్ధుండుబోధించె.

జ్ఞానకాండము — ౨౨ దశము.

నామధారకుం డాబోధనుం గొనియాడి శ్రీగురుండు గంధర్వ నగరంబుం జేరిన వెనుక నడచిన కథావిశేషంబులం దెల్పుఁడనపుడు సిద్ధయోగీంద్రుం డాతని ధన్యతనెంచుచు సాహ్లాదంబుగా నిట్లు చెప్పందొడంగె: 'భీమామరజాసంగమంబు ప్రయాగ కెనయైనది. అట ననిమిదితీర్థములుగలవు. వాని మహిమంబు ముందెఱింగింతు. భక్తోద్ధారకుండగు శ్రీగురుండు గుప్తరూపంబున నటనిలిచె. క్రమముగా నది వెల్లడియయ్యె. అది యెట్లనిన నాతండు సంగమ ప్రాంతారణ్యంబున వసించి యనుదినంబును మధ్యాహ్నవేళను భిక్షాటనంబొనర్ప గంధర్వపురంబున కేగుచుండె. ఆయూర నొకవంద బ్రాహ్మణాగారంబులుండె. అందొకవిప్రుండు నిఱు పేదయయియుండె. ఆతనిభార్య మహాపతివ్రత. వారికిఁ బంధ్య లేని యొకముదునలి గొడ్డుగేదెయుండె. ప్రతిదిన మాయూరిలోని కర్షకు లొక్కరొక్కరుగావచ్చి యావిప్రునివద్దనుండి యద్దాని నద్దెకుంగొనిపోయి దానిమక్కువకుఁ ద్రిప్పిమేసి యుప్పిపోయించుచుండెడివారు. ఇట్లాగేదెవల్ల నావిప్రుఁడు జీవించుచుండె. ఒకనాఁటి మధ్యాహ్నవేళను శ్రీగురుం డాపేదబాఁపని యింటికి భిక్షార్థమేగుచుండె. ఆయగ్రహారమందలి శ్రోత్రియద్విజులుగొంద ఱాతండు షడ్రసోపేత భోజనంబు లభింపఁదగిన తమయిండ్లకు రాక యీపాఁడుదరిద్రు నింటికేల పోవలసె' ననిరి.

ఆ. రాయబారిఁ గృష్ణు ♦ రారాజు విందుకై ।
పిలువఁ బోకయతఁడు ♦ విదురుఁజేరె ।

భక్తవత్సలుండవు ♦ రిక్తులు సాత్త్వికు ।
శ్రీమంతులుగాని ధనులు ♦ గతి కగుదురె ? ॥

అయిన నెవఁడు దయఁగన్న మాత్రముననే యుండనిల్లుఁ బండమంచము లేనివాని నుర్వీశ్వరుం జేయుటకు నెవ్వండు కోపించిన నెట్టి సంపదలైనఁ గనుమూసి తెఱచునంతలో నడఁచుటకును సమర్థుం డట్టియా మహాత్ముండు శ్రీమంతుల నరకు సేయునా ? తత్పదంబులంటఁ గనుమాత్రముననే బమ్మవ్రాసిన వ్రాతైన మార్పుఁగనునే ! ఇఁక నాతని బిరుదములెన్న నాతరమౌనే ? అట్టి యాతం డేతనియింట మెట్టినది యాతని సుకృతవిశేషంబునన యనికోవలసినదే.

ఒకనాఁడాగేదె నెవ్వరును దోలుకొనిపోలేదు. అయ్యది యింటనేయుండె. శ్రీగురుండు భిక్షార్థము వారియిలు సేరినదా నాఁడే. అది వైశాఖమాసము. మధ్యాహ్నవేళ యైనది. ఆపెదబాఁపఁడు యాయవారార్థము వెలుపలికేగి యుండెను. ఆయిల్లాలిని స్వామి భిక్షమిడుమని కోరఁగా నాయమ వెంటనే లోపలినుండివచ్చి భయ వినయావనత వదనయయి యిట్లను: 'యతీంద్రా ! మాయింటి వారు ప్రశస్తాహార పదార్థము లిప్పుడ కొనిరాఁబోయిరి. మీరొక్కింత సేపిటదయసేయుం' డని యొకపీట వేసె. శ్రీగురుండు మందస్మితవదనుండై యట్లకూర్చుండి యామెతో నిట్లనియె: 'అమ్మా ! భిక్షార్థము మాకిన్ని క్షీరము లొసంగరాదా? నీభర్తగా రెప్పుడో వత్తురందు వేల ? మాకు మీవాకిటనున్న గేదెపాలు చాలునే' యనెను. అందులకామె యిట్లు బదులువలికె: 'స్వామీ! యీగేదె ముదుసలిది. దీనికిఁ బండ్లు లేవు. ఇది యొక్కయీఁతయైన నీనినది కాదు. దీనిని ముక్కుఁద్రాడువోసి దున్నలతోఁ బాటు బరువులీడ్పించుచుందుము. ఆబాడిగవల్లనే మాజీవన' మనియె. అంత నయ్యతివరుం డామెతో 'నీవు మాతో నబద్ధాలాడక త్వరగా దాని పాలుపిదికి నాకిమ్మ'నియె. తదుక్తుల కాసాధ్వీమణి బదు లాడలేక పెద్దలయాజ్ఞ నుల్లంఘింపఁ దగదని యొకమానుముంతను

గొనిపోయి పాలుదీయఁ గూరుచుండెను. ఆగురూక్తుల విశ్వాస మునంచి పిదుకఁగా నైనక్షీరములు రెండుకడవలు నిండెను. ఆమె యా యపూర్వ వైచిత్ర్యంబున కద్భుతపడుచు నాదుగ్ధంబులను లోనికిఁ గొనిపోయి పొయ్యిమీఁదనిడి యించుక వెచ్చపఱచు చుండె. అంతలో స్వాములవారామెను వేగిరపెట్టి తత్క్షీరంబుం దెప్పించికొని గ్రోలితనిసి వారి కఖండ లక్ష్మీప్రాప్తి యగునట్లు దీవించి తాను సంగమస్థలంబునకు మఱలె. పిమ్మట యజమానుం డిలుసేరి నిజసతివల్ల జరిగినదెల్ల మహాశ్చర్యంబు గదుర నాకర్ణించి యాతండు నరమాత్రుండు గాఁడనియుఁ బరమపూరుషుండనియుఁ దెలిసికొఁగలిగె. అంతనాతండు గురుదర్శనమొనరింప సకళత్రం బుగా నేగి యథావిధిగా నర్చనంబొనరించి తదనుగ్రహంబువడసె. అంతనాదంపతులు శ్రీమత్తయుఁ బుత్త్రి పౌత్త్రసంపత్తియుం బొదల నిశ్చింతతోఁ గాలంబుఁ గడప గురువరంబంది నిజాగారం బునకు మఱలిరి. ఇట్లే గురుకృపాప్రసారం బెవ్వారిమెడంగలుగు నవ్వారి కష్టైశ్వర్యంబు లొనగూడ కుండెడినే? యనియె.

జ్ఞా న కాం డ ము — ఏక ద శ ము .

శిష్యుండవ్వలికథ తెల్పుమన సిద్ధుండిట్లు చెప్పుచున్నాఁడు: గురులీలం దెల్పెదవినుము. ఎల్లరెఱిఁగిన యా పేదబాఁపని ముదు సలి గొడ్డుగేదె గురుప్రసాదంబున దుగ్ధదాయిని యైన నాఁటి నుండి తన్మాహాత్మ్య ప్రకటనంబు కాఁదొడఁగెను. అదెట్లన్న యతివరులా విప్రాలయంబున మెట్టిన మఱునటి యుదయమే కృషీ వలు లద్దాని నద్దెకుంగొనిపోవచ్చిరి. వారికాపాఱుండు పాలిచ్చు గేదె నిఁకనీయను బొమ్మనెను. వారదికని యచ్చెరువడిరి. క్రమ ముగా నీవార్త చారులవల్ల భూపాలునికిం దెలియవచ్చె. అతం డారయఁ బరిసర సరిద్వర తటంబునంగల జటివల్లభు మహిమంబ యని వేద్యంబు కానయ్యె. అంత నయ్యవనీపతి చతురంగబల సమన్వితుండై సతీ సహితంబుగ నాతని సందర్శనంబొనర్ప నేగు దెంచె. అతండద్గురూత్తము నెదుట సాఁగిలఁబడి యనేక ప్రకా

రంబుల సంస్తుతించె. గురువరుఁ డానరపతితో నరణ్యంబున నేమూలనో బడియున్న తనతెరువునకు రానేమిటికని యడిగె. అందులకా భూజాని యిట్లు విన్నవించె: స్వామీ! మీరిట్లు వన స్థలిఁ జేరనేల? భక్తుల నుద్ధరింప భూమికిడిగ్గిన నారాయణులర కారే? మీయశంబు శ్రుతుల వేనోళ్లఁ జాటఁబడి యున్నదాయెను. జనతారకులరై యవతరించిన మీరీవనంబువీడి మా గాణగాపు రంబుఁ బావనంబొనర్పరే. అట మీరనుష్ఠానంబుఁ గావించికొ నొక మఠమేర్పఱతు. మీరటవసించి మమ్ముద్ధరింపవలయు'ననుచుఁ దచ్చరణంబులంటి వీడకుండెను. అపుడా శ్రీగురుండు కొలఁది కాలం బట్లు ప్రకటంబుగానుండి భక్తత్రాణంబుసేయఁ దగ్గదేయని కృతనిశ్చయుండై 'పేనితో,నీమనోరథంబుఁదీర్తునట్లుకాని' మ్మనియె. ఇట్లు గురువులు సెలవొసంగినంత సంతోషాక్రాంత స్వాంతుండగు నయ్యనంతాకాంతుం డాతనింగొనిపోయె.

సీ. కాహళంబులు మృదం • గ ములాదిగాఁగల్గు
 కమనీయ వాద్య ఘో • షములు ప్రబల
 నాగవాసముల మం • గళనృత్త గీతము
 లరమణీయనాగస్వ • రములు సెలఁగ
 చతురంతయానము • లైన్యనికానీకంబు
 గజతురగోష్ట్రాది • కములు సాగ
 వేదపారగులైన • విప్రోత్తములువెంట
 స్వస్తివాక్యంబులు • సదువు చుండ

తే. తేఁడు వింజామరముఁగొని • కూడనడవ
 వందులు త్రిమూర్తి బిరుదాళిఁ • బాడుచుండఁ
 బౌరకాంతలారతులతో • స్వాగతమిడ।
 బ్రహ్మరథమున గురుఁడు పు • రంబుసొచ్చె॥

ఇట్లు మహోత్సవంబున నాతం డానీతుండై తతిఁ దద్గ్రా
మంబునం బశ్చిమభాగంబునఁ బాడువెట్టఁబడిన పెక్కిండ్లనడుమ
నున్న యొక మహోన్నతాశ్వత్థంబు వాసంబుగాఁగల యొక
క్రూర బ్రహ్మరాక్షసుండు శ్రీగురూత్తముల దర్శనమయినంత
నటనుండి క్రన్నన డిగ్గివచ్చి తత్పాదంబులంటి యిట్లు ప్రార్థించెను:
'ఓ మహో కృపాళూ! నన్నుద్ధరింపుము. నినుఁ జూచినమాత్రమున
నాదోసఁగులెల్లఁ బాసె' ననవిని గురుండు నిజకరంబును దచ్ఛిరంబు
నం జేర్చె. అట్లు హస్తమస్తక సంయోగంబైనంతనే యాబ్రహ్మ
రక్షస్సునకు నరరూపంబొదవె. అంతనాతండు గురునానతిఁ గొని
సంగమంబునకుంజని యటస్నాతుండై దాన జ్ఞానసంపదనంది
ముక్తుండయ్యె. అది చూచినవారికెల్ల నద్భుతావహమయ్యె. దాన
నాతని యవతారతత్వంబు వారెల్లరకు వ్యక్తంబయ్యె. అంత శ్రీగురు
వుల కొఱకచ్చోట నేర్పఱుపఁబడిన మఠంబున వారు సుఖంబుం
డిరి. పార్థివేశ్వరుండును భక్తిమీఱఁ దద్గురువరులకు షోడశోప
చారంబులు గావించుచుండె. మఱియు ననుదినంబును గురుండు
సంగమ ప్రదేశంబునకు స్నానానుష్ఠానాదికంబుఁ దీర్చికొ నేగు
చుండ నృపతియు నిజభటానీక సహితుండై యనుసరించి వెంట
వచ్చువాఁడు. మధ్యాహ్నవేళ నాతండు మఠంబునకు మఱలు
తఱిఁ దాను ససైన్యంబుగా నెదురేగుచుండు. క్రమముగా నన్య
గ్రామవాసులకు నాతని మహిమంబు తెలియరాఁగాఁ గొందఱు
తద్దర్శనార్థమేగుదెంచుచుండెడివారు.

ఇట్లుండఁ గుమసీ గ్రామవాసి నృసింహభక్తుండొక తాపసి
త్రివిక్రమభారతి యనువాఁడీ యతి యానారూఢుండై పోవు
చుండునని విని యిట్లు నిందించె: 'ఈతఁడెవ్వఁడో దాంభికుఁడు.
తురీయంబుఁ గొన్నవాఁడేమి? పల్యంకికారూఢుండై చను టేమి?
ఇది యోగ్యమా?' యనియెనఁట. భక్తాధీనుండై యట్లొనర్చు
నీసర్వసాక్షి త్రివిక్రమభారతి తన్ను నిందించువాఁడని గ్రహింప

లేదా? నామధారకా! యింక నేమయ్యెనో చెప్పెద. సావధాన మతివై వినుమోయీ' యని సిద్ధుండు పలికె.

జ్ఞానకాండము — ౨౫ దశము.

శిష్య సంప్రశ్నంబున సిద్ధుం డవ్వలికథ యిట్లు నుడువం దొడంగె: 'బిడ్డా! వినుము. కుమసీవాసియగు త్రివిక్రమ భారతి తననుగూర్చి నిందావాక్యములం బల్కుచుండునని యావిశ్వసాక్షి యగు గురుండు నిజశిష్యుండౌ క్షితిపతికిం దెల్పి తామాగ్రామము నకుం బోవలయుననిరి. అది విని యానృపుం డపరిమితానందంబున శ్రీగురుం బుష్పమాలాలంకృతుం జేసి యాందోళికారూఢుం గావించి హ స్త్యశ్వాది పరిషవంబులు దంబుమీఱ నానావాదిత్ర గీతాదికంబులతోడ మహాసంభ్రమంబునం గుమసీగ్రామంబునకుం గొంపోయె. ఆలనాఁడా త్రివిక్రమభారతి నృసింహమానస పూజారతుండై కూరుచుండ నెంతసేపటికి నాతని చిత్తంబున స్థైర్యంబు చిక్కదయ్యె. అపుడాతండు తన మదిలో 'నృహరీ! నన్ను పేక్షించెదేల? నాతపంబెల్ల వృథయయ్యెనే' యని చింతిలి పునస్సమాహిత చిత్తుండౌనంతట నాతనికి నదీతీరస్థ నృహరి సందర్శనంబాదవె. ఇంక నయ్యతివరుం బరివేష్టించియున్న సేనానివహంబెల్ల నామానసార్చాపీఠ నాతనికి యతిసమూహంబుగా గోచరింప నాతండు విస్మితుండయ్యె. మున్ముందుగా నృసింహ సరస్వతులకు సాష్టాంగ దండప్రణామంబుసేసి యాతని యనుచర యతివర్గంబునం వానడఁకువసూప జ్యేష్ఠులెవ్వరో కనిష్ఠులెవ్వరో యెఱుంగరాక కేల్మోడ్చి యిట్లుపలికె: 'ఓహో స్వామీ! మీరు జగద్గురువులరు. బ్రహ్మ విష్ణు శివ స్వరూపులరు. మాయాజాలంబునం జిక్కువడియున్న నేను మీరూపంబుం దెలిసికోలేక యున్నాను. మీరు సర్వవ్యాపకులరౌ నారసింహులరు. ఈ చర్మ చక్షువులతో మిమ్ముంజూడఁజాల. మీరే దయచేసి సాక్షాత్క-

రింపవలయు. విశ్వతారకా! గురునాథా! చిరతపః ఫలంబుగ నన్నాదరింప మీరిట్లుదర్శనం బొసంగితిరిగాదే. నాయెడ ననుగ్రహించి మీ చిన్మయ స్వరూపంబు గుర్తింపఁ జేయరే' యని బత్తితో మ్రొక్కులిడియె. దాన సంతుష్టిఁగొన్న యగ్గురుండు త్రివిక్రమునకు భ్రాంతియుడిపి చతురంగసైన్య మధ్యస్థిత నిజ స్వరూపం బగపఱచి యాతనితో నిట్లు పల్కె: 'ఓయీ, ముండీ! దాంభికుండని నిత్యంబు నిందారూపంబున నెవ్వాని సంస్మరించుచున్నాఁడవో వాఁడే వీఁడు. అందుంగూర్చి నిన్నడుగవచ్చినాఁడు. నీవు మానసికోపచారంబుల నిత్యనృసింహార్చనం బొనరించువాఁడవని లోకంబునఁ బేర్మిఁగంటివి. కావున దాంభికుండన నెట్టివాఁడో వివరింపుమయ్యా, త్రివిక్రమా! నీచిత్తంబు త్రివిక్రమాయత్తంబ కావనాతండ నీకిది మదిని స్ఫురింపఁ జేయఁగలఁడౌ' యను తద్గురూక్తులు ములుకులవలెఁ దనచెవులం బడినంతనే యొడలు జల్లుమన గజగజ వణఁకుచుఁ జేతులు కట్టుకొని వంగి గద్గదస్వనంబుతో నిట్లు విన్నపంబుసేసె: 'సద్గురూత్తమా! నేనవిద్యలోఁ బడి కొట్టుకొనుచున్న మూఢుఁడను. తెలియక పొల్లులాడిన యీ మీపాదసేవకుని మన్నింప మీరె దిక్కు. ఓహో, త్రిమూర్తీ! మీరే మాయాప్రవర్తకులరయితిరి. నేనో, యజ్ఞానపటవేష్టితుండనై మాయాసముద్రంబున మునింగి యున్నవాఁడనైతిని. మోహంబు నాకనులఁ గప్పియుంట దివాంధప్రాయుండ నుమ్మా. జ్యోతిర్మయుం బరమపూరుషు నిన్నెఱుంగనైతి. ఎట్టకే నేఁటికి మీపాదంబులు సేవింప నాకులభించె. దేవరాజా! క్షమింపుము. క్షమింపుము.

తే. కర్మవశమున నీయవి ♦ ద్యోర్ములందు ।
నూఁగుచున్నాఁడఁ బరపార ♦ మొందలేక ।
జ్ఞాననౌకను జేర్చి నీ ♦ స్థానమునకు ।
నన్నుఁ గొనిపోవుమయ్య చి ♦ న్మయ! కృపాబ్ధి!

స్వామీ! భవదీయకటాక్ష వీక్షణంబొదవిన నెల్ల దొసఁగులు దుఃఖంబులుం బాయుఁగాదే? అద్ది కలికలుషాపహారకంబయి పరమార్థైక్య సంపాదకంబు కానానుట కబ్బురంబే? మున్ను శ్రీకృష్ణ భగవానుం డర్జునునకు విరాడ్రూపంబుఁ జూపెనని వింటిమి. అట్లే మీరు నేఁడు నాకగపఱచితిరి. మీమహిమం బపారము. భవాబ్ధి తారకులగు మీపాదంబు లిపుడు నాకు దొరకెఁగానఁ గృతార్థతఁగంటిని. అనాయాసంబుగాఁ జింతామణి లభింప నింకఁ జేదటికంబెక్కడిది?

తే. గంగసగరుల నుద్ధరిం ♦ పంగనట్లు।
విదురునింటికిఁ దానయి ♦ విష్ణుఁడట్లు।
యట్లనన్నిప్పుదరిఁ జేర్ప ♦ నాగతుఁడవు।
ధన్యతనుగంటి నీదుపా ♦ దంబులంటి।


అని త్రివిక్రమ భారతీయతి సాఁగిలఁబడినంతఁ గరుణామయుండగు శ్రీగురుం డాతని నాదరించి భ్రమాపనోదంబై ఖేదంబు వాసి పునరావృత్తి రహిత పరమకైవల్యపదం బొదవునట్లు వరప్రదానంబుసేసె. అంతఁ గనుమూసి తెఱచులోపల గురుండు ససైన్య రాజన్యుండై గంధర్వపురంబునం జేరె. నామధారకా! నరరూపంబుఁ దాల్చిన యీ త్రిమూర్తి మహాత్త్వం బింకేమి చెప్పుదు? అయ్యాది వేదశాస్త్ర పురాణ ప్రసిద్ధంబు. జనులిందు విశ్వాసముంచి గురుభజనంబుఁ గావించి తరించెదరుగావుత.

తే. నిర్మలామృత రుచిరపా ♦ నీయశాల।
జ్ఞానకాండాఖ్య మీగద ♦ జ్ఞానదంబు।
నఖిల పురుషార్థ దంబిద్ది ♦ యతిసులభము।
పూరుషోత్తమ సంప్రీతిఁ ♦ బొల్పుఁగాత.

శా॥ జ్ఞానంబబ్బు సరస్వతీ కథితము ♦ సద్గ్రంథము వ్యాసుదే,
వానందుల్ గురుసంహితాఖ్యమునుగీ ♦ ర్వాణంబునంబల్కఁ, బ్ర
హ్మానంద ప్రతిపాద్యమయ్యె నిటులే ♦ నాంధ్రీకరింపఁ, గురు
ధ్యానాప్తింబురుషోత్తమ ప్రియముగా ♦ స్వార్థంబు చేకూరఁగా

—♦ కం ద ము ♦—

శ్రీపాదులు, శ్రీదత్త శ్రీ । పాద నృసింహా
భిధులయి ♦ పరఁగి త్రిమూర్తుల్ ।
పోది యొనర్చినకథతగు ।
నాదెళ్లకు లీనదక్షి ♦
ణా మూర్తి
కృతిఁ ॥



శ్రీ మేధా దక్షిణామూర్తయే నమః.

శ్రీగురుదత్తసరస్వతీయము.

కం. అందుం బురుషోత్తములకు।
ముందు సరస్వతికి నిందు ♦ బుధనుత మూల
గ్రంథాజ వాసుదేవా।
నందసరస్వతికి దక్షి ♦ ణామూర్తి నతుల్.

కర్మకాండము — ౧దశము.

శ్రీ గురుకథా సుధాస్వాదనంబున జ్ఞానంబువడసిన నామధారకుండు సిద్ధయోగీంద్రుని కిట్లనియె: 'ఓహో గురుశిరోమణీ! మీకంటె సద్బోధకులు లేరని నామనోరూఢి. నరరూపంబున ధరపై నవతరించిన కృపాళుండగు నా సర్వేశ్వరుండు జ్ఞానులకు సాక్షాత్కరించు చుండుంగావునఁ ద్రివిక్రమునకు నిజరూపదర్శనం బొదవించెనని మీవల్ల గ్రహింపఁ గలిగితి. అవ్వలి వృత్తంబు మీరు నాయెడఁ గృపాయత్త చిత్తంబున ననుగ్రహింపఁ గోరువాఁడ' ననవుడు నాసిద్ధుండిట్లు చెప్పందొడంగె: 'శిష్య చూడామణీ! నీకుతూహలంబు నాకెంతయు సంతోషదాయకంబు. కాని యాగురులీలలెల్ల వివరింప నొందలిడిన నెంతకాలంబునకుం దఱుఁగవు. గ్రంథ విస్తరభీతిని దత్సారరూప కథాభాగంబులు మాత్రమిందు సంగ్రహించువాఁడను.

మున్నొకప్పుడు వైడూర్యనగరంబున నొక తురుష్కుఁడేలు చుండెఁ. వాఁడు బ్రహ్మద్వేషియై యుండెను. ఆకాలకఁ తన రాష్ట్రంబునంగల వేదవేదాంగ పారంగతులనెల్లఁ గట్టి తెప్పించి తనయెదుట మంత్రపఠనంబుసేసి యందలి యర్థంబు వివరింప

వలయునని నిర్బంధించుచుండె. అందుల కొడంబడనివారికి ధనాశయుం గొల్పుచుండెను. ఏమైనను శిష్టులు తామది నేరమైతిమనుచుండెడివారు. నికృష్టులు కొందఱుమాత్రము సంభావనకొఱకాశపడి యామ్లేచ్ఛునెదుట వేదార్థ వివరణమొనర్చుచుండిరి. వారివల్ల యజ్ఞకాండములోని యంశములు విన్నప్పుడా దుర్బుద్ధియా తురుష్కుండు సోమయాజులు తాము పశుహంతలయ్యు నొరుల హింసాకృత్యములంగూర్చి నిందింతురేల యని యజ్వలను నోటికి వచ్చినట్లెల్లఁ దిట్టుచుండువాఁడు. ఆచారధర్మంబులు స్వాత్మాభిమానంబులు నుడిగి తుచ్ఛమ్లేచ్ఛ ధనేచ్ఛంబడియున్న బడుగు బాఁపనయ్యల కామెఱమెచ్చులదాత చేతికందినదెల్ల నిచ్చుచుండెడివాఁడు. అది విని ధనలుబ్ధులగు పెఱవారుం జేరుచుండిరి. ఇట్లు క్రమక్రమముగా వేదశాస్త్రజ్ఞులుం గలిదూషితులయి దురాచారంబులకు లోనై మ్లేచ్ఛాధిపు మెచ్చుకొలునకై తమ తమ వైదుష్యమును దత్సభాంతరంబునం బ్రకాశింపఁజేసికొఁ జూచుచుండెడివారు.

ఇట్లుండ నొకనాఁడిర్వురు నిగమాగమజ్ఞులు విప్రులాతని దర్శనార్థమరుదెంచిరి. వారాత్మ ప్రకటనార్థమయి తమ త్రయీ పరిచయంబును షట్ఛాస్త్రవేత్తృతయుం దెల్పికొనుచు నిట్లనిరి: రాజా! విద్యావిషయమున మాకీభూవలయంబున నెవ్వరుసాటి రారు. మేము దిగ్దేశ రాజన్య సభాంతరాళంబు లంగల పండిత ప్రకాండుల డీకొన వెడలినారము. మీరాష్ట్రంబున మాతో వాదంబు సలుపఁజాలు విద్యావిశారదులున్నయెడ రావించి మీ సమ్ముఖమ్మున మమ్ము వారితోడ డీకొల్పుదురేని మా ప్రతిభా విశేషంబు మీకిప్పుడ తెల్లంబు గాఁగలదనిరి. తత్ప్రగల్భోక్తులాలకించిన స్వాభిమాని యా భూజాని నాఁటిమధ్యాహ్నమే సభ చేయింతునని నిజ పుటభేదనంబునంగల విద్వత్పటలంబుం బిలిపించి నూతనాగత వేదవిద్వరులతో వాదించి గెలుపొందఁ జాలువారికి వేయున్నూటపదాఱులు బహూకరింతునని పణంబు

వెళ్లెను. కాని వారెల్ల రైకకంఠ్యముగాఁ దద్విద్వన్మండప ద్వితయ శ్రేష్ఠ్యాభివర్ణనముఁ గావించి తాము వారితో న్యాయవాదం బొనర్చి వారిం బరాభూతులం గావింప దక్షులము కామనిరి. అంతనా యవనావనీశుం డవ్వారి నవ్వారిగా బహూకరించి వస్త్రాభరణా ద్యలంకృతులర్పించి యేనుఁగు నెక్కించి బహువిధవాద్య పరిఘవంబుల డంబుమీఱ నూరేగ నేర్పఱచె. మఱియు వారి కగ్రహారంబులిచ్చి వాఁటినుండి యొరులం జేరనీయక వారివల్లనే తాను వేదార్థముం దెలిసికొనుచుండె. అట్లా బుధద్వితయము తామందు గౌరవాతిరేకంబులవల్ల గర్వోద్రేకంబున మత్తగజంబులట్లు మిన్నుమన్నుఁగానక తామే ప్రభువులమనుకొనుచుఁ దదాష్ట్రంబునంగల బ్రాహ్మణులసందఱి నిచ్చవచ్చినట్లెల్ల దూషించుచుండెడివారు. ఒకనాఁడు వారు భూనాథునకిట్లనిరి: ‘మహీపాలా! మామనీషావిశేషంబు లోకవిశ్రుతంబౌట నెవ్వరు మాతో వివాదమునకుఁ దలపడకున్నారు. మాకో, ‘విద్యావివాదాయ’ యనున ట్లదిలేమిని మాచేయు పరిశ్రమమెల్ల వృథయనిపించుచున్నది. ఎటనేని నైయాయికులతో వివాదంబు సలుపవలెనన్న కుతూహలము మాకు మెండగుచున్నది. మీ సెలవైన దేశసంచారంబుసేసి యీచతురబ్ధిపరీత భూవలయంబున నేభాగంబుననైన మాతో వాదంబుసేయవచ్చు తార్కికులున్న వారితో వాదించి గాని లేకేని దిగ్విజయంబుసేసినట్లు జయపతాకనిలిపికాని ‘యనామికా సార్థవతీ బభూవ’ యనిపించుకొని రావలెనని కోరువార’ మనిరి. ఱేఁడును విప్రపరాభవంబ కర్తవ్యంబనుచు నందుల కంగీకరించి వారలఁబంపెను.

అంత వారుభయులు సవారులమీఁద వెడలి యూరూరఁ దిరిగి జయపత్త్రంబులం గొనుచుండిరి. వారియెదుట నిలువ నేరిక సామర్థ్యంబు లేకయుండె. అట్లు జయధ్వానంబులతోఁ బర్యటనంబుఁ గావించుచు నొక్కట వారు దక్షిణదిక్కునంగల కుమాసి గ్రామంబుం జేరిరి. ఆయూరఁ ద్రివిక్రముండు వేదశాస్త్రవేత్త

యని విఖ్యాతినొందియుంట నాతని డాయఁబోయి వారిట్లనిరి: 'ఏమయ్యా! నీవు త్రివేదజ్ఞుండ వేనిఁ జేతనైన మా తో వాదింప రమ్ము. లేదా జయపత్త్రింబు మాకొసంగవలయు' ననిరి. అందులకుఁ ద్రివిక్రమభారతి యిట్లుబదులిడెను: అయ్యలారా! నాకే వేదమునురాదు వేదశాస్త్రవేత్తనే నైయున్న నీమూలఁబడి యుందునా? మీవలెనే రాజపూజితుఁడనై భోగంబు లనుభవించుచుండనా? అన్నియు నుడిగి యీావనప్రాంతంబున ముక్కుమూసికొని కాలక్షేపము చేయుచున్న భిక్షువను. నాకెందు నభిమానము లేదు. ఇట్టి నన్ను మీరు జయించితిరనియేమి? లేదనియేమి? 'పిచ్చుకమీఁద బ్రహ్మాస్త్ర' మన్న ట్లీమూలనున్న ముదుకనితోడ నా మీవంటి విద్వద్వృషభులు వాదింపవలసిన?' దనియెను. అందులకు వారిట్లందురు: 'మమ్ము జయింపఁగలవా రెవరు? మాతో వాదంబునకు సంసిద్ధులు కాఁదగ్గవారని యీభూమండలంబున నింతవఱకు నెవ్వరిం గనివిని యుండమైతిమి. తుదకు మాకించుమించగు విద్యాపరిశ్రమ మొనర్చినవారును లేరైరి. కావుననే యిట్లు లెక్కలేనన్ని జయపత్త్రముల నందివచ్చినారము. ఇట్లే నీవు నొక్కటి వ్రాసియిమ్ము. కాదందువా వాదంబునకు డిగ్గితీఱవలయు' ననిరి. ఇంక నయ్యతి యెన్నివిధాల సౌమ్యముగాఁ జెప్పి యంపివేయఁ జూచినను వారు పట్టిన పట్టు వీడనైరి. అపుడు త్రివిక్రమభారతి తనలో నిట్లనుకొనియె: 'వీరికి గర్వము తలకెక్కియున్నది. క్రిందను మీఁదను గానకయున్నారు. సాటిబ్రాహ్మణుల నందఱ సి[illegible]వచ్చినట్లు దూషించుచున్నారు. ఇందులకుఁ దగు ప్రాయశ్చిత్తము జరుగవలయు. ఆదికావింప మనగురువులే దక్షులు. కావున వీరి నెట్లయిన వారిదరికిఁ గొంపోవుదు' ననికొని వారితో నిట్లుపలికె: "సుధీమణులారా! మీరు నావెంట గంధర్వపురంబునకు దయసేయుఁడు. అచ్చోట మాగురువర్యులు గలరు. వారి యనుజ్ఞఁగొని మీరు కోరినమైఁ బ్రవర్తింప నిశ్చయించుకొంటి" ననుచుఁ దాను పాదచారియై గంధర్వపురంబునకుఁ ద్రోవఁబట్టె.

జయపత్త్రార్థులు వరయానోపవిష్టులై యాతని ననుసరింపఁ దొడఁ గిరి. ఆహా! ఆగర్వాంధులు తమకు దాన నాయుఃక్షీణమగు నని యెుంతైన గ్రహింపలేక పోయిరే. అట్లా విద్వన్మత్తేభములను త్రివిక్రముండు భీమాతీరస్థిత శ్రీగురుసింహాము నెదుటికిం గొం పోయి "ఓహో కృపాంభోనిధీ! భవాబ్ధితారకా! భక్తవత్సలా! మిమ్ముఁ బరమేశ్వరులనుగా గుర్తింపఁ జాలనివారి కధోగతి యగుంగాని మీపాదసేవకునకుఁ గొదవయే?" యనచు సానంద బాష్పాతుండును రోమాంచయుక్త దేహుండును రుద్ధకంఠుండునై తచ్చరణాంబుజాతంబుల సన్నిధిని సాష్టాంగ దండప్రణామంబు సేసె. అయ్యెడ గురుండాతనిఁ గృపాలోకంబున దరిఁజేర్చి యపుడచటికి రాఁగతంబేమని పృచ్ఛచేసె. అంతఁ ద్రివిక్రముండు కేల్జోడించి యిట్లు విన్నవించె: "స్వామీ! నావెంట వచ్చి యున్న విప్రులు విద్యామదోన్మత్తులు. వారందఱపై వాదాలకుఁ గాలుదువ్వువారు. తాము వేదచతుష్టయంబునను మీమాంసాది కంబునం బ్రవీణతఁ గన్నారమని విఱ్ఱవీఁగు చున్నారు. వార[illegible] లైనఁ దమతో వాదింపుమండ్రు. లేదా జయపత్త్రింబులొసం గుమండ్రు. నాతెరవునకు రావలదు. మీత్రోవను మీరు పొండని నేనెన్నివిధాలం జెప్పినను వినరైరి. గురూత్తములరు భవద్వా క్యంబు లెట్లయిన బలవత్తరంబులు గదా యని వీరిం దమసన్ని ధికిఁ గొనివచ్చితి" నని మనవిచేసెను.

ఆగురుండది యాలకించి హసన్ముఖుండై వారి దెసఁగని యిట్లులనియె: "భూసురులారా! మీరిట్లేల వెడలితిరి? వాదాల వల్లఁ బ్రయోజనమేమి? తోడి విప్రులం బరాభవించిన మాత్రాన మీ కందు లాభమేమి? యతులమగు మాకు జయాపజయంబు లతోఁ బనిలేదు. మేము జయమువలన గర్వమునుగాని, యపజయంబున లాఘవంబునుగాని పాటింపము. ఇట్టి సన్యాసుల మగు మమ్ము మీరు జయించిన మీరందఁగల్గు పురుషార్థమేముం డెడి?" ననియె. అందులకా జగీషువు లిట్టుల బదులు పలికిరి:

ఉ॥ పండిత సార్వభౌములము ♦ పల్లెలు వేసితి మెల్ల వేదము
ల్దండిగ శాస్త్రషట్కమును ♦ దద్దయు మించి పఠించినార ము
ద్దండ బుధాళికిన్ముఖపి ♦ ధానముగాఁగ నరేట్సభాంతరా
ఖండజయంబుఁ గాంచిన జ ♦ గన్నుత కీర్తులమేము భిక్షుకా!

శా॥ దిగ్దేశంబుల సంచరించితిమి ధా ♦ త్రిన్వేద విద్యార్థుల
వ్వాగ్ధాటిం బచరించువారలెవరు ♦ న్వాదింపరారైరి స
మ్యగ్ధీపాటవమున్నవాద మొనరిం ♦ పవ్రిందు లేదేని మీ
ముగ్ధత్వంబును దెల్పుపత్త్రిమిడి పం ♦ పుండయ్య పెక్కేటికిఁ.

పండితుల మనుకొను కొమ్ములుదిరిగిన వారెల్లరు మా యెదుట నిలువఁజాలక విముఖులై తమ యోటమిం దెల్పు పత్త్రింబులిచ్చి యంపిరిదిగో చూడరాదా? అశ్లే త్రివిక్రముండుం దానొక్కటి యిచ్చి యంపక మమ్మిచ్చోటికిఁ గొనివచ్చినాఁడు. మీయుభయులలో నేయొక్కరికింగాని పాండిత్యాభిమానమున్న నిప్పుడా నిగమాగమాదికంబులం దెందైన వాక్యార్థంబుఁగావింప సంసిద్ధులమనిరి. అయ్యఖర్వ గర్వ ధూర్వహోక్తులు శ్రీగురూత్తములు చిఱునగవుతో నాలకించి యింక వారికిట్లు హితంబుసెప్పఁ దొడఁగిరి:

తే॥ బలి మొఱంగరె యడఁగెఁ గ ♦ ర్వంబువల్ల
బాణుఁడీలిగె దాన రా ♦ వణుఁడుమడిసె
దైత్యులందఱకుం గీడు ♦ దానవయ్యె
నెంతఘనులును గానఁ గ ♦ ర్వింపఁదగదు॥

ఇంతకు బ్రహ్మాదులకలవిగాని వేదపారంగతత్వ మెవ్వరికింక సాధ్యమగును? వేదము లనంతములయి యుండఁగా నెల్ల వేదంబులు పల్లెలు వేసితిమని చెప్పికొనుట కల్లగాదె? నామాట విందురేని యింకనైనఁ బ్రగల్భములు మానుఁ" డనిరి. అంతనా యహంయువులు తోఁకలఁదొ్రక్కిన త్రాఁచులవలె లేచుచుఁ జాలుఁజాలు. మమ్మెఱుంగక మా యెదుట నింకవదరకుము.

ముమ్మాటికిని మేము సాంగవేదజ్ఞులమే. మాకంటె వేత్తలీధరావలయంబున మున్నుండియుండరు. ఇపుడు లేరు. ముందుండఁబో" రనుచు నాత్మస్తుతి బరనిందారూప ప్రసంగములింక సాగించిరి. శ్రీగురువుల యంతరమును తమస్థితియు గుర్తింపఁజాలని వీరికిఁ దుదకేమి గతి యయ్యెనో ముందు నుడివెద" నని సిద్ధుండు నామధారకున కనియె.

కర్మకాండము — ౨దళము.

నామధారకుం డాపొగరుఁబోతుల గురుఁడెట్లు పరాభూతులఁగావించె వైళంబ సెలవీయరేయన సిద్ధుండిట్లు నుడివెను: "ఓయీ! వినుము. శ్రీగురుం డామూఢుల నిట్టుల మందలించె: "అర్భకులారా! నిర్భయముగా నట్లనుట కేవల సాహసముసుండి. అపారములగు సూక్తులెల్లఁగించిద్యుక్తిమాత్ర సాధ్యంబులనికోలు వట్టి భ్రాంతి. చిరజీవులగు పూర్వమహర్షులే వేదాంతగాములు కాజైరి. పాఁజదువులతుద యాచదువుల ముదుకంటె ఱెయుంగండయ్యెనే. నారాయణుండో బాదరాయణుండై యాధరాతలంబున మున్నవతరించి వేదవిభాగంబుసేసి తత్సారంబుఁ బురాణేతిహాస రూపంబుల లోకవిదితంబుఁగావించి వ్యాసాభిధాన విఖ్యాతుండు కానయ్యెఁగాని యాతండుమాత్రము సంపూర్ణంబుగా వివరింపఁజాలె ననికొంటిరా? పైలుండును వైశంపాయనుండును జైమినియు సుమంతుండు ననునలువురు శిష్యులు వేదవ్యాసులతోడ వేదంబుపఠింపఁజేరి కల్పాంతంబునకైన నాకరాక్రరౌక్కాక వేదంబునకును దరిఁగానరైరే. ఇఁక నల్పాయువులు మీరేడ! చతుర్వేదపారగులమైతి మనుకొనుటేడ! చెప్పెద వినుండు.

మున్ను బ్రహ్మకల్పత్రయజీవియా భరద్వాజుండు బ్రహ్మచర్య దీక్షంగొని వేదంబులెల్ల నభ్యసింపవలెనని దృఢసంకల్పుండై యట్లు గావించుచుండెను. అయ్యవి పూర్తికాదు నాతండింక నాయువుకొఱకు విధాతృవరంబందఁ దపంబుసేసె. కొంతకాలము

నకుఁ జతురాననుండు సాక్షాత్కరించి 'యేమికోరెద?' వనిన. అయ్యజుని భరద్వాజుం డఖిలాగమాధ్యయనంబుఁ గావించుటకుఁ దగు నాయుస్సంపద యొసంగుమనుచుఁ దదంఘ్రులకు మ్రొక్కెను. ఆచదువులవేల్పాతనికిట్లనెను: 'ఓయీ! యింత దుస్సాధ్యవరం బడిగితేల? శక్తియున్నఁ బఠించుట యుక్తమే కాని యమితంబు లగు శ్రుతులెల్ల గ్రహింపనీకెట్లు వలనుపడును? పోనిమ్ము. చెప్పఁగల ననుటకైన నన్నియు నాకుమాత్రము గోచరములా? సావధాన మతింగను' మనుచుఁ బెద్దకొండలంత యెత్తుగాఁ జేరి యున్న జ్యోతిర్మయ వేదరాశిత్రితయంబు బగళించెను. అయ్యవి ధిక్కృతార్కమండలంబులై యాతనికనుల మిఱుమిట్లుగొలిపె. అవికని వెఱఁగుపడిన యమ్ముని తనలో నిట్లనుకొనును: 'అహో! బ్రహ్మచర్యమున నిక్కడికి మూడు కల్పంబులు గడపితి. ఇంత కాలము పఠించిన వేదభాగముచూడ నత్యల్పమేయాయె. ఈలెక్క నెన్నికోట్ల కల్పాలకైన నీవేదాలు పూర్తిగాఁగలవా? ఇఁక వేదపూర్తి చేసికోఁగల్గుదు నన్నయాస వీడవలసినదే. కాని యోపినంతవఱకింకేకొంతయైన గ్రహింత'మనికొని, 'అబ్జాసనా! శరణాగతత్రాతవాట బహువేదపఠనావకాశమాత్రమైన నొసం గుము. ఇఁక మీచిత్తము నాప్రాప్తము నెట్లున్నదో' యని దీనం బుగా వర్ణించిన యధ్యయనాభిలాషి యెడఁ బ్రసన్నుండైన స్రష్ట ముష్టిత్రయపరిమిత వేదదానంబుసేసి 'యది యాలపించి కొను దనుక మను' మనియె. అంత సంతుష్టిఁగొన్న భరద్వాజుండందలి త్రయీమంత్రజాలంబును విభజించుకొని క్రమముగాఁ బఠింపఁ దొడఁగెను. ఏమిచెప్పుదు! ఆమూఁడు గుప్పిళ్ల వేదమే యిప్ప టికి నాతండు తుదిముట్టఁ జదువలేకయున్నాఁడు. ఒరులమాట చెప్పనేల? కొంచెమోపికపట్టి విందురేనద్ది యింకను వివరింతును.

సర్వైకవేదపాఠంబున మహాప్రయాస కావునను నాల్గు శాఖలుగా విభజింపఁబడియెను వ్యాసుండు తనశిష్యులఁ బల కొక భాగమున యథాశక్తి గ్రహించెదరుగావుతమనియె. అంద

గ్రేసరుఁడు పైలుఁడు. వానిని ధ్యానపూర్వకంబుగ ఋగ్వేదముఁ బఠింపుమనియె. ఆతండును దనగురువులకెఱఁగి ఋక్కుల లక్షణంబును ధ్యానంబునందలి భేదంబులం దెలిపిన శక్తికొలఁది భక్తి మీఱ ధర్మానుసారినై పఠింతునని బదులువలికె. అంత వ్యాస మహర్షి తద్ధ్యానవిధానంబును వర్ణాకృతిరూపశాఖలం జెప్పెద విను' మని యిట్లు బోధింపఁజొచ్చె: 'ఋగ్వేదమున కుపవేద మాయుర్వేదము. గోత్రమాత్రేయము. దేవత బ్రహ్మ. ఛందస్సు గాయత్రి. వర్ణ మెఱుపు. కనులజ్జాత పత్త్రాయతములు. కంఠము సువిభక్తము. రమారమి రెండుమూరలు పొడవు. మెలితిరిగిన మీసలుంగేశము లొప్పు రూపం బెసంగు. కావున సమాహిత చిత్తుండవై నీహృదయఫలకమున నట్టిరూపమునం బ్రకాశించు ఋగ్వేదపూరుషు ననుసంధింపుము. ఇఁక నందలి భేదంబు లెవ్వి యనినఁ జర్చ శ్రావకముఁ జర్చకము శ్రవణీయపారముఁ గ్రమ పారము జట రథక్రమము దండక్రమమునను నవి. తత్క్రమం బునఁ బారాయణం బొనర్చినఁ బుణ్యఫలంబు చేకుఱు. ఇంక నం దాశ్వలాయనీ సాంఖ్యాయనీ శాకలా బాష్కలా మాండూ కేయాఖ్యము లైదుశాఖలు గలవని వ్యాసులు పైలున కవెల్లఁ దెల్లంబు సేసి రేకాని యొరుల కెఱుకపడునే? ఇఁక నీపిదపకాల మున నేమి నాల్గువేదము లొక్కండ పఠింపఁగలుగు టేమి? సాక్షా న్నారాయణుం డావ్యాసుండొక్కండు దక్క నష్టవికృతి సహితం బుగ సలక్షణంబుగ నీయొక్క శాఖనైన నేర్చినవాఁ డీభూతలం బునం బేర్కొన వేఱొక్కండు గలండే? అది యటుండె.

ఇంక నాతండు వైశంపాయనునకు యజుర్వేద స్వరూపం బిట్లెఱింగించె: 'ఉపవేదము ధనురాఖ్యము. గోత్రము భారద్వా జము. దేవత రుద్రుండు. ఛందస్సు త్రిష్టుప్సంజ్ఞకము. యజుస్సు కృశదీర్ఘముం గరధృత కపాలంబునై సుమనోహరంబులగు తామర తేకులవంటి సువర్ణాక్షరములతో సుమారైదుమూరల పొడవున నుండు తామ్రవిగ్రహంబుగా ధ్యానించునది. భేదము లెనుబదాఱు

అందుఁ జరకములు నాహ్వారకములుఁ గఠములుఁ బ్రాచ్య కఠములుఁ గపిష్ఠలములు శారాయణీయములు వారాయణీయ ములు వార్తాన్తవేయములు శ్వేతతరములు మైత్రాయణీయ ములు నని పదిభేదములు ప్రఖ్యాతములు. ఇందు మైత్రాయణీయ మ్ములందు మఱియేడంతర్భాగములు గలవవి మానవములు దుందుభములు నైకేయములు వారాహములు హారిద్రవేయ కంబులు శ్యామంబులును శ్యామాయణీయంబులు ననునవి. ఇంక వాజసనేయాఖ్య విశ్రుతంబు లష్టాదశ భేదయుతములు. అవివాజసనేయబౌధేయ జాబాల కాణ్వ మాధ్యందిన శాపేయ తాపనీయ కాపాల పౌండ్ర వత్సావటుక పరమావటుక పారాశర్య వైనేయ వైధేయౌఘేయ గాలవ బైజవ కాత్యాయనే యాఖ్యా కములు. తైత్తిరీయభేదంబు లౌఖ్యకాండికేయము లనునవి రెండు మాత్రమే. అందలి కాండికేయములు పంచవిధములు. అందా పస్తంబోదితశాఖ వ్యాప్తిఁగన్నది. అది సర్వయజ్ఞంబులందును విస్తారముగాఁ బ్రశంసనొందునది. ఇంక బౌధాయనీ సత్యాషాఢీ హిరణ్యకేశ్యౌఖేయములను వానితో నైదు భేదాలందినది. మఱియుఁ బ్రతిపదము ననుపదము ఛందస్సు భాష ధర్మము మీ మాంస న్యాయముఁ దర్కంబునను నెనిమిదియు వీనికుపాంగంబులు శిక్ష కల్పము వ్యాకరణము నిరుక్తము ఛందస్సు జ్యోతిషము నను నవి షడంగములు. ఇట్లు వేదరాశికి శాఖోపశాఖలుగా వివరింపఁ బడినదెల్ల మందమతులకుఁ దదర్థావబోధన సాధకంబౌటకేయని యెఱుంగున'దనియె. అదివిని వైశంపాయనుండు బాదరాయణు సవినయంబుగా నిట్లులడిగె: 'స్వామీ! తాము యజుర్వేదము శాఖాభేదక్రమంబున నైనవిస్తారము కృపమీఱ సెలవిచ్చితిరి. ఇం తకు మూలంబెయ్యది యని సందియము వొడమెడింగాన దయ చేసి నివారింపుఁ'డనియె. అంత నాతండిట్లు బోధచేసె: 'శిష్యా! నీవట్లడుగఁదగినదే. చెప్పెద. వినుము. ఋషులు యజుర్మూలంబు మంత్రబ్రాహ్మణ సంహిత యని తెలిపియున్నారు. తత్కాండాం

తర్గతం బారణ్యకంబు యజ్ఞాదికర్మంబుల కుపయుక్తం" బని వైశంపాయనునకుఁ బారాశర్యుండు యజుర్వేదంబు సవిస్తరం బుగాఁ గఱపెను.

వింటిరా విప్రులారా! ఆవ్యాసమహాముని యంత జైమినింబిలిచి సామవేదంబుంగూర్చి యిట్లుపన్యసింపఁజొచ్చె: "ఉపవేదము గాంధర్వాఖ్యము. దేవతవిష్ణువు. జగతీచ్ఛందస్సు. కాశ్యపగోత్రము. మెడలోఁ బూలదండ మొలనుదెల్లని బట్టయుంగలిగిన చర్మదండధారి. శమదమాది సంపత్తులుగలిగిన విశుచి. సొన్న వన్నె కన్నుఁగవ. ఆఱుమూరల పొడవుగల తెల్లని దేహమును గలిగినది సామము. ఇద్దానికి వేయి శాఖలుగలవు. వానిని నారాయణుండుదక్కఁ దక్కంగలవారెవ్వ రెఱుంగుదురు? అందేడు భేదాలు చెప్పెదవినుము. అయ్యవి యాసురాయణీయ వార్తాన్తవేయ వాసురాయణీయ ప్రాంజలిబుగ్విధాన ప్రాచీనయోగ్య జ్ఞానయోగ్యాఖ్యములు. ఇంక రాణాయనీయ శాట్యాయనీయ శాట్య ముద్గల ఖల్వాల మహాఖల్వాల లాంగల కౌథుమ గౌతమ జైమినీయ సంజ్ఞకములు మున్నగువానిం జేర్చిన మొదలిడిన నంతులే' దని వ్యాస ప్రోక్తము తెన్నెనిఁ దెలిపిరి.

శ్రీగురులు తుదకిట్లనిరి: "అయ్యా! సామవేదంబెల్ల నవ్వాని కబ్బె? ఓయిపిచ్చివాండ్రారా! మీరు త్రయీపారగులమని చెప్పుకొన్నంత మాత్రమున నౌదురా? చెప్పెదవినుఁడు. సుమంతున కథర్వానివర్యుం డథర్వవేద విషయం బెట్లు బోధించెనందురేని దానికుపవేద మస్త్రరూపముసుండు. వైజానగోత్రము. ఇంద్రదేవతాకము. త్రిష్టుప్ఛందస్సు. తీక్ష్ణాకృతియుం గృష్ణవర్ణమును గల కామరూపుఁడు. క్షుద్రకర్మాచరణనిరతుఁడు. స్వభార్యయందు సంతుష్టి నందువాఁడు. ఏడుమూరల పొడవుగల రూపముగా మనమున నిల్పుము. ఇఁకఁ దద్భేదంబు లన్ననో పైప్పల దాన్త ప్రౌతౌత బ్రహ్మ దావల శౌనకీయ దేవర్షి చరణ విద్యాభిధాన

సమన్వితములు. ఇంక విధానకల్ప నక్షత్రకల్ప సంహితాకల్ప శాంతికల్ప విధివిధానకల్పములను పేరులుగల వైదుగలవు.

ఇట్లా పురాణవిధాత బోధించిన యంశములకు మితములేదు. అవెల్ల గ్రహింపఁదగిన యోగ్యతగల వర్ణాశ్రిమాచార రతులుం బెక్కురయ్యెడ భారతావని నుండెడివారు. కావున వేదములు నిలువఁజాలె. ఈకలి యుగముననో బ్రాహ్మణులు తమవిహిత కర్మంబులుడిగి భ్రష్టులౌచున్నారు. దాన శ్రుతులును ఖలములగు చున్నవి. కర్మదూరులయి ధర్మబాహ్యంబుగ మ్లేచ్ఛులదరి వేద పాఠంబుఁగావించు మందబుద్ధుల వాక్కులందు మంత్రిసత్త్వం బెట్లుండును? పూర్వమో బ్రాహ్మణులందు దేవత్వమును మహాత్త్వము నుండెడిది. కావుననే వారిని భూసురులని పిలువందగిన సర్వమాన్య పదమొందఁ గలిగిరి. భూపాలురుం దత్పదసేవకులయి యుండెడివారు. ఎంతధన మిత్తుమన్నను వారికి లెక్కలేకుండెడిది. వారైహిక భోగాలందు నిస్పృహులై వెలయుచుండిరి. తదభ్యస్త వేదమంత్రబలంబున మూర్తిత్రియంబు తదధీనం బయ్యెడిది. ఇంద్రాదులో వారికి వెఱచి వారిపనుపులు నెఱపఁ జేతులుకట్టుకొని నిలిచెడివారు. వారినోటిమాటయన్నఁ గల్పకమో కామధేనువో యన్నట్లు పరిగణింపఁ బడెడిది. మంత్రిసత్త్వంబున వారు తృణమే మేరువుగను మేరువుం దృణముగ మార్చివేయఁ గలిగెడివారు. అట్టి వేదమూర్తుల నావిష్ణుమూర్తియే సమర్చించువాఁడు. కావుననే,

'తే. అఖిలజగము దైవాధీన ♦ మై యెసంగు।
దైవతంబో మంత్రాధీన ♦ తం జెలంగ।
నాను మంత్రిమొబ్రాహ్మణా ♦ ధీనమిలను।
దానఁనేఁగొల్తు బ్రాహ్మణు ♦ దైవతముగ॥'

అని విష్ణువు తానపల్కియుండె. అంతటిమహోత్తమపదము నందఁదగినవారు కాలగతిని కుమార్గరతులయి వేదవిక్రేతలన హీనులంగొలుచుచు మంత్రసత్త్వంబుఁ గోల్పోయి యధమాధమ

దశ నొందుచున్నారు. హీనజనులయెదుట వేదపాఠంబుఁ గావించు వారి మొగమైనను జూడరాదు. వారు బ్రహ్మరాక్షసులు కానా రు. ఇఁకఁ జతుర్వేదవిస్తారం బిట్టిదనియైనం దెలిసికొనఁజాలిన వా రిపుడమింగలరే? క్రమముగా నాగమంబు లంతరించె నాయెను. ఇట్టియెడ మీరెట్టి సర్వవేదవేత్తల మనుకొందురయా? మీరేడ? మీవిజిగీష యేడ? దుర్బుద్ధితో ద్విజుల క్షోభిలఁజేసినఁ గలుగులాభ మేమి? మీకీదుర్బోధఁ గావించినవారెవ్వరు? చాలుఁజాలు. ఇఁక శీఘ్రముగా నడువుండి. మిమ్ముమీరు పొగడుకొని జయపత్త్రిల కట్ట యొకటి ముందుపెట్టుకొని మాత్రివిక్రమునిఁగూడ నొక్కటి వ్రాసి యిమ్మని యడుగుదురేమిటికి? ఇంతటనైన నామాటవిని దురాగ్రహంబు వీడుఁడు. లేనిపోని యిక్కట్టు మీప్రాణాల మీఁదికిఁ దెచ్చిపెట్టుకొనకుఁ' డనుచు నోర్పుమీఱ నాదయా మయుం డంతబోధించినను వారు తమపట్టినపట్టు వదలక యిట్లనిరి: 'ఏమైననుసరే వాదమైనను జరుగవలెను. లేదా పత్త్రమైనను బడయవలయును. కాకున్న మేముపోయి రాజుమొగ మెట్లు చూడఁగల' మనిరనుచు సిద్ధుండు 'చూచితివా' నామధారకా! మదోన్మత్తులయి తమమేలు తాముగుర్తింపఁ జాలకట్లు వాపోవు వారికిఁకఁ గీడుమూఁడనున్నదిసు' మ్మనియె.

కర్మకాండము — 3 దశము.

నామధారకుం డుపదేశకుం గొనియాడి యిట్లను: 'సిద్ధవ రేణ్యా! జ్ఞానప్రకాశం బొనరించి నన్నుఁ దరింపఁజేయ భవదీయ పాదదర్శనంబు నాకొదవించితిరిగాదే. గురుండు వేదరహస్యం బులు విస్తరించినమీఁదట నింకేమిజరిగె? వేగంబ సెలవీయవే' యని యర్థింప నాసిద్ధుం డిట్లుచెప్పసాగెను: 'ఓయీ! గురుమహి మం బిట్టిదట్టిదనరానిది. చెప్పెద వినుము. ఆజయాభిలాషులగు పండితంమన్యులకు మనగురుండు చిలుకకు బోధించిన ట్లన్ని తెఱం గుల హితంబువల్కినను దాముపట్టిన కుందేటికి మూఁడేకాళ్లన్నట్లు

పల్కుచుండఁ దుదకాతండు కుపితుండై 'యట్లయిన మీముచ్చట యుం దీఱునుకొండు. ఆదిమాత్రమెంతసే?' యనియె.

తే. సర్వము గ్రసించునేగు మూ ♦ షకముభాతి ।
గ్రుంగ దీపంబుఁ బరువిడు ♦ మిడుతరీతి ।
నిగ్రహించినమత్తుల ♦ కుగ్రహేతి ।
కలదె? శ్రీగురు ధిక్కృతి ♦ కంటె లాఁతి ॥

ఆవేళ కటుదవ్వున నెవ్వండో పోవుచుండ శ్రీగురుం డవ్వానిం బిలువనంపి వాఁడాసీనుండైనంతనే వానినిట్లడిగె: 'నీవెవ్వఁడవు? నీకులమేది? నీదేయూరు? నీవిపుడెక్కడికిఁ బోవుచున్నావు?' యనఁగా వాఁడందులకిట్లు బదులుచెప్పెను: 'బాబూ! కడజాతి వాఁడను. నన్ను మాతంగుఁడని పిలుతురు. నేనూరిబయట నుండు వాఁడను. అన్నిటిని పాలింపఁగల యేలినవారి దయ నేఁటికి నామీఁదఁగలిగి యిట్లడిగితిరి. అందదొరకినది. ఇఁకఁ బైకిరాఁగల' ననుచు నేలమీఁదసాఁగిలఁబడెను. ఆపరమపురుషు లపుడు వాని దెస దయాదృష్టిఁ బ్రసరింపఁజేసిరి. పరుసవేదివల్ల లోహంబు వన్నెఁగన్నట్టులయ్యె. అయ్యెడ గురుండు నిజశిష్యునొకనిం బిలిచి వానిచేతఁ దనదండంబిడి దానితో నేలమీఁద నేడు గీఱలు గీయించెను. అంత నాపంచముని నొక్కొక్కగడిలోనికిఁ గ్రమముగా మెట్టుమనెను. వాఁడట్లొనర్చుచుండె. అందు మొదటిగీఁత దాఁటిన వెంటనే యతివరులు వానిని 'నీపుట్టువిపుఁడదియోచెప్పు' మని యడిగిరి. తాను మైందుండననియె. రెండవగీటు దాఁటి తానరణ్య రక్షకుండఁ గిరాతుండ ననియె. మూఁడవగీఱఁ ద్రొక్కఁగాఁ బూర్వస్మృతి కలుగఁదాను గంగాపుత్త్రుండననియె. నాలవ యడుగునఁ దాను జతుర్థుఁడనని. పంచమంబున వైశ్యుండ సోమదత్తుండననిపల్కె. ఆఱవగీఱం జేర గోదావరి యనుపేరం బరఁగు క్షత్త్రియవంశజాతుండ ననియె. తుదిమెట్టున వేదశాస్త్ర వేత్తను బ్రాహ్మణోత్తముఁడ నైతి ననియె. శ్రీగురుండప్పు డాత

నితోఁ (బాగుబాగు. వేదశాస్త్రజ్ఞుఁడ నైతివేని వాదార్థమేగు దెంచిన వీరితోఁ దవాదించి జయించి పరాభవింపుమా' యని యూన వెట్టుచుఁ దద్దేహంబున భస్మం బభిమంత్రించి యుంచెను. దాన వాతనియం దపూర్వజ్ఞాన ప్రకాశంబాదవె. కాకంబు మానససరో వరంబున మునిఁగి హంసయైనవగిది గురుదృష్టి ప్రసారంబున హీనుండు నెట్లు జ్ఞానవంతుండు కానయ్యెనో చూచితే! నృసింహ సరస్వతులన సామాన్యులా? వారు సాక్షాత్త్రిమూర్త్యవతార పూరుషులైరి. అట్టి మహనీయుని నరమాత్రునిఁగా నెంచువాఁ డధోగతి నందును. తన్మహాత్త్వంబింకేమి చెప్పవలయు? త్రోవం బోవు కడజాతివాఁడైనఁ జూచునంతలోన యెంతటి నిగమాగమ వేది కానయ్యె! ఆహా! ఇవియువి యనియేమి? నిగమాగమాది తార్థంబులెల్ల వాఁడపుడుగ్గడింపఁజొచ్చె.

వాదార్థ మేగుదెంచినవారు నివ్వెఱపడి జడులట్లు చూచు చుండిరి. వారికిఁ గడుపులోఁ తాయిబడ్డట్లయి వెఱఁగుఁగొని వణఁ కుచు గురుపదముల కప్పుడు సాఁగిలఁబడి యిట్లనిరి: (స్వామీ! మాగతియింకేమి? గురుద్రోహులమైతిమి. బ్రాహ్మణదూషణముఁ గావించితిమి. మీరు సాక్షాత్పరశివుల రిట్లవతరించితిరి. మమ్ము మన్నింపవలయు: మాయలో మునిఁగియున్న తామసులకు మాకు మీస్వరూపజ్ఞానంబు గలుగనేర్చునే? మీకృపకలిగిన గడ్డిపోఁచ యైనను దొడ్డకొండంత ఘనతఁగనును. మీరు కోపించిన నెంత దియు నింతలో బుగ్గికాఁదగ్గదే. జగద్గురువులరా త్రిమూర్తులరైతిరి. సత్త్వరజస్తమంబుల స్థితిసృష్టిసంహారంబు లొనర్పదక్షులకు. మీమహిమ యిట్టిదని వర్ణింప నూతరముగాదు. స్వామీ! శరణా గతత్రాతా! మమ్ముద్ధరింపవలయు" నని కేలొగ్గి మ్రొక్కిరి. అవ్వారికి నారసింహయతీంద్రు లిట్లండ్రి: 'వద్దైనను మీవల్లఁ ద్రివిక్రముండు బాధింపఁబడెను. ఇంకఁ బెక్కురయొదను దూసం గులఁ గావించితిరి. సంతత బ్రాహ్మణ దూషకులైతిరి. కావున మీరు ముందుజన్మమున రాక్షసులయ్యెదరు. ఎవరెవ్వరు చేసికొన్న

పుణ్యపాపఫలంబులు తామే యనుభవింపక తీఱునుగదా' యనిరి. అదివినినంతనే వారు గురువుల కాళ్లుఁ బట్టుకొని 'యయ్యో! యింక మాకీ దుఃఖసముద్రపుదరి దొరకున దెన్నఁటి' కని వగం బొగిలిరి శ్రీగురుండపుడు వారితోఁ గృపమీఱ నిట్లుపలుకు: 'విప్రులారా! వినుండు. పండ్రెండేండ్లవఱకే మీకు రాక్షసత్వమేర్పడియుండెడిని. అంతమీకుఁ బశ్చాత్తాపం బొదవి శాంతతఁ గంద్రు. అవ్విధంబున మీకుఁ బాపవిమోచన మైనవెనుక నారాయణానువాకం బుచ్చరించి దాన ద్విజత్వంబు నందఁగలరు. అందు మొదటివాక్యమును మీనోళ్లఁ బలికినంతనే మీకు సద్గతియొదవెడిని. గంగాస్థానంబున మీరుండుండు. పొం'డని వారిం బనిపించెను. వారూరి వెలుపలి కేగునప్పటికే వారికి గుండెలలో నొప్పియేర్పడెను. వారయ్యెడఁ బరిసర నదీతటంబుం జేరునంతలో నదివృద్ధియై దుర్భర మాటు వారందుంబడి మరణించిరి. ఎవరికర్మఫలము వారుగా కన్యులనుభవింతురా? చూడుము. గురువులన్నట్లే యయినది. వారంత రాక్షసజన్మము లెత్తి పండ్రెండేండ్లట్లు గడపినమీఁదటఁగాని సద్గతిఁ గనరైరి. నామధారకా! పావనంబగు నవ్వలిగాథ యాకర్ణింపుమోయీ!

అల్ల యంత్యజుండు బ్రహ్మవేత్తయై గడచిన యేడుపుట్టువుల వృత్తాంతంబెల్లఁ గనులఁగట్టినట్లు కాఁగాఁ దుదకుఁ దానందు విప్రుఁడనైతినని నిర్ధారణ మొనర్చికొని భక్తితో గురువులకు మ్రొక్కి సవినయంబుగా నిట్లుపలికె: 'ఓహో' సద్గురూత్తమా! మీరు మాయయను పెంజీఁకటిం దరింపఁ ద్రోవఁజూపు జ్యోతిస్స్వరూపులరు. మీవల్ల నేనొక్క సంశయము నివారించికో వలసియున్నది. పూర్వజన్మమున విప్రుండనైయుఁ బిదపనిట్లు జాతిహీనుండఁ గానేమిటికో త్రికాలజ్ఞులరగు మీరే తెలుపవలయు. జన్మాంతరంబున నాయొనర్చిన దోసంగేమొకో సెలవీయరే మహాదేవా!' యన నాతనికి గురుం డెఱింగించిన తెఱంగు ముందు నుడివెద:

'కం. ఏతచ్చరితామృతసే।
వాతత్పరుఁడౌను జ్ఞాని ♦ పతితుండైనం।
బూతుండౌ నిదివిన్నం।
జేతంబున నెద్దికోర ♦ సిద్ధించునదే ॥'
యని సిద్ధుండు వలికె.

కర్మకాండము — వదశము.

నామధారకుం డవ్వలికథ నాస్వాదింప మహోత్సుకుండౌడు సిద్ధుండిట్లు వినిపించె: ఎల్లకలుషంబులడఁగి తెలివిగలుగ నాపతిత పావనుం డాహీనజన్ముతోననుః 'ఓయీ! నీవీజనిఁ జండాలుండ వైతెట్లంటేని నేఁజెప్పెదవినుము. పుణ్యంబున నూర్ధ్వగతియుఁ బాపంబున నధోగతియుం గలిగెడినని కర్మవిపాకమునఁ జెప్పంబడి యున్నది. బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రు లెవ్వరైనను దురాచార రతులైనఁ జండాలతనందుదురు. శూద్రునకు విప్రాంగనయం దుదయించినవాఁ డంత్యజాతిం జేరు. ఇంక నవాచారుండగు విప్రుం డును హీనజాతిని జన్మించు. ఎట్లంటేని ద్విజులందుఁ దలిదండ్రుల గురువుల సేవింపనివారును గులస్త్రీత్యాగంబొనర్చి వేశ్యలను పెండ్లియాడువారును గులదైవతమునువిడిచి యన్యదేవతల నర్చించు వారును నసత్యవాదులు జీవహింసాపరులును గన్యావిక్రేతలును శూద్రాన్నభోక్తలును నశ్వవ్యాపారులును సంతతశూద్ర సంపర్కులును శూద్రీరతులును దాసీరతులును బితృదేవతా కర్మంబుల నాచరింపనివారును వనముల నగ్గివెట్టువారును నావులను దూడల నెడఁబాపువారును దలిదండ్రులను బిడ్డలను వేఁడు వారును నెద్దుపై నెక్కిపోవువారును మహాక్షేత్రంబులకేగి తీర్థవిధు లాచరింపనివారును దీర్థంబులఁ బ్రతిగ్రహం బొనర్చువారును స్వధర్మరహితులును గపిలగోక్షీరము నీశ్వరార్పణంబుఁగావింపక తామే క్రోలువారును నతిథియాఁకొని రాఁజూచియు నన్నమిడక యాలసించువారును యోగ్యులగు బ్రాహ్మణుల దూషించి యయోగ్యులగౌరవించువారును నొరులక్షేత్రంబు నపహరింపఁ

జూచువారును వాపీకూపతటాకాలయాది నిర్మాణంబుల కంతరాయంబుఁ గల్పించువారును దమగురువులతోడను యజమానులతోడను ద్వేషించువారును విశ్వాసఘాతుకులయి మిత్రదారగమనం బొనరించువారును నిర్వురు భార్యలుండ నందొకర్తె యెడఁ బక్షపాతం బొనర్చువారును సంజవేళల నిద్రాభోజనాదికంబులం బుచ్చువారును దత్తద్రవ్యాపహర్తలును వైశ్వదేవకాలంబుల నభ్యాగతిని వెడలఁగొట్టువారును దిట్టుచుం బెట్టువారును గంగాదితీర్థనిందకులును నేకాదశినాఁడు భుజించువారును యుద్ధవేళను దమస్వామిని విడిచిపోవువారును వ్రతదినములందును బర్వములందును బగటివేళను స్వదారగమనం బేనిఁ బొనర్చువారును శూద్రులకు వేదంబుఁ గఱపువారును సకాలంబున శ్రాద్ధకర్మం బొనర్పనివారును దా మొనర్చిన పుణ్యకర్మంబులను జెప్పికొనువారును బాంధులకుఁ దప్పుత్రోవలఁ జెప్పువారును గ్రీష్మకాలమున నొరులు వెట్టిన చలిపందిరిం దీసివేయువారును నాడీజ్ఞానంబును జికిత్సాపరిచితియు లేకయే వెజ్జులమని మందులిచ్చువారును వేదమార్గంబుడిగి జారణమారణ మోహనాదికంబు లొనర్చువారును గురుండును బరుండయని తద్దోషంబు లెంచువారును నొరులు గురునింద సేయఁగా విని మేలని మెచ్చువారును దేవతాంతరసేవకులగుచు హరిహరనిందకులౌవారును దమతమ విహితకర్మంబులఁ ద్యజించినవారును బరకర్మరతులును గుక్కచర్మపుఁ దిత్తిలోనుండు పాలంగ్రోలుపగిది శూద్రుని వల్ల మంత్రోపదేశంబు నందువారును శ్రాద్ధంబులఁ బిండప్రదానం బొనర్పనివారును విధవారతులును విప్రద్వేషులును బ్రహ్మరాక్షసత్వముం బ్రాప్తింపఁజేయు వేదచర్చకుఁ గడంగువారు నందఱును జన్మాంతరంబులఁ జండాలత నందనాదురు. ఎవఁడేని గురుదేవతాభక్తి నెఱపువాఁడయ్యు నన్యదేవతా విరసనంబుఁ గావించినవానిజన్మ మపస్మారదారిద్ర్య భాజనంబగు. పితరుల గురులం ద్యజించి తానే సౌఖ్యంబునందఁగోరి కుటుంబము నుండి చీలిపోవువాఁ డుత్తరజన్మంబున వంశచ్ఛేదకులగు మెదరులం

దుదయించి వ్యాధిబాధితుం డయ్యెడిని. పాఱులను గేరుచు వేదములను దూషించి కర్మభ్రష్టుం డగువాఁడు మూత్రకృచ్ఛ్ర రోగపీడితుండౌను. లోకుల రహస్యాలును బాపకృత్యంబులం జాటునతఁడు జన్మాంతరమున హృద్రోగియు సంప్రాప్త మహా కష్టుండునుం గానవును.

ఇంక స్త్రీలోకంబునందు గర్భపాతంబుఁ గావించుకొఁ జూచుదుశ్చరిత యుత్తరజన్మంబున గొడ్రాలగు. కాదేని దానికిఁ బుట్టినబిడ్డలెల్లరు గిట్టుచుందురు. కావున గర్భపాతనం బకార్యం బుగా నెఱుంగునది. మఱియు ధర్మశాస్త్ర పురాణాది శ్రవణంబు లేమిని జెవుడును నొరులెక్కుడు మెక్కుడురనికొన్న గ్రుడ్డితన ముంబ్రాప్తించెడిని. పతితులతోడిపొందు గాడిదకడుపు పంటకే. హీనులవల్ల మందు మృగజన్మంబు రానుంటకే. బ్రహ్మహత్య చేయుట క్షయరోగంబు వెంటనంటనే. కల్లుత్రావిన శ్యావదంత ములును బంగరు దొంగిలుటఁ బిప్పిగోళ్లునేర్పడు. గురుదార పొందువల్ల నరుండు కుష్ఠరోగంబు నందును. గుఱ్ఱమునుగాని గోవునుగాని చంపినవారికి సంతతియుండదు. పశ్చాత్తప్త మనస్కు నరు దొనఁగువాఁయు. లేదేని మున్నొనర్చిన పాపఫలము జన్మాంత రంబున వ్యాధిరూప బాధానుభవంబుగాఁ బరిణమింపక మానదు. విశ్వాసఘాతంబొనర్చిన నన్నద్వేషంబుగలిగి తిన్నతిండి దక్కకుం డును. ఒరులసేవకుల మతులుచెడఁగొట్టి యొడలించి తన నౌకరి చేయించుకొనువాఁడు చెఱసాలంబడి యఘోరయాతనలనందెడిని. పరదారల నపహరించువాఁడు దారుణనారకంబునందు. అంత మతినోయి క్లేశంబులంబొందెడిని. పామునుజంపినఁ బాపజాతి పుట్టువబ్బెడి.

ఇట్టి కలుషఫలంబులం జెప్ప మొదలిడిన వీనికంతు లేదు. ఏమైనను జౌర్యంబున నగునదియు దిబ్బుఖంబుగఁ దెల్పుదు. వినుము. సువర్ణహర్త ప్రమేహవ్యాధి బాధితుండగు. ఒరుల గ్రంథము

లపహరించినవాఁడు పుట్టుగ్రుడ్డగు. బట్టలదొంగ తెల్లపొడలకుష్ఠ మొంది పతితుండయ్యెడిని. గంధద్రవ్యహర్త గండమాలోదర రోగపీడితుండౌను. శ్వాసార్తితుండౌ నాసన్నమరణుని సొమ్ము కాఁజేసినవాఁడు కారానిబద్ధుండౌనని బ్రహ్మాండ పురాణాదులు ఘోషించుచున్నవి. పెక్కేల? పరద్రవ్యహర్తయుఁ బరన్యాస హర్తయుం బరద్వేష్టయు భవాంతరంబున సంతతిలేక చింతనందుదురు. అన్నహర్త గుల్మవ్యాధివల్లఁ బీడింపఁబడు. ధాన్యహారి రక్తగాత్రుండయ్యెడి. నూనెను దస్కరించువాఁడు కంపుగొట్టునోడలు కలవాఁడగు. బ్రహ్మహత్యయు స్త్రీహత్యయుం గావించువాఁడు బ్రహ్మరాక్షసుండౌను. మౌక్తిక మాణిక్యహారి హీనజాతిని జనిఁగనును. ఆకులుం బండులును దొంగిలువానికిఁ దీఁట యేర్పడుం. కంచును బిత్తడియు నినుము మొదలగువానిని దొంగిలించువాఁడు నాశంబొంది పిదప శ్వేతకుష్ఠి కానగు. దేవళముల సొమ్ము తినువాఁడును దినఁగూడనివి తినువాఁడును బాండురోగులయ్యెదరు. ఒకరు దాఁచుకొన్న ద్రవ్యమును దొంగిలించువాఁడు దుఃఖభాగియగు. ఇంక జన్మాంతరంబులందో ధనచౌర్యంబొనర్చినవాఁడు లొట్టియయు ఫలహారి కోఁతియు నౌదురు. జలహర్తవాన కోయిలయు గృహోపకరణహారి కాకియునయ్యెదరు. తేనెదొంగ యీఁగగాను పుట్టును. పాలదొంగకుఁ గుష్ఠవ్యాధి సంప్రాప్తమౌను. ఇట్లు హీనజన్మంబు లొందించు దోషాలెన్ని మొదలిడిన వేలకొలఁదిగ నుండును.

ఇంక భారత శాంతిపర్వంబునం జెప్పంబడిన వ్యభిచార ప్రకరణంబు నందలి యంశములం దెలిపెదము. పరదారాలింగన మొనరించినవాఁడు జన్మశతంబులఁ గుక్కయై పిదప బహుదుఃఖదంబగు పాపజాతిం బుట్టు. వివస్త్రఁ జూ పరనారివంక దుర్బుద్ధితోఁ దఁ జూచినఁ గనులుపోవు. బంధుస్త్రీగమనంబున ముందు గాడిదయై పిదపఁ దుష్టపురుషుఁడై పుట్టనగును. జారునకెట్టియున నారకంబు తీఱదు. అందును నమ్మిన మిత్రుని నాతినిగాని మేనమామ

భార్యనుగాని పొందఁగోరువాఁడు గుల్మరోగముపుట్టును. చెడుతలఁ పులతోఁ బరనారిదెసం జూచిన మాత్రముననే నేత్రరోగంబుగల్గు. విప్రాంగనాశూద్రి సంగమంబున నుభయులుం బుగాపులయ్యెదరు. నిరంతర శూద్రి సంసర్గ దుర్భగకుక్కురై పుట్టునని బోధించిరి.

ఇట్లు కర్మవిపాకంబుం దెల్పిన శ్రీగురువుల పలుకులాలకించి తుదకుఁ ద్రివిక్రముండిట్లు పృచ్ఛసేసె: 'స్వామీ! యనేకధర్మము లుగ్గడించితిరి. సరిగాని యెప్పుడైన నేదేనొక్క పాపంబుఁ గావించిన నద్దానికిఁ బ్రాయశ్చిత్త విధానంబున్న సెలవిండనియెను. తద్గురుఁ డందుపై నిట్లు చెప్పుచున్నాఁడు: 'ఓయీ! పశ్చాత్తాపంబునఁ బాపంబులు వాయుసుమ్ము. ఏదేని మహాఘం బొనరించితినోయని మనంబున నంటియున్నవాని కద్దానికిఁ గర్మవిపాకోక్త ప్రాయశ్చిత్తంబుఁ జెప్పెదవినుము. పలువురు ఋషులు పలుతెఱంగులఁ బలికిరి. అందునా మతమిది: ముందు సభ గావింపఁ జేసి పాపఖ్యాపనమున కగు బ్రహ్మదండముగా గోదానాదికంబు గార్యంబు. మఱియుఁ దన్నిర్ణాయక సభ్యులాదేశించిన తెఱంగున సద్బ్రాహ్మణులు యథాశక్తిగ నెఱపవలయు. గోవులనీయఁ జాలనివారు నిష్క్రయమో యందర్థమో ప్రతిగోదానము సేయవలయు. ఆగ దోసఁగుల యంతరములనుబట్టి కృచ్ఛ్రంబు లనుష్ఠేయంబులు. తెలియక చేసిన పాపకృత్యములకో పశ్చాత్తాపంబె చాలు. వేదా గురునివల్లను దన్నోషంబు తొలంగఁగలదు. [illegible] రెండామడ దూరాననున్న తీర్థంబు సేవించుటయు. [illegible] స్వర్ణదానంబుం గార్యంబు. ఇఁక దంతతులం దేశదేశానుశాసనంబున నుభయులకుం బ్రాయశ్చిత్తంబు గావలసినదే. అత్యల్పపాపనాశంబునకైన నయుతగాయత్రీ జపంబు చాలు. గాయత్రీజపంబు తోడి యాజ్ఞవల్క్యస్మృతులవల్లను స్వాధ్యాయంబునను కృచ్ఛ్రసిద్ధి యగు. కృచ్ఛ్రసాఖ్యలోఁ బ్రాజాపత్యంబు గ్రాహ్యంబు. పగ భుక్తమును నక్తదీక్షయు నుపవాసవ్రతమును క్రమముగా జేసి దినాలవంతున నైన పండ్రెండుదినాలు గడపిన నది ప్రాజాపత్యం

బడఁబడు. శ్రీగురు స్మరణంబున సామాన్య పాపక్షయంబగు. కృచ్ఛ్రాతికృచ్ఛ్రానుష్ఠానంబున నజ్ఞాత పాపక్షయంబు. ఆయా సమయముల భోజన నియమంబెట్లన్నఁ బవలు పదియైదును రాతిరి పండ్రెండును గబళములు. అయాచితాన్నమైన నెనిమిదేసియే. ఇట్లు నెలదినాలు కడపిన సౌమ్య పాపనాశంబయ్యెడి. లేదా ప్రత్యహమును రెండు కబళ్లన్నముతోడనే క్షుత్తుఁదీర్చికొన్న మఱిమేలు. కాకున్న మూన్నాళ్లు పస్తుండి మూడు దినాలు ఘృతాశనంబుఁగొన్నను బాపహారకము కాఁగలదు. తుదకు నేయియుఁ బాలును గాలియుంగ్రోలుచు మూడేసిదినాలు కడపినను గడపఁదగును. పాలుద్రావి యుండలేనివాఁడు తేలికపిండి తిండితోడనైన నపాకృతాఘుండగు. ఓపిక గలవాఁడు పశ్చాత్తప్తహృదయుండై యేడుదినాలు పర్ణకృచ్ఛ్రింబొనర్చునది. అదెట్లన్న మారేడు దళాలు రావియాకులుఁ దామరాకులు దర్భగడ్డి యీన్నిటి యున్నినీళ్లు ద్రావుచుఁ బర్ణకృచ్ఛ్రంబు నిర్వర్తింపవలయు. కాదా చాంద్రాయణం బొనర్పవలె. అందుఁ జందురు వృద్ధిక్షయంబులతోడ దినదినంబును గోడిగ్రుడ్డంతపంతునఁగ బళాలెచ్చించుచుఁ దగ్గించుచుఁ బూర్ణిమనాఁటికిఁ బదేను ముద్దలుగ భక్షించి యమావాస్యనాఁ డుపవసించుట కార్యంబు. తీర్థయాత్రాఫలంబు నుడివెద నాకర్ణింపుమోయీ! నలదినాలు వరుసగా వారాణసీ స్నానంబొనర్చి సహస్ర గాయత్రీ జపంబొనర్చిన నెల్లకలుషంబులు వాయునని యగస్త్యులుపల్కిరి. సేతుస్నానంబువల్ల భ్రూణహత్యాది పాపనాశనమనిరి. ధనుష్కోటిం గోటిగాయత్రి జపంబొనరింప బ్రహ్మహత్యాది దురితంబులు దగ్ధంబులయ్యెడు. లక్షగాయత్రీజపంబున సురాపానదోషంబుపోవు. పదులక్షలు జపించిన బంగారము హరించిన పాపమ్మువాయు. ఎనిమిది లక్షలు దీక్షతో విధివిహితానుష్ఠానంబు నెఱపిన గురుతల్పగ శుద్ధియుం జెప్పందగు. త్రివిక్రమా! వేదపారఫలం బింకనుడివెద. పాపమాన జపంబున బ్రహ్మహత్యాదోషనాశమగును. ఇంద్రిం

మిత్ర'మ్మను మంత్రంబును నెలదినాలు జపించుటను శాంతి సూక్తపాఠంబునను గల్లుత్రాగుట మొదలైన కిల్బిషంబులడంగు సుమ్ము. శునశ్శేఫసూక్త జపాచరణంబునను స్వర్ణస్తేయత్వశుద్ధి. మఱియు ముప్పది దినాలు హవిష్యాశిశాంతిసూక్తం బెడతెగ కుండఁ బఠింపజాలిన గురుతల్పాది పాపంబులనుండియు శుద్ధి యయ్యెడి. పంచమహాపాపంబు లొనర్చిన నైదాఱు నెలలు మితా హారంబు సేకరించుచుం బురుషసూక్తంబు జపించుటను శుద్ధి యబ్బు. అట్లే భక్తితో త్రిసుపర్ణజపంబొనర్చిన సర్వాఘవినాశ కంబయ్యెడి. నారాయణోపనిషత్తు సభక్తికంబుగఁ బఠించినఁ బంచమహాపాతకంబులును భగ్నంబయ్యెడు. ఇంక గాయత్రీ జపంబే సర్వాఘహారకంబన నఘమర్షణసూక్తంబుఁ బఠించుటవల్ల నేడు జన్మాలఁ జేసిన పాపాలెల్ల దుడిచికొనిపోవుఁ గాదే. విష్ణు సూక్త మంత్రపాఠంబునను నట్లయగు. అజ్ఞాత దోషంబులఁ బాపికోఁ బంచగవ్య ప్రాశనమొనర్చి పశ్చాత్తాపంబు నొందినం జాలును. ఒకనాఁడుపవసించి మఱునట నీలధేను మూత్రము గిద్దెడు, కఱియావుపే డఱయంగుటమంతయు, దోరమొదవుపా లేడు గిద్దలును, తెల్లదానిపెరుఁగు మూఁడుగిద్దలును, గపిలగోఘృతము కుం చెడు నంతయే దర్భోదకము నొక్కకంచుపాత్రలోఁగలిపి 'ఇరా వతీ' ప్రభృతి మంత్రవాక్యంబులతోడను 'ఇదంవిష్ణు ర్విచక్రమే' యను ఋక్కులతోడను 'మానస్తోక'యనియు 'ప్రజాపతఇతి' యనియు నుచ్చరించుచును గాయత్రీ మంత్రంబులతోడను సప్రణవ వ్యాహృతు లర్పించినమీఁదట సానుతాపంబుగా నాపంచగవ్య శేషంబు 'యత్త్వగస్థిగతంపాప'మ్మను మంత్రంబుఁ బఠించుచు లోనికింగొనినశుద్ధుండౌను. పైనఁ జెప్పఁబడిన యాయా ధేనువులు దొరకనియెడ దర్భన మాత్రంబున నెల్లకల్మషంబు లడంపఁజాలు కపిలగోసంబంధి ద్రవ్యములే యైదును సేకరింపవచ్చును. బ్రహ్మ హత్యసేఁత కల్లుత్రాగుట గురుతల్పగుఁడౌట స్వర్ణస్తేయంబొన ర్చుటయు ననునవి యన్నిట మహాపాతకంబులు నాఁబడునవి గాన

పట్టదొంగలు గావించినవారితోడ నెట్టిపొత్తు గలిగినవారును వారితో సమభాగు లయ్యెదరు. ఉపపాప లఘుపాపంబులకే ప్రాయశ్చిత్తంబునైన నిష్కృతికాఁజెల్లుఁగాని పంచమహా పాతకంబులు మాత్రము దుష్పరిహార్యములు సుమ్ము. అట్టివానికిఁ బైఁజెప్పఁబడిన ప్రాయశ్చిత్తంబులయినవెనుక సద్గురువుల యనుగ్రహము దొరకినమీఁదటఁగాని పాపలయంబు కానేరదు. ఒక్కొక్కెడ స్వధర్మనిరతులు వేదవేత్తలునౌ విప్రుల యనుగ్రహంబువల్ల శుద్ధత్వము సంప్రాప్తమౌటయుంగల' దని శ్రీగురువులు ప్రాయశ్చిత్తప్రక్రియ త్రివిక్రమున కుద్బోధించిరి.

దానం బ్రబోధితుండై నాయంత్యజుఁడు ప్రణామశతాగ్రంబుల కుంగొనియాడె. అంత, గురుండు వానికిట్లు తెల్పు. 'పూర్వజన్మమునందుఁ దలిదండ్రులం దెగడుటఁ జండాలుండవై పుట్టితివని చెల్పియుంటినిగదా. నీకుం బ్రాచితంబు విధింతు నట్లు చేయుము. నలదినాళీ సంగమస్థలంబున యథావిధి స్నానాదికంబు నెఱపినతుదఁ గ్రమముగా మలంబువాసి విప్రత్వముఁ గందు'వనియె. అందులకు వాఁడిట్లను: 'స్వామీ! అట్లందురేటికి? మీపాదదర్శనంబుననే పూతుండనైతిఁగాదే? మానససరోవరంబున మునిఁగిన కాకంబు హంసరూపంబుఁ దాల్చుపగిది మీకటాక్షప్రసారము నాదెస నయినంతేఁ బరిపూతుండనై పోయితినాయె. ఇంక నందు సందియముండనేర్చునే? మీరలు శరణాగతత్రాణతత్పరులరు. కావున నన్ను రక్షింప దక్షులరు. ఓహో జగద్గురూ! పరుసమంటినంత లోహంబు స్వర్ణంబైనకైవడి నాకలుషంబులెల్ల భవదీయ దివ్యకటాక్ష వీక్షణస్పర్శంబున మాసిపోయె ననుకొనుటలో నబ్బురమేమున్నది? సర్వజ్ఞమూర్తీ! నాకు జ్ఞానంబు గలుగ నభిమంత్రించి విప్రులం బరిగణనీయుం గావింపుమయ్య' యని యాతండు దోసిలియొగ్గిన నగి గురువరు లిట్లనుచున్నారు: 'ఓయీ! హీనజన్ముని నిన్ను విప్రులందెవ్వరు పరిగణింతురు? హీనరక్తరేతోయోగంబునం బుట్టి యాచండాల గృహంబునం బెరిఁగినవాఁడవైతివి. నీవు విప్రుండ

నైతివనికొన్నంత నవుదువా? నిందాస్పదుఁడవు కావా? ఎట్లన్న వినుము. మున్ను గాధేయుండు తాను బ్రహ్మర్షి ననిపించికోవలె నని పూని వందలకొలఁది సంవత్సరాలు మహాతపంబొనర్చె. అప్పటికిందాను బ్రహ్మర్షిత్వమార్జింపఁ గలిగితినని కొని యింద్రాది దేవతలనెల్లఁ దనకయ్యది ప్రసాదింపవలయునని కోరె. వారెల్లరుం దమవల్లఁ గాదనియు నేమన్నను వసిష్ఠుండే యనవలయుంగావఁ దత్కులగురు ప్రవరునే యాశ్రయింపుమనిరి. 'తుదకు నీవే గతియా?' యని యా బ్రహ్మర్షిశేఖరుం దరిసి బహుకాల తపస్తప్తుం దన్నుం బ్రహ్మర్షింజేయుమని యడిగె. అదివిని యాతండు నీరస దృష్టింగని యిట్లు వల్కె: 'ఓరీ! క్షత్రియా! అపవిత్రా! విశ్వామిత్రా! చాలుఁ జాలు. నోరుమూయుము. నీవెడ? బ్రహ్మర్షి పోఁకడ? నక్కయెక్కడ? దేవలోకమెక్కడ? నీవు చచ్చి యెన్ని జన్మాలకయినను బ్రాహ్మణవంశజాతుండవు కాఁగలుగుదువేని మెడలో జందెము పడునెడ బ్రహ్మోపదేశంబుఁ గనినమీఁదట బ్రహ్మర్షి వనిపించికోవలెఁగాని, తన్నుఁగొన్నను నీవిప్పుడట్లనిపించుకోలేవని పెడలఁగొట్టె. అందులకుం గినిసిన విశ్వామిత్రుండు వసిష్ఠతనూజాతుల నూర్వుర మడియించె. ఏమైనను వసిష్ఠమహర్షి కోపించి ప్రతిక్రియయుఁ గావింపఁడు. పోనిమ్మని యాతని బ్రహ్మర్షిత్వము నొప్పఁడయ్యె. అంతనా కౌశికుఁ డిదేమదేమని యొక పెద్ద బండనెత్తి వసిష్ఠునెత్తిపైఁ బడవేయనుంకించెను.

అంతలోఁ దనకుఁదాన తెలివితెచ్చికొని యిట్లనికొనియె: "ఎబ్బె! యిదిపనిగాదు. వసిష్ఠుఁడు చచ్చిన నన్నుఁ 'బ్రహ్మర్షి' యనఁ జాలిన వారింకెవరుందురు? దేవర్షులెల్ల రీతనినే యనుసరింతురాయె. వీనిం జంపిన లేనిపోని మహాపాతకమొక్కటి కూడ మెుబడించునాయె" యనికొనుచుఁ జేతనున్న బండ నావలఁద్రోచి పశ్చాత్తప్తమానసుండగుచు నావసిష్ఠులవారి పాదములమీఁదఁ బడెను. అప్పుడా బ్రహ్మర్షి విశ్వామిత్రుం జూచి 'ఓయీ రాజర్షీ!' యని సంబోధించె. గాధేయుండాతని నాయర్థోక్తిలో నాపి యిట్లు వేఁడె: 'మీరన్నది

కాదనను. కాని మీనోట ‘బ్రహ్మర్షి’ యనిపించుకొనవలెనని కాదా నాచేయునదెల్ల?’ యనెను. వసిష్ఠుం డందులకిట్లు బదులుచెప్పె: ‘ముందు నీవు సూర్యకిరణములతో నీయీదేహంబెల్లఁ దహింపఁజేసి కొని క్రొత్తమేనిం జూపుము. అపుడు చూతు’ మన్నంతనే విశ్వామిత్రుండును సరేయని మరలఁబోయి ఘోరతపంబున సూర్యకిరణంబుల నిజదేహంబెల్ల మాడిపోన ననుష్ఠానసామర్థ్యంబున నూతన దివ్యదేహంబు కొంతకాలమునకుఁ దాల్పఁగలిగె. అప్పటికి వసిష్ఠుల యనుమతివడసిన విశ్వామిత్రుండు లోకమున ‘బ్రహ్మర్షి’ యనిపించికోఁ జాలెఁగాదే. అట్టిమొదలఁ గేవల హీనజాతి సంజాతుండవు. నీవేమి? ఈమాత్రమున నుత్తమ బ్రాహ్మణుఁడవుగాఁ బరిగణింపఁ బడఁజాలుటేమి? నీవిప్పటికయిన ననుతాపంబునంది నేఁజెప్పినట్లు చేసి పాపంబుఁ బాపుకొందువేని ముందు జన్మమున బ్రాహ్మణుండవు కాఁగలుగుదువు. కాని యేమైన నిపుడు కావు. ఇంక నింటి త్రోవఁ బట్టుము.’ పొమ్మని శ్రీగురుండెంత చెప్పినను లబ్ధసుఖుండాతండటువాసిపోయి నీచత్వంబునం జొరనొల్లఁడయ్యె.

తే. వేదవిడుచునె దొరకిన ♦ పెన్నిధినట?
మర్త్యుఁడమృతంబును ద్యజింప ♦ మదిఁదలఁచునె?
కడుపుమాడినగిడ్డిలే ♦ గడ్డివిడునె? ।
జ్ఞానమొదవిన నొల్లునే ♦ హీనగతిని? ॥

వాఁడు తానగ్రజాతిం జేరిపోయితిననుకొన్నవాఁడై తిరిగి మాలపల్లికేగనని యక్కడనే కూరుచుండె. కొంతసేపటికి వాని పెండ్లము బిడ్డలు నటకువచ్చి వానినింటికి రమ్మనిపిలిచిరి. తాను బ్రాహ్మణుఁడనైతిననుచు వారిని దూరముగా నుండుఁడనియె. ఆ మాటలువినివారచ్చెరుపాటున ‘నిదియేమి? నీకుఁ బిచ్చియెత్తినదా?’ యనుదాని నాబిడ్డలతల్లిని వాఁడు గొట్టఁబోయెను. అపుడా మాలెత యేడ్చుచుం గేల్మోడ్చి గురువులవారు విననిట్లు మొఱ్ఱవెట్టె: ‘బాబూ! నన్నిప్పుడెక్కడికిఁ బొమ్మనునో చూడుండి.

నేనక్కడినుండి యీబిడ్డలందఱికిఁ గూడు గుడ్డయుం దెచ్చిపెట్టఁ గలను? మీరే యీయన బుద్ధిమరల్పవలెను. లేదా నేనిక్కడనే యురిపోసికొని చావవలసినదే' యను మొత్తుకోలువిని యాపతితుని దెసంగని నవ్వుచు గురుప్రవరుండు ధర్మసూక్ష్మం బిట్లుగ్గడించె: 'ఓయీ! యింకనైనను నామాటవిని యింటికిఁబొమ్ము. దారపుత్త్రుల నేడిపించిన నీకింక సద్గతికలుగునా? కలుగదు. ఇహమున సాంసారిక సౌఖ్యంబనుభవించుచునే ధర్మంబువీడకుండేని భవాంభోనిధి దాఁటఁగలవు. కావున్న ముందే భార్యయని యొర్తుఁ బరిగ్రహింపకుండవలసినది. పరిణయమైన పిదుట కూడనిదనిసుమ్ము. సూర్యచంద్రాదులు సాక్షులుగాఁ గొన్నదాని న్విడనాడుట దోషభాజక మాటటుండ నీకిఁక గతియేలేకుండెడి' ననిరి.

అంతఁ జేతులుకట్టుకొని యాపతితుండు, 'స్వామీ! జ్ఞానినైయు మరల దైన్యంబు నెట్టుకనఁగలననఁగా గురుస్వాములు వానిమాటలకుఁ దమలోనవ్వుకొని వీనియొడలిపై నలఁదించిన బూదిదులిపించిన నన్నియునుడిగెడి ననుకొని యొకశిష్యుం జేరఁ బిలిచి ధనలుబ్ధు నెవనినైన వేగఁగొనిరమ్మని యానవెట్టిరి. వాఁడును బోయి యాయూర వాణిజ్యరతుండగు నొక ద్విజుంగొనివచ్చె. గురుండాలుబ్ధుని [illegible]: 'ఓయీ! యీపతితుని స్నానము చేయింపుము. ..సికిపుడు కలిగిన తెలివియుడిగి సంసారాసక్తుండు కానోపు' ననెను. ఆతండు వెనువెంటనె వానినెత్తి నొక కుండెడునీళ్లుపోసెను. దానివలన వానియొడలిపైనున్న బూదియెల్లఁ గొట్టుకొనిపోయె. అదిపోవఁగనే వాఁడంతయు మఱచి భ్రాంతిఁగొని యపుడు తనపెండ్లమును బిడ్డలంజూచికొని వారింగౌఁగిలించుకొని యిట్లడిగె: 'ఇంతకుమును పాకత్యణము నామతిపోయె. మీరందఱిక్కడి కెందులకు వచ్చితిరో చెప్పుఁ' డనుచు విస్మితమానసుండై దారపుత్త్రులతో నింటికేగె. వారివల్ల జరిగినదెఱిఁగి వెఱఁగుపడియె. ఆయాకస్మికములగు మార్పులంగన్న లోకులు నేమి విచిత్రమిదని యనికొఁజొచ్చిరి. త్రివిక్రముం డయ్యెడ గురున

కిట్లనియె: 'స్వామీ! నాకిపుడొక గొప్పసందేహము కలిగె. దయచేసి వినుండు. అదేమందురేని వాఁడు జాతిహీనుండైనను ప్రసాదింపఁబడిన జ్ఞానమెల్ల నిట్లు క్షణమాత్రంబున నెట్లుపోఁగలిగె? సెలవిం'డని మ్రొక్కెను. గురుండు సస్మితవదనుండై యిట్లుత్తరం బొసఁగె: 'ఓయీ! యేమున్నది? భస్మలేపనంబున నేకదా వానికా జ్ఞానముకలిగెను. అదికడిగినవెంటనే వచ్చినది వచ్చినట్లు పోయె. ఇంకేమున్నది? భస్మమహిమంబిట్టిదని యెఱుంగుము. కావుననే శివుండది ధరించుసుమ్ము: అద్దానికి మహాత్ములచేయి తగిలినమాత్రమున నయ్యది ప్రపంచమును బ్రహ్మమయంబుఁ గావింపఁజాలు' ననియె. అట్లయిన భస్మమహిమంబు వివరింపుఁడని త్రివిక్రముండు వేఁడె. కావున శ్రీగురుఁడింక భస్మమాహాత్మ్యంబు బోధింపఁగడంగెడి'నని సిద్ధుండు నామధారకునకుం దెలిపె.

కర్మకాండము — ౧౯దశము.

నామధారకుండు గురుండు మున్ను తెలిపిన భస్మమాహాత్మ్యంబుఁ దనకు బోధింపుమనవుడు సిద్ధుండిట్లు చెప్పుచున్నాఁడు. శ్రీగురుండు త్రివిక్రమ సంప్రశ్నంబునకు మెచ్చియిట్లు వివరింపఁ దొడంగె: 'పూర్వము కృతయుగమందు ముక్తసంగుండు వామదేవాఖ్యుఁడొక యోగి సత్తముండుండె. అతండు శుద్ధుండును బుద్ధుండును బ్రహ్మవేత్తయునై కామక్రోధాదులుడిగి జీవన్ముక్తుండన నిస్పృహుండయి తనలోఁదా నానందించుచుండె. అమ్మౌనిశేఖరుండు జటావల్కలాజినధారియై బూదిఁబూసికొని యిటునటు సంచరించి తుదకు నరసంచార విరహితంబగు క్రౌంచారణ్యదేశంబునం జేరె. ఆ ఘోరాటవిలో నతిక్రూరుండనేక ప్రాణిభక్షకుండొక బ్రహ్మరాక్షసుండుండె. వాఁడయ్యెడ కేగుదెంచిన యమ్మౌనిసి ధురుంగని సమృద్ధిగా నరవారకఁగదా యనుకొని యాఁకలితీర్చుకొన నాతని గుటుక్కున మ్రింగివేయునోయనఁబంట్లు కొఱుకుచు మీఁదికివచ్చి మోరచాఁచె. అయుగ్రాకృతిఁగనియు

జ్ఞానియగు వామదేవుండించుకయు జంకఁడయ్యె. ఏమిచెప్పుదు? మున్యంగభస్మ స్పర్శమాత్రంబునన యాక్రూరరాక్షసుండు మహాజ్ఞానియయ్యె. దానవాతనికిఁ బూర్వజాతి స్మృతికలిగె. పరుసవేదితాఁకున లోహంబు స్వర్ణంబైనభాతి మానస సరోవరోదక స్నానంబునఁ గాకంబు హంసంబైనకైవడి జంబూనదింబడినమన్ను బంగారమైనభంగి వాఁడు పరమపాపుండయ్యు నమ్మౌనిస్పర్శంబున నపేతపాపుండయ్యెసుమ్ము. ఏకోర్కెయయినఁ దీరనగుఁగాని యంటిన మాత్రమునఁ బాపంబులెల్ల గెంటజాలు సత్పురుష దర్శనంబు దుర్ఘటముగదా. మానవుల నేనుంగుల మ్రింగిన నవ్వాని యాఁకలితీఱదో సప్తసముద్రములును పానము చేసిన నవ్వానిదప్పి యడంగదో యట్టి పరమపాపునికి క్షణమాత్రంబున మునిస్పర్శంబుననవ్వెల్ల నడఁగి క్రోధాదులుసుడిగి శాంతియొదవి జ్ఞానంబబ్బె. చూచితే? ఆతఁడు మ్రింగవచ్చినవానికి లొంగిపోయి మౌని పాద జలజంబులకడవంగి ‘గురూత్తమా! రక్షింపుము రక్షింపుము. నీవే సాక్షాజ్జగదీశ్వరుండవు. ఘోరసంసారార్ణవ మగ్నుండనగు నన్నుద్ధరింపవలయు. మీకటాక్షవీక్షణంబున నాదోసఁగులెల్లఁ బాసె. నా చెడ్డ తలంపులెల్ల వడ్డగింపఁబడియె’ ననుచు బహుప్రకారంబుల నమ్మౌని శేఖరు నగ్గించె. అప్పుడు కృపాళుండగు నావామదేవుం డవ్వానిం గని యిట్లడిగె: ‘ఓయన్నా! నీవెక్కడఁబుట్టితివి? ఈ దిక్కుమాలిన యడవిలోఁ బడియుండువేల?’ యనియె. అది విని వినతుండౌ నారాక్షసుం డిట్లు బదులు పలుకు:

‘స్వామీ! మీదయవల్ల ననేకజన్మజ్ఞానంబు నాకుఁ గలిగె. అదిప్పటికిరువదేనుపుట్టువులకుఁ బూర్వము నేనుత్కృష్టజన్మమంది యుంటినని స్మృతికివచ్చుచున్నది. అప్పుడేనుదుర్జయాఖ్యుండనొక్క యవనావనీపాలుండనై యుండి దురాచారంబులకు లోనైతి. అన్యాయశ లోకుల కెన్నియో బాధలఁ గలిగించితి. మదోన్మత్తుండనై పరదారలఁ బెక్కురఁ జెఱఁగొంటి. మఱెందఱినో నిర్బంధించితి. అట్టియబలల దినానికొకరితనుగా ననుభవించి విడిచి

తిరిగి వారిముఖాలవంకఁ జూడక వారిగతి విచారింపక యుండెడి వాఁడను. ఇట్లుండ నొకప్పటి కావెతలపాలయినసుదతులందఱైక కంఠ్యముగాఁ గోపముకొలఁది శాపంబువల్కిరి. ఇం దేనాయా రాజుల జయించి కొనితెచ్చిన వారివారి యంతఃపుర కాంతలుం గలరు. ఎక్కడెక్కడి సుందరులను బలాత్కారముననేని రొక్క మిచ్చియేనిఁ జేరఁదీసితి. మాదేశమునందలి బ్రాహ్మణులు దేశాంతరమున కేగిన వారియిల్లాండ్రను బట్టితెప్పించి కులముఁ జెఱిచితి. ఎందఱో సాధ్వీమణుల సువాసినుల రజస్వలలం గన్నియల న్నాయధీనఁ జొనర్చికొంటిని. ఇట్లు దేశోపద్రవ మొదవించితి. ఇట్టిట్టు నేఁ జెఱఁబట్టినవారు బ్రాహ్మణులందు మూఁడువందలు క్షత్రియులందు నాల్గువందలు వైశ్యుల నాఱువందలు శూద్రులు వేయిమంది చండాలాంగనలు శతసంఖ్యాకులు పుళిందస్త్రీలు పది వందలు మైందులో నైదువందలు చాకెతలు నాలుగునూర్లు నిం కేమి చెప్పుదు రోవెలందు లసంఖ్యాకులు. ఈ తెఱంగున మదోన్మత్తుండనై తప్పుఁద్రాగి యొందఱెందఱ పొందునందియుఁ దృప్తి నందనైతి. తుట్టతుదకు నాకు క్షయరోగము సంప్రాప్తమయ్యె. పరరాజులు నన్నుజయించి నారాష్ట్ర మాక్రమించుకొనిరి. అంతఁ గొంతకాలమువఱ కిడుమలఁ గుడిచి తుదకు మడిసితి. యామదూతలు నన్నుఁగొంపోయి ఘోరనారకంబులకుం దార్చిరి. అటఁ బదివేలు దివ్యవర్షములవఱకు దారుణయాతనలకు లోనయితి. పిదప నూఱు దివ్యవత్సరములు ప్రేతరూపంబున నుండి తిరిగి పరేతరాజ పురంబుఁ జేరి దుర్గతి ననుభవించితిని. రెండవది పులి పుట్టువు. మూఁడవజన్మమున నజగరమనైతి. నాలవ భవమునఁ దోడేల నయితిని. అయిదిట నూరఁబందినై జన్మించితి. షష్ఠము శరభజన్మము. సప్తమమునఁ గుక్కనయి జనించితి. ఎనిమిదవజనిని జంబుకంబనైతి. తొమ్మిదిట జింకనైతి. దశమావిర్భవమునఁ గుందేలనయితి. పదునొకండవభవమం దేఁగోఁతినైతి. పండ్రెండవది చీపరపిట్టపుట్టువు. త్రయోదశావిర్భావమునఁ గప్పనై యొప్పితి.

చతుర్దశంబునఁ గాకమనైతి. పదేనవపుట్టుక నేనెలుఁగుబంటినయితిని. పదాఱిట నడవికోడినైతి. పదేడవపుట్టున గ్రుడ్డిగాడిదనయితిని. పదునెనిమిదవ జన్మమునఁ బిల్లినయితిని. తరువాత మరల మండూకజన్మము. ఇరువదవది తిరిగి వాయసజన్మము. ఇరువదియొకటవది చేఁపపుట్టువు ఇరువదిరెండవసారి నేనెలుకనై యొక పిల్లినోటఁబడి యిరువదిమూడవ పర్యాయము గుడ్లగూబనయిపుట్టితిని. ఇరువదినాల్గవ భవమున నేనుంగనైతిని. తుట్టతుద కిపుడీ బ్రహ్మరక్షస్సనయి రాత్రింబవళ్లిట నొంటరిగాఁ బడియుండి పలుబాములనందుచు నీయటవీస్థలిఁ దినఁదిండియుఁ ద్రాగనీరును లేక దుఃఖించుచుంటి. ఇట్టి నాకంట మీరు పడ్డంతనే గర్భాత్రము కొలఁది మిమ్ము దిగమ్రింగివేయు తలంపుతో మీమీఁది కుఱికితి. కాని మిమ్ము స్పృశించిన మాత్రేన నాపూర్వజన్మ పారంపర్యం బెల్లను నామనమున కద్దమునఁ బెట్టినట్లగపడుచున్నది. స్వామీ! ఏమి చెప్పుదు? అహా! ఈదురాత్ముఁడు వేయిజన్మాలఁ జేసిన ఘోరాఘంబెల్ల నొక్కపెట్టునఁ దుడిచిపెట్టినట్టు లయిపోయె. ఇఁక నాకుఁ బుట్టువే మట్టుపడెడుఁగావుత. బాబూ! నన్నీ ఘోర సంసారార్ణవమునుండి యువ్వలఁబడవేయుఁడీ. మానీంద్రా! దైవయోగమున నాకిప్పటి కేపుణ్యలేశముననో మీరలే నాకిట్లు తారకులరుగా దొరకితిరి. మీరు పరమాత్ములరుగారు. మిమ్మంటినమాత్రమునఁ బాపిని దురాచారుండ నగునా కింతటి జ్ఞానసంపద నొడఁగూర్పఁ జాలిన వారలు మీరలీశ్వరులు గాకొరులా? మహానుభావా! కాకున్న మీపాదాబ్జాతముల కింతటి మహత్త్వమెట్లుకలిగెనో దయతోడ నెఱుంగఁజెప్పవే' యనివాఁడతిభక్తియుక్తుండై ప్రార్థించినంత సంతుష్టచేతసుండయిన వామదేవుండిట్లు బనులుపలికె:

ఓయీ! యిదెల్ల నామహిమము కాదు. ఇదె నాయొడలిపై నేనలందికొన్న భస్మముయొక్క మహాత్మ్యము. ఆబూడిద నీ కేమాత్రమో యంటినందువల్లనే నీకిట్లనేకజన్మ జ్ఞాపకంబు కానయ్యెనోయీ. ఆభస్మమహిమము నీకేకాదు బ్రహ్మాదులకు

నగోచరము పరమేశ్వరుఁడద్దానినెప్పుడు ధరించునది పరమాత్ములు వర్ణింపఁగలుగుదురా! అదియెల్ల నాశివునికే యెఱుక. భస్మమాహాత్మ్యం బపారంబయినను నిదర్శనమున కొక్కంత నుడివెద. వినుము. మున్నొక కర్మభ్రష్టుండైన దురాచారుండు ద్రావిడ విప్రుండుండె. వాఁడొక శూద్రాంగన తగులంబునం బడెను. వాని నూరివారెల్లరు వెలివెట్టిరి. బంధుగులు వానిం బిలువరైరి. తుదకుఁ దల్లిదండ్రులే వానిని జేరనీయకుండిరి. అయినను వాఁడా కులటపొందు విడువఁడయ్యె. ఆదౌర్భాగ్యునికిఁ గంజాద్రావ నలవాటయ్యె. అందులకు డబ్బులేక కన్నాలు వేయఁదొడఁగె. తుదకు వాని విషయము 'భ్రష్టస్య కావాగతి' యన్నట్లయ్యె. అట్టివాఁడొకరేయిఁ దాగి యాస్వైరిణి యింటికేగ నద్దాని శూద్రప్రియుండు వేఱొకఁడుండటఁ దారసిల్లి వీనిని సున్నములోని కెముక లేకుండ నలుగఁబొడిచి గతప్రాణుండయ్యెనని నిశ్చయించుకొని యాయూరి వెలుపలఁ బొదలనడుమ నొక గోతిలోఁ బాఱవైచెను. వానికింకఁ గొనయూపిరి యుండెఁగాని కదల మెదల లేక యుండె. కొంతసేపటి కాచేరువ భస్మరాశియందుఁ బన్నుండి యాఁకొన్న యొకకుక్క యామృతప్రాయునిఁ బసిపట్టి చీల్చితినవలెనని దగ్గఱి యాకళేబరము నాపాదమస్తకమును వాసనఁజూచె. అయ్యెడ నాకుక్క యొడలినంటియుండిన బూడిద యాచచ్చియున్న బాపని వాని శిరమున బొమ్మనం జేతుల నంటెను. అంతవాని కొనపాస వెడలు నెడ యమదూతలువచ్చి వానింగట్టికొట్టి యమలోక మార్గంబుఁ బట్టింప నుంకించుచుండిరి. ఇంతలోఁ బిలపిలలాడుచు రుద్రాక్షపేరుల వారలు శివదూత లెక్కడినుండివచ్చిరో కటారిబూని వటనూడిపడ్డట్లయిరి. వారికాలకింకరులతోఁ గోపంబుమీఱ 'నేమిది? భస్మలిప్తంబయి కైలాసార్హంబగు నీశవమును మీరేడకుఁ గొంపోవుదురు?'అని యదలించి కొట్టఁబోయిరి. ఆ యమదూతలదికని వెఱఁగుపడి యాకళేబరమచటనేవిడిచి 'మొఱ్ఱో' యని పాఱి తమ ప్రభువుకాళ్లమీఁదఁబడి 'బాబూ! ఇఁక మేమా భూమిపైఁ ద్రొక్కము

ఆశివదూతలు ఘోరపాపుల దేహముఁ గూడఁ బోనీయక మమ్ముఁ జావమోద వచ్చుచున్నారు. ఇఁక మే మానరలోకమున కేగిన లాభము లేకపోఁగా శివదూతల చేతులలో మాప్రాణాలుకూడ దక్కునట్లు లే'వనిరి. ఆదండధరుం డదివిని కుపితుండై తన దున్న పైనెక్కి రాఁదగినంత వేగముగా వచ్చుచుండ. త్రోవలో నాశవ ముంగొనిపోవుచున్న ప్రమథగణములతోఁ దారసిల్లి వారినాపి యిట్లడిగె: 'ఏమీ! నానౌకరులం గొట్టి మా ప్రేతమును మీ రపహరించుచున్నారా? ఘోరపాపంబు లెన్నో మూటఁగట్టుకొన్న యీ పాపుశవ మెక్కడ? మీ కైలాస మెక్కడ? ఇట్టి వానిని మీ దివ్య విమానములోఁ బెట్టుకొనిపోవుటకంటె మౌఢ్యము వేఱున్నదా? చాలుఁ జాలు. ఇఁక మా నౌకరుల తెరువునకు రాఁగూడదు. ప్రేతము విడిచిపొం'డనపుడు నాగణము లిట్లు శమనునికి బదులిడిరి: 'ఏమయ్యా! మమ్మేమో మందలింప వచ్చినావు. ముందు మీనౌకరులకుఁ గన్నులున్నవా? చెప్పుము. కాకున్న ముఖమున వక్షమున బాహువుల భస్మము పూయఁబడియున్న యిద్దానిం దాఁకుట సాహసింపఁదగునా? భస్మాంకిత మృతకళేబరంబెల్లఁ గైలాసంబున కానేయంబని మా యీశ్వరాజ్ఞయాయె. బూదిఁ బూసికొన్నవారి కెల్లరకు శాశ్వతకైలాసవాసం బిట్లేర్పడియుండ మీదూతలీ భస్మాంకిత శవము తెరువునకు వచ్చుట వారితప్పా? మా యేలిక యాజ్ఞచొప్పునఁ బ్రవర్తించుట మాతప్పా? తమది కానిదాని నంటవచ్చినవారి నక్కడనే మట్టువెట్టక పోనిమ్మని విడిచినందులకా పైఁబెచ్చు మీరు మమ్మేమో తర్జింప వచ్చితిరి. చాలుఁజాలు. ఇఁకముందైన మీదూతలకు బుద్ధిఁ జెప్పుకొనుఁడు: 'ఎట్టిపాతకము లొనర్చినవారయ్యు భస్మధారణ మొనర్చినయెడ నవ్వారు దండ్యులు గానేరరు. వారి నెన్నఁడు నేదోసఁగులు నంటవు. వారు స్వర్లోకంబున కర్హు'లని మీనౌకరులకు బోధించికొనుఁ'డని శివదూతలు వల్కినదెల్ల విన్న యా సమవర్తి యట్ల కానిమ్మని తనదూతల దిక్కయి యిట్లుపన్యసించె: 'బెంకలారా!

మీరింక భస్మాంకితుల నెల్లర శైవులనుగాఁ బరిగణించి వారినంటఁబోకుఁడీ. వారెన్ని పాపకృత్యము లొనర్చినవారయ్యు మనపురంబునకు రాఁదగ్గవారుకారు. బూదియు రుద్రాక్షపేరులును ధరించినవారెల్లరు రుద్రులనుకొని మీరు తొలఁగిపొండని ప్రేతరాజు నిజదూతలకుఁ దెల్పిన యీభస్మమహిమ మాకర్ణించితివిగదా. కావుననే భక్తితో నేనాబూదిఁ బూసికొంటినోయీ, రాక్షసా! దీనినాఫలము దేవతలకును దుర్లభమునుమ్ము. సాక్షాత్పరశివుండిద్దానిం బ్రీతినై ధరించుటయే యందులకుందార్కాణ' యనవినిన యారాకాసి యిట్లు ప్రార్థించె: 'ఓయీ! జగజ్జీవనా! వామదేవా! మీరే పరమేశ్వరులరు. అనేక జన్మసుకృతి కలిగింపఁజాలిన మీపాదంబుల దర్శింపఁజాలితి. ఇపుడు మీదర్శనం బబ్బుట ప్రాగ్జన్మార్జిత పుణ్యలేశమునన. ఔనౌను. ఇపుడు నామదికొకటి పొడకట్టుచున్నది. నేను మున్నేలికనైయుండఁ జేసినసుకృతములు కొన్ని లేకపోలేదు. అడవులలో బావులుత్రవ్వించితి. బ్రాహ్మణుల కగ్రహారంబులిచ్చితి. ఇంకఁ జేసిన యగణిత దోషరాసు లెన్నియున్న నీసుకృతఫలమును దక్కవలెఁగాన నేనా భూపాలకదశ యుడిగి మృతుండనైనవెనుకఁ జిత్రగుప్తులం బిలిచి తెలిసిన యమధర్మరాజు నాయిరువదైదవ జన్మమందు నాసుకృత ఫలముఁ గందుననియుండెఁగాదే. ఇంకేమి? ఆపుణ్యఫలముననే భవత్పాదదర్శనము. స్వామీ! యింక నన్నుద్ధరించి తీరవలయు. కావున నోహో జగద్గురూ! ఆభస్మధారణ విధానం బది యెట్లో నాకు స్పష్టము గావింపుండీ' యని సాఁగిలఁబడెను. అంతం గృపామతియగు వామదేవుండు 'భస్మధారణవిధానం బెఱింగించెద విను' మని యిట్లుద్బోధింపఁదొడంగె.

ఒక్కెడ మందరపర్వతంబునకుఁ గోటిగణయుక్తుండై సాంబుండు క్రీడార్థం బేగుదెంచె. అచ్చోటి కింద్రాదులగు ముప్పది మూఁడుకోట్ల దేవతలును దిక్పాలురుం జేరిరి. చిత్రసేనాది గంధర్వ వారంబును యక్ష ఖేచర పన్నగ విద్యాధర కింపురుష సిద్ధసాధ్య

గుహ్యకాదులును వసిష్ఠ నారదాది మహర్షులును దేవాచార్యుండౌ బృహస్పతియు నార్యముండును దక్షాదులును బితృదేవతలు నూర్వశీ ప్రముఖాప్సరస్సమూహంబులును ద్వాదశాదిత్యులు నష్టవసువులు సప్తమాతృసహిత చండికాదేవియు నశ్వినీదేవతలును విశ్వేదేవతలును మరుద్గణంబులును మహాకాల మహానీలాదులును భూతేశులు నందికేశులుమణిభద్రవీరభద్రవృకోదరులును షట్కర్ణ శంఖకర్ణులును గుంభోదర మందోదరులునువికటకర్ణధార ధారకేతుప్రముఖ వివిధవర్ణాంగరూప ప్రమథవరేణ్యులు నానాస్త్రపాణులై బహువాహనారూఢులై యటకేతెంచిరి. తత్తద్గణానేక మండిత మండపమధ్యస్థ సప్తప్రభావళియుక్త సింహాసనంబున రవికోటితేజుండైన శివుండు దేదీప్యమానుండై

సీ. ఆపాదమస్తక ◆ మహిభూషణంబులు
　　జడలందుఁ గమనీయ ◆ చంద్రకళలు
పంచవక్త్రంబుల ◆ భాభాసమానము
　　ల్చంద్రసూర్యాగ్ని వీ ◆ క్షణగణములు
కరముల డమరుఖ ◆ డ్గత్రిశూలాంకుశ
　　పరశుపినాకఖ ◆ ట్వాంగబాణ
హృగ్పానపాత్రలు ◆ మేనెల్ల భస్మంబు
　　వ్యాఘ్రాజినంబందుఁ ◆ బైనసంగ ॥

తే. దివ్యకర్పూరగౌరాకృ ◆ తిందలిర్చు ।
కామసంహారి యోగిలో ◆ కైకవంద్య ।
సచ్చిదానందమూర్తియౌ ◆ సాంబమూర్తి ।
భక్తవాత్సల్యపూర్తి యై ◆ స్ఫూర్తి ॥

సీ. ధగధగలాడెడి ◆ తనుకాంతి పెంపొంద
　　మణిమయహారము ◆ ల్భాసిలంగ
బగడంపుటధరంబు ◆ పైనముక్కుముత్తె
　　మింపుగా లేనవ్వు ◆ సొంపుగులుక

నందమాహామున ♦ నష్టమీతిథినాఁటి
నెలపోల్కి-రతనంపుఁ ♦ దిలకమమర
ధమ్మిల్లకుసుమా స ♦ వమ్ముగ్నమూఁగిన
భృంగావళుల్వంది ♦ బృందములుగ ॥
తే. దాడిమచ్ఛాయమెఱయు వ ♦ స్త్రముధరించి
రత్నఖచితకంకణ నూపు ♦ రములమించి
మంచుమలపట్టి పతివామ ♦ భాగమందు
విశ్వవందితగానంపుఁ ♦ బెంపునందు ॥

తత్పరిషన్మధ్యంబున సనత్కుమారుం డీశ్వర చరణయుగంబున కెఱఁగి సవినయంబుగా నిట్లులడిగె:‘ఓహో! ఉమాకాంతా! జగన్నియంతా! ముల్లోకంబులధర్మార్థకామమోక్షప్రదాతలు మీర లేకదా. లోకులపాపంబులంబాపివారలభవాంభోనిధినుండి తరింపఁ జేయునేకాదే మీరెల్లధర్మంబుల నుగ్గడించుచుందురు? స్వామీ! నాయెడ దయఁజూచి యల్పశ్రమంబున నధికఫలంబుఁ గూర్చు చతుర్వర్గ సాధనం బొండుసెలవిండు. ఇలఁగల సర్వసుకృతంబులు నధికాయాసంబున సాధింపఁ దగినవైయున్నవి. కావున లోక హితంబు సేయు సులభోపాయం బనుగ్రహింపవేఁడితి’ నను భక్త వచనంబుల కాగిరిజావల్లభుండు మెచ్చి యెల్లరుం జెవులొగ్గివిన నిట్లుద్బోధించె:

‘ఓహో! వినుండు. దేవవిహితంబును ధర్మ్యంబును స్వర్గ్యంబు ననంత పుణ్యదంబునై సుకరంబుగా వెనువెంటనే ధర్మార్థ కామమోక్షసాధకంబౌనది త్రిపుండ్ర ధారణంబ సుం’ డనియె. అదివినినంతనే సనత్కుమారుం డిట్లు మరలఁబ్రచ్ఛసేసె: ‘దేవా! అందులకగు విధానంబెయ్యది? సేకరింపవలసిన ద్రవ్య మేది? ఎట్లు ధరింపవలయు? దానికగు శక్తియెద్ది? తదధిదేవత యెవ్వరు? అందుల కధికారియెట్టివాఁడు? ప్రమాణమెద్ది? ఏమి మంత్రము నుచ్చరించుచు నద్దాని ధరింపవలయు? సెలవిం’ డని

యాపరమేశ్వర పాదారవిందంబులకు మ్రొక్కెను. అంతశివుండు కృపాళుండై యిట్లనియె: భస్మంబు కొఱకు గోమయద్రవ్యంబు సేకరించి దేవతాగ్నికార్యంబు జాబాలోక్తవిధి నాచరించి పూర్వ యజ్ఞ సంభూతంబగు భస్మంబు గ్రహింపవలయు. అయ్యది మహా పుణ్య సంపాదకంబు. గ్రహించునెడ 'సద్యోజాత' మను మంత్రంబుఁ బఠింపవలయు. పిమ్మట 'నగ్నిరిత్యా' ద్యుచ్చారణంబుతో నభిమంత్రింప వలయు. అంత 'మానస్తోక' పఠనంబున బొటమన వ్రేలితో నలిపి 'త్ర్యంబక' మనుచ్చరించి శిరమున ధరించునది. తరువాత, 'త్ర్యాయుషం జమదగ్నే' యను మొదలగు మంత్రములతో యథాక్రమంబుగఁద్రిపుండ్రధారణంబుఁగావించుకొనునది. ఆమూఁడిటఁ బ్రతిరేఖయుఁ గనుబొమలకొనలుదాఁటకుండ నుండవలయు. ఫాలభాగంబున మధ్యమానామికలతో నూర్ధ్వాధోరేఖలు లిఖించిన మీఁదట నంగుష్ఠంబుతోఁ డఁ గుడి వైపునుండి యెడమప్రక్కకు మధ్యమరేఖ రచించునది. ఇట్లు దేవతాధ్యానపూర్వకంబుగాఁ ద్రిపుండ్రధారణంబొనరించునది. ఇఁక నందొక్కొక్క రేఖంగూర్చియు దేవతాదులంగూర్చియు వివరించువాఁడను. ప్రథమరేఖకు 'అ'కారము వర్ణము, గార్హపత్యమగ్ని, భూమితత్త్వము, రజోగుణము, ఋగ్వేదము, క్రియాశక్తి, ప్రాతస్సవనము, బ్రహ్మదేవత. ద్వితీయరేఖకు 'ఉ' కారమువర్ణము, దక్షిణాగ్ని, ఆకాశతత్త్వము, యజుస్సువేదము. మాధ్యందినము సవనము, ఇచ్ఛాశక్తి యంతరాత్మ, విష్ణువుదేవత. తృతీయరేఖకు 'మ'కారమువర్ణము, ఆహవనీయమగ్ని, సత్త్వతత్త్వము, జ్ఞానశక్తి, తృతీయసవనము, శివదేవతాకమునుగా భావించి భస్మత్రిపుండ్ర ధారణం బొనరింపవలయు. ఇయ్యది దేవబోధితము. భక్తిశ్రద్ధలతో ముక్తికాముండై యిట్లది ధరించువానికి, బునరావృత్తి లేదు. ఎల్లరకును దాన నిష్టాప్తియుం బురుషార్థసిద్ధియునగునది రూఢము. కావున బ్రహ్మచారులును గృహస్థులును వానప్రస్థులును యతులును బ్రత్యహమునిట్లు భస్మత్రిపుండ్రము ధరింపవలయు. శ్రౌత

స్మార్త కర్మాచరణంబు నెడలను ధరింపఁదగ్గది. దాన మహాపాపోపపాపములు నశించి పుణ్యంబు చేకూరు. స్త్రీశుత్రివిరాత్మహంతలుంగూడ నిట్లు విధివిహిత భస్మధారణం బొనర్చినంత నపేతపాతకు లయ్యెదరు. భక్తితో యథావిధిగా భస్మధారణం బొనర్చువారు దేవవంద్యు లయ్యెదరు. విధియిట్టిదని తెలినయెడఁ గేవల భక్తితో ధరించినను రిక్తపోవదు. ముక్తిచేకుఱు. సందియము వలదు. మఱియుఁ బరద్రవ్యహర్తయుఁ బరనారీప్రియుండును బరనిందకుఁడును బరక్షేత్రాపహారియుఁ బరపీడకుఁడును సస్యారామాదిభంగకారుండు నసత్యవాదియు దుష్టాలాపియు గృహదాహకుండును వేదవిక్రేతయుఁ గూటసాక్ష్యప్రదుండును దుర్వక్తయుఁ గుక్షింభరణంబునై కౌటిల్యంబుఁ గావించువాఁడును గోభూమహిష్యాది ప్రతిగ్రహీతయు నీచులవల్ల ధాన్యాదిదానంబుల గ్రహించువాఁడును దాసీవేశ్యావృషలీ రజస్వలాది గామియుఁ గన్యావిధవాది సంసంగియు మాంసగోరస సాముద్ర ద్రవ్యాది క్రయకారియు నీఁడువాఁడననేల యెట్టి జ్ఞాతాజ్ఞాత మహాపాతకియైనను దుదకుఁ బశ్చాత్తప్త మానసుండై పూర్వోక్త విధ్యనుసారముగాఁ ద్రిపుండ్ర ధారణం బొనరించికొన్న శుద్ధుండై తీఱునని నమ్మవలయు. భస్మధారణంబు బహుళపాపఘ్నం బౌనంతటి మహత్తు కలదయ్యు శివనిందకునిఁ దద్ద్రవ్యాపహారిని శైవదూషకుని మాత్రమెందును బునీతులఁ గావింపదుసుండీ. శివభక్తుండై గళమున రుద్రాక్షమాలికయు నుదుట భస్మత్రిపుండ్రమును ధరించువాఁడు త్రిలోకపూజ్యుఁ డయ్యెడి. తద్భస్మధారణ మాత్రంబునన పుడమింగల తీర్థంబుల నన్నిట మునింగినంతటి సుకృతంబును సర్వమంత్ర జపానుష్ఠానాదికంబులం గల్గుఫలంబును సుకరంబుగాఁ జేకుఱు. వేయిజన్మంబులం జేసిన మహాపాతకంబైనను క్షాళితం బయ్యెడి. పితరుల కెల్ల నుత్తమగతి గలిగెడి. ఇదియదియననేల బూదిఁబూసికొన్నవారికి నిహమున నాధివ్యాధి భయంబు వీడి యఖిలసౌఖ్యంబును దీర్ఘాయువును దివ్యైశ్వర్యంబును జ్ఞాన

సంపత్తియు నొందెదరు. తుదకవ్వారిని దివ్యవిమానారూఢులం
గావించి యప్సరసలు సేవింప స్వర్లోకంబునకుం గొంపోవుదురు.
వారు సిద్ధాది దేవవంద్యులై చిరకాలము స్వర్గసౌఖ్యము లనుభ
వించిన వెనుకఁ గల్పశతంబు బ్రహ్మలోకంబున నుందురు. పిదప
బ్రహ్మకల్పత్రయంబు వైకుంఠ వాసంబొనర్చి తుదకు శివసాయు
జ్యంబు నందెద రది నిస్సంశయంబు. ఓయీ సనత్కుమారా!
కావున, నీవింక యథావిధిగఁ ద్రిపుండ్రధారణం బొనర్పుము.
ఇది వేదోపనిష త్సమ్మతముసుమ్ము. దీనఁ జతుర్విధ పురుషార్థంబు
లందఁగల్గుదువు. ఈ నానుడు లాలకించిన వారెల్ల రట్లు కావించి
తరించెదరు గావుత' మని వృషధ్వజుండు పల్కి కైలాసంబునకుఁ
బోయె. అపరిమితానంద భరితుండైన సనత్కుమారుండును
బ్రహ్మలోకంబున కేగె' నని దయాన్వితుండై వామదేవ మహా
ముని బోధింప వినిన యా రాక్షసుండు భక్తిమీఱ నాతని చరణాబ్జా
తంబుల కెఱఁగె. అంత వామదేవుం డిట్లను. 'ఓయీ! నాయొడలి
భస్మం బంటుట చేకదా నీకు జ్ఞానంబొదవె' ననుచు భస్మమభి
మంత్రించి యా రాక్షసునకుం బ్రసాదించె. వాఁడు నప్పుడ యథా
విధిగఁ ద్రిపుండ్రంబు ధరించి సద్యస్తేజోమయుండును బ్రహ్మా
నంద నిమగ్నుండును ప్రభాకర ప్రభా భాసుర దివ్యదేహుండుం
గానయ్యె. అంత నాతఁడు వామదేవ సంయమీంద్రునకుఁ బ్రద
క్షిణ నమస్కారంబు లర్పించునంతలో స్వర్లోకంబునుండి దినకర
కోటి దేదీప్యమాన విమానరాజం బాతనికొఱకై యానీతం
బయ్యె. అతండు నందెక్కి యపవర్గంబునందె. ఇట్లు వామదేవుం
డాతనికిఁ గైవల్యంబుఁ బ్రసాదించినవాఁడయ్యె. అతండు సాక్షా
త్పర శివుండుసుమ్ము. శ్రీమూర్త్యవతారుండును జగద్గురుండు నగు
వామదేవుండు నరరూపంబున జగంబు నుద్ధరింప భూలోకంబునఁ
బర్యటనం బొనర్చుచుండెడి. భస్మమాహాత్మ్యంబు వరిష్టంబు.
అయ్యది గురుహస్త గళితంబాట నత్యధిక ఫలదంబగు. కావుననే
బ్రహ్మరాక్షసుండును క్షణమాత్రంబునఁ బరపారముఁ బొందఁగలిగె.

మంత్రాదులు తరింపఁజేయునవిం కెన్నియుం గలవుగాని యెం
దైనను గురువుల యందలేనిదేదియు నెఱవేఱదు. ‘నాస్తి తత్త్వం
గురోః పరం’ మ్మని ప్రమాణము కలదుకదా. భస్మమహాత్మ్య మిట్టి
దని మున్ను శౌనకాదులకు సూతుండును బలికియున్నాఁడు.
దానికి గురుకటాక్షంబు కూడ జతపడిన నిఁకఁ జెప్పనేల?’ యనుచు
శ్రీగురుండు త్రివిక్రమున కెఱింగించె. అతండును గురుపాద ద్వం
ద్వంబునకు సాష్టాంగ ప్రణామంబు నల్పి వారిసెలవుఁగొని స్వస్థా
నంబునకు మఱలె. ఇట్టి శ్రీగురూపదేశంబున నెల్లరు జ్ఞానులై
రనుచుఁ బరమాదరంబుమెయి నాసిద్ధజ్ఞాని శ్రద్ధాళువగు నామ
ధారకున కుపదేశించెను.

కర్మకాండము — ఉపశమము.

నామధారకుండు సిద్ధపదంబులకుఁ బ్రణతుండై, ‘భవ
తారకా! భవత్కృపాప్లవంబూఁతగా నవిద్యాంభోనిధినుండి యుత్తీ
ర్ణుండనైతి. మీరలే నాకుం బ్రోవఁజూపిన సారథులైతిరి. నాకుఁ
బరమార్థంబు లభింపఁజేసిన గురునాథులీరలు. ఇట్టిమీ ఋణమే
నెన్నితరముల నైనం దీర్పఁగోఁ జాలుదునే! దయానిధీ! అపూర్వ
గాథ లెన్నియో తెల్పితిరి. పతితునిచేఁ ద్రుటిలో సామ్నాయంబు
లెల్లఁ బల్కించేసిన తెఱంగెఱింగించితిరి. త్రివిక్రమునికి జ్ఞాన
బోధ గావింపఁబడిన రీతిఁ దెలిసికొంటి. అవ్వలికథ వినిపింపుఁడీ’
యనివేఁడిన సిద్ధుండును సముదితాంతరంగుండై శిష్యుం దరిఁ జేర్చి
సాదరవాక్కుల నిట్టులు పల్కఁ దొడఁగె: ‘ధన్యుండవోయీ, గురు
చరితామృతంబు నీవీనుల సోఁకు భాగ్యంబు గంటివి. దాన నఖి
లేష్టంబు లందఁజాలుదువుగాదే. శ్రీగురుకృప నీయెడఁ గలిగె.
జన్మరాహిత్యంబుఁ గంటివి. నీమనంబు గురుపదలగ్నంబయి యున్నది.
నీప్రశ్నంబులవల్ల నీనావాక్కును ధన్యంబయినది. శ్రీగురుమహి
మంబుఁ దెల్పు నుపాఖ్యానంబు లెల్లను జెప్పెదు నేని గ్రంథము
విస్తరించును. కావున సంక్షేపముగాఁ బల్కెదను. అయిన

నాతని మహిమము పండితులకే పూర్తిగా గోచరముకానేరదు. ఇంక మందబుద్ధినగు నాకా? కానిమ్ము. యథామతిం దెల్పుదును.

నరరూపంబునం గానుపించు చున్నను నాతండు త్రిమూర్త్యవతారుండని క్రమముగాఁ దన్మహిమంబు లోకవ్యక్తంబు కానయ్యె. తద్దర్శనార్థము భక్తులు దూరదేశంబులనుండి వచ్చి యిష్టార్థంబులం బడయుచుండిరి. దరిద్రులకు ధనసంపత్తియు సంతతి లేనివారికి సత్పుత్రప్రాప్తియుఁ గుష్ఠరోగులకు వజ్రకాయంబును గ్రుడ్డివాండ్రకు దృష్టియుం జెవిటివారికి శ్రవణభాగ్యంబును నపస్మారాది రోగపీడితులకుఁ దన్నివారణమును నయునన్నరకుఁ బరుసమంటినట్లై నగుచుండెను. అందొక విచిత్రకథ నుడివెద నాకర్ణింపుము. మాహురంబున గోపీనాథాభిధానుం డొకధాత్రీసురుం డుండెను. ఆతనికిఁ గొడుకు లెందఱో పుట్టిపోయిరి. దానవార్తుండై యాతఁడు సతీసహితుండై శ్రీదత్తారాధనముఁ గావించె. కొంతకాలమునకు వారికిఁ గలిగిన బిడ్డనికి దత్తాత్రేయాఖ్యనిడిరి. వాఁడు దినదిన ప్రవర్ధమానుండౌచుండె. ఆతలిదండ్రులు వానిం బ్రేమమీఱం బెంచుకొనుచు నైదవయేటనే యుపనీతుంగావించిరి. పండ్రెండవయేటఁ బరిణయంబును జరిగె. చక్కని కోడలు లభించెను. రతీమన్మథులట్లు శోభిల్లునా నూతనదంపతులు మురిపెంబు గొలుపుచుండిరి. వారి గుణసంపదయు రూపసంపదయు నొకటికొకటిమించ ననురూప దాంపత్యమెసఁగె. పదాఱేండ్లనిండుజవ్వనము నందుండ వారొండొరులం బాయనొల్లని పరస్పరానురాగ బంధంబున మెలంగుచుండిరి. ఇట్లుండ నాపాపంపువిధి సైఁపదయ్యెఁగాఁబోలు. నావిప్రకుమారునికి దేహంబున రుజయొదవించె. ఎన్నెన్ని యౌషధము లిప్పించినను నివారణము కాదయ్యె. అన్నద్వేషంబుకలిగె. పాపమాతనియు న్నాచిన్నదియు నన్నంబు ముట్టదయ్యె. తనపెనిమిటి త్రింగఁగా మిగిలినమందే యొక్కింత తనగొంతులోఁ బోసికొనుచుండె. ఇట్లొక పక్షము కాదు, ఒకనెలకాదు; మూఁడేండ్లాసావిత్రి నిజభర్తృశ్రుశ్రూషసేయుచు

తత్పరయై కాలంబుఁ బుచ్చుచుండె. రోగమువల్లఁ బతికృశింప నాతనితోఁ దానును గార్శ్యంబు నందుచుండె. ఆపతివ్రతాతిలకంబు తనపెనిమిటిపాదములు గడిగి తజ్జలంబులఁ గ్రోలి యసువుల నిలుపుకొనుచుండె. నగలెల్లఁ దీసివైచె. తల దువ్వికొనముఁ గురులెల్ల జడలుగట్టె. చింపిచీరఁ గట్టి యస్థిశల్యావశిష్టురాలైయుండె. పతియె ప్రత్యక్షదైవతమని నమ్మిన యాసాధ్వీమణి తలిదండ్రులు నత్తమామలు మున్నగువార లెన్నివిధాలఁ జెప్పినను దనభర్త భుజింపమిఁ దానుఁదిననని తనప్రాణంబులకంటె నాతనినే యెక్కుడుగా భావించి సేవించుచుండెను. ఆమె పుట్టినింట న్మెట్టినింటం గలిమికలిమి నాయువు సౌభాగ్యంబు నెంపొంద జ్యోతిషికులతో యోజించి మంత్ర జప దానహోమాది శాంతులకొఱ కెంతేని వెచ్చించిరి. రోగికి వారిప్పించిన రసాయనౌషధాదికంబులకు మితములేదు. దేశదేశంబులంగల భిషజ్ఞులెల్లర చికిత్సలుం జరిగె. పాదుకొన్న యావ్యాధి నున్మూలింప నేరితరమునుగాదయ్యె. తుదకు వెజ్జులెల్లరు వేసారి దైవాధీనమేకాని తమవల్లఁ గాదనిరి. రోగితలిదండ్రులతిదుఃఖితాత్ములై యపుడా దత్తాత్రేయుందలంచి యిట్లనిరి: 'స్వామీ, జగన్నాయకా! నిన్నుసేవించి నీకృపవల్ల దరిద్రునికి లభించిన నిధివలె నీపుత్త్రింగనుఁగొని వెనుకటిదుఃఖములెల్ల మాపికొని కాలక్షేపము సేయుచుంటిమే. ఏమి యీపాపము! వీనిని దక్కించవేని మాకింకఁ బ్రపంచంబునం జూచుకొనఁదగ్గదేమున్నది? ఇప్పుడె మాప్రాణంబులఁ దీసికొందు' మనుచుఁ బెద్దపెట్టున రోదనము సేయుచున్న పితరులంగని రోగి కౌఁగలించుకొని వారల నూఱడించుచు నిట్లను: 'అమ్మా! నాన్నా! నామాట వినుండి. ముందెంత ఋణమో యంతయే తీఱుంగాని యధికము కావలెనని యాసఁగొన్న లాభముండునా? ఇదెల్ల ఋణానుబంధరూపమేకదా' యన విని వారు మఱిమఱి పొగులుచు నిట్లనిరి. 'అయ్యో! నాయనా! నీవుమమ్మఁ గడతేర్తువని గంపెడాసతో నుంటిమి. మాయాస యడుగంటఁ జేయుదువాయా.

మమ్మిట్లు దుఃఖసముద్రంబునఁ ద్రోసి పోవుట నీకు ధర్మమా ? కాటికిఁ గాళ్లు సాఁచినముదుసళ్లము మాకింక దిక్కెవ్వ'రని పెద్ద పెట్టున రోదనము సేయుచుండు నాతలిదండ్రులంగని రుగ్ణుండా సుతుండుం గనుల నీరువెట్టుకొనియె. కొంతవడికిఁ దెప్పిఱియతఁ డంబ కిట్లనె: 'అమ్మా! సర్వ మీశ్వరాధీనము కాని మనుష్య యత్నమునఁ గాదగ్గదేమున్నది? నేనో, నీవు నాకొక్క గడియసేపు పాలిచ్చిన ఋణమయినఁ దీర్చికోఁ గలిగితినా ? ఇఁక మాతౄణం బెల్లఁదీర్చుకోఁ జాలుదునే? నేను నీకడుపునఁ బుట్టినందుల కడు గడుగున నిడుములనే కుడిపితిని. నావల్ల మీకింత సుకమేని దక్కదయ్యె' ననుచు నాతఁడా ప్రక్కనున్న భార్య దిక్కయి యిట్లు తుదిపల్కులం బలికె: 'ప్రేయసీ! నాకిఁక భూమిపైబత్తెము లేదు. నాకొఱకై నీవుచేసిన చేఁతకుం బడ్డపాట్లకును మితము లేదు. నేను నీకు దాపరించిన పూర్వజన్మవైరినని కొమ్ము. ఇఁక ముందు నీవిక్కడ నుండేని మానాయనగారు నిన్నుఁ దనబిడ్డవలెఁ బోషింపఁగలఁడు. అందుల కిచ్చగింపవేని నీపుట్టినింటికిఁ బొమ్ము. నీసౌందర్యము దైవహీనునికి నాకు నిరుపయోగము. నాయీపాడు కట్టెనంటుట నీసౌభాగ్యంబును మంటఁగలిసె' నను పల్కులు ముల్కులై సావిత్రిచెవుల నాట నాయమ దుర్భరవేదనంబునం బొగులుచుఁ దత్పదంబులంబడి యిట్లనియె: 'స్వామీ! నన్నువిడ నాడి పోవుదురా? మీకంటె వేఱుగతి నాకేది? మీదేహమెక్కడ నుండునో నాయీ కళేబరము నక్కడనే యుండును. అందుల కింక సందియమా?' యను నాపైఁగలి వాక్కులుం జెవిసోఁకినంతనే యాపె యత్తమామ లిఁకఁ దమగాదిలికోడలును దమకుదక్కదు గాఁబోలు నని మఱింత చింతలోఁ బడి మూర్ఛిల్లిరి. అయ్యెడ సావిత్రి వారిందేర్చి యిట్లోదార్చె: 'అయ్యా! మీరిట్లు చింతించు టవల్లఁ గార్యమేమి? వినుఁడు. ధైర్య మవలంబింపుఁడు. నా ప్రాణేశ్వరుని కిఁక నే యాపదయు రాదు. పరమేశ్వరుఁ బ్రార్థింతము. మీ కుమారుని నన్ను నేఁజెప్పు తావునకుఁ బంపుఁడు.

లోకు లెందఱో చెప్పఁగా వినుచున్నదానను. గంధర్వపురంబున మహాత్ములు శ్రీ నృసింహ సరస్వతులు గలరఁట. వారి దర్శనము వల్ల నాపసపుఁ గుంకుమ నిల్చునని నాకు దృఢవిశ్వాసము కుదిరినది. నామాటవిని మమ్ముఁ బోనిం'డనుచు శ్వశురాంఘ్రి కంజాతంబులకు మ్రొక్కుచు వేఁడెను. వారు కామాశ వదలిన బిడ్డఁ డెట్లు బ్రదికినం జాలుననికొని యందుల కంగీకరించి వెనువెంటనే రోగి నొక సవారిలోఁ బరుండఁబెట్టి కోడలితోఁ దసాగించిరి. అపుడు సావిత్రి యత్తమామల సెలవుఁగొనుచు నిట్లనుః "పూజ్యులారా! మీరు దృఢమనస్కులరై చింతవీడి యింటనుండుఁడు. నాయీ ప్రాణప్రియునకుఁ గులదేవుండే ప్రాణదాత కాఁగలఁ"డనుచు సాష్టాంగ ప్రణామంబు లొనరించెః ఆభూలోకమాతగఁగా స్నుషారత్నము యొక్క నిబ్బరమునకు నారబ్బురపడుచు నా వృద్ధ దంపతులు, "సమాశ్రీ! సౌభాగ్యవతీభవ. త్రిమూర్త్యనుగ్రహమున నీ పతి చిరంజీవి యగుంగావుత' మనుచు మనఃపూర్వకాశీస్సులిడి వీడ్కొలిపిరి.

అట్లత్తమామలవల్ల సెలవందిన యాయభినవ సావిత్రి భర్తృసహితయై యాత్రంబుకొలఁది మార్గంబెట్టకేనిఁ గడచి తుదకు భీమాతీరంబునం జేరె. ఈసత్వర గమనంబు రోగికి రోగప్రకోప కారణంబు కానయ్యె. అట్టి చరమావస్థనున్నవాని నెట్టకేని నగర సమీపంబున కట్టెలోఁ చేర్చి యాటడించిరి. సావిత్రి శ్రీగురు లెక్కడ నున్నారని యాయూరివారల విచారించె. ఆమె వారు స్నానార్థ మరిగినట్లు తెలిసి యచ్చోటికిఁ బోనుంకించుచుండె. అంతలో నాకస్మికముగా నీదత్తాత్రేయుండు గతప్రాణుండయ్యె. పాప మాతనిపడఁతి గుండెబాదుకొనుచు నేడ్చి విగతాశయై యత్యుద్వేగంబుకొలఁది నొక కరవాలంబుఁగొని తనశిరంబును నఱికికొనఁ బోయె. అపుడటఁ జేరినలోకు లామె సాహసకృత్యంబును వారించిరి. అపుడామె మఱింత దుఃఖించుచు నిట్లుపల్కెః "అయ్యో,

స్వామీ! నాకీగతియేమి! ప్రాణరక్షకుఁడ వనికదా గంపెడాసతో నింతదూరము కాళ్లీడ్చుకొనుచు వచ్చితిమి.

తే. మ్రొక్కఁ బోయినదేవళం ♦ బుడుదురీతి ।
తరువునీడకుఁ జనవది ♦ విఱిగినగతి ।
జలముఁ గోనఁబోయి మొసలిచేఁ ♦ జచ్చుభాతిఁ ।
బతిని బ్రదికించికోవచ్చి ♦ పాడయితిని॥

నాయిప్పటి గతిచూడఁ బులిబారినుండి తప్పించుకొని యవనునిలుదూరి వానిచే మడిసిన ధేనువు మాదిరిగానున్నది. దైవోపహతిం బతిఘాతిని నయితినే. కాటికిఁ గాళ్లుసాఁచియున్న యత్తమామలకు వారియేకపుత్త్రుని దూరముసేసి విదేశమునదిక్కుమాలినచావు ప్రాప్తింపఁజేసినదాన నైతినే?' యనుచిట్లు పలుభంగుల విలపించు నాయబలంగని యచ్చోటఁజేరిన వారిలోఁ గొందఱిట్లోదార్చిరి: 'అమ్మా! నీవూరక యేడ్చినందువల్ల లాభమేమి? 'కానున్నది కాకయున్న కమలజునకునే' ననవినమే? కానున్నదిమాన్ప నెవ్వరితర' మనుచు బోధింపఁజొచ్చిరి. కాని పాపమామెకుదుచ్చలారని ముగుదకుఁ బూర్వసుఖంబులు తలఁపునకు రాఁగా మఱిమఱి దుఃఖించుచు 'అన్నలారా! అక్కలారా! తల్లులారా! యేమిచెప్పుదు? మావారివ్యాధి నివారణమగా నను నాశతోఁ గదా యిక్కడికి వచ్చితిమి. నాపని యింతలోనె తెల్లవాఱె. ఇంక నేనెట్లునిలుతు? ఎవ్వరిశరణుఁజొత్తు? నాకిఁక రక్షకుండెవ్వఁడు? నాప్రాణేశ్వరుఁడుపోఁగా నేనింకెట్లు జీవింతు? చిన్ననాఁటఁ బరిణయవేళనే గౌరీశంకరులఁ బూజించితిఁగాదే! మఱియు సౌభాగ్యంబుకొఱకింతవఱకు భక్తిశ్రద్ధలతో నాభవాని మహాదేవి నర్చించుచుంటినాయె. సువాసినులకొఱకుఁ జెప్పంబడిన యఖండసౌభాగ్యవ్రతంబు నాచరించితినాయె. నాపున్నెంబెల్ల నేమాయెను? అంతయు నేలపాలయ్యెనే. నగలెల్ల నీవఱకే విడితి. తుదకీ పసపుఁద్రాటికైన నోఁచనైతినా? నాప్రాణాలకంటె నాపతి నత్యధికముగాఁ జూచుకొనుచుంటినే. ఇంతటి

యోగ్యుఁడు మఱొక్కఁ డీభూమిపై లేఁడుగా' యనుచు గతప్రాణుండౌ పతిమోముఁ గాంచి పొంగి పొరలి వచ్చు దుఃఖతరంగముల నాపికోలేక యాశవముపైఁబడి పూర్వస్నేహ స్మరణంబున నిట్లు మఱిమఱి రోదన మొనర్పఁ జొచ్చెను:

నాథా! నన్ను దిక్కుమాలిన దానిం జేసి యిటడించి పోయితి రేల? మీమాట కడుగుదాఁటి నేఁ జేసిన దేమి? అయ్యో! యెంత దురదృష్టవతిని! పెన్నిధిం గోల్పోయితినే! మీప్రాణ మెటు పోయెను? మిమ్ముం జంపుకొఁ దీసికొని వచ్చినట్లయినదే! మున్నా దశరథునికివలె మీవారికి దూరము చేసితినా? ఏదుర్వార్త విన్నంతనే మిముఁ గన్నవారికిఁ బ్రాణాలింక నిలుచునే? ఆహా! మిమ్ము మీతలిదండ్రులను గూడఁ దుదిముట్టించిన కట్టఁడినైతినే. నామాట యటుంచుఁడు. పెద్దలైన యుత్తమాత్ములకు మీరొక్కరే పుత్త్రులరైతిరి. వారినైన దిక్కులేనివారిం జేసి పోవుట న్యాయమా? నేనిపు డెక్కడికిఁ బోవుదు? ఎవ్వరినాశ్రయింతు? నాకేయుపాయంబుం జెప్పకయే చక్కన మున్పోఁగంటిరే. ప్రాణేశ్వరా! మీయోగ్యత నేనెట్లు మఱవఁగల్గుదు? మిముఁ జేపట్టిన దాదిగ నీగడియవఱకు కడఁబాసి యెఱుఁగనైతినే. ఇఁకముం దేనెట్లు జీవింపఁ గలను? మీరే నాప్రాణముగాఁ జూచుకొనుదానను. ఈమీ ధర్మపత్నిని విడనాడి యెక్కడికిఁ బోయితిరి? నన్నిఁకముం దెవ్వరు పాలింతురు? తల గొఱిగించుకొని బాలవిధవ ననిపించుకొనుచు నెవరికొంపకుఁ జేరుదు? అయ్యో! యింతవఱకుఁ దిరిగి పుట్టినింటి వాకనైనఁ జూచినదానఁ గానే. మీకెపు డేమిలోటు గలుగునో యని మీచిత్తవృత్తిని గనిపట్టి నడచితినే. మీరు రక్షకులుగ యున్నంతవఱకు నాపవిత్రత కేవిధమైన భంగమును లేకుండె. ఇంకముందు నిందలపాలయి పోవుదునేమో కదా! నాపాడు మొగముఁ జూచినంతనే యుత్తమాత్ములుం గూలిపోవ నిర్జనారణ్యప్రాయమైన యీకొంపలో నేనెట్లు నిలువఁగల్గుదు? ఇంతకు మీరుగ్గతఁ బోఁగొట్టుదునని తీసికొనివచ్చి మిమ్మే పోఁగొట్టు

కొన్నదాన నిపుడేమొగముతో నింటికిఁ బోవుదు' ననుచు ననేక ప్రకారంబుల విలపించుచుండెను.

అట్టియెడ మెడలో రుద్రాక్షమాలలుఁ జేతశూలము నొడలెల్ల భస్మముం గ్రాలు నొక్క తాపసి యెటనుండియో డాయవచ్చి యయ్యువిద కిట్లనియె: 'మూఢురాలా! నీవేడ్చినలాభ మేమి? నొసట వ్రాయఁబడినవ్రాలు మార్ప నేరితరము? పురాకృతమనుభవింపక తీఱునా? ఎనిమిది దినాలనుండి యెక్కుపెట్టున దుఃఖించుచున్నావుగదా! పోయినప్రాణాలు తిరిగి రాఁగలిగెనా? బమ్మ వ్రాసిన దెమ్మెయిమాఱు? ఎవ్వఁడు శాశ్వతముగా నిల్చును? చావనివారెవరు? ఇతఁ డెటుపోయె నందువు? నీ వెక్కడనుండి వచ్చితివి? నీతల్లిదండ్రు లెవ్వరు?

తే. ఇలనుజీవుల సంబంధ ♦ మెన్న నేట ।
ఋణముజంటయి విడిపోవు ♦ కట్టెలట్టుఁ ।
బ్రొద్దుక్రుంకినఁ జెట్టుపై ♦ నిద్దురింపఁ ।
జేరు చుండెడిపక్షుల ♦ తీరుఁగాదె? ॥

గాలితాఁకుడువల్ల నీటిబుడగలవలె నీమేనులు కర్మవశమున నాశమందునవి కావే? ఇందుఁ బుట్టువాఁడెవ్వఁడు? గిట్టువాఁడేఁడు? జీవుఁడు మాయకు లోనయి నాయవి నావారు ననుకొనుటెల్ల వట్టిభ్రాంతి. ఆత్మవిచారము లేక జడమగు నీకళేబరమే నీపతిగా భావించుచున్నదానవు. దేహధారణ మొనర్చుటెల్లఁ గర్మవశమున నవుచుండెడిని. కర్మమో గుణానుబంధమున నేర్పడి సుఖదుఃఖ ఫలంబు లొసఁగును. గుణము లన్ననో మాయవల్ల నున్నట్లుండెడినే కాని లేనివే. త్రిగుణాత్మక మైనది మాయ కాని యాత్మ కాదు. జననమరణాది వికారశూన్యంబగు నాత్మకేమాత్రమును సత్త్వరజస్తమోగుణసంబంధము లేదు. జీవుఁడు కర్మాధీనుఁడయి యీసంసారమునఁబడి యీఁదులాడుచుండు నంతవఱకే సుఖదుఃఖ భాగి యయ్యెడిని. కల్పాంతాయుః పరిమితిగల దేవతలయినను గర్మాధీనులేసుమ్ము. ఇఁక నల్పాయువులగు మర్త్యులమాట వేఱ

చెప్పనేల? కాలముతోడనే కలిగి తదధీనమైన మేనేదఁ జిరంజీవుఁడ? కావునఁ గాలకర్మ గుణాధీనమైన యీ పాంచభౌతిక దేహంబు పుట్టినందున కానందముగాని గిట్టినందునకు విషాదముగాని యుండఁదగదు. పిండరూపమున గర్భగోళమునఁ జేరినది మొదలుగాఁ బుట్టి పెరిఁగి వార్ధిక మందువఱకుఁ దత్తదుపార్జిత కర్మానుసారముగా నెప్పుడో యొకప్పుడు మరణము తప్పనిదే. అందఱుఁ బురాకృత పాపపుణ్యానుసారముగా సుఖదుఃఖంబులనుభవించి తీఱవలసినవే. ఏయేసుఖదుఃఖమ్ము లెవ్వరెవ్వ రెక్కడెక్కడ నెట్లెట్లనుభవింప వలసినవిగా నావిధాత లలాటమున లిఖించెనో యయ్యయి విధములుగా ననుభవించి తీఱవలసినవే కాని వాని నన్యథాకరింప నేరితరమగు? ఎప్పుడైనఁ బుణ్యవశమున దుష్కర్మంబును బరిహరింపవచ్చుఁ గాని కాలగతి నడఁప దేవ దానవ మర్త్యులం దెవ్వరికింగాదు. ఈయీసంబంధమే సత్యంబందేనిఁ గడచిన జన్మమున నేమయి యెవ్వరితోడి సంబంధము గలిగి యుంటివో చెప్పఁగలవా? ముందు భవమున నేమి కానున్నావో యదియైనఁ జెప్పఁగలవా? వృథావ్యథ నొందుటేల? ఇంచుక యోజింపుమా. త్వగ్రక్త మాంసాస్థి శ్లేష్మ విణ్మూత్రాత్మకంబై లోపలను వెలుపలను జుగుప్సితంబైన యీపాంచభౌతిక దేహంబున నెవ్వండు స్వార్థంబు పాటించెడిని? నీ వేమ్మున దీమలమూత్రాత్మకమయి హేయమగు తోలుబొమ్మ కాకేదా. చాలుఁ జాలు. ఇదిమూని సంసార తరణోపాయం బూహింపుము.

ఇట్లామహాత్ముండు బోధసేయుడు నాయింతి చింతయుడిగి చేతులు జోడించి యమ్మౌనీంద్ర పాదాబ్జంబుల నిజశిరంబూంచి దీనముగా నిట్లులర్థించె: 'స్వామీ! నన్నెట్టయిన నుద్ధరింపుఁడు. మీ రెట్లుపదేశించిన నట్లు మెలఁగుదాన. ఓ మహోదయాసాగరా! తల్లివైనం దండ్రివైన నీవే. భవోత్తరణోపాయంబుఁ దెలిపి రక్షింపవే రక్షింపవే!' యనవుడు భవాంభోధి నిస్తారకుండును నభవమూ

పుండునగు నావ్రిభావిశేషుండు జటివల్లభుం డాయమకు స్త్రీజన సమాచరణీయ ధర్మంబు లుపదేశించెడి' నని సిద్ధుండు వలికె.

కర్మకాండము — ౭ వ దళము.

సిద్ధపురుషుండు నామధారకునకు స్త్రీధర్మ్యం బింక శ్రోతవ్యంబని యా యోగీశ బోధితాపూర్వార్థంబు లిట్లుగ్గడింపఁ దొడంగెను: ‘సాధ్వీమణీ! యువతులు తమపతి జీవించి యున్న యెడను గడపటను నడపవలసిన ధర్మంబుల న్వివరించెద నాకర్ణింపుము. స్కాందంబునందలి కాశీఖండంబున నావివరణము బాగుగాఁగలదు. అందొక్కింత యిటవచింతు: కాశికాపురంబున మున్నగస్త్యుండు వసించుచుండె. తద్రమణీమణి లోపాముద్రాఖ్య విఖ్యాత పతివ్రతామతల్లి. ఆదంపతులు వారణాసికి భూషణాయమానులు. వారికి నానాతరువనాపగామండితుండు వింధ్యాచలుండు ధాత్రివర్యుండై యుండెను.

ఒక్కెడం ద్రిలోకసంచారం బొనరించు నారదుండా వింధ్యాద్రింగని యిట్లులనియె: ‘ఓహో! అచలేంద్రా! నినుఁబోలిన భూభృత్తును నేనింకెక్కడఁ గానను. రతనములు మొదలగు సంపదలకు నీకుఁ గొఱఁత లేదు. కాని మేరు మహీధరంబు భాతి నున్నతుఁడవు గావైతివే యనిమాత్ర మెంచుచున్నాఁడ' ననెను. అదివిని మేరువునెడఁ గినిసిన వింధ్యావనీభృత్తు తానంతకంటె నెత్తుగా నుండవలెనని పెరుఁగఁదొడఁగెను. అయ్యద్రి క్రమముగాఁ బెరిఁగి పెరిఁగి తుదకు భానుమండలమునుగూడ నతిక్రమించె. దాన వింధ్యకంటె దక్షిణదేశంబెల్ల నంధకార బంధురంబయ్యె. సూర్యదర్శనమే లేమి యజ్ఞాది కర్మంబులెల్ల లోపించె. అందులకుం గారణం బిదియని ఋషులు పురుహూతునకుం దెల్పిరి. ఇంద్రుం డది విని కోపించి విరించి కెఱింగించె. చతుర్ముఖుం డాతనికిట్లను: ‘శచీధవా! వానినడఁప నుపాయం బొక్కటి చెప్పెద. అట్లు చేయుము. కాశిలోఁ దద్గురుం డగస్త్యుండను బ్రహ్మవేత్త కలఁడు

గదా. నీవు వారిం బ్రార్థించి దక్షిణాభిముఖులం గావింపుము. వారు సమీపించునెడ నీశిష్యుండు గురుచరణంబులకు సాఁగిలఁబడెడిని. శిరము వంచిన భూధరం బింకమీఁదట లేవకుండెడిని తెమ్ము ప్రొమ్మనియె.

అంతనయ్యమరేంద్రుం డఖిల సురమునిగురు పరివృతుండై వారాణసిన్వసించు నగస్త్యపాలికిం బోయెను. అట లోపాముద్రా కుంభసంభవు లగ్గురుపురస్సరగు విబుధవరులకు మ్మునీశ్వరులకు నర్ఘ్యపాద్యాది విధుల నెఱపిరి. సుండియు, నగస్త్యసతిం గుఱించి వాచస్పతి

"సీ॥ అత్రివరించిన ♦ యనసూయ హిమవంతు
నకుఁగూర్చునతియు మే ♦ నకయు నెనయె ?
పశుపతికర్ధాంగి ♦ పార్వతీదేవియు
హరిని జేపట్టిన ♦ సిరియు సరియె ?
సవితృనారీమణి ♦ సంజ్ఞాసుసంజ్ఞయు
నగ్గియిల్లాలు స్వా ♦ హాంబ దీటె ?
యలవసిష్ఠాంగన ♦ యా యరుంధతిసమ్మ
తాభిఖ్య శాండిల్య ♦ సతివతులయె ?
ధ్రువుని జనని స్వాయంభువు ♦ తొయ్యలియును
సత్యవంతుని యింతియు ♦ సాటిరాదు
లేమ మహీస్థలి నీకు సా ♦ ధ్వీమతల్లి !
పరమపూజ్య లోపాముద్ర ! భద్రచరిత ॥"

యని కొనియాడి యాగరితచరిత గరిష్ఠంబు గానేమిటికో కొలుంగుదురే యని సురలకుఁ బతివ్రతాధర్మంబు లిట్లని యుగ్గడించెను:

"సీ॥ అతివ వల్లదెఁ బతి ♦ స్వామినిగా భావించి
మెడపక తత్సేవ ♦ నడపవలయు
విసువొంద కతిథుల ♦ మన్నింపఁగావలె
స్వేచ్ఛనుదానంబుఁ ♦ జేయరాదు

పొరుగిండ్లకరుగరా ♦ దరుగంగవలసినఁ
దలవంచికొనివేమ ♦ రలవలయును
గుంటెనకత్తెల ♦ నింటఁ జేర్పఁగరాదు
కులటలతోఁ బల్కఁ ♦ గూడదెందు॥

తే॥ నుత్సవాదులఁగననిచ్చ ♦ నొందరాదు।
తీర్థసేవనుదానొంటి ♦ తిరుగఁ జనదు।
కాంతుఁడున్నెడ నొప్పుసిం ♦ గారములవి।
ప్రోషితుండైనఁ దగవెట్టి ♦ భూషణములు.

సీ. గ్రామాంతరమునుండి ♦ కాంతుఁడిల్సేరనే
మంతనంబునఁ గొంత ♦ సంతసమున
వేయితొందరపను ♦ ల్విడిచియే నెదురేగి
కడుబత్తితోఁ గాళ్లు ♦ కడిగి తుడిచి
వీవనచేఁగొని ♦ విసరిసేదను దేర్చి
యల్లన సేమంబు ♦ నరసి తెలిసి
సంవాహనమొనర్చి ♦ స్నానాదికముదీర్చి
పాదంబులకు మ్రొక్కి ♦ పాద్యముఁగొని॥

తే॥ హితమగుపదార్థములమర్చి ♦ యిడినవెనుక।
సతి యుచ్ఛిష్టముం దిని ♦ కుతుకమునను।
ముడిచికొని కురులఁ బ్రాభరణం ♦ బులను బెట్టి।
కొనియు నిజపతిసంతుష్టిఁ ♦ గొలువవలయు॥

ఇట్లు సకలోపచారంబులం దనిపి పురుషుని పరిపుచ్చిన వెనుకఁగాని పూవిత నిదురింపరాదు. మరల నిజభర్త మేల్కాంచక మున్న తా మేలుకువఁగని ప్రాఁచిపనులు నిర్వర్తించుకొని శుద్ధరాలయి వలసినదెల్ల సమకూర్చు చుండవలయు.

మ. పతిదైవంబనెఁ గృహణుండు రుగ్ణుఁడునగు ♦ బ్రాకారుఁడున్నండుఁ జే
సతిపూజించుననారతంబతేఁడె యిరా ♦ కానుండుగానామొకే

వ్రతము తీర్థము లింక నేమిటికిఁ ద ♦ త్పాదోదకంబుండ స
ద్గతి తానంది తరింపఁజేసెడిఁ బతి ♦ సన్నారిఁ బొన్నారియై ॥

త్రిమూర్తి కృపయుం దానఁజెన్నారు. కాక పతియను మతిలేని వ్రతోపవాసాదు లెన్ని నెఱపిన నీశ్వర ప్రీతిదాయకంబు లవి కానేర్చునే ?

తే. పతినివిడిచి భుజించినఁ ♦ బందియౌను।
గ్రామమున నన్యదేశఁగన్నఁ ♦ గనులువోవు।
రాగమైని నిష్ఠురంబాడ ♦ మూఁగయగును।
సవతితోఁబోర దౌర్భాగ్య ♦ మన్నుఁబడఁతికి.

తే. అత్తమామల వేర్వెట్ట ♦ నగుఁగడగుని।
మగఁడుకొట్టిన 'నీదుంప ♦ తెగ' యనఁ బులి।
నాథుతోడను బోరాడ ♦ నక్కయౌను।
గోపమున నిలువీడిన ♦ గూబయగును.

ఒక్కడఁ దనవల్లఁ దప్పేమియు లేకున్నను మగవాఁడలిగి దూఱినను క్రోధమూనక వేచి మెల్లఁగ మన్నింప వేఁడవలయు. వలయు సంభారములేవేని సమయముఁ దెలిసి తమబిడ్డల ద్వారమునఁ దెలుపవలయు. లేదేని సైగలవల్ల నిజనాథు నెఱుంగఁజేయ వలయునే కాని తానెదుట నిలఁబడి యివిలే వివిలే వనుచుండరాదు.

ఆ. బోటినిలువఁదగదు ♦ రోటరోకఁటఁ దిగు।
గంటసన్నికంట ♦ గడపమీఁద।
స్నానవేళ నెపుడు ♦ నగ్నకాఁగూడదు।
రవికనంటనీయ ♦ రాదధిపుని.

తే. సతులు బుతుమతులౌతఱిఁ ♦ బతికి దూర।
మునను మౌనమునను మూడు ♦ దినములందు।
వేదఘోషము వినకుండి ♦ వెనుకస్నాత।
లై నిజేశునిఁ గనవలె ♦ నర్కునేని.

మఱియు దీర్ఘసౌమంగల్య మపేక్షించి పసపుఁ గుంకుమును గజ్జలంబుస్సూత్రంబు మున్నగాఁగలవానిని సుమంగలులు ధరించు చుండవలయు. ఏలన, సతికిఁ బతిజీవిత మున్ననే పవిత్రతయు నైహికాముష్మిక ఫలసాధకతయు నాఁగాదే. తుదకుఁబతిహీనురా లెదురైననే యమంగళంబని యెంతురాయె. అట్టిది సుతహీన యునైన మరణప్రాప్తి యాసన్న మానన్న సన్నగానెన్ననౌను.

ఈ తెఱంగున పితావితయా బ్రతుకుకంటె మబ్బుతో నేగు మెఱపుమాదిరిఁ జందురుతోడ నేడిందు చంద్రికయుంబోలె భర్తృ సహగమనం బొనర్పమేలు. అట్లయిన నగదులేక పన్నగము న్విహగపతియట్లు మగనికి దురాపంబైనం దానస్వర్గంబు ప్రాపింపఁ జేసినదై తనకుముం దిరువదియొక్కటియు వెనుక నిరువదొకటి యుం దరములవారిం దరింపఁజేయఁ జాలెడిని. అట్టిపతివ్రతామణి వంటలేక యమదూతలు పలాయితులయ్యెదరు. స్వర్గలోకంబు నుండి డిగ్గిన విమానంబున సుఖాసీనయైన యానారీమణి నీరాజ నంబుతోఁ దారాపథంబుఁ జేరఁగలుగును. అట్టి సాధ్వీశిరోరత్న ముంగూరిచి యాకాలానుసారు లిట్లనికొందఱు:

'అహో! యీ కాంతారత్నంబుం గనఁ గృతాంతోరుభీక రంబై పొడకట్టుచున్నదే. సూర్యుండు న్నిజకిరణవారప్రసారంబడంచు చున్నట్లున్నాఁడు. దాహకుండును సాహసంబడంగి యుండునా? ఇఁకఁ జక్కఁలమాట లెక్కయేల? సతీపతు లిట స్వర్గతినందు చున్నారు. స్వధర్మ నిర్వహణ ధుర్యమ్మనౌ నమ్మానినీమణి కేశమ్ము లెన్ని హుతమ్ములో నన్నికోట్ల పరిమితమ్ములగు వత్సరమ్ములు వారు స్వర్గమ్మునం దిరమ్మయి యుందురని యనుకొనఁ బోడఁగెదరు. పత్యనుగమనఫలం బింతటిది. నిశ్శంకంబుగ సల్లొనరింపఁజాలు పతివ్రత యొక్కత యేకులమున జన్మించు నాకులమున నాకుల ముడిగి తరతరంబుల నెందఱెందఱో యుద్ధరింపంబడుదురు. అట్టి సుతం గన్నపితరులుం జేపట్టిన పతియు నెంతయు ధన్యులుగదా.

ఇఁక వ్యభిచారిణులం గన్నవారో మున్నున్న పుణ్యంబు పోయి దారుణ నారకంబులం జేరుదురు. ఇట్లు తత్పూర్వజన్మానేక సహస్రసంబంధికులు నయ్యెదరు. వీరెల్లరుం బతివ్రతాపాద రజస్స్పర్శంబునంగాని పరిపూతులు గానేరరు. సాధ్వీమణుల చరణ రజంబుం దమకిరణంబుల నంటిన మిత్రాబ్జవైరులే పాత్రితం గంటిమనుకొందురు. వాయువరుణాది దిక్పతులుం దద్దర్శన మాత్రంబునం బావనుల మైతిమందురు. రూపలావణ్యాది శోభితలింటింట నెందఱెందఱు లేరు? వారలఁ బేర్కొననేల? పూర్వోక్త పాతివ్రత్య ధర్మంబుల నెఱపు నిర్ణిద్రలోపాముద్రా సదృశాంగనామణులకాదే కులత్రయ పవిత్రతా గరిమంబు నందించువారు. అట్టి లోపాముద్ర లున్నయింట లేనిదేమి? సప్తజన్మార్జిత పుణ్యపరిపాకంబునంగాక యిట్టియిల్లాలు లభింపనేర్చునే? ఇట్టిగరితం జేపట్టినపురుషునికిం బురుషార్థసిద్ధిం గొదవయేమి? సహధర్మచారిణి లేనియిల్లు యజ్ఞకర్మ ధర్మానర్హమ్మ కాదే? వనము కాకది భవనమా? పతివ్రతయగు సతిలేని జీవితమే వితథ. సత్పతి దారకీవనే సత్సంతతియుం బుణ్యగతియుం జేకుఱు' తద్దర్శనంబుననే జాహ్నవీ నిమ్నగాంబుస్పర్శ ఫలంబుదక్కు. దాని సప్తజన్మార్జిత పాపౌఘంబు నొక్కుమ్మడిని డక్కు. యనుచుఁ బాతివ్రత్యమహాత్త్వంబు వాక్పతి యెఱింగించిన తెఱంగెల్ల సిద్ధుండు వివరించె.

కర్మకాండము — ద్వాదశము.

ఆసిద్ధయోగి వాగీశ్వరప్రోక్త విధవాధర్మంబులుం దెల్పుచున్నాఁడు: ‘దేవతలారా! సతులకుఁ బతి సహగమనంబు విధివిహితంబ యయినను పతిపోవునెడఁ దాదూరానున్నను గర్భవతియయినను స్తన్యపాయియగు చిన్నబిడ్డండున్నను నదికూడదు. అట్టి యువిదయావజ్జీవంబు యథావిధి వైధవ్యోక్త ధర్మంబుల నెఱపిననుగూడఁ బూర్వోక్తానుగమనఫలంబు నిస్సంశయంబుగాఁ జేకుఱు. వైధవ్యాచారనిర్వహణంబునను మహాసుకృతంబుగలదు. గతభర్తృ

ఇఁకఁ దత్తదాజ్ఞానుసారంబుగా వైశాఖంబున జలదానంబును గార్తికంబున దీపదానంబును మాఘంబున ఘృత తిలార్పణంబును గర్తవ్యంబులు. అవెట్లంటేని వేసఁగిలో నిర్జలదేశంబులందుఁ జలిపందిళ్లు వేయింపవలయు. మఱియు వేదవిప్రులు రుద్రాభిషేచనంబులఁ గావించికొన గంగాంబు పూరంబులతో గిన్నెచెంబుల నొసంగనగును. ఇంకఁ గార్తికంబున యువాన్న భక్షణంబును నక్తవ్రతంబు ననుష్ఠేయంబులు. అమెధ్యాద శాకంబులందుఁ గంద వంగమునగలును మధుతైలాదులును వర్జ్యములు. మోదుగాకుల యంటలో భుజించు టుత్తమము. ఏనుమనను ద్విదళంబునను గాంస్య పాత్రమునను గుడువరాదు. ఇట్టి నియమములు గలిగి నిర్మల మనంబుతోడ మాసమెల్లఁగడపి వ్రతోద్యాపన సహితముగాఁ బరిసమాప్తి నందించునది. అందు ఘృతపూర్ణ కాంస్యపాత్ర దానంబును బహుక్షీరద కపిలగోదానంబును యథాశక్తి హిరణ్య సహితదీపమాలికా దానంబుం గావించిన సుకృతంబు చేకుఱు. ఇన్నిట దీపదానంబున మహాఫలంబబ్బెసినని యెఱుంగునది. ఇతరములవల్లనౌ ఫలంబిందు వీసంబేనియుం గాఁబడిసుండి. అదెట్లన్న శ్రీసోమేశ్వరుల కేకాదశ రుద్రాభిషేచన పూర్వక షోడశోపచార పూజలంగావించి నారాయణ భావనంబున నిజపతిరూపంబు వ్రాది న్నిలిపి యేయుంబ దీపమాలికాదానంబుఁ గావించు నాయంబ మున్నొనర్చిన దోసంగులెల్లం దొలంగి ప్రశంసకెక్కు. వెండియు మాఘంబున భానూదయంబొనడ నీరంబు నారాయణ స్వరూపంబుగా భావించి స్నానాలొనర్పఁగావలయు. అంత గంధ పుష్పాక్షతాదులతో శివారాధనంబొనర్చి యతిథి సత్కారంబులం బ్రాల్మాలకుండవలయు. తత్సత్కార విధానంబు నుడివెద. వినుఁడు. వేదవిదులకుఁ బాద్యంబొసంగి వ్యజనంబుంగొని విసరి పరిమళద్రవ్యంబు లర్పించి సదక్షిణ కర్పూర తాంబూలాన్విత వస్త్రదానంబుసేసి ద్రాక్షాకదళీఫలాదులును తీయని పానకపుఁ బాత్రంబుం జేతఁబెట్టవలయు. అంతఁ దన పెనిమిటిపేరు చెప్పి

కాని యాపోశనంబిడి సాత్త్వికాహారంబున సంతృప్తిఁబఱపవలయు. మఱియు నందుఁ దీర్థాటనపరులా వారికి ఛత్రంబులుం బాదుకలు న్సమర్పించుట యనంత ఫలదాయకము.

పూర్వోక్త నియమంబులతో మెలఁగుటవల్ల సహగమనమునకుం దుల్యంబౌ ఫలంబు చేకూరు. ఇట్టిపుణ్యాత్మురాలు నడపు నాయమ భర్త మున్నొనర్చిన పాపకర్మంబున నారకంబు లొందినను దీననుద్ధరింపఁబడి స్వర్గతిం గను'ననుచుఁ బెక్కుధర్మంబు లుద్బోధించిన యాబృహస్పతి తుదకా లోపాముద్రాభిధాన మహాసాధ్వీమతల్లి యపరజహ్నుకన్యయే యనియు నాయమం జేపట్టినభాగ్యంబున నయ్యగస్త్యమహర్షు లపరభవ్యులైరనియు వారఖిల త్రిదశ సంస్తూయమాన చారిత్రులనియు వక్కాణించె నను సందర్భమున గురూక్తంబులైన ధర్మంబులం గొన్నిటి నేనిటఁ జెప్పితి. ఇందులోకులకు సాధనభూతంబులైన రెండుమార్గములు కానుపించు చున్నవిగదా. ధైర్యముగలవారు మహాఫలదాయకంబగు సహగమనంబ యొనరించునది. కాదా సమాన ఫలదాయకంబగు వైధవ్యాచారంబు నేని నెఱపునది. ముగుదా! దుఃఖంబిఁక మాని నాచెప్పినయది నీమదిన్నిలిపి యుం దేది నీకనుష్ఠేయముగాఁ దోఁచు నద్దాని నవలంబింపుము. నీకేదిరుచించెడి?'నని యావచ్చిన తాపసోత్తముండు తత్సతీమస్తకన్యస్తహస్తుండై పృచ్ఛసేసె. అందులకా సావిత్రి బత్తిమీఱ నిట్లు బదులిడె: 'యోగీశ్వరా! నాకుం దల్లియైనను దండ్రియైనను సహోదరుండైనను మీరే. స్వామీ! మీకంటె నాకింక బంధుగులు లేరు. తుదకీ విదేశంబున కేనుజేర నాకాప్తబంధువతంసుల లీరలై తారసిల్లితిరి. తాము సెలవిచ్చిన తెఱంగున వైధవ్యధర్మంబెట్లయినఁ బాలింపఁజాలను. అయ్యది యసిధారావ్రతంబుగాఁ దోఁచు. ఇక్కాలంబునఁ జిక్కందనంబున కిక్కయా జవ్వనిమనికి నిందాపవాదాస్పదంబు కాకుండు ననుట కలలోనివార్త. కాన ననంత పుణ్యసాధకంబగు భర్త్రను గమనంబ నాకెంతయు సంతోషదాయకంబు కాఁగల'దనుచు

నతోయోగివరేణ్యుని చరణాబ్జంబుల నిజశిరంబుంచి 'సంసారాంభో నిధిన్మునింగి యున్నదాన నన్నుద్ధరింపుఁ డుద్ధరింపుఁ'డని వేఁడెను. అయ్యమునివరుండుం గరుణమీఱ నాదీనురాలిని లేవనెత్తి యభయ ప్రదానంబు సేసి యిట్లు పల్కె: 'తల్లీ! నీభర్తయేడకేగె నీవు నాడకే చేరెదవుగాక. సావధానమనంబున నాపల్కులు ముందాలకిం పుము. నీవిడకు నీపెనిమిటికై రోగనివారణంబుఁ గావించికొనంచి భక్తితో శ్రీగురుదర్శనార్థ మేగుదెంచినదానవుగదా. ఇంతలో విధివశంబునఁ గానైనదైనది. ఏకాలమున కేదియెట్లు జరుగనై యుండునది యట్లయితీఱెడి. అయ్యది భగవదిచ్ఛాకృతము. దైవ నిర్ణయ మలంఘ్యముకదా. నొసట బమ్మవ్రాసిన వ్రాలు తుడిచి వేయనేరితరము? కానౌనది కాకమానదు గాన శోకంబువల్ల లోకంబున నిష్ప్రయోజనము.

తే॥ అల హరిశ్చంద్రుఁ డంత్యజుఁ ♦ గొలువలేడె ?
బలి మహాదాత చనఁడె సు ♦ తలముఁ జేరఁ ?
బంక్తికంఠుఁడు చిరజీవి ♦ పదడు కాఁడె ?
బందుగులతో సుయోధనుం ♦ డందఁడె దివి ? ॥

మఱి స్వచ్ఛందమరణుండు దేవవ్రతుం డేమాయె? తుదకు రణరంగంబునఁ బతితుండు కాలేడే? శ్రీకృష్ణపరిరక్షితుండు పరీక్షిన్మహీపుండో సర్పదష్టుండై పోలేడే? ఏమన వీరెల్లరు నరమాత్రులందేమో. సాక్షాచ్ఛ్రీవిష్ణ్వవతారంబులు మాత్రము తిరంబులయ్యెనే? వీరు వారననేల? నరదేవతాదు లెల్లయుం గాలాధీనులనుట నిక్కువంబు. శ్రీగురుండొక్కరుండ తక్కఁ గాలజితుండు గానివాఁ డెవ్వండు? కానిమ్ము. పాపము. సతీమణీ! నీవిక్కడికి దూరదేశమునుండి వచ్చినదానవు. నీ విప్పుడు చేయఁదగినదేమన, వేగము సంగమస్థలంబుఁ జేరి శ్రీగురు సందర్శనం బొనరించి మఱి వచ్చి చిచ్చునం జొచ్చెదుగాత' మనుచు శవమార్గంబున భస్మంబలంది యాసావిత్రాంబచేత నాలుగురుదురాక లిడియుండొక రెండా శవగళంబునను మఱిరెండు తత్కర్ణ యుగంబునం గట్టుమనియు

యుద్రిసూక్తాభిషిక్త గురుపాద తీర్థంబువల్లఁ దాను బరిపూతురాలైన పిదపఁ దచ్ఛవంబునయ్యెం బ్రోక్షించి సువాసినులకు వాయనదానంబులును వేదవిప్రులకు యథాశక్తి హిరణ్య దానంబులుం గావించి యాపయి నగ్నిసంస్కార సహగమనంబులకుం గడంగుమనియు బోధించి యాయోగి పుంగవుండు పోయె. ఆయమయు యమివరుం డెట్లుద్బోధించె నట్లు నడవఁ గడంగె.

ఆమె విద్వద్ద్విజజనంబులం బిలిపించి వారిచేత నౌపాసనాగ్ని సిద్ధ్యాది ప్రాయశ్చిత్తంబులఁ గావింపఁ జేసి తాను స్నానం బొనర్చి పీతకౌశేయంబు ధరించి కనకపుం బారాణియుఁ గుంకుముం గొని యలంకరించికొని యుపాసనహోమాది విధులచే నాచ్ఛాదితరబా నాసబంబుం గంగాంబుపరిసరంబునకు మోయించికొని తానగ్గిం జేతఁబట్టి ముందు మెలమెల్లఁగా నడచుచుండె. అయ్యెడ రూపలావణ్య రంజితయు బహుభూషణభూషితాంగియునై మహాలక్ష్మివలె విలసిల్లుచున్న యాతరుణీమణి సహగమనాభిలాషిణియై యేగుచున్నదని విని స్త్రీలుం బురుషులును వేనవేలుచూడవచ్చిరి. అందుఁగొంద ఱిట్లనికొనఁ దొడఁగిరి: 'అయ్యో, యెంతచిన్నదమ్మ! ముకువచ్చులారలేదే! సుఖమనున దెటువంటిదో యెఱుఁగదే. కడుపున నొకకాయ యైనఁగాయలేదే. పదుది! చావన్న వెఱపులేక యెంత సంతోషముతో ముందడుగు వేయుచున్న' దనుచు ముక్కులపై వ్రేళ్ళు నెట్టుకొనిరి. మఱికొంద ఱామెను డగ్గఱి 'యేమమ్మా, వృథగాఁ ప్రాణాలు తీసికొందువేల? చాలు చాలు. ఇఁక మా పుట్టినింటికిఁ బొమ్మనిరి. ఆయమ నిరుత్తరయై తదేకదీక్షతో సాగుచుండం గాంచిన వేఱొకత యిట్లనికొనును: 'ఆహా! ప్రాజ్ఞురాలా మహాపతివ్రత కావునవే ధర్మంబు తప్పక యిట్లు నడచుచున్నది. జగన్మాయకా! కాంతలెల్లర కీయమ మార్గదర్శకురా లౌఁగాత' మనికొని కొనియాడుచుండె. ఏమైన కొంతముగా వారెల్లరు నదీతీరముం జేరిరి. అయ్యెడ నాశవమును డించి చితిపేర్చి యందుఁ ద్రవ్యాదాగ్నిని బ్రజ్వరిలఁ జేసినమీఁదట నా

సావిత్రి యటఁజేరిన సువాసినులెల్లరకు మూసివాయనములను విప్రోత్తములకు సంభావనలు నొసంగి కేలోడ్చి సోత్సాహంబుగా నిట్లు పలికె. 'ఓహో, నారీమతల్లులారా! విప్రోత్తములారా! ఇదె మీయందఱివల్ల సెలవుఁ గొనుదాన. నాపాలిటి దీపావళి ప్రాపించినది. పుట్టినింటఁజేరఁ బిలుపు వచ్చినది. అగారి నిలయంబుఁ జేరఁబోవుచున్నాను. నేను మావారితోడ నాదఁ బార్వతీ పరమేశ్వరుల సేవింపఁగల' ననుచుఁ దమయూరినుండి తావెంట విడికొని వచ్చినవారి దిక్కుఁజూచి యిట్లుపలికె: 'నాయనలారా! చింతింతురేమిటికి? మీరిఁక నింటికిఁబోఁదగును. కాని మిమ్మత్యాసక్తిమై మాసేమంబారయు నత్తమామలకు మాత్రము ముందుగా నీదుర్వార్త మీరు చెప్పఁగూడదసుండీ. మీ రశుభంబువల్కిన నిలుపున నావృద్ధులంగూల్చినవారౌదురు. కాన, మేము భీమా తీరమున శ్రీగురుసన్నిధానమం దారోగ్యమొదవ సుఖముగాఁ గాలముపుచ్చుచున్నారమని వారికిని మాబంధుమిత్రాదులకున్ని వేదింపుఁడి'యనుచు బోధించె. అదివిని వారతిఖిన్నమానసులయిరి. అప్పటి కాయమకు యోగీశ బోధితార్థంబులు మదికిరాఁగాఁ దచ్ఛవకర్ణయుగంబునం గంఠంబునను భక్తితో రుదురాక్షలంగట్టి పరిసరబ్రాహ్మణోత్తముల కిట్లనియె: 'అయ్యలారా! శ్రీగురుసందర్శనం బొనర్ప సంకల్పించి వచ్చితిం గానఁ గనులార నవ్వారిదర్శించి వచ్చి మఱి సహగమన కర్మంబునకుం గడంగుటుచితంబని తోఁచుచున్నది. సెలవా? యనవుడు నాబాఁప లిట్లనిరి: 'అమ్మా! సరే కాని సూర్యాస్తమయము కాకముందు మాత్రి మగ్నిసంస్కారము జరుగునట్లు చూడు'మనిరి. ఆపె యిప్పుడ మఱలుదాననని యా గురుస్వరూపుండు హృషీకేశుం దున్నతావునకుం బోయెను. అటఁగల స్త్రీపురుష ప్రజాలోకంబెల్లఁ గౌతుకంబున నాయమ ననుసరించె. సావిత్రి నడచుచుఁ దనలో నిట్లనికొఁ దొడఁగె; 'ఓహోస్వామీ! నన్నుపేక్షించెదేమి! సర్వేశ్వరుఁడవు సర్వకరణ్యుఁడవు నఖిలార్థదాతవౌ విఖ్యాతకీర్తి! త్రిమూర్తి! త్రిగుణా

తీతుండవయ్యు నిచ్ఛామాత్రంబున వాని ననుసంధించి సృష్టి స్థితి లయంబు లందింపఁజాలు ననాదిపూరుషుఁడవే. అష్టసిద్ధులు నవనిధులు నీయఱచేతిలోనివారె. నీకటాక్షప్రసారంబునం గాని దేమి?

ఆ. ధారుణీశుఁడరసి ♦ దండ్యులదండించు
వెజ్జుకితెఱింగి ♦ వేయువాఁత
నృహరి! కర్మఫలము ♦ నీకొనడంపంగఁ
భువనవిదితకీర్తి! ♦ పుణ్యమూర్తి!

నీవు భక్తాధారుండవని విని పెక్కుయోజనములు నడచి నడచి నేనిట్లు వచ్చినది నాపతి న్నీవు బ్రతికించి నాకు సత్సంతానంబుం బ్రసాదింతువనికాదే? అట్టినాయాస యడుగంటె. నామనోరథాలెల్ల మంటఁగలిసె. అహో! నేనేమి యపరాధ మొనర్చితినో కాని నాతోటివారెల్లరకు సంతానసౌభాగ్యంబు లబ్బియుండ మొదటినుండి నాకిట్టి దౌర్భాగ్యంబె ప్రాప్తించె. తుదకు నీపై నాస పెట్టుకొని వచ్చినందుల కన్నియు నింతచక్కఁగా సఫలంబులయ్యె. ఇహమున నీయాశ్రితుల కీవిచ్చిన దిట్లు సువ్యక్తంబయ్యె. ఇఁకఁ బరమున నీకీర్తి విస్తరింపఁజేయ నిదిగో నాపెనిమిటితో సహగమనం బొనర్పఁ బోవుచున్నదాన' నని పరిపరివిధములఁ జింతించుచు శ్రీగురుం డెదుట నున్నట్లు ధ్యానించుచుం బోవఁబోవ సంగమ స్థలంబునం జింత్యుండుం జింతితార్థప్రదుం డాసచ్చిదానందమూర్తి శ్రీమూర్తి ప్రత్యక్షదృశ్యమానుండు కానయ్యె. ఆదేదీప్యమానాకారుం గాంచినంత నాయమ దూరాననే భక్తిమీఱ సాష్టాంగ ప్రణామంబుఁ గావించె.

అపుడా శ్రీగురుం డాయమం గని సానుగ్రహుండై 'సువాసినీ! చిరంతన సౌభాగ్యవతీభవ' యనె. ఆయాశీర్వాదం బాయమ కర్ణంబుల సోఁకినంతనే మరల సాఁగిలఁబడె. మరల గురుం 'డష్టపుత్త్రీభవ' యనెను. అట్లన్నంతనే యాప్రక్కనున్న జనంబులం గొందఱు తమలోఁదాము నవ్వుకొనిరి. అందొకఁ డిట్లు పల్కె:

‘స్వామీ! ఈపెనిమిటియిప్పుడేయీడ మరణించె. ఇంక నీయమ సువాసిని యెట్లు? శవము శ్మశానవాటినున్నది. మీసెలవైనం త్వరగా నీయమ్మ మఱలి సమాగమనం బొనర్పవలసియున్న’ దనెను. అదివిని గురువరులు మందహాసంబుతోఁ బల్కుచున్నారు: ‘ఏమైన నీయమ సౌభాగ్యంబు సుస్థిరంబ. ఇఁకఁ దత్పతి మృతుం డెట్లయ్యె? చూతమానబం బిటుకొనిరండు. ఎప్పుడాతండు గతప్రాణుం డయ్యెనో చూచెదంగాక. ఈయమ సౌభాగ్యంబు ధృవంబను నావాక్కుంక మృషగానేర్చునే? ప్రేత సంస్కారంబు మాని వెంటనే తీసికొనిరండు పొం’ డను గురూక్తుల కందఱుబ్బురపడి మేము మేమనుచు సకౌతుకంబుగా నాప్రేతంబుం గొనిరాఁ బరుగుపరుగునం బోయిరి. ఇంతలోఁ గొందఱు ద్విజోత్తములు గురుపాదార్చనంబునకుం గడంగి రుద్రాభిషేకం బొనర్చుచుండిరి. శవంబు నానీతంబయ్యె. తద్బంధంబులు సడలఁ జేసి యుపరివసనంబుం దొలఁగింపించినిజపాదోదకంబునందా పాదమస్తకంబుగాఁ బ్రోక్షించి సుధామయదృష్టి వీక్షించె. అహో! సమిచ్ఛాత్మ్యదు? చూచువారెల్ల విస్మయంబంద నామృతకళేబరంబునఁ జైతన్యం బొదవె. ఇంతలో దత్తాత్రేయుండు లేచి కూర్చుండె. ముండి మొలతో నుంటినేయని యాతండు సిగ్గునొంది వట్లగకుడు నంతలో నాతనిసతి వసనంబొసంగ. అతఁడద్దానిని ధరించి యపుడు సావిత్రిని దనదగ్గఱకుఁ బిలిచి యిట్లడిగెను: ‘ప్రేయసీ! నీవు నన్నుంగొని వచ్చిన దేమెడకు? ఈయతివరులెవ్వరు? నేనింతగాఢనిద్రఁ జెంద నన్నులేపవైతివే’ యని యడిగెను. అందులకు స్మితాననయగు సావిత్రి యానంద బాష్పంబులొలుక జరిగినదెల్ల నిజేశునికి నివేదించి తమపాలిటి పరమేశ్వరుం డాప్రాణదాత శ్రీగురూత్తముం డని తెలిపె.

అంత నాదంపతులు నేలకువ్రాలి తద్గురుపాద ద్వంద్వం బంటి సంతోషము పొంగి పొరల నానంద బాష్ప ప్రవాహంబులం బాధ్యంబిడి యిట్టుల సంస్తుతించిరి;

పంచ. పరాత్పరా! జగద్గురూ! కృ ◆ పాబ్ధి! భక్తకల్పకా!
శరణ్యమూర్తి! జ్ఞానపూర్తి! ◆ సాధులోకపాలకా!
సరాజి వాశ్రితార్తికించి ◆ నాకపాణి పీవకా
వరాకృతీ! హరీ! విరించి! ◆ నారసింహ నామకా!
భుజంగ. జగంబెల్ల నీలీల ◆ సచ్చిన్మయంతా!
దిగంతస్థితానంత! ◆ దివ్య ప్రశాంతా!
దిగుల్బాయఁ జేయన్ను ◆ దేశ్య ప్రపూతా!
యుగాన్వన్నమార్గన్ను ◆ మర్థ ప్రదాతా!
తే. పాపులము పాపమునఁ బుట్టి ◆ పాపమెంతొ
చేసి దుఃఖాలఁబడి మఱి ◆ చితిమి మిమ్ము
జీవులందఱఁ బ్రోచెడి ◆ శివుఁడ వీవె
దిక్కుమాకెత్తి సైరింపు ◆ మొక్కెదమిదె.

ఇట్లు భయభక్తి వినయసంభ్రమంబులు పెనంగొన నాదంపతులు తమ యొగ్గులుడిపి లగ్గులొనగూర్చిన యగ్గురూత్తము నెంతయు నగ్గించు దనిసి ప్రసన్నుండైన యతండవ్వారి నాశ్వాసించి యిట్లనుగ్రహించెః 'బిడ్డలారా! శ్రీమంతుల నాయుష్మంతుల సత్పుత్త్రులం గాంచెదరు గావుత. మీ పురాకృత దుష్కృతంబు లెల్లందీఱె. మీ దేహములు పవిత్రములైనవి. ఐహిక సుఖంబులెల్ల ననుభవించిన మీఁదట ముక్తింగనెదరుగాత. మత్ప్రసాదంబునం జతుర్విధ పురుషార్థంబులుం జేకూరెడిని. నిశ్శంకంబుగా నింక బంటికి మఱలుం డనవుడుఁ దత్ప్రసాదోక్తు లాకర్ణించిన లోకులు జయజయ ధ్వానంబుల నలిచ్చిరి. ఎల్లరు నామహానీయునికిఁ బ్రణతులర్పించి భక్తిమీఱ నీరాజనంబిడి గురువరు సంతుష్టిఁ గొల్పిరి.

అందొక్క భక్తిహీన దుర్ధీకుండిట్లనెః 'అయ్యా! నాకొక సందేహము కలుగుచున్నది. నామాటకు సమాధానము చెప్పండి. లలాట లిఖిత రేఖలం దుడుప నేరికింగాదని కాదా వేదశాస్త్ర పురాణాదులు చెప్పెదరు. ఈ విప్రకుమారుఁడు ముందు మరణించ

వాఁడు. బ్రహ్మలిపి సత్యమేని మరల నెట్లు జీవింపఁగలిగెనో తెలు
పవలయు' ననియడిగె.

గురుండా మొఱకు పలుకులకు నవ్వి యిట్లు బదులిడె: బాఁపఁడా! వినుమోయీ యీతనికి బ్రహ్మ యీజన్మమునఁ ద్రిదశపరిమితాయువును ముందుభవమున శతాయువు నేర్పఱచె. నేను భక్తహితార్థ మదిముందు వెనుకలుగా మార్చి యిందు శతాయువిచ్చి పిదపఁ ద్రిదశత్వ మొసంగితింగాని విధివ్రాలు సత్యంబుగాకే'మని బోధించె. వాఁడు నిరుత్తరుండయ్యె. అందుల కచ్చెరువడి యెవరియిండ్లకు వారేగిరి. ఆనృసింహమూర్తి కీర్తి నాఁటినుండి పెచ్చుపెరిఁగి దశదిశల వ్యాపించెను.

సావిత్రి దత్తాత్రేయు లుభ్వాంగి భీమామరజాసంగమంబున స్నానించి నారసింహులం గొల్చి వేదవిప్రులకు భూరిదక్షిణలిచ్చి యంపివేసిరి. అర్కుఁడపు డస్తాద్రిం జేరుచుండె. ఆదంపతుల వెంటఁగొని శ్రీగురుండు నిజమఠంబునకుం జేరెనని యపూర్వ మహిమాభిరామంబగు నీగురు చరిత్రామృతంబు సిద్ధవరుండు నామధారక కర్ణపేయంబుఁ గావించె.

కర్మకాండము—౯ వ దశము.

సిద్ధవర లగ్గుండైన నామధారకుండు బత్తిమీఱ నాతని నిట్లడిగె: 'ఓహో మౌనిశేఖరా! సావిత్రిదత్త సహితుండా గురూత్తముండు నిజమఠంబునం జేరిన వెనుక నేమాయె సెలవీయ వేఁడెద'నని వేఁడె. అంతసిద్ధుండిట్లు చెప్పందొడంగె: 'శిష్యా! వినుము. వారా నాఁడట విశ్రమించి మఱునట వఱువాత లేచి స్నాతులై గురున కెఱఁగిరి. అపుడు సావిత్రి చేతులు కట్టుకొని యాతని నిట్లడిగె: దేవా! నిన్న నేను శోకించుతఱి నెవ్వరో యతిప్రవరులు నన్నుడాయవచ్చి పెక్కుధర్మంబు లుగ్గడించి నాచేతికి రుద్రాక్షలొసఁగి యనుష్ఠేయం బుపదేశించి పోయిరి. వారికి నేను కృతజ్ఞతాభివందనము లర్పింపవలయును. వారెవ్వరో వారి నేమాట సందర్శింపఁ గల్గుదుమో దయచేసి సెలవీయఁగోరెద' ననిసంత

శ్రీగురుండు లేనవ్వుమోమున దీపింప నిట్లు బదులువలికె: బిడ్డా! నీభక్తిభావంబుఁ దెలియ మాఱురూపమున నీకగపడి యవియుడిన వాఁడనేన. రుద్రాక్షలొసంగ నేమిటి కందేని తన్మహిమం బుభయసిద్ధిదము. మీరు నాభక్తుల రాటం జెప్పెదవినుఁడు.

ఎట్టి నీచుండైనను రుద్రాక్ష మహిమంబుఁ బాటించికాని పాటింపకయకాని ధరించునేని దోసఁగులెవ్వియు వాని నంటవు. తద్ధారణ మాత్రంబమిత పుణ్యసంపాదకం బాననునది శ్రుతిస్మృతి పురాణ విహితము. సహస్రాక్షధారి సాక్షాద్రుద్రుండ సుండీ. ఇఁక నన్ని దొరకమి బాహువులం బదాఱేసియు సికలో నొకటియుం జేతుల నిరువదినాల్గేసియుఁ గళంబున ముప్పదిరెండు న్మాత్రి న్నలువదియుఁ జెవులం బంద్రెండేసియుఁ గన్నుల నొక్కటొక్కటియు వక్షంబున నష్టోత్తరశతంబును ధరించువాఁడు రుద్రపుత్ర సమానుం డనం జెల్లు. ఇఁకఁ బగడాలుం బటికములుం జేరిచి బంగారముతోఁ జుట్టిన యక్షమాల ధరించువారి పుణ్యంబమితంబై వారికి రుద్రలోకంబు చేకుఱు. రుద్రాక్షమాలికతో జపంబు సలిపిన నంతఫలంబగు. పెక్కేల? రుద్రాక్ష భస్మపుండ్ర వర్జితుని జనియే వ్యర్థము. మస్తకంబునం గంఠంబునం గర్ణంబులందును రుద్రాక్షలు ధరించి స్నానంబుఁ గావించువారికి గంగాస్నాన ఫలంబబ్బెడిని. ఏకాదశ రుద్ర పారాయణం బొనరించుచు రుద్రాక్షాభిషేచనం బొనరించిన లింగార్చన ఫలంబుదక్కు. మఱియు నీరుదరాకలం దేకముఖ భవాపహారకము. పంచముఖయు నేకాదశాదిముఖులును గ్రాహ్యంబులే. దొరకినంతవఱకు భక్తితో గ్రహించి ధరించినఁ జతుర్విధ ఫలదాయకము లయ్యెడిని. ఇందులకుం బాపాపహారకం బొకపూర్వగాధ కలదు.

మున్ను కాశ్మీరంబున భద్రసేనాఖ్యుం డొక భూపాలకుం డుండె. అతనిమంత్రి సుధర్మకుఁడు. మఱియు నాతనికి లసద్గుణ నిలయు లిరువురు సత్పుత్రులునుండిరి. వారిర్వు రన్యోన్యప్రేమ మీఱ నాటపాటలం జదువుసందెల నభివృద్ధిఁ గనుచుండిరి. వారు

భస్మరేఖాలిప్త లలాటులు నక్షమాలా భూషితాంగులు నయి యనుదినము శ్రద్ధాభక్తులతో శివారాధనముఁ గావించి మఱి భుజించువారు. రత్నఖచిత స్వర్ణభూషణములనే న్పాటింపక రుద్రాక్షపేరులనే వారల్లెడ ధరించుచుండిరి. మఱియు వారితలిదండ్రులును దగ్గఱచుట్టాలుం బెట్టిన నగలనెల్ల నిరుపయోగ్యములనువలెఁ ద్రోసివేయుచుండెడివారు. అప్పుడొక నాఁడావిరించియే సాక్షాత్కరించెనో యనఁ బరాశరమహర్షి భద్రసేనాస్థానంబున కేగుదెంచె. తేఁడు ససంభ్రమంబుగ వారికర్ఘ్యపాద్యాది విధులు నడపి యుచితాసనోపవిష్టులం గావించి సేదఁదేర్చి తాను బద్ధాంజలియై స్తుతించి భక్తితోఁ బ్రణమిల్లి వారినీరీతిని బ్రశ్నచేసెను: ఁస్వామీ! నాపాలిటి ప్రత్యక్ష దైవతములరై దయచేసితిరి. నామనమునఁగల వ్యాకులము మనవిసేయుదు. ఏమన నాకిరువురు పుత్త్రులు గలరు. వారలొకో యొప్పుడును బిశాచములట్లు రుద్రాక్షపేరు లిన్నివేసికొని తిరుగుచుందురు. అమూల్య రత్నఖచిత వివిధాభరణంబులనుదరికిరానీయరు. వీరలకిట్లు బుద్ధిరాఁగలదో వీండ్రి యభిప్రాయం బేయుదో నాయెడ ననుగ్రహించి నాకు బోధింపఁగోరెద. త్రికాలజ్ఞులకు మీకెఱుకలేని విషయ ముండదు. కాన మీవల్లఁ దెలియఁగోరువాఁడనైనను.

అదివిని యమ్మునిశేఖరుం డాతనికిట్లు బోధింపఁ దొడంగెను: ఁభూజానీ! వీరల పూర్వజన్మ వృత్తాంబు విస్మయ జనకంబు. అదినుడివెద. ముందు వినుము. దాన వీరలిట్లాటకుం గతంబీవ తెలియఁగలవు: మున్ను నందిగ్రామంబున రూపలావణ్య రంజితయో వారవనిత యొకతె యుండెను. ఆయువతి రతిప్రతిమాన సౌందర్యవతియై ప్రకాశించుచుండె. ఆవెలయాలు వెలలేని నగలం దులలేని పుట్టంబులను ధరించుచుండె. తద్గృహంబెల్ల హేమమయంబును దత్పర్యంకంబు రత్నఖచితంబునై విరాజిల్లుచుండె. ఇఁక గోమహిష్యశ్వాది పశుసంపద కేమి ధనధాన్య సంపత్తి కేమి దాసదాసీ జనంబులకేమి మితిలేకయుండె. ఇట్లు సకలోప

భోగంబు లింపొందఁ జందురుం డిందుపటిచు వందంబు నొందిన యామందయాన గానములపొందికచే మఱింత వన్నె కెక్కె. తాను స్వైరిణిగాక పెద్దలవల్ల సకల ధర్మంబులరసి సన్మార్గంబున న్మెలంగు చుండె. తన్నారి సూరివర్యుల కవ్వారిగా నన్నవస్త్ర ద్రవ్యాది దానంబు లొనరించి పేర్మిఁగాంచె. ఆవేశ్యాంగన బహుభూషణ భూషితాంగియై నిజగృహాంగణస్థిత రత్నఖచిత మంటపంబున సఖీ జన సహితముగ నిత్యంబు నృత్యంబు సలుపుచుండెడిది. అచ్చోట నృత్యకలా శిక్షితములు కుక్కుట మర్కటము లొకరెం డిరు పార్శ్వములందు రుద్రాక్ష పేరులతో నలంకరింపఁబడి వినోదము కొఱకయి కట్టఁబడి యుండెడివి. అట్టియెడ నొకచిత్రకథ జరిగె. చెప్పెదవినుము. ఒకనాఁడొక వైశ్యకులజాతుండు మహాధని కుండు శివవ్రతి యటకేగుదెంచె. అతం డతిశాంతుఁడు భస్మలిప్తాం గుండు నయియుండెను. తన్మణిమయ కంకణాంకిత కరకమలంబున నధఃకృత భాస్కర బింబప్రభం బొకరత్నలింగంబు కాంతులఁ గ్రిక్కుచుండె. ఈవార వనితామణి హృదయంబు తన్మణిమయ లింగాకర్షితంబు కానయ్యె. తత్కాంతి పటలంబున కబ్బురపడి నదై తన మనసు కలిసిన యొక సఖియం బిలిచి నిజమనోగతంబుఁ దెలిపె. అంత వారు శివవ్రతిని గృహాభ్యంతరంబునకుం గొంపోయి రత్నమండపంబునఁ గూర్చుండఁ జేసిరి. ఆచెలికత్తె యాతనికిట్లను: ‘అయ్యా! మీచేతనున్న లింగము కడురమణీయముగ నున్నది. దానిమూల్యమెంత యుండెడినో! ఆహా! కాంతారత్నముమనం బదికన నమోమయంబై రత్నకాంతాకర్షితం బైపోవుచున్నదే. ఏమి మీభాగ్య!’ మనెను. అందులకుం బ్రతివ్రతి యిట్లను:

చ. కర మురుసంపదున్నతి ము ♦ ఖద్యుతి నిర్జిత పూర్ణయామినీ
కరము మనోహరం బమిత ♦ కామితదాయిని వారకామినీ
కరము శివవ్రతి స్తనుపఁ ♦ గల్గినమూల్య మమూల్య సత్ప్రభా
కర ముకుటాయమానము జ ♦ గన్నుతకీర్తికి లింగమూర్తికిన్.
(28)

అనవుడుఁ దత్కరగ్రహణం బానట్లు సాభిప్రాయ వాక్యంబు లేర్పడ. ఆపైన నాతఁ డావధూమణి త్రిదినమాత్రంబేని వ్రతి మాత్రపరతవై యుండఁగోరి యంగీకారంబుఁ బడసి యిట్లను:

క. కులవృత్తిని బుంశ్చలులౌ
వెలయాండ్రకు నెందు ధర్మ • విహితాచరణం
బులు కర్మంబులు కర్మం
బులు సత్యనిరతియు నొప్పుఁ • బోలునె తలఁపఁగ॥

అని మదిరుం డన్నంతనే యన్నులంత యను: 'ముంతేనంబున మీకింతయు నాయెడ సందియంబు వలదు. త్రికరణ శుద్ధిగా మీసతినై పాతివ్రత్యంబు నెఱపుదాన' ననుచుఁ దత్కరాంచిత లింగోత్తమంబున న్నిజకరం బూంచి సూర్యచంద్రులు సాక్షులుగా బాసచేసె.

అపుడా వైశ్యరసికోత్తముండు నిజప్రకోష్ఠోపరి మణిమయ కంకణంబుం దీసి తత్ప్రియాంగన చేతనలంకరించి లింగంబొసంగుచు నిట్టులానవెట్టె: 'ప్రేయసీ! ఇది నాప్రాణతుల్యముగాఁ జూచు కొనువాఁడను. జాగ్రత్త. దీనికెట్టి ముప్పుముగల్గిన నప్పుడనే నురిపోసికొందు' ననవిని యావనితామణియుఁ దాన దానిని బ్రాణ పదమున నుంచికొని పూజించుదాన నని నిస్సంశయముగాఁ బలికె. అంత నావ్రతి యద్దానికి నైల సోఁకకుండ శుచిస్థానంబున నుం దుంచి రమ్మన్న నే వల్లెయని యాయింతి తన్నాంటపాంతర రత్నస్తం భంబున నాలింగంబుంచి యాభుజంగు వంతిపురంబునకుం గొం పోయె. అంతలో నొకవింత జరిగె.

అహో! యేమిచిత్రము! క్షణమాత్రంబున నానాట్య మండపంబు భగ్గున మండి యంతయు భస్మమైపోయె. అందా రుద్రాక్షల కోఁతియుం గోడియుం దప్పించుకొని పోవలేక ముప్పొందెను. వాడవాడల వారెల్ల రాడకుంజేరి యగ్గిచల్లారఁ జేయు చుండిరి. వేశ్య విభ్రాంతిఁగొని మూర్ఛిల్లె. వైశ్యుండు 'నాప్రాణ

లింగము పోయెనే! అయ్యో! నేనెట్లు బ్రతుకుదు' నని యేడ్చుచు నీవలికి వచ్చి యగ్గిరగిల్చి యందుఁజొచ్చె. లోకు లిదేమని యందులకే యచ్చెరువడుచుండిరి. ఇంతలో నవ్వారకాంత లేచి యది కని తన నెత్తిని బాదుకొనుచు హాహాకారంబులు సేయుచు, 'నాథా' మిమ్ముఁ జంపితినా? లింగంబు భంగం బయ్యెఁగా. అయ్యో! ప్రాణేశు విడిచి క్షణమాత్ర ముండఁదగునా! ఇదిగో, సహగమనం బొనరించుదాన' నని యందులకుం దలపడె. సతీధర్మంబున భర్త్రనుగమనముఁ గావించెదనను నాయువతి పూనిక కబ్బురపాటున నటఁ జేరినవారిలోని తద్బంధుప్రముఖులిట్లు మఱిమఱల్పఁ బూనిరి: 'బాలా! యింత ముగ్ధత్వమేల? ఇది యెక్కడిధర్మము? వీఁ డెవ్వఁడు? నీ కేమి వెఱ్ఱియా? మనయిండ్లకు రోజరో జెందఱెందఱు వచ్చుచుందురు? నీకీచచ్చినవాఁడే పతియనికోనేల? ఎక్కడి వైశ్యుఁ డేమిలింగము? చాలుఁజాలు. మన కేనాఁటిపతి యానాఁడే. కనుకనే వారాంగనల మనిపించుకొను చున్నామాయె. నీ వేయొక్కనికో యిల్లాలవన్నఁ గన్నవారెల్లరు నవ్వరా?' యని పెక్కుభంగుల నొక్కుమ్మడిం జెప్పఁదొడఁగిరి. కాని యాగుణమణి యవి యణుమాత్రము పాటింపక వారిబోధ యెల్లం బెడచెవినిడి యిట్లుగ్గడించె: 'మీ రేమైనఁ జెప్పుఁడు. సూరేందులు సాక్షులుగాఁ దత్కరగ్రహణంబుఁ గావించినదానను. అట్టివాఁడు పోవ నేనింక జీవింపనేర్తునే? వేదశాస్త్రసమ్మతంబగు పాతివ్రత్యధర్మంబు నెఱపి తీఱవలయు. భర్తృసహగమనంబునం దడుగడుగున హయమేధతుల్య మహాఫలంబు గల్గుఁగాదే. అట్లొనరింపఁజాలుసతి తనతలిదండ్రులం దద్భర్తృసంబంధికు లిరువదియొక్క తరములవారిం దాఁ దరింపఁజేయఁ జాలెడిని. అందు నారకంబులందువారింగూడఁ దనవెంటఁగొని స్వర్గతి నందఁగలదని కదా చెప్పుదురు. మరణమో, యేనాఁటికైనఁ దప్పనిదేయాయె. అట్టియెడ నసారంబగు నీసంసారబంధంబున జిక్కి బ్రతుకు [illegible] కావించుకో నేమిటి?' కనుచు నగ్నిప్రదక్షిణముఁ గావించి సర్వే

శ్వరు సంస్మరించి సూర్యనమస్కారం బొనరించి యగ్గికిఁ బ్రదక్షిణముగాఁ దిరిగి విప్రుల సెలవంది యందుం బ్రవేశింపఁబోయె. ఆహా! యేమిచిత్రము!

తే. అయిదుమోములు పదిచేతు • లమరువాఁడు।
భస్మలిప్తాంగుఁడా నంది • వాహనుండు।
సతినిగరములఁగొనియొఁ బ్ర • సన్నుఁడగుచుఁ।
చప్పుననడంగిపోవ వై • శ్వానరుండు॥

అట్లు సాక్షాత్కరించిన నాగభూషణుం డానాగవాసను నెడఁ గృపమీఱ నిట్లనియె: “మనోజ్ఞస్వరూపిణీ! నీమనోధైర్యంబుఁ బరీక్షింప వణిగ్వేషంబున వచ్చినవాఁడను నేన. తదానీత లింగస్వరూపంబు నాయదియ. ఈనాట్య మండపంబునఁ జిచ్చుపెట్టి యుండేనచొచ్చి నీపాతివ్రత్య ధర్మానుష్ఠానంబునకు మెచ్చి యిపుడిట్లు బయటికి వచ్చినవాఁడనుమ్మ. కోర్కెలు నీయిచ్చ వచ్చినయది కోరుమేనిచ్చెద. చెప్పుము. నీవు కాంక్షించునది దీర్ఘాయువా? యారోగ్యమా? యైశ్వర్యమా? యే’దనవుడు నారోవెలంది యివ్విధంబున నర్థించె: “ఓహో! చంద్రకళాధరా! మహాప్రసాదము. స్వర్గమర్త్యపాతాళంబులందలి యేభోగంబులనిఁకఁగోరను. నాకీసంసారబంధం బుడిపి పునరావృత్తిరహితంబగు సాయుజ్యంబుఁ బ్రసాదింపవలయు ననుచుఁ గేల్మోడ్చె. అందులకు సానందుండగు నావ్యోమకేశుండు తద్భవబంధంబు విచ్ఛిన్నంబొనర్చి యన్నారీమణిం గ్రిన్ననఁ గైలాస నగంబునకుం గొంపోయె.

రాజా! వింటివా? అల్లనాట్యమంటపంబున సాక్షులై యగ్గిలో మ్రగ్గిన మర్కటకుక్కుటంబులే తత్పుణ్యఫలంబుగా నిపుడీ కుమారరత్నములై జన్మించిరి. పూర్వసంస్కారవశమున నే జ్ఞానసంపత్తిఁగన్న శివభక్తులైరి. పురాకృత రుద్రాక్ష ధారణంబుననే రాజతనూజాతానోజ కలిగె. తత్సంస్కారంబుననే యిప్పుడును రుద్రాక్షధారణంబిట్లు కావించుచున్నారు సుమీ. వీరల

పున్నం బింతయంత యనఁజాల' నన్నంత నామన్నీఁడు తన్ము
నీంద్రునకు దోసిలియొగ్గి యింకేమి మాయడిగి తెలిసికోఁ దొడఁగె
నని శ్రీగురుండా సాధ్వీమణికిఁ దెలిపె.

‘నామధారకా! తదనంతర కథావిధానంబు సావధానుం
డవై యాకర్ణించెదవుగాత' మని సిద్ధుండు పలికె.

కర్మకాండము — ౧౦ పటలము.

నామధారకునకు సిద్ధుండిట్లు పలుకుచున్నాఁడు: ‘శ్రీగురుం డాదంపతులకింక బోధించిన దేమన, మునిశేఖరుం డమ్మనుజాధిపునకుఁ దత్కుమార పూర్వజన్మ చారిత్రం బెఱింగించుట రుద్రాక్ష మాహాత్మ్యంబు వేద్యంబుఁ గావించినంత నయ్యనంతాకాంతుం డత్యంత సంతుష్టాంతరంగుండై పరాశర చరణారవిందంబులకు మ్రొక్కి యాతని నిట్లుపృచ్ఛసేసె: ‘స్వామీ! యీబిడ్డలు పూర్వభవమున నజ్ఞానముననే రుదురాకలు ధరించినందుల కిట్లు రాజపుత్త్రులై యుదయించి రంటిరి. ఇపుడో యందఱి శ్రద్ధాభక్తులతో ధరించుచున్నారుగదా. ఇందులకౌ భావిఫలంబు త్రికాలజ్ఞులరగు మీకు విదితంబకాన దయచేసి సెలవీయరే' యని వేఁడెను.

పరాశరులదివిని యించుక యోజించి నిట్టూర్పువిడిచి, ‘రాజా! దుఃఖకరం బౌనది నుడువనొల్ల' ననెను. భూజాని కేలొగ్గి యిట్లు మరలఁ బ్రార్థించె: ‘మహానీంద్రా! యెల్లందెల్లంబుఁ గావింపుఁడు. దుఃఖ ప్రతీకారంబును మీవల్ల నయ్యెడు'నన నాజడదారి యిటువచించె: ‘భూపా! నీపుత్త్రుల యాయుఃపరిమితి పంద్రెండేండ్లే. తచ్ఛేషం బిఁక నేడుదినాలే. నేఁటి కెనిమిదవ నాఁటఁ దత్పరిణామంబు దైవనిర్ణీతం' బనువాక్కు విన్నంతనే నేలంగూలిన యానేల యేలికయు నదికాంచి రోదనము సేయుచున్న తన్నారీమణియుం గొంతవడికిఁ దెప్పిఱి తన్మునీంద్రాంఘ్రికంజంబులంబడి ‘ముప్పువాయు నుపాయంబుఁ దెల్పుమీరే దిక్క'ని మ్రొక్కఁదొడఁగిరి. అంతం గృపాంభోధియా నామహానీంద్రుం డవ్వారి నాశ్వాసించి “భయముడిగి జగద్గురుండా సాంబసదాశివమూర్తి నారా

థింపుఁ డాతండ శరణ్యుండు. సాధారణముగాఁ గాలగతిమార్పు నేరికిం గానిద్దైనను దానిని జయించునుపాయం బొక్కండు లేక పోలేదు. అదెద్దియనఁ జెప్పెదవినుండు. త్రిలోకైకారాధ్యుండు సచ్చిదానందస్వరూపుండు భగవానుండు శివుండొక్కండే. ఆతండు రజోమూర్తిగ బ్రహ్మనునిర్మించి యాతనికి సృష్టిజ్ఞానోద్భోధనం బగునట్లు వేదచతుష్టయంబుం బ్రసాదించె. అందాభక్తవత్స లుండు సారభూతంబులుగాఁ గఱపిన వేదశిరంబులం దాత్మతత్త్వ సంగ్రహ ప్రతిపాదకంబు రుద్రాఖ్యం బొందుగలదు. అందలి శివ పరతత్త్వం బగ్రగణ్యంబు. పూర్వాది ముఖద్వారంబుల వెలు వడిన వేదంబులందు దక్షిణముఖోదిత యజుశ్శాఖాంతర్గతం బీరుద్రాధ్యాయంబు. అయ్యది యామ్నాయంబులతోడ మరీ చ్యాదులు దేవర్షులకును దద్ద్వారమున మునిప్రవరులకును దచ్ఛాత్రులకును గ్రమముగా నధ్యాపితంబయ్యె. ఇట్లు లోకం బున రుద్రంబు ప్రవృత్తంబయి శీఘ్రసిద్ధిప్రదంబుం జతుర్వర్గ సంధాయకంబును సర్వాఘహారకంబును బరమపద ప్రదంబునై యొప్పుందొడంగె. మఱియు విధాతృనిర్మితం బద్భుత ఫలదంబు రుద్రతీర్థంబునుంగలదు. తజ్జలంబుల స్నాతులైనవారు పూతులయ్యె దరు. అందున్మునింగి శ్రీగురూదిత విధానంబునం బ్రవర్తించిన దుష్కర్మనాశంబయి మోక్షంబు లభించెడి.

పురాకృతంబులై బీజభూతంబులైన సుకృత దుష్కృతం బుల ననుసరించిన ఫలానుభూతి జగంబున జనంబుల కొదవుండుం గదా. మున్ను సృష్టిప్రవృత్తికై నిజవక్షస్థలంబునుండి ధర్మం బును బృష్ఠభాగంబున నధర్మంబున్నిర్మించినవాఁడయ్యె. అందు ధర్మంబును ననుసరించువారి కిహపరంబుల సౌఖ్యమబ్బెడి. అధర్మానుసారులిందునందుఁ గుందునొందుదురు. కామాదిమదోన్మా మతు త్రిపర్గనా వారు పరులకు నరకప్రాపకు లగుచుందురు. గురుతల్పగమనాది ఘోరకర్మంబులం దవిలెడువారు కామసంతతి. మాతృపుత్రీ విప్రవాంతకులు క్రోధసముద్భూతులు. పరధన

కనకాపహారులుం గన్యావిక్రేతలు మున్నగువారు లోభసంజాతులు. ఈకామక్రోధాదులకుం బరేతరాజు మున్ను తానిట్టు లానవెట్టె: ‘ఓరోరీ! మీరు భూలోకంబునకుం జని యందలిజనులను వశపఱచికొని మీమీగానంబులం గఱపుఁడు. మీకుఁ దోడుగాఁ బాపోపహాక భృత్యానీకంబుం గొనిపొండని ప్రోత్సహించి యవనికి డించె. వారట్లు కావింతుమని ధారుణినిడిగ్గి యట రుద్రజపంబు శ్రుతిపుట గోచరంబైనంతనే వెఱఁగంది పిఱుతివిసి మఱలి ద్రుతగతిం గృతాంతుసన్నిధి కరిగి యిట్టుల మొఱ్ఱవెట్టఁ జొచ్చిరి: ‘ధర్మరాజా! యేలినవారి సెలవంది యీనేలకేగి యట రుద్రాగ్నిలో భస్మమైపోకుండ నెట్టులో ప్రాణాలుదక్కి యీవలఁ బడితిమి. ఇఁక మే మాచాయలకుఁ బోలేము. ముందుమాగతి నిరూపింప వేఁడుచున్నారము. స్వామీ! మీకిదె నమస్కారము. ఏగ్రామంబున రుద్రజపంబు జరుగుచుండు నాయూరివంకఁ జూడనైన మాకలవిగాదు. జీవనదీతీరంబులందుం బుణ్యక్షేత్రంబులందును దేవళంబులందుంగూడ మాకింత సందు దొరకకపోదు. కాని రుద్రజపంబు సలుపువారి దరికేనిఁ జేరఁజాలము. ప్రాయశ్చిత్త సహస్రంబులం బోలంగని దోసంగులు దానవడంగును. జన్మమెత్తిన వెనుక నేయొక్కమాఱైన రుద్రపఠనంబుఁ గావించువాఁడు ఘోరపాపంబులెల్ల నడంగి పుణ్యవంతుం డయ్యెడినే. అట్టి రుద్రపఠితల పంచల మేమిల సంచరించుటెట్లు? రుద్రమహాత్త్వంబు మాపాలిటఁ గాలకూట విషతుల్యంబుగా నున్నది. తచ్ఛాంతిఁ గావించి మమ్ము రక్షింపుఁడని పెద్దపెట్టున మొఱ్ఱవెట్టిన నాప్రొద్దుచూలి యించుక తలపంకించి యూహించి దరికేగి సవినయంబుగా నిట్లు మనవి యొనరించె: ‘ఓహో, చతురాననా! మీసన్నిధికిం బ్రపన్నుండనై వచ్చినవాఁడను. మీసెలవుప్రకారము పాపాత్ముల నాయానారకంబుల నందించుచుండుంగదా. వారిం గొనితెమ్మని నాభృత్యుల నంపఁగా రుద్రాధ్యాయంబువల్లఁ బరాభూతులై వచ్చినారఁట. ఎంతటిపాతకం బొనరించినవాఁడును రుద్రపూతుండై

స్వర్లోకాసీతుం డౌచున్నాఁడు. దాన నరకంబులెల్ల శూన్యంబు లైనవి. ఇఁక నారాజ్యంబు నిరర్థకంబుగాఁ దోఁచుచున్నది. ఎల్లరుఁ గైవల్యంబు నందెదరేని ముందు మీసృష్టిరచనంబు సాగుటెట్లు? నరులింకలోఁగుటెట్లు? ఇట్టి రుద్రవిధానం బామర్త్యులకుం బ్రసాదించి తేమిటికి? పత్రిమర్త్యుండు నేమాత్రమో రుద్రానుష్ఠానంబుఁ గావించి యమర్త్యుండు గాకుండెడినే? దానఁ బాపమను నదే మృగ్యమయి పోవుచున్నదే' యని పితృపతి యాత్రిందెల్పఁ బితామహుండించుక యోజించి యిట్లనియె: 'దండధరా! దుర్మదులుం బామసులు న్భక్తివిహీనులు నౌవార లెవ్వరున్న వారినే దండింపవలయుంగాని మఱొండుగాదు. భక్తితోఁ గూర్చుండి రుద్రపారాయణం బొనరించు పుణ్యాత్ముల తెరువున కెన్నఁడుం బోఁదగదని నీదూతలకు రూఢిగా బోధింపుము. అల్పాయువులౌవారు రుద్రజపంబువల్లఁ బురాకృత దుష్కృత నిష్కృతిఁ గావించికొని సౌఖ్యంబు నందఁగల్గుదురు. పెక్కేల? ఎట్టిపాపాత్ములైనను భక్తితోఁ దజ్జపంబు సల్పినంతనే దీర్ఘాయువు రారోగైశ్వర్యాహ్లాదంబు లొందవి జ్ఞానతేజోవర్చో బలసంపత్తులు పెంపొందెడి. రుద్రాభిషిక్తతీర్థస్నానంబునఁ బావనత్వంబు చేకుఱు. రుద్రాభిమంత్రిత జలస్నాతుంగనిన నీవు భీతుండ వౌదువనుట నిక్కువంబు. శతరుద్రీయార్చనంబున శతాయువబ్బెడి. అట్టి మహాభక్తులు ముక్తులని నీసేవకుల కెఱింగించి వారలు జాగరూకులై మెలంగునట్లు లానవెట్టు' మని శమనునకుఁదెల్పి యాతని ధాత శమింపఁజేసి యంపివైచెను. అంత నానమవర్తియు నట్ల నిజదూతల కాదేశించె.

రాజా! నీకొమరుల కిఁక నాయుర్వృద్ధి యాటకిదె యుపాయంబుఁ దెల్పుచున్నాఁడను. భక్తితో శివుని రుద్రయుత క్షీరధారాభిషేకంబుఁ గావింపుము. దాన నీపుత్త్రులు ప్రవృద్ధాయువులై పదివేల యేండ్లీధాత్రీతలంబున సుస్థిరులై దేవేంద్ర తుల్యంబుగాఁ బరిపాలింపఁ గలుగుదురు. ఏనాఁటికి నట్టివారి సంపదలు

నశింపవు. కావునఁ గ్రోధ లోభ వర్జితులును జ్ఞాన నిష్ఠులును
స్వధర్మనిరతులు నగు విద్వద్విప్రుల రావించి సంభారముల సేక
రించి విధివిహితంబుగా రుద్రాభిషేకంబుఁ గావింపఁజేయు' మని
ముని యనియె. ఆబోధశిరమున వహించి నరపాలుండు వెనువెంటనే
శతకలశంబులతోడ నఖండేక్షురసధార యేరుపడఁగా శివాభి
షేకం బొనర్పించినవాఁడయ్యె. అంతం దదభిషిక్తజలంబున నిజ
పుత్త్రిల స్నాతులఁ గావించుచు నీశ్వరారాధనంబుతోడ నేడు
దినాలుకడపెను. కడపటిదినమున సాయంతనవేళను వారుభయులు
మూర్ఛితులై నేలంగూలిరి. అపుడు వారి నీడ్చుకొనిపోవ నదృశ్య
రూపంబులతోడ యమదూతలు సమాగతులై పాశంబుల సం
ధించుచుండిరి. ఆ సమయంబున రుద్రజాపకు లాకుమార ద్విత
యంబుపై మంత్రాక్షతలం జల్లిరి. వెనువెంటనె వచ్చి యట
వ్రాలిన శివదూతల పొడఁగనినంతనే యామదండహస్తులు పలా
యితులయిరి. వారిం బ్రమథగణంబులు తఱుముచు వెంబడించిరి.
ఇట్లు రాజకుమారులు శ్రుతిమంత్ర రక్షితులయిరి. వేదవిప్రు
లాశీస్సులఁబల్కిరి. రాజపుత్త్రిలు స్థిరమనస్సులనొప్పిరి. ఆ భూజా
నియు నానందపూర్ణచేతస్కుండయి మహోత్సవంబుఁ బ్రవర్తిల్లఁ
జేసె. అంతా భూజానిపురందరుం డామాని సింధురు ముందుగఁ
బూజించి యట ధరణీసురుల భోజనతాంబూల భూరిదక్షిణాది
కంబులందన్పెను. పిదప నాపరాశరుల సింహాసనోపవిష్టులం
గావించి యితరులు యథోచితాసనాసీనులుకాఁగా తేఁదుందానుపవి
ష్టుండై యుండ నయ్యెడకు నారదుండేగుదెంచె. భూపతి ససంభ్ర
మంబుగ లేచి యెదురేగి యర్ఘ్యపాద్యాది విధులనెఱపి యాతని
కెలఁగి స్వాగతంబిడి సుఖాసనోపవిష్టుంగావించి మెల్లఁగ నిట్టులడి
గెను. 'ఓహో దేవర్షిశేఖరా! యీరలు త్రిలోకసంచారులరుగదా.
తామందందెఱింగిన యపూర్వ విషయంబుల మాకు బోధింపరే'
యని వేఁడిన నవ్విధాత్మ మనస్సంభవుండువల్కు: 'రాజేంద్రా!

నేనిప్పుడు కైలాసమునుండిరాక, త్రోవలో నేఁజూచినదిది. యమ
దూతలు నీకొమరులఁ గొనిపోవచ్చి శివదూతలవల్లఁ బరాభూతులై
నిజాధిపుంజేరి జరిగినదెల్ల మొఱ్ఱవెట్టికొనఁగా నందులకుంగుపితుండై
యముండు తత్క్షణంబున వీరభద్రు డాయఁబోయి యాతనితో నిట్ల
నియె: 'భవసంభవా! పురాకృత కర్మవశమున గతాయువులౌ
రాజతనూభవులం గొనితెచ్చుటకయి పోయిన మా సేవకులను మీ
దూతలు పరిమార్ప రానేమిటికయ్యా' యనవుడు నందులకుంగుపి
తుండై భద్రుండిట్లు ప్రత్యుత్తరంబిడెను: 'అంతకా! చాలుఁ
జాలు. అయుతాయువులౌ వారిపొంతకు మీవారి నంపుటయుం
గాక నదివారించిన మావారి నెంచుటయునా? చిత్రగుప్తులవల్ల
నరిగాఁదెలిసికొనక దూతలనంపఁదగునా?' యని మందలించె. అంత
నాపితృపతి యావివర మారయఁబోయెను. చిత్రగుప్తుండు పట్ట
లిఖితంబు నదివె. అందు వారికిఁ బండ్రెండవయేట నపమృత్యు
భయంబుమాత్రమొదవి యదిదాఁటిన వెనుక నయుతాబ్ద పరిమి
తాయువుం డెడినని యచ్చో లిఖింపఁబడి యుండెను. అది కని
వెఱఁగుపడిన యాపరేతరాజు వీరభద్రునిదెసకుఁ దిరిగి కేలొగ్గి
తన యపరాధంబును సైరింపఁ బ్రార్థించియరిగె. నేనిపుడిదెల్ల నా
కన్నులారఁ జూచివచ్చితి. పరాశరులవల్ల బోధితుండవై రుద్రాను
ష్ఠానంబుఁ గావించుట నీపుత్త్రులు మిత్తిన త్తిని మొత్తఁజాలి'రని
తెలిపి నారదుండు వెనువెంటనే యచ్చటువాసె. అంతం బరా
శరుండును జేనిం బుత్త్రుల దీవించి నిజాశ్రమంబునకుం బోయెను.
రుద్రమహిమంబిట్టిది. కావునఁ దత్పఠనంబొనరించుచు మృత్యుంజ
యారాధనంబుఁ గావించువాఁడు జితమృత్యుం డయ్యెడి'నని శ్రీ
గురుం డాదంపతులకు రుద్రమాహాత్మ్యంబు సవిస్తరంబుగా
బోధించె. శ్రీగురుమూర్తికి రుద్రాధ్యాయంబునం దమిత ప్రీతి
యని యెఱుంగునది. నామధారకా! రుద్రాభిషేక పూర్వకం

బుగా నిత్యంబు శ్రీగుర్వారాధనంబుఁ గావింపుమోయీ’ యని సిద్ధుండుద్బోధించెను.

కర్మకాండము — ౧౧ దళము.

నామధారకుండు ప్రీణితుండై యిట్లనుః ‘సిద్ధమునీంద్రా! శ్రీగురూక్తరుద్రమహాత్త్వం బెఱింగించితిరి. మఱి గురుకథాక్రమంబున నవ్వలి వృత్తంబు వినఁగుతూహలపడువాఁడ’ననఁగా సిద్ధుండు నుడివెడిః ‘నాయనా! చెప్పెద వినుము. ఆ పతివ్రతామణియగు సావిత్రి గురులకు బత్తిజొత్తిల్ల మ్రొక్కి యిట్లభ్యర్థించెః ‘స్వామీ! ఎల్లప్పుడు నీపాదంబులే సంస్మరించుచుండఁ దగునట్లు నాకొక్క మంత్రంబుపదేశింపవలయు’నన విని శ్రీగురుండిట్లు బదులిడియెః ‘అమ్మా! స్త్రీలకుఁ దమపతుల సేవించుటకంటె మోక్షసాధనంబు వేఱొండులేదు. మీకు మంత్రోపదేశంబుఁగావింపఁజనదు. మున్ను శుక్రాచార్యునకు దీన ముప్పుసంఘటిల్లె’ నన విని యాయమయిట్లడిగెః ‘గురూత్తమా! స్త్రీలకు మంత్రమేల యుపదేశింపరాదు? శుక్రునకొదవిన యాపదయేమి? కృపమీఱసాకల్యంబుగాఁ దెలుపఁగోరెద’నని సవినయంబుగా నడుగుటయు గురుండు వల్కెః ‘బిడ్డా! ఆ పూర్వగాథఁ జెప్పెద నాకర్ణింపుము. అది దేవాసుర యుద్ధంబునాఁటిది. అయ్యెడ వజ్రినిహత దైత్య సైన్యంబుల నసురగురుండు సంజీవనీ మంత్రోచ్చారణమాత్రంబునఁ బునరుజ్జీవితంబులఁ గావించి సంగర రంగంబున నిల్పుచుంట నెంతకాలమునకు నసురవర్గంబున కోటమివాటిల్లకుండె. ఒకనాఁడింద్రుండు శివసవిధంబున కరిగి యసురాచార్యువల్లఁ దమకౌచున్న యొగ్గును గూర్చి మొఱ్ఱవెట్టె. అందులకుం గుపితుండై పశుపతి నందీశ్వరుం బిలిచి పరుగునఁబోయి భార్గవునోటఁ గఱచికొని రమ్మని యానవెట్టె. ఆనందియు నట్లయని కుప్పించుచుంబోయి ధ్యాననిష్ఠుండై కూర్చుండి యున్నవాని నాకవింగని నోటఁగొనివచ్చి శివునెదుట డించెను. అంభోధిని గుంభసంభవునట్ల కాలకాలుండు కబళించి నిజకంఠస్థిత హాలాహలంబున సితుని భసితుంగావించు

నోయని దైత్యజాలంబునఁ గోలాహలంబొదవెను. ఏమైన నా వామదేవుం డుశనగ్రసనంబొనర్చి నిజోదరంబునఁ గొంతకాలము వఱకు డాఁచియుంచె. ఒక్కెడ నాశిరస్స్నదారుండు పరాకువడ నాజఠరస్థితుండు తన్మూత్రద్వారంబున నీవలికివచ్చె. అందొదవిన శుక్రసంపర్కంబునన శుక్రాభిధానుండుగానయ్యె. అపుడాతఁడు పరుగుపరుగున నిజశిష్యవారంబుం జేరి మరల మృతుల నెల్లర బ్రతికింపఁదొడంగెను. అదికని పురందరుండు చింతాకులిత మానసుండై సురాచార్యుదెసం జూచి యిట్లనియె: 'ఆర్యవర్యా! దైత్యగురుం డరివర్గంబున మృతుల నెల్ల లబ్ధజీవితులఁగావించి వారిం బోరం బ్రేరేపించుచున్నాఁడు. మీరాతని మించిన బుద్ధిశాలులైరియు మాకట్లు తోడ్పడకున్నారు. మీ రుపేక్షించుటలేదా? మతిమంతులరని పేర్మిఁగన్నవారలౌట ముందుగతి యాలోచించి సెలవిండు. మహానుభావులరగు మీకు మామీద సంపూర్ణానుగ్రహమున్న నాశుక్రుఁడు గిక్రుఁడు మమ్మేమియుంజేయఁజాలఁడు. మీరేడ? ఆ కపాలభృన్మూత్ర ద్వారోదితుం డేడ?' ననుచుఁ బొగడొందిన యాధిమణుండు సంతుష్టుండయి 'పురందరా! ఉపాయంబుఁజెప్పెద వినుము. మంత్రము షట్కర్ణగంబయినంత నద్దానిసత్త్వంబడంగు. ఇపుడెవఁడైన మోసకానిని విద్యార్థి స్వరూపమునఁ జేరనంపి యాతని పూనికకు విఘ్నముఁ గలిగింపనౌను. మావాఁడు కచుఁ డందులకుఁదగ్గవాఁడే. వాఁడు మంత్రసారంబు హరింపఁగలఁడు. సందేహములేదని బృహస్పతి వల్కి కచుంబిలిచి యిట్లాదేశించె: 'ఓరీ! నీవు విద్యార్థివేషమున శుక్రుని డాయఁబోయి యాతని యెదుట నన్నునిందించి తత్పాదసేవైక నిరతుండవై యుండుచు న్నాతనికి నమ్మకముఁగలుగఁజేసి యెట్టులయిన నాతనివల్ల నా సంజీవనీవిద్య గ్రహించి రావలయు' నని యాజ్ఞాపించెను. అందుల కింద్రాదులామోద మగపఱచిరి.

కచుండట్లపోయి భార్గవచరణంబులకెఱఁగి లేచి చేతులు కట్టుకొని వినమ్రుండయి యాతనియెదుట నిలిచెను. అట్లు నిలిచిన

వానింగని యాతం 'డీ వెవ్వండ విట కిప్పుడు రానేమిటి'కని యడుగఁ గచుండిట్లు మనవియొనర్చు: 'నేను విప్రకుమారుఁడను. స్వచ్ఛంబగు భవద్యశంబు దశదిశలమ్రోఁగఁగా నా చెవుల సోఁకినందున మీపాదసేవను విద్యాభ్యాసంబుఁ గావింప వచ్చినవాఁడను. మీరలు భక్తచింతామణులరుగదా. ఈదీనుని మొఱాలించి పాలింపరే' యని సకరుణంబుగాఁ బల్కఁదొడఁగె. అపుడా చిన్నవానిం గన్న శుక్రునికన్నకొమరిత దేవయాని వానిలావణ్యంబునకు మురిసి తనజనకుని దరిసి కేల్మోడ్చి యివ్విధంబున బల్కె: 'నాన్నగారూ! యీవిప్రకుమారుండు మారుంగేరుశుభాకారుండు. మీరీతని యెడ నతిమాత్రంబగు ప్రేమఁగొని ఛాత్రునిఁగాఁ బరిగ్రహింపవలయు' నని సాభిలాషంబుగా వేఁడఁజొచ్చె. కావ్యుండు ప్రియతనయ పలుకులు త్రోసిపుచ్చుట భావ్యముకాదని యెంచి యాకచుం బరిగ్రహించె. క్రమముగా వానిసతీర్థ్యులు వాఁడు శాత్రవపక్షపాతియా కపటవేషధారి యనియుఁ దానిట నేర్చిన విద్యారహస్యంబుల నాసురలకెఱిఁగించినఁ దమకుఁ జేటుమూఁడెడి ననియు నూహించి వానింబరిమార్చుటయే కార్యంబుగా నెంచిరి. ఒకనాఁడా గురుపుత్త్రుండీ నూతన గురుపుగారికి సమిత్తులం గొని తెచ్చుటకయి వనమున కేగెను. వారును వాని ననుసరించి వానినట మట్టుపెట్టి నట్టనఁ గట్టెలఁ గొనివచ్చిరి. కచుం డెంతసేపటికిని రామికి వగచిన దేవయాని తండ్రితోఁ 'గచుని నెట కంపితిరి? ఇంకరాఁ డయ్యెనే! అతనివిడిచి నేను భుజింపనొల్ల' ననియె. అంతఁ దత్పిత దివ్యదృష్టిం బరికించి కచుండు గతప్రాణుండయ్యెనని తెలిసికొనియెను. అపుడు శుక్రాచార్యుఁడు సంజీవనీ మంత్రోచ్చారణం బొనర్చి కచుని లబ్ధజీవితుఁ గావించి రప్పించె. కొంతకాలము కడచె. వీనిమనికికి లోలోనఁ గ్రాఁగుచుండిన యచ్చోటి రక్కసులు మరల నొక్కెడ నక్కచునిఁ గాననసీమకనుగమించిన వారై వానినటఁ బొలియించి నిజాచార్యునిచే లబ్ధప్రాణుండు గాకుండుటకై వానిదేహంబు భస్మీభూతంబుఁ గావించి పలుదెసల విరియఁజిమ్మి యెవరియిండ్లకు వారు

పోయిరి. నాఁడు సంజవడినవెనుక దేవయాని తనతండ్రిగారి సన్నిధి కేగి తనప్రాణసఖుం డింక నిలుసేరఁడయ్యె నేమోయని దిగులు పడి పొగులఁజొచ్చె. ఆచార్యుండు తనబుద్ధిని సారించి దైత్య కృత్యంబు గుర్తించి రూపుమాపఁ బడినను నిజమంత్రబలంబునఁ గచుని సంప్రాప్త పూర్వాకారునిఁ గావించి రావించె. అందుల కచ్చెరువడిన యామచ్చరులా దుశ్చరితులు పాశ్యముగా వానిం ద్రుంచి బూడిదఁ గావించి పానీయంబున మిశ్రీకరించి యాచార్యు లకే సమర్పించి త్రావించి మిన్నకుండిరి. వానింగానమి దేవయాని యాక్రందించుచు 'నాతని నగపఱపకున్నఁ దాను విసంబుఁగ్రోలి యసువు లుడిగెద' నని ప్రతిన సేసె. అదివిని తత్పితృపాదులు యథాపూర్వంబుగ ధ్యానించిరి. కాని యాఛాత్రుం డెందుంగాన రాఁడయ్యె. అంత జ్ఞానదృష్టి సారించి నిజోదరగతుం గచుం గనుంగొనియె. అపుడు సుతవంకఁ జూచి 'అమ్మా! దితిజాధములు నన్ను మోసపుచ్చి వాఁడు మత్కుక్షిం జొచ్చునట్లొనరించిరి. వానినీవలికి రప్పించిన నాకే ముప్పువాటిల్లునాయె. ఏమిసేయుదము? పోనిమ్మనియె. తండ్రి పల్కులు తనచెవులకు ములుకులుకాఁగా నాయానీ కుమారి కన్నీరు కాల్వలుగా రోదనముసేయుచు నిట్టు లనియె: 'అయ్యో, యెంతదుర్గతి ప్రాపించె! నేనాతని చెట్టవట్టి సుఖించుచుండ మీరలు కనిపట్టి యుండుదురుగదా' యని గంపె డాస పెట్టుకొని యుంటిని. ఇట్లు నిరాశ యయిన నేనింక బ్రదుకు టేల?' నన విని తజ్జనకుం డిట్లను: 'బిడ్డా! నన్నేమి సేయుమందు వమ్మా! నాకుఁ బ్రాణాపాయము కలుగుట సహింతువా?' యన నాదుహిత యిట్లడిగెడి: 'నాన్నగారూ! ముందదెట్లు సంభవమో నాకుఁ దోఁచకున్నది. సర్వప్రాణదాతలరైన మీకేడ? మరణ భయంబేడ?' నని యచ్చెరువుదోఁపఁ బృచ్ఛసేసె. అంత సుక్కు రుం డక్కుమారి కిక్కరణి వక్కాణించె: 'ఈసంజీవని నేనుదక్క నింకొక్కం డెఱుంగండు. తన్మంత్రం బొరులకుపదేశింపఁ జనదు. షట్కర్ణగంబగునప్పటికిఁ గ్రమముగా మంత్రబలం బుడిందు. కావున

నీకచుని బ్రతికింపఁ బోవుట నామృతికే సుమీ' యనెను. అందుల కాకన్నియ తనకది బోధించినఁ దజ్జనకుని వెనువెంటనె మనఁ జేసెదఁగాదే యన, నాతండను: 'అమ్మా! నారీమణులకు భర్తృ పాదసేవయే విధివిహితము. మంత్రజపంబు తగదు. దానంగల్గు దోసంగులు పెక్కులు. మీఁదు మిక్కిలి యుపదేష్టకు మంత్రహాని యగు'నని పలికె. అందులకుం గినిసిన తత్తనయ, 'పోనిండు. మీమంత్రపటిమంబు దొలంగకుండ మీరు సుఖంబుండుఁడు. నేనే ప్రాణత్యాగంబుఁ గావించుదాన' ననుచు మూర్ఛిల్లి నేలకు వ్రాలె. కన్యావత్సలుండాకవి తనపట్టిందేర్చి యూరార్చి యప్పుడు మంత్రోపదేశంబుఁ గావించి తానాకచుని మనికికై జపముసలిపె. కచుండును భార్గవోదరంబును విదారించి నిర్గతుండయ్యె.

క. మృతపితసితు బ్రతికించెను
సుతమంత్రము దేవయాని ♦ నోటనన బృహ
స్పతి పుత్త్రుఁడు ముమ్మార్వని
మతిమంతుఁడు నేర్చెఁ గచుఁ డ♦మరపతిపొంగఁ.

ఇట్టుల నెట్టకేలకు నుద్దిష్టకార్యంబు సిద్ధింప సంతుష్టిఁగొన్న తచ్ఛాత్త్రుండు శుక్రాచార్యులకుఁ బాదాక్రాంతుండయి, 'అయ్య గారూ! రాత్రించరులింకిట నను మననీయరు. మీదయవల్ల విద్దె లెల్ల నేర్చితి. కోరికలు దీరె. మీరింక నాకు సెలవీయరే' యని వేఁడెను. ఆచార్యుండు తద్వినయోక్తులకలరి సెలవొసంగె. అట్లను జ్ఞాతుండై చనువాని నాయాని తానుత్తరీయంబుఁ జేతఁ జట్టుకొని యిట్టు లడిగె:

'క. ననువీడిపోవనాయమ?
నినుఁజేర్చినదానఁగాన ♦ నీకిడ విద్దెల్।
జనకుల వేఁడఁగ లేదే?
మనిచితినే మూడుసార్లు ♦ మనువనువు బడన్?'

అను సాభిప్రాయోక్తుల కభ్యస్త నయుపచుండు కచుండిటుల బదులు వలికెః

తే. గురుకుమారివిశావె ? సో ♦ దరివినాకుఁ ।
ప్రాణదానంబు నన్మాత ♦ వైతివమ్మ ।
నట్టినిన్నేడఁ ? బరిణయ ♦ మాడుఁడెడఁ? ।
జెల్లి! పోనిమ్ము సైరింపఁ ♦ దగుదుతల్లి॥ '

యనిన వానిం దన యెడఁ గృతిఘ్నునిఁగా నెంచి కోపించి,

తే. కూలఁద్రోయుదె? నాయాస ♦ కూటచిత్త ।
పడ్డశ్రమమెల్ల నీకును ♦ భగ్నమాతఁ ।
జదువుచదువెల్ల మఱచిపో ♦ వుదువుగాత ।
మనుచు శపియించెనా దేవ ♦ యానివాని ॥

అంతట, గురుపుత్త్రిండు నిజగురుపుత్త్రికిట్లు ప్రతిశాపంబు పెట్టె.

తే. వ్యర్థముగ శాపమిడుటను ♦ బ్రాహ్మణేత ।
రకరపీడితవౌదు శు ♦ క్రపుత్రీ ।
విహితమెఱిఁగియు మంత్రంబు ♦ దుహితకిడుట ।
నీదుపితకింక సంజీవ ♦ నియునడంగు॥ '

అని పలుకుచు క్షణమాత్రిం బటనిలువక కచుండిలుసేర. నాఁటినుండి దితిజు లగలితులైరి. ఆతనివల్ల సిద్ధార్థసిద్ధ గన్న సుర వ్రాణులెల్లరు హృష్టులైరి. ఇట్లు పాత్రాపాత్రవిచారణంబున సుగురుని దశాస్త్ర మంత్రసారం దయ్యెనని యెఱింగియు నింకే బుద్ధిమంతులు మంతుల నింతులకుపదేశింతురు? స్త్రీలకు భర్తృసేవకా కన్యంబు శరణ్యంబె ? కాదె నేదేని వ్రతంబు తదనుమతింగార్యం' బనియె. తద్గురు బోధితార్థంబుల గ్రహించిన యా సాధ్వీమణి కేలొగ్గి యగ్గురూత్తములతో నిట్లు విన్నవించెః 'స్వామీ! మీరేమన్న నదియే మాకుఁ బ్రమాణము. భవత్పాద సేవనంబు గాక మాకింకే వ్రతము లేల? అయినను భక్తి తాత్పర్యంబు చెదరక యుండ నదికిం గుది

రిక చిక్కనేచే పనుగ్రహింతురే నేమది యాచరింతు మనుచుఁ
దదంఘ్రిలనంటె.

అంతం గురుండంతయు సంతసించి యాయింతికి సౌభాగ్య
స్థైర్యాభివృద్ధి కరంబును దత్పతికి నృపతిత్వ సౌఖ్యప్రదంబునగు
వ్రతంబొక్కండు నుడివెదననియె. గురుకృపాప్లావితు లాదంపతు
లందుల కలరి యిట్లనిరి: దేవా! దేవరవారి యాజ్ఞకు బద్ధులము.
గురువాక్కుల నుల్లంఘించువారికి నారకంబే సంఘటించెడిఁగాదే.
కావున దయచేసి సెలవిండు. మేమట్లు కావించువార మనుచు
సాఁగిలఁబడిరి. నామధారకా! కృపాంభోధియా శ్రీగురుండు ప్రేమ
మీఱ నవ్వారికి విశ్వతారకం బొకవ్రతం బిట్లుపదేశించె: కామ
హారణిచే శౌనకాదులకు స్త్రీపురు షోభయాచరణీయంబుగ
నొక్కటి కథితంబయ్యె. అయ్యది పావనంబు. స్వచ్ఛందమూర్తియుఁ
బూర్ణానంద నిలయుండును నిరామయుండునౌ నీశుని భజించు
వానికి సర్వేష్టంబు లొనగూడు. రాగియైనను విరాగియైనను దన్నె
వ్వండు భజించు నవ్వానిదెసం బరమేశ్వరుండు కటాక్షంబు ప్రస
రింపఁ జేసెడి. అట్టి భవప్రీతికరంబును భవాబ్ధి తారకంబు నౌనది
సోమవారవ్రతంబు. అభవార్చన రూపంబఖిలేష్టదం బీవ్రతం బన్నిట
నుత్తమంబు. పురుషులం దెయాశ్రమంబు నాశ్రయించిన వారు
గాని స్త్రీల న్సుమంగలులు న్వితంతువులునుగాని యిందు వాసరం
బులఁ బవలెల్ల నుపవసించి రాత్రిభుజించి యింద్రియ నిగ్రహంబుఁ
గలిగి మెలంగునది. దానినౌ ఫలంబు సుబోధం బౌటకు స్కాం
దోక్తం బైతిహ్యం బిటవివరింతు. సావధాన మనంబులతో
నాకర్ణించునది.

ఆర్యావర్తంబున మున్ను ధార్మికతరుండు సధర్మాచార
శిక్షకుండు నౌపుణ్యాత్ముండు చిత్రవర్మాఖ్యుండు రాజై యేలు
చుండె. అతండు పరాక్రమము మీఱ దుశ్శాత్రవుల నడంచి సర్వ
సంపత్సమృద్ధి గలిగి చెలఁగుచుండె. ఆతేఁడు సంతానార్థియై శివా

రాధనంబుఁ గావింపఁ దత్కృపాప్తిని రూపలావణ్య సంపన్నురాలౌ కాంతిమతి యొకపుత్త్రికఁ బ్రసవించె. అబిడ్డ జాతకవిశేషంబులం దెలియ దైవజ్ఞుల రావింప వారిట్లనిరి: 'రాజేంద్రా! యీసల్లక్షణ లక్షితాంగియౌ సుకుమారి ని సీమంతిని యనునామంబునఁ బిలుచునది.

తే. మంగళతగౌరి సత్కీర్తి ♦ గంగయునన ।
ప్రాజ్ఞతనదితి రూపశో ♦ భ దమయంతి ।
గానమునన్సురి సాధ్వీత్వ ♦ మునను సీత ।
కాంతినాచందు నీపట్టి ♦ కాంతిద్యుమణి ॥

ఈభాగ్యశాలిని దీర్ఘాయుష్మతియై యయుతవత్సర పరిమిత కాలంబు తన భర్తతోడ రాజ్యభోగంబు లనుభవింపఁ జాలెడి' ననిరి. శుభోదర్కంబులగు నాదైవజ్ఞుల పలుకుల కలరిన నరపతి వారిని బహూకరించి యంపె.

కొంతకాలము కడచినవెనుక నొకానొక సాముద్రిక శాస్త్రజ్ఞుండు రాజసందర్శనార్థమేగుదెంచె. అతఁడు సీమంతిని చేతంగల రేఖలం బరికించి 'యీయమ సులక్షణాన్విత యైనను బాపము! పదునాలవ యేటనే భర్తృవియోగంబుఁ గననైయున్నదిసుమీ' యనెను. పిడుగువంటియానుడి చెవిం బడినంతనే యొడయఁడు కడుపు పగుల నేలంబడి మూర్ఛిల్లె. ఆజ్యోతిషికుఁ డదికని విభ్రాంతిఁ గొని లేచిపోయె. అమాత్యప్రభృతు లాశ్వాసింపఁ గొంతవడికిఁ దెప్పిఱిన యాభూకాంతుండు నిట్టూర్పు విడిచి సర్వమీశ్వరాధీనము. 'కానున్నది కాకయున్నె కమలజుకైన' ననికొని కాలము పుచ్చుచుండె. సీమంతిని కష్టమవర్షము ప్రవేశించె. ఆదిన్నారి పొన్నారి తల్లి యొకనాఁడు ముంగిటఁ జెలికత్తెలఁ గూడి యాడుకొనుచుండఁ దజ్జననీజనకులు కుమారీ పాణిగ్రహణంబుంగూర్చి యోజించుచు ననతికాలంబున నాముద్దుబిడ్డకు సంప్రాప్తపడనై యున్న వైధవ్యంబుంగూర్చి తలపోసి దుఃఖింపఁ దొడఁగిరి. వారి

మాటలు విన్న యాకన్నెమిన్నయు నెన్నరానిచింత న్నక్తందివం
బులు పుచ్చుచుండె. అట్టియెడ నొకనాఁడు యాజ్ఞవల్క్య మహ
ర్షుల యిల్లాలు మైత్రేయి యను సాధ్వీమతల్లి చిత్రవర్మ హర్మ్యాం
గణంబున న్నిలిచె. సీమంతిని యాయమం గని సబహుమానంబుగ
లోనికింగొనివచ్చి తన్నిర్మల చరణారవిందంబు లంటి యిట్టులవేఁడఁ
దొడఁగె: 'అమ్మా! నాపాలిటి పార్వతీదేవివై దర్శనం బొసంగిన
దానవు. నాకుసౌభాగ్యస్థైర్యోపాయం బెఱింగింపవలయు. రానున్న
యాపన్నతకై నామనం బెంతయు ఖిన్నమైయున్నది సుమ్మా'
యను నాబంగారుబొమ్మ యుమ్మలికవాయ నాయమ్మయిమ్మాడ్కి
బోధించె: 'సీమంతినీకుమారీ! సోమేశ్వరారాధనంబున నారాటంబు
వాసి నీసౌభాగ్యంబు సుస్థిరంబయ్యెడు' ననియె. అదివినియాకన్యా
మణి తత్ప్రకారం బెఱింగింపుమని వేఁడిన మైత్రేయి యిట్లు
బోధింపసాగె: 'బాలామణీ! ప్రతిసోమవారమును బరిశుభ్ర
ముగానుండి భక్తితో గౌరీశ్వరులం బూజింపవలయు. అభిషేకంబు
వల్లఁ బాపనాశంబగు. పీఠార్చనంబున సామ్రాజ్యపదము లభించు.
సుగంధ పుష్పాక్షతాద్యర్పణంబులవల్ల సౌభాగ్యసుఖంబు లబ్బె
డిని. ధూపంబువల్లసౌగంధ్యంబును దీపదానంబునఁ గాంతిమత్తయు
నైవేద్యంబువలన సకలోపభోగంబులును దాంబూల ప్రదానంబు
నం జతుర్విధపురుషార్థంబులును జేకుఱు. జపంబువల్ల నష్టైశ్వర్యం
బులును హోమంబునం గోశసంపూర్ణతయు స్తుతివల్ల సమృద్ధియు
విప్రభోజనంబున సర్వదేవతా సంతృప్తియు సమకూడెడిని. ఇట్లు
సోమవారవ్రతాచరణం బొనరించుటం బాపక్లేశభయ నాశం
బయ్యెడి' నని యుగ్గడించి యయ్యాజ్ఞవల్క్యాంగనామణి తన
త్రోవం బోయెను.

అంతటినుండి సీమంతిని యంతరంగంబున నెంతయు భక్తి
బొత్తిల్ల నత్తెఱంగున వ్రతాచరణంబునకుం గడంగె. ఆయమ
ప్రతినిష్ఠంగని తత్పితరులుం బొంగిరి. వెండియు భూమండలాధిపుం

జేది మొట్లుండిన నివ్వాహయోగ్య వయస్కురాలా తనకొమరిత నర్హవరవరు నరసి పరిణయంబు నేయుట కర్తవ్యంబుగా నిరూపించికొని రాష్ట్రాంతరంబుల వరాన్వేషణంబుఁ గావింపుమని యమాత్యశేఖరు న్నియోగించె. అతండరసి యరసి సలగోత్ర సంజాతు నిందసేన మహీపాల తనూభవుఁ జంద్రాంగవైభవుఁ జంద్రాంగదాంకితుం గొనితెచ్చె. వధూ జననీజనకులాతని గుణ రూప సంపదల కలరి యనురూప దాంపత్యంబు కలిగెడినని మురిసిరి. కొలఁదిదినాలలోనె సుముహూర్తము నిశ్చయింపఁబడియె. దిగ్దేశ రాజన్య బంధునివహంబులెల్ల రాహూతులైరి. మిన్నగా నన్నిసన్నాహములు న్నెఱపఁబడెను. ఊరెల్ల నలంకరించిరి. మొక్కలు తౌర్యత్రికంబులతోడ దిక్కులు పిక్కటిల్లె. సీమంతినీ చంద్రాంగద రాట్కుమార వివాహమహోత్సవం బెంతయుం బరిఢవిల్లె.

సీ. వరునకు రమణీయ ♦ పారిబర్హంబు దా ♦
సీదాసజనమును ♦ నొందఁజేసె ।
సముపాగతానేక ♦ జననాథులకు నర్హ ♦
సన్మానములొసంగి ♦ సాగనంపె ।
వేదవేదాంగజ్ఞ ♦ భూదేవతావళి ♦
కిష్టార్థమృష్టాన్న ♦ తుష్టిఁగొలిపె ।
నిజరాష్ట్రగతజనా ♦ నీకంబునకు నెల్ల ♦
గాంగేయచేలము ♦ ల్కట్టనిచ్చెఁ ॥

గవివరేణ్యులనరసి రాం ♦ కవములొసఁగె ।
గాయకాళికిఁ దగురీతిఁ ♦ గానుకలిడెను ।
బంధువర్గంబు నానంద ♦ పఱచిపుచ్చెఁ ।
బుత్త్రికాపరిణయవేళఁ ♦ జిత్రవర్మ ॥

పిదపఁ దనగారాపుఁబట్టి నెడఁబాయనొల్లక యల్లు నిల్లటమున కొడఁబఱచె. అట్లా నవవధూవరులు రాచిల్కయు గోర్వంక

యున్నాఁగాఁ బరస్పరానురాగలత లల్లిబిల్లిగ నల్లికొన నల్లలితంబుగా నటఁ గాఁపురంబు సేయుచుండిరి.

ఇట్లుండ నొకనాఁ డారాజపుత్త్రిందు జలక్రీడార్థము కాళిందీ తటంబున కేగె. ఆయేటి కీవల నావలను చతురంగ బలంబులు తీర్చియుండెను. చంద్రాంగదుం డాయమునా జలంబుల హర్షంబు తోడ నవ్వలిగట్టుచేర నీఁదఁదొడఁగె. అతం డెట్లులో నెట్టుకొనిపోయి తుదకు నక్రోటమునిఁగె. 'అయ్యో! పట్టుకొనుఁడు పట్టుకొనుఁ' డని యిరుగట్టులనుండి రొదగా నెల్లరొక్కపెట్టునఁ గేకలు వేసిరి. సాహసులౌ ధీవరు లందుఁజొచ్చి యగాధజలంబుల నిటునటు గాలించిరి. వెదకుడు వ్యర్థమయ్యె. సేవకులెల్ల రాదుర్వార్త తెనికియుక పలుక వెనుకంజ వేయఁజొచ్చిరి. తుదకొక్కఁ డెట్లోపోయి నివేదించె. అది చెవిసోఁకినంత నాయేలిక నేలంగూలి మూర్ఛిల్లెను. తత్పుత్త్రియు నదివిని యడలుచుఁ బ్రాణత్యాగంబుఁ గావించుకొ సంసిద్ధురాలయ్యె. తేఁడు వెంటనే తెలివితెచ్చుకొని యాపె న్నివారింపించి యాకాంతు న్నాతండోఁగొని యమునాతీరంబునకుం జనియె. యమునాతరంగములు పొంగి పొరలినట్లు సీమంతిని యంతరంగంబు నుండి దుఃఖంబు పెల్లుగొన నాపె యిట్లనియె: 'కాలకాలా! పదు నాలవయేట నిట్టిగతి పట్టనున్నదని యెన్నాళ్లనుండియో నీకాళ్లకు మ్రొక్కినదెల్లఁ దుదకిట్లేటఁ బడనా? సోమేశ్వరా! నిన్నాశ్రియించిన సౌభాగ్యస్థైర్యంబు గల్గెడినను మైత్రేయివాక్కు రాశిగా నమ్మి యర్చించితినే. శరణన్నదానను. చిన్నదానను. నన్ను పేక్షించితే! హర హరా!' యని విలపించుచు నేటిలోఁ బడఁ బోయెను. చప్పునఁ దత్పితరు లాపెం గవుఁగిలించికొని పొగులఁ జొచ్చిరి. మంత్రి పురోహితాదు లెల్లరుం జింతాక్రాంతులైరి. ఇంద్రసేనుని కీవార్త తెలిసె. పుత్త్రశోకార్తులౌ తలిదండ్రులు హాహాకారంబులు సేయుచు నటకువచ్చి తలలు బాఁదుకొనుచు 'గుణనిధీ! కుమారా! కుమారా!' యని నేలం గూలిరి. అటఁ

గల వేనవేలు పౌరులందుఁ గనులఁ దడిపెట్టనివారు లేరైరి. సీమంతిని, 'ప్రాణనాథా! నన్నుఁగొనిపోవవే' యని రోదనముసేసి తుదకెట్టైనం దాను భర్తృసహగమనం బొనర్చితీరెద నని యందులకుం దలపడెను. ఆపెతండ్రి పురోహితు నది విహితమా యని యడిగె. ఆవిప్రుండు 'శవముగబడ నప్పుడు సహగమనం బెట్లు? ఇంతకు నాతఁడు మరణించెనో లేదో నిశ్చయము కాలేదయ్యెను. శవము దొరకువఱకు నిరీక్షింప వలసినదే' యని తెలిపె. నరేంద్రుండును విధియలంఘ్యమనుచు నుద్దులెన్నేని దద్దయు నాపెకు బోధించి యెట్లో బుద్ధి మఱలించి యింటికిం జేర్చె. ఇంద్రసేనుండు దుర్భర పుత్త్రశోకార్తుండై యెవరెన్ని చెప్పినను వినక సకలసుఖంబులుడిగి మతిచెడి యుండఁగ దాయాదు లాతనిరాజ్యం బపహరించి పొర మావిషాదమగ్న వృద్ధదంపతులం గారానిబద్ధులఁ గావించిరి. చిత్రవర్మ కాలవశమున నట్టి దౌర్భాగ్యంబు ప్రాపించిన తనయేక పుత్త్రిక నేఁడాది కడచిన వెనుక వైధవ్యాచారంబు యథావిధి నెఱపుదువు గావుతమని కంటికి ఱెప్పవలెఁ జూచుకొనుచు నట్లో కాలక్షేపము సేయుచుండె. సీమంతిని మాత్రము శోకాకులిత మానస యయ్యు భక్తిమీఱఁ దదేకదీక్షతో సోమవారవ్రతంబు నెఱపుచునే యుండెను.

ఇఁక నేటంబడిన యాచంద్రాంగదుం డేమయ్యెనో చెప్పెద వినుఁడు. అందుమునింగిమృతప్రాయుండై యున్నవాని నాతని నాగకన్యకలు సుధాసేకంబునం దేర్చి పాతాళలోకంబునకుం గొనిపోయిరి.

మ. అవనీనాథ కుమారకుండు కనెన ♦ హ్లారిప్రభాభాసురం
బు విశాలోన్నత వప్రగోపురయుతం ♦ బున్నిర్మితానేక ర
త్నవితానోజ్జ్వల ధర్మహర్మ్య మహిరా ♦ డ్ధామంబునందున్నభా
భవనాంచత్ఫణిరాజ రాజితమణి ♦ న్మధ్యస్థితుం దక్షకున్.

తరుణీజనానేక పరివేష్టితు నాపీతాంబరుం జంద్రాంగదుం డత్యాశ్చర్యంబు దీపింపంగని వినతుండయ్యెను.

అహిపతి యీశుభలక్షణాన్వితుం డెవ్వం డిటు రానేమిటికని యాతనిం గొనితెచ్చిన వారినడిగె. వారాతని వంగడం బెఱుంగమియుఁ గాళిందీ జలంబులందు లభింపం దామటకుఁ గొనివచ్చిన వారమనియు మనవియొనర్చిరి. అంత నానాగేశ్వరుం డాతని యూరుం బేరును జననవృత్తంబు నటకుం జేరిననిమిత్తంబును జెప్పు మనియె. అందులకా సుకుమార కుమారకుం డిట్లు బదులువలికెఁ: 'నాగేంద్రా! పుణ్యశ్లోకుండు నిషధేశుండు నలుండెందుఁ గలిగెనం దుదయించిన యింద్రసేన నరేంద్రు తనూభవుండను. నన్నుఁ జంద్రాంగదుఁ డందురు. సేనత్తవారి యింటి కేగి దైవయోగంబున యమునా జలంబుల మునింగితిని. అట్టి నన్ను వీరిటకుఁ దీసికొని వచ్చిరి. ఏమాయెనేమి? నాజన్మమిట్లు నేఁటికి సఫలతఁ గాంచినది. భవత్పాద దర్శనంబునం గృతార్థుండనైతి' ననుచు సాష్టాంగ ప్రణామంబు సేసె. అయ్యహిపుం డాతని కభయ ప్రదానంబు సేసి వెండియు నిట్లు పృచ్ఛసేసె: 'రాట్కుమారా! నిన్నుంజూడ నిర్మల హృదయుండవుగా నగపడుచున్నాఁడవోయీ. మీయింట నేదేవునిఁ బూజించుచుందురో చెప్పుమా' యనెను. అందులకు నిషధేశాత్మజుం డిట్లు ప్రతివల్కెఁ: 'భోగీశా! సర్వేశుండు సదా శివుం డా సోమేశుం గాకిం కెవ్వరిని గొల్తుము?

చం. ఎవఁడు రజఃప్రకాశత ని ♦ దెల్ల సృజించుఁగ స్రష్టయయ్యె స
త్త్వవిశదతన్ జగత్స్థితికిఁ ♦ దా హరియయ్యెఁ దమఃప్రచారమం
దువెలసె రుద్రుఁడై తనకుఁ ♦ దోఁచిన భూతమయుండునై నన
క్తవిమయుఁడా నిరంజనునిఁ ♦ దక్షక కుండలుఁ గొల్తునక్షయున్.

అని విన్నంతనే యాపన్నగాధిపుం డన్నరేంద్రసూను నానందంబు మీఱ బుజ్జగించి, 'విశాలరాష్ట్రంబు నమూల్యరత్నంబులు నొసంగెద నిట సకలోరగ భోగంబు లనుభవించు చుండుము. ఈపాతాళరాజ్యం బనుపమంబు నకంటకంబు. ఇట్టిది భూలోకంబున దుర్లభంబు. ఇయ్యెడ నమృతంబు వాపీకూపతటాక పూర్ణంబు.

ఇట్టి జరామృత్యుభయంబులు మృగ్యంబులు. ఇచ్చోట స్వప్నావస్థ యనునదే యెవ్వారు నెఱుంగరు. ఇయ్యెడ సుఖానుభవంబు నందు' మని పలుభంగుల బోధింప నందులకుఁ జంద్రాంగదుం డిట్లనియె: 'రసాతలేశ్వరా! మీయవ్యాజప్రేమ కమందానందంబు నొందుచున్నాను. కాని మాతల్లిదండ్రులు మదేకపుత్త్రులు. ప్రియురాలు పదునాలుగేండ్లది. సువ్రత. మున్నె చేపట్టితి. అప్రేయసియందు నామనంబు లగ్నంబై యున్నది. పుత్త్రశోకార్త్తా పితరుల పాదంబులకు మ్రొక్కి వారిని దక్కించికొనవలయు. ముదిమిచే వారును ముగుదతనమున సుదతియు నేను మరణించితి ననుకొని యసువులు వీడుదురేమో! మీపాద దర్శనంబున ధన్యతఁ గంటి. సంతసించాలును. వారింజేర సెలవీయఁ గోరువాఁడ' నని మ్రొక్కెను. తద్రాట్కుమారు నెడఁ గద్రూసుతుండు దయార్ద్రహృదయుండై యాతని నమృతంబుఁ ద్రావించి తత్సతికొఱకు సుధాపూర్ణఘటం బొసంగి యమూల్యరత్నాంబర భూషితుం గావించి నిజతనయునిఁ దోడిచ్చి తనను స్మరించినమాత్ర నెపుడైన నిష్టార్థసిద్ధి యొనగూర్తు' నని లాలించి మించిప్రేమించి మనోరయంబున్హయంబుం జూపించి యంపె. చంద్రాంగదుండును కృతజ్ఞతాపూర్వక ప్రణామంబులతో సెలవుఁగొని నాగపుత్త్రునితోడ నయ్యాశ్వంబుపై నధిరోహించినంత క్షణమాత్రంబునఁ గాళిందీతరంగిణీ నెటముసింగొ నటందేలె. నాఁడిందువాసరమయ్యె. తత్సతీమణి సీమంతిని వ్రతాచరణ నిర్వహణార్థము నదీజలంబుల నవగాహం బొనర్ప సఖీసహితంబుగాఁ దత్తటంబున కప్పుడ చేరెను. ఆయమ జలమధ్యంబునుండి నిర్గతుండౌ వాని నాగకుమారద్వితీయు నద్వితీయప్రభావిభాసితు నపూర్వఘోటకారూఢుం గాంచి యాతండు మానుషరూపంబున నేతెంచిన పూర్వదేవుండో లేక మానవుండో నిరూపించికొనఁజాలక మహాశ్చర్యంబు గదుర స్నిగ్ధత న్నిర్నిమేషంబుగఁ జూడఁదొడఁగె.

ఉ. ఈసొబగీప్రకాశమిటు ♦ లెన్నఁడెఱుంగని సౌరభంబు భా
భాసుర భూషణాంబర శు ♦ భప్రతిపాదక లక్షణంబులే
మీసుకుమారవైఖరి స♦మీహితమూర్తిమనోహరుండయే
మోసరివారు లేరికన♦ హాయనుచుందలపోసెనంతయుఁ

ఉవిభీతవారిణేక్షణ యెవ్వతయో యని యానాగలోకాగతుండును బరికింపఁజొచ్చెః 'నాప్రియురాలు కాదుగదా. రత్నహారంబులుం గంఠసూత్రంబుం గానరావే. వసవుఁ గుంకుమును లేవే. చింతాక్రాంతస్వాంతగా నగపడుచున్నదే' యనికొనుచుఁ దక్షకుం దలఁచి తననోరులు గుర్తింపకుండెదరు గావుతమనుచుఁ దీరంబునంజేరి యటడిగ్గి కూరుచుండి యింతలో నింత మార్పేమనుకొని సీమంతినిం బిలిచి యిట్లడిగెః 'నీపేరేమి? నీజననీజనకులెవ్వరు? నీవెవ్వరిదానవు? చిన్నతనమున నిట్లుఖిన్నురాలవైయున్నదానవేమి? చెప్పుమా' యనిననాయమకువ్రీడాభయవిషాదాశ్చర్యంబులు పెనంగొనఁ బదులాడ నోరాడమి సాభిప్రాయంబుగాఁ దానా సకియదెసం జూచినంత నాయింతి యాతని కిట్లు సర్వంబు నివేదించెః 'ఈమెపేరు సీమంతిని. తండ్రిగారు చిత్రవర్మాభిధాన మహీపాలురు. ఈపెచేపట్టినది చంద్రాంగదాఖ్య నిషధేశుని. అతండీయేటనే కొంతకాలము క్రిందటఁ బడిపోయె. అప్పటి నుండియు నీమెనిద్రాహారములువీడి కంటికిన్మంటికి నేకధారగా నిట్లేడ్చుచుండును. లావణ్యంబుం గోల్పోయె' ననవిని లోలోనఁ గుందుచుఁ బైకిఁ గరుణము మెఱయునట్లు 'పాపమీయమ యత్తమామలేమైరి? ఈమె యిక్కడికి రానేల?' యనియె. అందుల కాచెలియ 'అయ్యో! పుట్టుదుఃఖముతోనే వారు మూలఁబడఁగ వారిపాపిష్ఠదాయాదులు తుదకు వారిని బదభ్రష్టులం గూడఁ గావించి చెఱసాలలం ద్రోయించిరికాదే! నాఁటికిని నేఁటికిని మారాకుమారి యేవిమానినను దనసోమవారవ్రతాచరణంబును మాత్రము విడువక నెఱపుచున్నది. అందులకే స్నానార్థమిట రాక' యని పలికె. అప్పుడు సీమంతిని సఖివంకఁ జూచుచు నిట్లనుః 'వీర

వ్వరో కామరూపులుగా నున్నారు. నరరూపంబున నిటదిగ్గిన గంధర్వులో, సిద్ధులో దేవతలో కావలయు. వీరలు మనలనిన్ని ప్రశ్నము లడుగ నేమిటికో కదా! ఈయాప్తతచూడ స్వజనంబుగఁ దోఁచు. పోలించిన...'యనుచు నర్థోక్తిలో నతిదీనముగా విలపించుచు నేలం గూలెను. అందనుక డెందంబునందలి కుందడంచికొన్నవాఁ డామందయాన చందంబుం దిలకించినంతనే యశ్రుబిందువులు చిందం గనులొత్తుకొని దరికేగి మెల్లగ నిట్లు చెవిలోఁ జెప్పె: 'చింతింపకుము. కొంచెమాగుము. నీపెనిమిటి సుఖముగా నున్నాఁడు. సమీపముననే యున్నాఁడు. నీవ్రతప్రభావమువల్లమూడవనాఁటికి వచ్చునులెమ్ము. ఇది రూఢిగా నమ్ముము. ఈశ్వర సాక్షికముగాఁ జెప్పుచున్నాను. అతం డొక్కటియు నేనొక్కటియుం గాదు. కావుననే యిట్లు చెప్పఁగలిగితిని. కాని యిది నీమనముననే యుంచి కొ'మ్మను మృదువాక్కులు చెవిని సోఁకినంతనే యాపె యొడ లెల్ల గగుర్పొడిచె. కనులఁ బ్రేమాశ్రువు లుప్పతిల్లె. అపుడాతని ముఖలక్షణంబు లుపలక్షించి తనలోఁ దానిట్లనుకొనును.

చ. ఇతనివచఃప్రచారముల ♦ హీనముదావహముల్ ముఖంబు న
స్మితమరవిందసుందరతఁ ♦ జెన్నగు కన్నులఁ జిన్నెలన్నిటం
బతియగునేమొ! యెట్లగు? న ♦ భాగ్యత నబ్బున యిట్టియోగ్యత
ల్వితయగుఁగాక యూహలెట ♦ విందుమెప్రమందినవారినొందుటల్?

ఏమి యీభ్రాంతి! యిదికలగాదుగదా! గాకితం డేమాన గాఁడో వేషధారియో కానువచ్చు. గాదుగాదు.

ఉ. ఏయెడ దుర్లభంబు కల ♦ దే? పరమేశ్వరు సత్కృపాప్తి ధ
ర్త్రియుత మార్త్రిమున్నువల ♦ యాస్యుని యాత్మనడంచుకీర్తితే
దేయిల నగ్నిదగ్ధబ్రిది ♦ కించె మదాలసఁగాదె యప్పుమై
తేఁబ్రియువచించినట్టులఁ బ ♦ తివ్రతదుం డల సాంబుఁడిచ్చునో!

యని పరిపరివిధాల నాలోచించుచుండఁ జంద్రాంగదుండు జననీజనకుల యిడుమలఁ బాపుట ప్రథమకర్తవ్యం బనియెంచి

యాయమ నటడించి తురగంబుపై నధిరోహించి నాగపుత్త్రి వెంటనుంచికొని నైషధాభిముఖుండయ్యె. వారు మనోవేగంబున నారాష్ట్రంబునం జేరిరి. ఇంద్రసేనాత్మజుండు దుర్ణీతులౌ జ్ఞాతులకు నిజాగమనం బెఱింగించి దౌత్యంబునెఱప నానాగపుత్త్రి నంపెను. ఆతండు పురోగామియైయాధూర్తులౌ శాత్రవుల నివ్విధిం దీవ్రంబుగా మందలించెః 'దుష్టులారా! ఇంద్రసేనుని కొడు కేటఁ బడి మడిసెఁగదా యని స్వామిద్రోహంబుఁ గావించి రాజ్యం బపహరించి కులుకుచున్నారు కాఁబోలు. చాలుఁజాలు. చంద్రాంగదుండు పాతాళలోకంబున కేగి యహిరాడ్దర్శనంబుఁ గావించి తిరిగి వచ్చినాఁడు. మిమ్ము మట్టుపెట్టనున్నాఁడు. మీకుఁబ్రాణలైన దక్కించుకొనిచ్ఛ కలదే నిప్పటికైన వెనువెంటనె తత్పితను సింహాసనారూఢుంగావించి యాతని కెదురేగి శరణుఁజొచ్చుటయే కర్తవ్యంబు. లేదేనిఁ దత్సహాయార్థ మరుదెంచిన నేనే ముందు మిమ్ము మర్దించువాఁడ' నని యుద్ఘాటించెను. ఆక్రూరవాక్యంబులు విని విభ్రాంతిఁగొని యిట్లాతనికివారుబదులువల్కిరిః 'నాగకుమారా! మాదిపొరపాటే. ఇదిగో శరణాగతుల మగుచున్నాము. మమ్మెట్లయిన మన్నించి విడుచునట్లు మీరు తోడ్పడుఁ' డనుచుఁ బదభ్రష్టులౌ నామదుసలులనప్పుడ సబహుమానంబుగాఁగొని తెచ్చి వారికిరాజ్యపదం బొసంగిరి.

అంతనా నాగపుత్త్రిం డావృద్ధరాజున కంజలి ఘటించి యిట్లువిన్నవించెః 'రాజేంద్రా! శేషసందర్శ నార్థమరిగిన మీచంద్రాంగదుండు పాతాళలోకంబునుండివచ్చియున్నవాఁ' డన్నంతనే యాతండు నిల్లాలును మూర్ఛిల్లిరి. అంత నానాగపుత్త్రిందును శైత్యోపచారంబులు గావింపఁజేసి వారిందేర్చి, 'మీకష్టాలు గట్టెక్కినవి. మీపట్టిం జూచికొనుం' డనవుడుఁ బట్టరాని సంతోషముతో వారూరెల్లనలంకరింప నానతియిచ్చి మంత్రిపురోహితాప్త బంధు పరివారసమేతముగా నెదురేగిరి.

సీ. అడుగడుగునం దను ♦ గొడుగుపడ సేవకుం
చోడయుఁడుద్దీవెరి ♦ యడుగుచుండ ।
మంత్రి ముఖ్యులిదేమి ♦ తాంత్రికంబంచునా
లోచించు చర్యాస్థుఁ ♦ జూచుచుండ ।
నేనేండ్లకనిపోరు ♦ నేకాదరగురుండ
టనుచుఁబురోహితు ♦ లాసఁగోలుపఁ।
వచ్చినవాఁడంటు ♦ వచ్చినాఁడఁటవింత
యనుకొంచు నందఱో ♦ యనుసరింపఁ॥
పెక్కుమంగళవాద్యము ♦ ల్పిక్కటిల్ల ।
జయజయధ్వానముల్జను ♦ ల్పలుపుచుండ ।
నశ్వమునుడిగ్గివచ్చి చం ♦ ద్రాంగదుండు ।
పితరులపదంబులకు మ్రొక్కెఁ ♦ బ్రీతిమీఱ॥

వారాతనికానందబాష్పాక్షతలు శిరంబునవిడి ప్రేముడిం గౌఁగిలించుకొని మహానందాంభోధి వీచికా పరంపరల నవగాహ క్రీడలం దేలిన కొంతసేపటికి గద్గద స్వనములతో, 'నాయనా! నీవులేనియెడ జీవచ్ఛవంబులమై యున్నమాకుఁ బ్రాణదానంబుఁ జేసినాఁడవోయీ' యన విని బాష్పపూరితాక్షుండై నాచంద్రాంగదుండిట్లనను: 'నేను మీకు శత్రుండనే కాని పుత్త్రుండనా? కాకున్న నేను రసాతలంబున సుఖానుభూతి నొందుచు నాకొఱకయి మిమ్మిన్ని కష్టాలపాలు చేయఁదగునా? అమ్మా! మీహృదయ మెంతమృదులమో నాగుండె యంతబండయయ్యెఁ గదా. మాతృదుఃఖంబును గుర్తింపని పుత్త్రుండు కేవల మలప్రాయుండకాని వేఱుకాదు. మాతృఋణముం దీర్చికొఁ జాలు జనుం డిలనుండునే? భవాని యన్నం గన్నతల్లిగాక వేఱొకతె యున్నదా? కావున నేకదా 'నోమాతుః పరాదేవతా' యని శ్రుతు లుద్ఘోషించుచున్నవి. అట్టితల్లి నేడిపించినవాఁడు సంతతి లేనివాఁడై యేడు జన్మాల దరిద్రుఁడై దుర్గతులపాలైపోవునను పెద్దలైన వాక్కులతో నాతండు మాతృపితల యెడం దనకుఁ

గల బత్తి వెల్లివిరియఁ జేయుచుండెను. ఇట్లుండ బంధు ప్రము ఖులు నింకంగల పౌరవర్గంబులుం జూడవచ్చిరి. వారినందఱి నాతండు సాదర వాక్యంబులం బరామరిసించిన మీఁదట నెల్లరకు నయనోత్సవంబుగాఁగా నగరంబునం బ్రవేశించె. అంత నాప్త సంప్రశ్నంబున వారికిఁదాఁజూచిన నాగలోక విశేషాలు నిచటి మూఁడేండ్లు తనకట మూఁడుదినాలుగా మాత్రమె కడచిన విధ మును దానట నందిన యాదరణము మున్నుగాఁగల ముచ్చట లతో నెచ్చరికఁ గొలిపి వారివారిని యథోచిత వస్త్రభూషణాది సత్కారంబులం దన్పి యంపెను. నాగపుత్త్రినిఁగూడ నర్హ రీతిని సత్కరించి పీడ్కొల్పె. పిదపఁ దానహిలోకంబునం బడసిన వానిఁ బితృపాదుల కర్పించి నమస్కరించె. అపుడింద్రసేనుం డిట్టులనను: « ఇంతకును మనసీమంతిని దైవశాలిని. తచ్ఛివారా ధనంబునన యివ్విధంబున నాపెసౌభాగ్యంబు దక్కెఁగాని వేఱు కాదు. కావుననీకల్పవృక్షఫలాదికంబుల న్మందుమాఁకోడలికందింప వలయు'ననుచుఁ బత్త్రికమున శుభవార్త చిత్రవర్మకెఱింగింప దూతలనంపె. వారు నొక్కగంతునంబోయి యా భూకాంతున కుం దెలిపిరి. ఆ ధారుణీశుండు నవ్వారి కవ్వారిగా వస్త్రభూష ణాది సత్కారంబులఁ గావించి వెనువెంటనే యింద్రసేను సపుత్త్రి కళత్ర మిత్ర బాంధవంబుగా మహోత్సాహంబున రావించి బహూకరించెను. అయ్యెడఁ దననోముపంట యగు నాదంటంగని ముఱియుచుఁ గృతప్రణామయా సీమంతినీ సతీ మణికిఁ నింద్రసేనుండు పితాజ్ఞను దాఁగొనితెచ్చిన యమూల్య వస్తుజాలంబెల్ల నొసంగి యమృతంబు సేవింపఁజేసెను. అట్లు పీతపీయూషయు దివ్య వస్త్రాలంకార భూషితయు నానారూపా మణి రతీసమ ప్రభావతియై భాసించె. ఆదివ్య సుందర విగ్రహుల కొండొరులందు మున్నుండిన ప్రేమ మిప్పుడు కోటిగుణమ్మయ్యె. వారంతట నిషధరాజ్యాభిషిక్తులునై యయుతవర్షపరిమితముగా సకలోక భోగంబు లనుభవించిరి.

సోమవారంబులందు గౌరీశారాధనంబుఁ గావించుటవల్లనే కదా యల్ల సీమంతిని కిష్టార్థంబు లబ్ధంబైనదనుచు శ్రీగురుండు తనను పదేశింపఁగోరిన దంపతుల సంబోధించి యాసోమవారవ్రతం బాచరించిన యెడల సకల సౌభాగ్యాఖండశ్రీ పుత్రపౌత్త్రాది సంపత్తు లొనగూడెడి' నని బోధించె. అపుడాశ్రోతలు యతి నేత నిట్లు పృచ్ఛచేసిరి: 'స్వామీ! సకలార్తి హారకంబును భవాబ్ధితారకంబునగు భవత్పాదసేవ చాలదా? వేఱవ్రతంబు లేల? త్రిమూర్తి స్వరూపులరై తిరి. ఆమరణంబు నిరంతరము భవచ్చరణ స్మరణం బొనరించునట్లు దీవింపరాదా?' యనవిని శ్రీగురువు లిట్లునుడివిరి: 'నాయాజ్ఞయిది. వ్రతముసేయుండు. అట్లొనరించుటవల్లఁగాని మీసేవ నాకందనేరదు. కావున నట్లాచ రింపుఁడు. పొం'డని యాయాల్మగల నీడ్కొల్పుచుండె.

అప్పటికిఁ దమపుత్త్రుఁడు దత్తాత్రేయుఁడు గురుకృప నారోగ్యముఁ గన్నవార్త విన్న గోపీనాథుండు దారసహితుండై యటకుఁజేరె. ఆవృద్ధదంపతులును నిజపుత్త్రప్రాణదాతలౌ నారసింహుల పాదంబులఁ బూజించి మహోత్సాహంబుతోడ సహస్రబ్రాహ్మణ సమారాధనంబుఁ గావించిరి. పిమ్మట గురువుల సెలవొంది వారెల్లరు స్వపురంబున కరిగిరి. సావిత్రీ దత్తాత్రేయులు గురూక్తవిధిని వ్రతంబాచరింప వారికిఁగాలక్రమంబున నేవురు సుతులుపుట్టి పూర్ణాయువులై వర్ధిల్లిరి.

దీన శ్రీగురు యశశ్చంద్రిక దిక్కులకెక్క. చక్కెరకంటె నిక్కథను నిక్కముగా నెక్కువ రుచికలదు. కొలిచిన సద్యః ఫలదాతనుగదా కొలువవలయు. శ్రీగురుం డట్టిఁడు. తచ్చరిత్రంబు పవిత్రంబు. తద్భజనం బచిరాఖిలార్థదంబు.

తే. ఎదుటఁగనుదానికుపమాన ♦ మేటికయ్య।
వినపె ముంజేతి కంకణ ♦ మునకు నద్ద

కొన్ను చంద్రాననస్వానుభ ♦ వైకవేద్య ।
మమృతపానంబుమైదీన ? నబ్బు సుఖము॥

అని సిద్ధుండు నామధారకునకు బోధించెను.

కర్మకాండము — ౧౨వ శేషు

నామధారకుండు నమః పూర్వకంబుగా నిట్లుపల్కె: ‘అజ్ఞానధ్వాంత భాస్కరా! నేను గాఢనిద్రం జెందియున్నను జన్మయములరగు మీవల్లఁ బ్రబోధితుండనైతి. నట్టేటఁబడి కొట్టుకొనిపోవుచున్నవాని నన్ను గురుకథాబోధాప్లవంబున గట్టునఁ జేర్చితిరి. కృపమీరాఱఁ దదనంతర కథామృతంబుం బ్రసాదించి స్థైర్యం బొదవింపుఁడయ్యా!’ యనుచు సిద్ధపాదంబులం బడినంత నాతండును సంతుష్టుండయి పైగాథ యిట్టులఁ జెప్పనుపక్రమించెను:

‘బిడ్డా! వినుము. ఏకాగ్రచిత్తంబున వింటేని జ్ఞానంబుఁ గందు. ఇంక నాపైన నసేక చిత్రకథలు నడచె. గ్రంథవిస్తరమున కోర్చినను విష్ణ్వవతారకథయేమి, సామాన్య మానవుండెవ్వండుగాని సంపూర్ణముగాఁ జెప్పఁగల్గుటేమి? కావున ముఖ్యము లగువానిలోఁ గొన్నిటినిట దిఙ్మాత్రంబుగ నుడువు వాఁడ.

ఒక బీదబాఁపఁడుండె. అతఁడు కర్మమార్గజ్ఞుండు నీశ్వరక్తుండు. సత్యసంధత నగ్రగణ్యుండు. పరాన్న భోజనం బాసింపని వాఁడు. ప్రతిగ్రహ మొల్లఁడు. యాయావరవృత్తి నాశ్రయించి దొరకినదానికే తనిసి కాలక్షేపము సేయుచుండె. అట్లయ్యు యథాశక్తి నతిథిపూజనలునుప మానఁడయ్యె. కాని గయ్యాళి యగు నాతని తొయ్యలి యాతని నట్లుమెలంగనియ్యకొనదయ్యె. అపుడు తఱచుగా బ్రాహ్మణ సమారాధనములు జరుగుచుండెడివి. అట మెక్కివచ్చినవారింగని దుఃఖించి తానిట్లనుచుండెడిది: ‘హరి హరీ! యట్టి మృష్టాన్న మెన్నఁడెఱుఁగనే. నాభార్య

కర్మమును బట్టి యీదరిద్రుఁడు మగఁడై నాపాలఁబడుట నా కెవ్వడును గష్టాలె యీచున్నవి. తమపెనిమిట్లతోఁ బాటుగ సత్రాలలోఁ జేరలతోనేయి జాఱ్చివచ్చు నీముత్తైదువులెల్ల రేమినోములు నోఁచిరోకదా. అదేమి దురదృష్టమో కాని మాయాయన నవరైనఁ బిలిచినను బోనందురాయె. నారాయణ, నారాయణ, యేమి చేయుదు' ననుచుఁ జింతించుచుండెడిది.

ఒకనాఁ డొక ధనసంపన్నుఁడు బ్రాహ్మణ సమారాధన మొనర్ప సంకల్పించి యందఱితోఁ బాటుగా నీదంపతులంగూడ నాహ్వానింపవచ్చెను. ఈమె తనపెనిమిటి లోపలఁ గర్మానుష్ఠానంబున నుండ నాయనకడకుఁ బొంగుచుంబోయి యిట్లనియె: 'ఏమండీ, యెవరోవచ్చినారు. పంచభక్ష్య పరమాన్నములు పెట్టి మంచిబట్టలును బాగుగా దక్షిణయు నిత్తురఁట. మిమ్ము నన్నును రమ్మన్నారు. నాకుఁ బోవుదమని యున్నది. ఏమందు' రనియె. పాపమా సాత్త్వికబ్రాహ్మణుని చెవుల కామాట లింపు గొలుపవయ్యె. అతండిట్లు బదులువలికె: 'ఓసీ! కావలసి యున్నం బోవమ్మ. నేనుమాత్రమెక్కడికిరా' నననెను. ఆకోపమున మోము చిట్లించుకొని 'పోనిం'డనుచుఁ దిరిగి యీవలికి వచ్చి 'మావారు రానన్నారు. నేను వత్తునులెం'డని చెప్పెను. అందుల కాగేస్తు వల్కెఁ: 'కాదమ్మా. నేను సంకల్పించుకొన్నది దంపతిపూజలు సేయవలయుననికాని ముత్తైదువులకు మాత్రము పెట్టుకొనుట కాదు. కాఁబట్టి మీభర్తగారు రానప్పుడు మీరుమాత్రమె వచ్చినఁ బ్రయోజనము లే'దని తిరిగిపోయెను. అందుల కాపె ఖిన్నురాలై, 'అయ్యో! ప్రారబ్ధమా! యిట్లయ్యెనే. ఈఘాందసపు మగనిమూలాన నాకుఁగూడఁ బక్వాన్నము లేకపోయెనే' యని చింతించుచు శ్రీగురువరు లున్నతావున కరిగి వారికెఱఁగి యిట్లు వేడుకొనెను: 'బాబూ! మీకుఁ బున్నెముండును. మా మగవారి నెక్కడికైన సన్నప్రదానము జరుగుచోటికి దేవకార్యమునకుఁ బొమ్మని మీరు మందలింపవలెను. అదేమి కర్మమో యాయనకుఁ

పరాన్నమున్న నైఁపదు. కావున దయచేసి మీరు గట్టిగఁ జెప్పక తప్పదు. ఇప్పుడే యొకపిలుపుకూడ వచ్చియున్నది. అక్కడికిఁ బోయినయెడలనాయనకు దోవతులచాపును నాకు మంచిచీరయవి కయుంగూడ దొరకు'నవఁగా సరస్వతులు విని నవ్వి యాపె భర్తకు వర్తమానమంపి యాతండు రాఁగా నిట్లుబోధించిరి: 'ద్విజోత్తమా! నా మాటవిని నీవు పిలిచినచోటికి భోజనమునకుఁ బోవుచుండుము. మీ యాబిడకుఁ బరాన్న భోజనాపేక్ష మెండుగా నున్నది. పతి యగువాఁడు తన సతికోర్కె తీర్చుచుండవలయు. కులస్త్రీల మనసు నొన్నఁడు నొప్పింపరా'దనెను. అందులకా విప్రుండిట్లనెను: 'స్వామీ! యేమైనను బరాన్నంబునకుఁ బోఁగూడదని నానియమము. కాని గురువుల సెలవు ప్రకారము నడవక తప్పదు. కాకున్న నరకము ప్రాప్తించునాయె. కాఁబట్టి మీ యాన శిరమునఁ దాల్చి యట్లు పోవువాఁడను లెండు. సెలవిం'డని వెడలి పోయెను. ఆతని యిల్లాలు నుల్లంబున నెంతయు సంతసిల్లె.

అంత నాదంపతు లుదయము పిలిచిపోయిన వారియింటికిఁ బోయిరి. యజమానుఁడు సంకల్పించిన బ్రాహ్మణ సమారాధనము కొఱకుఁ బెక్కు పక్వాన్న శాక భక్ష్యాదులు సిద్ధపఱిపించె. స్త్రీలుం బురుషులు పందలకొలఁదిగావచ్చి బారులుతీర్చి కూర్చుండిరి. ఇదివఱకు సత్త్రాల మొగమెఱుఁగని యీ మన గయ్యాళి తల్లి మహానసంబు చేరువ నొకపీట చూచుకొని కూర్చుండి యిటు నటు పరికించుచుండె. అయ్యె పదార్థములెల్ల వడ్డించిరి. భోజనాలు ప్రారంభమయ్యె. ఇట్టుండ నాపక్కదడిలోనుండి యొక కుక్క దూఱివచ్చి యటనున్న యన్నపురాశిని స్పృశించెను. ఎవ్వరో దాని నవ్వలికిఁ దోలి వడ్డన సాగింపఁ జొచ్చిరి. అది కన్నంతనే యాయన్న నిర్విణ్ణురాలై యాయన్నము వడ్డింపఁబడిన విస్తరి ముందఱినుండి లేచి యెల్లరుం దెల్లవోవ బిగ్గరగా నిట్లంటు వడనని కేకలువేసి తనపెనిమిటి వంకఁజూచి 'యేమయ్యా, యింక లేవక యీకుక్కముట్టుకొన్నకూడు మెక్కవలెననియా యే' మని

గర్జించెను. ఆతండు తన నత్తిని బాదుకొని 'యేమి చేయుమందువు? నీ మూలాననేకదా నా గృహాచారముకూడ నిట్లు కాలిన' దని యాయన్నము వదలి యుత్తరాపోశనముఁగొని యీవలికి వచ్చెను. కోపముతో వారిర్వురు గురుసవిధంబున కరిగిరి. వారందా బ్రాహ్మణి దెసఁజూచి 'యేమమ్మా, పరాన్నసుఖ మనుభవించి మనో రథంబుఁ దీర్చికొని వచ్చితివా?' యని యడిగిరి.

ఆపె సిగ్గునఁ దలవంచికొని 'స్వామీ! నాతప్పు సైరింప వలయు. నాబుద్ధిహీనతవల్లనే మావారినిగూడ నీకుక్కకూటికి బలవంతాన నీడిచితి' ననియె. ఆవిప్రుండు కంటఁ దడిపెట్టికొని 'మహానుభావా! యేమి చేయుదును? వ్రతభంగమాయె. పరాన్నంబునకుఁ బోరాదను నియమముతోఁ గాలముపుచ్చుచున్న వాఁడనైయు నేఁటికి నా పాలిటి శత్రురాలీ దౌర్భాగ్యురాలి మూలానఁ బోయి కుక్కకూటికి సిద్ధపడితినాయె. ఎన్నో దోషాలు చుట్టుకొన్న' వనుచు ననుతప్తుం డగుచున్న నా యమాయికుని గురువరుం డాశ్వాసించి యిట్లు బోధింపఁ దొడఁగెః 'పోనిమ్ము. ఏమైనను మీయాబిడ మనసుతీరినదికదా. ఇఁక నామె నిన్ను బాధింపదు లెమ్ము. ఇంత మాత్రాన నీకేదోషంబుఁ బోనఁగ లేదులే. నీకు నియమ భంగమును ఘటింపదు. విచారింపఁ బని లేదు. ఇపుడు జరిగిన దానిలో ధర్మవిరుద్ధ మేమియు లేదు. ఎపుడైన దైవపిత్ర్యకార్యములందు బ్రాహ్మణాభావ మగుటకై నాహూతుఁడై మొటకే నేగినందువల్ల దోషంబనఁ జెల్ల' దనవుడు విప్రుఁ డడుగుచున్నాఁడు: 'స్వామీ! యెవ్వ రెవ్వరివల్ల నక్కడక్కడఁ దినఁదగ్గదో యెప్పుడు దోషమౌనో వివరింపుఁడీ' యన స్వాములు బోధించుచున్నారు: 'సరే. చెప్పెద. సావధానత నాకర్ణింపుము. గురువులు మేనమామలు వేదవిదులౌ వైదికాచారపరులు నత్తమామలుం దోఁబుట్టువులుం బెట్టినఁ దినఁదగును. కర్మలోపం బొందవిన విప్రునింట భుజించువాఁడు గాయత్రీ జపానుష్ఠానమ్ము వలన శుచియౌను. మఱియుఁ దల్లిదండ్రులవల్ల సేవనుగొను

వాఁడును బెండ్లమును బిడ్డల నేడిపించి మెఱమెచ్చులదానాలు చేయు వాఁడును శస్త్రోపజీవియుఁ బొగరుఁబోతును కలహప్రియుండును బహిష్కృతుండును బాచకుండును వైశ్వదేవము సేయనివాఁడును తబ్బుబుచ్చుకొని యపాత్రులకు మంత్రా లుపదేశించువాఁడును క్రోధవంతుండును బ్రహ్మద్వేషియు భార్యను వదలినవాఁడును దాసుండును క్రూరుండును కృపణుండును దురాచారుండును వెండిబంగారములతో నగలు సేయు బ్రాహ్మణుండును స్త్రీజితుండును దస్కరుండును బరదారగామియు గుఱ్ఱాల వ్యాపారమొనర్చు వాఁడును జూదరియు దుర్భాష లాడువాఁడును స్నానమొనర్పక మెక్కువాఁడును భగవన్నామ స్మరణంబునందు శ్రద్ధాభక్తులు లేని వాఁడును దుదకు సంధ్యావందనమైనం జేయనివాఁడును వీడఁదగుదురు. తల్లిదండ్రుల తద్దినాలు పెట్టనివాఁడును ధనముఁగొనియు దాంభికముగను జపాలొనర్చువారును వడ్డివల్ల జీవించువారును విశ్వాసఘాతుకులును స్త్రీహంతలును బక్షపాతులు సన్యాయవాదులు స్వధర్మాలు విడిచి పరధర్మావలంబకులౌవారును స్వాన్నదూషకులై పరాన్నస్తుతిఁ జేయువారును సాధుద్వేషులును గురునిందకులును గులదేవతా త్యాగులును దురాశాపిశాచ గ్రస్తులును త్యాజ్యులుగాన నిట్టివారి యిండులకుఁ దిండికిఁ బోరాదు. ఇంక నన్నిజాతుల వారితోఁ గలిసి యన్నికూళ్ళుఁ గుడుచువారు చండాలు రౌదురు. కాన నట్టివారిసఖ్యము బొత్తిగాఁదగదు. తన కూఁతు నల్లుని బాధించువాఁడును బుత్రహీనుఁడును నోపాసన మొనర్పనివాఁడును ననుదినముఁ బరాన్నమే యాసించువాఁడును కేవలాద్వైతవాదియుఁ బొట్టకూటికై కపటముగాఁ బ్రవర్తించువాఁడును గర్హ్యులు. అట్టివారివల్ల నాతిథ్యముంగొన్నఁ గన్నులు పోయి యాయువు క్షీణించు. తేజ మతియు ధృతియు నడఁగి చావుదేర్పడును. ప్రతిదినమును నొరునింటం దినుటవల్లఁ దన పుణ్యముపోవ దాతృపాప సంగ్రహం బొనరించువాఁ డయ్యెడిని. ఎప్పుడు నితరుల యిండ్లనే యాశ్రయించి కొనియున్న లక్ష్మీనాశక

మాను. దర్శయుగతిథి నొరునింటఁ గుడిచినవాని కానెల దినా ల్లోఁ జేసిన పుణ్యకర్మముల ఫలమును బోవుడిని. ఎచ్చోటఁ గాని యజమానునకాదర రోఁదవిందరక్కు లేదేని బిలువనివిందం బోరాదు. అట్లుగా శివఁడేని సేవకుని ద్వారమునఁ బిలిపించినను బోరాదు. మనుమఁడు జన్మించుదనుక నల్లునింట భుజింపఁజనదు.

ఇంక గోభూ స్వర్ణాది ప్రతిగ్రహం బంత దోషభాజకంబు కాదు. కాని సూర్యాది గ్రహణ వేళలయందును సూతకంబు లతోని దీర్థములదరిని దానాలు గ్రహించుటవల్ల దోసఁగు లొద వెడిని. మఱియు ఖలులయు రాజభృత్యులయు రజకులయు లోహకార స్వర్ణకారులయు వృషలీమద్యపాయులయు దానంబు లగ్రాహ్యంబులు.

ఇట్టి కుడువరాని కూళ్ళకుఁబోని స్వధర్మాచరణైక తత్పరు లకు దైన్యముండెడినే? వారికెల్లెడ సౌఖ్యమే యగును. ఎల్లదేవ తలు వారికధీనులై యుందురు. సర్వసిద్ధులుం గామధేనువును వారిముంగిటనే యుండెడిని. మదాంధు లగువారు తమతమ యాచార ధర్మంబు లుడిగి క్రమముగా సిరులెల్లఁ గోల్పోవుదురని శ్రీగురుస్వామి యుపన్యసించెను.

అప్పుడా విప్రుఁడు దోసిలియొగ్గి 'ఓ మహాత్రిమూర్తీ! కృప మీఱ స్వాచారంబులం దెలుపవలయు' నని వేఁడిన గురువరుండు పూర్వమహర్షి ప్రోక్తాచార ధర్మంబు లిట్లు వివరింపం గడంగె: 'ఓయీ! ఒక్కెడ నైమిశారణ్యంబునకుఁ బరాశరుం డేతెంచె. అచ్చోటి ఋషు లాతనికి సాభివాదంబుగా నిట్లు పల్కిరి: 'మునీంద్రా! స్వాచారానుష్ఠానంబున మాకడు గడుగునను సం శయా లొదవుచున్నవి. ఆచారంబును మంత్రంబును గురువల్లఁ గాని గ్రహింపఁ దగదాయె. సద్గురువులరు మీరు మాకు లభించి తిరి. కావున స్వాచారంబుం గఱపుఁడన వాతండువల్కె: 'ఋషు లారా! ఆచారంబు సర్వసిద్ధిదంబు. చెప్పెద వినుండు. బ్రాహ్మ ణుండు బ్రాహ్మముహూర్తంబున నిద్దురనుండి మేలఁకువఁగని బత్తి

[illegible] మహార్షులను నవగ్రహంబులను సనకాది సిద్ధులను పితృదేవతలను సప్తసముద్రాలను చతుర్దశ భువనాలను సప్తద్వీపములను సప్తర్షులను క్రమముగా స్మరించునది. అంత గోవునకు మ్రొక్కి యాచమనముఁ గావించి పిదప మూత్రోత్సర్గ మొనరించునది. అంత శుచియై విధి విహితాచమనంబు నెఱపునది. ఏలన స్నానభోజనాది కృత్యంబులందును విణ్మూత్రోత్సర్గాదికంబులందును ముందును వెనుకనుగూడఁ దాఁగూర్చుండి యాచమనముఁ గావించుట శిష్టాచారంబుగా నెఱుంగునది. దుదర్శన దుశ్శబ్దోచ్చారంబులను దత్తత్కార్యాద్యంతంబులను రెండేసి యాచమనములు చేయవలెను. జలములభించనిచో దక్షిణకర్ణ స్పర్శంబైనం గావించునది. ఏలన వందగ్గియు నాపస్సు వరుణుండు నర్కుండు నిందుండు వాయువు నింకెల్లదేవతలు నుండురుగాన నద్దాన నాచమన ఫలంబుదక్కు. అంతట మానసిక స్నాన పరిపూతుండై యరుణోదయ పర్యంతము గాయత్రి తప్ప మిగిలిన యే వేదభాగములో ప్రార్థనాశ్లోకాలో పఠింపవచ్చును. పిమ్మట నూరికి నైరృతి దిక్కునఁగల బహిర్దేశంబున దేవళములుం బవిత్ర తరువులు లేనిచోట బాటకు నీటిపట్టునకును దూరముగా నాకలములు గడ్డిగాదములు లేనితావున మలవిసర్జన మొనరింపఁదగును. అట్టియెడ జందెము పేరుగా వేసికొని యంగవస్త్రము తలకుఁజుట్టుకొని యుండవలయును. ఇటునటు నాకసము దెసం జూడరాదు. పగటివేళనైన నుత్తర దిక్కునకును రాత్రివేళనైన దక్షిణ దిక్కునకు నభిముఖముగా నుండునది. గోఁచి తీయకయుం గూర్చుండకయు మలమూత్రోత్సర్గంబుఁ గావింపఁజనదు. శుద్ధుఁడౌవఱకు కాగోఁచి ధరింపనుగూడదు. శౌచంబుతటిని వాపీకూప తటాకంబులలోని మృత్తుఁగొనవలెను. క్షేత్రతీర్థ దేవాలయ ప్రాకారంబులనుండియుం బుట్టలనుండియు మృత్తుగ్రహింపఁగూడదు. ఎటనేని జలముదరిని లేనివాఁడు మంటిగడ్డలతోనే శౌచంబు నెఱపికొనునది. మఱియుఁ దానెట్లయిన శుద్ధుండౌవఱకుఁ బానభోజ

వాదికంబు లొనర్పరాదు. అంతటఁ జేయవలసిన గండూషములు బ్రహ్మక్షత్త్రియాదులకుఁ గ్రమముగా నెనిమిదాఱు నాల్గు రెండు నని విధింపఁబడియున్నవి. ఆచమనానంతరమునఁ గులదైవతమును స్మరించునది. ద్విజుని కుడిచేత నడుమ నగ్నితీర్థము మొదట బ్రాహ్మముఁ జూపుడుబొట్టనవ్రేళ్లమధ్యమందుఁ బిత్ర్యము వ్రేలి కొనను దైవమును చిటికెనవ్రేలికిఁ గ్రింద నార్షమునుండును. కావున నాయాయి కర్మంబుల నయ్యాతీర్థంబుల గ్రహించునది. ఎట్లనినఁ గేశవాది నామత్రయోచ్చారణంబున ముమ్మాఱుదకము లోనికి గ్రహించి 'గోవింద, విష్ణు' నామాలఁ జేతులఁగడిగికొని మధుసూదన త్రివిక్రమ నామసంస్మరణంబొనరించుచు నంగుష్ఠమూలంబు తోడఁ బెదవులం దుడుచుకొని వామన శ్రీధర నామోచ్చారణంబున శిరమున మార్జనమొనర్చికొని హృషీకేశ స్మరణంబున నెడమచేతనుబద్మనాభస్మృతిం బాదంబులదామోదరుస్మరించుచు శిరమునను బ్రోక్షించుకొని 'సంకర్షణ' యనుచు ముడిచిన వ్రేళ్ళ మూలంబులతోడ గడ్డంబంటుటయు వాసుదేవ ప్రద్యుమ్నాఖ్యలం దలంచుచుఁ జూపుడు బొట్టనవ్రేళ్ళతో ముక్కులం దాఁకుటయు ననిరుద్ధ పురుషోత్తమాధోక్షజ నారసింహ నామంబుల నంగుష్ఠానామికలతోఁ గన్నులం జెవుల నంటుటయు నచ్యుతోచ్చారణమున నయ్యంగుష్ఠ కనిష్ఠికల బొడ్డునఁ జేర్చుటయు 'జనార్దన' యనుచు నరచేతిని హృదయమున నానుచుటయు నుపేంద్ర గ్రహణంబున నన్నివ్రేళ్ళ కొనలతో నడునెత్తి నూన్చుటయుం గడపటి రెంట మూయఁబడిన చేతితో భుజమూలముల నంటుకొనుటయు సంధ్యావందన హోమాది కర్మంబుల నడపవలసిన యాచమనవిధి. (ఈ కేశవాది నామము లిరువదినాల్గగుట గాయత్త్రీ మంత్రవర్ణ సూచకము. ఇందుఁ 'గేశవ, నారాయణ, మాధవ' యనునవి స్వాహాకార యుక్తములగుటచే నాధ్యాత్మికాధిదైవి కాధిభౌతిక బాధాపనోదకంబులనియుఁ దక్కఁగలవి జ్ఞానేంద్రియము లైదును కర్మేంద్రియము లైదును ప్రాణము

లైదును నుపపాత్రణము లయందును నంతఃకరణము నను వానిశుద్ధికి సాధకంబు లనియు గ్రహించునది. ఇట్లు వారత్రియ జలపాన పూర్వ కాష్టాంగ స్పర్శరూ పాచమనవిధి సక్రమముగా నెఱపఁ జాలనప్పుడు ముమ్మాఱు జలము లోనికిఁగొని రెండుచేతులుఁ గడిగికొని చెవిని దాఁకవలెను. శూద్రాది స్పర్శ కల్గునెడలను స్నానవేళను వమనమైన వెనుకను దనకాళ్ళను నోరులపాదములం గడిగిన తరువాతను ద్విరాచమనము కర్తవ్యము. విధివిహితంబుగా శ్రద్ధాభక్తులతో నాచమన మొనర్చువాఁడు పూతుండయ్యెడిని. అట్లొనరించిన వానికి దైన్యముండదు.

ఇంక నోటికంపు వోవ దంతధావనము. ఇది పర్వంబులందును బాడ్యమిని షష్ఠి నవమీ ద్వాదశీ తిథులందును నాది మంగళవారంబులందును శ్రాద్ధదినంబునను జేయఁగూడదు. ఖర్జూర కేతకీ నారికేళ కాష్ఠంబులతోఁ బండ్లు తోముకోరాదు. చంద్ర మేడి మఱ్ఱి యుత్తరేను కానుగు జిల్లేడు పుల్లలలో నేదియైన గ్రాహ్యము. వర్ణక్రమంబునఁ బండ్రెండుఁ దొమ్మిదియు నెనిమిదియు నాలు నంగుళాలు పొడవుగల వానితో దంతశుద్ధి యొనరించికోవలెనండ్రు. ‘ఆయుర్బల’ మను మంత్రము నుచ్చరించుచుఁ గాష్ఠంబులఁ జీల్చి ‘ముఖ దుర్గంధి’ యనుచు దంతధావనము చేసినపిదప నద్దానిని నైరృతి దిశను బరిహరించునది. అంతం బండ్రెండుసార్లు పుక్కిలించి యుమిసినవెనుక నాచమన మొనర్చునది. పైన స్నానము సర్వసిద్ధిదము. దానఁ దేజస్సు బలము నాయువుఁ బ్రజ్ఞయుఁ బెంపొందు. అది దుస్స్వప్న దోషాపహంబును శోక దారిద్ర్య నాశకంబునై దేవతలెల్లర వశపఱచి సుఖపుష్టి సమ్మోద సౌభాగ్య ప్రదంబయ్యెడు. అట్టి ప్రాతస్స్నానంబనుదినమున నొనరించునది. బ్రహ్మచారు లొక్కసారియు గృహస్థులుదయమధ్యాహ్నములందునువానప్రస్థులుయతులువ్రతులుం ద్రికాలంబుల స్నాతులుగావలయు. సంకటమునను జలము దొరక నప్పుడును వ్యాధిగ్రస్తత నశక్తత ‘నాపోహిష్ఠామయో

భువః యనుమొదలైన మంత్రము లుచ్చరించుచు ముమ్మాఱు మార్జన మొనర్చుకొన్న మంత్రస్నానమగును. మృత్తుతోడ నైన భౌమము. ఎండవానలవల్లనైన దివ్యంబు నన నగును. విష్ణుధ్యానంబున మానసికస్నానము. గురుదర్శనం బొనర్చుటను దల్లిదండ్రుల పాదోదకంబును దేహంబునను శిరంబునను దాల్చుటను దీర్ఘస్నానమగును. ఇవిగౌణములు. అంత్యజుఁడు స్పృశించు నెడ జలావగాహన మొనర్చితీఱవలయు. శూద్రాది స్పర్శంబున దేహదార్ఢ్యానుసారముగాఁ బ్రవర్తించునది. అశక్తు లుష్ణోదక స్నానమైనం గావింపఁదగ్గది. జలముస్వభావ పూతము. అట్టిదానికి నగ్నిస్పర్శంబునఁ బవిత్రతయధికమగును. గృహస్థుని కిదిముఖ్యము. కాని యింట వేడినీళ్లు మజ్జనమాడువానికి సంకల్పము నాచమనము మార్జనము నఘమర్షణము తర్పణము నాదిగాఁగలవి పలుక వలనుపడదు. కాన శీతోదక మిశ్రంబుఁగావించి గాయత్రితోడ నభిమంత్రించి తుదకు మార్జనంబుఁ గావించుకొనవలెను. ఏమైనను బురుడు మైలలందును శ్రాద్ధదినములను వ్రతదినములం బర్వంబుల నుష్ణోదకస్నానము తగదు. వివాహాది శుభకార్యముల వట్ల శీతోదకస్నానము కూడదు. ఏట మునుంగునెడఁ బ్రవాహాభిముఖముగను నితరస్థలంబులందైనఁ బ్రాఙ్ముఖంబుగను బవిత్రము ధరించి జుట్టు ముడివేసికొని యొరులతో మాట్లాడకుండ స్నానంబుఁగావించునది. అందు ముందుగ మార్జనము నంత నఘమర్షణ మంత్రోచ్చారణంబు నాపైనఁ దర్పణాదికంబు నొనర్చి యెండిన బట్టనుగట్టుకొని 'అపవిత్రః పవిత్రోవా' యనుమంత్రముతో విష్ణుస్మరణంబుఁ గావించునది. ఆదివారమునాఁ డభ్యంగస్నాన మొనర్ప రుజాభయము, సోమవారమునన్నైనఁ గాంతిహాని, మంగళవారమున మృత్యుభయము బుధవారమైన శ్రీలాభము, గురుశుక్ర వారంబులన్నైన నపత్యనాశనమునగు. శనివారపుఁ దలంటువల్ల సంపత్తులొదవును. సుమంగలి నిత్యశిరస్స్నానంబు సేయరాదు. శక్తిలేనప్పుడు గంగను సంస్మరించి తడిగుడ్డతో నొడ

తెల్లఁ దుడిచికొన్నను స్నానఫలంబు గల్గును. ఇఁక రంగుబట్టలు ముఱికివి చినిగినవి కాలినవియు ధరింపరాదు ఉపవస్త్రము లేక కట్టు బట్టతోడనే యుండువాని సుకృతము రాకాసులపాలగు. బ్రాహ్మణునకుఁ దెల్లవలువయు నుత్తరీయమును ధార్యములు. అన్యవర్ణములవారు రక్తాది వర్ణంబులవైనను గట్టవచ్చును. బట్ట కట్టుకొన్న తరువాత ద్వారవతీ గంగామృత్తులతోఁగాని భస్మముతోడఁగాని యూర్ధ్వపుండ్రము ధరించునది. పుష్టిఁ గోరువా రంగుష్ఠమునను నాయుష్కాములు మధ్యమమునను నన్నకాము లనామికతోడను మోక్షాపేక్షకులు తర్జనితోడను విష్ణుసాయుజ్యంబుఁ జేకూర్పఁ జాలెడి యామృత్తును ధరింపవలయు. గోళ్లతో ధరించినఁ బాపమగును ఆరేఖలు పదియంగుళాలు పొడవుఁ గలిగియున్న నుత్తమము. ఎనిమిదైన మధ్యమము. ఆఱంగుళాలు మాత్రమైన నధమము నగును. శుక్లపక్షమందుఁ గేశవాది నామోచ్చారణంబు తోడను కృష్ణపక్షమందు సంకర్షణాదిగను నుదుటను బొడ్డునవక్షమునఁ గంఠదేశంబునను కుడిప్రక్కను కుడిచేతం గుడిచెవియందు నెడమప్రక్కను నెడమచేత నెడమచెవిని వీపున శిరమునను గ్రమముగా ధరించునది. అశక్తుఁ భస్మముంగాని తిర్యక్పుండ్రములను ధరింపవలయును. వీనివలన హరిహరతుష్టి యొదవి భుక్తిముక్తిహేతువయ్యెడిని. శ్రాద్ధాదులౌ నశుభంబులందును వివాహాది శుభకార్యముల పట్టులందును దలంటు కొన్ననాఁడును బూదిఁ బూసికొనరాదు. సూతకములందు మృత్తుకూడదు. మఱియుఁ బితృతర్పణాది వేళలందు దర్భతోఁ గట్టిన పవిత్రమును జేతనుంచుకొనునది. ఈదర్భలు కుశ కాశ యవ్యోశీర గోధూమ వ్రీహికుందర తృణ మౌంజ దూర్వాభిధములు పదివిధములు. వీనిని శ్రావణమున మాత్రము ప్రత్యహము నితరంబుల దర్భయాతఱిని గోసి తెచ్చుకొవలెను. పవిత్రితకై దర్భల బ్రాహ్మణుఁడు నాల్గు క్షత్రియుఁడు మూడు వైశ్యుఁడు రెండును శూద్రుం డొకటియుఁ గాఁజేత నుంచుకొవలయును. వీని మొదళ్ల ముడ్రించును నడుమ

విష్ణువును గొనల బ్రహ్మయు నుందురు. కావునఁ బవిత్రధారియు శూలవజ్రధారులునువారివారిశత్రువులనువలెనేయివిపాపసంహారం బొనరింపఁ జాలెడివి. యజ్ఞాది కర్మంబులం దుక్తవిధిని ముడివేయఁ బడినదియు భోజనాది కంబులందు గ్రంథిహీనం బొనదియు ధార్యములుగాఁ దెలియవలెను. ఈలోడిచెడు గడ్డిపోఁచలే సర్వాఘతృణరాసులకు సర్వభక్షక సదృశంబులు కాఁగలిగడిని. ఇఁక జపదాన హోమాదులందు దర్భముడిగల బంగరువెండి యుంగరాలను ధరింపవచ్చును. దేవతా ప్రతిష్ఠ స్వర్ణమయ మగువాని ననామికలందును వెండివానిని దర్జనులందును ఖడ్గముద్రాంకితములం గనిష్ఠికలందు నలంకరించికోఁ దగును. ఎవఁడైనను దనతండ్రి జీవించియున్నంతవఱకిట్టివి ధరింపఁగూడదు. అంగుళీయకము నవరత్న ఖచితమైనను లేదే నేకరత్నాంకితమైనను బ్రశస్తము.

ఇఁక సంధ్యావందనము ప్రాతఃకాలమున రిక్కలు పోవక మున్న చేయుట యుత్తమము. చుక్కలు పోయి యర్కుఁడు రాని మొదనైన మధ్యమము. సూర్యోదయానంతరమునఁ జేసిన వధమము నగును. సాయం సంధ్యావందనమో భాస్కరోపేతమే యుత్తమము. అస్తమయానంతరమున వార్చినది మధ్యమము. తారకోపేతమూతటి నొనర్చిన నది యధమముగాఁ బరిగణింపఁ బడ వలసినదే. మఱి మధ్యాహ్న సంధ్యావందనమున్న నయ్యది విహితకాలమునఁగాక మఱెప్పుడు చేసినను నిష్ఫలము. అయ్యెడ ద్విజుఁడు జుట్టుముడివేసికొని పవిత్రధారియై యాచమనానంతరమున బ్రహ్మచర్యమం దల్పానామి కాంగుష్ఠములతోడను గార్హస్థ్యమున నైదువ్రేళ్ల కొనలతో నిడామార్గంబున వాయువును బంధించి ప్రణవసహిత సప్తవ్యాహృతులుగ శిరస్సహిత గాయత్రీ మంత్రము ముమ్మాఱు జపించి తిరిగి పింగళామార్గంబున విడుచునది. మార్జన మొనర్చుకొనునప్పుడు జలపాత్రి నెడమచేత నుంచుకొనవలెను. ఆపాత్రము భిన్నము ద్విముఖమునుగాని మృణ్మయముగాని మైయుండరాదు. మార్జనవిధి వినునది: ఆపోహి[1]

ప్రభృతులందలి 'వకారరేఫాంత' ములతో శిరస్సున 'నకారము' తుదినున్నవాని నుచ్చరించునెడలఁ బదంబులను 'సధాంతముల'తో హృదయదేశంబునం బూతంబు గావించుకొనునది. పిదప నుదయమున 'సూర్యశ్చ' మధ్యాహ్నవేళ 'ఆపఃపునన్తు' సాయంతనమున 'అగ్నిశ్చ' యనను మంత్రంబులవల్లఁ బరిపూతంబులైన జలంబుల లోనికి గ్రహించునది. అంతఁ బూర్వపరాచమనంబులతో నఘమర్షణ మైనవెనుక సూర్యునకు నర్ఘ్యప్రదానము ముమ్మాఱు గాయత్రీ మంత్రోచ్చారణ పూర్వకంబుగఁ గావింపవలయు. కాలాతిక్రమమగునెడఁ దద్దోష పరిహారార్థ మింకొక్కయర్ఘ్య మొసంగునది. ప్రాత రర్ఘ్యప్రదానవేళను దోసిట నుదకము గ్రహించి యడుగెత్తునలేచి మఱి విడువవలెను. మధ్యాహ్నార్ఘ్యము 'హంస' యను మంత్ర ముచ్చరించుచు వంగి యొక్కపర్యాయమే విడుచునది. సాయంకాలమునఁ గూర్చుండియే గాయత్రీపూర్వ కార్ఘ్యదానముఁ గావింపవలయు.

సూర్యుని కీయర్ఘ్యం బేమిటి కందేనిఁ జెప్పెదను వినుము. మందేహులనఁబడు రాక్షసులు ముప్పదిమూఁడు కోట్లుగలరు. వీరు భానూదయంబునకు విఘ్నకారులు. ఆకర్మసాక్షి లేనిది కర్మ మింకెక్కడిది? కర్మలోపమైన దేవతలనోట గడ్డయౌను. దాన జగానకెల్ల నష్టమియగు. ఇఁక నీ గాయత్రీమంత్ర పూతంబులౌ జలంబులు వజ్రాయుధ సదృశంబులై యయ్యసురుల యసురులం గొనఁజాలెడిని. ఇట్లు లోకమునకు దైన్యనాశకము కాఁగలదు. కాని దీన బ్రహ్మకులజులకు హత్యాదోష మొదవెడిని. తన్నివారణార్థమై 'అసావాదిత్యోబ్రహ్మ' యను మంత్ర ముచ్చరించుచు సభక్తికముగా నాత్మప్రదక్షిణముఁ గావించిన నాప్రదక్షిణ ఫలంబు దక్కి కిల్బిషంబును బ్రసుక్కఁ జేసెడి. సాయం సంధ్యావందన మింటిలోఁ జేయుకంటె వెలుపల నొనర్చినఁ బదిరెట్లు ఫలముదక్కును. నదీతీరమున కేగిన నదే శతగుణమును బుష్కరాదుల సహస్రగుణము నయ్యెడిని. గంగా తీరంబుననైన నమితఫలము చేకుఱు.

సంధ్యావందనము సకాలమున బయటఁ గూర్చుండి వార్చుటవల్ల సురాపానాసత్య ప్రలాపాదికర్మములవల్లఁ గల్గిన పాపాలెల్లఁ దునుచుకొని పోవును. ఇఁక జపమో యింటిలోఁ గూర్చుండి చేసికొన్న దానికంటె నేటిదరిని మూఁడురెట్లెక్కువఫలము దక్కెడిని. మఱియు వనమునందుఁగాని గోవులుండు తావునఁగాని చేసినఁ బదంతలు ఫలము. అగ్నికాలలోనైన నూఱురెట్లు. మహాక్షేత్రంబులందో వేయిమడుంగులు. హరిహర సన్నిధానమున ననంతఫలముండును. ఇఁకఁ జపంబుసేయునెడఁ బీటమీఁదఁ గూర్చుండుటవల్ల దుఃఖము నపకీర్తియు ఋణమునగు. చిగురుటాకుల మీఁదనైన దారిద్ర్యమును ఱాతిమీఁదనైన రోగమునేర్పడును. కుశాసనాసీనుండైనవానికి రోగముపోయి పాపమడంగి ప్రతిభయు వాయువును బెంపొంది చిత్తవశీకరణశక్తి యేర్పడును. బూదిదలఁ గూర్చున్న నారోగ్యము మాత్రమబ్బెడి. ఉన్నితోఁ జేయఁబడిన చిత్రాసనంబునఁ గూర్చుండునెడ సౌఖ్యమొందవెడి. కృష్ణాజినంబువల్ల జ్ఞానసిద్ధి. వ్యాఘ్రచర్మంబువల్ల సిరియు మోక్షముం బ్రాప్తించెడి. జపానుష్ఠానంబు సలుంగడంగునెడఁ బ్రాఙ్ముఖంబుగఁ గూర్చుండి హరినామోచ్చారణంబు సేసి భూప్రార్థనమొనర్చి భూతములం దొలఁగించుకొని ఋషులను దైవతములను వేదములను స్మరించుచు నంగన్యాస కరన్యాసంబులు సేసి తత్త్వముద్రాప్రదర్శన పూర్వకంబుగా వరదాత్రియగు నుపాస్యదైవతమును ధ్యానించి మంత్రార్థంబును మనంబున ననుసంధించికొని ప్రణవసహితంబుగ గాయత్రీ మంత్రంబు నేకాగ్రచిత్తంబుతోడ నాసాగ్రదృష్టి యొప్ప వస్త్రాచ్ఛన్న మాలాపరిగణనం బొనర్చుచు జపించునది. పిదప హృదాది న్యాసంబు సేయునది. పాడినవారిని గాపాడునదిగాన గాయత్రియయ్యె. మనమునకు స్థైర్యంబును జిక్కించునది గావుననదిమంత్రమండ్రు. జన్మంబుఁ బాపి పాపం బడంచుట జపంబునాఁబడును. గాయత్రి వేదమూలంబౌటఁ దజ్జపంబువల్ల వేదపాఠ ఫలంబొదవి యిష్టప్రాప్తియగును. అట్టి

గాయత్రిని జపింపని ద్విజుండు సూకరప్రాయుం డయ్యెడిని. జలమునందు జపంబు సేత ప్రజ్ఞాహానికరము. ఏలయన నందు దక్షిణాగ్నియు గార్హపత్యము నాహవనీయము నను నగ్నిత్రితయ మంతర్భూతము గానుండెడినని శ్రుతులవల్లఁ దెలియఁగలము. అట్టి జలంబున మంత్రజపం బొనర్చునెడ మంత్రతేజంబు దగ్ధంబౌను. ఇంక జపమాల యుదయవేళ నాభిదేశంబునను మధ్యాహ్నమందు హృదయ స్థానంబునను సాయంసమయమున ముఖ సమీపమందును ధరింపవలయు. మఱియుఁ బ్రాతర్జపము నిలుచుండియో కూర్చుండియో చేయఁదగు. మాధ్యాహ్నిక జపమున్ముఖంబుగనె నెఱపునది. సాయంకాలికము వృక్షాగ్రంబుల దెసం జూచుచునో నాసాగ్రదృష్టితోనే కూరుచుండియే నిర్వర్తింపవలయును. గేస్తులు త్రికాలముల నష్టోత్తర శతసంఖ్యకంటెఁ దక్కువకాకుండ జపంబు సలుపునది. వానప్రస్థులు యతులును మాత్రము వేయేసి జపింపవలయు. జపము మానసికమైన నుత్తమము. ఏకాంతజపము మధ్యమము. ఒరులు వినునట్లుచ్చరించున దధమము. మంత్రమునందలి ప్రతిపాదాంతమున విరమించుచుఁ బ్రణవసహిత వ్యాహృతితోడి గాయత్రీ జపమొనర్చుటవల్ల బ్రహ్మహత్యాద్యఖిల మహానాశంబై యనంతపుణ్యంబు చేకుఱును. జపసంఖ్యా పరిగణనమున వ్రేళ్లనందలి పర్వములు శంఖమణులు పగడాలు పటికపూసాలు ముత్తెములుఁ బద్మాక్షములు స్వర్ణమణులు రుద్రాక్షలును గ్రాహ్యములు. క్రమముగా నిందొకటి కొకటి పదేసిరెట్లధిక ఫలము నిచ్చెడిని దర్భముడ్ల మాలికయు బహుపుణ్యదాయిని యగు. జపమెప్పుడును నిశ్శబ్దముగాఁ గావింపవలయునే కాని మాలను ద్రిప్పుటలోఁ జప్పుడుకారాదు. జపమాల నంగుష్ఠ మధ్యమంబులతోడఁ ద్రిప్పునది అందెప్పుడును మేరువుపూసను దాఁటిపోరాదు. పొరపాటున నపుడే నట్లైన ముమ్మాఱుప్రాణాయామము లొనరించునది. మూడు దినముల నియమముతోడ సేవఁజేని గాయత్ర్యనుష్ఠానంబు నెఱపునేనిఁ ద్రివిధ పాపలయంబు

కానవ్యోదు. ఉక్తకాలంబు నతిక్రమించి చేయుజపంబువల్లలఘు పాప నాశంబైనను గాకయుండదు. గాయత్రీసహస్ర జపంబు వలన నుపపాపంబు లడంగును. కోటిజపమున మహాపాపంబులెల్లఁ దీఱి యిష్టార్థసిద్ధి యయ్యెడిని. దబ్బఁగొనిచేయు జపమువల్లను జండాలత్వము ప్రాప్తించును. శూద్రాదులకుఁ జేరువగా జపా నుష్ఠానంబుఁ జేయరాదు. జపవేళను గోకికొనుటయు నొరులతో మాట్లాడుటయుంగూడదు. అజ్ఞానకృతము లేవైనఁ గలిగినవెంటనే కర్ణంబు స్పృశించి విష్ణుస్మరణంబుఁ గావించునది. జపమధ్యమందుఁ జండాల దర్శనంబైనద్విరాచమనము కర్తవ్యము. అపుసుద్విజుఁడితరులతో సంభాషించిన స్నాతుండైననేకాని పూతుండుగాఁడు. కావున మౌనము వహించి జపించునది. స్వజాతీయులతోడి సంభాషణము కలిగినఁ 'దద్విష్ణో' యనుమంత్రము స్మరించినంజాలును. అయ్యెడ నిదురవచ్చిన నావులించిన నధోవాయుగమనంబైనను గోపమువచ్చినను దోషియౌఁగానఁ దన్నివారణార్థము దక్షిణకర్ణస్పర్శన మొనరించి భానునివంకఁగాని ధేనువుదెసఁగాని చూచి 'ఇదంవిష్ణుర్విచక్రమే' యనుమంత్రంబుం బఠించునది. గాయత్రీజపానంతరమునఁ బ్రాతఃకాలమున మైత్రమంత్రములను మధ్యాహ్నమందు సౌరముల సాయంతనమందు వారుణంబుల నుపస్థానంబు సేయునది. తత్తత్స్వసూక్తోక్త మంత్రపఠనంబైన వెనుక దిగీశ్వరనమస్కారంబు సేసి గోత్రప్రవరాభిధాన పూర్వకంబుగా గుర్వభివాదంబుఁ గావించునది.

ఇట్లు సంధ్యావందన మొనరించిన వెనుక గృహస్థు లుదితానుదితహోమానుసారులై సాయంతనమందు నుదయమున నౌపాసనంబు సేయవలయు. పుట్టలుండు నేలను హోమాదికంబనుచితము. విధివిహితంబుగా నేర్పఱుపఁబడిన కుండముననో లేక దర్భాదులచే సంస్కరింపఁబడిన భూమియందో యగ్నిని బ్రతిష్ఠించి సూర్యుఁడస్తమింపక ముందు నుదయింపకుండఁగాను వెదురుగొట్టముతోఁగాని విసనకఱ్ఱతోఁగాని ప్రజ్వలింపఁజేయవలెను. అట్లుకాక చేటతోనో

యాకుతోనో చేతితోనో విసరియు నోటితో నూఁదియు మండు నట్లుచేసిన ధననాశనము వ్యాధిపీడయుంగలిగి తుద కాయువు క్షీణించును. సమిత్తులుఁ బుష్పములును దర్భలు మున్నగునవి శూద్రులవల్లఁ దెప్పించికొనుటయుం గొనుటయు ననుచితములు. నీవారములు శాలిధాన్యము తండులములు గోధుమలు యవలు జొన్నలును గోరసమును హోమార్హద్రవ్యములని యెఱుంగునది. ప్రజ్వలితాగ్నియందు సమిత్తులుంచి పిండితోడనో పూర్వోక్త ధాన్యాదులతోడనో పూర్వాహుతి సమర్పించి యంత ద్వితీయాహుతియు నొసంగునది. ఆవునేయి దొరకనియెడ నువ్వులనూనెను నూవులనైనను హోమ్యద్రవ్యములుగా సేకరించునది. ఉపస్థానాదికంబొనరించి ముగించిన వెనుక బ్రహ్మయజ్ఞంబుఁ గావించునది. ఒక్కొకనిది మాధ్యాహ్నిక సంధ్యావందనానంతరమున వైశ్వదేవానంతరముననైనను నొనర్పనగును. బ్రహ్మయజ్ఞము జలాశయ సమీపమునఁ గావించుట మేలు. అట స్నాతుండై ప్రాణాయామంబుసేసి సపవిత్రాంజలిని గుడిమోకాలిపైనూనిచి భూమ్యాకాశ సంధిప్రదేశమున దృష్టినిలిపి ఓంకార వ్యాహృతులతో యథాశక్తిగసాంగ వేద పాఠంబుగావించునది. అనధ్యయనమైన సూక్తమో ఋక్కొకటిజపించి 'నమోబ్రహ్మణే' యని ముమ్మాఱు పల్కునది. అంత 'వృష్టిరసి' యనునది పఠించి తర్పణ మిడవలయు. దాన వసు రుద్రాదిత్య దేవర్షి పితృతృప్తియగును. బ్రహ్మయజ్ఞ మెప్పుడును బవలే చేయవలయు. సంకట మొదవునెడ ముమ్మాఱు గాయత్రిమంత్రము జపించు మాత్రమున వేదపాఠ ఫలంబు దక్కును. పిదప యవలుం గుశయు నుదకముంగొని దేవ తర్పణ మొనర్పవలెను. అంతం దిలోదకాలతోఁ బితృతర్పణము సేయునది. కాని పాత్రమునను జలమునందును భూమిమీఁదం జేయరాదు. నేలను దర్భలు పఱచి యటఁ జేయవలయు. తర్పణ మెప్పుడును భక్తితో నామగోత్రోచ్చారణ పూర్వకంబుగ నొనరింపవలయును. తిలతర్పణ మేనాఁడు నింటఁ జేయఁగూడదు.

ఱాతినేలను గట్టులమీఁదను వెండ్రికలమీఁదను నూతులలోను
బడ్డ తిలలు పురుషులకుం దుల్యములౌట నందందుఁ బితృతర్పణము
కూడదని గ్రహించునది. నూవులు తెల్లనివి దేవతలకు ధూమ్ర
వర్ణముగలవి ఋషులకు నల్లనివి పితరులకును బ్రీతికరములని తెలియ
నగును. దేవకార్యములం దుపవీతము ఋష్యర్థము నివీతమును బితృ
తృప్తికిఁ బ్రాచీనావీతము నుక్తములు. తర్పణమున నుదకము దేవ
తల కొక్కదోసెడు ఋషులకు రెండుదోసిళ్లు మాతాపితలకు
మూఁడేసి సవతితల్లికి గురువునకు భార్యకు రెండేసియు మిగిలినవారి
కొక టొక్కటియుఁగా వదలునది. దేవతలకు యవలును బితరులకుఁ
దిలలును దృప్తిదములు. ఆది మంగళ శుక్రవారములందును నందా
తిథి యుగాదిని మఘానక్షత్రమందును జన్మనక్షత్రము వచ్చునెడను
దిలతర్పణము చేయరాదు. పితృ పితామహ ప్రపితామహ సపిండా
దుల నైమిత్తికములందుఁ దక్క వివాహమైన వెనుక నొక సంవ
త్సరము వఱకు నుపనయనానంతర మాఱు నెలలవఱకును జౌలము
నెఱపిన తరువాత మూఁడు నెలలదాఁకను దిలతర్పణమును వర్జించు
నది. అట్టియెడల దర్భపవిత్రము చేతనిడికొని యుదకము వద
లినఁ జాలును. శ్రాద్ధాదులందో పాదక్షాళనము లేని స్నానమును
దిలలులేని తర్పణమును దక్షిణలేని తాంబూలమును నిష్ఫలములు.
దీపావళినాఁడు సవ్యముగఁగాని యపసవ్యముగాఁగాని యమునికి
ధర్మరాజునకు మృత్యువునకు నంతకునకు వైవస్వతునకుఁ గాలునికి సర్వ
భూతక్షయునికి నౌదుంబరునికి దధ్నునికి నీలునికిఁ బరమేష్ఠికి
వృకోదరునకుఁ జిత్రునికి జిత్రగుప్తునికిని మూఁడేసి దోసిళ్ల నీళ్లు
వదలవలయు. అట్లొనర్చినవారికిఁ బాపపీడయు రోగబాధయు
శనివేధయు నపమృత్యుభయము నంటఁబోవు. మఱి మాఘ
శుద్ధాష్టమి నాఁడును భీష్మతర్పణ మొనర్చినవారి కాయేఁడాదిలోఁ
జేసిన పాపాలెల్లఁ దుడిచికొనిపోవుచుండును. ఇట్లు బ్రహ్మయజ్ఞ
పితృతర్పణంబు లొనర్చి విధివిహిత మాధ్యాహ్నిక సంధ్యావంద

నముఁ గావించుచుండవలె, నని శ్రీగురుండా విప్రోత్తమునకు బోధించె'నని సిద్ధుండు పలికెను.

కర్మకాండము — ౧౩ దశము.

నామధారకుండు 'ఇంక గురూక్త ధర్మంబులెల్ల నెఱింగింపుఁ' డన విని సిద్ధుండిట్లు వివరింపఁజొచ్చె: 'శిష్యా! సాక్షాన్నారాయణుండా సర్వజ్ఞుండు శ్రీగురూత్తముండు కృపామతియై యింక నెన్నేని బోధించె. అంత్యజు నిచ్ఛామాత్రంబున విప్రునిఁ జేసి వేదాలు పల్కించిన మహానుభావుఁడు ధర్మంబు లుగ్గడించుటొక లెక్కయా? ఆభక్తకల్పద్రుమ మోక్షంబుల నుడివెద నాకర్ణింపుమో యీ: ప్రతి గృహస్థుండు నరణియు సాలగ్రామమును గోఘృతమును జందనమును గృష్ణాజినమును నూవులు మున్నగువాని నెప్పుడు నింట జాగ్రత్త గలిగికొనవలెను. శుక్లపక్షమందు మాత్రము బెగ్గురు పిట్టను సర్వకాలములందుఁ బాపసంహారిణిగాఁ గోవును సంరక్షించుచుండవలెను. అనుదినమును గోమయముతోఁ దనిల్లలికించి నియత దేవతారాధనాదికముఁ గావించుచుండునది. సమ్మార్జన సమయమునఁ దమకుఁగల సంపదకొలఁది బంగారపుదో వెండిదో రాగిదో తుదకు మంటిదో యొక పాత్రము నుపయోగించుకొనవచ్చునే కాని యేనాఁడును గంచు చెంబును మాత్ర మందులకు గ్రహింపరాదు. కన్నెలచేతను నవోఢలచేతను శూద్రులచేత నలికింపఁగూడదు. శుచిచేతనే కాని యెడమచేత నలుకరాదు. రాత్రివేళను గూడదు. చావిడికి నైరృతిమూలనుండి యలుకుటకుఁ బ్రారంభింపవలెను. దేవతామందిరమునకడ ముగ్గులు దిద్దించి దర్భాదిక పూర్వోక్త పవిత్రాసనాసీనుఁడై త్రిసంధ్యము దేవతారాధనముఁ గావించుచుండునది. అందులకు శక్తిలేనియెడ మధ్యాహ్నము తాను భుజింపక ముందు పంచోపచారములతోనైన దేవపూజ సేయవలయు. సాయంతనము నీరాజన మిడుచుండునది. దాన ఘోరనారకంబులెల్ల నడంగి యమదండనము తప్పును. జలము నర్కునగ్గి నారాధించుటవల్ల నారాయణప్రీతి యగును. స్వర్గాపవర్గదమౌ

మానసపూజ ప్రశస్తము. స్థండిలపూజ మధ్యమము. ప్రతిమా
రాధన మధమము. గోబ్రాహ్మణ పూజనమున నింక విశేషము
కలదు. ఇంక శ్రీగురుపాదసమర్చనంబునను మూర్తిత్రయ
సంప్రీతియుం బురుషార్థసిద్ధియు నభీష్టప్రాప్తియు నని యొఱుంగునది.
కలిలో నరులకు మనస్స్థైర్యమరుదు. కావున వ్యాసకేశవుం డవ్వారికి
సదుపాయంబుఁ గల్పించెను. చక్రాంకితంబును ద్వారవతీ సము
ద్భవంబును సాలగ్రామంబు నర్చించినఁ దత్పూజ తనకుఁ జేరు
నట్లొప్పలిచె. సాలగ్రామ తీర్థపానంబునఁ బాపక్షయంబు నయ్యెడి.
తత్పూజాక్రమంబు గురుముఖంబునం దెలిసి వేదమంత్రములతో
భక్తియుక్తి నారాధించునది. స్త్రీలకు శూద్రులకును వేదమంత్రో
చ్చారణాధికారంబు లేదుగాన వారు విప్రోక్త పౌరాణిక మంత్ర
ములతోఁ బ్రతిమారాధనంబుఁ గావింపవలయు. శ్రీగుర్వాజ్ఞను
భక్తితో నర్చించినయెడలఁ గొయ్యలును ఱాలును దేవతాత్వంబు
నందనయ్యెడిని.

అభ్యసనంబునకుం గూర్చుండుటకుఁ బ్రాణాయామంబు సేసి
'యేభ్యోమాత' యని మనుష్యగంధంబుఁ దొలఁగించుకొని యాత్మ
నుద్దేశించి పూజకు సంకల్పించి యంగన్యాసాదికంబైన వెనుక దేవతా
దక్షిణభాగంబున సోదక కలశంబును గంటయు వామభాగమున
శంఖమును బూజాద్రవ్యములనునుంచునది. అంత శంఖమును గంటను
బూజసేసి శంఖనిక్షిప్త జలమును బూజాద్రవ్యములపైన దేవుని
పైనఁ దనపైనను బ్రోక్షించికొనునది. మందిరము ముందుగా నిర్మా
ల్యంబుఁదీసి నైరృతిదిశను బడవేసి ధౌతవస్త్రంబును గ్రిందఁ బఱచి
దీపారాధనముఁ గావించునది. అంతం బ్రకరణసిద్ధిగా గురువు
లకు నమస్కరించి పీఠపూజయు ద్వారపూజయుఁ గావింపవలయు.
ఆపైనఁ బురుషసూక్తవిధానమున ధ్యానావాహనాది షోడశోపచార
పూజలును జరుపునది. ఎట్టన్న స్వాత్మస్థచిత్కళయే యెదుటనున్న
దేవస్వరూపముగా ధ్యానించి యావాహనమొనర్చి యాసనమును సమ
ర్పించునది. పిదపఁ బాద్యార్ఘ్యాచమనస్నానములు క్రమముగా జరుపు

నది. స్నానము నెడ యథాసంభవముగాఁ బంచామృతములతో వేఱు వేఱుగా నారాయణ మంత్రములతోడ నెఱపునది. అట్యోడఁ బురుష సూక్త విధానానుసారముగా రుద్రాభిషేకంబు నొనర్చి యాచమనం బొసంగి పీఠమున దేవతాస్థాపనంబుఁ గావించునది. వెండియు వస్త్ర యుగ్మ యజ్ఞోపవీతము లొసంగుచుఁ బ్రత్యేకాచమనములు నర్పించునది. పైన గంధాక్షతలిడి పుష్పపూజ సల్పునది. పూవులు తోఁటలోఁ గోసి తెచ్చినవి ప్రశస్తములు. అడవిపూలు మధ్యమములు కొన్నవి యధమములు. అందును దెల్లనిపూవులు శ్రేష్ఠతమములు. ఇఁక నెఱ్ఱనివియుం బచ్చనివియు మధ్యమములు. నల్లనివియుం జిత్రవర్ణములవియు నధమములు. ఇఁక వాడినవియుఁ దునిఁగినవియు నేలను రాలినవియుం బూజార్హములు కావు. తామరలు తేకులాడినను దులసీబిల్వము లెండినను గంగోదకము వలెనే పర్యుషితములుగా నెంచఁదగదు. ఈ పుష్పజాతులందుఁ దామరలుఁ బొగడలు సంపెఁగలు నాగకేసరాలుఁ బాటలములు మల్లెలు జాజులుం గలువలు గన్నేరుపూవులును సర్వదేవతాప్రీతికరములు. ఇఁక సాలగ్రామముపై జిల్లేడుపూలఁ బెట్టిన నాత్మనాశనము నుమ్మెత్తలుంచుట వల్లఁ బ్రజ్ఞా ధననాశనమును దింటెన పూవులంటించిననే కులనాశనమును వాఁకుడు పూవుల పూజవల్ల శోకము నగును. కొండమల్లెల పూజవల్లను దుఃఖమే. బూరుగు పూవులవలన రోగము సంభవించును గాన నరసి మఱి హరికిఁ బుష్పంబు లర్పించుచుండవలయు. మఱి శివునకో వెలగపూవులు మొగలిపువ్వులుఁ గానుగులు లొద్దుగులు నారెలు వేఁపలు గురివెందలుం బొగడలు నింకే కృష్ణరక్తవర్ణ పుష్పాదికంబులుఁ గాని పూజింపరాదు. ఆతనికి శ్వేతములే ప్రీతిదములు. గణపతికిఁ దులసియు నంబికకు గఱికయు నర్పింపరాదు. ఇట్టులఁ బరికించి పూజించినఁ బురుషార్థంబులు చేకుఱు. ఇఁక నేకాదశోపచారము సుధూపాఘ్రాణము. పైది దీపారాధనము నాపైన నైవేద్యము. తరువాతఁ దాంబూల ఫల దక్షిణార్పణము. పదేనవది నీరాజనము. కడపటిది మంత్రపుష్పము. ఇట్లు షోడశోప

చార పూజలొనర్చిన వెనుక నమస్కారము. బ్రాహ్మణోత్తమా! అదెట్లో చెప్పెదవినుము. ఎప్పుడును దేవుని కభిముఖముగాఁగాని వెనుకతట్టునఁగాని సాఁగిలఁ బడరాదు. మఱియు గర్భాలయంబు నను దగదు. కేల్మోడ్చి యాత్మ ప్రదక్షిణ మొనర్చిపిదప సాష్టాంగ దండప్రణామంబుఁ గావించునది. దేవతాభివాదనానంతరమందుఁ దన తలిదండ్రుల పాదాలకుమ్రొక్కి యంతం బురోహితునికి వందనముసేయవలెను. కడపటఁ దానును దన సహధర్మచారి ణియు నొక్కమాఱు తత్రిత్యులా సదస్యులదెసకుఁ దిరిగి యంజలి ఘటించునది. జననీజనకులకు గురువులకు నెఱుఁగు తెఱఁగిది: ముందు రెండుచేతులతోఁ దన రెండు చెవులను స్పృశించికొన్న పిదప వారల మోకాళ్లవద్దనుండి పాదములవఱకుఁ బిసికి మఱిప్రణ మిల్లునది. అట్టి సాష్టాంగ ప్రణామము నందఁదగు పెద్దలెవరెవరన్న మాతయుం బితయుమంత్రిదాతయు విద్యాదాతయు నన్నప్రదా తయు భయహర్తయు సవతితల్లియు నన్నయుం బినతండ్రియుం బురోహితుఁడును వయోవృద్ధులౌ నాప్తులును జ్ఞానవృద్ధులౌ "బంధు గులునని తెలియుము. అభివందనానర్హులన్ననో తనకన్నఁ జిన్న వాండ్రిజ్ఞానులునింకనత్రతలునమిత్తులుంబుష్పములుం గుశలును జేతఁగలవారునుస్నానమొనర్చుచున్నవారుఁ బరుగెత్తుకొని పోవు వారుఁ గ్రోధవంతులు గర్వితులు గతప్రాణులు మొఱకులు హీను లునని గ్రహింపుము. మఱియు బ్రాహ్మణుని కెన్నఁడు నొక్క చేతితో నమస్కారము చేయకుండెదవుగాక. ఇంక దేవతా నమ స్కారానంతరమందు గీతవాద్యంబుల దేవతా సంతుష్టిఁగొలిపి భక్తిమీఱ స్తోత్రింబులుగావించి సనకాద్యభ్యర్చనానంతరమున మంత్రిజపంబుసేయునది. కడపట నుత్తరపూజసేసి దేవుని నిజ హృదయ పీఠంబునంజేర నుద్వాసనమొనరుచునది. ఇట్టి దేవతా ర్చనమువల్లభుక్తియున్ముక్తియుంగలుగును. వెండియు వైశ్వదేవంబు కార్యంబు. దానఁ బంచసూనా దోషనాశంబు నాత్మసంస్కా రంబు నన్నసంస్కారంబు నయ్యెడిని. అందులకు సంకల్పించియగ్ని

కుండమున జ్వాలయౌనట్లు విసరిన మీఁదట నన్నము నాజ్యపూరిమును మంత్రి సంస్కృతమును గావించి యైదు భాగాలుసేసి యందు విధివిహితముగాఁ బ్రథమభాగమున నాహుతులర్పించునది. రెండవది బలిహరణంబునకును మూఁడవది పితృదానంబునకును నాలవది కుక్కలకుం గాకులకు నైదవది సనకాదులకు నర్పించునది. అన్నము లేనియెడను బొరుగూరికేగినప్పుడును నేయియు బియ్యముం గలిపియో పండ్లతోనో వైశ్వదేవంబు సేయునది.

వైశ్వదేవ కాలంబున నతిథియై వచ్చినవాఁ డంత్యజుఁడైనం గాదన కన్నము పెట్టితీఱవలెను. ఏలన యముఁడు తనదూతల కిట్లు చెప్పెను: "ఏయింట వైశ్వదేవము నాతిథ్యము నుండవో యట్టి వారినే మనము తీసికొనివచ్చి దండింప వలయునని శ్రీహరియాన. కావునఁ బితృహంతకులైనను శ్వపచులైనం బాటింప కాతిథ్యమొసంగుచుండునది. విప్రుల నూరుఁ బేరు విచారింప "నభ్యాగతిస్స్వయంవిష్ణుః' అని యెంచి భక్తితో భోజనమిడునది. అతిథిని వెడలఁ గొట్టినఁ బితృదేవతలు కుపితులయ్యెదరు. మఱియు వైశ్వదేవము కాకముందే వచ్చినయతికి భిక్షంబిడుటవల్ల వైశ్వదేవఫలంబు దక్కెడి. బలిహరణమున కిడిన యన్నమును దా నావలఁ బరిహరింపరాదు. ఒరులచేఁ బాఱవేయించునది. బలివిసర్జనముఁ గావింపకుండఁగా భుజింపనురాదు. కాదేనిఁ దద్దోష పరిహారార్థము షట్ప్రాణాయామాచరణంబు విహితంబు. ఇంటిముంగిట బలిదానంబుసేసి గోవులకు గ్రాసంబిడునది. పిదప నిత్యనైమిత్తికాదులను నెఱపునది. నిత్యశ్రాద్ధంబు పిండదానాగ్నౌకరణాది రహితంబు. అందు దక్షిణయనవసరము. మఱియు నిత్యశ్రాద్ధ నిర్వహణంబునకు బ్రహ్మచర్యంబు ననావశ్యకము. అతిథ్యభ్యాగతులు లభింపనినాఁడు వైశ్వదేవానంతరమందొక యావుపాలుపిదుకుట కగునంత కాలము వఱకు ముంగిటఁ గూర్చుండి యయ్యెడ నెవఁడైన నాబాటనడచిన నాతనిం బిలిచి సేదఁదేర్చి భక్తితోఁ బూజించి యన్నంబిడునది.

అతండు శ్రీగురు స్వరూపుండుగా నెంచి యారాధించినఁ దద్ద్వారమున నగ్నిముఖ్యాఖిలదేవతా సంతుష్టియయ్యెడి. అభ్యాగతి పాదాలు తాఁగడిగినఁ బితరులకు బ్రహ్మాది దేవతలకును సంతృప్తిగలుగును. బ్రహ్మచారియైనను యతియైనను మాధుకరాన్నమునకై వచ్చునెడ భక్తిశ్రద్ధలతోనిడిన మహాఫలంబునువ్వు. కానిడునది తనకుఁ దృణప్రాయమైన నది మేరువుగా ఫలించెడిని. అందాద్యంతంబులనిడు నర్ఘ్యజల మత్యల్పమైనదియే యబ్ధినమానమై ఫలదంబయ్యెడిని. అతిథిని నిరాకరించి యంపినవాఁడు తరజన్మమందుఁ గుక్కయో గాడిదయో నై పుట్టెడి. పంచయజ్ఞలోపంబైనఁ జాంద్రాయణంబుఁ గావింపవలసియుండును. అతిథిపూజానంతరమందుఁ బవలును రాత్రియు నింటంగల బాలురవృద్ధులును భుజింపవలయు. అందుఁ బంక్తిభేదంబు దోషభాజకము.

ఇఁక గేస్తుల భోజనక్రమం బుపదేశించువాఁడను: ముందుగఁ గాలుసేతులును మోమునుగడిగికొని బొట్టుఁబెట్టుకొని పీటమీఁద బాసికబొట్టుగాఁ దూర్పుదిక్కునకుఁ దిరిగి కూర్చుండి యొరులతో మాట్లాడకుండ భుజింపవలయు. పశ్చిమముఖముగ నాసీనుఁడై కుడుచుట మధ్యమము. దక్షిణాముఖం బనార్యంబు. పితృకార్యంబులం దుదఙ్ముఖాసీనుండు గావలయు. ఇందేదియుం గాని దిక్కుమూలిన తిండితినరాదు. మఱియు నెదుటఁ బాత్రిం బిడుటకుఁ బూర్వము భస్మముతోడ మండలంబు లేర్పఱుపవలెను. విప్రులకుఁ జతుష్కోణము వైశ్యులకు వర్తులము. శూద్రుల కర్ధచంద్రాకారము నని తెలియునది. అట్టి మండలంబులలోనికి వసురుద్రాదిత్య బ్రహ్మాది దేవతల నెల్లర నావాహనము సేయునది. బ్రహ్మాదులౌ దేవతలెల్లరు మండలోపజీవులు కావున మండలము రచింపనిది భుజింపరాదు. లేదేని నిశాచర పిశాచాదివర్గములు పిపీలికాది రూపంబుల నన్నరసంబు నపహరించెదరు. కావున నట్టి మండలంబులందు స్వర్ణరజితపాత్రములో పద్మపలాశాది పత్త్రిములో యుంచుకొనునది. గృహస్థునికిఁ దామ్రపాత్రము

వర్జ్యము. యతులు రాగి గాజు కొయ్యలతోడను మంటితోడను జేయఁబడిన పాత్రముల నుపయోగించుకోఁదగును. ఇఁకఁ గదళీ గర్భపత్త్రి పలాశమధ్యపత్త్రి వల్లీపలాశ పత్త్రింబులందు భుజించినవారికిఁ జాంద్రాయణం బుక్తము. రావి మఱ్ఱి జిల్లేడు చెట్ల యాకులు నట్లవర్జ్యంబులు. మఱియు గృహస్థులినుప మూఁకుళ్ల లోను మృణ్మయ పాత్రలలోను తాటిగుంటలలోను గుడ్డలఁబఱచి కొనియు నెపుడు మెక్కరాదు. గేస్తులు కంచు పాత్రిలందు భుజించిన బలాయుర్యశః ప్రజ్ఞావృద్ధియగును. పూర్వసువాసినులకు వ్రతులకు యతులకును మాత్రము కాంస్యపాత్రి భోజనాభ్యంగ తాంబూలాలుకూడవు. ఆముదపాకును జిల్లికంచమును దూష్యములు. సంజవేళలందును బతితుల పంక్తిని దినరాదు. చిన్న పిల్లలను దమపాత్రమునందుఁ గలిసి భుజింపనీయరాదు. శ్రాద్ధ దినాలందు ద్వితీయభోజనము తగదు. శూద్రులకిడఁగా మిగిలిన యన్నమును దినఁగూడదు. ఆపోశన మొరులవల్ల గ్రహించుట విహితము. ఎవరికివారు మండలములు రచించుకొన్న నాయువు క్షీణించును. తనకుఁదాను దలంటుకొన్న బుద్ధి మందగించును. పరివేషణకాలంబున నమస్కార పూర్వకముగాఁ బాయసాది సూపాంతముగా నభిఘరింపవలెను. పిదప గాయత్రీ మంత్రోచ్చారణముతో నన్నమును బ్రోక్షించి పవలు ‘సత్యంత్వర్తేన’యనియు రేయిని ‘ఋతంత్వా సత్యేన’ యనియు మంత్రోచ్చారణముఁ గావించుచు నుదకము విస్తరిచుట్టునట్లు త్రిప్పి కుడివైపునఁ జిత్రిగుప్తాదులకు బలులిడి విసర్జించి హస్త ప్రక్షాళనముఁ గావించుకొనునది. పిదప నెడమచేతి చూపుడు వ్రేలును నడిమి వ్రేలును జోడించి భోజన పాత్రింబుపై నూఁదిపట్టి యొరులిడు నాపోశనము సమంత్రికముగా లోనికింగొనునది. ఒకమాఱిడిన యాపోశనమును వదలి మఱి గ్రహింపరాదు. ఆపోశనానంతరమందుభోజనమావఱకు నొరులకు నమస్కరింపరాదు. భుజించువానికితరులును మ్రొక్కరాదు. అపుడాశీస్సువల్కిన దోషభాజకముగు. పరా

కున నాపోశనముఁ గొనక భుజించిన నాఁడష్టోత్తర శతగాయత్రీ జపముసేసి శుద్ధుండు కావచ్చును.

ద్విజోత్తమా! ఇంక శ్రుత్యుక్త ప్రాణాహుతి విధానంబుప దేశింతు. పాపంబులెల్లఁ బ్రాణాగ్నిహోత్ర దగ్ధంబులయ్యెడి. కావునఁ బ్రాణాహుతి విధానంబు చతుర్వర్గ ప్రదంబు. వినుము. 'అమృతోపస్తరణమసి' యని యాపోశనము గ్రహించిన వెనుకఁ దన కుడి చేతితో నన్నమును స్పృశించి సమాహిత చిత్తుండై.

'శ్లో॥ అహం వైశ్వానరోభూత్వా । ప్రాణినాం దేహమాశ్రితః।
ప్రాణాపాన సమాయుక్తః । పచామ్యన్నం చతుర్విధం॥'
'శ్లో॥ అన్నం బ్రహ్మరసోవిష్ణు । ర్భోక్తాదేవో మహేశ్వరః ।
ఏవంధ్యాత్వైవయోభుంక్తే । సోన్నదోషాన్నలిప్యతే॥'

యను శ్లోకాల యర్థము ధ్యానించి 'అగ్నిరస్మి' యనిజపిం చిన వారికన్నదోష ముండదు. తర్జన్యంగుష్ఠ మధ్యమములతోఁ బ్రాణాహుతియు మధ్యమానామి కాంగుష్ఠములతో నపా నాహుతియుఁ గనిష్ఠానామి కాంగుష్ఠములతో వ్యానాహుతి యుఁ దర్జనీ కనిష్ఠాంగుష్ఠములతో నుదానాహుతియు నన్ని వ్రేళ్ల కొనలతోడను సమానాహుతియుఁ బండ్లకుఁ దవులకుండజిహ్వతో గ్రహించునది. స్నానవేళ మాట్లాడినఁ దత్ఫలంబు వరుణునికి దక్కెడి. హోమసమయంబున మౌనంబువీడిన సిరులుమాసెడి. భోజనంబుతఱిని మౌనంబువహింపమినమృత్యుభయంబొదవెడి. తుదకుఁబ్రాణాహుతులైనను గ్రహించువఱకైననుదప్పక మౌనంబు వహించునది. తండ్రిగాని యన్నగాని యున్నవారికీమౌననియమ మనావశ్యకము. కాని యట్టివారికిని శ్రాద్ధభోజనంబున మౌన ధారణ ముక్తము. ముందుగ మధురాహారంబును నడుమను బులుసును బిదపఁ జేదువియుం దుదకుఁ బులుచని యాహారమును భుజించునది. ఇందులకు వ్యత్యయమైన బలహాని యవును. గోవు జలముఁ గ్రోలునంతసేపులో భోజనముసేయఁగల్గిన నదియారోగ్య ప్రదమయ్యెడు. మఱియు నుసిరిక కాయలంత కబళము లెనిమిది

మాత్రమే యతులును బదాఱు వానప్రస్థులును ముప్పదిరెండు గృహస్థులును యథేష్టముగా బ్రహ్మచారులును భుజింపనౌను. భోజనపాత్రమున నుచ్ఛిష్ట పదార్థము పడునెడ నది దుష్టమయి పోవును. ఏకపాత్రయం దితరులం గూడి మెసవరాదు. పసిపిల్లల కందిడినను దోసంగు పొసంగదు. పాయసము నాజ్యము లవణము మాత్రము పరిహరింపక మిగిలినవానిలో నేకొంతయో వదలుచుండునది. మూఁతి కడిగికొనక ముందు తాఁదిన్న పాత్రఁ దానెత్తికొనిపోరాదు. చెప్పులెదుటఁ బెట్టుకొని తినరాదు. తలకు గుడ్డను జుట్టుకొనియు నెడమ పాదముపైనఁ జేతి నిడుకొనియుం గుడువరాదు. అట్లు భుజించినఁ దదన్నరసంబు రాకాసులపాలై రోగమేర్పడును. ప్రసృతాంగుళిగా మ్రింగిన దోషమౌను. ఏనుఁగుపైనను గుఱ్ఱముమీఁద నెక్కి మెక్కరాదు. దేవాలయమునను శ్మశానవాటిని బడకటింటను భోజనము నిషిద్ధము. తడిగుడ్డఁ గట్టుకొనియుఁ గాలుసేతులు సాఁచుకొనియుం దినఁగూడదు. భుజించుతఱి నుపవీతియై యుండునది. ముద్దలు ముక్కలు లోనగునవి సగము కొఱికి భోజనపాత్రమునఁ బెట్టుచుండరాదు. స్నానము లేకుండఁ దిన్నతిండి పురువులతోడిదే. విస్తళ్లను బోరగిలవేసికొనరాదు. రాత్రులందు దీపముదగ్గఱనే కాని చీఁకటిలో నట్లో యాఁకలితీర్చికోఁజూడరాదు. తిండివేళ దిక్కులు చూచుటయుఁ గథలు చెప్పుకొనుటయుం దగదు. కేశస్పృష్టాన్నము త్యాజ్యము. ఎవఁడుగాని తనభార్యకన్నము విడువకుండఁ దానే తిన్న దోషియగునౌను. దేవపురోభాగమునను బాడుకొంపలోను నీటిపట్టులకుఁ జేరువను భుజించిన దోసమౌను. వైవాహికంబులం గాకెప్పుడుగాని తన భార్యయుందాను నొక్కసారిగ మెక్కరాదు. ఒరుల యెంగిలినీళ్లు త్రావినమద్యపాయియగు. గుడ్డపిడుపునీళ్లు త్రాగినఁ గుక్కయగు. నీరముం గ్రోలునెడను బరమాన్నము మున్నగునవి జుట్టునెడను నడియుడుగవలెను. అట్లే మంచినీళ్లను నిలువఁబడియు జలమధ్యమున నుండియుం ద్రావఁగూడదు. పాత్రమెడమచేతితో

మాత్రమే పట్టుకొనియు జలము దోసిటఁగొనియుఁ బలువురితోఁ జేరిన యేకాసనమునందియును సభామధ్యమందును నుదకపాన మొనర్చిన దోషమౌను. కడనున్న యింతిని గడజాతి వానిని శ్వానమును గన్నను దచ్ఛబ్దంబేని విన్నను నన్నంబు వీడవలయు. బోకటిపోటును బోరాటమును దిట్లును జెవులఁబడుచుండ నశనం బుంగొనఁజనదు. బంతిలో నెఱుఁగనివారు కూరుచున్న యెడ ద్వారమార్గభస్మాదులచేత విడివడి యుండనౌను. పంక్తిభేదమున దోషములేదు. నల్లకోకనుగాని గూడకట్టునుగాని కట్టిన యాఁడు దాని పెట్టుగిట్టదు. మనీషులు పూర్వోక్త దోష దూషితముకాని భోజనముసేయునది. పిదప 'వికిరిదవిలోహిత' యనుచు నుచ్ఛిష్టాన్న శేషము నావలికిఁద్రోసి యుత్తరాపోశనము గ్రహించి 'శారవే పూయనిలయే' యను మంత్రము నుచ్చరించి చేత శేషించిన జలమును భూమిపై విసర్జించిన యుచ్ఛిష్టాన్నమున విడువవలెను. అవ్వలి కేగి యాఱుసార్లు గండూష మొనర్చిన తరువాతఁ జేయియు మూతియుం గడుగుకొనవలెను. తర్జనితో ముఖశోధనముకూడదు. బాగుగాఁ బుక్కిలించి యుమిసి శుద్ధుండైన వెనుకఁ జేతనున్న పవిత్రముందీసి నైరృతిదిశ నునిచి పాదప్రక్షాళనముఁ గావించికొన్న పిదప నాచమనముసేసి 'అంగుష్ఠ'యని జపించి కరముల నంటియున్న జలమును గనులకొనల నుంచుకొనునది. లేకున్న నేత్రవ్యాధికలుగును. అంత ద్విరాచమనంబుసేసి 'ఆయంగౌ' యనునదియు 'ద్రుపదాది' యనునదియు 'ప్రాణానాంగ్రంథి' యన్నదియును జపించి యుపవిష్టుండై నాభ్యాలంభనంబుఁజేసి పునరాచమనానంతరమున నగస్త్యుఁడు కుంభకర్ణుఁడు బడబానలంబు వాతాపియు శర్యాతియు మున్నుగాఁగలవారిని సంస్మరించిన వెనుక నిప్పుమీఁదఁ గాఁచుకొనియో గుడ్డనద్దుకొనియో చేతులారఁజేసికొనుచు గురునిం గులదైవతమును సంస్మరించునది. ఇది 'బ్రాహ్మణులకుక్తమైన భోజన విధాన'మని యువ్విప్రునికి శ్రీగురుండు విపులంబుగాఁ దెలిపెను. అంత నాద్విజుండు వారినిట్లు పృచ్ఛసేసెః

స్వామీ! భోజన విధి తెలిసె. మఱి నిషిద్ధాన్నం బేదేదియో బోధింపవలయు'ననిన గురుండిట్లు చెప్పఁదొడంగెః ఓయీ! అవైశ్వదేవాన్నము బహుక్షారలవణ యుక్తాన్నము గణాన్నమును త్యాజ్యములు. తెల్లనీరువంగ వెల్లుల్లి కొత్తిమిరియు వర్జ్యములు. క్రొత్తనీళ్ళు మూన్నాళ్ళవఱకుం గ్రోలఁదగదు. ఆవులును గేదెలును మేఁకలు నీనిన పది దినాలవఱకు వాని వాని క్షీర దధ్యాదుల నుపయోగింపఁగూడదు. మాడిన కూడును గోళ్ళతోను వెండ్రుకలతోనుగలిసి యుడికిన యన్నమును బందికొక్కులు పిల్లులు కోళ్లు మున్నగునవి కుళ్ళగించిన మెదుకులు నెంగిలియంటినకూడును మెక్కఁదగనివి. మఱియు గరిటతో వేయవలసిన పదార్థము చేతితోనో చేతులతో వడ్డింపఁదగ్గది గరిటతోనో వేసినను నొక్క చేతితోనే వడవేసినను గుడువరాదు. చలిదికూటికిఁ బోరాదు. బ్రాహ్మణులమ్మిన నేతిని గొనరాదు. సాక్షాద్వహ్నిపక్వాన్నము నభ్యవహార్హముకాదు. లాడుమున్నగు పిండివంటలును మాషాన్నాదికములును వడియాలు నప్పడాలును బర్యుషితములుగా నెంచరాదు. నూవుపొడి కలిసిన యన్నమును బవలేభక్షించునది. పాడ్యమినాఁడు పొట్లకాయ కూరయు బూడిదగుమ్మడి వడియాలు నుసిరిక పచ్చడియు వాడఁదగనివి. స్వర్గకాము లష్టమినాఁడు మేడియు రాత్రివేళలను సప్తమీ భానువాసరంబులయందు నుసిరికయు వర్జింపఁదగు. శుక్రవారమునాఁడు మారేడును శనివారము జమ్మియు నుడుగునది.

భోజనానంతరమునఁ దాంబూలములు విప్రులకిచ్చి మఱి తాను వేసికొనవలెను. అట్లిచ్చు తాంబూలమున నొక్కపోకచెక్క యుంచిన సుఖదము. మూడైన భాగ్యదము. అయిదైనఁ బ్రజ్ఞాసంపత్ప్రదమ్ములు నయ్యెడిని. రెండువక్కలుపెట్టి యిచ్చిన నిష్ఫలము. నాలుగుంచిన మొదల దుఃఖదము. ఆఱింటను మృత్యుసంపాదకముం గానయ్యెడుంజూవె. తమలపాకు తొడిమ నమలిన రోగమువచ్చును. కొన తినినఁ బాపమగును. ఆకు నలుగఁగొట్టుట

వల్ల హాని. ఈనెలతోఁ ద్రుంగిన బుద్ధి తక్కువయగును. రెండాకులు మాత్రము నమలిన నైశ్వర్యనాశనముగును. ఆకులేకుండ వక్క మాత్రము నమలి ద్రుంగిన దుఃఖము దారిద్ర్యము నజ్ఞానమును ప్రాప్తించెడి. సన్న్యాసులు బ్రహ్మచారులు వితంతువులుఁగడ నున్న యింతులుం దాంబూల చర్వణ మొనర్చిన మధుమాంస నిషేవణ ప్రాయంబ యని యెఱుంగునది.

పూర్వోక్త సదాచార సంపన్నుండగు బ్రాహ్మణుండు పిదపఁ బురాణశ్రవణ కథనాదులతోఁ గఁబడియున్న పగటి భాగముఁగడపి యుక్తవిధిని సాయం సంధ్యావందనంబు సకాలంబున నెఱపునది. అంత నౌపాసనంబు సేసికొని యథానుకూలముగా క్షీరము శాల్యన్నము నెట్లయిన నిశీథవేళకుంటె ముందుగా భుజింప నగును. సద్ద్విజుండెల్లెడ రాత్రి జాముపొద్దు [illegible] వేద పాఠంబు సేయుచుండవలెను. అప్పటికిఁ దాఁ జేసిన కర్మముల్ల నీశ్వ రార్పణంబుఁ జేసి శయనింపవలెను. మంచము రావి మేడి జువ్వి నేరేడు కఱ్ఱలతోఁ జేయఁబడ్డదియు గజదంతాస్థులస్నిగ్ధత స్టున దియు నింద్యములు. కుక్కనైనదియుఁ గాలు విఱిఁగినదియుం బనికి మాలినదని వేఱచెప్పనక్కఱయే లేదుగదా. [illegible] భరణియు మృగశీర్షము ధనిష్ఠయుం గాకింకే శుభ నక్షత్రమునఁగాని సేయఁ బడినదయిన గట్టిగానున్న శయ్యాస్థ నిద్రించుటమేలు. ఆదివారము నాఁడు సేయఁబడినది సంతానప్రదము. సోమవారమున సుఖదము. మంగళ బుధవారముల నేర్పడ్డది దుఃఖకరము. గురు శుక్రవారము లదియుం బుత్త్రిదము. శనివారమునాఁడు సేసిన మంచముపైఁ బరున్నవానికి మరణము కలుగును. మఱియు స్వగృహంబునం దూర్పుదిశకుఁ దలయుంచి శయనించునది. అత్తింట నుత్తరదిక్కు నకుఁ బాదంబు లుంచునది. ప్రవాసమందుఁ దూర్పుప్పునకుఁ గాళ్లుండునట్లు పరుండునది. కాని యుత్తరదిశకు శిరమును దక్షిణ మునకుఁ బాదాలునుంచి మాత్రమెన్నఁడు నెక్కడను శయనింపఁ గూడదుసుమ్మీ. ఏదిక్కునకుం గానిపడుకయు నడుగఁ దగ్గదే.

ఇఁక శయనింపఁ బోవుతటి జలపాత్రమును దలవైపునఁ బెట్టుకొని రాత్రిసూక్తమును బఠించి యగస్త్యుని మాధవుని ముచకుందాస్తీక కపిలులను సంస్మరించి సర్పస్తుతిసేసి జందెము పేరుగా వేసికొని సెజ్జపై నొరుగునది. శిథిలమైన కొంపలోను జెట్టుక్రిందను దేవళంబు నను బలువురు నడచుత్రోవ కడ్డముగను బన్నుండరాదు. మఱి యుం దలిదండ్రులును గురువులును శయనించుతావునను దాను జేరఁగూడదు. ఇంకం బుట్టలందు కట్టాలందు న్నీటిపట్టుల ప్రక్కగట్టులందును ఘోరస్థలంబున నట్టులే రుచ్యపదార్థ సమీపంబు నను ధాన్యరాశిపైని సుప్తుండౌ టపాయకరము. మఱియు వస్త్ర హీనుండైకాని యార్ద్రవస్త్రధారియైకాని తలకు గుడ్డ చుట్టకుండఁ గాని పరుండనే కూడదు. పైకప్పులేని తావునఁ బండరాదు. రాత్రి మొదటి తుదిజాములందును నిదురకూడదు. రజస్వలయా నింటికి నాలవదినము వఱకు దూరాన నుండవలెను. ఉపవీతియై నిదురించిన నాయువు క్షయమవును. కూటమిని దీపమువల్లనట్లు నీలవస్త్రధారిణి పొందువల్లఁ జండాలసమ దుస్సంతతి కలిగెడిని. కావున గౌరవస్త్రము ధార్యము. రజోదర్శనము కాని యెడఁ గార్యంబకార్యంబు. గొడ్రాలు వృద్ధురాలు బహుసంతానవతియు నైనందప్పు నప్పుడు ధర్మపత్ని యెడ ఋతువ్యతిక్రమంబయిన భ్రూణ హత్యాదోషంబు వాటిల్లెడిని. నాలవనాఁడౌ గర్భంబువల్ల నుద యించువాఁడు పుత్త్రుండయ్యు నల్పాయువయ్యెడిని. పిదపఁ బదా ఱవనాఁటిలోపల బేసిదినాలనైన స్త్రీసంతతియు సరిదినాలంబురుష సంతానమును గలుగనయ్యెడు. అది చంద్రబలానుసారముగను గానయ్యెడు. పగటివేళను మూలమఘారేవతీ పర్వంబులందును బొందఁతగదు. గర్భోత్పత్తియాతఱిఁ గోపంబూన కానందంబుఁ గన్నదాన మహాఫలంబుపక్కెడు'' ననుమొదలగు ధర్మమర్మంబు లొప్పు స్వాచారంబును బరాశరుం డయ్యెడనుపదేశించె. తదా చరణంబువల్ల నింకదైన్యంబేటిది? శిష్టాచార సంపన్నుల యిండులందు సిరియు వేల్పుగిడ్డియుం దిరంబుగనుందురు. అట్టి ద్విజుఁడు

పుత్త్రపౌత్త్రాభివృద్ధితో నూఱేండ్లు మనుననుట కబ్బురమే? దాన జ్ఞానివై సర్వలోకైక వంద్యుండు గానయ్యెదు. బ్రాహ్మణోత్తమా! వెఱవనేమిటికయ్యా? నీవు నిట్లాచరింతేని యారోగ్యత గందు'వని గురుండువల్క నవ్విప్రుండు సాంజలియై పల్కె:

తే. పుణ్యమూర్తివి గురుమూర్తి ♦ భూతలమున
నవతరించితివైతి భ ♦ క్తాంధకార
భానుమూర్తివి కర్మవి ♦ జ్ఞానదర్శ
నాత్తకీర్తి! కృపాపూర్తి! ♦ యంజలియిదె!

అని సాష్టాంగప్రణామంబు సేసిన త్యక్షవరాన్నుండవ్విప్రు శ్రద్ధాభక్తులకు సంతుష్టిఁగొన్న శ్రీగురుండిట్లనిసున్నపల్కె:

'తే. ఇఁక సదాచారవర్తివై ♦ సుఖముఁగనుము
ధరదయాసత్యశౌచము ♦ ల్ధర్మనిరతి
నెల్ల గోబ్రాహ్మణహితంబు ♦ నెసఁగుదాన
సర్వజనముల తృప్తి ♦ యుర్వినగుత॥'

అటపిదిరిత్తవోవునే? నామధారకా! అట్లు శ్రీగురువర చారిత్రం బెట్టిమూఢునైన జ్ఞానిం జేయఁజాలెడిఁగాదే'యనిసిద్ధుండువల్కె.

'తే. నిర్మలామృత రుచిర పా ♦ నీయశాల
'కర్మకాండాఖ్య' మీకథ ♦ ఘనతరంబు
సకల పురుషార్థదంబిద్ది ♦ యతి సులభము
పురుషోత్తమ సంప్రీతిఁ ♦ బొల్చుఁగాత॥'

శా. జ్ఞానంబబ్బు సరస్వతీ కథితము ♦ శుద్ధగ్రంథము న్వ్యాసుదే
వాఖ్యందు ల్గురు సంహితాఖ్యమును గీ ♦ ర్వాణంబునం బల్క బ్రి
హ్మానంద ప్రతిపాద్యమయ్యె నిటులే ♦ నాంధ్రీకరింపన్, గురు
ధ్యానాప్తింబురుషోత్తమ ప్రియముగా ♦ స్వారంబు చేకూరఁగాన్॥

శ్రీపాదులు, శ్రీదత్త శ్రీ। పాద నృసింహాఖ్య
లనిలఁ ♦ బరఁగి త్రిమూర్తుల్, ప్రోది
యొనర్చిన కథ లగు। నాదెల్లకులీన
దక్షి ♦ ణామూర్తి కృతిన్॥

శ్రీ మేధాదక్షిణామూర్తయే నమః.

శ్రీ గురుదత్త సరస్వతీయము.

కం. గురులకుఁ బురుషోత్తములకు
సరస్వతికి వాసుదేవ ♦ సంయమికి శ్రీ
గురుదత్త శ్రీ పాదులు
నరసింహ యతులకు దక్షి ♦ ణామూర్తి నతుల్॥

భక్తికాండము — ౧దశము.

శ్రీగురు సంహితావధరణంబునఁ గర్మమర్మంబులెల్ల నెఱింగిన నామధారకుండు సిద్ధాంఘ్రి నీరజంబులకు మ్రొక్కి వినయావనత వదనుండై యిట్లు విన్నవించెః 'మహాత్మా! మీరో గురుకథా సుధానిధులరు. నేనో మీవాగమృతమెంత యాస్వాదించినం దనివి సనక యున్నవాఁడను. ఉత్తరకథా శ్రవణంబునంగాని యస్మచ్చిత్తంబునందలి తత్తఱపా టత్తమిల్లదు,' నావుడు నాసాధక బోధకోత్తముండిట్లు నుడువందొడంగెః 'ఛాత్ర చూడామణీ! నీకుతూహలంబు నాకెంతయు సంతోషదాయకంబు. రసవంతం బగు గురుగాథ నీమూలానఁగదా నేనిప్పుడు స్మృతికిఁదెచ్చుకోఁ గలుగుచున్నది. మేలు మేలు. తదనంతర చరిత్రకథ వక్కాణింతు వినుము.

గంధర్వనగరంబునకు గురుభక్తియుక్తులౌ సంపన్నులు పెక్కండ్రు వచ్చుచుండెడివారు. వారు శ్రీగురు భిక్షసేసి తత్ప్రీత్యర్థమట బ్రాహ్మణ సమారాధనంబు లొనర్చుచుండెడువారు. ఇట్లుండ నొక్కట నచ్చోటికిఁ గాశ్యపాన్వయ సంభవుండు భాస్కరాహ్వయుండొక దీనభక్తుండేగుదెంచెను. అతండు ముప్పూటికి సరి

పప్పుతండులాదికమ్ముల మూటఁగట్టుకొనివచ్చి గురుపాదంబులకు మ్రొక్కెను. అతం డటఁజేరిననాఁ డొరులొనర్చు సమారాధనమున కాహూతుఁడై తాఁదెచ్చుకొన్న సామగ్రి తన్మఠంబునం దాఁకమూలను దాఁచి భోజనానికిఁబోయెను. అభ్యవహారానంతరమున సాయంసమయమునఁ గృతాహ్నికుండయి యాట విశ్రమించె. అట్లీ యనుదినము నెవ్వరో పిలుచుచుండుటయు నీతఁ డటకేగి భుజించివచ్చుచుండుటయు జరుగుచుండెను. ఇవ్విధంబున మూఁడుమాసాలు గడచెను. ఈతని తెఱంగెల్లఁ జూచినయచ్చోటి విప్రులిట్లనఁజొచ్చిరి: ఏమయ్యా, బాఁపఁడా! నీవువచ్చిన దెందులకు? చేయుచున్న దేమి? నీభిక్షకింక ముహూర్తము కుదరలేదు గాఁబోలును. ఏమైన నేమిలే. వచ్చినప్పటికంటె నిత్య మిష్టాన్నభోజనాల వల్ల నిప్పుడు బలిసియున్నావు. ఇంటికంటె గుడి పదిలమనుకొన్నావు కాఁబోలు. నీమొగానికి సిగ్గైన లేదఁటయ్యా' యనియెందఱెన్ని విధాల నపహాస్యములుసేసినను భావమా భాస్కరశర్మ తనను గాదన్నట్లు మిన్నకుండి యట్లే కాలక్షేపము సేయుచుండెను. పలువురాతని ననుచుండ నొక్కట స్వాములవారి చెవులం బడె. వారది సైఁపక భాస్కరయ్యను దయతో దగ్గరకుఁ బిలిచి 'నీవు తపిక్కుఁడనే స్వయంపాక మొనర్చి మాకు భిక్షసేయు'మనిరి. అతఁడు 'బహుసాఁ జిత్త'మని మఱునట పలుపాతలేది దధిఘృత శాకాదికంబుల నమర్చుకొని స్నాతుండై తాఁదెచ్చుకొన్న తండులాదికంబులతోఁ బాకంబును బొనరించుచుండెను.

అట్టియెడ వేఱొక భక్తుఁడేగుదెంచి 'తానానాఁడు గురారాధనం బొనర్పవలెనని జొన్నన్నము మున్నుగాఁగల వన్నిన్నియో సిద్ధపఱిచితిననుచు నాహ్వానింపవచ్చె. గురువులానాఁడు భాస్కరభిక్షఁ గొందుమనియు మఱునాఁడ దదారాధనంబు సేసికొమ్మనియుఁ బ్రత్యాఖ్యానంబొనర్చిరి. అది విని యాతఁడిట్లనఁ జొచ్చె: 'అయ్యో! యిపుడీ దరిద్రుఁ డెక్కడినుండి దాపరించె. నేఁ

డెవ్వరికిని మెదుకు దొరకదు కాఁబోలు. ఎవరి కొంపలకు వారు పోవలసినదే' యనుకొనుచు వెనుదిరుగ గురుండది విని యాతనికి నటఁగల వారందఱకుంగూడ నిట్లు సెప్పె: 'మీరెవ్వరుం బోఁగూడదు. మీరెల్లరు సపుత్త్ర కళత్ర మిత్త్రంబుగ నేఁడీ మఠంబునన భుజింపవలయు. స్నానాలు చేసిరం'డనిరి. వారొండొరుల మోములు చూచుకొని నవ్వుచు 'ఈదరిద్రుఁడు తెచ్చిన సోలెడు బియ్యపు మూట యెఱుఁగనివారెవరు? ఇందఱకు మఠమున సామగ్రి యెక్కడిది?' దనుకొనుచుంబోయిరి. అంత నారసింహ యతీంద్రు లా భాస్కర శర్మను బిలిచి 'త్వరగాఁ గానిమ్ము పలును రాఁగల' రనియె. ఆతండు 'నిదిగో యాచున్న'దని మఱొక పొయికూడ రాజఁజేసి గడియలో వంటకంబులు సిద్ధపఱచి గురుస్వాములకు మనవి చేసెను. స్వామి గంగాతీరంబునం గల బ్రాహ్మణులందఱ నాహ్వానింపుమనియెను. భాస్కరుఁడు నదరక గురువులపైనే భారంబిడి పోయి వారికిట్లనియె: 'అయ్యా! వంటలైనవి. మడులు కట్టుకొని రమ్మని గురువులాజ్ఞయిచ్చినా'రన విని వారు పకపకనవ్వి 'ఓయీ! నీవు పెట్టుటయు మేము తినుటయు నైనట్లే. ఏరాత్రివేళకో యింటిపట్టులనే కలిగిన మాత్రములో భుజింతుములే. గురువు గారికైనఁ గడుపునిండ నీవు పెట్టఁగలిగిన నంతయే చాలుఁ బొ'మ్మనిరి. భాస్కరయ్య తిరిగివచ్చి యయ్యగారితో వారురామని తన్ను పహాసించినట్టి తెఱంగు నెఱింగించె. గురుండు బ్రాహ్మణ సహ భోజనమే కావలయుఁగాని తానొక్కఁడ భిక్ష సేయ నొల్లననియె. శ్రీగురుం డవతారమూర్తి యగుటఁ దానేమున్న నది నగ్గించికొఁ జాలెడినను మనోనిరూఢి గలిగిన యాబోఁడుండిట్లను: 'స్వామీ! నన్నేమి చేయుమందురు? నేను మీయాన శిరమునఁ దాల్చి యెంత బలవంతానఁ బిలిచినను రాకనన్నుఁ బరిహాసించుచు నున్నారా'మె' ననిపల్కె. అప్పుడు వారు మఱొక శిష్యుని ద్రుతగతింజని వారి నెల్లర వెంటఁగొనిరమ్మని యానపెట్టిరి. ఆతండు పరుగునఁ బోయి గుర్వాజ్ఞ ప్రకారం బెల్లరకుం జాటినమీఁదట వారు సంప్రదించి

కాని యయ్యది యనుల్లంఘ్యంబుగా నెంచి కృతస్నానులై మఠం బునకుం జేరిరి. గురుస్వాములు వచ్చినవారికిట్లనిరి: 'బ్రాహ్మణోత్తములారా! తలకొక నాల్గు విస్తళ్లు కుట్టుకొనుండి. మీ మీ పెండ్లాల బిడ్డలం దీసికొని రావలయు. నేఁడిక్కడనే నాల్గువేల మందికి సమారాధనము జరుగవలెనని భాస్కరమూర్తి దెసఁజూచి 'ఏమోయీ! చూచెదవేమి? వీరినందఱం బ్రత్యర్థాన పూర్వకముగా నాహ్వానింపు' మనెను. అతండును వెంటనే లేచి చేతులు మోడించి వారందఱి సకుటుంబ బంధుమిత్రముగాఁ దాఁజేయఁ బోవు నారాధనమునకు దయచేసి తన్నుం గృతార్థుం జేయుండని యభ్యర్థించెను. అతనినోట నామాటలు రాఁగనే చిన్న చిన్న వాండ్రందుఁ గొందఱు నవ్వి, 'ఓయి వెఱ్ఱిబాఁపనయ్యా! సిగ్గులేక తగుదునని నీవును బిలువ వచ్చితివేఁటయ్యా! నీచేసిన ప్రయత్న మందఱకుఁ దలకొక మెదుకుచొప్పునైన సరిపోవునా?' యనుచు గేలిసేయఁదొడఁగిరి. అందుం బెద్దలౌవారు వారల వారించి 'తప్పు. నిందావాక్యములు మానుఁడు. అతని దోషమేమియు లేదు. మన గురువుల యాజ్ఞచొప్పునే మెలఁగువాఁ'డని మందలించి భోజనార్థము భాజనంబు లమర్చికొనుచుండిరి. దీన భాస్కరుఁడు భక్త్యధీనుఁడై త్రిమూర్తి భావంబున శ్రీగురుపాదధ్యానావాహనాద్యుపచారంబులు నెఱపి నీరాజనంబిడిన వెనుక గుర్వాజ్ఞను బంతులు తీరిచి విస్తళ్ళు వేసెను. అంత వారి సెలవు చొప్పున వండిన పదార్థములను దెచ్చి గురుపాద సవిధంబున నునిచె. వారిచ్చిన వస్త్రంబు నావంటకంబులపైఁ గప్పెను. అపుడు వారభిమంత్రించిన కమండలూదకంబు వస్త్రానిపైఁ బ్రోక్షించి భాస్కరుదెసంజూచి పాత్రాంతరంబులతో నందులోనుండి పదార్థములు సేకరించి వడ్డన సేయుమని యానవెట్టిరి. అతఁడట్టులఁ జేయఁదొడఁగె. ఇతరులును గుర్వాదేశంబునఁ బళ్లెములతో మరల మరలఁ గొనిపోయి వడ్డించుచుండిరి. శాకసూపాన్నాదికంబులు తీసినకొలఁది వచ్చుచునే యుండెను. ఆజ్యమన్ని జారీలు నింపినను దఱుఁగకుండెను.

ఆయచ్చెరుపాటున నెల్లరు విస్మితులైరి. స్వాములవారి విస్తరి మొదలుగా నన్నియుం బరివిష్టములయ్యె. ముందుగ గురువులుం బిదప నెల్లరు నాపోశనములఁ గొనిరి. భోజనాలు ప్రారంభమాయెను. భాస్కరకర్మ నేయివడ్డించుచు నెమ్మదిగాఁ గూర్చుండి కావలసినవి యడిగి యథేష్టముగా భుజింపుఁడని యందఱకుం జేరు పేరువరుసను జెప్పుచుండెను.

సీ. పప్పుకూరను ముందు ♦ భక్షింపమొదలిడి
 ఘృతపుధారలిగ నేయి ♦ జుట్టువారు
 నూపాన్నము ల్సేర్చి ♦ స్తూపంబుగాఁ జేసి
 చేరలార ఘృతంబుఁ ♦ గోరువారు
 శాకంబు లెల్లను ♦ బాకానఁ బడెనంచుఁ
 గొనరుచు వేయించు ♦ కొనెడివారు
 దప్పళం బీఁకుచి ♦ నెప్పుడుఁ గనలేదు
 క్షేమని లొట్టలు ♦ వేయువారు॥
తే. భక్ష్య పరమాన్నములఁ దృప్తి ♦ బడెడువారు
 దధినిగల కమ్మఁదనమునఁ ♦ దనియువారు
 హరహర మహాదేవ ♦ యనెడువారు
 కూడి విప్రులు గోవింద ♦ కొట్టినారు॥

వారెల్లరకుం దాంబూలా లిప్పించిన వెనుక రెండవ బంతికి వచ్చినవారి నవ్వారి యిల్లాండ్రకుం బిల్లలకుం గొల్లగాఁ బెట్టి యంపిరి. పిదప శూద్ర సమారాధనంబును జరిగెను. గురుండంత వారసి యంత్యజాలంగూడ నాలుబిడ్డలతోడ రావించి కడుపారఁ గుడిపించి యంచె. కడపట నెవ్వరు నా కొన్నవారు లేరుగదా యని యారయు మనఁ దానట్లు కావించి యట్టివారెవ్వరును లేరని తెలిసిన వెనుక గుర్వాజ్ఞఁగొని భాస్కరార్యుండు గురుప్రసాద స్వీకరణంబునం గృతార్థతఁ గనియెను. అపుడాతండు పరికించితాఁ దొల్లిటఁ బక్వంబొనర్చినంత మిగిలియున్నది యని స్వాములవారితో మనవిసేయుడు వారద్దానిని జలచరాదికంబుల కిడుమనిరి.

అట్లానాఁడు సర్వభూత తృప్తియయ్యెను. కొలఁది యన్నముతోనే వేలకొలఁది జనంబులకైన యానాఁటి భూరిసమారాధనంబువల్లనెల్లరకు నల్లగురు మహత్త్వంబు సువ్యక్తంబయ్యెను.

సీ. ఎవ్వాని దయమీఱ ♦ నెట్టిరోగములైనఁ
బాసి యారోగ్యంబుఁ ♦ బడయఁజేయు
నెవ్వాని వీక్షణా ♦ మృతసేక మదిగత
ప్రాణులౌ మర్త్యుల ♦ బ్రదుకఁజేయు
నెవ్వాని సత్కృప ♦ హీనుఁడేనియు సాంగ
వేదపాఠముసల్పు ♦ విప్రుఁజేయు
నెవ్వాని ప్రేమయే ♦ యెల్ల తీర్థంబుల
గట్టుల క్షణములో ♦ జుట్టఁజేయు॥
తే. నెవఁడు కవనాన వంధ్యామ ♦ హిషి సదుగ్ధ
యెవఁడు విశ్వరూపంబుఁ జూ ♦ పించఁజాలు
నట్టి గురువరు సాటిగా ♦ రెట్టి సురలు
తరమె యెన్నంగ మానవునే ♦ తన్మహిమము॥

మ. ఎదలో నమ్మినవారిఁ బ్రోచెడిఁగదా ♦ యీశుండు దుర్వాసుఁడా
పదఁగా నన్నిసిడాయ శిష్యయుతుఁడై ♦ పార్థాశ్రమంబోజ, ద్రౌ
పది కృష్ణుం దలపోసె నాతఁడు కృపా ♦ వారాశియై తెంచి, య
న్నదుఁడయ్యెన్నవఁగానన య్యెనిటవి ♦ న్నాణంబు విన్నాణిలోన్॥

ఇన్నారసింహుం డన్నపూర్ణసుంద" కిన్న గేశాఖ్యుండ కాని నరమాత్రుండు గాఁడని కన్నవారు విన్నవారు నెన్నఁదొడఁగిరి. గురుండంత భాస్కరశర్మకు వరప్రదానంబుఁ జేసి వీడ్కొల్పెను. నాఁటినుండి శ్రీగురుప్రభావంబు దేశదేశంబులకుఁ బ్రాఁకినకొలఁది వేనవేలుగ లోకులెల్ల రాఁగ గురునాథు పాదారవిందంబుల మిళిందంబులై చేరుచుండిరి.

‘నామధారకా! గురుకృపా ప్రసారంబు తత్తచ్ఛాత్రి భక్తిప్రచారానుసారంబై యుండెడి దని తెలియు’మని సిద్ధుండు పలికెను.

భక్తికాండము — ౨దశము.

సిద్ధుండు నామధారకున కవ్వలికథ వినుచువాఁడై యిట్లు ప్రశ్నించె: ఓయీ ! యిపుడు నీకు మఱొక వింతగాథఁ జెప్పుచున్నాఁడ. ఆలకింపుము. శ్రీగురు కరుణా ప్రసారంబువల్ల నఱువదేండ్ల గొడ్రాలి కిరువురుసుతు లుదయించిరన్న నద్భుతంబు కాదే?

అయ్యెడ నాపస్తంబ శాఖీయులందలి కాశ్యప గోత్రజుండు సోమనాథాభిధానుం డొక్క విప్రోత్తముండుండెను. అతండెల్లెడ శ్రుతిస్మృతివిహిత కర్మాచరణైక తత్పరుండై యుండెడివాఁడు. తత్సహ ధర్మచారిణి గుణగణకదంబ గంగాంబ. ఆమెకు షష్టిపూర్తి యయ్యెను. సంతు లేదు. వారికాఁపురము గంధర్వ నగరము. ఆయమ యన్వహము శ్రీగురు దర్శనార్థమేగి తత్పాదార్చనంబుఁ గావించి నీరాజనంబిడి సాష్టాంగ ప్రణామంబు సేసి యింటికి మరలు చుండెడిది. ఇట్లేండ్లు కాలఁదిగఁ దదేకదీక్షతో నడచిన వెనుక నొక నాఁడు స్వామివారు మందహాసముతో నాపతివ్రతామణి నిట్లనిరి: 'అమ్మా! యిన్నాళ్ళనుండి సేవించుచున్నదానవు. నీయభీష్టం బేమో తెలుపవైతివే? ఇపుడైనఁ జెప్పుదేని గౌరీనాథ కృపవల్ల నీకోరినట్లు కానయ్యెడు' ననుచు గురుండను ప్రసాద వాక్యంబుల న్విని యెంతయు నలరిన యా సాధ్వీమణి దోసిలి యొగ్గి కన్నీరు గార్చుచు నిట్టుల విన్నవింపఁ దొడఁగె:

'ఉ. పుత్త్రులఁ గాంచనింపగును ♦ బుత్త్రులపల్కులు వీనువిందియుం।
బుత్త్రులనెత్తినౌ సుకము ♦ పుత్త్రులముద్దు రుచించు నోటికిం।
బుత్త్రులవల్ల సౌఖ్యమిలఁ ♦ బుత్త్రులవల్లఁ బరానుభూతియౌఁ।
బుత్త్రులఁగన్న మెప్పగును ♦ బుత్త్రులు లేమి నిదెప్పురంబగున్॥'

'స్వామీ! పుత్త్రులు లేనివారికి గతులే లేవయ్యా. వంధ్యాత్వ మహాదోషం బొదవిన పాపిష్ఠురాల నని లోకులు నన్నవగించుచున్నారు. ఏమైనను గడుపునఁ గాయకాయని దానిజన్మము వ్యర్థమే. పితరులును దమకాలమున నేలలనామణినైన నొక్క తనయునిఁ గనినఁ దమకుఁ దిలోదకాలు దొరకునని వేచియుండు

రాదు. పుత్త్రహీన మైనది గహనముగాని గృహముగాదు. చంకను బిడ్డనెత్తుకొను భాగ్యశాలినిం జూడ ముచ్చటగా నుండును. నేనందులకు నోఁచనైతిఁగా! ఎత్తునం బొత్తునం బెంచుకొందమన్న నాకుఁ బుత్త్రిలా? పుత్త్రికలా? షష్టిపూర్తికూడనాయె. ఇహలోక సుఖాలు లేని వ్యర్థపు బ్రతుకు బ్రతికితిని. 'అపుత్త్రస్య గతిర్నాస్తి' యన్నారు. దానఁ బున్నామ నరకంబునం బడిపోవలసినదే కాన నాముష్మికంబును సున్నయాయె. మాపితరులకు దీప వధఃపతనమును దప్పదాయెను. ఏమి సేయుదును? అయినదయినది. ముందు జన్మమున నైన నొక్కతొడిమ నాకడుపునఁ బడునట్లు వరదానంబు సేయుం డంతియే చాలు'నని గురుపాదంబులం బడియెను.

అంత నా కృపాళుండు నవ్వుచు నిట్లువల్కె: 'ఓసీ పిచ్చితల్లీ! ఏమి కోరికను గోరితివమ్మా! ఎప్పుడో రాఁబోవు జన్మపుముచ్చట యిప్పుడెందులకు? అప్పుడు నాయీవరమే ఫలించి యయ్యెనని నీకెట్లు తెలియఁగలదు? నీవల్ల నిత్యనీరాజనం బందుట నా డెందం బమందానందంబు నొందియున్నది. కాన నీకోరిన దిప్పుడె యౌనట్లు వరం బిచ్చుచున్నాను. మఱియుఁ బుత్త్రుఁడే కా దనతి కాలముననే పుత్త్రీపుత్త్రు లుభయులు శుభయుతు లుదయింతురుగావుత' మని దీవించెను. అపుడా సతీమణి కొంగున ముడివేసికొని బద్ధాంజలియై యిట్లను: 'మహాత్మా! కోపింపకుండు.

కం. ఎట్లానో మీవరంబిది।
చెట్లకు గట్టులకు మ్రొక్కి ♦ చెందని భాగ్యం।
బిట్లీర లన్నమాత్రన।
ముట్లుడిగిన యిట్టి నాకుఁ ♦ బోలునె కలుగన్ ?

బిడ్డలకొఱకయి యేనుమెట్టనిగట్టును మునుంగనితీర్థంబును లేవయ్యా. లోకు లశ్వత్థ ప్రదక్షిణాలు సేసిన గర్భంబు ధరింపఁ గల్గుదుమన నదివిశ్వసించి యగపడ్డ రావిమొక్కలకెల్ల నిండనుక

మొక్కి మొక్కి వేసరితిని. ఇఁక నిరాశ చేసికొని రాఁగలభవంబున నైన సుఖానుభవంబుఁ గలిగింప దిక్కు మీరనినమ్మి యిక్కరణిని సేవించుచున్నదానను. ఇట్టినాకీముదిమిని వేఁకటితన మెట్టబ్బెడినో యని యబ్బురపాటు నొదవుచున్నది. మఱి సాక్షాన్నరసింహ మూర్తులరా మీవాకెట్టుల నసత్యంబు గాఁగల్గునాయని యేలిన వారి నిబ్బరికంబున నిబ్బరంబును బ్రబ్బియుండకపోలేదు. మీరు తలఁచినదుర్ఘటంబుండదన్న నిరూఢివల్లనే యిట్లు ముడివేసికొంటిని. సరికాని నాయీసందియము మాత్రము తీర్పఁగోరుదాన. నేను భావిజన్మంబునఁ బుత్త్రలాభం బపేక్షింప నిర్వాదప్రసాదింతు మందురేమిటికి? మఱి యిన్నాళ్లనుండి కాళ్లునొవ్వలుపెట్టఁగా మార్గశ్రమము కోలఁది సేఁజేసిన యశ్వత్థప్రదక్షిణాలవల్లనైన ప్రయోజనమే' మని యడిగెను. శ్రీగురుండందులకు నగి యాయమకిట్లు బోధించెడి: 'సువ్రతా! నీకావించిన యశ్వత్థసేవవల్లనే మహత్తర సుకృతంబు గణించినదానవు. అట్టి నీవిపుడు దద్దానిని నిందించి తత్ఫలంబెల్లఁ గోల్పోవకుము. నీకుఁ గొడుకుం గూఁతురు నుదయించెదరు లెమ్ము. అట్లగుంగదాయని ప్రదక్షిణాలు మాత్రము మానకుము. నామాటవిని యింతటినుండి నాతోఁబాటుగ నీభీమామరజాసంగమస్థితాశ్వత్థావనీరుహంబునకు నన్వహంబు నర్చనంబుఁగావించుచుండుము. తన్మాహాత్మ్యంబు పురాణప్రథితంబు. నేనందెప్పుడు నుండును. కావుననే యశ్వత్థనారాయణమూర్తి యని లోకప్రసిద్ధి' యను గురూక్తులాలకించు నాయిల్లాలిట్లడిగెను: 'మహానుభావా! దేవరవారి దయవల్లఁ దన్మాహాత్మ్యం బింకఁ దెలిసికొని దృఢమతితో నట్టులనె భజించుచుండుదాన. సెలవిం'డనియె. వెండియు గురుండిట్లుద్బోధింపఁ గడంగెను: 'ఇంతీ! శాంతముగా నాలకింతేనిఁ జెప్పెదవినుము. అశ్వత్థంబున సర్వదేవతా నిలయంబు సుమ్ము. తన్మాహాత్మ్యంబు నారదోక్తంబైన తెలుంగున బ్రహ్మాండపురాణంబునం గలదు. భువనత్రయ సంచారియౌ నారదుండొక్కెడ ఋష్యాశ్రమంబునకేగెను. అచ్చోటివారెల్ల రమ్మౌని

శేఖరునకుఁ బాదార్ఘ్యము లర్పించి యాతని నశ్వత్థమహాత్మ్యం బెఱిం గింపుమని కోరిరి. విధాతృపుత్త్రుం డవ్వారి కివ్విధంబునఁ జెప్పం దొడంగెః "ఓసనకాది ఋషిప్రవరులారా! నేనిప్పుడు సత్యలోకంబు నుండి రాక, అచ్చోట నీముచ్చటయే వచ్చెను. అశ్వత్థమే నారా యణ స్వరూపమందు రహస్యము మహాత్మ్యం బెట్టిదని యడుగఁ బర మేష్ఠి యిట్లుపన్యసించెః తన్మూలంబునం దేనును మధ్యమున మాధవుండు నగ్రంబున నుగ్రుండు నుండుట "మూలతో బ్రహ్మ రూపాయ । మధ్యతో విష్ణురూపిణే । అగ్రతశ్శివరూపాయ । వృక్ష రాజాయ తేనమః" యని యద్దాని నారాధింపఁగాఁ ద్రిమూర్తి పూజాఫలంబు దక్కెడిని. మఱియుఁ దద్దక్షిణ పశ్చిమోత్తరశాఖ లందు మామావిహారంబు లూహించునది. తూర్పువైపునున్న శాఖమూలం దింద్రాదులుండ్రు. వసు రుద్రాదిత్యాదులకు నది యిక్క. తన్మూలాంకురాదికంబులందయ్యై మహర్షులును గోబ్రా హ్మణ ప్రముఖులును జతుర్వేదంబులు నెల్లయజ్ఞంబులు నున్నట్టు తెన్నవలయు. అఖిల సరిద్వరంబులు నాసాగరస్థలంబును బూర్వ శాఖాశ్రితంబులుగాఁ బరిగణించునది. మూలంబం దకారమును స్కంధంబున నుకారము ఫలాదికంబుల మకారంబునైన ప్రణవాకా రం బయ్యదియని భావించునది. అవ్విటపి శ్రేష్ఠపు మాహాత్మ్యం బభివర్ణింప నేరికిఁ దరమౌను? ఈదృశాభీష్టప్రదాయకం బింకొ కకటి వేరొకటిఁ గానరాదని బమ్మవల్కనదెల్లఁ దన్మానస పుత్త్రుం డచ్చోటి ఋషుల కెఱింగింప వారాతని నిట్లుపృచ్ఛసేసిరి. "సర్వవేదీ! తత్సేవావిధానంబు మున్ను ధర్మప్రోక్తంబయ్యెనను బ్రహ్మర్షులరా! మీవల్ల మరల వినఁగోరువార' మనవుడు సన్నార దుం డింకనిట్లు బోధింపఁజొచ్చెను: "విమలులారా! కమలసంభ వోక్తం బెట్టులట్టులవధింతు. సావధానుల రగుఁడు. అశ్వత్థప్రదక్షి ణాలు చైత్రాషాఢపుష్య మాసంబులందును గురుశుక్రమూఢము లందును క్షీణచంద్రుండౌ నెడలందు నారంభింపఁ దలంపఁగూడదు. తారాచంద్రబలాది యుక్తంబగు శుభముహూర్తంబున స్నానాది

కృత్యంబులవల్ల శుచియై యుపవసించి మఱి ప్రారంభింపవలయును. ఆదిసోమశుక్ర వారంబులను సంక్రమణ వేళలను బర్వదినంబులను వ్యతీపాద్వైధృతి యోగంబులందును శూన్యతిథుల రాత్రివేళల మేఘచ్ఛన్నాహ్నంబుల నపరాహ్ణంబుల రావి నెవ్వారు సేవింపఁ బోవఁదగదు. ఆరాధకులు సాధకులు ముందుగ నాత్మస్తుతి పర నిందలను వితండవాదంబులను నుడుగవలయు. ద్యూతకర్మంబు ననృతవాక్యంబులు మానవలయు. అంతం బ్రవాహోదకంబున సచేలస్నానంబు సేసి ధౌతవస్త్రంబుఁ దాల్చి గణనాథు నర్చించిన పిదప గంగాయమునా జలకలశంబు లుంచి యభ్యర్చించి పుణ్యాహంబు పల్కి తా నద్దికోరు నద్దానినే సంకల్పించి యశ్వత్థంబును గలశోదకంబులతో భక్తిమై సప్తవారాభిషేచనంబుఁ గావించునది. వెండియుఁ బునస్స్నానంబు సేసి దేవమయంబౌ నావిటపిశ్రేష్ఠంబును బుంసూక్తవిధానంబున షోడశోపచార విధులతో నారాధించునది.

చ. కరముల శంఖచక్రములు ♦ శార్ఙ్గకబాణకృపాణఖేటముల్
వరద భయాపహంబులుగ ♦ బాహువులెన్మిదిగల్గు రూపమై
సురుచిర పీతవస్త్రమున ♦ శోభిలు నవ్యయ నవ్యదివ్య సుం
దరుఁ బురుషోత్తమున్సిరిని ♦ దాల్చినవాని నదం దలంపుఁడీ॥

ఇట్లు త్రికరణశుద్ధిగా నెంచి ధ్యానించుచు సహస్రనామోచ్చారణం బొనరించుచుంగాని మౌనంబున నేనిఁ బూర్ణకుంభయుతయై గర్భవతియై మందగతితోడ నాదిమధ్యావసాన నమః ప్రయుక్త ప్రదక్షిణంబు లశ్వత్థంబున కొనరించుట శ్రేయోదాయకమగును. అట్టి ప్రదక్షిణాలం దడుగడుగునకు యజ్ఞఫలంబు దక్కుచుండును. ఏరావిచెట్టునకైన ద్విలక్ష ప్రదక్షిణంబు లొనర్చిన బ్రహ్మహత్యా దోషంబైన నాశంబొందెడిని. ఇఁక నీత్రిమూర్త్యాశ్వత్థసేవనంబో గురుతల్పాద్యఖిలాఘౌఘతూల దావానలంబై జన్మవ్యాధి జరామృత్యు భయాక్రాంత సంసార పారావార తారకంబై ధర్మార్థకామమోక్ష సాధకం బౌనుట కబ్బురంబే?

పుత్రకామయుక్తి మనోవాక్కాయ కర్మంబుల నందే లక్ష్యంబిడి దీక్షం బ్రదక్షిణాలు సేసినఁ దక్షిణం బక్షీణ ఫలాప్తిఁ గందుర్. శనివారము నాఁ డశ్వత్థంబును స్పృశించి మృత్యుంజయ జపంబు సల్పిన నకాల మృత్యు భయంబువాసి పూర్ణాయుస్సంపత్తిం బొందెడిని. ద్వాదశ జన్మంబులందు మందగ్రహ పీడ నశ్వత్థసేవనంబుఁ గావించి "శ్లో. కోణస్థః పింగళో బభ్రుః । కృష్ణో రౌద్రోంతకో యమః। సౌరిశ్శనైశ్చరో మందః । పిప్పలాదేన సంస్తుతః॥" అని ద్వాదశ విశ్వాసంబుతోడ జపంబుసేసినఁ దద్గ్రహబాధ [illegible] యయ్యెడిని. గురువారము నమవసయుం గూడినయెడఁ ద్రిమూర్తివాసాశ్వత్థచ్ఛాయా జలస్నానంబు సేసిననే బ్రహ్మ హత్యాద్యఘ నాశంబయ్యెడిని. అచ్చోట నొక్క వేదవిప్రునికి మృష్టాన్నం బిడిన బ్రాహ్మణకోటి సమారాధన మహాఫలంబు చేకూరెడిని. అట గాయత్రీ మంత్రజపంబునను చతుర్వేద పాఠఫలంబు దక్కును. ఒక్కరావిమొక్కను స్థాపించుట వలనఁ బెంచినవారి పూర్వులు నలువదిరెండు తరాలవారు స్వర్గలోకంబున వసింపఁ గందురు. అట్టి వానిని ద్రుంచుటవల్ల నల్లపితరులతో నారకంబులపాలు గావలసి నదే. తదశ్వత్థంబు దరిం గూరుచుండి యెవ్వండు పంచయజ్ఞానుష్ఠానంబు సేయు నాతం డక్షయ సుకృతంబు నంది సత్వరంబుగఁ బుత్రసంతానంబుఁ గాంచెడిని. ఇంకఁ దన్వీ! తద్వ్రతోద్యాపన క్రమం బెట్లన్నఁ జెప్పెద వినుము: ప్రదక్షిణాలెన్నియైన నందు దశాంశము హోమంబుం దద్దశాంశంబు బ్రాహ్మణ సమారాధనంబుం గర్తవ్యంబు. ఎవ్వారు బ్రహ్మచర్యంబునూని యీవ్రతంబు నెంపుదు రవ్వారు ద్యాపనాంతంబున సౌవర్ణాశ్వత్థంబును సాలంకృత సవత్సక ధేనుశ్రేష్ఠంబును వస్త్రచ్ఛన్న తిలరాశిని భూరిదక్షిణలతో సచ్ఛీలురుం గుటుంబికులు నగు వేదవిప్రులకు దానంబు లొసఁగిన నభీష్టంబు లచిరంబ సంప్రాప్తంబు లయ్యెడి' నని బమ్మ యమ్మునిం దెల్పె నమ్మహాత్మ్యం బెల్ల నారదుం డవ్వారి కవ్వారిగఁ దెల్పెను. అవ్విధంబున నెవ్వం డాచరించు నవ్వాని కెవ్వి కోరిన

నవ్వి చేకుటుం. కావున నో వంధ్యా! అశ్వత్థ మహాత్త్వం బిట్టిదియనఁ దెలిసెఁ గాన నద్దాని నీక నిందింపక నిస్సంశయంబుగా నుక్తరీతి ననుష్ఠింపుము. తత్సంగమస్థి తాశ్వత్థంబు కల్పద్రుమంబు నన్ను న్నిలయంబుగా నెఱిఁగినమ్మి గుఱిఁ జెదర కారాధించితేనిఁ ద్వరలోఁ గొమరుండుం గొమిరెయు నమరుదు' రని గురుండాజ్ఞాపించెను. అందుల కావృద్ధనారి నమస్కార పూర్వకంబుగా నిట్లు బదులు వల్కెః 'స్వామీ! అఱువదేండ్లు నిండినదానను జాతివంధ్యను నేనేడ? నాకింకను బుత్త్రిం డేడ? కానిండు. ప్రత్యక్షంబుగా మీపాదంబులే యుండ నాకింకేయశ్వత్థంబు లేమిటికి? ఉక్తరీతిని భవత్పాదసేవనముఁ గావించినవారి కేరావిచెట్టులేల? ఏమైనఁ గామధేను ప్రాయంబుగా మీమాటలు త్రోసిపుచ్చను. చెచ్చెర నేఁబోయి యచ్చో నిచ్చలునర్చించుచుండుదాన' నని వినివిని షట్కాల తీర్థావగాహంబు సేసి యమ్మానిని శ్రీగురూక్త విధానంబున నశ్వత్థ సంసేవనం బొనర్పం దొడంగెను. అట్లు బత్తిమీఱ నారాధించుచుండ మూఁడవనాఁటి రాత్రివేళ నాయమకు స్వప్నంబున నొక విప్రుండు కానుపించి యభయ హస్తంబిడి

"చ. లలనరో! నీమనంబు సరళంబగుటన్గురుభక్తియుక్తి నీ
తలఁపులగుం గురూత్తముఁ బ్రదక్షిణమార నమస్కరించి ని
ష్ఫలమతిఁ దత్ప్రసాదితల సత్ఫలముల్గొని యారగించినం
గలిగెడు సత్వరంబుగను గాంక్షిత సంతతి చింతవాసెడున్॥"

అని ప్రబోధించి నట్టులు మదికిఁ బొడకట్టె. అంత నా కాంతామణి మానసంబున నెంతయు సంతసంబొదవనువ్విళ్లూరుచు వేఁగువాత లేచి యథావిధి నాకల్పద్రుమంబును మున్ముందు సేవించినవెనుక గంధర్వ పురంబునందు నరహరి గురువర చరణారవింద మరందేందిందిరంబై ప్రాలె. ఆకరుణామయుండుం బ్రసన్నవదనుండై ఫలద్వితయంబు బత్తురాలి చేతనిడి పారణానంతరమున భక్షింప నాజ్ఞాపించె. తన్నారీవతంసంబును యథోక్తంబుగా నెఱపినంత నెల్లరకెంతయు వింతతోఁగ న్నిమ్మూలయాగా నాయమ యవ్వాడ

రజస్వలయై యేనవనాఁడు గర్భంబు ధరింపఁగలిగె. తన్నాథుండు సోమనాథుం డనంత సంతోషాక్రాంత స్వాంతుండై తొలుతఁ బుంసవనాదికంబు సప్తమ మాసంబున సీమంతోన్నయంబు న్మున్నుగాఁగల కర్మంబులెల్ల యథావిధిం బ్రవర్తిల్లఁ జేసెను. వేఁకటియా నావండుముత్తైదువ నిండు వేడుకతో గుర్వాజ్ఞానుసారంబుగా వాయనదానంబులు నాఁడుదలఁ జేయనాయెను.

సీ. వెదకిన నొకనల్ల ♦ వెండ్రుకైనియు లేని
ఇల్లాలు ప్రేఁకటి ♦ యేమిదంచుఁ
బండ్లూడియున్నట్టి ♦ బట్టు తప్పినపుట్టు
గొడ్రాలికా కడుపు ♦ కూడెనంచుఁ
పెద్ద తనాన నీ ♦ పెకు గర్భమెట్లను?
బిల్లకా దడిరేఁదో ♦ బల్లయంచు
సోమయ్య పెండ్లపుఁ ♦ జాలాలి చందము
నిక్కమే యౌనో య ♦ న్మొక్కయంచు॥

తే. ముక్కులను వ్రేళ్లతో బాఁప ♦ నక్కలాడ
శ్రితజన త్రాతనరహరి సేవసేతఁ
బ్రోవఁడె త్రిమూర్తి యతఁడైన ♦ దేవవరదుఁడు
గురుకృపంగానిదే?' యని ♦ కొందఱనిరి॥

మాసపూర్తి యయిన వెనుక నొక శుభముహూర్తంబున నామెకుం గుమార్తె వుట్టె. దైవజ్ఞులు జాతకంబు నూచి 'శుభలక్షణాన్వితయా నాపట్టివల్లఁ గులవృద్ధి గాఁగల'దని తెలిపిరి. సోమనాథశర్మ మనంబునం బొంగి వారికి వస్త్రంబులర్పించి యంపెను. పిదపఁ బురుడు వెళ్లఁగాన నడికట్టు కట్టిన యా ముదుకబాలెంతరాలు బిడ్డనెత్తుకొని యాఁడుబోఁటున వెన్నంటి తోడరాఁగా శ్రీ నృసింహ సరస్వతుల సన్నిధి కరిగి తచ్చరణ సరసిజంబులదరి నాబురుకనిడి సాష్టాంగ దండ ప్రణామంబు సేసెను. స్వామి సాదరంబుగఁ 'బుత్రీవతీ! తె' మ్మనవుడు నా

యమలేచి 'యిది పుత్త్రిక, పుత్త్రుండు కాఁడే' యను న్యాయమం గని నవ్వి 'యింక సందియమేమిటికి? కొడుకనిం గందువులే'మ్మనిరి. ఇట్లనుచు నవ్వరదు లాకసుగందునందుకొని యివ్విధంబున దీవించిరి: 'ఈ నీ బిడ్డ దీర్ఘాయుష్మతియు సౌభాగ్యవతియునై ధర్మరతయు సచ్ఛీలయుఁనా సతీమతల్లియన ధాత్రిం బ్రఖ్యాతివడసి బహుపుత్త్రపౌత్త్ర సంపత్తిమీఱ నభివృద్ధింగాంచెడిని. ఈలోకైక సన్నుత దివ్యచారిత్రను సందర్శింప నొక్క దక్షిణదేశావనీశుండు రానున్నాఁడు. మీకు ద్వారకాడి యల్లుఁడు నిగమాగమాంత విశారదుండును మహైశ్వర్య సంపన్నుండు నయ్యెడిని. మఱి మీకొ తనయుం డెట్టివాఁడు గావలయు? మూర్ఖుఁడైనను శతాయువుగా నుండుటమేలా? లేకల్పాయువైనను విద్వాంసుఁడే కావలెనందువా? చెప్పు' మనంగా నాగంగాంబ 'చదురా చదువరిని గానములపోవుసేవురు తనయులఁ గనువానిం బ్రసాదింపుఁ' డని మ్రొక్క. ఆభక్తచింతామణి యాకాంతామణి కోరినట్ల యౌఁగావుతమని దీవించి వారినంపివైచెను. అంత నొక యేఁడాదిలోఁ దద్గురువర ప్రసాదలబ్ధ తనూజాతుం డుద్భవించె. వాఁడు కాలక్రమంబునఁ బెరిఁగి చతుర్దశ విద్యలం దారితేరి వైదుగురు బిడ్డలతండ్రియై వంశదీపకుండుగాఁ గలిగెను. గంగాసోమనాథ ప్రథమ ప్రసూతియు సరస్వత్యభిధానయై యథాసక్తి శుభోదయంబుఁ గనియె. ఆయమ పెనిమిటి దీక్షితుండై దిగంత విశ్రుత కీర్తియై విలసిల్లెను.

నామధారకా! శ్రీగురుకృప యన్న నెట్టిదో చూచితే! ఎట్టి యసాధ్యంబులు నిట్లు సుసాధ్యంబు లయ్యెడింగాదే! కావున వారియెడ దృఢవిశ్వాసముఁగలిగి భక్తితో సేవింపఁదగినదని సిద్ధుం డుపదేశించెను.

భ క్తి కాం డ ము—3 ద శ ము .

సిద్ధుండు నామధారకున కిట్లనియె: 'ప్రియశిష్య రత్నమా! నీ కిపుడు శ్రీగురుమహాత్త్వ ప్రబోధకంబౌ నపూర్వకథ చెప్పఁ

బోవుచున్నాను. దీనివల్ల నన్నుమానీయు లెందినమోదును జిత్ర ముగాఁ జిగిరింపఁ జేసినచంద మొటుకపడఁగలదు. ఆకర్ణింపుము.

ఒకవాఁడు గంధర్వపురంబునకు యజుశ్శాఖీయుండు గార్గ్యస్యవాయుండు నరహరినామధేయుం డొకకుష్ఠరోగి యేఁగుదెంచి మననరహరుల చరణంబులకెఱఁగి లేచి చేతులు గట్టుకొని వినీతయంబుగా నిట్లుల మనవిసేయఁ జొచ్చెను: ' స్వామీ! మీకీర్తిలతిక దశదిశలకుఁ బ్రాఁకినది. సాక్షాత్పరంజ్యోతి స్వరూపులరయ్యు భక్తులయెడ వాత్సల్యంబుమీఱ ధాత్రిన్నవతరించిన వారలని తెలిసి మిమ్మాశ్రయింప వచ్చితి. అయ్యా! యీనేల మీఁద మంటివల్ల నెంత ప్రయోజనమో నాజన్మమువల్ల నంతటిది గానే యున్నది. కుష్ఠవ్యాధి బాధితుండ నౌట నామోము చూడ నొల్లక యెల్లరు నన్నాడిపోసి కొనుచున్నారు. సార్థక్య యాథార్థ్య యనముఁగావించినవాఁడ నైననంగహీనుండనని యెవ్వరును గిండి కైనను బిలువకున్నారు. అందఱకీహ్యమగు నీబ్రదుకు బ్రదుకుట కంటెఁ జావే మేలనిపించుచున్నది. ఎన్నిజన్మలఁ జేసిన దోసంగులో పేరి నన్నిపుడిట్లు కట్టికుడుపుచున్నవి. ఈనాదుఃఖము దుస్సహము. ఈపాడురోగంబుఁ బాపికొననెన్నోవ్రతము లాచరించితి. ఎన్ని తీర్థాలనో సేవించితి నెందఱు దేవతలకో మ్రొక్కితి. దేనివల్లను రవంతయైన శాంతింపదయ్యె. తుదకు మీయడిక్కని యిక్కడికిఁ జేరితి. మీకటాక్షంబు నాయెడఁ గలుగదేని నాప్రాణా లిక్కడనే విడుతమని నిశ్చయించుకొంటిని. తండ్రీ! యీదీనుని బాలింలింపరే యనుచు మరల సాఁగిలఁబడి కొంతవడికి లేచి 'మహాత్మా! స్వామీ! నాకు భవత్పాద దర్శనంబు లోహస్పర్శ ప్రాయంబు గావలయు ' ననియెను. మన యీభక్తవత్సలుండగు వినిపతి కృపఁగొని యిట్లు సానుగ్రహ వచనంబుల బల్కిరి: ' విప్రా! మున్నునోర్చి పాప లోనర్చితివి గావున నీ కీ కుష్ఠవ్యాధి నౌట నంటినది. అదివోవ నీకొక్క యుపాయం బుఁ జెప్పెదను. దాన నీవు శుద్ధుండవై దివ్యదేహంబు నందఁగల్గుదు ' వనుచుండిరి.

ఇంతలో నెవ్వఁడో ముదిరిన యొండు మేడికఱ్ఱ నొక్కదానిం జేతఁ గొని యక్కడికివచ్చె. యతివరు లాకాష్ఠంబుదెసఁ జూపుచు నాకుష్ఠ ద్విజున కిట్లనిరి: 'ఓయీ! నీకీమేడికఱ్ఱ నిప్పింతును. నీవిది తీసికొనిపోయి నామాటయందు దృఢవిశ్వాసముంచి నేఁజెప్పినట్లు చేయుము. ఇద్దానిని భీమాతటంబున సంగమంబునకుం దూర్పు వైపున మొక్కను నాటినట్లు భూమిలోనాటుము. అంతం గృత స్నానుండవై యశ్వత్థ వృక్షంబునకుఁ బ్రదక్షిణంబుఁ జేసి పునః కృతావగాహుండవై రెండుచేతుల రెండుకుండలు నిండ నుదక బుం గొనివచ్చి ప్రతిష్ఠిత కాష్ఠాభిషేచనంబుఁ గావించుచుండుము. ఇట్లు చేయంజేయ నేనాఁటి కది చిగిరించు నానాఁటికి నీ పాపం బడంగి నీయొడలు బాగౌను. పొమ్మని యానవెట్టిననే యాతండును విశ్వాసంబుతోడ నాకట్టెను దవనెత్తిపైఁబెట్టుకొని పోయి గురుం డెట్లులఁ జేయుమనె నట్టులనే యద్దానికి నిత్యాభిషేచనంబుఁ గావింపఁ దొడంగెను. ఆకుష్ఠద్విజుండు తచ్ఛుష్కకాష్ఠంబు న్నాటి యాలవాలంబుసేసి తదేకదీక్ష న్నీటితో నదినింపుచుంటం గన్న యచ్చోటివారెల్లరు నవ్వి, 'ఓవెఱ్ఱి బాఁపఁడా! నీకు మతిపోయె నేమి? నీవెన్నాళ్లెన్ని నీళ్ళు పోసిన నెండుపుల్ల చిగుర్చునఁటోయీ. చాలుఁజాలు. ఆగురుమూర్తికి నీయెడఁ గృపయే కల్గెనే నిదం తయు నేమిటికి? ఆమహాత్ముఁడు తలఁచిన మాత్రమునఁ గానిదేది? నీకీ జన్మాన నీరోగము కుదురఁదగిన యోగము లేకపోఁ బట్టియే నీమొగాన నీకట్టె పడవేయ నాయనకు బుద్ధిపుట్టెను. పైఁగా నీవిట్టి వృథా ప్రయాసముఁ గూడ నందనేమిటి?' కనుచు నెందఱెం దఱు తనను నిరుత్సాహపఱచి మఱలింపఁ జూచిన నాతఁడు దృఢ విశ్వాసము చెదరనీయక యట్ల యారాధించుచు వారి కిట్లనుచుండె:

తే. భువి మహాత్ములువల్కిన ♦ మోఘముగద।
సత్యసంకల్పగురువాక్క ♦ సత్యమౌనె? !

మృతులఁ దత్కృపనెందఱో ♦ బ్రతికియుండ ।
నెందు కట్టెలు చిగిరించు ♦ టేమివింత ?

శ్రీగురూక్తములయాన శిరమునఁదాల్చి యిటఁ బ్రాణమైన విడుతునుగాని నాపూనిన కర్జంబు మాన' ననుచు పట్టు సాధించుచుండెను. అతని మూఢవిశ్వాసమున కబ్బురపడనివారు లేరైరి. అందుఁ గొందఱువచ్చి గురువులకీవార్త నిట్లు నివేదించిరి: 'స్వామీ! మీరానాఁ డాకుష్ఠపీడితున కాయెండుకట్టె పుల్లను జేతఁబెట్టించి యెందుల కేమిచెప్పితిరో కాని యాకట్టె బాఁపనయ్య యామొక్క పట్టుకొని యీవారముదినాలనుండి యుద్ధరిణెడు నీళ్ళయిన గొంతులోఁ బోసికొనకుండ నదేపనిగా నాపాదుకట్టెకే మొక్కుచుఁగూర్చున్నాఁడు. వృథా దేహాయాస మేమిటికి? మాను'మని యెందఱెన్ని విధాలఁ జెప్పినను వినఁడు. వాని పిచ్చియే వానికానంద మన్నట్లున్నది. పైఁగ నడిగినవారి కెల్లర 'కీకట్టె మొట్టనైననేమి? గురువు లేమి చెప్పిన నట్లు చేయుటయే నావని. వారన్నది వారే నగ్గించి కొందురు లెం' డనుచుఁ దన మనోనిష్ఠ చెదరక యిప్పటికేడు లంకణాలు చేసినాఁ' డని చెప్పిరి.

వారినుడువు లాలించి గురువు లిట్లు పల్కిరి:

తే. ధరను గురువాక్యమాత్రవ ♦ తారకంబు ।
గురులపల్కుల గుఱికల్గఁ ♦ గోరవలయు ।
సందలక్ష్యము లేకున్న ♦ వ్యర్థతఁగను ।
నెవఁడు భావించు నట్లు ఫ ♦ లించునట్లు ॥

ఇందులకు స్కాందోక్త మొకగాథ కలదది నుడివెద వినుండు: ఒక్కెడ శౌనకాదుల సంప్రశ్నంబున రోమహర్షణి గురుభక్తి ప్రకారం బిట్లు తెలిపెను:

తే. గురుఁడు నరుఁడని దోసఁగులఁ ♦ గూడదెన్న ।
బ్రహ్మభావనఁగనఁ బాపు ♦ భవ మతఁడు ।

దేవమంత్ర భిషగ్ద్విజ ♦ తీర్థగురుల ।
యాదృశంబగు భావన ♦ తాదృశాప్తి॥

మఱియును భవాంభోధి నిస్తారకంబులందెల్ల దృఢభక్తియుక్తి గురుసేవనంబ సులభతమంబౌ సాధనంబు. గురుండే పరమేశ్వరుం డని భావించి సేవించువానికి సద్యఃఫలాప్తి యౌననుట కొక్క నిదర్శనంబుఁ జూపెద:

మున్ను పాంచాలదేశంబున సింహకేతు మహీపాలుం డేలుచుండెను. ఆతని తనూభవుండు ధనంజయుండు ధార్మికుండని ప్రఖ్యాతి వడసియుండె. ఒక్కయెడ నారాజపుత్రుండు మృగయావిహారార్థమై పోయిపోయి వన్యమృగానేక సంకులంబౌ నిర్జనారణ్యంబుసొచ్చె. అచ్చోటు నిర్జలంబు నయ్యె. వేటలాటం గొంత వడి కాలంబు మిగులడస్సి యెంతయు దప్పిఁగొనియె. అంత నొక్క బోయవాఁడు తోడివనూప రాకొమరుం డొక్కజలాశయంబుం జేరి దాహశాంతిఁ గావించుకొని తత్పరిసరంబునం గానుపించిన దేవళంబు కడకేగి యటనీడఁ దీర్చికొనుచుండె. అచ్చోఁ జెక్కు లింగంబు లెటఁజూచినం గానుపించె. తదనుచర శబరుం డొండొక్క లింగంబుం జేతఁగొని యయ్యది కడురమణీయముగా నున్నదనియె. రాజపుత్రుం డది కాంచి దానిని ‹ఓరీ! యెన్నోలింగా లుండఁగా నిది నీకెందులకో' కని యడుగఁగా వాఁడు ‹రాజకుమారా! యిది పూజనీయంబగు ప్రశస్తలింగంబుగా నామదికిఁ బొడకట్టినందున దీని గైకొంటి' ననుచు బదులు పలికె. ధనంజయుండును జిఱునవ్వుతో ‹మేలుమేలిది ప్రశస్తమైనది. కావ నట్ల భక్తితో నారాధింపు'మని బోధించె. వాఁడదివిని యాతని కిట్లనియె: ‹అయ్యా! నేనడవిం బడియుండు మూఢుఁడను బోయవాఁడను గదా. లింగార్చనం బెఱుంగను. నాయందుఁ గరుణించి యది యెట్టో విధితంబు సేయరే! మీరే గురువుల' రనవుడు నారాజపుత్రుం డివ్విధంబునఁ గఱవఁ దొడఁగెను: ‹ఓయీ! చెప్పెద వినుము. ఈలింగంబుం గొనిపోయి మీయింట మడిచోట నుంచి యయ్యదియె

శివస్వరూపంబుగా నెంచి శ్రద్ధాభక్తులతో ధర్మపత్నీ సమేతుండవై గంధపుష్పాక్షతాదులం బూజించి ధూపదీపంబు లర్పించునది. మఱియుఁ బ్రతిదినము శ్మశానంబునుండి చితాభస్మంబుం గొని వచ్చి యయ్యదియు సమర్పింపవలయు. పిదప నీవు భుజించునదెల్ల ముందీశ్వరార్పణంబుగా నివేదించిన వెనుకఁ దత్ప్రసాదంబుగా నది దారతో నారగింపవలయు' నని యుద్బోధించెను. అయ్యాటవికుం డును ధనంజయ బోధితార్థంబు మదినిల్పి యట్లు గావించు చుండు నని పనివిని తల్లింగంబు నిజాగారంబునకుఁ గొంపోయి సాక్షాచ్ఛి వుం డట్లు ప్రసన్నుం డయ్యెనని తనవారికిం దెల్పి యుపదిష్ట ప్రక్రియ నద్దాని సమర్చించుచుండె.

ఇట్లుండ నొక్కనాఁ డెన్ని తావులు గాలించినను వానికిఁ జితా భస్మంబు లభింపదయ్యె. వాఁడెంతయు ఖిన్నుండై యిలుసేరి యిల్లాలితో నిట్లనియె. అయ్యో! నేఁడు లింగపూజ కాలేదు. గురువు లుపదేశించిన తెఱఁగుననే పూజింపవలెఁగాని వేఱొక విధమునఁ జేసిన నదివ్యర్థమగును. గురువుల వాక్యముల కడుగుదాఁటినయెడఁ బాపంబును నరకంబును దారిద్ర్యంబును సంప్రాప్తము లయ్యెడు. గురువాక్యాచరణంబువల్లనే పుట్టువు లుడిగి గట్టున బొట్టఁగం దుము. అట్లని నేనన్ని తావులకుఁ బోయి వెదకినను నేఁడు భస్మంబు లభింపలేదు. ఇంకేమి సేయుదు? నాప్రాణాలు విడుతు' నని దుఃఖించువానిని శబరు నోదార్చుచు శబరి యిట్లు పల్కెః 'ఇందుల కింత చింతింపనేల? మనయింట నెన్ని కట్టెలు లేవు? వానితో నన్ను దగ్ధముఁగావించి యాబూడిద శివున కర్పింప రాదా? భయములేదు. వ్రతభంగముఁ గావించుకొవలదు. నేను నాదేహం బిందులకై సంతోషపూర్వకముగా నర్పించుదానను. ఈదేహ మేనాఁటికైన నశింపవలసినదే కాని స్థిరమైనది కాదుగదా. అట్టిదీనిని శివకార్యంబునకై కర్పించుటకంటెఁ గావలసినదేమి?' యని ధైర్యంబుగొనఁ బలికెను. ఆమాటలు చెవిని బడ్డంతనే వాం తయు ఖిన్నమానసుండై నాశబరుండు తనచానకిట్లు బదులుపల్కెః

'ప్రాణేశ్వరీ! నీవు వయసునఁ బిన్నదానవు. యౌవనంబున నో
యిన్నవు. సంసార సుఖంబైనఁ దిన్నఁగా నెఱుంగవు. ఒక్కబిడ్డ
నైనం గన్నదానవుగావు. నిన్నుఁ గన్నవారు నాచేతఁ బెట్టిరి.
సూర్యచంద్రులు సాక్షులుగా నిన్నుఁ బరిపాలించుకొందునని బాస
చేసిన నేనేమి! నిన్నుఁ జేతులారఁ జంపుకొంటిమి! నిన్ను దహింపఁ
జేసిన నాకుఁ బాపంబు చుట్టుకొనును. ఎల్లరు స్త్రీహంతకుఁడని నన్ను
దూషింతురు. అంతటి దుష్కర్మం బొనరించిన శివుండు మాత్రము
సహించునా? పైఁగ మీతల్లిదండ్రులు నన్నుఁ దిట్టిపోయుదురాయె.
కాకున్నను బెక్కువ్రతంబులింక నెఱపఁ దగ్గదానవు. చక్క
ఁదదరని చక్కందనమ్మున కిక్కవై చొక్కించుచక్కరతిండివి. నిన్ను
దక్కించుకొని యెక్కనెక్కించి సుఖ్కఁ జేయ నోర్తునే?' యను
పతికిం దత్సతి వినతయై యిట్లు ప్రతివక్కె: 'నాథా! యేమి
మీయజ్ఞానము? ఇదెల్ల మాయవల్లనైన మోహము గాదేమి?
ఈమనబ్రతుకులు స్వప్నప్రాయములుకావే? బుద్బుద సదృశ
ములౌ మనయీదేహాలు సుస్థిరములా? పుట్టుట గిట్టుటకొఱకే
కాదా? ఇంతకు మాతలిదండ్రులు మీచేతఁ బెట్టినందున మీకర్ధాం
గినిగాలేదా? ఇకనే నన్యురాలనా? అట్టి నన్నగ్గిని ద్రుగ్గించు
టయు స్వార్ధదేహదానంబకాదే? దాన మీయర్ధాంగంబు శివార్ప
ణం బగుంగాక యందెవ్విధంబునను దోషంబు గానుపింపదు.
ప్రాణేశ్వరా! నశ్వరంబౌ నీనాదేహంబున కివ్విధంబున సాఫల్యం
బొదవింపుఁడీ. పరమేశ్వరు నిట్లు ప్రసన్నుం గావించుకొనుండీ,'
యని యెంతసేపో చెప్పఁగాఁ జెప్పఁగా నాపెనిమిటి కత్యంతరము
తోఁచక యందులకొప్పుకొనియె.

అంత నాశబరి లోనికిఁబోయి కొంపకుఁ జిచ్చుపెట్టుమనియె.
శబరుండును కవాటంబును బంధించి యట్లు కావించె. పిదపఁ దద్భ
స్మంబుఁ దానర్పించు లింగంబున కెంతయుభక్తి జొత్తిల్ల నప్ప
నంబుసేసి కృతార్థుండనైతినని యమందానంద భరితుండయ్యె.
అయ్యెడఁ దన నెయ్యపుటాలిం గోలుపోయితినను స్మృతిలేనివాఁడై

యథాపూర్వంబుగాఁ బ్రసాదగ్రహణంబు సేయుదము రారే'యని తనయిల్లాలిం బిలిచెను. ఆహా! యేమి చెప్పుదు! అమృత్యుంజయ ప్రసాదంబున దగ్ధ శబరి పునరుద్ధరింపఁబడినదై నడచివచ్చె. అదంపతు లప్పుడు శివప్రసాదంబు భుజించిరి. అంతవారు వెనుదిరిగి చూచునంతలో వారికొంపయు నశింప కట్లయుండెను. అప్పుడా శబరుండు విస్మితుండై, సుందరీ! నిన్నే నిందు మ్రిందించితినే! మరల నెట్లు రాఁగలిగితి? 'యని నిజసతి నడిగె. ఆమె భర్తకిట్లెఱింగించెః 'ప్రాణనాథా! ఇల్లు నలుదెసల నంటుకొని భగ్గున మండుచుండ నదియేమి చిత్రమోకాని నాకు నెక్కడనులేని చలియుఁ గలిగె. అందు నేను ముడుచుకొని పరుండఁగా నాకు గాఢనిద్ర పట్టెను. తరువాత నద్ది యేమైనదియు నాకుఁ దెలియదు. మీపిలుపువల్ల మెలఁకువఁగని లేచి వచ్చినదానను. ఆహా! యేమి యీ యీశ్వరలీల!' యనునంతలో సాంబుండా దంపతులకుఁ బ్రత్యక్షదర్శనం బొసంగెను. వారు సాష్టాంగ దండ ప్రణామంబు సేయఁగా వివాహంబున నఖండ సుఖంబును బిదపఁ గోటివర్ష పరిమిత స్వర్లోకవా సానందంబుం బ్రసాదించి శంభుండంతర్హితుం డయ్యె'నని సూతుండు శౌనకాదులకుఁ దెలిపెను. దీన మనము తెలిసికోఁదగ్గదేమన నెంతైనఁబూర్వవిశ్వాసంబు గలదేని ఫలంబధికంబ కలిగెడు. కాఁబట్టి యాకుష్ఠద్విజుండు శుష్కకాష్ఠంబునేని విశ్వాసంబు చెదరక సేవించినందువల్ల ఫలంబు నందకపోదు. ఎవరికైన నెట్టిభావనమున్న నట్లులే ఫలించునన్నది నిక్కువం ' బని గురుండెఱుంగఁ జేసెను.

పదపడి స్వామి సంగమంబునకు స్నానార్థమరిగి యట నిజానుష్ఠానం బైనవెనుక నాకుష్ఠవ్యాధి బాధితుని దరిసెను. అతండు తానువిన్న చందంబుననే యట నారాధించుచుంటఁగని గురుండు నిజకమండ లూదకంబు నాకాష్ఠంబునం బ్రోక్షించెను. తత్క్షణంబయ్యది పల్లవితంబయ్యె. ఎల్లరబ్బురపడుచుండ నాశుష్క కాష్ఠం బప్పుడ యభివృద్ధింగని యుదుంబర వృక్షంబు కానయ్యె.

అద్విప్రుండును విగతరోగియయ్యె. అతని దేహంబు సువర్ణచ్ఛాయతో దీపింపఁజొచ్చె. అతండు గురుపాద వనజాతంబుల కత్యుద భక్తితో మ్రొక్కి హర్షాశ్రువులు చింద నిట్టుల సంస్తుతించె:

పద్మనాభ వృత్తము

స్వామీ! జగత్కల్ప నాదికమా! భక్త ◆
సంత్రాణదీక్షా! సురద్విడ్విపక్షా!
కామాది మత్తేభ హర్యక్ష! యోగాప్త ◆
కజ్ఞాన శిక్షా! కృపాకృత్యదక్షా!
శ్రీమా మహామాని హృద్వర్తివానంద ◆
విస్ఫూర్తిన ర్తిల్లుదోషాపహాకీర్తి !
యోమన్నితాలింగ్యపాపూర్తిజన్మించి ◆
తుర్యస్ఫుకీర్తి! బుధేడ్య త్రిమూర్తి ॥

మాలినీవృత్తము

అవితథ వరదాతా ◆ యవ్వయా! దివ్యనేతా!
పరివిమల గుణపూతా ◆ పాలితధ్యాతృజాతా!
భవహర సుచరిత్రా ◆ భస్మలిప్తాచ్ఛగాత్రా
రవి శశధరనేత్రా ◆ రాజ సంస్తోత్రపాత్రా॥

అని యాద్విజుండు పెక్కుభంగుల సంస్తుతించి శ్రీగురు పాదాబ్జంబులకు సాష్టాంగ ప్రణామంబుసేసె. స్వాములును దద్భక్తిస్తోమంబునకు సంతుష్టింగని యాతని కభయంబు వల్కిరి. ఆనంద బాష్పంబుల గురులకుఁ బాద్యం బొసంగుటం దనివిసనక తచ్చరణంబులు విడువక పడియున్నవానిం గృతజ్ఞు నా ప్రజ్ఞానిధి, 'జ్ఞానరాశీ! లెమ్ము లె'మ్మని కృపమీఱఁ జేయూఁత యొసంగి యుద్ధరించి మించి యాశ్వాసించె. కుష్ఠకాష్ఠంబు పల్లవితం బౌటయుం గుష్ఠరోగి యంతలో నపేతామయుం డౌటయుం గాంచిన తత్రత్యులు గురుమహత్త్వంబున కాశ్చర్య సంభ్రమంబులు పెనంగొన వివశులై యగ్గురూత్తము నెంతయు నగ్గించిరి. వెండియు శ్రీగురుం డా భూసురుఁ బిఱుంద విడిచి నిజాశ్రమవాసిక

పరివృతుండై మఠంబునకుం జేరె. ఇదెల్లం గాంచినవారు వివరించిన మీఁద నాలకించిన గంధర్వ నగర వాసులందఱు నబ్బురపడి గురుభక్తిప్రభ నవ్వారికి నీరాజనంబిడిరి. వారెల్లర శిష్య బృందము భూరి సమారాధనంబుఁ గావించె. అంత సరస్వతు లాతనిమెడఁ బ్రీతిమీఱ దగ్గఱకుఁ బిల్చి యిట్లనుగ్రహించిరి: 'వత్సా! మద్భక్తు లందఱిలో నీయందు నాకమంత ప్రేమ పొడమి నది. నీవు గవాశ్వాది సంపత్తిమీఱ నైహికానందంబుఁ గందువు. నీవంశజు లెల్లరు వేదశాస్త్రవేత్త లయ్యెదరు. నీవు దారపుత్త్రులతో నిడుసుఖంబుండుము. నీకింక నాముష్మికఫలంబును సుకరం బయ్యెడు' ననుచు విధివిహితంబుగ విద్యాసరస్వతీ మంత్రోప దేశంబుఁగావించి యోగీశ్వరాభిధానం బొసంగె.

నామధారకా! శ్రీగురుప్రసాదంబున నావిప్రునికి మువ్వురు కులదీపకులు సత్పుత్త్రు లుదయించి గురుభక్తిమీఱ నభివృద్ధిఁ గనిరి. ఇమ్మహి నమ్మినవారి కెమ్మెయి నమ్మహానీయుం డాదరు వయ్యెడినో చూచితే యని సిద్ధుండు పలికె.

భక్తికాండము — ౪దశము.

నామధారకుండు కృతప్రణాముండై సిద్ధున కిట్లువిన్నవించు: 'యోగివరేణ్యా! నానాధర్మాన్వితంబగు శ్రీగురుచారిత్రం బుప దేశించితిరి. దాన మామకీన హృదయగహ్వరంబు నందలి యంధ కారంబువాసె. జ్ఞానదీపిక ప్రజ్వలితంబయ్యె. ధన్యుండనైతి. ఇప్పుడు గురుస్మరణం బన్ననానంద బ్రహ్మకల్పంబుగా నున్నది. అట్టిగురువరు సాన్నిధ్యంబు నందఁగల్గిన మహాజ్ఞానివి. సిద్ధపూరు షుండవు. నీపాదంబు లిప్పుడ సేవించు భాగ్యంబు నాకబ్బెఁ గాన నొక్కయంశంబుఁ దెలియఁ గోరుచున్నాఁడ. మాపూర్వులు సద్గురు సేవనం బెట్లుకావింపఁగల్గిరో తెలియఁగోరుదు' ననవుడుఁ దద్గురుసమీప స్థాశ్రవోత్తముండు సిద్ధసత్తముం డివ్విధంబునఁ బల్కెందొడంగె: 'బిడ్డా! సావధానమతితో నాలకింపుమయ్యా. మున్ను గౌతమీతటంబున సాయందేవుం డనఁబరఁగిన మీవంశో

ద్ధారకుం డౌకసువ్రతుండు శ్రీగుర్వారాధనైక పరుండయ్యె. అతని యెడ గురుపాదుల యమితప్రేమ కలిగెను. సాయందేవుండు శ్రీనృసింహ సరస్వతుల మహత్త్వంబు బహుముఖంబుల విని యొక్కెడఁ దద్దర్శనార్థియై యపరిమిత భక్తిభావంబుతోడ గంధర్వపురం బేదనేదననుచుఁ జూడఁబోయె. ఆయూరు దూరానఁ బొడకట్టినది మొదలుగా నందలి శ్రీగురుమఠంబుం జేరులోపల నడుగడుగున బత్తిమీఱఁ బడుచు లేచుచు నాతండట్టెలకుఁగట్టెదుట నావిశ్రుతకీర్తిని సాక్షాత్పరబ్రహ్మమూర్తిని గనులారఁ జూడఁగలిగె. అప్పుడ మీఱాత రోమాంచితదేహుండు నానందాశ్రుక్లిన్నాననుండునై శ్రీగురు పదాంభోజాత ద్విరేఫంబుగా నిజకేశంబులం దల్లగ్నరజంబూడ్చి కేల్మోడ్చి గద్గదస్వనంబున నివ్విధంబున సంస్తుతింపఁదొడఁగె:

కుమారలలితావృత్తము.

లసన్నిగమసద్మా । ప్రసన్నముఖపద్మా !
విసృష్టజనతాపా । నృసింహయతిరూపా ॥

సీ. నీకమండలుజలం ♦ బేకాఁగనమృతంబు
బ్రతికింప మృతులను ♦ బమ్మవగుదు
నీచేతిదండంబు ♦ నిర్జింప భయమెల్ల
శరణాగతులఁబ్రోచు ♦ శౌరివగుదు
భస్మాక్షమాలిక ♦ ల్వ్యాఘ్రాజినముఁదాల్చు
పాపాపహారివి ♦ భవుఁడవవుదు
ధరఁ జరణంపవి ♦ త్రి' మ్మని కీర్తింప
నార్తినిబాపఁ ద్రి ♦ మూర్తివగుదు॥

తే. కానిదెయ్యది నీకటా ♦ క్షంబుగలుగఁ
గట్టెచిగిరించు గొడ్రాలు ♦ కనుసుతులను
నాదుపితరులు నేను ధ ♦ న్యతనుబడయఁ
ద్వత్పదాబ్జాతదర్శన ♦ ప్రాప్తియొదవె॥

సీ. అకలంకనాదబిం ♦ దు కలాస్వరూపాయ
భావగమ్యాయతు ♦ భ్యంనమోస్తు
లంబసృష్టిస్థితి ♦ లయహేతుభూతాయ
మహిమాన్వితాయతు ♦ భ్యంనమోస్తు
ఆదిమధ్యాంత శూ ♦ న్యాయసుస్థిరవర
మాత్మ సంజ్ఞాయతు ♦ భ్యంనమోస్తు
సచ్చిదానంద భా ♦ స్వద్విగ్రహాయమా
యాతమోర్యాయ తు ♦ భ్యంనమోస్తు॥

తే. యావృతజగత్త్రయాయ తు ♦ భ్యంనమోస్తు
ఆగమాంత వేద్యాయ తు ♦ భ్యంనమోస్తు
మానికులతిలకాయ తు ♦ భ్యంనమోస్తు
వర్ణ్యసచ్చరితాయ తు ♦ భ్యంనమయన॥

అప్పుడా శ్రీగురుమూర్తి కృపాపూర్ణుడై సాయిందేవు నాశ్వాసించి సాదరంబుగ వతనిశిరంబునం గరంబూంచి యీరీతి నంగునఁ బ్రీతివనియె: 'ఓయీ! నీవు నాకుఁ బరమభక్తుండవు. నీవంశజులుం గలకాలము నన్నారాధించుచుండుఁరు. ముందీవు నంగమంబున స్నానింగి యయ్యశ్వత్థావనీరుహంబు సేవఁగావించి వేగమ రమ్ము. పొమ్ము. పిదప మాతోడ నీదఁ బ్రసాదంబు సేకరింప నమ్మెదు' నన నాదేవుండు నట్లు వేవేగము గావించి వచ్చి గురుపూజ సలిపె. అట్టియెడ నాకృపామతి కుతుకంబున నీమాత నాగతు నాశ్రితుఁ దనయెదుటఁ గూర్చుండి భుజింపుమని చెప్పి యుండఁబలచె. వారు మద్రసోపేత భోజన మొనర్చినవెనుక మాగురుండు మీసాయందేవునిఁ దనదగ్గఱకుఁ బిలిచి 'నాయనా! నీనివాస మెక్కడనోయీ? నీదారపుత్రు లెమ్యెడ నున్నారు? అందఱును క్షేమమా?' యని కృపమీఱఁ బరామర్శించిరి. అందుల కాతండిట్లు బదులువలికె: 'ఓహో సర్వజ్ఞమూర్తీ! మీరెఱుంగని దేమియున్నది? మీదయవల్ల నందఱును క్షేమము.

కూఁతులం గొడుకులమా యుత్తరకించిలోఁ డించి మీసామీప్య ముంగాంచి భవచ్చరణాబ్జంబుల సేవించుచుండెదం గావుతమని నిశ్చయించుకొని యిటకుం జేరినాఁడను. నన్నిఁక మీదాసునిఁగాఁ జేకొనవలయు' నని ప్రొక్కెను. గురుండదివిని నవ్వి 'యేమనుకొనుచున్నావో! నన్ను సంతతము సేవింతమన్న నంత సులభసాధ్యముకాదు సుమీ. నేనొక్కట నుండువాఁడనుగాను. ఒకప్పు డూరను వేఱొకప్పు డడవిలోను వసించువాఁడను. నాతోడి సహవాసమువల్లఁ బెక్కుకష్టాలు గల'వని తెలిపెను.

సాయందేవుఁ డేమయినం దాఁబట్టినపట్టు వీడ కిట్టు మొఱ వెట్టఁ దొడఁగెః 'స్వామీ! శరణాగతు నన్నుం దోసిపుచ్చకుఁడు.

సీ. గురువులదరిఁ జేర్చు ♦ చరణముల్చరణముల్
గురుపాదములనంటు ♦ శిరము శిరము
గురుపూజ సలిపెడి ♦ కరములు కరములు
గురుల వర్ణించెడి ♦ గొంతు గొంతు
గురునామ మయమైన ♦ మొరపంబు మొరపంబు
గురుసేవఁబడసిన ♦ కుదురు కుదురు
గురుభక్తి శిష్టమా ♦ కూరంబు కూరంబు
గురువు లొసంగిన ♦ వరము వరము

తే॥ కలదె గురుకృపకంటె సు ♦ ఖప్రదంబు
కాలభయహర మఖిల దుః ♦ ఖాపహంబు
నిలను ధర్మార్థకామ మోక్షైక మార్గ
మట్టి గురుసేవకొఱకు జో ♦ హారు లివ్వె॥

అని పరిపరి విధముల నంగలార్చిన మీఁదట శ్రీగురుండాతని భక్తి నిశ్చలమైయుండు నెడనంగీకరింతుననిదరిఁ జేర్చికొనియె. మూఁడుమాసములు కడచిన వెనుక నొకనాఁటి సాయంసమయమున స్వామి స్నానార్థము సంగమంబునకుఁ బోవుచు సాయందేవు నొక్కనిఁ దన వెంటఁ గొంపోయెను. అచ్చోట, శ్రీగురుండాతని

మనోనిష్ఠను బరీక్షింపనై యొకవింతకథ నడపిరి. అదెట్లనిన, వారశ్వత్థమూలంబున నున్నట్లుయుండి సూర్యాస్తమయానంతరమున నాకస్మికముగా ఝంఝానిలం బుత్థితం బగునట్లుచేసిరి. దాననేమి చెప్పుదు!

సీ. ఎక్కడెక్కడిపక్కు ♦ లొక్కుమ్మడిని జేఁగి
దిక్కులెల్లను మ్రోయఁ ♦ జిక్కటిల్లె
నిట్టులట్టులనూఁగి ♦ చెట్టులెన్నియొమూల
గట్టుమిట్టలుకను ♦ పట్టకుండ
నామూలనీమూల ♦ జీమూతపటలంబు
కారుకొంచుసుమాఁగి ♦ క్రిమ్ముకొనియె
భళ్లు భళ్లునను రో ♦ కళ్లపెల్లగు ధారఁ
గుంభవృష్టిగనాడఁ ♦ గుమ్మరించె॥
తే. నులికిపడఁజేయు నులివున ♦ నుఱుముఁ జొచ్చెఁ
గనులు మిఱుమిట్లుగొల్పెడి ♦ కరణి మెఱసెఁ
జిడిముడిపడంగ నేఁదలు ♦ వడఁబిడుగులు
జడిగొనంగను నడురేయి ♦ జడివడియెను॥

అట్టియెడ సాయందేవుండు గాలితాఁకునకు వానదెబ్బకు నప్పుడోర్చుకొని నిజోపరి వస్త్రంబును గురులపైఁ గప్పి తానట్లు నిలిచి యుండె. ఇట్లు రెండుజాములవఱకుఁ గురిసికురిసి నిశీథవేళ కా మొచ్చు తగ్గినమీఁదటఁ జలిగాలి వీవఁదొడఁగె. అపుడు గురులు తాము వలిగొనకుండఁ జలిఁగాచుకొనుటకుఁ దమమఠమునుండి కుంపటిని దెచ్చిపెట్టుమని యాసేవకుని గాసపెట్టిరి. బత్తుండును జిత్తముని వడలిపోవునడ నాతని సిటునటు చూడక వేగము పోయి రమ్మని వారు తిరిగి సెలవిచ్చిరి.

సాయందేవుఁ డట్లకుని పురాభిముఖుండై నడవఁదొడఁగె. ఎల్లెడ నడుగిడినఁ దోడబంటియు [illegible]మ్ముబంటియుఁగా జలమయంబయ్యె. పైనఁ గనులు పొడిచికొన్నను గానఁబడని గాఢాంధకారమయ్యె. ఒకప్రక్కను గూలఁద్రోసెడి ఝంఝావాతావాతి

యయ్యెను. ఏమైనను గురుపాదంబుల నెమ్మదిన్నిల్పి తడవికొనుచు మెఱుపుల వెలుఁగున వెలుగు వలుఁగుం దెలియుచు నాతం డెట్టకేలకు నగరద్వారంబుం జేరఁగలిగె. అచ్చోసుప్తులై యున్నవారి దౌవారికుల మేల్కొల్పి యవ్వారికి నిజగురువృత్తం బెల్లం దెల్పి వారివల్ల నొకనివ్వాల కుంపటిని దోడన యందుకొని తానువచ్చిన త్రోవనే నిర్గతుండుగాఁ జొచ్చెను. అతండట్లు మరలునెడ సిటునటు చూడకుండ రమ్మని గురుం డనియుండె నేమిటికో యనుకొనుచుఁ దనకుడిప్రక్కకు దృష్టి సారించి యచ్చోఁ బంచమహాఫణాంచద్భీకర దర్వీకరంబుంగాంచి వెఱఁగుపడి త్రోవఁదప్పి దవ్వేగెను. ఆదివ్వ నడమప్రక్కం జూడ నట్ల వేఱొక్కచిలువ తనమీఁదికి వచ్చుచున్నట్లాతనికిఁ గనుపట్టె. ఒకదెస నదియు వేఱొక్కదెస నిదియుం గానుపించినంత నాతండదరి మదిచెదరి మిట్టపల్లాలు పాటింప కెట్టులో పాఱఁజొచ్చెను. పావ మీఁదేవుం డెటుపోయినం దన్ను నారెండును దయ్యాలవలెవెంటనంటి తఱుముచున్నట్లే యుండెను. అతనికి గుండె దడవుట్టె. తుదకాతం డెడఁదచెడి యొక్కయడవిలోఁ బడియె. అపుడాతఁ డెటుపోవఁ దెన్నుఁగానక తన్ననుగమించుచున్న పన్నగంబులకుం జిక్కితినోయను వెక్కసపాటునఁ గ్రిక్కిఱిల్లుచు శ్రీగురు నదన్నకొలిపి యుక్కాలాహుల బారినుండి దక్కింప దిక్కెవ్వని మ్రొక్కఁగ భీతిదక్కి యొక్కటఁ జక్కనిబాట చిక్కెను. ఆత్రోవఁ దొక్కి యొక్కింత నడచినంతఁ గొంతదవ్వున నాసంగమదేశంబు వచ్చెటి యశ్వత్థంబును గానవచ్చె. ఆ ప్రదేశంబు వేలకొలఁది దీపాలతో దేదీప్యమానంబుగా వెలుంగుచున్నట్లు గోచరించెను. మఱియు నాదెసనుండి శ్రుతివాక్యంబులుం బ్రస్ఫుటంబులై శ్రుతిగోచరంబు లయ్యెను. దాన నచ్చెరువడి ససంభ్రమంబుగా సాయందేవుం డాగమ్యప్రదేశంబు డాయఁబోఁగా నేమిచెప్పుదు నాకసమునుండి భూమిమీఁదికి డిగ్గిన సోముండో యనఁ బ్రకాశించువాఁడై శ్రీగురుమూర్తి యొక్కరుండ యాతనికిఁ గానుపించె. చకితాత్ముండాతండు పరుగు

పరుగున వచ్చి యావసర్పద్వయంబు తఱుముకొని వచ్చుచున్నవి రక్షింపుఁడు రక్షింపుఁడని తత్పాదంబులం బడియె. ఆసర్పంబులు తత్పాద యవనతఫణంబులై గురుల సెలవంది మఱలె. అప్పటికిఁ బ్రాణాలుచేర నాసేవకుం డానీతంబైన యగ్గిఁబరగిల్చి గురువులదరి నుంచినమీఁదట వారాతని కిట్లనిరి: ‘ఓయీ! నీవాపాము లేమను కొంటివో కాని వాని నీకాపదఁ బాప నేనంపితిని. చూచితివా? యేమైన నాసేవయున్న నిట్టు లయితక్క భాయుష్మన్సుమ్ము. అయిన నెవ్వండేని మదిచెదరని కుదిరికతో నన్నుఁగొల్చునేని వానికిఁ గలిభయంబును గాలభయంబును వీడిపోవుట నిక్క మ’మ్మను నమ్మహాత్ముని వాక్యంబులు విని శిష్యుండు గురువుల కెఱఁగి యిట్లు మనవి యొనరించె: ‘స్వామీ! నేనేమియు నెఱుం గనివాఁడఁ గానఁ గృపమీఱ గురుభక్తి ప్రకారంబు వివరింతురేని దాన నామనంబున స్థైర్యంబుఁ జిక్కించుకొని మీపాదాల దగ్గఱఁ బడి యుండువాఁడ’ ననియెను.

అంత శ్రీగురుండిట్టు లాతనికి బోధింపఁదొడంగె: ‘ఓయీ! అట్లయిన బ్రాహ్మముహూర్తమువఱకుఁ గాలక్షేపమునకుఁగాఁ గలదు. రసవంతమైన యొక్కకథను జెప్పెదవినుము. మున్నొకనాఁడు పార్వతీదేవి పరమేశ్వరుని గురుభక్తి ప్రకారం బుపదేశింపుఁడని వేఁడఁగా నాసాంబమూర్తి తనయర్ధాంగి కిట్లు తెలిపె: ‘గిరిజా! గురునికంటె నీశ్వరుఁడు వేఱుగా లేఁడని దృఢమతితో భజించుట వల్ల సర్వసిద్ధులు నొనగూడెడి. గురుభక్తివల్లఁ గలుగుఫలము తపోనుష్ఠానాదికంబుల వల్ల నొందుట పెద్దకాలమునకుఁ గాని సిద్ధింపనిది కాదు. మఱియు వ్రతాదులు నిర్వహించుటవల్లను ఫలము లేకపోదుగాని ‘శ్రేయాంసి బహువిఘ్నాని’ యన్నట్లందుఁ బెక్కులంతరాయములు కలుగవచ్చును గాన నట్లయిన నింతసులభ సాధ్యమని మాత్రమనవీలులేదు. ఇఁక యథావిధిగా గురుభక్తిని బచరించువానికి యజ్ఞాది కర్మాచరణంబు లేమి నెట్టిలోటును గలుగఁ బోదు. కావున గురుకులవాసంబు సేసి తత్సేవఁగావింప నవాయా

షంబుగా నఖిలపుమర్థంబులుం గరతలామలకంబు లయ్యెడింజావ్వే. ఇందులకుం దార్కాణకొఱ కొకవిచిత్రమైనకథను నుడివెద నాకర్ణింపుము. పూర్వము త్వష్టయని లోకవిశ్రుతిఁ గాంచినవాఁ డొక బ్రాహ్మవంశ సముద్భూతుం డుండెడివాఁడు. అతఁడు రూపలావణ్య సంపన్నుండును సర్వకర్మకుశలుండు నయియుండెను. అతఁ డుపనీతుండై బ్రహ్మచర్యంబు నెఱపుచు గురుకులంబున విద్యాభ్యాసం బొనరింపఁబోయి యట బత్తిమీఱఁ దత్సేవఁగావించు చుండెను. ఇట్లుండ నొకనాఁడు సాగిన గాలివానవల్ల నాగురువుగారి పాఁతపూరికొంప యేరికిఁ దలదాఁచుకొన వీలులేకుండ నంతయు జలమయంబయ్యె. అయ్యెడ నాయొజ్జ తన యంతేవాసికిట్లాజ్ఞాపించెః 'నాయనా! యేఁటేట నీకొంపకుఁ దాఁటియాకులఁ గుట్టించి కోలేక యిట్టిచిక్కులపాలౌచున్నాము. సర్వకర్మనిర్మాణ చాతుర్య ధుర్యుండవౌ ఛాత్రవర్యుండవు నేఁటికి నాకు లభించితివిగావున నిట్టియిడుములువాయ నెప్పటికిం గ్రొత్తదిగానే యగపడుచుండఁ దగినట్లొక చక్కని గట్టియింటిని గట్టిపెట్టుమీ' యని యడిగెను. గురు పత్నియుఁ దనకు సరిపడఁదగిన విచిత్రమైన క్రొత్తరవిక యొక్కటి కావలయుననియె. తత్పుత్రుండు తానునడచు నెడల బురద యంటనివియు నీటఁ దడవనివియు వేగవేగముగానడకసాగఁ దగినవియుఁ దనకాళ్లకు సరిపడునవియునౌ పాదుక లమర్చియిమ్మని కోరెను. 'సరే' యని పోవువాని నాతనిఁ దద్గురుపుత్రి యుత్తరీయపుఁ జెఱఁగుపట్టి యాపి యిట్లు వేఁడెను; 'అన్నయ్యా! నాకుఁ జెవులకుఁ బ్రకాశమానమైన రవలదుద్దుల జతయు నాడుకొనుటకు దంతముతోఁ జేయఁబడిన యొంటికంబపు మేడగా నుండెడి చెక్కుచెదరని చక్కని బొమ్మరింటిని జేసిపెట్టవలెను. నా బొమ్మరిల్లు నేనలకవగా నా యిచ్చవచ్చినచోటికిఁ జేతఁగొనిపోఁదగినట్లొకపీటయు నుండవలెను. ఇంక గుజ్జనగూళ్ల కొఱకగు వంటలో మసియంటకుండను వంటకంబుల వెచ్చఁదనమారకుండ నుండఁదగు గాజగిన్నెలుకూడఁ దెచ్చిపెట్టవలెను. ఇవన్నియుఁ దెచ్చిపెట్టుదు

నన్నానే నిన్ను విడుతు'నని ముద్దుగాఁబలికె. తల్లియు నప్పుడు నట్లే నీ యిష్టంబుఁగూర్తునులెమ్ము. విడు'మని యటువాని యటవి కేఁగి యవన్నియుఁ దనకెట్లు సాధ్యములగునా యని యోజించు వాఁడై యిట్లనుకొనఁదొడఁగె. 'అయ్యో! నేనాగోఁచిగాఁడను. పాపఁడను. ఒకటిగాదు. రెండుగావు. అందలు వారివారి యిష్టము కొలఁది నన్నానో యేర్పాటు మనుచున్నారాయె. ఇవన్నియును నావల్ల నెట్లౌను? నాకెట్లు మాటదక్కు? ఇందనుగ రెండాకులు కలిపి కుట్టుటయైన నెఱుఁగనైతినే! ఎవని శరణుఁజొచ్చెద? వేదాంత నెందైన నా గురుండేకాక నాకింకెవ్వఁడుదిక్కు? రక్షింపఁగ శిక్షింపఁగ నాతండ దక్షుండగు. కాని, చెప్పినపనిచేయకుండునా? వారి కలుక జనించునాయె. నేనవిధేయుఁడనైతినని నాపైఁగినిసి నన్ను శపింతురేని నధోగతిపాలౌగునే! అట్టి గురుల సెలవు మీఱు టెట్లు? కావున నేమైనను దద్వాక్యము సర్వాభీష్టదంబుగా నమ్మి శక్తివంచనలేకుండఁ బాటుపడి చూచెదంగాక. తుదకు నా ప్రాణాలైన నర్పించి గురుకార్యంబు నిర్వహింపవలెను. కాకగత్యం తరమేమి? దేనికొఱకెట కేఁగవలెనో యని యిట్లుపర్వవలెనో యూహింపఁజాలకయు నింతకు నన్నిటికి నాకు సామగ్ర్యముగలదో లేదో యోజించుకొనకయుఁ జేయుదునని యియ్యకొని వచ్చితి నాయె' ననుకొనుచుఁ దదేక ధ్యానంబుతో నడుమ నడుమ నేడు చుచుఁ గొంతవడి నదిమును నిద్రపడ నడుమునఁ దీరను.

అమ్మోయ్డ నాతని కాగ్యస్తావస్థాగదర్శనంబొదవెను. ఆగురుడు నీబాలకుడెసఁజూచియిట్లుఁ బల్కెను: 'ఓయీ! నీవెవ్వఁడవు? ఎందులకిటునీరాక? నీకాసము దిగాకులిటనా యున్నట్లున్న దేమిటి?' కనఁగా మనవలు నానపూస యిట్లు సూనమి గూంపరించె. 'స్వామీ! యేమియుండోఁచక గల్లుచున్న నన్నుదగి నవచ్చితివా? మీ యూదర్శనమున నాకుఁ బెట్టిధ గాకినట్టున్నది. సంసా రంబుపాలిటి సుధాకరులరై దేవున్నిజవతారంబును వాత్సల్యంబున డాయునైవడి నా పూర్వపుణ్యంబిట్లు మూర్తీభవించెనో యనుచుఁ

దారసిలితిరి. మహాత్మా! యీ నిర్జనారణ్యంబునఁ దామెక్కడి
నుండి దయచేసితిరో తమనామ మెయ్యదో కాని నాయెడఁగృపా
పూర్ణులరై యవతరించిన గురుమూర్తులరే మీరలుగాఁ దోఁచు
చున్నది. కావుననే యదేమోకాని తత్తఱపడ్డచిత్తం బిప్పుడు
స్వాయత్తం బాచున్నయది. ఓహో భక్తవత్సలా! అభముశుభము
నెఱుంగని యర్భకుఁడను నీకు దాసుఁడ'ననుచు నా యవధూత
పాదాబ్జాతంబులఁ బట్టుకొని వీడకుండె. అపుడాతఁడుమందహాసం
బుతో నా బాలుం దనకేలూనిచి లేవఁదీసి వానిఁ దనదరిని
గూర్చుండఁజేసి తత్పూర్వోత్తర వృత్తంబెల్లనారసెను. త్వష్టయు
నిజదేశికేష్టంబు నెఱుఁగఁ జానదనందు కష్టంబులంగూర్చి స్పష్ట
ముగాఁదెల్పి తనునట్టిస్థితినుండి యెట్టయిన గట్టెక్కింపవలయునని
వేఁడెను. అంత నాయవధూత వాని కథయవధానంబుసేయుచు
నిట్లనియె: 'బిడ్డా! హితంబుఁబల్కెదు. దాన నీకుఁ గావలసిన
దెల్ల సిద్ధించెడి. అదేదనఁ జెప్పెద నాలకింపుము. సకలాభీష్టప్రదం
బగు మహాస్థలంబు శ్రీకాశీపురంబు. నీవటకుఁబోయి యచ్చో
విశ్వనాథు నారాధింపుము. పంచశతకోటి యోజన విస్తృతంబౌ
నీభూవలయంబునందెల్ల విశేషమహిమాఢ్యంబౌ నా జగత్పద్మం
బున బ్రహ్మాదులును మున్నిష్టార్థంబులెల్లఁబడసిరి. జగమ్ముసృజింప
బమ్మయుఁ బాలింప నమ్మాధవుండును వరమ్ము లమ్మహీనందిరి
సుమ్మా. విశ్వేశ్వర దర్శనంబుననే సర్వసిద్ధులు నొనగూడెడి.
కావున వేగమ నీవటకేగుమా. అట ధర్మార్థ కామమోక్షంబులం
బడసి విశ్వసంభావ్యకర్ముండవౌ విశ్వకర్ముండవు కాఁగలిగెదవు.
ఆనందకాననస్థితుం డా సచ్చిదానందమయుండు గ్రుక్కెడుపాలకై
వచ్చినవారికిఁ గ్రిచ్చఱఁ బాల్కడలినే మచ్చికనిచ్చి పుచ్చునంతటి
దయాళుండు. ఇంకఁ గాశియో ధర్మరాశియే. కాశీవాసులఁ
జూ చి న ం త కే స ర్వ దో ష నా శ ం బ య్యె డి వ న్న
నచ్చోటఁ దిరంబుగా నుండువారి మహత్త్వ మిట్టిదని చెప్పఁ
దరమా? అట్టి మోక్షస్థానంబునన్నెట్టిన వెనుక నీకింకఁ జింతయుం

డడినే? కాశీమహాత్మ్యంబు సంపూర్ణంబుగా గుర్తింప నేరకయ్యె దిని? అచ్చోటి యాత్ర్యతీర్థంబుల సందర్శింప నేగిన నడుగడుగున కశ్వమేధఫలంబు దక్కెడిఁజువ్వె. పెక్కేల? నీవెట్లయిన నను మానముడిగి యానందవన ప్రాంతంబుం ద్రొక్కఁగనుము. నీవు నంబవ్వడ యానందమయుం బయిపోయెడితె' మ్మను నమ్మహా మహులు బోధకుబ్బిన యబ్బాలకుండు కేలోడ్చి యిట్లుప్రశ్నించెః 'దయానిధీ! మీరు సెలవిచ్చిన యానందవనంబు స్వర్గమర్త్య పాతాళ లోకంబులం దేకడఁ గానుపించునో తెలియఁజెప్పరే! నాకింక భవాంభోధితారకుల రీరలేయని నమ్మదిన్నమ్మి యిట్లు ప్రార్థించువాఁడ. మీరుగాక నాకిపుడింకెయ్యండయు లేనివాఁడను. మీకధీనుఁడ. తమసెలవెట్లో యట్లు నడచువాఁడ' ననుచుఁ దదంఘ్రిద్వితయంబునం బడియెను. అవంధారు సుందరార్భకు డెందంబునందలి భక్తికి నమందానందంబు నొందిన సంయమీం దుం డిట్లనః 'పోనిమ్ము. నీయంతనిమ్నఁ బొమ్మనుకంటె నేనే వెంటఁగొని పోవుదులెమ్ము. ఇంతకంటె నంతన మహాభాగ్యం బింకేముండెడిని? నీమూలాన నాకును విశ్వనాథు దర్శింపనయ్యెడి. ఆవారాణసిలోఁ గొంతకాలమైనఁ గడపని జన్మము వ్యర్థము. పోవు దము. రమ్మని యాయుపధూత మనయిాత్వమ్మం గొనిపోయె. ఆమహానుభావుఁ డష్టసిద్ధులు నందిన యనల్పమహిమాన్వితుం డౌట నిచ్ఛామాత్రంబున వటునహితుండై యటఁజేరఁగలిగె. వారు గమ్యస్థానంబుం బ్రాపించినంతనే యాయతివరుం డర్భకునికి యాత్రఁగావించుకొమ్మనవుడు నాడింభకుం 'డాయాత్రావిధానం బుందెల్పరే'యని వేఁడఁగా వినుమని యాతండప్పుడు కాశీయాత్రా విధినిగూర్చి బోధింపఁదొడఁగెను! ఇట్లు సిద్ధుండు నామధారకు నకుం దెల్పెను.

భక్తిసారము — గదశము.

సిద్ధపదాంభోజ భ్రమరాయమానుండౌ నామధారకుండు తమకులవృద్ధునికి మున్నల శ్రీగురుం డెఱింగించిన తెలుంగుపఁ

దత్తాపసోత్తమ ప్రబోధిత యాత్రాక్రమంబు సవిస్తరంబుగాఁ దెల్పు మనవుడు నాతండట్లయని యిట్లువాక్రుచ్చెను: «విశ్వేశ్వర సందర్శనంబు నంతర్గృహయాత్రయు, దక్షిణోత్తర మానస యాత్రయుఁ, బంచక్రోశ యాత్రయు, స్నానదానార్చన శ్రాద్ధ యుక్తంబగు సర్వయాత్రయు, శుక్ల కృష్ణపక్ష యాత్రయు, నన్నపూర్ణా విశ్వేశ్వర బిందుమాధవ ఢుంఢిరాజ దండపాణి భైరవ గుహ కాశీ గంగా మణికర్ణికా సర్వదేవ సర్వలింగ దర్శనంబును దత్తత్సంపూజనంబును గ్రమంబున ననుష్ఠేయంబులనుచుఁ గాశీ ఖండంబునందు వివరింపఁబడిన వడువున నెల్లం దెల్లంబుఁ గావించె. కడపట స్వనామాంకిత లింగప్రతిష్ఠఁ గావించి విధివిహిత కాశీ యాత్రాపూర్తి నందించికొన్నంతనే వాసనాపూర్తి కాఁగలదు. గురుకృపవల్ల సిద్ధేశ్వర సాక్షాత్కారంబు గాఁగలదు. కావున నందియమువాసి గురుచరణంబుల స్నిహమానస సరసిజంబునం దిరంబుఁ గావించుకొమ్మని యుద్బోధించి తెప్పపాటున నమ్మహితుం డంతర్హితుండయ్యె. బాలుం డందులకు విస్మితిం గని తనలో నిట్లనుకొనెను: «అహో! యీమహామహుండు గురుకృపనాగతుం డా విశ్వేశ్వరుండ కావలయు. ఇంక సంశయింప నేమిటికి? నాకార్యంబు సిద్ధించితీరెడి. తన్నారాధింపకమున్న ప్రసన్నుం డా [illegible] సద్గురులకేను బ్రసన్నుండనై యుండియుంటంగాదే? ఏ దైవతమేని నిజభక్తులవల్లఁ బుష్పమో ఫలమో తోయమో గ్రహించినమీఁదటఁ దత్తదభీష్టంబులం దీర్పనయ్యెడు నేమో కాని యిట్టి యాచనంబొప్పమిఁ జెప్పన సాక్షాత్కరింపఁగల్గుటెల్ల గురుప్రసాదంబునం గాకమఱేమి? ఎన్నెన్ని జన్మంబుల నెంతెంత తపంబున నేయే దానంబులవల్లం బ్రసన్నుండు గానివాఁడేమి! యుగ్రప్రయత్నంబుగా నుపాగతుండౌటేమి? ఇదెల్ల గురుప్రసాదంబువల్లనే కాని వేఱు కాదిది నిక్కువంబు,' యని నెమ్మనంబున న్నమ్మినవాఁడా బమ్మాసారియువధూటితో శాస్త్రప్రకారంబుగా యాత్రాపూర్తిఁ గావించికొని భక్తిమీఱ విశ్వేశ్వరుని సేవించెను. కొంతకాలము ధ్యానమా

త్రంబున నాలింగంబున నప్పుడ ప్రాదుర్భవించి వరంబడుగుమనియె. హృష్టాత్ముండై నాత్వష్టాఖ్యుండును గురుప్రముఖేష్టార్థంబు లెల్లన్ని వేదించి యయ్యవి సమకూర్పుమని వేఁడెను. అప్పుడ యావిశ్వేశుం డిట్లనుగ్రహించెః "బాలకా! నీనిష్ఠకేను సంతుష్టినందితి. ఇప్పుడ నీయిష్టంబు లెల్లను వేవేగ నొనగూర్తు. ఇంక నీవు సకలకళాకుశలుండవై విశ్వకర్మాభిధానంబునం బేర్కొనఁగనుము. నీగురుభక్తి ప్రభావంబున నీకుఁ బురుషార్థ చతుష్టయంబొనగూడుట యకాక స్రష్టవై యింక సృష్టికర్తవును గాఁగలుగుదు"వని వరప్రదానంబుసేసి యంతర్హితుండయ్యెను.

అంత సంతుష్టాంతరంగుండైన యావిశ్వకర్మ విధివిహితంబుగాఁ దనపేరిట నటనొక లింగంబు స్థాపించి మరలి తనదేశికుండును దత్పతియుం బుత్త్రిపుత్త్రులును గోరిన వానినెల్లఁ గ్రమముగా నిర్మించి వారలకర్పించి సంతుష్టిఁ గొలుపఁగలిగెను. విశ్వేశ్వర సాక్షాత్కృతి నందినవానికీవిశ్వంబున దుస్సాధ్యంబు లెడిసే? అట్టి విశ్వకర్మ నిర్మితాపూర్వ మాహాత్మ్య తమంబుఁగని యబ్బురమందిన తద్గురూత్తముం డానంద పారవశ్యంబున వానిని దగ్గఱకుఁ బిలిచి యిట్లాశీర్వదించెః "నాయనా! నీభక్తి నాచిత్తంబెంతయు నలరె. జ్ఞానరాశివై యాచంద్రతారంబిల వర్ధిలుమోయిరా. నీ చాతుర్యంబింక భువనత్రయ ప్రసిద్ధంబయ్యెడు. నీకు రాని విద్యయు నేరని కలయు నిలనుండదు. అష్టసిద్ధులును నవనిధులు స్పష్టంబుగా నీకధీనంబులయ్యెడు. కష్టాలఁ బాసి నిశ్చింతగా మనుము." పొ'మ్మనియెను. ఇట్లు నిజగురువరులవల్ల వరంబులంది యాతండట్లు వన్నెకెక్కె. గురుభక్తి మహిమం బిట్టిది. అభేద భావంబున గురుభజనంబు సల్పిన సభీష్టార్థ సిద్ధియగునను టనిస్సంశయంబు. గురునియందను భవాబ్ధి నీఁదవచ్చు. తద్భక్తివల్ల మువ్వురు మూర్తుల న్వశవర్తులఁ గావించికోవచ్చు. వేయేల? గురుఁడుగాకింక ధరఁ దరింపఁ జేయువాఁ డొకండు గానరాఁడనునది శ్రుతి విహితోక్తి సు'మ్మని సదాశివుండు కాత్యాయని కెఱింగించిన

తెలింగెల్ల మా శ్రీగురుండు మీ సాయందేవునకు బోధఁజేసెను. అట్లజ్ఞానధ్వాంత భాస్కరుం డాతండు పల్కునెడ భాస్కరోదయంబునయ్యె. అప్పుడు శ్రీగురుమూర్తికి సాయందేవుండు ప్రాతర్వందనముసేసి యిట్లు విన్నవించె: 'ఓ మహాకృపాబ్ధీ! నాకిపు డపూర్వదృశ్యంబు కనుపట్టె. అదెద్దియన నేమిచెప్పుదు! మీతోడ నేనును గాశిలోనుండి పూర్వోక్త యాత్రాచరిత్రం బెల్లఁ గన్నారఁ జూచినట్లయ్యె. ఇది జాగ్రదవస్థయో స్వప్నస్థితియో నిరూపించికోఁ జాలనంతటి విచిత్రముగా నున్నదిసుండీ' యని గురుపాదంబుల సాఁగిలఁబడి యానంద పారవశ్యంబున డగ్గుత్తికపడ నిట్టులగ్గింపఁ జొచ్చె: 'స్వామీ! భక్తమానస హంసలరు. పరమహంసలరు. అవాఙ్మానస గోచరంబౌ మీ మహత్త్వంబెంచ సత్యల్పుండ నగు నే నెంతటివాఁడను?

ఉ. ఎంచ ననాదినై వెలసి ♦ యేకముగా బహుతాప్తి నిచ్చ నీ
క్షించి విరించిఁగాంచి హరి ♦ కించి యిల స్గుణధర్మయుక్తిఁ గా
వించి లగించి మించి ప్రభ ♦ వించి యడంచితి దుష్టసంచయం
బంచిత పాదపద్మ! నతు ♦ లయ్యా నృసింహ సరస్వతీ యతీ॥

చ. కలి కలుషంబు న జ్జనులు ♦ కర్మముల న్విడనాడఁగా హవి
స్సులుకలునై సురల్స్వగుల సూరుఁడు ధ్వాంతమునట్ల మోహముం
బెలుచఁగసి, చుచుస్త్రిఘిమఁ ♦ బెంచి కృశించిన ధర్మసేతు వి
య్యల నిలుపంగనైతి,నతు ♦ లివ్వె నృసింహ సరస్వతీయతీ॥

ఉ. ఇంతయినత్త్వమూర్తివి గ్ర♦ హించితి తుర్యము పావనాశ్రమం
బందఱ నుద్ధరింప గల ♦ సంధత దృష్టిని వాక్యమూకత
న్వందుర భర్తృహీనతను ♦ భర్తను బుత్త్రిల వంధ్యతాప్తినీ
వందఁగఁజేసి వందనము ♦ లందు నృసింహ సరస్వతీ యతీ॥

ఉ. ముక్తులకాటపట్టవుము ♦ ముముక్షుజనాళికిఁ గల్పకంబవౌ
సక్తులవేల్పుగిడ్డి వపు ♦ జాయువవేయొడ నార్తిజార్తివై

రక్తిఁ బాపి భక్తులఁ ద ♦ రింపఁగఁ జేయు దయాగ్రసాధ్య నీ|
సూక్తకథా! సదా గొలుతు ♦ నో నరసింహ సరస్వతీ యతీ॥

ఉ. పావనమద్గురూగిజన ♦ వంద్యము తీర్థసమాశ్రయంబు స|
జ్జీవన మర్థిగమ్యము ని ♦ షేవ్యము భవ్యమగణ్య పుణ్య సం|
భావిత దివ్యదేశము భ ♦ వత్పద యుగ్మము శ్రీవిహారనా|
నావిధ వాద్యమద్ది శర ♦ ణంబు నృసింహసరస్వతీ యతీ॥

ఓహో! ఓంకారరూపా! అష్టమూర్తివి జగద్వ్యాప్తిఁ గాంచిన పరమపురుషుండవు. నిన్నెంచ నేరితరము? సచ్చిదానంద మయంబగు మీ శాంతాకారం బస్మద్హృదయ పీఠంబునం దిరంబయ్యెడుఁ గావుత' మనుచు శ్రీ ధీశోపగ్న్యే బలాయు పదంబును మోక్షప్రతిపాదకంబు నొనర్చి సంస్తుతించి మీసాయం దేవుండు శ్రీగురు పాదాంభోజ బంభరాయమానుండై యొడలెల్ల రోమాంచ మొదవ గద్గదస్వరంబున నిట్లు మనవి యొనరింపఁ జొచ్చెను. ఓహో! త్రిమూర్త్యవతారా! జగద్గురూ! మిమ్మెఱుంగఁ జాలని మూఢులకు మీరు పరమాత్ములుగాఁ గానుపించు సామర్థ్యశక్త్యైశ్వర్యగులరగాదే? మీ గేహమునందు రాదనే కాశి యౌగాదే? మహాత్మా! భవదంఘ్రిసంసేవనంబే నాకఖిల పురుషార్థ ప్రతిపాదకం' బనుచుఁ దత్పదంబు లొత్తుచు నాతనిభక్తి కెంతయు సంతుష్టిఁగొన్న యన్నరసింహసరస్వతీ స్వాములవారు ప్రేమమీఱ నాతని కిట్లనిరి: 'భక్తాగ్రణీ! కాశీక్షేత్రంబు నీ కన్నులఁ గట్టినట్లు చూపరించితి. ఇఁక నీవంశమున నిరువదియొక్క తరములవారు సముద్ధర్తులఁ గాఁగందురు. నీవు పరమార్థపురుషుండవు గాన నింకెల్లెడ నా పాద సేవకుండవై యుండఁగలవు. మా స్వేచ్ఛఁ గొన్న నీకింక స్వేచ్ఛాసేవ కార్యము నీకుఁ గల పుత్రులు నిచటనుండఁగాని రమ్మని యానతిచ్చి వారు నిజమఠంబునకుం జనిరి.

సాయందేవుండును వినువటుసేయి లేక యాలుబిడ్డల వెంటఁ బెట్టుకొని యుగభాద్రిక దక్షిణ చతుర్థినాఁటికిఁ దిరిగి గురువుల దరిం జేరి యిట్లనియె:

శిఖరిణీవృత్తము.

నమోయంచు న్నిన్నే నిటఁ గొలుతుఁ జం ♦ ద్రార్ధమకుటా।
ప్రమోదం బయ్యెం దాశ్రితనతజన ♦ ప్రాకట కుటా।
త్రిమూర్తీ! చందు న్వన్నెల పులుఁగు భా ♦ తింగన సఖా।
నమస్తాఘం బొఱన్బరుసపుట యా ♦ న్సంగతికదా ॥

ఆ. మాలకాకి మునిఁగి ♦ మానససరమున
రాజహంసమగుచుఁ ♦ గ్రాలుపగిదిఁ
జవుడు జంబువునను ♦ జాంబవంబౌ భంగిఁ
గన్నమాత్రనిన్నుఁ ♦ గలుషమడఁగు॥

తే. కలుషమిఁకఁ బాపఁ జాలెడి ♦ గాంగజలము
తాపమాపెడి విధుని సు ♦ ధాకిరణము
దైన్యమును నె యడంచెడిఁ గల్ప ♦ తరువుశాఖ
కలుష తాపదైన్యహారము ♦ గదనినుఁగన ॥

ఓహో! గురూత్తమా! మీరు సద్యోవృషపార్థదుల రని శ్రుతిగోచరమై యున్నది. నాకిష్టానుభూతంబు నాయె ననుచు నొడలు మఱచి గంతులు వేయుచు నిట్లు కలస్వనంబున మనోహరంబుగాఁ బాడఁదొడఁగె:

మత్తకోకిల. స్తోత్రపాత్ర జగత్త్రయాత్మక ♦ సోమశేఖర శంకరా।
ధాత్రిసద్గురుమూర్తిగా భవ ♦ తారకాకరుణాకరా।
యాత్రిపుత్త్రుఁడవై జనించితి ♦ వాశ్రితాబ్జదివాకరా।
శ్రోత్రపేయము నీచరిత్రము ♦ శోకనాశక శ్రీకరా ॥

స్రగ్విణి. ఓయతీశాకృతీ ♦ ఓంకృతీ! డాయనౌ
స్థాయియే త్వత్పద ♦ స్పర్శఁ గైలాసమా
మాయ ముస్గందరిం ♦ పంగఁ జేయూతవై
చేయ సత్సంగమున్ ♦ జేర్చు మిష్టాప్తికై ॥

అని ప్రేమలక్షణ భక్తి యుక్తి నస్సంస్తుతించిన ప్రియభక్తుని గురుండాశ్వాసించి యాతనిం దత్పుత్త్రకళత్రాదులం దనయుండటు

నాదటఁ గూర్చుండఁజేసి కన్నతల్లి తనబిడ్డలనట్లు వాత్సల్యంబు మీఱ సేమమరసె. సాయందేవుం డెల్ల న్నివేదించి తామెల్లర మిప్పటికి ధన్యతఁ బడసితి మనుచుఁ దనయిరువురు సుతులను గురువులవారి పాదంబులదరి సాఁగిలఁబడఁజేసెను. ఆభక్తమందార మీవందారు సుందరార్భకులం దగ్రిజాతు శిరంబునం గరం బాదరంబు మెయిం గరంబుం జేరిచి సాయందేవుదెసం గాంచి యిట్లాశీర్వదించె: ‘నాయనా! యీమననాగనాథుండు పూర్ణాయుశ్శ్రీయుక్తుండై మద్భక్తుండై వంశోద్ధారకుండు నుత్కీర్తి సారుండుం గాఁగలఁడు. సౌభాగ్యవతియౌ నీయిల్లాలు సల్లలిత గుణాన్వితయౌ పతివ్రత. ఈయమ కింక నలువురు సుతులు జన్మింపఁగలరు. మ్లేచ్ఛసేవ వల్ల హానియగుంగాన నిఁక నీవదివిడిచి నాకడ నుండెదు గావుత. ముందీవు సకుటుంబంబుగా సంగమంబున స్నానింగి యశ్వత్థ సేవనంబుఁ గావించుకొని రావలె’ నని పుచ్చెను.

అతండాలుబిడ్డలం గొనిపోయి విధివిహితంబుగా స్నానాదికంబుఁ దీర్చికొనిమఱలె. నాఁడనంతపద్మనాభ చతుర్దశిగానఁ బెక్కుజేటి యొష్టున ననంతవ్రతమా నెఱపికొని శ్రీగురుచరణంబులకు నమస్కరింపవలెనని వచ్చుచుండిరి. గురువులు సాయందేవునితో ‘నీవు ననంతవ్రతం బాచరింపుమా’ యనిరి. అందుఁ కీమహభక్తుం డిట్లు ప్రతివల్కె: ‘స్వామీ! మాకింకే యనంతవ్రతం బేమిటికి? మీకంటెనా కనంతుఁ డింకెవ్వఁడు? భవత్పద సంసేవనమే నాఁకేయఁదగ్గ యనంతవ్రతముగా నెంతు’నన్నంత నాదయాస్వాంతుం డాయంతేవాసి కిట్లు బోధింపఁగడంగె: ‘భక్తవరా! వస్తైనను నీవు నానుడువులాలించి యట్లు గావింపుమోయీ! మున్ను కౌండిన్యుండను నొక్కఋషిపుంగవుఁ డివ్వ్రతం బాచరించి యఖిలేష్టంబులం బడసెనుమ్మా’ నావుడు మనదేవుఁ డాయెడ నిట్లడిగె: ‘గురువరేణ్యా! అట్లయిన నీమీ సెలవిచ్చిన వ్రతం బెవరెవ రెట్లు గావించిరో దాననబ్బు పున్నం బట్టిదో పొందనగు లాభ మేమో దయచేసి వివరింపరే’ యనుమనవి సేసి శ్రీగురుమూర్తి

నవిస్తరంబుగా నాతనికదెల్ల బోధసేసెనని సిద్ధుండు నామధారకు నకుం దెలిపెను.

భక్తికాండము — ౬దళము.

నామధారకుండు గురుబోధితానంతవ్రత వివరణం బాకర్ణిం పం గౌతూహలియైనంతనే సిద్ధయోగి యిట్లువచించె: 'నరహరి యతివరులెఱింగించిన తెఱంగిది: చెప్పెదవినుము. అనంత వ్రతా చరణంబున నభీష్టంబులం బడసినవారనేకులు గలరు. అందు ధర్మ జుం డిదిసలిపి తాఁగోల్పోయిన రాజ్యంబునే తిరిగి పడయఁ గలిగె' నని వారనిరి. అంతనాశ్రోత, 'యాధర్మజుఁ డెవ్వఁడు? ఆతనికి రాజ్యంబేల పోవలసె? పోయినదితిరిగి యెట్లులభింపనయ్యె?' ననిపృచ్ఛ సేయుడు గురుండుదెల్పె: 'నేనన్న ధర్మజుఁడు పాండు నందనుఁడు. ఆతని రాజ్యంబు కపటద్యూత మిషంబునఁ గౌర వాపహృతంబయ్యెను. అట్లాతఁడు పదచ్యుతింగని భీమార్జున నకుల సహదేవులను ననుజన్ములను దాము పరిణయమైన సహ ధర్మచారిణి ద్రౌపదిని వెంటఁగొని ఘోర కాంతార సీమలకేగి యటఁ గడునిడుములం గుడుచుచు శ్రీకృష్ణుఁడు తమ కేడుగడ కాఁగలఁడని నమ్మి యెట్లో కాలము పుచ్చుచుండిరి. దుర్యోధ నాదులౌ కౌరవులీ తమ దాయాదుల సర్వస్వంబు హరించి పద భ్రష్టులం గావించి పరాభవించి వారిని వనమార్గంబునఁ బట్టిం చియు నింక విడువరైరి. కుడువఁగూడు దొరక కల్లాడు చుండినవారి సత్త్వంబు హరింపదుర్వాసులనువారట కేగఁ బురికొల్పిరి. పాండవు లన్ననో భక్తితో ననేక వ్రతంబు లాచరించుచుఁ బెక్కు తీర్థం బుల సేవించుచు ధర్మైకవర్తనులై యెన్ని కష్ట నష్టాలకైన నోర్చి యుండిరి. నమ్మినవారి నెమ్మియి నేనిమ్ములం బ్రోచు నమ్మహా నీయుండు కృష్ణభగవానుండు పనిపడు నెడ తానడాయవచ్చి యాదరువై హితంబు పల్కుచుండె: ఒక్కెడ నా ద్వారకానిల యుండు కౌంతేయ శరణ్యంబైన యరణ్యంబునకుం గారుణ్యంబు మీఱ రానయ్యె. అయ్యెడ ధర్మనందనుం డానందపారవశ్యంబు

వంది యానందనందనుని కడ కేగి పాద్యాదు లర్పించి సాకార పరబ్రహ్మ భావంబునఁ దత్పాదాబ్జాతంబులకు మ్రొక్కి తత్సందర్శనంబువల్లఁ దాఁ బరిపూతుండ నైతినని యుప్పొంగి యిట్లు స్తుతి వాక్యంబులం బలికె: 'అనంతా! భవాంతకా! శ్రీశా! హృషీకేశా! పరమాత్మా! పరంజ్యోతీ!

మ. అణురూపంబుననుండఁ జాలుదువు బ్రహ్మాండంబులో నిండియుం
దృణకాష్ఠంబుల విశ్వమంతటను వ్యాపింపంగాంతు సృష్టిస్థితిన్
గుణయుక్తిన్ లయమొందనుంబునను నీ కుంఠేయలీల ల్నారా
యణా! దుష్టాంతక! శిష్టపోష! సత్కృష్ణా! భక్త చింతామణీ!

భూభారంబుం బోలఁగించుటకే యవతరించినవాఁడవు. భారభూతుల మమ్ముల నీభూతలంబున నిల్పనేమిటికో కదా! మమ్ము నీబహిఃప్రాణమ్ములనుచు నిక్కట్టులం జిక్కి యీ దిక్కుమాలిన యడవిలో నక్కిపడియుండఁ జేయనేలకో! నీకృపాలేశంబు మామీఁద గలిగిన మాకీ కష్టాలేల? స్వామీ! ఇంతకాలము మమ్ముపేక్షింతువేలనండీ! నీవుగాక మాకష్టాలు వదలఁ గొట్టఁగాన వాఁడెవఁడిక్కు? నీవే మమ్ముపేక్షించిన మామనికి యింకేమిటి?' యనుచుఁ గన్నీరు గార్చెను. కౌంతేయ మధ్యముం 'డుపేక్ష గాకేమిది?' యనియె. పాండవ మధ్యము దవ్విధము గురుభావంబున నా మురారి కడకేగి యివ్విధంబున బల్కెఁ: 'ఓహరీ! దయానిధీ! భవదీయ కృపా ప్రసారం బందనుక మాపై లేదయ్యెఁగాక మాకీ కష్ట నష్టాలు గలిగియుండవనుట స్పష్టము. ఇఁక నైన లోకవిఖ్యాతమైన మీ పార్థప్రాణమిత్రత్వము సార్థకంబుఁ గాత' యనుచు సవినయంబుగాఁ బలికె. కవలుం ద్రోవదియు నట్లు వినతులయ్యె దుఃఖభరంబున 'అయ్యా! మమ్ముగ్రొయ్యెడ దించి మా వైరులు పాలించుచుఁ దట్టావరించుట పక్షపాతంబుగాదే! మీవంటి మిత్రుల ప్రాపు నందఁదగియు దిగులువడి పోగులవలసె. మాకిప్పటి కైన గట్టెక్కఁ దగ్గత్రోవఁ జూపవే' యని మొక్కపట్టున మొక్కి తట్టుకోఁగా వారి కార్ద్రహృదయుండౌ జనార్దనుండు తరణోపా

యంబయి యచిరంబ రాజ్యలాభం బొదవింపఁదగిన యుత్తమవ్రతం బనంతునిదనుచు నిట్లు బోధసేసె: ‹అనంతుండ నవ్వయుండఁ బూర్ణాకృతిని సర్వవ్యాపి నేనసుండి. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు నాయందె యుందురు. ద్వాదశరాసులు నవగ్రహంబులును నాలోన నున్నవి. చతుర్దశ భువనంబుల కేనస్థానమ్ము. ఎల్ల లోకాలు నావల్లనునికి. కలా కాష్ఠా ముహూర్తాదులు బవలు రేయుం బక్షమాసాబ్ద యుగ కల్పాదులకేన కారణభూతుండ. భూత భవిష్యద్వర్తమానంబుల నెల్లెడ వెల్గుచుందును. వసురుద్రాదిత్యులకేన నెలవు. అబ్ధి పర్వత తృణ వృక్షలతాగుల్మాదు లన్నిటికేనకాపు. దిక్కులకు నేనిక్కను. అన్ని దెసల నాకసమునఁ బ్రకాస్తిఁ గనునదేన. నాకంటెఁ బరమాత్మ స్వరూపంబు భిన్నంబుగాదు. నిర్వికారుండ నవ్యయుండ నజుండ నేనసుండు. సర్వాంతర్యామి ననంతునిఁగా గుర్తించి విధివిహితంబుగా వ్రతంబు నెఱపుదురేని నిష్టార్థంబులంగందురనియె. అదెల్ల నెదన్నెలకొన్న యయ్యుధిష్ఠిరుండు తత్పదంబులంటి ముదంబునఁ దద్వ్రత విధానంబునం దేమేమి దానా లొనర్పవలెనో యెట్లు పూజింపవలెనో యెయ్యెడఁ జేయఁదగినదో మున్నెవరెవరది కావించి యుండిరో సర్వము సవిస్తరంబుగా నెఱింగింపవలయుఁనని వేఁడెను. మాధవుం డపుడిట్లు బోధించె: ‹అనంత వ్రతము భాద్రపదశుద్ధ చతుర్దశినాఁడు మధ్యాహ్నమందు భక్తిగా నాచరించేని నీరాజ్యపదము నీకు లభించెడిసుమ్ము.

పూర్వము కృతయుగమున వసిష్ఠ గోత్రజాతుఁడు సుమంతుండను నొక ఋషి యుండెను. అతని యిల్లాలు భృగు తనూజాత దీక్షాభిధానయా సాధ్వీమతల్లి. వారికి శీలయను నొకకూఁతురుద్భవించె. అంతం గొంతకాలమునకు దీక్ష దివంబుం జేరె. సుశీలయా నాశీల పితృగృహంబునం బెరుఁగు చుండెను. ఆమె సదాచారయై నిజాగారంబున గృహద్వారంబున నలంకారంబుగా రంగుతంగుల తోరణంబులు సింగారించుటనువింతవింత రంగవల్లులు

దిక్కాట స్మృద్ధిం గనుచుండెడిది. మఱియు ననవరతము భక్తి శ్రద్ధలుమీఱ దేవతారాధనంబులుం జేయుచుండెడిది. సుమంతుండు కర్మలోపంబు గాకుండ ద్వితీయ వివాహంబుం గావించుకొనియెను. ఈ రెండవ పెండ్లము కర్కశ గయ్యాళియయ్యె. ఆమె సుగనితోనో సవతికూఁతు తోడనో యెప్పుడు నేదో నొక మునఁ బోరాడుచుండెడిది. ఎట్లో కాలంబు గడచె. దీక్షాత్మజ వివాహయోగ్య వయస్సునందె. తండ్రి తల్లిలేనిపిల్ల నెవ్వనిచేతఁ బెట్టుదునాయని యోజింపఁ జొచ్చె. అతం డరసి యరసి వేద వేదాంగ పారంగతునిఁ గౌండిన్యుం గొనివచ్చి కన్యాదానంబు చేసి యొక సంవత్సరమువఱకు నాయల్లునిఁ దనయింట నుంచుకొనియెను. అయ్యెడ శీలకు నామె సవతితల్లికిని బోరాట మాదిన మున కాదినము పెరుఁగఁ జొచ్చె. ఎట్టకేల కాకష్టదినములనోర్వ గిట్టక యీ యల్లుఁడు తానుం దన సతియు వేఱొకటఁ గుటీర మమర్చుకొని యాటఁ గాఁపురము సేయఁ గోరుచుండెను.

అది విన్నంతనే సుమంతుం డతి ఖిన్నుండై యిట్లు పలికె: "నాయనా! నాపాలిటి పుత్రికాత్ర మీవు నాకు దొరకినది. నాకు కలిసిన సుమ్ములుగ నీయెడ నదియ గాఁపురముగదా! మహాదేవా! యిదెక్కడి సంసారకలహము! ఎట్టి కర్మసూత్రాలు నాకు దాపరించె! కర్మములు నిరుపయను సాగవయ్యె. చెప్పిన మాట వినవయ్యె. తుదకుఁ గన్నకూఁతు నల్లునిం జూచుకొను చుండు ప్రాప్తముకూడఁ దప్పిపోవుచున్నదయ్యె. ఏమి సేయుదు" నని బిట్టుగ్గు వగచుచు శ్వసించుచుండఁగా కౌండిన్యుండిట్లు పలికెను: "మామగారూ! మీరిందులకు చింతపడవలదు. నా కసు విద్యార్థికి నడుదగదు. అట్లుంటం దపోవాసి యగానని యిట్లుంటిని. అయినను దేవుని సేవక యాత్రికు మర్యాద చేసికొని 'గృహస్థ' 'నామ' యనుకొనుచుఁ గాలక్షేపము సేయుదు మీగా నిదూరానికిఁ బోవూ నెను. అనుదినము మీబిడ్డను మీరు చూచుకొనుచు నుండవచ్చునాయె. సుంతయుఁ జింతింపఁ

బనితో దన్నంత నాసుమంతుండిట్లను: 'నాయనా! ఇంకఁ బం
డ్రెండు దినాలైన నోపికపట్టి యింటనుండవలెను. ఈభాద్రపద
శుద్ధ త్రయోదశినాఁడు వెడలిపోవచ్చు'నని బతిమాలఁగాఁ గౌండి
ణ్యుం డట్లయని సర్వసిద్ధిదమగు నాసుముహూర్తంబుకొఱకు వేచి
యుండి యలనాఁడు భార్యాసహితుండై పయనము గాఁబోవు
చుండె. అట్టియెడఁ జింతాజడంబగు మోముతో సుమంతుఁడు
మటమట లాడుచున్న తన పెండ్లముదెసఁ జూచి యిట్లనియె: 'ఓసీ!
అమ్మాయి వెళ్లుచున్నదిగదా. త్రోవబత్తెమునకే వరిపేలపిండియో
యింత కట్టియియ్యవలదా?' యనెను. ఆకర్కశాత్మురాలు
మోమటు త్రిప్పుకొని చివ్వున లోనికిఁబోయి పెళ్లునఁదలుపుమూసి
కొని 'నేనియ్యనుబొ'మ్మని తలకట్టుకొని పండుకొనెను. సుమం
తుఁడు నెత్తినిబాదుకొని దుఃఖింపఁజొచ్చెను. శీల తండ్రినూరార్చి
'పోయివచ్చెద' ననియె. అతఁడు మిన్నకుండలేక దొడ్డిత్రోవను
బోయి వంటవసారలో మూలనొకవిస్తరిలోఁ గానుపించిన గోదుమ
పిండిని దెచ్చి పొట్లముకట్టి యిచ్చి వారిని బండిమీఁద నెక్కించి
సాగనంపెను. వారు కొంత దవ్వేగిరి. మఱునట నేటియొడ్డున
మాధ్యాహ్నికంబుఁ దీర్చికొనఁ గౌండిణ్యుం డుపవిష్టుండయ్యె.
అచ్చోఁ బెక్కురు రక్తాంబరధారిణులౌ సుందరీమణులు వేర్వేఱ
కలశంబులుంచి పూజించుచుంటంగాంచిన శీల వారిం జేరఁబోయి
'అక్కలారా! మీరిక్కడఁ గావించుపూజయే' మని యడిగెను.
వారు తామాచరించునది సర్వసిద్ధిదమా యనంతవ్రతమనిరి. అంత
నీయమ వారిం దద్వ్రతాచరణ విధానంబు సవిస్తరంబుగఁ దెల్ప
రాయని ప్రార్థింప నందొకముత్తైదువ 'కూర్చుండుము. చెప్పెద'నని
యిట్లుబోధించె: 'అమ్మా! ప్రతిభాద్రపదశుక్ల చతుర్దశినాఁడును
జతుర్దశగ్రంథి యుతంబౌ రక్తవర్ణపు సూత్రదోరకం బమర్చికొని
వచ్చి ప్రవాహోదక స్నానంబు విధివిహితంబుగా నాచరించి
యెఱ్ఱచీరను గట్టుకొని కుంకుమాద్యలంకారంబులం జేసికొనునది.
అంతఁ బంచపల్లవయుత జలపూర్ణ కలశంబొక్కట స్థాపించి పూజిం

చునది. పిదప నొక నూతన వస్త్రమున నానారంగులతో నష్టదళ పద్మంబుం జిత్రించి యద్దానిపై దర్భమయ సర్పాకృతి నమర్చి యుంచి సర్వపాపహారిని శేషశాయిని బరాత్పరుని జతుర్భుజు శంఖ చక్ర గదాధరుఁ బింగాయుతాక్షు ఘనశ్యాము శ్రీమదనంత స్వామిని భక్తితో ద్వాదశాక్షరీ మంత్రయుక్తముగనో పురుష సూక్త విధానంబుననో విష్ణుసూక్త క్రమంబుననో యథాయోగ్యం బుగా నారాధించి 'సంసారగహ్వరే' యను మొదలుగాఁగల మంత్ర ముచ్చరించుచుఁ దోరము కుడిచేతఁ గట్టుకొని జీర్ణదోరక విసర్జ నంబుఁ గావించుచుండునది. పిదపఁ బదునాలుగు గోధూమా పూపంబులం బాయసంబును దగుదక్షిణతో నొక వేదవిప్రునికి దానమీవలెను. అంత యథాశక్తిగ బ్రాహ్మణులకు సబంధు మిత్రంబుగ భుజియించునది. ఇట్లు పదునాలుగేండ్లు వరుసగా నీవ్రతంబు నెఱపినమీఁదట నుద్యాపనం బొనరించి బ్రాహ్మణ సమారాధనంబుఁ గావించి చతుర్దశ ఘటదానం బొనరింపవల యును. ఇట్లు వర్తించుటం బురుషార్థసిద్ధి యగుచున్నది. కావున నీవిధంబునం గావింప నిశ్చయించి మాతోడఁ బ్రారంభించెదవుగాక' మని యానారీమణి యీ బాలామణికి దోరాలంకారము దాఁ దా లొసంగె. శీలయు నగణితభక్తింపఁ బొంగి యనంతస్వామి నుక్త రీతి నారాధించి పితృదత్త గోధూమపూపంబులం బొక్క విప్రునకి వాయనమిచ్చి తోడి సువ్రతలకు దెలుపుకొని వారివల్ల సెలవుఁ గొని తిరిగి బండిమీఁద గృతానుష్ఠానుఁడౌ భర్తతోడ సాగి పోయెను. ఈదంపతుల కనతిదూరంబున నమరావతీ సదృశం బగు పురవరంబొక్కటి పొడకట్టెను. అంతం గొందఱు పౌరులు శీలాకౌండిన్యుల కెదురుగావచ్చి స్వాగతంబిచ్చి సబహుమానం బుగాఁ గొనిపోయి తత్పురంబునఁ జిరంబుగాఁ గాపురంబు సేయ వలయునని యభ్యర్థించిరి. కౌండిన్యుండా మాట నంగీకరించి యచట నుండెను. అంత ననంత ప్రసాదంబున వారి కైశ్వర్య సంపత్తి యచట నిరంతర సౌఖ్యంబు లందుచుం గాలంబుఁ బుచ్చుచుండిరి.

ఇట్లుండ నొక్కనాఁడా కౌండిన్యుఁడు తన యిల్లాలిచేత నున్న దోరంబుం బరికించి 'యేమిది? నన్ను వశపఱచుకొనుటకా యిట్టిరక్తసూత్రమ్ము బంధించుకొంటి'వని పృచ్ఛసేసె. తత్సాధ్వీమణి యయ్యది యనంతుని తోరమనియుఁ దత్కృపవల్లనే తామనుభవించుచున్న యైశ్వర్యంబు తమకు లబ్ధంబయ్యెననియుం బలికెను. రుసి యాదాలకుంగినిసి బలాత్కారముగా నాదోరకంబుసు ద్రెంచి, 'ఓసీ! యెంతమాట పలికితివి? ఆయనంతుఁ డెవ్వఁడు? ఏది లభించినను నాతపోమహిమవల్లనే కాదే? నన్ను నీయధీనునిఁ జేసికొనుటకై నీవిట్లు కట్టుకొన్నావని గ్రహింపలేననుకొన్నావా?' యనుచు నద్దాని నగ్గిలోఁ బాఱవైచెను. శీల యది కని, 'అయ్యో! అనంతుని తోరము తగులఁబెట్టుదురా?' యని పరుగునఁబోయి నిప్పులోనుండి యద్దాని నివలికిఁ దీసి పాలలోనునిచె. ఏమైన నతికాలంబున వారిసంపదలెల్లమాసె గోధనధాన్యాదులెల్లఁ జోరగ్రస్తంబులైపోయె. హితులెల్లరహితులైరి. తుదకిల్లుకూడఁ బరశురామప్రీతియై సర్వస్వమ్ముం గోల్పోవవలసె. అప్పటికిఁ గౌండిన్యుం డనుతప్తచిత్తుండైయిట్లనుకొనును. 'ఆనాఁడు తొందరపాటున నేనుజేసినయపచారమునఁగావలయు నిదెల్లనిట్లుసోసఁగె. వృథాకోపంబూని మత్తుండనై యాతోరంబునగ్గిలోఁ బడవైచితిని. ఆయనంతుండందులకు నామెడఁ గ్రుద్ధుండౌట నాకిట్లు దీనత ప్రాప్తించెను. ఇఁక నిప్పటికైన బుద్ధి తెచ్చుకొని యాతని శరణుఁజొచ్చెదఁగాక. శ్రీశుండౌ నాతని దర్శింపఁ గలుగువఱకు నేనిఁక భుజింపనొల్ల'నని కృతనిశ్చయుండై యాతనినే ధ్యానించుచు 'ననంతా! యనంతా!' యనుచు నితాంతంబెలుఁగెత్తి పిలుచుచు వనాంతంబుం జేరెను. అచ్చోఁ బుష్పఫలాకీర్ణంబౌ నొక్క పెద్ద మామిడిచెట్టును జూచెను. అదేమి చిత్రమో కాని తచ్చూతవృక్షంబునం బక్షిజాతంబునం దొక్కటియేని వ్రాలకుండెను. కౌండిన్యుఁడద్దానిదగ్గఱకుఁబోయి 'నీవనంతు నేనాఁడైనం గాంచితే?' యని యడిగెను అందులకామ్రము బిట్లను: 'నాకింకఁ దద్దర్శనంబు లభింపదయ్యె. నీకటనే నగపడిన నీనా

దశమగూర్చి నివేదింపు'మని సూచించె. అటుపోని ముందునకుం బోయి వేఁగనప్పుడుఁ దిరుగాడుచు నొక్కపరకమైనం గొంకసేరని సవత్సక ధేనువుంగాంచి 'యనంతుం జూడలేదా?' యన నదియుం బాలంబు ఖాళిఁబల్కె. అతండు మఱికొంతదవ్వేగి యాయాపు రీతినే చరించుచున్నదాని నొక్కయాఁబోతుంగాంచి 'యనంతుం జూచితివా?' యన నదియు నట్లె బదులాడె. పిదప మఱికొంత ముందునకు సాగఁగా జోడుకొలంకులగపడెను. అందలి జలమొక దానిలోనుండి మఱియొకదానిలోనికిఁ బ్రవహించుచుండెను. ఆ సరస్సు లుత్ఫుల్లకమల కల్హార కైరవాద్యనేకపుష్ప విరాజితంబులై మనోజ్ఞంబులయ్యె బకమరాళాది విహగసేవితంబులై గానుపించెను. కౌండిన్యుండందుల కబ్బురపడి యనంతుంగూర్చి యటను నారసి పూర్వోక్త ప్రత్యుత్తరంబునె పడసెను. పిదప నాతని కగపడిన గర్దభంబును గుంజరంబునుం గ్రమంబుగా నట్లులే పలికెను. తుదకు మనమూని వేసారి నిర్విణ్ణుండై ప్రాణత్యాగం బొనరుప సంకల్పించుకొని నేలంగూలెను.

అప్పటి కనంతస్వామి యొక ముదుగు బాఁపని వేసముఁ దాల్చివచ్చి యనంతుం జూపెదరమ్మనుచుఁ గౌండిన్యుకరంబూని లేవఁదీసి వనమధ్యంబునకుం గొంపోయెను. అహో! యేమి చిత్రము? అచ్చో మహైశ్వర్యంబుఁ గొలుపు నగర మధ్యంబునం దొక మహోన్నతమణి విరాజమాన సింహాసనాసీన సుందర విగ్రహంబు గనఁబడెను. శీలాధవుం డామహా మహిమాన్వితు నచ్యుతు మాధవుం గాంచి యాతని యనంతుండని యెంచి యిట్లు సంస్తుతించె:

భుజంగ- అనంతా! లసత్సద్గు • ణానందధామా!
కనం గల్మషఘ్నా • గణ్యా! త్రిధామా!
వనాంతంబునం దిప్డు • [illegible]ధామా!
మునిధ్యేయ! గోవింద! • మా[illegible]సీమా!

శా. శ్రీవత్సాంకిత! భక్తపాపదమనా! • శ్రీశా! హృషీకేశ! న
ద్భవా! భాసిత దేవదేవ! నిఖిల • బ్రహ్మాండముల్నిండుటం

గావే విష్ణువ! వన్యునేనెఱుఁగ ధ ♦ న్యంబయ్యె జన్మంబిఁకం
గావంగా శరణన్న నాదొసఁగుల ♦ న్సైరింపు, నారాయణా!॥

అనుచు సాష్టాంగ దండ ప్రణామంబు సేయం దద్భక్తి స్నేహంబునకు స్వాభీష్టాంతరంగుండై యయ్యాశ్రితేష్టార్థ ప్రదుండాతని సంతుష్టి నందించి దారిద్ర్య విచ్ఛిత్తియు ధర్మాప్తియు శాశ్వత వైకుంఠ ప్రాప్తియు నొదవుతమని మూఁడువరాలొసఁగెను. అంతని తాంత సంతోషాక్రాంతస్వాంతుండైన కౌండిన్యుండా నియంతయా ననంతస్వామి సన్నిధిని తెలోగ్గి తామార్గ మధ్యంబునం గాంచిన యామ్ర వృషభాదికంబులందలి యద్భుత వైచిత్ర్యంబులం గూర్చి యుగ్గడించి వానివాని కాయా స్థితిగతు లేల కలిగె నెఱింగింపవేయని ప్రార్థించెను.

అందులకనంతస్వామి యీవిధంబున వివరించెను: (ఓయీ! చెప్పెద, వినుము. మున్నొక విప్రుండు విద్వాంసుండైయు వినయంబుఁగనక గర్వించి సర్వదా వివాదంబులతోఁ గాలంబు పుచ్చునేకాని తానేర్చిన దానిలో నావంతయే నెయ్యొక్కనికిం గఱపినవాఁడు గాఁడయ్యె. తత్ఫలంబుగా నాద్విజుండ మఱుపుట్టువున నట్టిద్విజాస్పృష్టామ్రవనిజంబై యడవిపాలయ్యెసుమ్ము. ఇఁకఁ బూర్వభవమందుఁ జవిటినేల దాన మొనర్చినందులకు ఫలముత్తర జన్మమున నంతమేయని పసరమాటగా నెఱుంగుము. కలిమికలిగియు నొరుల కేనాఁడు నిడమిం దిననేరని యాఁబోతు గావలసె. ఇరువు రక్కసెల్లెండ్రు పరస్పరదానంబొనర్చికొంట నాకొలఁకులు జంటగానుంట. మఱిక్రోధంబువల్ల గాడిద యాటయు మత్తత వలన నిభత్వమును సిద్ధింపనొటయుం దెలియుము. తుదకనుతాపంబువలన నీచిత్తంబు శుద్ధంబొట నావృద్ధ బ్రాహ్మణాకృతితో నీకుం దారసిల్లినవాఁడనేన. ఏమైన నవెల్లం దమ్ముఁగూర్చి నాకుం దెల్పుమన్నందుననే వాని కాయాస్థితులఁ దొలఁగించి మంచిగతులను గల్పించుచున్నాఁడను. నీవో పునర్వసు ప్రాప్తిని నక్షత్ర మండలంబున సంచరించుచుండెదు గావుత' మనియె. అంతటి

నుండి కీలాకౌండిన్యు లైహికసుఖంబు లవిచ్ఛిన్నంబుగా ననుభ వించి తుదకు స్వర్లోక వాసులైరని శ్రీకృష్ణుండు ధర్మనందనున కుద్బోధింప నాతండుం జెప్పిన నచ్చుభక్తితో నట్లొనర్చెం. దాన శత్రువిజయంబుఁ బడసి తాఁగోల్పోయిన రాజ్యంబునే మరల సంపాదించుకోఁగలిగెను. ఇక్కడను పెక్కుగా వ్రతమాచరించు చుంట నీకంటఁబడినాయెను. పెక్కుమాటలేటికి? నన్నియు యిన్నియు ననంతు నర్చించువారిలోఁ బుమర్థంబులు వడయనివారు లేనే లేరు. కావున నోసాయందేవా! నీవు కౌండిన్యగోత్రుండవుగదా. కౌండి న్యుండే దేవు నాశ్రయించి యుద్ధరింపంబడె నా దేవు ననంతు నాశ్ర యింపుము. వ్రతములలో నెల్ల నగ్రగణ్యంబు నగణ్య పుణ్య ప్రదంబు నానీ వ్రతంబు నీకు శరణ్యంబగుత. ముందింక మననాగ నాథుండుం దత్సంతతియుం దద్వ్రతం బనవరతం బనుష్ఠించి కృతా ర్థతఁ బడసెదరుగావుత'మని శ్రీగురూత్తముండు తద్వ్రతోత్తమ త్వం బుద్బోధించుడు సాయందేవుం డత్యంతభక్తితో ననంతవ్రతం బప్పుడా సంగమంబునం గావించి పిదప శ్రీగురునారాధనంబు సలిపి గీతవాద్యపురస్సరంబుగా నారతి నీరాజనంబులిచ్చి బ్రాహ్మణ సంత ర్పణంబును గావించెను. యతివరుండు దాని కెంతయుం దనిసి వారు కోరిన వరములొసంగి వీడ్కొలిపిరి. సాయందేవుండును దన దార పుత్త్రుల నింటడించి తిరిగివచ్చి గురుపాదసేవకుండై కృతార్థతంబడ సెను. నామధారకా! మీ కులవృద్ధులకు శ్రీగురుం డెట్లు ప్రసన్నుండయ్యెనో చూచితే? ఇంకేమి కావలయు? మీ తాతలు మీకు నృసింహసరస్వత్యాఖ్యమగు పెన్నిధినే యార్జించిరాయెను. ఇంతకంటె నుత్కృష్టంబౌ నిధానం బేదిగలదు? తద్వంశంబునం దీవు జన్మించుటగనుట నెంతయు ధన్యుండవు సుమీ' యని సిద్ధుండు వల్కెను.

భక్తికాండము — ౭ దశము.

నామధారక సంప్రశ్నంబున సిద్ధుం డన్యాలికథ యువ్విధం బునం దెలిపె: శ్రీ గురుసేవకులైనవారిలోఁ దంతుకాఖ్యుం

పోకఁడు. వాఁడు నిత్యమును మూఁడు జాములగువఱకు నాయా గృహకృత్యములను నిర్వర్తించుకొని శ్రీ గురుమఠంబునకు వచ్చి యచ్చో ముంగిటనూడ్చి నీళ్లుచల్లి ముగ్గులువెట్టి దూరమునుండి దండప్రణామంబుఁ జేసి పోవుచుండెడివాఁడు. ఒకానొక శివరాత్రికి వాని చుట్టాలెల్లరు శ్రీశైలయాత్రకై వెడలిరి. వార్లు తంతుకునిఁ గూడఁ దమతో రమ్మనిరి. వాఁడువారికిట్లనియె: ‘ఓ వెఱ్ఱివాండ్లారా! శ్రీశైల మెక్కడనో యున్నదని కాళ్లీడ్చుకొనుచుఁ బోవనేల? శ్రీ గురుమఠంబుకంటె శ్రీశైలంబు వేఱొకటికలదా? మల్లికార్జునుండన నీ శ్రీగురుండుకాక వేఱొకండు కలఁడా? నే నింకెక్కడికిని రానుబొం’డనెను. వారీమూర్ఖున కేమి తెలియు’నని వానింబరిహసించుచుఁ దమత్రోవను దాము శ్రీగిరికేగిరి. అట్లె మఱికొందఱా యూరివారుండనిరి. వారందఱనంపి తంతుకుండు గురుసేవార్థమరుగఁగా స్వాములవారానాఁడు వానిం బలుకరించి, ‘మీవాండ్రెల్లరు శ్రీశైలమునకుఁ బోఁగా నీవొక్కండ విక్కడ నుండనేల?’ యని ప్రశ్నించిరి. తంతుకుఁ డందులకుం జేతులు కట్టుకొని యిట్టు బదులువలికె: ‘మహాత్మా! మావారి మూర్ఖత కొలఁది నేదో జాతిని జూడఁబోయిరే కాని మీ పాదాలయందు లేని క్షేత్ర తీర్థంబు లేవి?’ యని మ్రొక్కి నిత్యసేవఁ గావించి పోవుచుండెను.

మహాశివరాత్రినాఁడు వాఁడుపవసించి మధ్యాహ్నవేళ స్నానార్థము సంగమంబునకేగి మునిఁగివచ్చి గురులకు నమస్కరించిన తంతుకునెడ దయగొని వారిట్లనిరి: ‘ఓరీ! పామరా, మీ యింట నందఱు శ్రీశైల మల్లికార్జున దర్శన కాంక్షనర్థిఁ బోఁగా నీవొక్కఁడ విక్కడ నున్నాఁడవు కాఁబోలును. నీవెన్నఁడైన శ్రీగిరిఁ జూచితివా లేదా?’ యనఁగా, వాఁడు ‘స్వామీ! యేలినవారి పాదాలుదప్ప నే నింకేదియు నెఱుంగను. అన్నియాత్రలు నాకిందే యగు’నని నిజమనోనిరూఢిని వెల్లడించెను. శ్రీగురుండు వాని నిబ్బరంబున కబ్బురపడి దయతో దరికిం బిలిచి వాని కిట్లనిరి: ‘భక్తా! యిదిగో నీ కిప్పుడు శ్రీశైల మగపడఁజెద.

నీవి నాపాదుకలు గట్టిగాఁ బట్టుకొని కనులు మూసికొమ్మనంగాఁ 'జిత్త'మని వాఁడట్లు చేసెను. అమానుషానుభావుం [illegible] నాతని క్షణమాత్రంబున నా గిరిరాజంబునకుఁ జేర్చి పాతాళగంగా తీరంబు నన్నిలిపి 'కనులు తెఱచి చూడు'మనియె. వాఁడింతలోఁ గుడిక మొలఁకువఁ గన్నట్లయ్యె. తంతుకుఁ డద్దిరఁ గాంచి వెఱఁగుపడెను. శ్రీగురుమూర్తి వానిని 'భ్రాంతిగొన్నట్లున్నావేమిటికి? ఇదే శ్రీశైలము. [illegible] రాదికంబు సర్వ [illegible] శ్రీమల్లికార్జునస్వామిని సందర్శింపుము.' పొమ్మని యనుగ్రహించిరి. వాఁడట్లు పోయి బంధు గులం గలిసికొనఁ గలుగ, వారు వీనింగని 'యేమోయీ! యీదర్శ నము గిర్శనము నాకక్కఱలే దన్నవాఁడ వీవని మా వెంటఁబడి వచ్చితివి?' యని పరిహసించిరి. తంతుకుఁడు వారితో [illegible]: 'నిజముఁ జెప్పుచున్నాను. నేనింతకుముందు నగరంబున నున్నవాఁడ నిం కనొక గడియసేపైన నైనదో లేదో! గురునాథులవారు నన్నిటకుఁ దీసి కొనివచ్చినారు. [illegible]. కాని వారెవ్వరును నమ్మరైరి. 'వీఁడును మన నగరమునందుండి మనవెంట నంటియే వచ్చి యుండవలె'నని యనుకొనిరి. 'ఎవరెట్లనుకొనినఁ గాక నా కే'మని తంతుకుఁడు వేగవేగముగా [illegible] గొని గంధపుష్పాక్షతలం బిల్వపత్రంబులం గొని లింగార్చనం బొన రింపఁబోయెను. ఏమి చిత్రము! మన భక్తునికట మల్లికార్జున లిం గంబునకు బదులుగా శ్రీగురుఁడే [illegible] ముండి వందారుభక్తు లంద ఱర్పించు పుష్పపత్రాదులంబు లందుకొనుచున్నట్లు గానవచ్చెను. అదిగని క్షణమాత్రంబున విస్మితుఁడై యుండి యంతలోఁ దెలివి తెచ్చుకొని శ్రీగురుండే శంకరుఁ డౌట నిస్సంశయంబుగఁ దాఁ యని యత్యంత భయభక్తులతోఁ దర్శనార్చనంబుఁ గావించి ప్రసాదంబు సేక రించి పొంగుచుఁ బాతాళగంగా తటంబునకుఁ జేరెను. అచ్చో శ్రీగురుం డెదుటంబడి నాతనిం గాంచి, 'యింక నిట నుం దువా? లేక పోదమా?' యని యడిగెను. అంత భక్తుండను: 'ఓ మహాత్మా! యేమి చిత్రమో! గొప్ప విచిత్రము చూడవచ్చితి

లింగార్చన మొనర్చివత్తమని దేవళంబునకుం బోయితి. నాకచ్చోట లింగము గపడక పోఁగాఁ దామే యందుండి యందఱ పూజనంబు లందుచున్నట్లు కానుపించెనే. కొండ తల క్రిందనుండ గులకఱాలకై గాలించు మాదిరి దగ్గఱనున్న మిమ్ము విడిచి యింత దూరమునకు వీరెల్లరును రానేమిటికో నాకు బోధపడలేదు. మీరు నరాకృతి నందిన సాక్షాత్పరమేశ్వరులరకారే? నివురుగప్పిన నిప్పువైనుంట మీ మహిమ మందబుద్ధులకు గోచరము కాకయున్నది. ఇంక మిమ్ము వీడి నేఁజేయునదేది? మీ పాదాలవద్దఁబడియున్న నన్నిమ్మెడకుఁ దీసికొనిరానేల?' యన స్వామి 'యట్లుకాదు. సర్వవ్యాపకుండౌ నీశ్వరుం డొక్కండ యైనను స్థాన మహిమంబును లేకపోలే' దనెను. అంతం దంతయుఁ డిట్లు పల్కె: సాక్షాత్పరబ్రహ్మ స్వరూపులరౌ తామే యిట్లు సెలవిచ్చుచున్నారే. ఇందలి విశేషమేమో నాయందనుగ్రహించి వివరింపవలయునని గురుపాదంబులకు మ్రొక్కెను.

అందుపై స్కాందోక్తమొకగాథ యిట్టుల గురుబోధితం బయ్యెను: 'ఓయీ! మహాశివరాత్రినాఁ శ్రీశైలంబున నపార మహిమంబు కలదని తెలుపు నీగాథ వినుమా: మున్ను కిరాతదేశంబునఁ బరాక్రమశాలియు శ్రీమంతుండును విమర్షణుండను నాతఁడు నేతయైయుండె. ఆ నరేశ్వరుఁ డీశ్వర భక్తుండే కాని గ్రాహ్యాగ్రాహ్య భక్ష్యాభక్ష్యాది వివేకంబులేక పరస్త్రీలంపటుండు గా నుండెడివాఁడు. ఏమైనను నృత్యగీతాదికంబులతో నిత్య లింగార్చనంబు మాత్రము మానెడువాఁడు గాఁడు. ఇఁక శివరాత్రినాఁటి పూజావిశేషంబుం గూర్చి చెప్పనేల? అట్టి యారాతని దేవేరి మహాగుణవతి. పేరఁ గుముద్వతి. అనూన పతిమతి నతిభక్తిం బశుపతి నారాధించు వాఁడయ్యెం బరసతీరతుండౌటకుం గతంబారయఁ జాలక యారాతని నొకనాఁడు వినయావనతయై యిట్లు ప్రశ్నించెను: 'నాథా! మీరనుగ్రహించి నన్ను దురాత్మురాలినిగా నెంచక సహించెదరేని మీవల్ల నొక్క యంశము తెలిసికొనవలెనని నాకుఁ

గుణజాలము కలదు. ఆహారశయ్యాదులందు నియమం బేదియుం బాటింపని యీ కీశ్వర భక్తిమాత్ర మింత నిశ్చలముగా నుండుట కూడ నా కాశ్చర్యక మగుచుండును. ఇదెట్లు సాధ్యమాయెనో దయతో నాకు బోధింపఁగోరెద ' ననియెను. భూమీశ్వరుం డందులకు నవ్వుచు నిట్లు బదులుచెప్పఁదొడఁగెను: 'ప్రాణేశ్వరీ! నీయడిగిన దానికేను గినియఁ దగినది కాదు. కాని నీసందియముఁ దీర్చుటకు ముందు నా పూర్వజన్మవృత్తము నీ కెఱిఁగింపవలసి యున్నది. కావునఁ జెప్పెద వినుము.

మున్ను నే నొక గొల్లవానివాకిట మందనుగాచు కుక్కనై యుంటిని. అపుడొక మాఘ మాసమున మహాశివరాత్రినాఁ డభిషేక పూజనాదికంబులు సేయుప నూరివారెల్ల రాయూరి శివాలయమునకుఁ బోయిరి. ఆనాఁడందఱు నుపవసింప వలసినగాన మా యజమానునింటఁ గూడువండుకొనను లేదు. నాకు వేయను లేదు. కాన నేను నందఱితోఁ బాటుగా నుపవసించిన దానవైతిని. నాఁడు ప్రదోషవేళ నాగోపాలు నింటినుండి యాలయముగా దేవళంబునకుఁబోవ నేనును వారివెంటఁ దోఁకాడించుకొనుచు నెంగిలి యాకులకొఱకు గాలించుచుం బోయితిని. జనులెల్లరుం దలకొక దివ్వటించేతఁగొని శివ సంకీర్తనము సేయుచు నాలయము ప్రదక్షిణా లొనరించుచుండిరి. అపు డాఁకొనియున్న నే నాగడ నాకే కొంచెమైనం గతుకఁదగ్గది దొరకునేమోయను నాసతో మెల్లఁగా గుడిలోఁ బ్రవేశించితిని. అన్నిమూలలం దిరిగిచూచుటయు నా శివలింగము నాకంటఁబడెను. గర్భాలయమునందుండి పూజించుచున్న యర్చకుఁడు నన్నుఁజూచినంతనే 'కుక్కను గొట్టుఁడు కొట్టుఁ'డని కేకలువేసెను. నేనవ్వలికిఁ బాఱిపోఁ జూచితిని. కాని సింహద్వారమునకడ నందఱో మూఁగియుండుటవ వారిలోనుండి సందుచేసికొని దూఱిపోవుదమన్న నింతయైన వలనుపడలేదు. కొందఱు కఱ్ఱలు చేతఁగొని నన్ను బాదుటకై తఱుమఁగా వారిబారినుండి తప్పించుకొనుటకై ముమ్మాఱు గుడిచుట్టు తిరిగితిని. తుదకొక

ఘాతంబువడ ద్వారదేశంబునం గూలితిని. ప్రాణాలు పోవ నం దెవ్వలో నన్నావలికీడ్చిరి. తిననేదియు దొరకమినా నుపవాస ఫలం బునను నాహారాన్వేషణంబున సంఘటించిన శివపూజా దర్శనంబు నను బ్రాణాలు దక్కించుకొనఁజేసిన జతనంబునం బరువిడుటలోఁ బ్రదక్షిణాలైన పున్నెంబునను ద్రోవకడ్డము నిల్చినవారి చేతుల లోని దివ్వెలకంటెఁ బడుటనైన దీపమాలికా సందర్శనంబువల్లను దుదకు శివరాత్రినాఁ డాలయ ద్వారంబుననే మరణించుటను నాకు వెనువెంటనే యీమాత్రపు జ్ఞాన సంపత్తియు నృపతిత్వం బును సిద్ధింపఁగలిగెను. ఇంతయేకాని శుక్లబుద్ధిమాత్రము వదల లేదన్నది నిక్కువంబు. ఇఁక నీ విట్లడిగితివని కోపింపనేల? నావి దురాచారాలని నేనెఱింగియు మానలేకున్నాను. ఏలన, జీవుఁడు పూర్వ సంస్కారానుసారముగా నడవవలసినవాఁడే సుమ్మీ' యను భర్తృప్రోక్త తత్పూర్వ జన్మవృత్తం బత్యాశ్చర్యం బుతో నాలకించిన కుముద్వతీదేవి తత్పదంబులంటి యిట్లుఁ బ్రార్థించెః 'ప్రాణనాథా! ఏమో యనుకొంటి. నన్ను మన్నింపుఁడు. మీరు శైవాగ్రగణ్యులరు. సర్వజ్ఞులరు. మీ పూర్వ వృత్తం బెఱింగింప నామనంబునందలి తమకంబూఱ డిలుటలేదు. నాయందనుగ్రహించి నాతొంటిపుట్టువున నేనేమై యుంటినో యదియు వివరింపవేఁడెద' నన నతఁడు మందహాసం బుతో నిట్లుఁ జెప్పఁదొడంగెః 'ప్రేయసీ! అట్లయినఁ జెప్పెద వినుము. మున్నొకవేళ పావురమవై శ్రీశైల ప్రాంతారణ్యంబున నుంటివి. ఒక్కెడ నీవు పొట్టఁబోసికొనుట కడవిలో నొక చెట్టు మీఁదినుండి మఱొక చెట్టుమీఁది కెగురుచుఁ జూచిచూచి యెటనో లభించిన మాంసశకలము నీ చంచూపుటంబునం గఱచికొనియెగిరి పోవుచుండఁగా నీనోట నామాంస గ్రాసంబుం గాంచిన యొక చీమరపిట్ట యద్దానిని నీవద్దనుండి లాగుకొనుటకై నిన్నుఁదఱుమఁ జొచ్చెను. నీవద్దాని కందకుండ నెట్లయినఁ బ్రాణాలు దక్కిం చుకోవలెనని శ్రీశైల మల్లికార్జునాలయ శిఖరముచుట్టు నల్లాడి

యల్లాడి తుదకు దేవేరి కంఠగత ప్రాణంబైనంత నది నిన్నుఁ దలంచి నీవు తెచ్చుకొన్న ఫలలంబును గ్రసించి దాని ప్రోవ నదిం బోయెను. అట్లయిన శిఖర ప్రదక్షిణ ఫలంబుగా నీకీ రాజ్యాధిపత్యంబు సంప్రాప్తంబయ్యె సుమ్మా. శివానుగ్రహంబువల్లం గలుగు మేలెంతటిదో గోచరించెనే? యనియెను.

అందులకా దేవేరి యచ్చెరువడి తానింక నిరంతరము స్మరణశయభక్తితో నానిరతమ్మయు నారాధించుచుండునటుచుం దాముభయులకొ భవితవ్యంబుం దెల్పవలయునని యభ్యర్థించెను. సతీకృత విమర్శనంబున కానందంబుగదుర నాపిమ్మట [illegible]నం దెలుపందొడంగె: "సతీ! నేను సింధుదేశంబున రాచకొంమున నుదయింపనున్నాఁడ. నీవు సంజయాదేవి రాజపుత్రివై సువ్రతవై నన్నుఁ జేపట్టనున్నావు. తదనంతర భవంబున నేను సౌరాష్ట్ర దేశాధిపతినిగాఁగా నీవు గళింగ రాజకుమారివై నాసతివయ్యెదవు. నాలవపుట్టువునందేను గాంధార భూభారంబు వహింప నీవు మగధేశాత్మజవై నన్నే పరిణయమాడఁగలవు. పదపడి నేనవంతి నేలఁగా నీవు దశార్ణభూపాల తనూజాతవై నాకుం బట్టపుదేవి వయ్యెదవు. షష్ఠంబునం దేనానర్తాభిధాన భూపాలుండనై జన్మింప నీవు యయాతివంశజాతవై నాకు గృహిణివి యగుదువు. సప్తమావిర్భావంబునం బాండ్యమహీపతినై యుండ [illegible] వర్మాఖ్యుండౌ [illegible] స్సినై స్వయంవర రంగంబున [illegible] పరిగ్రహింపనయ్యెదవు. ఆదేవఖల [illegible] గొనరించి దేవబ్రాహ్మణ [illegible] ధర్మకరతననేక మహాదానంబులు [illegible] తుదకు వార్ధక దశలో [illegible] దానవకరోటము [illegible] ముక్తి [illegible] సన్నుతింం గారణభూతంబెయ్యది? తత్పుణ్యక్షేత్రనామ్యాజ కృపాప్రసారంబ

నుండి తాఁదెచ్చికొన్న ప్రసాదంబుఁ బుష్పాదికంబు నగపఱచెను. అందుఁ గొందఱు 'వీని మాటలకేమి? ఈమధ్యాహ్నవేళనుగూడ వీని నింటివద్దఁ జూచితిమే. వీఁడు పలికినవెల్ల నబద్ధాలు. పువ్వులెక్కడినుండియో తెచ్చినాఁడు.' పొమ్మనిరి. మరలఁ దంతుకుఁడు 'కాదయ్యా, గురువులవారు నన్ను క్షణమాత్రంబున శ్రీశైలంబునకుం గొనిపోయి యాత్రచేయించికొని తీసికొనివచ్చినారు. ఇపుడువారు సంగమతీరంబుననున్నారు. మిమ్ముఁ బిలువు మన్నారు. కావలయు నన్న నింకవారి నడుగవచ్చు' ననంగా గురుభక్తియుక్తులౌ కొంద ఱమ్మహానీయుండు తలంచినఁ గానిదేది? వీఁడన్నది నిజమైయుండనోపు' ననుకొనుచుంబోయి ద్విగుణీకృత భక్తితో మహాశివరాత్రినాఁ డా మల్లికార్జున దర్శనంబే తద్రూపంబునఁ దమ కయ్యెనని యెంచి సంస్తుతించిరి. అట్లు నమ్మినవారికి సద్గతియు నమ్మనివారికి దుర్గతియుం బ్రాప్తింప నయ్యెను. పిదపఁ బదేను దినాలకు శ్రీశైలయాత్రకేగిన తక్కుంగల వారలు తిరిగివచ్చి తంతుకుని శ్రీశైలంబునం దాము చూచితి మన్నంతనే యందనుక వానివి మిథ్యావాక్యములుగాఁ బరిగణించిన వారును ముక్కుల వ్రేళ్ళిడుకొని విస్మయంబుఁగనిరి. శ్రీగురు మాహాత్మ్యం బిట్లింత చెప్పనందనిశీలుఁడు.

ఆ. ఎల్లభ్రాంతులడఁగ ♦ నిటు పల్కె సిద్ధుండు
నామధారకునకుఁ ♦ బ్రేమమీఱ
గురుల మహిమ తెలియ ♦ గురువరప్రీతినై
విత్తిఁగూర్చు ముత్తి ♦ విన్న కొలఁది॥

భక్తికాండము—ాదశము

వక్తను శ్రోత ప్రీతిమై నభినందించువాఁడై యిట్లనుః 'ఓహో, మహాత్మా! విబుధలోక దుర్లభంబును బ్రహ్మసాక్షాత్కార సంపాదకంబునౌ గురుకథా సుధాస్వాదనంబున నే నెంతయు ధన్యుండనైతిని. నా దైన్యంబడంగి నెమ్మనంబున శాంతి యొదవె. తదనంతర వృత్తంబు శ్రవణపేయంబుఁ జేయింపవే'

యనం దద్దయు న్మోదంబుగదుర సిద్ధుండు పలుకు: అంతట మఱి
యొక విచిత్రకథ నడచె. అది నుడివెద. చెవినిడుము: నందిశర్మ
యనునొక కుష్ఠవ్యాధి బాధితుండుండెను. అతండు తనబాధ తొలఁ
గించుకొనుటకై తులజాఖ్య నగరమునకేగి కష్టికోర్చి మూఁడ్నాళ్లుప
వసించి యహోరాత్రములం దదేక దీక్షతోఁ గాళికోపాసనంబుఁ
గావించెను. మూఁడవనాఁటి రాత్రి స్వప్నంబున నాజగదంబ దర్శనం
బొసంగి చన్దలాపరమేశ్వరి నాశ్రయింపుమని చెప్పి యంతర్ధానంబు
నొందెను. తదాజ్ఞ నాతండట్లపోయి పురశ్చరణ విధానంబున నేడు
మాసా లేక వారాశనదీక్షతో నాపరమేశ్వరి నర్చించె. అప్పటికా
దేవి యాతనికిం గలలోఁగానుపించి గంధర్వపురంబున యతివేషంబుఁ
దాల్చియున్న త్రిమూర్తిని నృసింహసరస్వతి నాశ్రయింప వలసిన
దనిపోయెను. అంత మెలఁకువఁగన్నవాఁడై యానందయ్య యిట్లు
చింతించె: 'అయ్యో, నెలలతరబడి నిన్నికష్టములకోర్చి యుపాసిం
పం జేసిన పర్యవసాన మిదియా? ఈమాట మొదటనే యేల చెప్ప
వైతివి? కాళికాజ్ఞ నిటకేతెంచిన వాఁడఁగాని నాయంతనేన రానై
తిని. ఏమోయనుకొంటినే! నీదేవత్వ మింతటిదే? తుదకు నన్నొక
నరునిదరికిఁ బొమ్మందువా? సాక్షాత్పరశక్తి ననిపించుకొనుచు నిన్ను
భక్తితో నాశ్రయించినవాని నొక మనుష్య వ్యక్తికడకు నడుపు
మనుట [illegible] నెంచవైతివే. చాలుఁ జాలు. ఏడునెలల
కాలముపవసించిన మీఁదటఁ దెలిసినదేదన నీ వశక్తవనియే కదా. నీ
వట్టిఁగాదన్నమాట మొదటనే తెలిపిన నాకీకష్టమునఁ దప్పియుండె
డిదే' యని పలుభంగులం బొగిలి తుదకిట్లు నిశ్చితాత్ముండై 'యేమై
నను సరే. సద్గురునెల్లం గుఱింగిన వెనుక నేనింకెందుఁబోవుదు! కఠినతర
దీక్షంబూని యిందే పురశ్చరణంబు నెఱపెదఁగాక. నారోగంబు నిన్ను
పోఁగొట్టకున్న నీపాదాలదగ్గఱనే ప్రాణత్యాగంబొసం జేయుదునని
ప్రాయోపవిష్టుండయ్యెను. ఆదేవి పునస్స్వప్నదృష్టయై [illegible]
'లేచిపొ'మ్మని యానవెట్టెను. అంతతోఁబోక యాతని [illegible]
కీలని వెడలింప నాజ్ఞాపించెను. మఱునాఁట పలువాఱ వాఁడిట్లనిరి:

'నందయ్యగారూ! అమ్మవారి సెలవైనది. కాన మీరిక్కడ క్షణమాత్రమైన నాగవలనుపడదు. లేకున్న మిమ్మావలికి నెట్టవలసి వచ్చును సుండీ,' యని బెదరించిరి. అప్పటికాతఁడు మతిమఱలించు కొని, 'సరే లేచిపోవుదుమలెం'డని దేహపుఁజాఁగాపించి ప్రాణంబు నిలిపి కొని గంధర్వ పురంబు త్రోవఁబట్టె.

అట్టి యాతండట్టకేలకు గురుమఠంబును డాయవచ్చి 'యతీశ్వరులెక్కడ నున్నా'రని యచ్చోటి జనంబుల నడిగెను. వారు 'గురువులవారుపవసించి స్నానార్థము సంగమంబున కేగిరి. ఇప్పుడేవత్తు' రనుచుండఁగనే రానే వచ్చుచుండిరి. అప్పుడు తత్రత్యులీకుష్ఠరోగిని దూరాన నిలుమని స్వామిమఠంబున నిజాసనోపవిష్టులయినంతనే కుష్ఠవ్యాప్త సర్వాంగుండెవ్వఁడో దర్శనార్థము వచ్చియున్నాఁడని మనవిచేసిరి. అది విని శ్రీగురువులు 'వాఁడు సంశయాత్ముఁడు. అగుఁగాక యెదుటికి రమ్మనుఁ'డని సెలవిచ్చిరి. అంత నందిశర్మ [illegible] యడుగడుగున సాఁగిలఁబడుచుంబోయి గురులయెదుట నిలిచెను. అప్పుడు సదస్యులాతని దెసఁజూచి, "యేమోయి! ముందు దేవతలనాశ్రయించినవాఁడ 'విట్టి నరమాత్రునిఁ జేరనేమిటి' కనుకొనుచు నిటురానేల? యనియడిగిరి." తననుగూర్చి యరయకయున్న తన మనోగతంబు గుర్తింపఁజాలుట నీతఁడు మహాత్ముఁడనియు నిశ్చయించుకొని స్తుతింపనేయని సాష్టాంగ దండ ప్రణామంబుఁజేసి యివ్విధంబున మొఱవెట్టఁదొడఁగె: 'స్వామీ! నేనో తమోంధుఁడను. సత్త్వ మూర్తులగు మీదృష్టి ప్రసారంబువల్లఁ బవిత్రుండనైతి. పాపకర్ముండను మూఢుండ. నేనజ్ఞానవేష్టితుండనై యుంటను మాయాతీతులగు సాక్షాత్పర బ్రహ్మ స్వరూపులరు మిమ్ములఁ దెలిసికొనలేకపోయితిని. నేఁడు నాపాలిటి సుదినము. ఇఁక నాదుష్కృతములెల్లఁబోయెను. భక్తోద్ధారులరు. శరణాగత త్రాతలరు. భక్తచింతామణులరు. మీరు మున్ను సగరుల నుద్ధరింప భాగీరథియట్లు మమ్ముల నీనేల నరరూపంబునఁ గ్రాలుచున్నారు. ఇట్టి మీపాదంబులు దొరకినవెనుక మనోరథంబు లీడేరకుండెడినే?

తే॥ జారకర్మమువల్లఁ బా ♦ షాణమయ్యె।
రామపదమానఁగ నహల్య ♦ రామ కాదె?
యెన్ని దుష్కృతములఁ బాన ♦ రింపనైనఁ।
దుదభవత్పదమానఁ బూ ♦ తుండఁగానె?

నాస్థితి చెప్పెద వినుండు. పెండిలియైనది మొదలుగా నా పాదమస్తక వ్యాప్త కుష్ఠుండనౌటఁ జేపట్టినదికూడ నన్నువీడి దాని పుట్టినింటికిఁ బోవఁబట్టె. నన్నుఁగన్నవారుం దొలఁగిపోయ్మిన దిక్కుమాలినవాఁడనై యీజగదంబ నాశ్రయించి యుపవసించితి. దాన నఘనాశంబుగాదయ్యెను. అప్పటికాయంబ చందలేశ్వరిని గొలిచిన రోగనివారణంబు గాఁగలదనఁగా గంపెడాసతోఁబోయి యచ్చోఁ గష్టనిష్ఠురములకోర్చి పురశ్చరణంబుఁ గావించితిని. తద్దేవతయు నన్ను గర్హించనేకాని సహించి గ్రహింప నియ్యకొనదయ్యె. నా మొగమువంకఁ జూచువారే లేనప్పుడీ మనుగడకంటెఁ బ్రాణా లుడుగుటే మేలనిపించుచున్నది. కడపటికీమీపాదాలు శరణ్యంబులని యిటుడాయవచ్చితిని. నా యీ దుర్భర రోగార్తివాయు నుపాయంబుండునో లేదో వెంటనే చెప్పఁగోరెద. [illegible]తో నీకఁ బడియుండఁజాల. నాను [illegible] సన్నగిలినది. మీపాదాల దగ్గఱ నాప్రాణాలఁగూన విడువ వచ్చితి. మీదయ యెట్లో యట్లు కానిండు. ఏమునను మీపాదాలఁ బట్టెదు. మిము నమ్మియున్నాఁడ [illegible] గృహఁగొన్న [illegible] శిష్యులఁజేరబిలిచి [illegible]: "[illegible]! [illegible] ముంబునను [illegible] [illegible] ర్పించి యశ్వత్థ [illegible] వస్త్రములతో [illegible]. [illegible] సారముగా [illegible]. [illegible]! యేమిచెప్పుదు? ఒక్క మునుకతో [illegible]. అశ్వత్థ [illegible] నాటినమొదలు [illegible]

శింపఁజొచ్చె. పిదప నూతనాంబరములను ధరించి జీర్ణవస్త్రముల
నగ్గివెట్ట నవి హుతమైనవేళను జన్నిడుపొక్కెను. వారంత మఠంబున
కుంజేరవచ్చిరి. గడియక్రిందఁ బూయోద్గత దేహుండై యుండినవాఁడిం
తలోననె యనామయుండై యాబాఁపఁడు సోమయ్యవెంట మూలు
వేసముతో గురుపాదంబులకు మ్రొక్కఁగా నచ్చోటి జనంబు
లెల్లరు విస్మయంబునందిరి. నందిశర్మయు నానంద పారవశ్యంబునం
దెను. అప్పుడు శ్రీగురులాతనిఁ జూచి, 'ఓయీ! నీకోర్కె పూర్తిగాఁ
దీరినదా? నీయొడలెల్లఁ బరికించికొని చెప్పు' మనిరి. అతఁడు తనకాళ్ల
వంకఁ జూచుకొని పిక్కలనొక్కెడ నొక్కన్న యకుష్ఠశేషంబునను
వగచి 'యయ్యో! భవదీయ కృపాదృష్టి ప్రసారంబు నందియు నీ
దుష్టకుష్ఠంబు శిష్టంబుగానేలకో! మహాత్మా! సంపూర్ణానుగ్రహము
గలిగిన నిశ్శేషంబు గాకుండునే? దయఁజూడరే?' యని వేఁడఁగా
స్వామి యందులకుంగల కారణముం దన్నివారణమునకో నుపాయము
నిట్లు తెలిపిరి: 'ఓయీ! దేవతలవల్లఁగానిదొక నరమాత్రునివల్ల నేమి
కాఁగలదను సందియము నీమనమున నంటియుంట నీకీమాత్రమిట్లది
యవశిష్టంబైనదే కాని వేఱుకాదు. ఎది? చూతము. సంశయా
యత్తంబైన నీచిత్తంబు నిశ్చింతంబయ్యెనా నుపన్యసింపుము దానిఁ దొలం
గడింతు' మనిరి. పాపము నిరవశేషముగ నశింపక నందయ్య 'మందబుద్ధిన' నే
నేఁడు మాటలనేర్చుటెట్లు? తగినను సందేహమా?' యనుచు గురువుల
పాదాలయందుఁబడి మ్రొక్కెను. అంత వారొక్కింత భస్మంబును
దక్షహస్తాగ్రంబుననుంచిరి. వాఁడు వెంటనే నందనామ జ్ఞానసంపన్నుండై
లేచి చేతులు కట్టుకొని యిట్లు బలుకఁ దొడంగెను: 'స్వామీ! మీ
మహాత్మ్యంబు మాటల నుగ్గడింప మీపాదసేవనఁ గాని యలవడదు.
భవాంభోనిధియందు మాయాజాల వేష్టితుండనై యుండిన నాకు
మీపాదారవిందములు నేఁడు లభింపనయ్యె. సంసారదావాగ్నింబునం
దరుగుచు నానాగర్భకోశంబులం జేరుచు బ్రారబ్ధకర్మానుభవంబు
నందుచుఁ గాని దారకంబుగా భవసంఘాతంబుల సంగంబునై
ములంగనైతి. ముందు స్థావరస్వేదజాండజంబులం బిదప గోచార

జాదుల నంత మాసవులందు శూద్రాదిజాతుల యథాక్రమంబుగాఁ బుట్టుచుం గిట్టుచుండు నీ జీవునికి మిమ్ము స్మరించు భాగ్యం బబ్బనే ర్చునే? అగ్రజన్మముమాత్ర మందఱకు లభింపఁగలుగునే? రేత శ్శోణిత సంయోగంబున నేను దినాలకు బుద్బుదాకృతినంది పక్ష మునకు గుడ్డయి మాసమునకుఁ బిండమై ద్వితీయమాసమున శీర్షా దులమరఁ దృతీయమున నన్యోన్యయవయవంబు లేర్పడఁ జతుర్థంబున నవరంధ్రాలు కలిగిన మీఁదటఁ బంచమ మాసంబునంగాని పంచ భూతంబులుం జేరఁ బ్రాణావేశంబు గలుగనేరదు. అన్యోన్యయెడలమిమ్ము స్మరింపఁ గల్గుటెట్లు? ఇంకషష్ఠంబునఁ ద్వగ్రోమనఖ శ్వాసాదులును సప్తమంబున నింద్రియంబులు నష్టమంబునఁ జిత్తంబు నమరినంత సంస్కారంబు నందనిది గురుస్మరణంబెక్కడిది? ఇఁక నవమ మాసం బుననో మాతృగర్భకూపంబునం బడియుండ నాఁపె యిచ్చువచ్చినట్లు క్షారోష్ణాది పదార్థంబులం దినుచుండ నత్యంతవేదనంబునందు నప్పు డేమి? మిమ్ము స్మరింపఁ గల్గుటేమి? గూటిలోని గువ్వమై మావి చుట్టియుండ నట్టోమాసపూర్తికాఁగాఁ గష్టానఁ జెఱవదలిన నానో సట నూఱేండ్లాయువున్న నందునగము నిద్రావస్థతోనే కడచునా యెను. శేషించునది బాల్య యౌవనవార్ధకంబులం బరాధీనతంబోవ మిమ్ము స్మరింపఁ గల్గుటున్నదో! శైశవంబునం బరాధీనతంబడ్డ కష్టా లేమి చెప్పుదు?

ద్విపద. మలమూత్రములయందుఁ ♦ బడియున్ననాఁడు।
తెలియమిని స్వవిష్ఠఁ ♦ దినియున్ననాఁడు।
బలవంతమునఁ దల్లి ♦ మందిచ్చునాఁడు।
మెలివేయఁ గడుపు పాఁ ♦ ల్క్రిందుగించునాఁడు।
నాఁకొని యేడ్వ జో ♦ యనిపాడునాఁడు।
గాకపోర్వట్ట ర ♦ క్షను గట్టునాఁడు।
తేఁకువఁ గలిగింప ♦ దిగఁదీయునాఁడు।
నీకర్మమంచును ♦ నిందించునాఁడు।
తేలుకుట్టుఁగఁ ♦ దీవించునాఁడు।

పాలుద్రావమి వీపు ♦ పైఁ గొట్టునాఁడు।
దోలఁదేలుననుంచి ♦ తూఁగించునాఁడు।
గోలవెట్టిన బాఁది ♦ కోపించునాఁడు।
మాయమ్మపాలు ల్లే ♦ మ్మముఁ బెంచునాఁడు।
నేయౌషధమొపోసి ♦ యిందించునాఁడు।
మాయఁగన్నం జనం ♦ బును బెట్టునాఁడు।
నాయువ్వువోవ ని ♦ న్నందు టేనాఁడు?॥

పసితనంబున మాటలునేరమి నోరులఁ జేతులం బడ్డపాటు లిట్లున్నియో కాఁగాఁ దలిసి తెలియని విస్మృతసాహస పాటులుం బోటులు గొంతవోయె.

చ. తరుణతఁ గామపీడను బ ♦ తంగము దీపము మ్రింగఁబోవు మా।
దిరి వనితాసలంబున గ ♦ తింపఁగ నాయువు తల్లిదండ్రుల।
న్గురులఁదిరస్కరించి యెటఁ ♦ గోమలిఁగాంచిన మోహముప్పఁదొ।
త్వరత నకార్య వృత్తిఁ బర ♦ దారలఁగూడిన దుష్టుఁడంజూఁడీ॥

ఆ. ఋషము లెఱనవెట్లొ ♦ విషయులతో నేస్తులు।
కులముఁ గనక చేరు ♦ కుమతిసంగమంబుఁ।
బరధనాపహృతియు ♦ నరసాహసంబుదయుఁ।
జేయునాఁడు నీవు ♦ స్మృతి గలుగునె?॥

అనంగశరంబులకోడి యంతర్యామి సంధానంబుపీడి పెద్దల నిందించి సాధువచనంబు నిరాకరించి సుకృతదానహీత సంచరించిన దినంబుల నిన్నుము స్మరించుటెట్లు? ఇప్పుడు దారపుత్రులకొఱకు కష్టంబుఁ గూడబెట్టుటతోనే సరిపోవునాయె. ముందింక వార్ధకంబునను నానామయంబులకులోనై శ్వాసపుట్టి కఫముపుట్టి సత్తువతక్కి పింకే తలఁపులును వట్టివేకదా.

చ. తల నరయ న్మొగంబు ముడు♦తల్పడ దంతము లూడిపోవఁగ।
న్నులల మసకేర్పడం జెవుడు ♦ నొప్పులు తీపులు రొప్పు లొప్పఁగా।

ఘలు వడఁకాడఁగా నడచు ♦ లోఁగల సత్త్వము గ్రుంగ నంగి యా।
ఙ్గల తడఁబాటు వాపికొనఁ ♦ గోలను గొంచు స్మరింప నేర్తునే?॥

ఉ. ఏమొడనేమియైనా దరి ♦ సింపఁగఁగల్గి జగమ్ముఁ బ్రోచునా।
రాయణ మూర్తివై గురువ ♦ రా! నరరూపముఁదాల్చితివి జగ।
ద్ధ్యేయపరాత్పరుం దెలియ ♦ నేమొక కర్మ దివాంధమట్లు ద।
త్త్రాయ మహాత్మనే నమయి ♦ దమ్మను దీనుని నన్నుఁగావవే॥

యని మొక్కి యక్కడఁగల ప్రజలదిక్కునకు దిరుగుకొన్నమ్మణి నిట్లుచాటె: 'ఓహో మహాజనులారా! వినుండు. మీయెదుట నిలిచిన వీఁడెంతయుఁ బాపకర్ముండు. తత్పాపఫలంబున దుర్భరరోగార్తితో నుండిన నారాకడ మీరు కనులారఁ జూచితిరి కాదే. ఇట్టిరోగము న్నేను దన్నివారణంబునకై పడనిపాట్లును మొక్కని వ్రతములును లేకుండె. ఆహాహా! యేమి చెప్పుదును? ఈమహానుభావుల సాక్షాత్పరబ్రహ్మ స్వరూపుల శ్రీగురుమూర్తుల పాదాలు దర్శింపఁగలిగిన మాత్రాన నా పాపాలెల్ల నగ్నిలో బ్రుగ్గి బుగ్గియై సగ్గానంబు మాదిరి రూపుమాసెను. వానితోడనే నారుజాక్లేశంబును నాశంబు నొందెం జూచితిరే! 'చరణం పవిత్ర'మ్మను శ్రుతివాక్యమ్ము మున్నమ్మాటికి నిందు సత్యమ్మునుండె. ఇంక నీగురుమూర్తులకంటె వేఱు దైవమ్ము నిమ్మహిం గానము. గురుపాదమ్ములే లోకైక శరణ్యమ్ములు. బ్రహ్మ ఫాలమ్మున దెవ్వఁడు లిఖించిన నిష్ఠురాక్షరము పాదమ్ముల స్పర్శమ్ము గల్గి నంతనే దుష్టఫలమ్ములెల్ల నష్టయి శుభమ్ము చేకూఱుననుట నిక్కమ్ము. ఇట్టి పెన్నిధి దరినుండ నిటునటు నల్లాడుచు వ్యర్థాశ్రమంబు లందుదు రేమిటికి?

వనమయూరము. పగుడుల కేగినను ♦ నేమగు ఫలంబు।
త్యాగమ్మృతపానమున ♦ భావిత సుఖంబు।
రాగముల వీడఁగ ని ♦ రంతరముదంబుల్।
శ్రీగురు భజించుటను ♦ జెందుఁ డఖిలంబుల్॥

అని యా నందిశర్మయుపన్యసింప శ్రీగురుండానందంబునంది యాతనికిం గవీశ్వరాభిధానంబొసంగె. తదవశిష్ట కుష్ఠంబును నష్టం

అదేమిచిత్రమో యాతనికందుఁ గనుపట్టె. అట్టియెడ జరిగిన దింక విచిత్రము. అదేవన నంపలి స్వప్నావస్థ. ఏమి చెప్పుదు? ఎదుటలింగ మదృశ్యమయ్యెను. అచ్చో శ్రీగురుమూర్తి కూర్చుండి ‘కవితాసర్వా నరమాత్రుఁడు నీకిట్లు పూజార్హుండయ్యె’నని పరిహసించినట్టులా కవి మనంబునను బొడకట్టెను. ఏమనుసందావిశక షోడశోపచారపూజ లాతని కర్పించినట్లు కలఁగనెను. అప్పటికిఁ గేసరి మేలుకొనఁగని విస్మితుండై కొంతసేపటికిఁ దెలివి తెచ్చుకొని తన మనమున నిట్లనుకొనెను: ‘నేనిందనుకఁ బొరపడితిని. శ్రీనృసింహసరస్వతులన నెవ్వరో కారు. సాక్షాత్పరశివులే. భక్తోద్ధరణార్థమిద్ధారుణి నిట్లవతరించి రనుకోక తీఱదు. కానున్న నిట్లు నావల్ల సమర్చనము నెట్లందఁగలిగి యుం దురు? నిస్సంశయముగా నాతండు త్రిమూర్తియౌటఁ దత్సందర్శ నంబు కర్తవ్యం’బని నిశ్చితాత్ముండయ్యె. అంత నాతండు ప్రతి పద ప్రణిపాతంబులతో గురుపాదంబుల డాయఁబోయి,

‘కం. చిరకీర్తిత హరమూర్తివి।
వరపూర్తి కవాళికృతార్తి! ♦ వచ్చితె? కల్లే
శ్వరభాసుర గురుదాసుఁడు।
నరకేసరి నందనంబు ♦ నరకేసరికిన్॥’

ఆతఁడు సాష్టాంగ దండ ప్రణామంబాచరించి లేచి చేతులు గట్టుకొని యిట్లు సంస్తుతింపం దొడంగెను.

మ. అసితా! భావిత సచ్చిదాకృతివి మా ♦ యావేష్టితాత్ముండనై।
కవిలోకైక శరణ్యమూర్తిని నినుం ♦ గల్లేశు సాక్షాత్సదా।
శివమూర్తి న్నినుఁ దెలియ కుంటిని కృపా ♦ నీకంబునం దేర్చి పా।
దవనేజ భ్రమరాయమానుని మహా ♦ త్మా! నన్నుఁ బాలింపవే॥

మ. తనువుల్ శోసిలఁ బెద్దకాలము తప ♦ స్తప్తుల్ మునుల్ ధ్యాస ని।
ష్ఠను పాసించినఁ గానరాని జగదీ ♦ శా! నీదు సాక్షాత్కృతిం।
గనఁ గల్లేశ కృపాప్తిఁగాంచి యభవా! ♦ కల్లేశ్వరుండన్న నే।
అనికో నీవ మహానుభావ! గురుదే ♦ వా! నన్నుఁ బాలింపవే॥

కవిరాజ విరాజిత వృత్తము.

నరహరి! నిన్నాద • నమ్మినవారిఁ గొ • నం బ్రభవింపఁగ • సద్గురలోన్।
దరిఁగననైన ని • ధానమువీడి వృ • థాటనమేల స • దావనిలోన్।
శరణనినీపద • సారససన్నిధి • సాఁగఁగృపామతి • సద్గతికిన్ ।
వెరవిడిఁ జేరిన • వేలుపుగిడ్డివి • బీదనిఁ గేసన • వేఱఁడికిన్॥

అని సంస్తుతింప స్వామి, 'ఓయీ! నన్నిందనుక నిందించు చుంటివే. ఇంతలో నీమంతనంబునం దింతమార్పు గల్గనేమిటికో తెల్పు' మనపుడుఁ గేసరి కేల్మోడించి యివ్విధంబున విన్నపంబొనరించె: 'స్వామీ! నేనజ్ఞానాంధకార మగ్నుండనైనను మీరు నాపాలిటి జ్యోతిస్స్వరూపులరై తిరి. శ్రీకల్లేశ్వరుల నర్చించుచుండిన ఫలంబు ననే మీపాదంబుల సేవింపఁగంటిని. తత్పూజావేళ నటలింగమునకు బదులుగా మిమ్మేచూచితి. కలలోను మీపాదాబ్జములనే సందర్శింపఁ గలిగితి. అదృష్టవశమున నిప్పుడు ప్రత్యక్షముగా వీక్షింపఁగలిగి నాఁడ. నన్నునొక శిష్యపరమాణువునుగాఁ బరిగ్రహింపవలయు' ననుచు హృద్యపద్యంబులతోడ షోడశోపచారపూజలు నెఱపెను. అప్పుడు గురుస్వాములు కలలోనీతఁడు నన్నెట్లు పూజించె నట్టులనే భక్తియుక్తుండై యారాధించుచున్నాఁడని యాతనికిష్టార్థంబు లొసఁ గూడునట్లు వరంబొసంగిరి. ఆ కేసరి యంతం దాననవరతము తచ్చర ణంబులదరి నుండఁగోరుడు స్వామి కల్లేశుండు శ్రేష్ఠుండును దమకు సమ్మతుండునౌటఁ దాము సందుండుమనియు నటనే నిత్యపూజ యథాపూర్వంబుగా జరుపుచుండుమనియుం జెప్పిరి. కాని కవికేసరి తాను బ్రత్యక్షమున లీలగా నవతరించిన సాక్షాత్త్రిమూర్తుల దర్శింపఁగలిగిన వెనుక వేఱొక్కట నుపాసింపనొల్లుదునే యని గురు పాదంబుల విడకుండెను. ఆతని భక్తితాత్పర్యంబున కలరి గురువు లును సమ్మతించిరి. అంతటనుండి యానరకేసరి కవికేసరియు గంధర్వ పురంబున గురుపాదార్చనంబును దత్సంకీర్తనంబుం గావించుచుండెను. నామధారకా! చూచితే యివ్విధంబున నృసింహసరస్వతుల నాశ్రయించిన కృతిరచయితలా నభినవసరస్వతు లిరువురయిరి. ఇట్లు

కామితములఁ బడసినవారలఁ జేర్కొనమొదలిడిన మితములేదు. వేఱువచింపనేల ? గురుప్రసాదంబు నందినవాని గృహంబునఁ గల్ప వృక్షంబున్న చందంబేయౌనుగాదే' యని సిద్ధుండువలికె.

భ క్తి కాం డ ము — ౧౦ ద శ ము.

నామధారకుం డవ్వలికథ వినిపింపుమన సిద్ధుండువల్కెఁ: 'శిష్యా ! ఐహికాముష్మిక ఫలసాధకంబౌ గురుకథావశేషంబు శ్రోతవ్యంబు. విచిత్రంబుం బవిత్రంబునౌ నీచరిత్రంబుం దెలియుట వల్లఁ బతితులుం బావనతఁ గందురు సుమ్మీ. అదెట్లులనినఁ జెప్పెద వినుము. ఒక్కెడ దీపావళిపండువు రానైయుండెను. ఆనాఁడు స్వాములవారి ప్రియభక్తులం దెవ్వరెవ్వరికివారు తమయింటికి గురు పాదులఁ గొంపోవలయునని సంకల్పించి ముందుగాఁ బ్రార్థింపవచ్చిరి. వారివారిగ్రామములు వేర్వేఱని తెలిసి స్వామి, 'యేకకాలమున నిందఱిన్నియూళ్ల కాహ్వానింప నేనెట్లురానగును ? నేనో మీకధీనుఁ డను. మీలోమీరు స్థిరపఱచుకొని యెవ్వనియింటికి రమ్మన్న వాని యింటికివత్తు' ననిరి. అంతవారు మాయింటికిఁ గొంపోవుదునన మాయింటికనుచు నొండొరులం బోరఁజొచ్చిరి. స్వామి, నవ్వుచు 'మీలోమీకుఁ దట్లాట యేమిటికి ? మీయందఱకు నాయందు లక్ష్యమౌట నాయిచ్చవచ్చినట్లు జరుగనిండు. ఏదోగ్రామునకు నేటికి వచ్చెద' నన వారందఱుఁ జేతులు కట్టుకొని యిట్లుపల్కిరి: 'స్వామీ! మాబలాబలములం గలిమిలేములఁ బాటింపక మమ్ములందఱ సమ దృష్టిం జూడవలయునని మాప్రార్థన. ఏక్కడ ? ఉపేక్షింపఁబడ్డవారిమిప్పుడవిపోయి గంగలోఁబడుదుము. భక్తివశ్యులగు నిన్నాశ్రయించు చున్నవారము. మున్ను భక్తులపాలివాఁడవై గోపాలకృష్ణమూర్తి యేమొనరించె ? రాసక్రీడా సమయంబుఁ బతిగోపికకు తన్ను సన్నిధియున్న విధముగ కటాక్షమై భక్తాభీష్టదాయకుఁ గాదె ? నాప్రార్థనంబుఁ ద్రోసిపుచ్చకుండు నన్నుఁద్రోసిపుచ్చకుఁ' డనుచు నందఱు నొక్కొ క్కరుడ సాగిలఁబడిరి. వారలకు గురుపుంగవు లిట్లనుగ్రహించిరి: 'మీరుమీయిండ్లకుఁ బొండు. నేనేవత్తును సందేహింపవల' దనివారిఁగ్రత

మైన నెవరియింటికో నిశ్చయించుకొనఁజాలక సందిగ్ధమనంబున నందే యొక్కఁడుం గదలకయుండె. స్వామి తమను వాండ్రజ్ఞులని యొక్కొక్కనిం జేరఁబిలిచి 'నీయింటికివత్తు నింకెవ్వరికిం జెప్పకుమా' యని రహస్యముగాఁ జెప్పిపంపిరి. వారెవరికివారు తమయింటికే గురువులు రానున్నారనుకొని మురియుచు నొరులకుఁ జెప్పకుండ నెవరి త్రోవల వారు పోయిరి.

కాని యీవార్త యెట్లోపొక్కెను. గురుస్వాములు పౌరు గూరికేగుచున్నారని విన్న పౌరులు మఠంబునకువచ్చి తమ్ము వీడి పోవలదని బతిమాలఁదొడంగిరి. వారితో శ్రీగురు, 'యిక్కడనే యుందుము. చింతింపవల'దని విశ్వాసముగఁ దెలిపిరి. పిదప నా ధన త్రయోదశినాఁటి సాయంసమయమున మంగళస్నానవేళ నపారమహిమాన్వితుండా నారాయణ స్వరూపుం డష్టరూపధారియై యష్టగ్రామంబులంగల భక్తుల యిండ్లయందును నిజమఠంబునను నేక కాలంబున నందఱిపూజల నందుకొనఁ గలిగెను. కాని యొకచోటి ముచ్చట మఱొక్కటఁ దెలియకుండఁ గొలఁదిదినాలు గూఢముగా నడచె. అంతంగార్తికంబునం ద్రిపురోత్సవముకొఱకందఱు మరల గంధర్వపురంబునంజేరిరి. గ్రామాంతరాగత భక్తులందఱుఁగూడి తమ తమ యూళ్లలో నప్పటికిఁ బదిదినాలక్రిందట జరిగిన దీపావళి మహోత్సవమునుగూర్చి చెప్పుకొనఁగా నొకరిమాట లొకరికిఁ గల్లలు గాఁదోఁచెను. ఎవరికివారు 'గురుస్వామి మాయింట భిక్షచేసె' నన 'మాయింట భిక్షచేసె' ననుచుఁ దాము తామర్పించిన కానుకలం జూపుదుమని పంతాలుపల్కిరి. ఇంక గ్రామస్థులు వారినిగని నవ్వి మీకేమి వెఱ్ఱియా? దీపావళినాఁడేమి? స్వాములవారెక్కడికో వెళ్లుటేమి? మేముకాదా పూజించితి?'మని మందలించిరి. ఇట్లు కూడఁ బలుకుకొన్న వెనుకఁ గూడను స్వామి యన్నిరూపుల నందఱిపూజల నొక్కటసందేఁ గొనఁజాలునని యూహించి శ్రీ గురుమూర్తియన సాక్షాన్నారాయణమూర్తియే యని గుర్తించి యిట్టుల సంస్తుతించిరి;

అలసగతి వృత్తము.

"అవితథవచోగరిమ ♦ మద్భుతముగాదే? ।
యెవరమిటులెంచినది ♦ కెన్నఁడును లేదే ।
దివిభువిగురూత్తముల ♦ దీటునరయుండెన్? ।
బ్రవిమలులుగారె కవి ♦ సంస్తుతికొనియాడన్? ॥

ఇంద్ర వజ్రా వృత్తము.

సృష్టిస్థితిన్నాశముఁ ♦ జేయుచుండే! ।
స్రష్టస్స్మరిను మ్రొక్కఁగ ♦ శంసఁగందే! ।
యష్టాకృతుల్దాల్చుట ♦ కబ్బురంబా ।
కష్టాలువోనిష్టద ♦ కల్పకంబా? ॥"

యని బహుభంగులఁదన్మహిమం బెంచుచుండ నెన్కటివ్వాలు వెట్టె యక్కడ భూసురసమారాధనముఁ గావించిరి. దీనఁ దన్మహాత్మ్యం బెల్లరకుం దెల్లంబయ్యెనని సిద్ధాంతమువలికెను.

ఆహా! గురులగరిమం బెట్టింగముగాన దరిమున్న కల్పతరువు దెనఁగాంచ కిటునటు సల్పునీనదంపమోది. గురునామస్మరణంబున దొరకనిదేది?

ఆ. గురునామస్మరణస్ఫూర్తిఁ ♦ గాన్న [illegible] ? ।
ఘనసుధా [illegible] ♦ [illegible] ? ।
గురులఁగొల్చుటను [illegible] ♦ గురు [illegible] ।
గురునిరంజు దేవ్రు ♦ [illegible] ॥

తే. [illegible] ♦ [illegible] ।
[illegible] గురుపాదములనిం [illegible] ♦ [illegible] ।
గురులసందుంప [illegible] ♦ [illegible] ।
గురుకథ [illegible] ♦ [illegible] ॥

భక్తికాండము — ౧౧ దళము.

నామధారకునను సిద్ధుఁడిట్లనియె: 'శ్రీదత్తశిష్యచూడామణీ! అపూర్వంబిది వినుము: గురుచరితము శ్రీపాదముసద్భుతం గుణా

పొలముమెండు. అయ్యెడ నొక పాదజుండు గురుపాదులసేవఁ గావించువాఁడయ్యెను. వానినిగూర్చి చెప్పుచున్నాను. అనుదినంబును సంగమంబున కనుష్ఠానంబు నెఱపికొన నరుగుచుండు గురుస్వాముల నాకృషీవలుండు చూచుచుండెడివాఁడు. ప్రతిదినమును వాఁడు కొంత దవ్వునఁగాంచి పరువిడివచ్చి స్వాములవారి చరణంబులదరి సాఁగిలఁబడి 'మాపొలమును జూచిపొం'డని తిరిగిపోవుచుండెను. ఇట్లు కొన్నిదినా లుదయ మధ్యాహ్నములం దనిపోవువానింగని నిలుమని హాసన్ముఖంబున స్వామి యొకనాఁడిట్లడిగె: 'ఓరీ! యెన్నాళ్లనుండియో యిట్టె వచ్చి కాళ్లమీఁదఁబడి యేమోయని పోవుచుందువదేదో సరిగాఁజెప్పు'మనిరి. వాఁడందులకుఁ జేతులుమోడ్చి 'బాబూ! నా పొలము దేవరవారు చిత్తగించిన బాగుగాఁబండునుగదా యని నా యాశ' యనియె. స్వామి విత్తనమేమున వాఁడిట్లు మనవిచేసెను: 'అయ్యగారూ! జొన్న వేసినాను. రోజుగోజున మీకాళ్లకు మ్రొక్కి-పోఁగా సస్యము బాగుగాఁ బెరుఁగుచున్నది: ఇప్పుడిప్పుడే పాలు పోసికొనుచున్నది. ఏలినవారిదయవల్ల నెలగనాళ్లలోఁ గోఁతకు సిద్ధమౌను. కాఁబట్టి దయచేసి యొక్కసారి మీకంటితోఁ జూచితిరేని నింత యన్నముపెట్టినవారగుదురు. 'ఎవఁడో శూద్రుఁడు పొ'మ్మని నామాటఁ ద్రోసివేయకుఁడు. మీరే రక్షకుల'రని ప్రార్థింపఁగా నట్లె యని శ్రీగురు లటుపోయి యాకర్షకునితోఁ నిట్లనిరి: 'ఓయీ! నాయందు నీకు విశ్వాసముండి నేను జెప్పినట్లు వెంటనే చేయుదువందువేని జెప్పుదు'ననఁ గాఁపు, 'తండ్రీ! మీమాట కడుగుదాఁటుట కూడనా? మీకంటె నాక్షేమముఁగోరి చెప్పఁదగ్గవారెవ్వరు? నాకు మఱొక్క తలంపులేదు. మీరెఱుంగని దేమున్న'దని విన్నవించెను. గురుఁడట్లయినఁ దాను మధ్యాహ్నమునవచ్చునప్పటి కాచేనిలోని పైరెల్లఁగోసివేయుమని యానతిచ్చి సంగమంబునకేగెను.

ఆ రైతేమైన స్వాములవారియాజ్ఞ మీఱఁగూడదనునిశ్చయము గలవాఁడౌట నూరంగల క్షేత్రనాథునివద్దకేగి పనిబడికై గతవత్సరపుటేర్పాటునఁ జెల్లించులాగున నాజ్ఞాపత్రి మొసంగఁగోరెను.

భూస్వామి యీయేటిపైరు హెచ్చుగానుండుట నట్టి యొడంబడిక కొప్పుకొనలేదు. బేరాలు జరిగెను. తుదకు మున్నిచ్చినదానికంటె రెట్టింపుగాఁ జెల్లఁగట్టఁదగునట్టి యొడంబడికనడచె. ఆనిర్ణయముం దెలుపుకాగితములు నేర్పడెను. అంతట నాసేద్యగాఁడా పత్త్రముఁ జేతఁగొని కోఁతకై జనులం బిలుచుకొనిపోయెను. ఇప్పుడే కోఁతయే మనుకొనుచు నేమైనం దమకూలి తమకువచ్చునుగదాయని వారు పోయి కోయ నారంభించిరి. అప్పుడు వాని పెండ్లమును బిడ్డలును వచ్చి మొఱ్ఱోయనుచు నడ్డువడిరి. ఈగురుభక్తుఁడు వారి నవ్వలికిఁ బొమ్మని యెంతచెప్పినను వినమిఁ దుదకు వారిమీఁద ఱాలురువ్వి దవ్వులకుఁదోలెను. వారు వెఱఁగువడి పాఱి న్యాయాధికారిదరి నిట్లు మొఱవెట్టుకొనిరి: 'మహాప్రభూ! మావానికి దయ్యముపట్టెనో యేమో కంక ముదురకముందే మొదలంట నఱికవేయించుచున్నాఁడు. వద్దని యడ్డువోఁగా రాళ్లుపుచ్చుకొని మమ్ముఁగొట్టుచున్నాఁడు. ఏసన్యాసి మాటలోవిని యేపున నెదుగుచున్న పైరెల్లఁ బడదుచేయున్నాఁడు. బాబూ! నెలదినాలలోనందఁగలమనుకొన్న సిద్ధాన్న మిట్లువిచ్ఛిన్నమయి పోవుచున్న' దనిగోల్లుమనఁగా న్యాయాధికారి 'మీ క్షేత్రనాయకునితోఁ జెప్పుకొనుండు. చేయువలసిన చర్యయున్న నాతఁడుచేయు' నని చెప్పి యంపెను. అంతటవారా క్షేత్రపుని దరికేగి మొత్తుకొనఁగా నాతఁ డిట్టులఁ బ్రత్యుత్తరమిచ్చెను: 'వానియిష్టము వాఁడేమిచేసికొన్నను సరే. నాకెందులకు? కడచిన సంవత్సరముకంటె రెట్టిగా నాకట్టుబడి నాకిచ్చునట్లు గట్టిగా వ్రాయించుకొన్నాను. అయినను మీరింతగా ఘోషిల్లుచున్నారు గాన వానినివారింప నంపుదుమెందు. పొం'డని యొకదూత నంపెను. అట్లు ప్రేషితుఁడైన దూత యాసేద్యగాని నడ్డు వెట్టఁబోఁగా వాఁడు కోపించి యిట్లనెను: 'ఏమయ్యా! మీరు నాతెరువునకు రానేమిటికి? మీయజమానుఁడు తాను వ్రాయించుకొన్న ప్రకారము నావల్ల ధాన్యముఁదీసికోవలసినవాఁడేకాని నేను జేయుపని కడ్డురాఁదగ్గవాఁడుకాఁడే. ఆయనకు పరిపక్వ ధాన్య మింటగాదెలో లేకపోలేదు. చాలవేమోయన్నఁ గావలసినన్నిఁ పశువులున్నవాయె.

ఇంక భయమేమయ్యా!' యని సాగనంపెను. క్షేత్రనాయకుఁ డావార్తఁ దెలిసి, 'మారయితనింట నిరుటిధాన్యము చాల నిల్వ యున్నట్టు విన్నానైతిని. నాకెందులకుఁ బొమ్మని మిన్నకుండె. అయ్యంఘ్రిజుండును దనచేనిలోని పైరెల్లఁగోయించి కొడవళ్లు కట్టఁ గట్టి యావలఁబెట్టి శ్రీగురుధ్యానం బొనరించుచు సంగమసఘంబునం గూరుచుండెను. కొంతసేపటికి కేగుదెంచిన గురుస్వాములఁ గొంపోయి కోయఁబడియున్న పైరును జూపెను. అదిగాంచి వారిట్లనిరి: 'అయ్యో! వృథాగాఁ గోసివేసితివే. నేను నవ్వుచు నేదోయన్న మాత్రాన నీవది సత్యమనుకొంటివటరా!' యన్నను నాకృషకుఁ డింతయు సందేహింపక, 'స్వామీ! మీనోటనచ్చినది నట్టిమాట యౌనా?' యనియే పలికెను. వానిమనము చెదరమికి ముదమందు వారపుడిట్లనిరి: 'అవును దృఢవిశ్వాసమున్నఁడును నిష్ఫలముగానేరదు లెమ్ము. నిశ్చింతగానెయుండు' మని తమమఠంబునకుఁ బోయిరి. అగపడినవారెల్ల రాడిపోసికొన నాకాఁపింటికిఁ బోయెను. వానియాలు తమకూడు పాడైపోయెనేయని యింటిలోఁబడి హోరున నేడ్చుచుండెను. ఆనిశ్చలచిత్తుఁడా బత్తుఁడేమైనను హృదిచదరనివాఁడై యిట్లు బోధించె: 'ఓసి వెఱ్ఱిదానా! యేడ్వరాదు. గురునాక్యకామధేనువు సుమీ. వారిదయయున్న సుఖముగా బ్రదుకఁగలము. గురువులవారి మహాత్మ్య మూఢులకేమి తెలియును? పండఁదగిన పంటను వేయిరెట్లధికముగా వారిత్తురని నాకు నమ్మకము. మన కింతమాత్రమును హానికలుగదు. గురువులవారనంగా నరమాత్రు లనుకొన్నావేమీ. ఈరూపమున నగపడుచున్న శంకర భగవానులుగారా మనుష్యులా? ఎవ్వరియెడ వారికృపగలుగునో వారికింకేమిభయము? మనకుఁ బెన్నిధి దొరకిన దనుకొనఁదగ్గ' దనుచు నిశ్చింతగాఁబలికి యూరార్చెను. వాని మాటలువిన్న యిరుగుపొరుగువారును జూడవచ్చినచుట్టాలును 'వీని మూఢ విశ్వాసమే'మనుకొనుచుంబోయిరి.

తరువాత నెనిమిది దినాలకు మిక్కిలి చలిగాలివీచెను. దానివల్ల నాచుట్టుపట్టులనున్న చేలం దాలేర్పడెను. అంత నాపుష్యంబున

నకాలవర్షము కురిసెను. దాన లోకులెల్లరసంటయు బుగ్గియయ్యె. ఇంకమన భక్తకర్షకుని క్షేత్రంబునందు మున్ను కోయంబడిన యొక్కొక్క మోడునం బదాకండ్లేసి చివుళ్లుపుట్టె. అవి యేపునఁదిగి యపరిమితముగా ఫలించెను. లోకులెల్లర కదియచ్చెరువుఁగొలిపె. ఇదెల్లఁగాంచి పరమానంద భరితురాలైన వానియంగన తనమగని కాళ్లమీఁదఁబడి మధురవాక్కుల నిట్లుపలికె: 'నేనెఱుఁగక చేసిన యాగమునుగూర్చి మీమనసున నుంచుకోవద్దు. తెలివితక్కువ యాట నేమేమో నోటికివచ్చినట్లన్నదానను. ఆ మహానుభావులను దూలనాడినాను. నాతప్పు నిప్పుడు తెలిసికొన్నాను. మన్నింపవలెనని ప్రార్థేయపడెను.

అపుడా యాల్మగలు క్షేత్రదేవతకు మ్రొక్కి గురుస్వామి దర్శనార్థమరిగి దోసిళ్లతోఁ దెచ్చిన పూవులను దత్పాదంబులందుంచి సాఁగిలఁబడిరి. వీరింగని స్వామి 'నిశ్శేమముసుము' యనిరి. అంతనీబంటు యాదంట నిట్లుఁ గొనియాడ మొదలిడిరి:

హయప్రచారరగడ

"కలిగెసామి ◆ కామమున్పూర్తి | చెలమువాసె ◆ సత్యమూర్తి
కలదవేల ◆ కామధేను | విలమునిన్ను ◆ యున్న నేను
నుధనుబోలు ◆ శాస్త్రవాక్కు | నిధినిగూర్చు ◆ నీదువృక్కు
[illegible]ల్వ ◆ పూజపాద | మహిమనుగమ్య ◆ నువ్వుకాద ?
మఱుఁగనన్ను ◆ డాసి నన్నుఁ | గరుణఁజూచి ◆ కావుమన్న !
శరణుఁగోరి ◆ సాఁగుచున్న | గురువరేణ్య ◆ కొల్వుమన్న."

అనుచు నీరాజనంబిచ్చి సంతుష్టుండయిన యాసంసారి శ్రేష్ఠుండు వారి 'నఖండసౌభాగ్యవతి' యాశీర్వదించి పంపెను. అట్లు సెలవంది యాదంపతులింటికిఁ గదిగిపోయిరి. మఱియేమన్నను ? వారికి గతవత్సరముకంటె నూరురెట్లధికముగా ఫలించెను. ఆకర్షకుఁడు ధాన్యము రాశిచేసి భూస్వామింబిలిచి సంతోషముతో నిట్లు పలికెః: 'అయ్యా ! చూచితిరా ? స్వామివారి దయవల్లఁ గావలసినంత పండినది. మీకిందు సగపాలు కొలుతును. అసిరిగానిపొందుడు.

మనము వ్రాసికొన్న యేర్పాటునుబట్టి నిరుటికంటె రెట్టింపు మీకియ్య వలసి యున్నాను. నాకింతయెక్కువగా ఫలించినదిగానఁ జెలిసగముగాఁ దీసికొనుట న్యాయమను కొనుచున్నాను. మీపాలు మీరు కొలిపించుకొనిపొండు. సంశయింప నక్కఱలే'దని చెప్పెను. ఇఁక నాక్షేత్ర నాథుండో ధనలోభంబున ధర్మహానికిఁ బాల్పడనివాఁడౌటఁ దనయొడంబడికను మించి గ్రహింపక గురుప్రసాదమువల్లఁ గలిగిన విశేషలాభ మెల్లఁ దనరయితునే యనుభవింపుమని చెప్పెను. అంతట మనయీగురుభక్తుఁడు రాజగ్రాహ్యంబౌ ధాన్యభాగం బావలనుంచి యీయేఁడు పంటవోయి యల్లాడుచున్న గృహస్థుల బ్రాహ్మణోత్తములం బిలిచి కొల్లగా ధాన్యదానంబుఁ జేసి మిగిలిన దెల్ల బళ్లమీఁద నింటికిఁ జేర్చుకొని యపరిమితానందభరితుండై కాలముఁ బుచ్చఁ గలిగె. నామధారకా! గురుమాహాత్మ్యం బిట్టిది. గురుభక్తి సర్వాభీష్ట ప్రదమ్ము సు'మ్మని సిద్ధుండు పలికెను.

భక్తికాండము — ౧౨ దశము.

నామధారకుండు సిద్ధపదంబులంటి యిట్లనుః 'మహాత్మా! శ్రీగురుమహాత్మ్యవర్ణనంబు తద్గాధ విన్నకొలఁది నాకెందును నర రూపంబుఁదాల్చిన సాక్షాత్త్రిమూర్తియే యని రూఢమైనది. కాని భూమిమీఁదఁగల తీర్థంబులసంఖ్యాకంబులయి యుండ నీసంగమ దేశంబుననే వారువసింప నేమిటికో బోధపడుటలేదు. కావున దత్తక్షేత్ర మాహాత్మ్యాది వివరణంబుం గావించితి వేని వినికృతార్థుండ నయ్యెద' ననవిని సంతుష్టాంతరంగుండైన యాయోగిపుంగవుండు పల్కెః 'శాస్త్రచూడామణీ! అట్లయినఁ జెప్పెద సమాహితచిత్తుండవై యాకర్ణింపుము:

ఈగంధర్వనామక క్షేత్రంబున నొకనాఁ డాశ్వయుజకృష్ణ చతుర్దశి నాఁడెల్లరు దీపోత్సవోత్సాహులై యుండఁగ మనశ్రీగురుశేఖరులు తమ శిష్యవర్గంబుం జేరఁబిలిచి 'త్రిస్థలీయాత్రఁ గావింత' మనిరి. వారు 'ప్రవాసబత్తెమునకై మూటయు ముల్లెయు జాగ్రత్త పెట్టుకొందు' మనిరి. స్వామి యందులకు నవ్వి 'త్రిస్థలిచేరువనే యుండఁగా నంత

సన్నాహమొందుల' కనుచు నందఱు సకుటుంబముగాఁ దమ్మనుసరింప వలయునని యాజ్ఞాపించిరి. అట్లు వారెల్లరు వెంటరాఁగా గురుమూర్తులు సంగమతీరంబునకేగి యచ్చోఁ గృతావగాహులైన వెనుక ననుచరవర్గంబునకు వారిట్లు బోధించిరి: "జనులారా! యీసంగమ ప్రదేశము ప్రయాగకుఁ దుల్యమయిన మహిమము కలదినుండీ. పట్టుకాలతీర్థం బద్దానిని మించునదనియు నెంచఁదగినది. ఈభీమామరజా సంగమతీర్థము గంగా యమునా సంగమంబుకంటె నగ్రగణ్యము. ఇచ్చోట స్నానమొనర్చుటవల్లఁ గలుగుపుణ్య మింతయని చెప్పనలవుపడదు. ఉత్తరవాహినిలోని యవగాహమున నింకధికము. ఇటఁ బావనములౌ ననిమిదితీర్థములు గలవు. ఒక్కొక్కదానినే సేరొక్కని మొంతని చెప్పుదు?' ననఁగా నందొక భక్తుఁ 'డయ్యమరజాఖ్య వాహిని యేల యేర్పడవలసె'నని యడుగఁగా మెచ్చి స్వామి యివ్విధంబున బోధింపఁజొచ్చెను:

మున్నొక్కెడ నమరులకు నసురులకును భీమ సంగ్రామంబు జరిగెను. అందు జాలంధరుండను రాక్షసిచేత నందఱో దేవతలు మడియుచుండిరి. అప్పుడాదితేయేంద్రుండు మృత్యుంజయుని డాయఁబోయి తమకు గద్దురక్కసివల్లఁ గలుగునష్టమినిగూర్చి యిట్టుల మొఱ్ఱపెట్టుకొనియె: 'ఓహో కాలకాలా! మాపోరాటంబున నరులకుఁ జేటుగాక మాకే యోటమి వాటిల్లుచున్నట్లు పొడకట్టుచున్నది. అదేమి చిత్రమోకాని నేఁగించేసిన గీటడంగెడి యానిశాచరుల రక్తబిందువులనుండి వేనవేలుగఁ బాగ్దేవులు పుట్టి ముల్లోకాలందు వ్యాపించి మనవిర్జరుల భర్జించుచున్నా'రను సురపతిపలుకు లాలించి నంతనే సిద్ధముగా రుద్రుండుగ్రుండై రాక్షసుల్ల దగ్ధంబుగావింపనో యన్నట్లు దైత్యులఁ గసిమసఁగింప సన్నద్ధుండయ్యె. అయ్యెడ సురేంద్ర ప్రార్థనంబున దేవసేనాపాయంబుగా శివుండమృత ఘటంబొసంగె. శచీధవుం డదికొనివచ్చి నిహతామరవ్రజ శరీరంబులం గలశామృత సేకంబుఁగావించె. అంత వారెల్లరు నిద్రనుండి మేల్కాంచినట్లు లేచినిలిచిరి, ఇఁక నాఘటమందు శేషించిన పీయూషము

క్రిందికి నిస్యందంబునందె. ఇపుడీ మహాప్రవాహ రూపంబున నున్న దదియెసుండీ. అట్టి సంజీవనియగు సీయమునగజ త్రివిధాఘ విధ్వంసిని యగు నట కబ్బురంబే? ఇట భక్తితో స్నానమొనరించువారి కపమృత్యు భయంబు గలుగఁబోదు. ఇది సర్వవ్యాధిబాధాపహంబు నయ్యెడిని. బ్రహ్మహత్యాదులడంపఁజాలు ఈసరిద్వరంబు శ్రీమాసంగతయైనతా విది త్రివేణీసంగమంబు. ఇట వైశాఖ కార్తిక మాఘ మాసంబులం దుమఃకాలంబున భక్తిమీఱ యథావిధిఁ గృతావగాహుండౌవాఁ డిహంబున సుఖంబును బరంబున మోక్షంబును బడయఁగలఁడు. నిత్య స్నానావకాశంబు గలుగమి గ్రహణవేళల సంక్రమణ సమయంబులందును బర్వంబుల నేకాదసులందొక్కట నిందు మున్కఁ గాంచిన ననంతఫల సంపాదకంబు గానయ్యెడిని. నిత్యస్నానంబువల్ల దోషనాశమై శతాయువబ్బెడి. ఈయశ్వత్థ సమీపస్థ మనోహర తీర్థంబున స్నాతులైన మాత్రమునన మనోరథాలెల్ల సిద్ధించెడిని. కల్పద్రుమ ప్రాయంబౌ నశ్వత్థంబున్న తావున సిద్ధింపనిదేది? ఏది కోరిన నది యొసఁగుననుటది నిక్కువంబు. ఏలన నేనస్వయంబనుభవించు చుందును. భక్తితో నశ్వత్థసేవనంబుఁ గావించువారికిఁ గలికలుషం బంటక నాదర్శనంబబ్బెడి. అట్టి యీ కల్పద్రుమమును సంగమే శుండౌ సదాశివునిం బూజించి త్ర్యంబకమంత్రంబుఁ బఠించునది. శ్రీశైలంబున మల్లికార్జునునట్లు యిట సంగమేశుండు సుస్థిరుండై యున్నవాఁడు. అట్టి శివునకుఁ బ్రదక్షిణము సేయవలసిన క్రమమిది: ముందు నందికేశునకెడఁగ పిదపఁ జలస్థానంబునఁ గోముఖిచ్చి సవ్యముగాఁదిరిగివచ్చి నందీశునకుఁ దిరిగి ప్రమూక్క సోమసూత్రంబు దనకేగి చండీశుదర్శించి తిరిగి శివసన్నిధంబున కేగి సాఁగిలఁబడుచుండునది. ఇట్లు మున్మాఱులు ప్రదక్షిణాలైన శివుని వామహస్తంబున వృషాంశంబు స్పృశించుచుఁ గొమ్ముల్మధ్య సంగుష్ఠ తర్జనులంగలించి తన్మధ్యంబు నుండి యాసదాశివమూర్తిని సందర్శింపవలెను. ఇట్లు భక్తితో ననవరతముఁ గావించువానికి ధనధాన్యాది సమృద్ధియుఁ బుత్రపౌత్రాభివృద్ధియుం గలుగనయ్యెడును. ఇంక నెదుటఁ గలదిమహాతీర్థము. అది

సాక్షాద్వారాణసి. నాగేశ్వరాఖ్యగ్రామంబునుండి యిట్లుద్గతంబయి నది. ఇందుంగూర్చిన యొక యుపాఖ్యానంబు గలదది వినుండు.

మున్ను భారద్వాజ సగోత్రికుండైన యొక్క విప్రోత్తముఁ డుండెను. అతఁడు నిరంతరేశ్వరారాధనంబున భక్తిమీఱి సర్వసంగ విరక్తినందినవాఁడు. ఆతనికీశ్వరసాక్షాత్కారంబు గల్గుచుండెడిది. అందందాతని డెందంబున నందనైన యానందపారవశ్యంబువల్ల నాతఁ డొడలుమఱచి సంచరించుచుండెడివాఁడు. అట్టియెడల నాతని వర్తనముంగన్న లోకులెవరో దయ్యమాతని నాసించెఁగావలయు నను కొనుచుండెడివారు. ఒక్కెడ నీశ్వర పాండురంగాఖ్యులాతని సోదరులు కాశికేగసంకల్పించి మూటముల్లెయుంగట్టుకొని బ్రహ్మనిష్ఠుండౌ నీజ్యేష్ఠునిఁదమతో రమ్మనిరి. ఈతఁడునవ్వి కాశీవిశ్వేశ్వరుండు తన దరినుండ నెక్కడికో కాళ్లులీడ్చుకొని పోనేలయనియె. వారట్లయినఁ జూపఁగల్గుదేయన 'నిదిగో చూపుచున్నాఁడ' ననుచు నిందుఁగృతావగాహుండై సమాహితచిత్తంబున నీశ్వరుధ్యానించె. వెనువెంటనె శైవసాక్షాత్కారం బాతనికయ్యెను. అయ్యెడఁ దనయిష్టదైవతమునకా భక్తాగ్రగణ్యుండు కేల్మోడ్చియిట్టులవేఁడె: 'వ్యోమకేశా! ఇదే కాశిగాఁజేసి యీవిందు విశ్వేశాకృతి నందఱకు దర్శనంబీయవే' యన నాభక్తవత్సలుండౌ పశుపతి ప్రసన్నుండై వారణాసి నప్పిటనేర్పఱచె. ఈకుండమేమణికర్ణికయయ్యె. ఇందు విశ్వేశ్వరమూర్తి యావిర్భవించె. ఈగంగ యుత్తరవాహిని యానెడఁ గాశి ప్రకాశితమైనది. అంత నీకుండంబునుండి జాహ్నవీ ప్రవాహంబుమై జలంబు నిర్గతంబుగాఁదొడంగె. వెనువెంటనె కాశిలోని చిహ్నంబులెల్ల నిందొదవెను. అపుడా యీశ్వరయ్యయుఁ బాండురంగయ్యయు నింకితరు లెల్లరు నచ్చెరువడి విధివిహితంబుగా నిట స్నానదానంబులంజేసి కృతార్థతఁగనిరి. నాఁటినుండి మునుతాము పిసాసిగానెంచిన యాతండు మహాజ్ఞానియని తెలిసికొని పూజింపఁదొడఁగిరి. క్రమముగా నాతని డాయవచ్చిన వారికాతండిది విశ్వేశప్రసాదలబ్ధంబైన కాశిగానెఱింగించి తాను గోస్వామియన నిట నభ్యర్చితుండయ్యె.

నుండి. "కావున నీవే పుణ్యరాశియాకాశి" యను శ్రీగురూపన్యాసంబెల్ల రాలకించి స్నానాదికంబుల నతిభక్తినిగావించిరి.

అంత, స్వామి పాపవినాశతీర్థ మనఁబఱచి యందు మునింగిన మాత్ర నగ్నితృణరాశినట్లఘంబులెల్ల నుగ్గుసేయఁబడెనని నుడువఁ దొడఁగిరి. ఇట్లుండ నటయతివరుల పూర్వాశ్రమ సహోదరి రత్నాంబ యాకస్మికంబుగా డాయవచ్చి గురుస్వాములకు సాష్టాంగ దండప్రణామంబుసేసె. గురుండాపె దెసఁగాంచి 'అమ్మాయీ' మున్ను నీవార్జించి యున్న పాపాలనుగూర్చి యెన్నఁడైన యోచించియుంటివే?' యని యడిగిరి. ఆకె కేలుమోడ్చియిట్లను: 'నేనబలను మూఢురాలనుగదా! నేనెంత? నా తెలివియెంత? నీవో, జ్ఞానదీపకుఁడవు విశ్వాత్మవు విశ్వసాక్షివి. నీవెఱుంగనిది లేదు. నాచరించిన పాపాలను గూర్చి చెప్పఁగదవే' యనివేఁడెను. అప్పుడు స్వామి యిట్లనుడివిరి: 'మున్నొక పిల్లి యొకభాండంబునందైదు కూనలఁబెట్టెను. నీవు దానిఁగానక యాకుండనిండ నీళ్లుపోసితివి. అవియందూపిరియాడక నశించెను. దానఁ బంచమార్జాలహత్యా మహాదోషంబు గలిగెను. ఇంకను గల'వని స్వామి యనునంతలో రత్నమ్మయొడలెల్లఁ గుష్ఠాయత్తం బయిపోయెను. ఆపె వెఱఁగుపడి గురుపాదంబులంబడి డగ్గుత్తికపడ నిట్లనియె: 'ఓహో దయాంభోనిధీ! గురునాథా! దయఁగనుఁడు. పాపాలు పోఁగొట్టుకొన జనులెల్ల వారాణసి కేగుదురో నేనట్లు మీపాదాల నాశ్రయింప వచ్చినదానను. రక్షింపుము. రక్షింపు'మని ప్రార్థించెను. అప్పుడా నరహరులిట్లు పలికిరి: నీవెన్నో పాపములాచరించిన దానవు. వానిని జన్మాంతరంబునఁ బాపికొనఁగలవు. యిప్పుడే పోఁగొట్టుకొనఁ గుతూహలపడెదో నుడువు' మనిరి. ఆపె ప్రతిపల్కెను: 'జననమరణాత్మకంబును జరావ్యాధిక్లేశ భూయిష్ఠంబును నగు జన్మంబింకేమిటికి? మోక్షాపేక్షతో వచ్చి మీపాదారవిందంబుల శరణుఁ జొచ్చినదానను. ఇప్పుడే నాయఘంబు లుడిగించి కడతేర్పవే' యని ప్రార్థించెను. అంత నరహరు లిట్లానతిచ్చిరి: 'అట్లయిన నిఁక నీవీపాపనాశతీర్థంబునం దనుదినంబును స్నానంబుఁ గావించుచుండుము,

ఇట స్నానమాత్రంబున వెనువెంటనే యేడుజన్మలం జేసిన ఘోరాఘ దోషంబెల్లం దుడుచుకొనిపోయెడి. ఇంకఁ గుష్ఠంబుమాట చెప్పనేల?' యని తత్ప్రాశస్త్యంబుం దెల్పినంత నాభింబాధర తజ్జలంబుల స్నాన మొనరించెను. నామధారకా! యేమిచెప్పుదు? చూచువారెల్ల రద్భుతపడ నప్పుడ తద్దేహంబున నావహించిన కుష్ఠం బట్టిమాయమై పోయెను. నేను నది కన్నులారఁ జూచినవాఁడ నేసుమ్మీ. కావునఁ బాపనాశతీర్థంబు పూర్వోక్తమహిమాన్వితం బనుటకేనసాక్షిని. ఇంక నారత్నాసతీరత్నంబును దీర్థమాహాత్మ్యంబు గుర్తించి యటనేవసింప నెంచెను.

గురుస్వాము లాపైనఁగల కోటితీర్థంబుఁజూపి భక్తులకిట్లు బోధించిరి: 'చూచితిరా? యిందు జంబూద్వీపస్థాఖిల తీర్థంబులుం గలవు. ఇందు గ్రహణవేళలఁ బర్వంబులందు సంక్రమణసమయ ముల యందును స్నానమొనర్చిన మాత్రముననే సాలంకృత సవత్సక కోటిధేను దానఫలంబుగలిగెడిని. ఇచ్చోటి మాహాత్మ్యంబు వలన నిటనొనరింపను నేదానంబైనను గోటిగుణంబయి ఫలింపఁజాలెడి దగును. పైది రుద్రపాదతీర్థము. గయలోఁ జేయు విధానమునఁ గర్మం బిట నెఱపఁదగ్గది. రుద్రపాదార్చనంబు కోటిజన్మార్జిత పాపనాశ కంబు. పిమ్మటఁ గేశవసాన్నిధ్యంబునఁ బుణ్యరాశియా చక్రతీర్థం బొప్పెడిని. హీనుండైన నిందు స్నానంబొనర్చినంతనే జ్ఞానంబు గలుగ నయ్యెడి. ఇంక గోకర్ణంబున మహాబలేశ్వరుం డెట్లట్లే యీయూరి తూర్పువీధిని గల్లేశ్వరుండు వెలయును. తత్సమీపస్థిత మన్మథతీర్థ మున స్నాతులై తదీశ్వరారాధనం బొనరించితిరేని మీకష్టైశ్వర్యంబు లొనగూడెడి. శ్రావణంబున నఖండాభిషేకంబుఁ గావించుటను గార్తికంబున దీపోత్సవంబు నెఱపుటను గల్లేశుండష్టసిద్ధులతోడి మోక్షంబుం బ్రసాదింపనయ్యెడు' నని యాపురుషోత్తముం డివ్వి ధంబున నష్టతీర్థమాహాత్మ్య వివరణంబుఁ గావింప నాలించిన భక్త లెల్ల రానందంబున గురుసంస్తుతిఁ గావించి యిట్లనిరి: 'స్వామీ!

యీతీర్థంబులం దింతటిమహాత్మ్యము కలదని యిందనుకొనమేము గుర్తింప నైతిమి. నేటికిఁ బ్రకాశితమైనది. భవదీయ యావ్యాజ కృపావిశేషంబున మేము పునీతులము గాఁగలుగుచున్నాము. ఇట్టి తీర్థరాజంబులు దరినుండఁ దూరమునకుఁ బోనేమిటికి?' అనుచు వారందందు స్నానదానాదులొనరించుటం గృతార్థతఁగనిరి. గురువులు మఠంబునకుఁ జేర నాఁడచ్చో భూరిసమారాధనంబు గావింపఁబడియె' నని సిద్ధుండువలికె.

భక్తికాండము — ౧౩ దశకము.

ఉత్తర కథాశ్రవణాకలాలస మానసుండై సాధకనాముడుఁ కృతార్థీభూత శ్రోతయై నాతపస్వి యివ్విధంబునం దెల్పె: మున్నొక్కఁడ గురుసేవకుండై యుత్తరభవంబునఁ బ్రాభవంబునంద సుపత్రవరుండైన నిర్ణేజకుండు నైడూర్యనగరంబున మ్లేచ్ఛభూజానియై యేలుచుండెను. ఆయేలిక గజతురగ పదాతిసైన్య సమృద్ధిగలిగి సర్వసంపత్తులం దులఁదూఁగుచు నిత్యసంతోషనిలయుండన నెలయుచుండె. ఆతఁడు ప్రాగ్జన్మ సంస్కారంబునవలన దానధర్మరతుండును బ్రాహ్మణ భక్తుండునై తీర్థంబులకును దేవాలయంబులకును నిత్య యుపదీపమును గల్పింపనివాఁడయ్యెను. మ్లేచ్ఛమతగురువు లాతని కిట్లుపదేశించెడివారు: 'రాజా! మనకా దేవబ్రాహ్మణులు నింద్యులైరి. తద్భజనంబువల్లఁ బాతకమాయెను. విమతసహవాసంబొప్పునా? స్వమతధర్మానుష్ఠానంబే పుణ్యసంపాదకము కాదా? బాఁపనవాండ్రు మూఢులు మూర్ఖులుంగదా! కానున్నఁ గట్టలను ఱాలను మ్రొక్కుదురా? వారికేది యగపడిన దానినే యుపాసింతురాయె. ఒకటా? ఆవు నిప్పు నీళ్లు నామండిపోవు సూర్యుఁడు నందఱు దేవతలో! నిరాకారుండగు నీశ్వరుని సాకారునిఁగా నెంచువారిని గొనవించుటవల్ల నధోగతి కాదా?' యనుచుఁ బరిపరి విధాల నెవరెవరు నూరిపోసినను బాటింపక పూర్వసంస్కారవశంబున ధార్మికచింతనము వీడకుండెను. ఆతఁడు వారికిటులుపన్యసించుచుండెడివాఁడు. ఈశ్వరుఁడు లేనిదెయ్యెడ? తృణకాష్ఠంబులందు మాత్రము లేఁడనుకొన్నారా? తానే

స్థావర జంగమాది వికారంబులుగా నేర్పడి సర్వవ్యాపియై యుండెడిఁ గాదే? మాయామతాగ్రహంబువల్ల భేదబుద్ధివల్లఁగాక మఱేమి? పంచభూతాత్మకంబై ధర్మమర్యాదా సహితంబైన జగంబు నడ తెగక నడపునీశ్వరుఁ డొక్కండకాక వారికొక్కఁడు మనలకు మఱొక్కండునా? అటికలుఁ బ్రమిదలు దాకలు మున్నగురూపము లెన్నిటి నందిన నొక్కమృత్తికయొక్క కారణాత్మత నెట్లో యట్లే వికారము లేపైనను సత్త్వంబు వీడనేర్చునే? కడుపున మొదవులెన్ని వన్నెల నున్నను బిదికినపాలెల్లఁ దెల్లగా నుండుచందముననే యిందలిచిత్రం. నగలెన్ని రూపులొందిన బంగారము గాకుండునా? అట్లే విశ్వమెన్ని రూపముల నగపడిననేమి? ఘటములవల్ల నాకాశమువలెనే దేహము లెన్నియైన నాత్మ భేదింపదు. కడవలలోపలి నీళ్లలోని ప్రతిబింబము నందు వికారమొదవినట్లు కానుపించినను చందురునకుం దేనైకృతమేని దృశ్యంబయ్యెడినే? ఆత్మయునట్టిది. ఏకైక జ్యోతివల్ల నభిన్న జ్యోతి సహస్రం బెట్లువెలిఁగింపఁ బడెడినో యట్లే యఖండైకరసంబును సచ్చిదానందమయంబు నద్వయంబును పరబ్రహ్మంబు జగత్కారణంబై ప్రకాశించుచున్నది. ఒక్కదారాన గ్రుచ్చఁబడిన పెక్కుపూసలపగిది నెన్నినామంబుల నెన్నెన్నిరూపంబుల నొప్పిన నేయొక్క సూత్రంబునందుఁ బ్రోతంబులయ్యెనో తదధీనంబులుగాక వేఱన నలనుపడునే? అట్లే యన్నిజాతుల జంతుకోటిని బాలించు దైవమొక్కఁడే యూతసమువలె దేనినంటక సాక్షియై యున్నాఁడు గాదె. అయ్యదిగుర్తింపఁ జిత్తశుద్ధి కలుగవలెను. అట్టినిర్గుణ బ్రహ్మనిష్ఠకు సాధనమే సగుణారాధనము. కావుననే రాలతోను గొమ్మలతోను జేయఁబడిన బొమ్మలను దైవములుగా భావింపవలెను. అల్పబుద్ధులకు నిర్గుణబ్రహ్మంబు ధ్యానగమ్యంబుగామిఁ బ్రతిమాస్వసం బావశ్యకం బనకతీఱదు. సమదర్శనులౌ పండితులకుఁగాని యాత్మ భావన యొదవనేరదు. నారాయణుండు విశ్వాత్మయౌట భక్తులు తమతమ మనములకు నిలుకడఁగలిగించికొన నేయో విగ్రహములందు లక్ష్యంబు నిలుపుచుందు రందెల్లఁ దానున్నవాఁడేయని యెన్నఁదగ

నది. ఎవ్వెడ నెవ్వని కేవిధమగు భావనము పొడమెడి నయ్యెడ నవ్వాని కావిధముగా ఫలింపఁ గలిగెడిననుట నిక్కువము. కాఁబట్టి యెవరి మతము ననుసరించి వారు ధ్యానించుచుందురు. అదికని యొరులు వారియెడ ద్వేషమూని నిందింపఁగూడదను. ఎవరి కేపథము విహితమై యుండు నదియె యనుసరణీయ’మను తన నిశ్చయము వారికెఱింగించి యుంచి దేవబ్రాహ్మణ భక్తివిశ్వాసంబులు దీపింప ధర్మమార్గానుసారియై రాచఱికంబు నిర్వర్తించుచుండెను.

ఒక్కెడ దైవయోగమున నాకాసి యొంటిభాగమున రాజన్యోటక చిహ్నంబు కానుపించె. ఎందఱు శాంతులొనర్చి యెన్నెన్ని దిక్కుత్సలఁ గావించినను అది యుపశమింపదయ్యె. దాన నాఁడుండెంతయుఁ గ్లేశంబునొందుచుండెను. ఇట్లుండ గంధర్వపురంబునందు శ్రీగురుండు తనలో నిట్లనుకొనెను: ‘మ్లేచ్ఛాధిపుఁడిపు డిటకురానున్నాఁడు. ద్విజులను దానఁ బీడాకరముగా నెంచును. మాహాత్మ్యమా యుపద్రవంబులు భంగుల లోకులకు వ్యక్తమయ్యెను. ఇఁకనిట నుండఁగూడదు. ఖ్యాతి విశ్రుతంబౌటఁ గ్రమముగా సర్వ మ్లేచ్ఛులును రానుపలిదుదురు. కావున నిఁకనంతర్ధానంబుఁగను సుచితము. బహుధాన్యనామ సంవత్సరమున బృహస్పతి సింహాగతుండైనను. గౌతమీ పుష్కరనమయమౌటఁ దన్నదీస్నానంబు కర్తవ్యంబని యిటనుండి వెడలఁదగాత’ మని నిశ్చయించికొనిరి. అంత స్వాములవారు భక్తబృందంబు సేవించుతఱి నొక్కనాఁడిట్లనిరి: ‘ప్రియశిష్యులారా! మ్లేచ్ఛభూపతి యిటకు రానున్నాఁడు. మీరెవరి నివాసములకు వారేగుఁడు. నేను గౌతమీయాత్రకేగెద’ నన్నంతనే వారెల్ల రేకకంఠ్యంబుగా నిట్లు బదులువల్కిరి: ‘మహాత్మా! యేమ్లేచ్ఛులుగ్లేచ్ఛు లిటకు వచ్చిన నిచ్చోధర్మహాని కలుగఁబోదు. సాక్షాద్దత్తమూర్తీ! శ్రీగురుమూర్తీ! మాకార్తి గలుగనీకుమీ! నీయుండనుండ మాకేమి భయమగు? మీపాదాలువిడిచి మేమక్కడకని బోవ’ మనుచు నింతయు దలంచినంత నటనేయుండిరి.

ఇంకఁ బురాకృత సంస్కారంబున సన్మతియగు నాన్నృపతి తన కేర్పడిన స్ఫోటకపీడఁ బాపుకొనఁ దన్ని లేపంబులవల్లంగామి సదాచార సంపన్నులగు విప్రులఁ బిలువనంపి రుజాపనోద నోపాయం బెఱింగింపుఁ డని వారినడిగె. వారాతనికిట్లు తెలిపిరి: 'నరేంద్రా! ప్రాగ్జన్మంబునఁ జేసియుండిన పాపంబిప్పుడు వ్యాధిరూపంబున బాధించుచుండెడిని. తచ్ఛాంతికై తీర్థాటనంబును దైవారాధనంబును దానాదికంబులుం గావింపవలసి యుండును. లేదేని సాధుదర్శనంబునను దద్భజనంబునం గూడ రుజాక్లేశంబు వోవనోను. ఏలన మహాత్ముల వీక్షణంబున వృష్టి జన్మార్జితాఘంబు లడంగఁగలవు. ఇంక స్ఫోటకము మాను టెట్లొకొ?' యనవిని యాభూరమణుం డిట్లువారిని బతిమాలు కొనెను: 'బ్రాహ్మణోత్తములారా! వీఁడు తురకవాఁడని యుపేక్షింపకుఁడు. మీదాసునిఁగానెంచుఁడు. ప్రాగ్జన్మంబున నేను గురుసేవఁజేసియుంట నాకిప్డీ రాజపద మబ్బినదిసుండీ. అంతకు మున్నొనరించిన పాపఫలమునఁ గలిగిన దీమ్లేచ్ఛజన్మము. పండితులారా! మహానుభావుల దృష్టిసంపర్కమాత్రముననే రుగ్మతవాయఁ గలదనుచున్నారుగదా. అందులకేదైనఁ దార్కాణకలదా? నాకందు విశ్వాసము కల్గుట కొక్కనిదర్శనము కావలయు' ననెను: అంతనాద్విజులొకరిమోమొకరు చూచుకొనిరి. అందొక్కండు సాహసించి యిట్లు తెలిపె: 'నృపాగ్రణీ! మీరడిగినది గోప్యార్థము. మేమో బ్రాహ్మణులము. అడిగినమీకెట్టు విమతస్థులరయితి' రన విని 'అయ్యో! నాదేజాతియైననేమి? బ్రాహ్మణపూజ సలుపువాని నన్నుద్ధరింపరే' యని వేఁడెను. దానన్నాతం డనుతప్తమానసుండని తెలిసికొనఁ గలిగిన ద్విజోత్తములు 'రాజా! నీవేటేని నిమిత్తము కల్పించుకొని యెవరు తెలుపంగనుండ నొంటిగఁ బాపనాశతీర్థంబునకేగి యచ్చోస్నాతుండవై యుండేని నీకొనదగు'నని యుపదేశించిరి. భూసుర వాక్యను దాశిరమునఁ దాల్చువాఁడై నిజసేవకులనుడించి తానొక్కండ తత్తీరంబునకేగి కృతావగాహుండై గహస్యముగా నట వసించుచుండెను.

అప్పు డటకొక విప్రుఁడు వచ్చె. ఆభూదేవునకు భూజాని నమో వాకంబుగా నిజాంకస్థ సోఁకుని విపన్నాంగంబు లగపాటి తన్ను వారణ మార్గంబుఁ దెల్పుమనియె. అభూసురుఁ డాతనికిట్లు బోధింపఁదొడంగెః 'భూపా! సాధుసాంగత్య ప్రభావంబువల్ల సకలశుభంబులును. అదియెట్లం టివిఁ జెప్పెద. వినుము. మున్ను వంగపురంబున నొక బ్రాహ్మణుఁ డుం డెడివాఁడు. వాఁడు స్వధర్మకర్మ విసర్జితుండై యేనాఁడును స్నాన మైనఁ జేయక కూఁడని కూళ్లఁ గుడుచుచుండె. వాఁడు యౌవన మదోద్రేకంబుకొలఁదిఁ బరదారరతుండై సంచరించువాఁడు. ఆ బ్రాహ్మణబ్రువుఁడు పింగళయను నొక వేశ్యంగని యహో రాత్రములందుఁ ద్రాగిపడియుండువాఁడు. దైవయోగంబున నొక్క నాఁడు సంజవేళ ఋషభయోగి యను మహాసిద్ధుఁడు వారిఁ దార సిల్లనయ్యె. పింగళయుం దద్విటుండును నాయోగిసత్తము సేవింగాంచి నంతనే యాతనికిం బ్రణమిల్లి భక్తితోఁ బ్రార్థించి కొంపోయిరి. అంత వారా పూజ్యుని సత్ప్రదేశంబున నాసీనుఁ జేసి విస్తులం గావించి మనోహర పరిమళ యుక్తంబులగు నానావిధ పుష్పాదికం బులఁ బూజించి తత్పాదోదకంబు శిరములఁ దాల్చి పావనీకృతులైరి. వెంటఁజేయు నాఋషభేంద్రుల సద్గుణాస్వాదనంబులనుబట్టి యుక్తిమతి బాలుఁబోనంగి స్నిగ్ధమైయొప్పఁ బస్వీకరించి దేవభావంబున సుఖ ములును ప్రత్యుపసేవఁ గావించిరి. కొంతసేపటికి యోగీంద్రుఁడు గాఢనిద్ర నందినట్లు తెలిసికొని వారిరువురు పార్శ్వంబుల బద్ధాంజలులై నిలువఁబడి యారేయెల్లఁ గడపిరి. అమ్మౌనిశేఖరుండు సాంబానంతమేల్కని పోయి వచ్చెదనని చెప్పి వారలు సాష్టాంగ నమస్కారంబు లాచరింప నాశీ స్సులు పల్కి తనత్రోవం బోయెను. తరువాతఁ గొంతకాలము వారును నాఁటిరాత్రిసలీనుఁడట్లు వేశ్యాలంపటుండై యాయుర్దాయమ్మంతయుఁ గడపి నను యౌవనదశవాని సాధుసంగంబువల్ల బుద్ధిమంతులైనట్లు తుదకుఁ గాంగతినొందెను. ఆరోవెలందియుం గాలముతోఁ బరలోకగతు లయ్యె. కర్మవశమున వారిద్దరును రాజకులమున జన్మించిరి. పుణ్యాత్ముఁడు బ్రాహ్మణుఁడు వంగదేశాధీశునకు వజ్రబాహువను పే

పాలుని జ్యేష్ఠభార్యగర్భంబున జన్మింపనయ్యె. రాజు మహోత్సా
హంబున జాతకర్మాదులు నెఱపెను. వాని రెండవభార్య తన సవతి
కిసఁగాఁదాఁగని సహింపలేనిదై మత్సరమూని వేఁకటియాతటి
నాఁటకు గుప్తముగా సర్పగరళంబిప్పించెను. దాన నామె కొడలెఱుఁ
గని స్థితి సంభవించెను. వెంటనే తగుచికిత్సకావించి యది వెడలిం
చుట నాగర్భిణికిఁగాని తద్గర్భస్థ పిండమునకుఁగాని ప్రాణాపాయము
మాత్రము సంఘటింపలేదు. తుదకామెయెట్లో ప్రసవించె. కాని
పుట్టిన శిశువున కాపాదమస్తకము వ్రణభూయిష్ఠమయ్యెను. వాఁడు
రాత్రింబవళ్లనపరిమితబాధచే నిద్రలేక రోదనము సేయుచుండెడి
వాఁడు. రేఁడు విషకీలాదగ్ధ సర్వాంగుని సిసువును దత్ప్రయోగ
జర్జరితదేహాస్థవయా నాప్రసువునుంగని చింతాక్రాంతస్వాంతుండై
యెచ్చుగా వెచ్చించి దిగ్దేశభిషజ్మణుల రావించి యెన్నెన్ని చికిత్స
లనో కావింపఁజేసెను. కాని దేనివల్లను దన్నివారణము కాకపోఁగాఁ
దల్లికిం బిల్లగానికినొడలెల్లఁ బుర్వులువడెను. దాన వారత్యంత దుఃఖ
తులై స్నాన పానాలుడిగి నానాఁటికి క్షీణింపఁజొచ్చిరి. తుదకా
రాజు విసువొంది తనలో నిట్లనుకొనెను: ‘చీమును గబ్బునీరునుగాఱు
చున్న యీ భీభత్సాకారులఁ జూడరోఁతపుట్టుచున్నది. లోకములోఁ
గల మందులెల్ల వాడఁగా నిష్ప్రయోజనములయ్యెను. ఇఁక దేని
వల్లను మానఁగలదను నాసయులేదు. వీరేవో మహాపాతకాలుచేసిన
వారై యుందురు. ఇట్టి పాపాత్ముల మొగములంజూడరాదు. వీండ్రు
వంకఁజూచినవారికిఁగూడ దుఃఖముగలుగుచుండును. ఎవరుచేసికొన్న
పాపకర్మఫలము వారనుభవింపకతీఱదు. ఇతరులకుఁగూడ వీరివల్లఁ
బాపాలుచుట్టుకొనకుండ నావలికిఁ నెట్టుటమే’లని వితర్కించి సూతుం
బిలిచి వారినుభయుల నిర్జనారణ్యంబునకుం గొంపోయి నిశ్శంకముగా
నటడించి రావలయునని యాజ్ఞాపించెను. వాఁడేమనలేక తదాజ్ఞా
బద్ధుఁడై రుజార్తుల నాతల్లిని బిల్లవానిని రథమున నెక్కించుకొని
యూరుదాఁటించుకొని పోవుచుండెను. తద్బాంధవానీకంబును దాసీ
జనంబును గొల్లుమనిరి. పురాంగనలం గనులఁ దడివెట్టుకొనినవారు

లేరు. విన్నవారుం గన్నవారు నెల్లరుం జేసులార నాలుబిడ్డలం జంప నంపిన యీతని కట్టిఁడితనమునకుచు ముక్కుల వ్రేళ్లు వెట్టుకొనిరి.

దేవేరిని రాకుమారు నట్లుకొనిపోయిన సూతుండు వారిని నిర్జనారణ్యంబునకుం గొంపోయి యచ్చోఁ బడవైచివచ్చి యేలికకుఁ దదాజ్ఞానుసారముగా నిర్వర్తించితినని నివేదించెను. అతఁడు ముందొక్కింత చింతనొందినను పిదప బుద్ధిపండ్లవు నిద్ద్రెకమ్ముట౯ తదిచ్ఛానుసారము మెలఁగఁజొచ్చెను. అనూహయుఁ దాఁబన్నిన పన్ను గడవల్ల సపత్ని నెడలింపఁ జాలితినని పలుకుచుండెను.

ఇఁకనట నటవీస్థలి నేకలంబుగ విడువంబడి నెలకటంబడు నాదశార్ణ పాగ్రిమహిషి దుస్థితి యేమిచెప్పుదు?

సీ. ఏనాఁడుఁ గ్రిందఁగా • లిడియెఱుంగనిరాణి
యీనాఁడు ముండ్లలో • నేగవలసె
నకులూఁప హంసతూ • లికలందుఁ బగు దేవి
బండఁపై [illegible] • [illegible]వలసె
బోనకర్తలసేవఁ • బొందెడి దేవేరి
దిక్కుమాలినపక్కి • [illegible]గని
సనాకిదకాలను • [illegible]
'యస్మిమా' [illegible] • [illegible] యటంచు॥
తే. సబలనేమ[illegible] [illegible] • [illegible]
బ్రదుకికేలని మూర్ఛిల్లి • మరల లేచి
బిడ్డనొరండ నెట్టికఁ • బెదకి[illegible]
యడుగు తడఁబడఁ గర్మమం • [illegible]॥

ఇట్లు దురదృష్టవతి తనయుఁగందును జంకనిడుకొని యెప్పగడుగునం బడుచు లేచుచు నాధివ్యాధి బాధాక్రాంతయై యున్నరనుచు మెలమెల్లఁగా సాగఁజొచ్చె. ఇంతలో నొకచక్కఁ బఘరీభూత దిగంతరాళంబులౌ వార్యదగర్జనంబులును వేఱొకచక్క విభీత మృగానీకంబులౌ భీకరవ్యాఘ్రఘోరవంబులు నెదుట నొండొంటెండ అుమఁ బోఁట సాలావృకంబులును గోచరంబులయ్యెను. అంత

నితాంతము వితాఁకుపడ్డ యాసతీమణి మతిం గలగుండువడి యొడలు మఱచి ముక్తకేశియై రోదనముసేయుచు నెటోపోఁజొచ్చె. తుద కటువోఁ బోవ నొక్కెట దూరానఁ బసులు కసవుమేసవు జాడ కనుపట్టె. ఆయమ్మ గోనికాయమ్మ పొడకట్టినంతనే తావులు దప్పిన ప్రాణిసమ్మలు యథాస్థానమ్ములంజేర నెమ్మదిగా గోపాలుర డాయఁ బోయి దప్పిఁగొన్న బుడుతని పెదవులఁదడుప నీళ్లెటదొరకునని యడిగెను. వారాచేరుననున్న యూరికి దారిఁజూపిరి. ఆయిల్లాలు మెల్లఁగా నాగ్రామముంజేరి యచ్చోఁ గానుపించిన నారీమణులం దొక్కతం బిలిచి యది యెవ్వరిరాజ్యమని యడిగెను. ఆసుందరి యామందయానకిట్లు తెలిపె: 'అమ్మా! పుణ్యాత్ముండును దయాళువునౌ మహాఘనుండు పద్మాకరుండను వైశ్యరత్నమిటఁ బాలించుచున్నాఁడు. ఆతఁడు నిన్ను నీబిడ్డనిఁ బోషింపఁగలఁడనుచుండెను. ఇంతలో రాజదాసీజనంబు లటువచ్చి యాపెవృత్తాంతమెల్ల నారసి తెలిసి తమయొడయని సన్నిధికాచానంగూనను గొంపోయిరి. పద్మాకరుండును వారిని సాదరంబుగా నంతఃపురాంగనలకడకుఁ జేర్పించి యన్నపానీయ విశుద్ధవస్త్రాదికంబు లిప్పించి సేదఁదేర్చెను. పిదప నాతఁడు రాణ్మహిషీద్వారంబునఁ దత్సాధ్వీవృత్తం బారసి తెలిసి మిక్కిలి జాలింగొని యాపెయెడ మాతృభావంబొదవ సగౌరవంబుగాఁ బోషించుచుండెను. ఆకృపాళువు నిజాస్థానంబునఁ గలవైద్యులతో యోజించి యౌషధాలు నిప్పించెను. ఏమైనను వారివ్రణబాధ పెరిఁగెనే కాని తఱుఁగదయ్యె. ఆపసికూన నానాఁటికిక్షీణించి తుదకట నసువులఁ గోల్పడె. తనప్రాణాలు వానిమీఁద నిలుపుకొని కాలక్షేపము సేయుచుండిన యాతల్లి దురంత చింతాక్రాంతయై మూర్ఛిల్లినేలకువ్రాలెను. ఆకిరాట రాట్సతీనివహం బెన్నోవిధాల నామెనోదార్పఁ జూచినను దనపూర్వస్థితిమతికిరాఁగాఁ బెల్లుకొనివచ్చు దుఃఖవీచికాపరంపరలలో నిట్లు వాపోవఁజొచ్చెను: 'నాకన్నతండ్రీ! రాజకులైక పూర్ణేందు బింబమా! నామీఁద నీకు దయదప్పెనా? కుమారా! నాకానందకందమవై నన్నుద్ధరింపఁగల వనుకొంటినే! నాయనా! నన్నువిడిచి నీవెక్కడికిఁ

బోయితివోయీ! బిడ్డా! నాతల్లిదండ్రులచేనాఁడో పోయినను పెట్టినట్టిన మహారాజా నెట్టినట్టి చినను నీమీఁద గంపెడాసపెట్టుకొని బ్రతుకు చుంటినే! అయ్యో! యింక నేనేమగుదు? నాకు దిక్కెవ్వరనుచు విల పింపఁగాఁ జూడవచ్చిన యింతులెల్లరు నాపె నుగ్గడించినగని, 'యే దుఃఖమునను మఱవవచ్చునుగాని పుత్త్రశోకము నెవ్వరికిని దీరు నదికాదని కనులొత్తుకొనుచుం బోవుచుండిరి.

ఆవేళ కటనుండి యా తపస్విపుత్త్రి పుణ్యాత్ముఁడగు ఋషభయోగీంద్రుండట కేగుదెంచెను. ఆ రాజు నాతని కుత్తమునకు స్వాగతమొసఁగి భక్తితోఁ బూజించెను. అంత నాతఁడు "యెక్కడి దీరోదనధ్వని? యిట్లు క్రందింప నేమిటికి?" అని యడిగెను. గోమతిక్షితిపతి యతిపతికిం దత్పుత్త్రమృతింగూర్చి చెప్పెను. కృపామతియా సతండాగర్భశోకార్తయా నిల్లాలి నాదరించుచు నాయి ద్దఱికిట్లు బోధించెను: 'రాజ్ఞీ! యేమి యీ సమ్మోహము? పుట్టిన చెవ్వఁడు? గిట్టిన దెవఁడు? అట నున్నవాఁడు నేఁడుఁ గనఁబడకుండ నట్టివాఁడా? కాదు. ఇఁక మన మున్నదనుకొన్న నీదేహము గానిచో మున్నది కాదు. ఇది నీటినురుఁగువంటిది. పంచభూతవికారముల సృష్టి యగు దేహము కర్మవశమున లింగదేహముతోఁ జేరి యిట్లు నేర్పడుచుండును. తత్కార్యాత్మయ మనియనంతనే తత్సంబంధముడుగుఁగాని పూర్వకర్మవిధి పడిపోయి యాయా భోగములం గలియుచుండును. ఇంతకుఁగాని యాత్మకు నాశముండనేరదు. ఇఁక శోకమేమిటికి సుతునకు మఱి లింగ దేహమందువా, గుణోత్థనిజ కర్మానుసారముగా వాసనామయుండై కాలపరివాహవేగమునఁ దిరుగుచుండును. ప్రకృతివల్ల నేర్పడు నీ సత్త్వరజస్తమోగుణములే కర్మసంగమున జీవునిందు బంధించి యుం చును. సత్త్వగుణమువల్ల దేవత్వమును రజోగుణమువల్ల నరత్వ మును దమోగుణాన దిర్యక్త్వముం బ్రాప్తించుచుండెడిని. త్రిగుణా తీతస్థితియొక్కఁడనవెడ నపుడేముక్తి. దేహ మొదకొందుచుండెడి తత్త్ర ద్గుణాభివృద్ధివల్ల నశ్వరములో దినదినము నూతన జన్మంబులం గ్రమముగాఁ బొందుచుండెడిని. ఇవ్విధంబున నొదవెడి యా యా

పుట్టువులఁ జేయంబడు కర్మము ననుసరించి వారి వారి సుఖదుఃఖ
ఫలానుభూతి కలుగకయున్నదా. కల్పాంత పరిమితాయుర్దాయము గలి
గినవారైనను తుదకు మరణము నందితీఱవలసియుండఁగా నిఁకనల్పా
యువులగు నీమనుష్యమాత్రులమాట చెప్పనేల? కావుననే నీవంతో
తెన్నఁడును బుత్త్రులఁ బుట్టినందుల కానందమ్మునుగాని తన్నాశనమ్ము
వల్ల శోకమ్మునుగాని పొందకుండుము. పుట్టుటతోడనే గిట్టుటర్పాటుఁ
గాదే. బాల్యముననో తారుణ్యముననో కాక వార్ధక్యమందో మృత్యు
వెత్తినక్కఁడకమానునా? భూమిమీఁదఁ బడ్డదిమొదలుగా నేర్పడెడి
యీపుత్త్రాది సంబంధమున లోకులు మోహపాశంబులం జిక్కు
వడుచుందురేకాని విధిదాఁట నెవరివశము? అమ్మా! యస్థిర
మగు నీకట్టెను బట్టుకొని యేడ్చుటకంటె నెక్కువతన మున్నదా? ఇంతే
కంటె నీశ్వరనామస్మరణ మొనర్చిన నిహపర సాధకముగాదా? కాని
జీవులకుఁగల యన్యోన్యానుబంధము నీయుపకమందేని నీవు తొల్లిటి
పుట్టువున వీని కేమైయుంటివో చెప్పఁగలవా? పోనిమ్ము. నీవపుడెవ్వరి
పట్టివో నినుఁ గనపట్టిన దెవ్వరో తెలియుదే? లేదే. ఇఁకనైన
నామాటలు నీమనమున కెక్కించికొని యూఱడిల్లు మూఱడిల్లు'
మను నాయతిబోధ యాలకించిన యాలలనామణి కేల్మోడ్చి యా
జడదారి కిట్లనియెను: 'మహాత్మా! ఒకమహారాజును జేపట్టిననాకుఁ
బుడమిఁగలిసినట్టు. అడవులపాలైనను దలిదండ్రులఁ గోల్పోయినను
బిడ్డనిపిడచఁ గలిగినదా నేను భూమియందు మనుచుంటిని. అట్టి నాయీ
బంగారు తండ్రిచావుగా నేనింకేమనుదును? స్వామీ!' యనుచుఁ
దదీయగిండుపాదంబులం బడెను.

అట్లు నిర్విణ్ణురాలై యున్న యాయన్నుమిన్నయొద్దం బ్రస
న్నుండైన యామౌని శేఖరుండు ప్రేతమూర్ధంబున భస్మము నభి
మంత్రించి యుంచెను. అహా! యేమి యామౌని మహాత్మ్యము! కార్య
కారణ రూపంబులగు పంచభూతంబుల కందనుసంధాన మొనరెను. గత
ప్రాణుండైనవాఁడు వప్పుడ లేచికూర్చుండెను. ఇంతలో నేమియా
మార్పు? మున్నిట్లుమాయాకృతి నుండినవాఁడ వప్పుడు దివ్యతేజంబుతో

మఱియు స్ఫురద్రూపంబు నందఁజాలెను. అంతం దత్సంయమీశ్వర కటాక్ష వీక్షణ ప్రసార మాత్రంబున నేండ్లనుండి గుఱియిల్లాలిని బీడించి యాతెరువునఁగ వెచ్చినసప్పుండ్లన్నియు నశించిపోయెను. అప్పుడాదేవేరి యుప్పొంగి యుజ్జీవిత నిజార్భక సహితంబుగాఁ దన పాలిటి దైవంబితఁడని యమితంబగు భక్తితో మునికాళ్లకు నాతండా యమ కొక్కింత భస్మంబొసంగ. అద్దాని నారాణి నిజప్రాసాదమధ్యం బునందాల్చి కుమారు ఫాలదేశంబునందుంచినంతనే వారిర్వురు నవ్య దివ్యాకృతులతోఁ బ్రకాశించిరి. అయ్యెడ ఋషిభర్య యారాణిజనని కిట్లనియె: 'అమ్మా! నీవును నీవిభుండును నిక ప్రాణానములుగలిగి మనఁగలరు. మీకింక జరాభయంబుండఁబోదు. నీసుకుమార కుమారుండు త్రిగుణాలుండై వజ్రబాహువను పేరునఁ బిలిచిన యశోవిశాలుండై చిరకాలంబు ధరాభారంబు మోసి భగవద్భక్తవర సుకవీంద్రగేయుండు గాఁగలిగెడి' నని దీవించి పోయెను.

సాధువతంసుల నిరూపాదృక్ప్రసార మాత్రంబున నట్టి మహాసాధ్య వ్యాధియు దూరమైపోఁగలదనుట నంతకాంగాఁ దార్యమేమి కావలయు? భూజాని! నిరాటంకస్ఫూర్తి సువిచారమును గాఁగల్గునను టొకవింతయా? పంతమునంతయు నందఁజాలదు. స్వస్థభక్తితో సాధు పాదంబుల నాశ్రయింతేని దంతే? యను నాప్తోక్తముని షట్చక్ర భూపతి యిట్లనియెను: 'సంశీలుడా! యూరు క్షేత్రంబుఁ బాపఁజాలు సత్పురుషుల దర్శింప నా కట్లగునో! మహాత్ముల దర్శనము కలిగిన నా భాగ్యంబు గలుగుట కంకసంశయము? దయచేసి తెల్పవఁ ల్ఁపను' యని వేఁడెను. అప్పుడాధర్మశీలుండును చేనికి 'రాజా! క్షేమాపురంబునం గల గంధర్వనగరమందొక మహామహిమాఢ్యులు గలరు. తద్దర్శనం బప్పునని మీకారోగ్యంబు సిద్ధింపఁగలిగెడి' నని చెప్పెను. అనుపంశీలశ్వరుం డదివిని సంరంభముతో శ్రీగురుదర్శ నార్థంబు చతురంగ సైన్యసహితంబుగా వెడలిపోయెను.

అనగిప్పుడు గాణగాపురంబున కేగి గురువర్త స్వామియుటఁగల చని యూరి సను. ప్రజలదివిని యేమికేదు మూఁడనున్నడో యని

వెఱచి ప్రతివలుకకుండిరి. తాను దద్దర్శనార్థినై వచ్చినవాఁడ నాతఁడేడ నేడనని యాస్థలోడ నాఁడేఁడు పృచ్ఛసేయుడు వారనుష్ఠానార్థము సంగమంబున కేగిరనియు మధ్యాహ్నమున మఠంబునకుఁ దిరిగి రాఁగలరనియు బదులుపలికిరి. మనుజాధిపుఁ డదివిన్నంతనే నిజ పరివారంబెల్ల నటడించి తానొక్కండ గురుదర్శనార్థము సంగమ తీరంబునకేగి దవ్వున స్వామినిగాంచి పాదచారియై డాయఁబోయి భక్తితోఁ జేతులుకట్టుకొని దూరముగా నిలువఁబడెను. గురుస్వాము లానమ్రుని దెసఁ గన్నంతనే, 'ఓరీ, సేవకా! నిర్దేజకా! ఇన్నాళ్లె క్కడ నున్నావు? చాలకాలమున కగపడితి' వనిరి. సమాగత భూనే తకుఁ దద్గురువాక్కులు శ్రుతిపుటగోచరము లయినంతనే పూర్వ జన్మస్మృతియబ్బె. ఆనందబాష్పములు వెల్లివిరియం బ్రణమిల్లి యొడ లెల్ల రోమాంచమొదవనేమేమోపలుకఁబోయి విహ్వలుఁడై పాదుక లంబడి కొంతవడికుఁ దెప్పిటి గద్గదస్వనంబున నిట్లు మొఱ్ఱవెట్టె: 'స్వామీ! యీదీనుని నుపేక్షింపనేమిటికి? మీపాదసేవ విడిచి దూరగస్థుఁడనై పడియుండఁజేసితే! ఆహా! ప్రమత్తుండనై మాయాజాలం బునం జిక్కి మిమ్ము మఱచి యెంతకాలము కడపితిని! భవదీయ దివ్య పాదాబ్జసంస్మరణంబె దుర్లభంబై పోయెఁగా. తుదకెదుటికి వచ్చియు మున్నర్చించిన మీ నిర్మల చరణంబులనే గుర్తింపఁ జాలనంతటి మూఢుఁడనై పోయితినే! రక్షకా! భక్తుల నేనాఁడు నుపేక్షింపని వాఁడవు. నన్ని యజ్ఞాన మహాసముద్రి నిక్షిప్తుంజేయ న్యాయమా? ఇందనుకనైన యనుభవము చాలుఁ జాలు. తండ్రీ! ఇఁక మీపాదాలు వీడను. నన్నుద్ధరింపుఁ డుద్ధరింపుఁ'డని మొక్కఁజొచ్చె.

ఇట్లత్యాసక్తితో వేఁడువానింగని గురుమూర్తి 'యఖిలాభీష్ట సంసిద్ధిర'స్తని దీవించె. ఆనృపతియుఁ దనయంకంబునం దేర్పడిన స్ఫోటకమువలని వ్యథఁ దొలఁగింపఁ గృపాదృష్టిప్రసారం బపేక్షిం చెను. స్వామి, 'యేది? చూపు'మనఁగా నొడయఁడు తన తొడ వంకఁ జూచుకొని స్ఫోటక చిహ్నంబె కానరామి నత్యాశ్చర్యంబు నంది యానంద పారవశ్యంబునసాఁగిలఁబడి శ్రీగురుమూర్తి నిట్లభ్య

ధ్రించెను: 'స్వామీ! మీ యనుగ్రహమువల్ల సకలైశ్వర్యములతో రాజ్యమేలితిని. పుత్త్రులం బౌత్త్రులం గంటిని. మనస్సంతుష్టిగలిగెను. భక్తవత్సలా! యీ నాసంపద నీగలుగను గాఁ దవలయు-ను. నాకొక కోరిక కలిగినదనుక నేనన్నియు నుడిగి యేలినవారి యూడిగ మొనరించుచుం బాదాలదగ్గఱ బడియుండదలంచితి' యని మ్రొక్కెను. యతివరు లందులకిట్లనిరి: 'రాయా! తుర్యాశ్రమమున్న నున్న నేనెట! మహాపాపభూయిష్ఠంబౌ మ్లేచ్ఛరాజ్యంబున నడుగిడుటెట! హా! మీకోలమువారనుదినము నెన్నిపక్షులఁ జంపుచుందురో కదా! అట్టి హత్యమాత్ర మేనాఁడును చేయలేదయ్యా!' యనఁగా యవనాధినాథుండు 'మీసెలవట్టిదే' యుక్తి చెప్పిన క్రింది వాఁడ. నేనవ్వాండను? మీపాదసేవకుఁడను రాజుగుండనుగానా? ఏలినవారి యాశీర్వచనమున నేకాదే యిట్టి పదవి నందఁగలిగినది? నేనీసుఖా లనుభవించినను మీదయవల్లనేకాదే? కర్మవశమున నాజాతి మాత్రమే గర్హ్యముగాని నేనుగాను. భగవత్సందర్శనము నాకుఁ బారతంత్ర్యమునది. ఈయుపాసన మీ శిష్యపరగణమునఁ గలిగిన శ్రీమంతులను మానుషులను మీకడగట్టుది యగు నీమంచు సేవకుఁడన్ని పడియుండవలెనని నా యూహ. దేవారమునకు నుండిర్యన మీపాదస్పర్శ ప్రసాదము సేవానని ప్రార్థించుచుండెను బ్రసరింపఁ జేయు'రో' యని యాలవేల్లఁ బడి నాపురాతన సేవకు బ్రార్థన మాన్యథాకరింపనేరక యాభక్తవత్సలు శిష్యసమూహముతోఁ బోయిరి: 'మహాస్వామి వెల్లడి యాయవ నీకనీచు లెవ్వరైన నిటుకు రాఁగడుంగుదురా? మున్గుసమయమున సహాపోవుటయే కర్తవ్యము. బృహస్పతి సింహారాశిస్థితి నందునిలో గౌతమునంజేరి యారులకుఁ గానరాకుంటయేలు. కలిగలుమం బ్రాకటంబు నాఁగల'దనికాని తానువార్తి పంపుముందుగా నాయవనపార్థనను నంగీకరించిరి. గురుప్రులపయి మాదవాగ్మి-నవినిబుద్ధంతనే యవన నేనుఁ దుపప్రంగి. వారినొక పల్లకిలో నక్కించి తాను దశాప్రదులను శిరమునఁదాల్చి పాదచారియై వెంటనడవఁ దొడఁగెను. పరివారులా నప్పరుండని మానసాఖ్యంబునంగని యిట్లనిగి: 'ఓయీ! నివళ్యారోహణ

మొనర్పుము. లేకున్న లోకనిందపాలౌదువుసుమ్మీ. దేశాధీశుఁడవౌ నీవొక బాపనసన్యాసికి దాసుఁడవై మెలఁగుచున్నట్లెవరైనఁ జూచిన నవ్వుదురు. కొలమువారును దూషించి పరిహసింపరే?' యను స్వామి వచనములకు దాసీభూత మ్లేచ్ఛేశుం డిట్లు బదులువల్కెఁ: 'బాబూ! నేనింకెక్కడి యేలికను? మీపాదసేవకుఁడనౌ చాఁకలినిగానా? స్పర్శవేధి స్పర్శంబువల్ల లోహంబునకుఁ బ్రకాస్తి కలుగు భంగి మీకృపావీక్షణంబునఁ బవిత్రుండనైతిని. సర్వేశ్వరులరు మీరయి యుండఁగా నాయీశతయేడ? నేను దేవరవారి భృత్యుండనే కాని వేఱేమియుం గాను. నాయందలి దయచే నిప్పటికైనఁ బునర్దర్శన మొసంగితిరి. ఇదియే మహాప్రసాదము. మిమ్ముం జూచినమాత్రాన నామనోరథాలెల్ల నెఱవేఱెను. ఎవరో యేమో యనుకొందురని యిట్టి మహాత్ములు గురుమూర్తులరు మీపాదసేవఁ గావింప మానుదునే?' యనుచుం గొనిపోయి వారికిఁ దానవ్వాలడించివచ్చిన తన చతురంగబలమును మహైశ్వర్యంబు నగపఱచె. గురువు లానందించి యానృపునితో 'మనము చాలదూరము పోవలసియున్నది. నామాటవిని యిఁకనైన గుఱ్ఱముపై నెక్కు'మనిరి. ఱేఁడును దత్రిత్యులౌ గురుశిష్యుల ననుసరింపుఁడని యుచితవాహనారూఢులం గావించి తాను నొక్క హయంబుపై నెక్కి గురుదర్శనాత్త మహానందంబున స్వారిఁజేయ సాగె. కొలఁదిదూరము కడచినవెనుక స్వాముల వారా రౌతును డాయఁబిలిచి యిట్లనిరి: 'ఓయీ! మ్లేచ్ఛజన్మమునందియు నాయందమిత భక్తితో మెలఁగుచున్నవాఁడవు. సంప్రీతుఁడనైతిని. కాని సన్యాసినౌ నేను నీతో ననుగమించుటవల్ల నాకుఁ ద్రికాలానుష్ఠానము సక్రమముగా నెఱసికొన వలనుపడకుండెడు. కావున నన్ను ముందుగాఁబోనిమ్ము. మీరందఱు నెమ్మదిగా రానచ్చును. నన్నుఁ బాపనాశ తీర్థంబునఁ జూడఁగల'వని నుడివి నిమేషంబునం దిరోహితులయిరి. అంద ఱబ్బురపాటున నిటునటు చూచిరి. 'స్వాముల వారేమై' రనుకొనిరి.

వారట్లంతర్హితులై మనోవేగంబున నై మార్యనగరాంతికంబు నంగల పాపనాశతీర్థంబున యోగాసనంబున జపానుష్ఠానంబునకుం గడంగిరి. శిష్యులుం జేరి శుశ్రూషఁ గావించుచుండిరి. అట్టియెడ సాయందేవతనుభవుండు నాగనాథుండు గురులం జేరి ప్రార్థించి భార్యా సమేతంబుగా వారిం దనయింటికిఁ దోడ్కొనిపోయి షోడశోపచార పూజలు సల్పి భిక్షఁ గావించెను. నాఁటిసాయంకాలమున స్వాములు ప్రియ శిష్యునితో నిట్లనిరి: 'నాగనాథా! యువనాథపురిఁ బాపనాశతీర్థము నకు రమ్మని చెప్పియుంటిని. కావున నేనిఁక నటకుఁ బోవుదును. నీవేవి నను వెదకికొనుచు నామ్లేచ్ఛు లటువచ్చునేమో! పోనిమ్మనుచు శ్రీగు రులు నిజాంతేవాసు లనుగమింపఁ దీర్థంబుం జేరఁబోయి యచ్చో భద్రాసనోపవిష్టులై యుండిరి.

అటమ్లేచ్ఛనాయకుఁడు స్వామి యటు లంతర్హితులైన సంగతుల కెంతయు వగచి తనలో నిట్లనుకొనెను: 'అయ్యో! గురువులవారు నన్ను పేక్షించి యిట్లు విడిచిపోనేల? నేనేమపరాధము గావించితినో కదా! ఏమైనఁ దత్తీర్థంబునఁ బునర్దర్శనం బొసంగుదు నన్నారు కదా. వీరిమాహాత్మ్య మెఱుఁగని నేనా దృష్ట వశముననే తద్దర్శనంబు లభించినది. ఇప్పటి కైన బాపికొనఁజాలు పాపిష్ఠనాశ్రద్ధతో మహానుగ్రహతో విశేషమున నిత్యసేవించువాఁడను దర్శనముఁ గలిగితిని గాని నేనుఁ గాదు. సమయాపయులు మునుముందుగాఁ దీర్థంబు నకు వేంచేసియుందురు. నేనుంబోయి దర్శించెదనుగాక' యనుచుఁ దనఘోటకంబును వాయువేగంబున నెక్కి యెంతయు త్వరితముగ నా యాపాపనాశ తీర్థంబున్నచోటికిఁ జేరఁగలిగెను. అచ్చోట గురు మూర్తి యుక్తగీతినిదర్శనం బొసంగుట సంతసంబుమీఱ నాతని కెఱఁగి 'స్వామీ! మానగరంబును బావనంబుఁ గావింపరే?' యని భక్తితోఁ బ్రార్థించెను. గురులును హాసన్ముఖంబున నట్లకానిమ్మనిరి.

అందుల కమందానందంబునొందిన యాయవనక్షోణీపాలుండు ముత్యాల జాలరులు వ్రేలుచుండఁగాలోను బాగ్యంబులు వివిధవర్ణ చీనాంశుకంబుల నింపుఁగొలుపు టెక్కెములతోను నలంక

రింపఁబడిన నిజపుర మార్గంబున భర్మమయాందోళికారూఢ శ్రీగురు మూర్తి నూరేగించుచుఁ దాను బాదచారియై యడుగడుగున రత్న దీపంబులతో నీరాజనంబులిడుచు మహోత్సవంబున నూరేగఁజేసె. ఈతని నడవడి కిడుగడవడిన యవనులం బెక్కుఱు తమయొడయఁడు స్వధర్మంబువీడి యనాచారుండై తాము మోమైనఁ జూడనోడెడి బాఁపనవాండ్రసేవగావింపఁగడంగెనేయనియేవగింపఁజొచ్చిరి. విప్రులో ‘యీభూపుఁడు పుణ్యాత్ముఁడు. కావుననే దేవబ్రాహ్మణ భక్తి విశ్వాసములతో మెలంగుచున్నవాఁడు. జ్ఞానియై బ్రహ్మద్వేషి కాని పుణ్యశ్లోకుండై నీతినిపాలనంబున మనకు మేలయ్యెడు? నని పొంగుచుండిరి. ఇఁకఁ బౌరులెల్లరు స్వాముల కతిభక్తితో నారతు లర్పించుచుం బ్రణమిల్లుచుఁ దమయేలిక వెంట నడచుచు వింజామర వీచుచుంట కబ్బురపడి యిట్లనికొనఁ దొడంగిరి: ‘ వీ రెవ్వరో నర మాత్రులుగారు. దేవాధి దేవతలు గావలయు. కాదేని మ్లేచ్ఛ భూనాథుని చేతనేమి యొక బ్రాహ్మణుఁ డిట్లర్చనల నందుటేమి? ఏమైన నిది కలికాల విపరీత ధర్మ’ మనుకొని నివ్వెఱపడఁ జొచ్చిరి. ఆ యపూర్వోత్సవంబుం జూడఁ గన్నుల పండువుగా నుండెను.

సీ. అడు గడుగునన్గ్రింద ♦ మడుగులఁ బఱచుచు,
రజకాళి దెసలను ♦ రహిఁ బరువిడ
ఢక్కా మృదంగము ♦ ల్డమ్మారము లనేక,
వాద్యంబు లందందుఁ ♦ బరఁగుచుండఁ
బ్రాజ్య మాతంగతు ♦ రంగ శతాంగపా,
దాతములెన్నక ముం ♦ దఱలసాగ
వందారులావంది ♦ సందోహములు స్తోత్ర,
పాఠంబు లోకవంకఁ ♦ బలుకుచుండ
తే. సగరు ధూపంబు లింపుగ ♦ నెగడుచుండ
మల్లి కాసూన వృష్టులు ♦ వెల్లివిరియఁ
బ్రభుఁడు గుప్పిళ్ల రత్నాలు ♦ ప్రజల గుప్ప
నంతి పురిఁజేరె వైడూర్య ♦ మందు గురుఁడు॥

జేఁడును స్వామిని నిజ హర్మ్యాంగణంబున శిబికావరోహణంబుఁ గావింపఁజేసి యెల్లర నటఁడించి దివ్య వస్త్రాచ్ఛన్న మార్గంబున లోనికిం గొంపోయి నవరత్నఖచిత సువర్ణ సింహాసనంబున నుపవిష్టుండుగా సాష్టాంగ దండప్రణామంబు నొనరించి తాను వింజామరము వీచుచు నిలిచె.

అట్టియెడ భూషితానేక మణిభూషణాలుం గనత్కనకాంబర ధారిణులును వేణివిరాజిత నీలవిలోచన లాభూపాల మహిళా సమూహంబులు లీలావిలోల మందగమనంబులం జనుదెంచి యతివర పదారవిందంబుల న్నిళిందంబులయి యొప్పిరి. భూలోకనాథుండంత నిజ పుత్రీపుత్రాదులను రావించి గురువులకుం బ్రణమిల్లఁజేసి చేతులు కట్టుకొని తాను హీనజన్ముండనయ్యు గురుకృపఁ బడయఁగల్గుటం గృతార్థతఁ గంటిననియె. నరహరి యాసపర్యలకుం బరమానందంబు నంది వారినెల్లర దీవించి, నరవరునుద్దేశించి తదభీప్సితంబు నిశ్చింతంబుగాఁ బల్కుమనిరి. ఆరాజు తాననుభవించిన భోగంబులకుం దనిసితిననియుం దానుగోరఁదగ్గది నిరంతర గురుపదసంసేవనంబ యనియు మనవి యొనరించెను. అదివిని ముదమొందిన యానదయాళుండు 'రాజ్యభారంబుఁ దనయులందుంచి శ్రీశైలంబున కేగిన నటఁబునర్దర్శనం బయ్యెడు'ననియె. ఇఁక గురుమూర్తులయెడఁ బాయఁ సహింపలేని యాభూజాని జ్ఞానదానంబుననేని నిరంతర గురుస్మరణంబుఁ బ్రసాదింపుఁడని వేఁడ నాప్రోడ యతనిననుగ్రహించి బోధించి నిజశిష్య సమేతుండై గోదానదీస్నానంబుఁ గావింపఁబోయె. స్వామి యాహ్నఁ గృతావగాహుండై తిరిగి భీమామరజా సంగమంబుం జేరెను.

అట్లుగుదెంచిన గురుమూర్తులం గని విగతాద్భుతులైన గంధర్వ పురవర్తులెల్లరు సార్తికంబులంగొని యెదురేగి కొంతకాలంబు నిర్జనంబయిన యీపురవరం బిప్పు సంప్రాప్త చైతన్యంబయ్యెనని పలువిధంబుల సంస్తుతించిరి. అయ్యెడ నరసింహ సరస్వతులా భక్త బృందంబుల కిట్లుపన్యసించిరి: 'శిష్యులారా! నేనెక్కడికో పోయితి నని యెన్నఁడు ననుకొనకుఁడు. ఈపురము నాకత్యంతప్రియము.

నన్ను నిశ్చల భక్తితో నిటఁగొల్చువారి కెల్లెడఁ బ్రత్యక్షమగుచుందును. ముందిఁకఁ గలి కలుషంబుల కియ్యెల తావలంబుగానున్న దాట నేను శ్రీగిరికేగనెంతు. అయినను భక్తహితార్థ మిచ్చో గుప్తముగా నుండకపోనుసుండీ. గుప్తతఁ గననేమందు రేని వినుఁడు. రానున్నవి కష్టదినాలు. ధర్మ మాదినమున కాదినము క్షీణమైపోవుచున్నది. క్రూరాత్ములు ప్రబలి దుష్కర్మము లనేకములుగావింపనున్నారు. పూర్వజన్మ సంస్కార వశమున యోగ్యతఁగన్న యొక మ్లేచ్ఛ నృపాలుఁడు నాయనుగ్రహమునకుఁ బాత్రుఁడైన వార్తవిని హీనులందఱు నిటఁ జేరవత్తురు. దానివల్లఁ గీడు సంభవించును. కావున నాకిఁకఁ దిరోధానంబుఁగనుటే కర్తవ్యం' బనఁగా విన్న తత్పురజనమ్ములు చింతాక్రాంత మనమ్ములతో నెటవారట బొమ్మలై నిలిచిరి. నరాకృతిం గానుపించుచుండిన యా సాక్షాత్త్రిమూర్తి యట్లు తిరోధానంబు నందియు నందే గుప్తరూపమ్మున సుస్థిరుండయ్యెసుమ్మా' యని తద్గురు ప్రియశిష్యుఁడౌ సిద్ధపరేణ్యుఁడు నామధారకున కెఱింగించెను.

ఇఁక సరస్వతుల బోధవినుఁడు: 'ఈగంధర్వ పురంబున నాము క్తిప్రదాత యిప్పటికింగలఁడు. అందుల కేనసాక్షిని. ఆభావి కేష్టార్థప్రదుం డటసుస్థిరుండని యాశిగానమ్మి భజింతురే నచిరంబున మీకోరిన దైతీరెడినిసుండీ. యుగాంతరంబుల నెన్నివేలయేండ్లు తపంబొనరించినం గానరాని యాత్రిమూర్తి యిప్పుడు కల్పవృక్షంబై యిచ్చో నిలుచుననుట నిస్సంశయము. ఆహా! అంతకంటెు భుక్తి ముక్తికి నాదరు వింకేడ లభించెడిని? పాఠకులారా! నిశ్చలభక్తిం గొల్చి తరింపుఁడు. తరింపుఁడు.'

భక్తికాండము — ౧౪ దళము.

నామధారకుండు సిద్ధయోగీంద్రుని 'స్వామీ! మ్లేచ్ఛ రాజపూజితులై వెలసిన శ్రీగురుస్వాముల తదనంతర వృత్తాంతంబు నా కెఱింగింపరే' యని ప్రార్థింప నక్కథకుండు వలుకు: 'ఛాత్రులో కైక గణ్యా! అగణ్యపుణ్య సంపాదకంబు నఖిలాఘ విధ్వంసకంబును

శ్రోతృజనాభీప్సితార్థ సాధకంబున శ్రీగురు [illegible] [illegible]
శ్రోతవ్యంబు: అయినను నా వినయమును [illegible] [illegible]
గురుస్వామి [illegible] [illegible] [illegible] [illegible].
తన్మహిమ [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]
కర్మలును [illegible] [illegible]గా [illegible] [illegible]
[illegible] [illegible] యని గురుండు [illegible]
సంగమంబునను జనియును. [illegible] [illegible]
వంబు [illegible] [illegible]:

మధురగతి రగడ

అయ్య [illegible] ♦ [illegible] దయ [illegible] ♦ [illegible]
బిడ్డల దీనుల ♦ [illegible] ! [illegible] ♦ [illegible]
బీదలపాలిట ♦ వేలుపువా ! సాధకమాను [illegible] ♦ సాధకభావా !
సన్నిధి [illegible] ♦ [illegible]! [illegible] ♦ [illegible]
పావని నినుగన ♦ [illegible] ! [illegible] ♦ [illegible] !
జనని [illegible] ♦ [illegible] [illegible] ♦ [illegible].

అని [illegible] [illegible] నా [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]: ' [illegible] !
నా [illegible] [illegible] [illegible] [illegible] ?
నా [illegible] [illegible]. [illegible]
మంబునందు [illegible] [illegible]
[illegible] [illegible]. [illegible] నిజము.
ఇది నమ్ముడు. సంశయమునులేదు. నా [illegible] [illegible]
[illegible] ? [illegible] [illegible] [illegible]
నా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గానిదేది ?
[illegible] [illegible]. [illegible] ? [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] సంస్థాపితంబులో
నా [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

గసనొను నుండీ. ఎట్టి చింతలు గలవారు నిచ్చోఁ జింతామణి గణనాథు నారాధించుట విఘ్నశోకనాశంబు గానయ్యెడు. అష్టతీర్థస్నానంబున సర్వసిద్ధులొదవి ముక్తిచేకురు. మువ్వొద్దులఁ బాదు కార్చనంబు సలిపి నీరాజనంబిడి నన్ను నిర్మల మనముతోఁ దలఁచిన మాత్రమున నేది కోరిన నది యయి తీరెడినుండీ,' యని బోధించి శ్రీ గురుస్వాములు నలుగురు ముఖ్య శిష్యులతో శైలయాత్ర సాగించిరి. తద్భక్తులు చేతులు గట్టుకొని వారిని జూపుమేర దూరంబునఁ గనఁగలిగి నంతవఱకుఁ జూచి చూచి తత్పాదపద్మంబులనే నెమ్మది న్నిలిపి వెనుదిరిగి మఠంబుం జేరవచ్చిరి.

ఆహా! యేమిచెప్పుదు? శ్రీ గురుమూర్తియందుఁ బ్రత్యక్షమయ్యె. వారెల్లరు విస్మితులైరి. అంతం గొంతవడికిఁ దెప్పిఱి వారిలో వారిట్లనుకొనిరి: 'శ్రీశైలమునకేగిన గురుస్వాము లింతలో నిక్కడఁ గానవచ్చుచున్నారే! ఆహా! యీ మహానుభావులు సాక్షాత్త్రిమూర్తులు. మన గురులు కేవలనరు లనుకొనువారికి నరకము నసుఁబోరా? వీరి మహిమ మనంతము. వీరవతారమూర్తు' లనుకొని సాష్టాంగ ప్రణామంబులతోఁ బలుభంగుల నగ్గింపఁ జొచ్చిరి. ఆ గురుమూర్తు లిట్లు భక్తులకుఁ దారుచెప్పిన చొప్పున మఠంబున దర్శనం బొసంగి యంతటనుండి యెల్లెడ నట గుప్త రూపంబున న్నిలిచిరి.

ఇఁక మున్నిమహనీయులు వైద్యనాథక్షేత్రంబున గుప్తతఁ గనినతఱి నెలవొందిన యతిప్రతతియు వైడూర్యనగరంబునఁ గొలఁది దినాలకిందట వీరిని బహిష్కరించిన యానవతిపతియుఁ దదాజ్ఞాను సారముగా శ్రీగిరికిఁజేరి గుర్వాగమనార్థమట నిరీక్షించుచుండిరి. స్వామియు నటఁజేరి పాతాళగంగాస్నానంబుఁ గావించి యనుగత శిష్యుల నలువురఁ బుష్పాసనం బమర్ప నాజ్ఞాపించెను. వారు వెను వెంటనే యుత్ఫుల్లశతపత్ర సహస్రంబులంజేర్చి వానితోఁ గదళీ దళావేష్టిత సుఖాసనంబుగాఁగూర్చి యమర్చి గుర్వాజ్ఞాను సారంబుగా నద్దానిని గంగాజలంబులందుంచిరి. సరస్వతులు సమాగత

భ్యాగురు లందఱు కథీమతివరంబు లోనెంగి వారినిఁగ మాటల నిల వాసించిరి. వారెల్లరు విరహాతురమతులై దోస్యాని బాష్పపూరంబులగు నేత్రంబులతో నిలువ, వారి కాశ్వాసంబుగ నీలుగు నిట్టులఁ బలికిరి: 'ప్రియశిష్యులారా! చింతింపకుఁడు. గంధర్వపురంబునకుఁ బోయెదను. నన్నటు ననవరతముఁ గనుఁగొనిగదుగుచుండుఁడు. ఆభాగవతుల కగపడకుండ భావికులకు మాత్రము దగ్గర మొసంగి నెంచి గుప్తరూపంబుగాంచి యుండెదను. నన్ను నమ్మిన వారికి నెపుడు భక్తుల యుండునందే నుండఁ గల' నను శ్రీగురుండు బహుధాన్యసంబునఁ గన్యాగురు సంక్రాంతి యాత్రలో భానుండు సింహస్థానంబుననుత్తరాయణ పుణ్యకాలంబున మాఘబహుళ ప్రతిపత్తిని భృగువాసరంబునఁ బుష్యమీ నక్షత్రయుక్తశోభనలగ్నంబునఁ బుష్పవృష్టి కురియఁ బుష్పకాసనాసీనుండయి నగిమధ్యంబునకుఁ బోగ దర్శి శిష్యవర్గంబున కివ్విధంబున స్వస్తివాక్యంబులం బలికిరి:

సీ. "శ్రీయుతయోగీశ్వర • [illegible] ।
బుద్ధిసాత్త్వికవృత్తి • పూమరుగాలఁ ।
సాధుకార్యనమునఁదగు • [illegible] ఫలములు ।
గానలోలగానటుఁ బాడఁ • [illegible] ॥
నేనుగలి [illegible] స్వంబుఁ • గానగనరు ।
సాధు [illegible] లు [illegible] • [illegible] ।
సిరులు [illegible] • [illegible] ।
నాకుఁ బలుంపవిన్న సు • శ్రీగమునకు" ॥

అని [illegible] లోకారాధ్యు లద్భుతశ్యాయిరి. ఆశ్రీపు లాశ్చర్య [illegible] లు [illegible] గా గంధర్వపురంబుఁ జేరముండిరి.

ఇట్లు శ్రీగురుని స్వామిచేగవచ్చునవ [illegible] సలువురు మాత్రము [illegible] తటంబుననే నిలిచియుండఁగాఁ [illegible] పడవ చేగను. అందలి నావికు లీశ్వరస్తుతులంగని యొకవార్తఁ దెలిపిరి. 'అయ్యా! మాకీయోటనడుమ నవర్ణ్య మహానుభావు లగపడినారు,

వారు దండకమండలుధారులై యతిరూపమున నున్నారు. వారి కాళ్లకు బంగారపుఁ బాఁకోళ్లున్నవి. చక్కని పూవులతొట్టిలోఁ గూర్చుండియున్నారు. తమపేరు నృసింహసరస్వతులనియుం దాము కదళీవనంబున కేగుచున్నారమనియు నొద్దున నున్నమిమ్ము గంధర్వ పురంబునకుఁ బొండని చెప్పుమనియును సెలవిచ్చినారు. వారు మీకుఁ బ్రసాదపుష్పంబుల నంపుదురఁట. భుక్తి ముక్తిప్రదంబౌ వారిబోధ మదిన్నిల్పి భక్తితోఁ గొల్చుచుండవలె' నని తత్సందేశ ముగాఁ దెలిపి వారిత్రోవను బోయిరి.

ఆశిష్యులదివిని ప్రసాదపుష్పంబులకొఱకు నిరీక్షించుచుండిరి. ఇట్లు చూచుచుండఁగనే గురుప్రేరితమైన పుష్పచతుష్కమందెను. ఆముఖ్యశిష్యులు నలువురు వాని నచ్చెరుపాటున నందుకొని తల కొకటియుం దీసికొని' రని యక్కథకుండు వల్కినంత నాత్రోత 'యాముఖ్యులెవ్వ?' రని పృచ్ఛచేసె. అందులకు సిద్ధుఁడిట్లుచెప్పెను: 'శ్రీగురుస్వాముల శిష్యులెందఱో కలరు. అందు బాలసరస్వతి కృష్ణ సరస్వతి మాధవసరస్వతియు నుపేంద్రసరస్వతియుం బ్రాధాన్యముం గన్నవారు. ఇఁక శైలయాత్రా సమయమందు సాయందేవుండును నందినరహరి కవిద్వితయమును నేనును మాత్రమే యనుసరించి తత్ప్రసాద పుష్పంబుల నందఁగలిగినవారము. చూడుమిదే సాపుష్పము. ఇది పదిలపఱచుకొనుచు మదిఁజెదరనీక గురుపదము లెడఁదనిలుపుట ముదమొదవం బదిపదములు చేర్చి కూర్చినాఁడ. ఇంతయేకాని బుద్ధిమంతులనఁగాక సద్గురు మహిమంబొరులకు విరి విగఁ బలుకం దరమౌనే?

కం. పురుషార్థద మిహపరసుఖ ।
కరము పవిత్రంబు శాంతి ♦ కరమరయమనో ।
హరమఘరోగహరము గురు ।
చరితంబెవరు విరచింపఁ ♦ జదివిన విన్నన్ ॥

అని సిద్ధుండు పలుక న్విన్ననామధారకుండు తనమనోరథంబు లీడేఱఁ బులకాంకితదేహుండు న్ముదితాంతరంగుండునయి తద్గురు

పరచరణ సరసిజంబులకు సాష్టాంగ నమస్కారములు నర్పించెను. అంతం దద్గురుప్రసాదంబున నాయన నిఖిలసంపదలును గలిగి [illegible] నాఁడనె దాసపరిపుష్టియును సారంబగునట్టి సాధుభావంబును గాఁగలిగెను.


తే. గీనసల్ల యాద్గ్రమును • [illegible] |
గలుగు సంతానసౌభాగ్య • గరిమ మెరయు |
విహితము ప్రవృత్తిని నివృత్తిని |
సర్వజనములకీశ • ప్రసిద్ధమగుత ॥

కం. గురుపదములు హృదినిలుపుము |
గనిసింహాసనస్వత్వముగని • సద్భక్తిశీలమునకు |
స్థిరవిభ్వము లెల్ల నదేఁగి |
సరస్వతియం పిదిలను • [illegible] ॥

తే. విష్ణువారికి నిశ్చలభ • క్తియున్నాన్న |
భవముహారిణి సవనమునా • ప్రబల యునదే |
భక్తిసారాఖ్యమిందిది • భవ్యతమము |
పురుషోత్తమ సంప్రీతిఁ • బాల్యమగుత ॥

శా. జ్ఞానంబబ్బు సరస్వతీకథితము • స్వర్గాలయంకూ [illegible]
వానందుల్గురు సంహితాఖ్యమును [illegible] • [illegible]
హర్షానంద ప్రీతిసాధ్యమయ్యెనిఁకుతే • నాంగ్రీసి [illegible]
ధాన్యనా స్థింబురుషోత్తము ప్రియముగా • [illegible]

కం. శ్రీమలు శ్రీస [illegible] శ్రీ | [illegible]
[illegible] • [illegible] శ్రీమూర్తి |
[illegible] |
నాద్ధ్ర [illegible]
[illegible]
[illegible].



శ్రీగురుదత్తాత్రేయార్పణమస్తు.

శుద్ధపత్త్రము.

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు	పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
4	16	గరిఁగిం	గరగిం	183	18	బాదు	బాఁదు
6	26	సభ్యాభం	సభ్యాఁపం	157	4	తపు	దపు
14	22	తూగ	తూఁగ	188	3	హిరణం	ధారణం
21	12	సంబుబా	సంబుఁబా	191	13	హింతుండై	హితుండై
31	15	భగీరథ	భగీరథ	194	24	బాధు	బాఁదు
39	10	బాపన	బాఁపన	205	12	తరిగి	తఱిఁగి
42	9	వశయి	వశవి	216	19	రేని	తేని
59	14	బాదు	బాఁదు	219	4	బాదు	బాఁదు
63	11	బాది	బాఁది	282	7	గృతిఘ్ను	గృతఘ్ను
71	2	రిల్లఁగ	తెల్లఁగ	250	1	బాదు	బాఁదు
76	19	బృధుకు	బృధుకు	254	20	నర	గఱ
88	6	మొనర్పి	మొనర్ప	260	6	క్షేత్రంబు	క్షేత్రంబు
95	26	కిర్యంచి	కిర్వచిం	262	6	గోతి	గోఁతి
97	8	విశిష్టా	విశిష్టా	,,	11	జసించు	జపించు
99	1	సాధుత్రు	సాధువు	264	25	రొండాది	రోఁడాది
104	3	క్రిమంబు	క్రిమంబు	266	5	ప్రాపికి	ప్రాపీకి
105	21	కొక్కుఁటు	కొక్కుటు	274	22	లంఛనం	లంబనం
109	15	గాఁపుండి	గాపాడి	278	8	కిర్తి	కీర్తి
113	7	తర్కర	దర్కు	280	4	సానికి	సమునకు
115	15	లందవి	లాదవి	288	27	దొల్లిఁటు	దొల్లిటు
116	5	గొమార	గొమార	289	25	మూర్తినా	మూర్తివా
,,	16	యుద్యడివి	యుద్యడిది	293	1	యను	యన
,,	28	తీదరింతు	తీఁదఱగొందు	296	4	గావి	గావి
118	24	సంభోధిం	సంబోధిం	300	15	వివాహాం	వివాం
120	6	బద్ధానిని	బయి	304	9	యావృత	అవృత
121	1	చేదు	చేఁదు	311	26	నంతకే	నంతనే
,,	25	దలునకొ	దటునొ	328	12	బాదు	బాఁదు
,,	26	ప్రిసాద	ప్రిసాద	351	14	చేయున్నా	చేయుచున్నా
122	8	చరంటు	చరంబు	,,	28	సన్నిఁభ	సన్నిభ
123	26	ప్రిసాదిం	బ్రిసాదిం	353	14	కొందరి	కొందలి
131	25	మార్పఁ	మార్ప	375	4	బెక్కులుం	బెక్కులు

——:o:——

గు బందరులో నాదెళ్ళ పురుషోత్తమకవిగారివద్దనున్నవి.

3-0-0 శ్రీశంకర విజయము. 10 ఆ. పండితులు మెచ్చినది.

3-0-0 పురుషోత్తమ కవీయము- ప్రకృతులు వికృతులు అన్వయభావములును జూపుచు అర్థమును దెలుపు నిఘంటువు.

3-0-0 వేమనసూక్తి రత్నాకరము- అకారాదిగా 4085 వేమన పద్యములును బొమ్మలతో వేమన చరిత్రము సహా.

2-0-0 జాతక దర్పణము పూర్వభాగము. అనేకాంశములు తేట తెల్లునట్టు దెలిపి జాతకముం బూర్తిగా వ్రాసికొననేర్పునది.

1-8-0 శ్రీగురుసత్త సదస్యోపానము. బంధముక్తసాధనము B.A. [illegible]

1-[illegible]-0 అధ్యాత్మిక రామాయణము- 7 ఆ. సహస్రముఖరావణుని సీతాదేవివధించినకథ. విద్వాంసులు మెచ్చుకొనదగినది.

1-0-0 గురుభక్తి ప్రభావము- 6 ఆ. ఇంతవఱకిట్టి గ్రంథములేదు.

0-12-0 కృష్ణానదీమాహాత్మ్యము- 4 ఆ. కథలు అనేకము లున్నవి.

0-12-0 చంద్రహాసనాటకము- గద్య పద్యాత్మకము సులభబోధకము.

0-12-0 రామదాస చరిత్రము- ఇది సంగీతనాటకము, తెలుగు కీర్తనలు టపాలు వృత్తాలు ద్విపదలు వచనము మనోహరమై యుండును

0-10-0 ప్రసంగ వచన హరిశ్చంద్ర నాటకము- జనరంజకమైనది.

0-8-0 అష్టావక్రగీతలు- ముందుకథ. మూలశ్లోకాలు గీతాలు గలది

0-6-0 స్త్రీల మీటింగునాటి హరికథ- సుప్రసిద్ధము.

0-6-0 చిత్రకందపద్య రత్నాకరము- చతుర్విధ కవిత్వముగనబడును

0-4-0 మల్లికార్జున శతకము- కంద గీత గర్భిత చంపకోత్పలాలు.

0-4-0 చతుర్ముఖ కంద పద్య రామాయణము- గర్భకవిత్వము.

0-4-0 వేమనయోగి చరిత్రము- బొమ్మలతోఁ దేట తెల్లువవాసము

0-5-0 అంకజ్యోత్స్న- 720 యుక్తిలెక్కలది బహుముద్రణలైనది.

0-5-0 ప్రయిమరీ పరీక్ష లెక్కల పుస్తకము. 52 పేపర్లు గలవు.

0-3-0 అజ్ఞాన ధ్వంసిని- బాలుర యజ్ఞానముం బోగొట్టును.

0-2-0 అక్షరాభ్యాసము- అక్షరములుగుణితములుత్వరగా నేర్పును.

0-2-0 ముక్తికాంతామణిశతకము- శ్లోకాలుకొన్ని స్వార్థులపద్యాలు.

0-2-0 పురుషోత్తమ స్మృతిశతకము 100పద్యములు [illegible] గీసాలు ఉపాలు.

0-1-0 మనోహరసోమేశ్వరశతకము- పూర్వకర్మశతకము. (అణా)